శ్రీలీలాశుక యోగీంద్రవిరచిత

# శ్రీకృష్ణ కర్ణామృతము

వెలగపూడి - వెంగనామాత్యవిరచిత

ఆంధ్ర పద్యసహితము.

తంజనగరము - తేవప్పెరుమాళ్లయ్యగారిచే

వ్రాయబడిన టీకాతాత్పర్యములతోఁగూడినది.

బుక్కపట్టణము - రామానుజయ్యగారిచేఁ

పరిశోధింపబడినది.


వేమూరు - వేంకటకృష్ణమ సెట్టి అన్డ్ సన్సుచేఁ

ప్రకటింపఁబడుచుండినది

ఈకూర్పు

ప్రకాశకులు:

పబ్లిషర్సు - ఏలూరు.

286, చైనాబజార్ రోడ్డు,

1939.




[Price Re 2-8-0]

# ఉపోద్ఘాతము

ఈ గ్రంథమును రచించినకవి 'లీలాశుకేన రచితం తవ దేవ కృష్ణ ।
కర్ణామృతం వహతు కల్పశతాన్తరేఽపి' అనునిందలిశ్లోకముంబట్టి లీలా
శుకుఁ డని తెలియుచున్నది మఱియుఁ బండితపరంపరగా వాడుకొనం
బడు విషయములంబట్టి కాక యితనిజీవితవిషయములను వ్రాయుటకు
వేఱొం డాధార మంతగాఁ గానిపింపదు ఇతఁ డాంధ్రదేశమున శ్రీకాకుళ
పువాస్తవ్యుఁ డని ప్రతీతి కలదు ఇతనిజీవించియుండినకాల మిది యని
నిశ్చయించుటకు నాధారము లింతవఱకుఁ గానిపింప కున్నవి. ఈ గ్రంథ
ము భక్తిరసప్రధాన మగుటంబట్టి, యిందును గవిచరిత్ర వ్రాయుటకు
నిదర్శనము లంతగాఁ గనుపట్టవు ఇందలిప్రథమశ్లోక మగు

'చిన్తామణి ర్జయతు సోమగిరి ర్గురు ర్మే
శిక్షాగురు శ్చ భగవా ఞ్ఛిఖిపిఞ్ఛమౌళిః'

అనుదానికిం గలవ్యాఖ్యయందు, నితఁడు చింతామణి యను
వేశ్యయం దాసక్తుఁ డై యుండె ననియు, నావేశ్య యితనివిద్యావిలసన
మును గవితాపటిమయును వ్యర్థము లగుటం జూచి సోమగిరి యనుగురు
వు నాశ్రయింపఁ జేసిన దనియు, నితం డాసద్గురూత్తమునియనుగ్రహము
వలన మంత్రోపదేశము నొంది తన్మంత్రజపప్రభావమున శ్రీకృష్ణమూ
ర్తిసాక్షాత్కారముం బడసె ననియుఁ దెలియవచ్చుచున్నది. ఇది యెంత
వఱకు నిజమో తెలియరాదుగాని సోమగిరిగురువు నాశ్రయించుట సత్య
మని యీ గ్రంథమే యుద్ఘోషించుచున్నది మఱియుఁ గృష్ణునినిరతిశయ
సౌందర్య సౌకుమార్య హావభావ విలసనముల నత్యంతస్ఫుటముగాను
నపూర్వమనోజ్ఞముగాను నిరూపించువర్ణనాపటిమంబట్టియు, దన్మూర్తి
కసాధారణములైనపింఛాద్యలంకారపరికరమునే తలఁచుగా శ్లోకము లన్ని
టఁ జెప్పుచుంటంబట్టియుఁ జూడఁగా నితనికి నాగురువునుపదేశమువలన

గోపాలమంత్రసిద్ధియుఁ గలిగి కృష్ణమూర్తిసాక్షాత్కారము లభించి యుండుననియు నూహింపఁ దగియున్నది. కావుననే యవ్యెయెడల మంత్రాధిష్ఠానమూర్తివిశేషములను వర్ణించుటయు, 'చిన్తయే న్నీల భాసమ్। మన్త్రీ' అని గోపాలమంత్రాధికారిచింతనప్రకారమును మూఁడవయాశ్వాసముతుదను బొందుపఱచుటయుఁ గానంబడుచున్నవి. ఇంతే కాక, బహుతరముగా శ్లోకములందు నెడతెగక గోపీజనముతోడికూడికను నత్యంతశృంగారరసోద్దీపకముగా వర్ణించుటయు నితనికిం గల చింతామణివేశ్యాలంపటత్వమును గొంత సూచించుచున్నది. మఱియు,

'శైవా వయం న ఖలు తత్ర విచారణీయం
పఞ్చాక్షరీజపపరా నితరాం.. "

అన్నట్లు కేవలశైవుఁడై యుండుటయుఁ, బిదప

.. . .. 'తథాపి
చేతో మదీయ మతసీకుసుమావభాసం
స్మేరాననం స్మరతి గోపవధూకిశోరమ్'

అని, బాలగోపాలకృష్ణునికి భక్తుఁడగుటయుఁ, బూర్వోక్తములైనయూహలకుఁ గొంత యుపోద్బలకములుగా నున్నవి. ఆకృష్ణమూర్తి యందలిభక్తియు సామాన్యమైనది గాదు. అది యతిమాత్ర మగుటం జేసి, యాకృష్ణావతారమునం దప్పఁ దదపరపర్యాయములే యగుతక్కిన రామాద్యవతారములందును శివునియందుఁబోలెఁ గవికి వైరస్యము కల్పించినదయ్యె. కావుననే యిందలిశ్లోకము లన్నియుఁ గృష్ణావతారైకపరములుగానే చూపట్టుచున్నవి. ఇందలికవనమును, గోమలమగుశయ్యను నొయ్యారంబు గులుకుశైలిని, మకరందరసప్రవాహములు చిప్పిలుచు, సహృదయహృదయంగమముగా నుండును.

ఈగ్రంథమున మూఁడాశ్వాసములు గలవు. అందు మొదటి యాశ్వాసమున శ్రీకృష్ణమూర్తిని, దదీయమనోజ్ఞవేషసౌందర్యాది విశేషములను వర్ణించుచు, సాక్షాత్కరింపఁ బ్రార్థించుచున్నాఁడు. పిదపఁ గృష్ణుఁడు సాక్షాత్కరించుటయు,

'తేజసేఽస్తు నమో ధేనుపాలినే లోకపాలినే।

రాధాపయోధరోత్సఙ్గశాయినే శేషశాయినే'

అని యద్దేవునిఁ బ్రస్తుతించుచున్నాఁడు కవికి, శ్రీకృష్ణమూర్తి యందుఁ గలనిరతిశయభక్తియుఁ దదీయసాక్షాత్కారమందుఁ గలయార్తియు శ్రీకృష్ణవేషాదివైభవవర్ణనానల్పచాతురియు ననదృశములు ఈ కవికిఁ గృష్ణునిశైశవదశయందు మిక్కిలియనురాగాతిశయము చూపట్టుచున్నది కావుననే

'అస్తి అఖిలోదారం కిశోరాకృతి'

'బాలం నీల మమీ వయం మధురిమస్వారాజ్య మారాధ్నుమః'

'బాలం కదా నామ విలోకయిష్యే'

'శిశిరీకురుతే కదాను న శ్శిఖిపిఞ్ఛాభరణః శిశు ర్దృశోః'

అని బాల్యాకృతిని బొగడుచుఁ జూడ నువ్విళులూరుచున్నాఁడు అందు, నాశైశవము,

'ప్రోన్మీలన్నవయౌవనమ్'

'తారుణ్యాసంవలితశైశవవైభవేన'

'అమృష్టయౌవన మనష్ట కిశోరభావమ్'

'అవ్యక్తయౌవనపరీతకిశోరభావమ్'

అని యొకింత తలసూపుచున్నయౌవనముతోఁ గూడి యౌవనోదయప్రయుక్తమైనశృంగారరసతరంగితము గలదై యుండుట మీఁదుమిక్కిలి కవియభీష్టసార మై యున్నది. ఇట్టిశైశవమునందు

'త్వచ్ఛైశవం త్రిభువనాద్భుత మిత్యవైమి
యచ్చాపలం చ మమ వాగవివాదగమ్యమ్'

అని కవికిఁ గలచాపలము వాచామగోచరము మఱి యీకవి కృష్ణునికిఁ గూర్చినగొనబుసొమ్ము నెమిలిపురి కవి చెప్పినొక్కొక్కశ్లోకమునందును బ్రాయికముగా నెమిలిపురి పిరిగొనియుండకపోదు మఱి చేతియందుఁ బిల్లఁగ్రోవియుఁ గవి యిడకమానఁడు ఈనెమిలిపురియొకటియే

'బర్హంనామ విభూషణం బహుమతం వేషాయ శ్లేషిరలమ్'

అని కృష్ణమూర్తికిఁ గవిమతమున జాలినభూషణకలాపసర్వస్వము. మహాకవికి నిసర్గసిద్ధములై నిరుపాధికములైనయలంకారములే యిష్టములు తళుకుబెళుకుజా లతనికి వలపు గొలుపవు కురులయందుఁ జెరివిన

నెమిలిపురియు, నమృతము లొలుకుచున్న పిల్లఁగ్రోవిరవళియు, నెలజవ్వ
నము తలసూపుచున్న శైశవమును, ముగ్ధలును మోహపరవశలు నగుగో
పికలు పరివేష్టించియుండుటయు, నివియే కవిమతమున మిక్కిలి మనో
జ్ఞములైన కృష్ణునిపరిచ్ఛదములు ఇవియే,

'బర్హోత్తంసవిలాసికుంతలభరం మాధుర్యమగ్నాననం
ప్రోన్మీలన్నవయౌవనం ప్రవిలసద్వేణుప్రణాదామృతం
ఆపీనస్తనకుట్మలాభి రభితో గోపీభి రారాధితం
జ్యోతి శ్చేతసి న శ్చకాస్తి జగతా మేకాభిరామాద్భుతమ్॥'

అని జగదేకాద్భుతమైన శ్రీకృష్ణుని మోహనపరికరసామగ్రి ఇట్టిపరికర
మును గ్రంథారంభమునఁ జెప్పి పయింబయి దీనినే సాకల్యమునఁ
గాని యొక్కొకటిగాఁగాని యయ్యెయెడల నతిస్ఫుటముగాను, బహుమ
నోజ్ఞముగాను సహృదయహృదయములం జిత్రితమగునట్లు సందర్భములను
గల్పించికొనియు రచనల నలవరించుకొనియు వర్ణించుచున్నాఁడు మఱి
యు నిందు గోపీజనాకర్షకమగు వేణురవామృతమును, గోపీజననయనోత్స
వకరమగు మదశిఖండిశిఖండవిభూషణమును, గోపీజనభోగోపయుక్తమగు
తారుణ్యసంకరమును, మీఁదుమిక్కిలి యులవఱుపంబడియుండుటంబట్టి,
కృష్ణుని గోపీజనైకసంగశృంగారమే కవికి మిక్కిలిహృదయంగమమై యు
న్నదనియుఁ, గావున నేయతఁడన్నిశ్లోకములను నాశృంగారరసమున నేయూ
రునట్లు చేసినాఁడనియుఁ దోఁచుచున్నది కాన వేశ్యాసంగతిని జవిచూ
చినశృంగారరసమంతయుఁ గవి కృష్ణునికిని జుబ్బనచూఱగా నిచ్చినాఁడు
తొలుదొలుతఁ దనకు హృదయమున సాక్షాత్కరించిన బాలకృష్ణమూర్తి
ని, నతని నెమిలిపురియు పిల్లఁగ్రోవియుఁ గొల్లయిల్లాలిబలఁగమును,
మఱవక యే కన్నులకు సాక్షాత్కరించునట్లు వర్ణించు వర్ణనము లతిమ
నోజ్ఞములు నెమిలిపురిని నెఱికురులం దుఱిమినమురువును, నునుఁజిఱు
నవ్వు దొలఁకుముద్దుమొగమును, ఒచ్చి తేనియలు చిప్పిల్లుపిల్లఁగ్రోవిరవ
ళియును, బరివేష్టించి యున్న గొల్లముద్దియల మరులుతోడిమిటారమును,
నతిమృదుమధురగుంభితమై యత్యంతరసోద్దీపకమగు రచనావైఖరిని మ
నసున శిలాక్షరములవలె నాటునట్లును, మోమున వ్రేలునట్లును, వర్ణించి
యున్నాఁడు. ఆవర్ణనములం జూపట్టునతిస్ఫుటత్వమును, నత్యంతమాధు

ర్యమును జూడఁగాఁ గవికిం గలిగినసాక్షాత్కార మతివిశద మై య
పూర్వభోగ్య మై యుండు నని తెలియుచున్నది

మఱియు నల్పపదపరికరమున, నతినిబిడమై రసోత్కటమై చమ
త్కారకారి యగునర్థవైభవమును హావణించువిన్నాణము మహాకవిసొ
మ్ము కావుననే యాకృష్ణమూర్తి కవికి 'మధురిమసామ్రాజ్య' మయ్యె
ఆదేవుఁడతనికి 'మారః స్వయంను మధురద్యుతిమణ్డలంను, మాధుర్యమే
వ ను మనోనయనామృతంను' 'మత్పుణ్యానాం పరిణతి' 'దేవకీపుణ్యరా
శి' యు నయ్యె కవికంటికిం గృష్ణుఁడు కృష్ణుఁడుగాఁడు అతఁ డొక 'జగ
తా మేకాభిరామాద్భుత' మైనజ్యోతి,'కిఞ్చన'ధామము, 'భువనార్ద్ర'మ
గునోజస్సు, 'కిమపి' తేజము, 'సమస్తజగతామ్' స్వస్త్యయనము 'ఉపని
షదర్థ'ము వేయేల 'బ్రహ్మ'ము అయినను గవికి 'నిగమవాగగోచర'మైన
యీ'జ్యోతి' యు 'గోపాలాజిరకర్దమ'ములం దిరుగునొకమిడుఁగుఱుఁబు
ర్వ ఈ 'కిఞ్చనధామ' 'వ్రజభాగ్యసీమ' ఈ 'యుపనిషదర్థ'ము వల్లవీ
జనులకు 'ఉలూఖలే నిబద్ధ'ము సమస్తజగత్తులకు నగు'స్వస్త్యయనము'
'గోపకన్యాధనస్తనస్వస్త్యయన'ము ఈ 'బ్రహ్మ'ము గోపీ 'సమ్భోగచి
హ్నిజ్కితసర్వగాత్ర'ము 'మునీనాంపరిషది' పరామృశ్యమైనయిది,'వ్రజ
వధూదృశాం' దృశ్యమైనదే వేయేల, ఇది 'వల్లవీభాగధేయ'ము 'మాని
మనోంతర'ములందు వెలుఁగుసీవెలుఁగు 'బాలాస్తనాంతర' ములందుఁ
గవికంటికి మఱియు వెలుఁగుచున్నది మహాయోగీంద్రుల కందరాని
స్వామిగా నుండుటకన్నను గొల్లముగుదలకు గులా మగుటయే కవి
కి మిక్కిలియు రుచ్యము పరత్వసౌలభ్యముల యీసమ్మేళనవైచిత్రి
యే లీలాశుకునికి మిక్కిలియు జీవాతువు పరత్వతంపుఁగాష్ఠఁ జెప్పినప్పుడు
ను దానికారిన్యమును సౌలభ్యముతో మెదిచి కొంత మృదువునేసి
యున్నాఁడు గొల్లచెలువలకు గులాముపనులు సేయించుచునే యీ
సౌలభ్యాతిశయపుఁజేలవతకుఁ బరత్వంపుబిరుసునుం గూర్చియున్నాఁడు.

ద్వితీయాశ్వాసమునందుఁ గృష్ణునిలీలలు పెక్కువిధముల మిగు
ల నిపుణముగా వర్ణించియున్నాఁడు.కృష్ణునకును గోపికకును,గృష్ణునకును
యశోదకును, గలుగునుత్తరప్రత్యుత్తరములును, గృష్ణునికి లక్ష్మికినిగలు
గుసరసవిరసములు మిక్కిలిసరసములు. కృష్ణునిధాత్ర్యలీలలు నతిమనో

ణములు ఇందు 'శమ్బ్యాస్వాగతమ్' అని పరత్వప్రయుక్తమైనస్వామిత్వ మాదిగా 'ఉలూఖలే నిబద్ధమ్' అని యవతారప్రయుక్తమైనసౌలభ్యమువ ఱకుఁ గలమహాత్త్వవిశేషములును లీలావిలసితములును, మిక్కిలి సొబ గుగాఁ గవి రూపించినాఁడు. మఱియు నిందు,

> 'యద్రోమరన్ధ్రపరిపూర్తివిధావదక్షా
> వారాహజన్మని బభూవు రమీ సముద్రా
> స్తం నామ నాథ మరవిన్దదృశం యశోదా
> పాణిద్వయాన్తరజలైః స్నపయాం బభూవ'

అని సముద్రము లన్నియుఁ జేరి రోమకూపముల నేని పూరింపఁజాల నట్టియమేయమహిమ గలవానికి యశోదదోయిటిజలములోఁ దొప్పఁదోఁ గుచుండుసామాన్యాకారముఁ గూర్చినాఁడు ఇట్టిపరాత్పరుఁడని తెలిసియు

> 'ఏ తే లక్ష్మణ జానకీవిరహితం మాం ఖేదయన్త్యమ్బుదాః'
> 'రామో నామ బభూవ హుం తదబలా సీతేతి హుం తౌ పితుః'

అని, రాముఁడే యితఁ డని యెఱిఁగియుఁ, దుదకు రాముఁడై పొడసూ పఁగాఁ జూడనొల్లక

> 'విహాయ కోదణ్డశరౌ ముహూర్తం
> గృహాణ పాణౌ మణిచారువేణుం।
> మాయూరబర్హం చ నిజోత్తమాఙ్గే
> సీతాపతే త్వాం ప్రణమామి పశ్చాత్'

అని, పిల్లఁగ్రోవితోడను నెమిలిపురితోడను కూడినకృష్ణమూర్తినే కోరి నాఁడు రాముఁడు కృష్ణుఁ డగుటను దానే యనుసంధించియు, నెమిలిపురి యుఁ, బిల్లఁగ్రోవియు, గొల్లచెలువలతోడికూడికయు, రామునికి లేనందున దండముగూడఁ బెట్టఁడయ్యె వేశ్యాసంగశృంగారరసమం దూరియూరి యున్నకవికి వైరాగ్యదశయందును గోపీలంపటునియందే కాని సీతావల్ల భునియం దాసక్తి గానరాదు విషయలోలత్వమునందుఁ దలమునుకలై యుండినశృంగారరసమే వైరాగ్యదశయందును వాసనాబలమున ననువ ర్తించుచున్నది కాని, యది పూర్వమువలెఁ బ్రాధాన్యమును గానక వైరాగ్యమున కంగమై శాంతరసముకటుత్వమును మాన్పి దాని

లోకభోగ్యత్వమును గూర్చుచుండుట పెక్కుమహనీయులచరితలం జూ పట్టుచున్నది కాన కవియం దిది యొకయొప్పిదమే మునుపటిశృంగార మున కాలంబనము వేశ్య యగుచింతామణి, ఇప్పటిశాంతరసానుగృహీత శృంగారమున కాలంబనము వశ్య గోపాలచింతామణి మఱియు నిందు

'రత్నస్థలే జానుచరః కుమారః
సఙ్క్రాన్త మాత్మీయముఖారవిన్దమ్।
ఆదాతుకామ స్త దలాభఖేదాత్
విలోక్య ధాత్రీవదనం రురోద '

అను నీమాధ్యనాటితకమునకన్న నెక్కుడు విష్ణునకునుం జూప శక్యము గాదు మఱియు నిందు రాసక్రీడాష్టకము నతికోశలముగాఁ పేశలకవనమున వావణించి యున్నాఁడు

మూఁడవయాశ్వాసమునందుఁ గవి కృష్ణునిగూర్చి యనేకవిధము ల సంకీర్ణముగాఁ జేయువర్ణనములు చూపట్టుచున్నవి

శ్లో॥ 'నిసర్గసరసాధరం నిజదయార్ద్రదివ్యేక్షణం
మనోజ్ఞముఖపఙ్కజం మధురసార్ద్రమన్దస్మితమ్।
రసజ్ఞహృదయాస్పదమ్ రమితవల్లవీలోచనమ్
పునఃపున రుపాస్మహే భువనలోభనీయం మహః'

ఇందు మధురగుంభితములును, నర్థసౌకుమార్యమును మిక్కిలి యొప్పిదములు ఇందు మంత్రాధిష్ఠానమూర్తులను గొన్నిటిని

'కోదణ్డం మస్పృణం సుగన్ధి విశిఖం చక్రాబ్జపాశాఙ్కుశమ్'
'కోదణ్డ మైన్దవ మఖణ్డ మిషుంచ పౌష్పమ్'

అని ప్రతిపాదించియున్నాఁడు ఇం దెట్టినిచాయయు నష్టబాహువులును జెఱకువిల్లును బూవుందూపులునుగూడఁ జూఁపట్టుచున్నవి ఇది మదన గోపాలమంత్రాధిష్ఠానమూర్తివిశేషము గానోపు

ఇట్లయ్యెడలఁ బెక్కులు మంత్రాధిష్ఠానమూర్తివర్ణనములు గానిపించుటచే నీకవి సోమగిరిగురుమూలమున మంత్రోపదేశము నొంది తన్మూలమునఁ గృష్ణసాక్షాత్కారపరమభాగ్యముం బడసి యిట్ల నర్గళమృదుమధురమధురసధారాధురీణముగాఁ గర్ణామృతమును రచింపఁ

గలిగినాఁ డనుట తేటతెల్ల మగుచున్నది. ఇట్లు కృష్ణునినానావిధస్వ
రూపముల ననేకరచనావైచిత్ర్యములతో వర్ణించి కడపట

'యా ప్రీతి ర్విదురార్పితే మురరిపో కున్త్యర్పితే యాదృశీ
యా గోవర్ధనమూర్ధ్ని యాచ పృథుకే స్తన్యే యశోదార్పితే,
భారద్వాజసమర్పితే శబరికాదత్తేఽధరే యోషితాం
యా ప్రీతి ర్మునిపత్నిభక్తిరచితేఽప్యత్రాపి తాం తాం కురు'

అని యధికారితారతమ్యమును బాటింపక భక్తిమాత్రమును బట్టి
పరిగ్రహించునట్టివిష్ణుదేవునికృపాసౌభాగ్యము నుద్ఘాటించుట, యెంతయు
సరసమును నత్యంతప్రౌఢమును నతులచమత్కారకారియునై కవికవి
తాసౌభాగ్యంపుమేలిమికి మఱింతమెఱుంగు గూర్చుచున్నది.

ఈకర్ణామృతమున శ్లోకము లనేకములు పాఠదుష్టము లై యుం
డుటఁ జూచి కోశాంతరములఁ దెప్పించి చాల శ్రమంపడి పెక్కిం
టికి సమంజసపాఠములను నలవరించియున్నవాఁడ. దీనికిఁ గలచషకమను
సంస్కృతవ్యాఖ్యయు, నున్నదాని కున్నట్లె యర్థములెట్లో పన్నుపూర్వా
చారములోఁ జేరినదే కాని, కవిహృదయపరీక్షాపూర్వకముగ నౌచిత్య
మును బరామర్శించునదిగాఁ గానరాదు. ఇందులకు వెలఁగపూడి వెంగనా
మాత్యుఁడు తెనుఁగుపద్యములు రచించియున్నాఁడు. అవియు నిందుఁ
గూర్పంబడి యున్నవి. తెనుఁగుకవియుఁ బూర్వోక్తవ్యాఖ్యానాను
సారముగానే పాఠములు గ్రహించి తెలిఁగించియున్నాఁడు. అయినను
దెనుఁగుపద్యములు చాలహృద్యము లై రసవంతములుగా నున్నవి.
ఇందు నాపడినపరిశ్రమము చదువరులకే విదితముగాన విశేషించి వ్రా
యక విరమించుచున్నాఁడ.

త. తే.

శ్రీరస్తు

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః

# శ్రీకృష్ణకర్ణామృతము.

పటీకము.

## ప్రథమాశ్వాసము

---

శ్లో॥ చింతామణిర్జయతి సోమగిరిర్గురుర్మే
శిక్షాగురుశ్చ భగవాన్ శిఖిపింఛమౌళిః।
యత్పాదకల్పతరుపల్లవశేఖరేషు
లీలాస్వయంవరరసం లభతే జయశ్రీః॥ 1

[illegible] యీగ్రంథము సర్వజ్ఞము [illegible] సమస్తగ్రంథావాపిర [illegible] మను నాగుమనాడు-చింతా [illegible] సర్వోత్కృష్టము యుండుంగాక, చి [illegible] ప్రవర్తింపఁజే [illegible] సర్వోత్కృష్టము యుండుంగాక,చింతా [illegible] సోమగిరియను, మే= [illegible] సర్వోత్కృష్టుఁడై యుండుంగాక, శిక్షా [illegible] =ఐశ్వర్యాదిషడ్గుణసంపన్నుఁడు [illegible] =శిరసు గలిగియు, శ్రీ [illegible] సర్వోత్కృష్టుఁడై యుండుంగాక యత్ శేఖరే [illegible] పల్లవశేఖరేషు=కల్పవృక్ష [illegible] మైనకల్పవృక్షపుఁజిగురుటా

కులశేఖరచేతను చెప్పఁబడియెడుగుణయుం బనుట—లేక, యత్పాద కల్పతరు పల్లవ=ఎవ
నియొక్క పాదములనెడి కల్పవృక్షపుఁ జిగురుటాకులను, శేఖరేషు=శిరోభూషణములుగాఁ గల
వారలయందు అనియు వర్తించరేను, జయశ్రీః=జయలక్ష్మి, లీలా రసం-లీలా=విలా
సముయుక్తమైన, స్వయంవర=తానే వరించుటయందు, రసం=అభిలాషను, లభతే=
పొందుచున్నది, అట్టిగురు వగుసోమగిరియు, శిక్షా గురు వగుభగవంతుఁడును, సర్వో
త్కృష్టులై వర్తించుచుండురుగాక యని పూర్వముతో నన్వయము లేక 'యత్పాద' అనుటను
భగవంతునికే మాత్రము విశేషణముగానైనను గ్రహింపవచ్చును ఇచట పద్యద్వయములందుఁ
పర్యవసానమగువిద్యను తనకుఁ గలిగించినది చింతామణిమంత్రి మనియును, ఆ
పద్యద్వయములలో నుత్తమం బగుభగవద్విషయమునందుఁ దన్నుఁ బ్రవర్తింపఁజేసినది
చింతామణియను వేశ్య యనియును, భగవద్విషయంబునఁ బ్రవర్తించినతనకు భగవత్సా
క్షాత్కారసాధనం బగు నుపదేశము ననుగ్రహించి కృతార్థునిఁజేసినగురువు సోమగిరి య
నియు, సదాచార్యానుగ్రహముంబడసిన తనయందంతర్యామి యై సత్కార్యప్రవృత్తియు
దుష్కార్యనివృత్తియుఁ జేయించునట్టిపరమగురుండై మోక్షపదవి నొసఁగునట్టివాఁడు
భగవంతుఁడ ని యు నుత్తరోత్తరాతిశయముఁ దెలియునది కావుననే వీరికెల్ల మంగ
ళాచరణము గావించుటం బ్రేమాతిశయము కవికిఁ గలిగిన దనియును గ్రహించునది
'భగవాన్' అని జ్ఞానశక్త్యాదిషడ్గుణసంపత్తిని జెప్పుటవలన పరబ్రహ్మమగుట రూఢిం
బఁగుచున్నది యోగిజనధ్యానైకగోచరుఁ డగు పరాత్పరుఁ డయ్యు నస్మాదృశులు వీక్షిం
చుటకై 'శిఖిపిఞ్ఛమౌళిః' శిఖిపిఞ్ఛాద్యలంకారకలితమైన గోపాలవేషమున సుల
భుఁడై శ్రీకృష్ణమూర్తిగా నవతరించెనని భావము మఱియు 'శిఖిపిఞ్ఛమౌళిః' అనువిశేష
ణముచే తక్కిన యవతారములకంటె సౌలభ్యాతియను గలదిగాన శ్రీకృష్ణావతారమునం
దే తనకు భక్త్యతిశయము గలిగిన దనుస్వారస్యమును సూచితమయ్యెడి ఇదియే 'విహా
యశోదండశస్త్రా' ఇత్యాదులందు మీఁద వ్యక్తంబయ్యెడి పాదములను కల్పతరుపల్లవ
ములుగా రూపించుటచే నవి వానివలె సకలాభీష్టప్రదములనియు నతిసుకుమారములని
యు భావము కావుననే వానిని జయలక్ష్మి తానై వరించుచున్నదనఁబడియె వారిస్వరూ
పములనుగాక పాదములను వరించుటచే వారి కత్యంతపరాధీనురా లగుట యూహ్య
ము అట్టిపాదముల నుపాసించువారికి సకలకార్యములందును జయము నిరంతరి సిద్ధిం
చు నని భావము జయలక్ష్మి ఎవ్వరిపాదములను వరింపఁగోరునో, అట్టివారిం గూర్చి
'జయతు' అనుట మిక్కిలి వ్యర్థమేకదా యన్నచో నది ప్రేమాతిశయముచేతను మం
గళాచరణవిధినిబట్టియుఁ జెప్పఁబడినదిగాన వైయర్థ్యము గలుగదు. పాదపల్లవములు
శేఖరములుగాఁ గలవార లనెడియర్థాంతరమందు లోకమున మంచిభూషణములు గల
పురుషులందు కన్య లాశపడునట్లు దత్పాదపల్లవములను శిరోభూషణములుగాఁ గల
వారియందు విజయలక్ష్మి కన్యయై యాశపడెనని భావము.

శా. శ్రీచింతామణి యోగి సోమగిరియున్ శ్రీకృష్ణదేవుండునుం దా
రాచార్యస్థితిఁ జెందఁ దచ్చరణకల్పాంకూరముల్ మౌళిపైఁ
దాచం గల్గినవారిఁ జూచి తనయంకతం దాన లీలన్ శుభ
శ్రీచాతుర్యముతో వరించు జయలక్ష్మీకన్య ప్రౌఢాకృతిన్ 1

తా. చింతామణి యనుమంత్రమును, చింతామణి యను వేశ్యయు, సర్వోత్కృష్టులై వర్తింతురు గాక. కల్పతరువు మేలిచిగుళ్లవంటి యెవ్వరిపాదములను జయలక్ష్మి తానై విలాసముతో వరించునో యట్టిమహాచార్యుం డగుసోమగిరియు మాదృశులకు ప్రవృత్తినివృత్తులఁ గావించు పరమగురుఁడై జ్ఞానశక్త్యాదిషడ్గుణసంపన్నుం డగుపరుం డయ్యును శిఖిపింఛాద్యలంకృతగోపాలవేషమున సకలజనసులభుఁడై యవతరించిన శ్రీకృష్ణదేవుండును సర్వోత్కృష్టులై వర్తింతురుగాక

ఈ కవి తాను గురునిర్దేశపూర్వకముగాఁ బేర్కొని ప్రేమాతిశయమున నాశీర్వదించిన దైవమును లేఁగనువారలను ధిక్కరించుచు శ్రీకృష్ణరూపం బగుపరతత్త్వవస్తువు విలసిల్లుచున్న దని నిర్దేశించుచు దానిచే వస్తునిర్దేశరూపమైన మంగళము నాచరించుచున్నాఁడు.

శ్లో॥ అస్తి స్వస్తరుణీకరాగ్రవిగళత్కల్పప్రసూనాప్లుతం
వస్తు ప్రస్తుతవేణునాదలహరీనిర్వాణనిర్వ్యాకులమ్ ।
స్రస్తస్రస్తనిరుద్ధనీవివిలసద్గోపీసహస్రావృతం
హస్తన్యస్తనతాపవర్గమఖిలోదారం కిశోరాకృతి ॥ 2

టీ. ప్రస్తుత నిర్వ్యాకులమ్-ప్రస్తుత=(అత్యంతమాధుర్యముచే) మిక్కిలి కొనియాడఁగబడిన, వేణు=పిల్లనగ్రోవియొక్క, నాద=ధ్వనియొక్క, లహరీ=ప్రవాహముచేతఁ గలిగిన, ఎడతెగక చేయుంబడుచున్న వేణుగానముయొక్క మాధుర్యమువలననైన సుఖమనుట, నిర్వాణ=సుఖాతిశయముచేతను, నిర్వ్యాకులం=నిశ్చలమై యుండునదియు-వేణుగానధ్వనినైపుణికిఁ జొక్కి చలింపకుండునదియు ననుట, స్వస్తరుణీ ప్లుతం-స్వస్తరుణీ = (ఆ మనోజ్ఞగానధ్వనికి మెచ్చిన) దేవతాస్త్రీలయొక్క, కరాగ్ర = చేతికొనలనుండి, విగళత్ = జాఱుచున్న-పడుచున్న, కల్పప్రసూన=కల్పవృక్షపు పుష్పములచేత, ఆప్లుతం=వ్యాప్తమైనదియు, స్రస్త వృతం-స్రస్తస్రస్త=(కామాతిశయముచే) మాటిమాటికి జాఱినవియు, కావుననే, నిరుద్ధ=అడ్డగింపఁబడినవియు- జాఱనీక పట్టుకొనఁబడినవియు, అగు, నీవి=పోకముళ్లచేత, విలసత్ = ప్రకాశించుచున్న, గోపీసహస్ర=వేవురకొలఁది గోపికలచేత, ఆవృతం=చుట్టఁబడినదియు-గోపికలు మోహాపార

వశ్యమున మాటికి జాఱుచున్న పోకముళ్లను జాఱనీక పట్టుకొనుచు వేపురకోలఁదిని జొట్టు పరివేష్టించి యుండఁగా నొప్పునదియు ననుట, హస్త వర్గం-హస్త=చేతియందు, న్యస్త=పెట్టుకొనఁబడిన, నత=శరణాగతులయొక్క, అపవర్గం=మోక్షము గలదియు-ఆశ్రయించిన భక్తులకు మోక్షమును సిద్ధముగా నొసంగుట కాయత్తమై యుండునదియు ననుట, కావునసే, అఖిలోదారం-అఖిల=(తుచ్ఛము లగు నితర పురుషార్థములిచ్చు దేవతలు) అందఱికంటెను, ఉదారం=(మిక్కిలి యుత్కృష్టమగు మోక్షపురుషార్థము నొసంగుట వలన) గొప్పదియు-లేక, (అతిదుర్లభ మగునట్టి పురుషార్థమును గూడ నొసంగి నతృప్తి యుండునది గావున) మిక్కిలి దాతృత్వము గలదియు, మోక్షమొసంగునట్టి సరిప్వగు గలదయ్యును, కిశోరాకృతి = (సౌలభ్యాతిశయనిరూపక మగు) బాలునియొక్క ఆకారము గలదియు, అగు, వస్తు=వస్తువు-'యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ' అన్నట్లు అసాధారణపరత్వమహిమచే నిట్టిదట్టిదని నిరూపింపరాక, కేవలము వస్తువని మాత్రము నిర్దేశింపఁదగు శ్రీకృష్ణాఖ్యపరబ్రహ్మము, అస్తి=ఉన్నది ఇచట 'హస్త వర్గమ్' 'అఖిలోదారమ్' అనుటచే పరత్వమును, తక్కిన విశేషణములచే సౌలభ్యమును గ్రాహ్యములు వేణుపూరణమువలన సర్వజనాకర్షణమందుఁ గల ప్రయోగలాలిత్యమును కిశోరాకృతివలన సకలాశ్రయణీయత్వహేతు వగు సౌలభ్యాతిశయమును స్ఫురించెడి. ప్రేమాతిశయమున దేవతాస్త్రీలు పూవులుగురిసిరనియు కామపారవశ్యమున గోపస్త్రీలకు పోకముళ్లు జాఱెననియు నూహ్యము మఱియు 'కిశోరాకృతి' యనుటచే బాలుఁడా యిట్లాఁడెనని యాశ్చర్యముచే దేవతలు పువ్వులు విశేషించి(విగళత్) కురిసిరనియు బాలుఁడు గదా యని గోపికలు నిర్భయముగా వేయికోలఁదిని (సహస్ర) పరివేష్టించి యుండిరనియు సారస్యము అపవర్గమును హస్తన్యస్తముగాఁ జెప్పుటచే ఆశ్రితాభీష్టప్రదానమందుఁ గల అత్యంతసన్నాహమును ధ్వనించు ఇంపుగా వేణువు నూఁదుచుఁ జొక్కి నిలిచి దివ్యస్త్రీలు మెచ్చి పూలసోనలు గురియఁగా, గోపకన్యలకు మఱువున పోకముళ్లు జాఱఁగా, విలసిల్లుచున్న కృష్ణాఖ్యబాలరూపము, అపవర్గప్రద మగు పరబ్రహ్మమే కాని వేఱు కాదని యాశయము

శా. కోకల్ జాఱఁగఁ గేలఁ బూని గుముదై గోపాంగనల్ గొల్వ నా
కాస్త్రీల్ దివినుండి కల్పసుమముల్ నిండార వర్షింపఁగా
జోకన్ వేణువినోదనాదలహరిం జొక్కించుచుం జొక్కుచున్
శ్రీకైశోరముఁ బూను దేవుని నతశ్రీముక్తిదుం గొల్చెద 2

టీ. మిక్కిలి పొగడ్తకెక్కిన పిల్లనగ్రోవి నూఁదుచు దానినాదముయొక్క మాధురికేఁ జలింపక చొక్కినిలిచి, మింటనుండి దేవతాస్త్రీలు మెచ్చి పువ్వులసోనలు గురియఁగా, మరులు పెల్లున మాటికి జాఱుచున్న పోకముళ్లను జెరుపుకొనుచు గోపస్త్రీలు వేయి

[illegible] నుండఁగా, నాశ్రయించినవారికి మోక్షము నతిచేత నందుకొని యిచ్చునట్టి సర్వోత్కృష్టపరబ్రహ్మ మయ్యు సౌలభ్యావశమున బాలభావంబున విల [illegible] శ్రీకృష్ణాఖ్యాస్తువు గలదు

[illegible] ఇట్లు [illegible] దని ప్రతిపాదించినవస్తువునకు నమస్కారరూప [illegible] నాచరించుచున్నాఁడు

శ్లో॥ చాతుర్యైకనిధానసీమచపలాపాంగచ్ఛటా మన్థరం
లావణ్యామృతవీచిలాలితదృశం లక్ష్మీకటాక్షాదృతమ్ ।
కాళిందీపులినాంగణప్రణయినం కామావతారాంకురం
బాలం నీల మమీ వయం మధురిమస్వారాజ్య మారాధ్నుమః॥ 3

టీ॥ అమీ=ఈ-సంసారులైనయిమేము, వయం=మేము-ఇదికర్తృ చాతు మన్థరమ్ [illegible] = [illegible] సర్వునకు, ఏక=అద్వితీయమైన-ఒక్కటియేయైన, నిధా [illegible] మేరలైనవియు-[illegible] చాతుర్యముతోఁగూడినవి [illegible] సుక్కులియు నిటుగులుకుచు నిటునటుచలించు [illegible] ఛటా=కాంతిసమూహముచే, మన్థ [illegible] గలవాఁడనుట, లావణ్య [illegible] లాడుకాంతియు నెడ, అమృత=అమృతము [illegible] లాలిత=ముద్దగింపఁబడిన-ఆయలలలో చెలువుగాఁ గూడి [illegible] అత్యంతభాగ్యమును-అనఁ [illegible] ప్రసారమును-అంగా చెలువుగా [illegible] తెలిమెఱుఁగు లతిను [illegible] లక్ష్మీ=శ్రీ [illegible] బడినవాఁడును, ప్రేమ [illegible] గడగంటిచూపులతో నాదఁబడినవాఁ [illegible] కాళిందీ=యమునానదియొక్క, పులిన=ఇసుకదిన్నెల [illegible] అంగణ=[illegible] ఆసక్తిగలవాఁడును-అందునర్తించు [illegible] అంకుర=అనురించుటకు,అత్యు [illegible] ప్రసిద్ధమన్మథాకారమునకు ముట్టుటకుఁ గారణమై [illegible] కారణమైనవాఁడను సారస్యము, [illegible] మధురిమస్వారాజ్యమ్- [illegible] స్వర్గరాజ్యమనుట [illegible] సౌందర్యముయొక్క మహో

విషయవిషామిషగ్రసనగృధ్నుని చేతసి మే
విపులవిలోచనం కి మపి ధామ చకాస్తి చిరమ్॥ 5

టీ మధుర హామ్-మధురతర=మిక్కిలి మనోహరమైన, స్మిత=చిఱునవ్వునియెడు, అమృత=అమృతముచేత, విముగ్ధ=మిక్కిలిసుందరమయిన, ముఖ+అంబురుహామ్=తామరవంటిమొగము గలదియు, మద ప్రచయమ్—మద=మత్తిల్లిన, శిఖి=నెమలియొక్క, పిఞ్ఛ=పురిచేత, లాఞ్ఛిత=గుఱుతుగలదిగాఁ జేయఁబడిన-నెమలిపురి చెరివిన యనుట, మనోజ్ఞ=మనోహరమైన, కచప్రచయమ్ = కురులసమూహము గలదియు, కిమపి=అనిర్వచనీయమైనదియు-ఇట్టిదట్టిదని నిర్దేశింపరానిదియు, అగు, ధామ=తేజస్సు, విషయ గృధ్నుని-విషయ = శబ్దాదివిషయము లనెడి, విష+ఆమిష = విషముతోఁ గూడిన మాంసముయొక్క, గ్రసన=మ్రింగుటయందు, గృధ్నుని = ఆసక్తమైయున్న - విషముగలిసిన మాంసము మొదటఁ జవిచూపి పిదప నెట్లు చంపునో యట్లు మొదట సుఖప్రదములై వెనుక దుఃఖకారకములగు శబ్దాదివిషయములందు తొలుచవికి జేలుపోయి తగులుపడియున్నట్టిదైన యనుట, మే = నాయొక్క, చేతసి = మనసునందు, చిరం=చిరకాలముగా, చకాస్తి=ప్రకాశించుచున్నది. ఇంద్రియగోచరములైన శబ్దాది విషయములను విషామిషమునంటి వని తెలిసికొనఁజాలని నను బోఁటికి అవాఙ్మనస గోచరమై కావున అనిర్వాచ్యమై యొప్పుజ్యోతిని (కిమపిధామ) తెలిసికొను టెక్కడ? అట్టిజ్యోతి మదీయభాగ్యపరిపాకమున విముగ్ధముఖాంబురుహంబును మనోజ్ఞకచప్రచయంబును గలమనోహరాకారముతో నాహృదయంబున వెలుంగుచున్న దని భావము తామరవంటిమొగము చిఱునవ్వుచే మఱింత 'విముగ్ధ'మును, నెఱికురులు నెమలిపురిచే మఱింత 'మనోజ్ఞ'ము నయ్యెనని, యర్థము ముఖాంబురుహమును కచప్రచయమును తమ సహజమనోహరత్వముచే నెట్టిదానినైని ఆకర్షింపఁజాలిన వైనను విషయములందు మిక్కిలి మగ్నమైయున్న నా చిత్తంబును మఱింతదృఢముగా నాకర్షించుటకు స్మితముయొక్కయు శిఖిపింఛముయొక్కయు శోభావిశేషములను సహాయముగాఁ గైకొనియె నని సారస్యము స్మితముయొక్కయు శిఖిపింఛముయొక్కయు రంజకత్వమునకు అమృతశబ్దమును మదశబ్దమును బుష్టికరములు ఇట్టిసహాకారసంపత్తిచే చిత్తము నాకర్షించిన దార్ఢ్యమును 'చిర' శబ్దము ఘోషించుచున్నది.

చ వదలక సహ్యమౌ విషయవాంఛకు లోనయి సంచరించు నా
మది శిఖిపింఛభూషణసమంచితకుంతలభవ్యవేషమున్
మృదుమధురస్మితామృతసమృద్ధముఖాబ్జము లోలదృష్టు లిం
పొదవినదివ్యతేజము సమున్నతి నున్నది నిత్యసిద్ధమై. 5

తా॥ మిక్కిలియుఁ జెలువారు చిఱునవ్వుచే మఱింతసుందరం బగుమోముఁదామరయు, మత్తిల్లిన నెమిలిపురిచే మనోహరంబు లగు నెఱికురులును, మిగుల విశదములై చెన్నారుకన్నులును, గలిగినదై యిట్టి దట్టి దని నిరూపింపరాని తేజస్సు, విషముతోఁ గూడిన నంజుడువలె సుఖదుఃఖమిళిత మై యుండు విషయములందుఁ దగులువడి యున్న నా హృదయము నాకర్షించి యందు చిరకాలముగా వెలుఁగుచున్నది.

అవ కవి నిజహృదయంబున సౌలభ్యానురూపము లగు రూపచేష్టావిశేషములతోఁ బ్రకాశించుచున్న జ్యోతి యట్లె మఱియుం బ్రకాశించుఁగాక యని ప్రార్థించుచున్నాఁడు

శ్లో॥ ముకుళాయమాననయనామ్బుజం విభో
ర్మురళీనినాదమకరన్దనిర్భరమ్।
ముకురాయమాణమృదుగణ్డమణ్డలమ్
ముఖపఙ్కజం మనసి మే విజృమ్భతామ్॥ 6

టీ॥ ముకు ... మ్బుజం-ముకుళాయమాన = మొగిడినట్లున్న - ముకుళించినవానివలె నాచరించుచున్న, నయన అమ్బుజమ్=కన్నుఁదామరలు గలదియు-తామరలవంటి కన్నులు మోడ్చినది యనుట, కన్ను మోడ్చుట యేలన-మురళీ ... ర్భరం మురళీ=పిల్లఁగ్రోవియొక్క, నినాద=ధ్వనియనెడి, మకరంద=తేనెచేత, నిర్భరం=భరింపరానిదియు-మిక్కుటమైనది యనుట-మురళి రవళి యనెడి మిక్కుటమైన తేనె గలది యని యర్థము - మిక్కుటమైన తేనియవలె నత్యంతిమధురమును నతిబహుళము నైన వేణుధ్వని గలదియు నని భావము, ఈ వేణుగానమందలి పారవశ్యముచే కన్ను లరమోడ్చినవని తెలియుచున్నది, మఱియు, ముకు ... మణ్డలమ్-ముకురాయమాణ=అద్దమువలె నాచరించుచున్న-అద్దమువలె నిద్దమై నిగనిగ లీనుచున్న యనుట, మృదు=మెత్తని, గణ్డ=చెక్కులయొక్క, మణ్డలం = గుండ్రనిప్రదేశము గలదియు-వేణుపూరణముచే నుబ్బి మఱింత గుండ్రనై నిగనిగలాడు నునుబుగ్గలు గలదియు ననుట, అగు, విభోః=ప్రభువు (అయిన శ్రీకృష్ణదేవుని) యొక్క, ముఖపఙ్కజమ్ = మోముఁదామర-తామరవంటి నెమ్మొగము, మే=నాయొక్క, మనసి=మనస్సునందు, విజృమ్భతామ్=చెలఁగునుగాక-పయింబయి ప్రకాశించునుగాక- వేణుగానస్థితియందు, అరమోడ్చిన కన్నుఁదమ్ములును, తేనియలుగాఱు వేణురవళియు, నిగనిగలాడు నునుబుగ్గలును ముఖారవిందముయొక్క సౌందర్యాతిశయమునకు, ముఖ్యావయవములు గాన యామూఁడు నిట చెప్పఁబడినవి.

మ॥ మురళీనాదమరందబిందులహరీసమ్మోదంబుచే లోచనాం
బురుహాంబుల్ ముకుళింప నోష్ఠమణిసాంద్రపుల్ మీఱ నాదర్శభా

సురగండస్థలి యొప్ప ప్రస్తచికురస్తోమంబు ఫాలంబుపై
మురువుల్ సూపఁ జెలంగు కృష్ణవదనాంభోజంబు భావించెదన్. 6

తా॥ పిల్లనగ్రోవి యూదునపుడు కొంచెము మొగిడియున్న కన్నుఁదమ్ములు మిక్కిలి తేనియలొలుకు మురళిరవళియు, ఊదుటచే నుబ్బి యద్దమువలె నిద్దమై నిగనిగలాడు గుండ్రని నునుబుగ్గలును, గలదై, తామరవలెఁ గోమరారుకృష్ణునిముద్దుమొగము నామనస్సున మిక్కిలి చెలఁగుచుండుఁగాత

అవ॥ ఇట్లు మనస్సున విజృంభించువస్తువు నావాక్కునను విజృంభించుఁ గాత మనుచున్నాఁడు

శ్లో॥ కమనీయకిశోరముగ్ధమూర్తేః, కలవేణుక్వణితాదృతాననేన్దోః ।
మమ వాచి విజృమ్భతాం మురారేః, మధురిమ్ణః కణికాపి కాపి కాపి ॥

టీ॥ కమ మూర్తేః-కమనీయ=కోరఁగాఁ దగినదియు, కిశోర=బాల్యముతోఁ గూడినదియు, ముగ్ధ=సుందరమైనదియు, నగు, మూర్తేః=దేహముగలవాఁడును, సహజముగానే 'ముగ్ధ' మైనది మఱి (కిశోర) బాల్యముచే మిక్కిలియు ముద్దులు గారుచున్నది-కావున నది మఱిమఱి మామటకు (కమనీయ) ఆశింపఁదగినది యని యర్థము; మఱియు, కల నేన్దోః-కల=అవ్యక్తమధురమైన, వేణు=పిల్లఁగ్రోవియొక్క, క్వణిత=ధ్వనిచేత, ఆదృత=ఆదరింపఁబడిన-ఇచట ఆదరించుట యనఁగా ఒప్పిదముగా కూడుట గాన వేణుధ్వని యొప్పిదముగాఁ గూడియున్న యనుట, ఆనన ఇందోః=ముఖచంద్రుఁడుగలవాఁడును-చంద్రునివంటి మొగము గలవాఁ డనుట-ముఖమే చంద్రునివంటిది అందును అవ్యక్తమధురమైన మురళిధ్వని యొప్పిదముగాఁ గూడి యుండుటచే నది మఱింత సొంపు లొలుకుచున్నదని యర్థము, ఇట్టివాఁడైన, మురారేః=శ్రీకృష్ణునియొక్క, మధురిమ్ణః=సౌందర్యముయొక్క, కాపికాపి=ఏదో యొక్కింత - మిక్కిలియు స్వల్పమైన యనుట, కణికా అపి=లేశమైనను-ఆసౌందర్యమందు అత్యంతసూక్ష్మభాగమైనను, మమ=నాయొక్క, వాచి=వాక్కునందు, విజృమ్భతామ్=చెలఁగునుగాక ఆచక్కఁదనమందు ఆవంతయైనను నేను వర్ణింపఁగలుగుదును గాక యను యర్థము 'మధురిమ్ణః' అనుటకు తీయని యని యర్థాంతరమునుబట్టియు, 'వాచి' యనుశబ్దమును బట్టియు 'కృష్ణుని చక్కఁదనమనెడి తీయని యమృతమం దొకచిన్నబిందువైనను నానాలుక యందుండఁబడునుగాక' యను నర్థమును ధ్వనింపఁచున్నది మధురిమమునకు (సౌందర్యమునకు) ముగ్ధమూర్తియు ఆననేందువును గారణములు ముగ్ధమూర్తికి కమనీయకైశోరమును, ఆననేందువునకు కలవేణుక్వణితమును పోషకములు ఇట్లు సౌందర్యము వెల్లిగొని వాక్కునకు మిక్కిలి అలవిగాకుండుటచే దానిని వర్ణించుటయే తలఁపరాదు అయినను అందు రవ్వంతయైనను కృష్ణానుగ్రహముచే వర్ణింపఁగలుగుదునుగాక యని యాశయము.

మ॥ కలవేణుక్వణితాదృతాననము రాకాచంద్రసాంద్రద్యుతిం
దిలకింపం గమనీయముగ్ధశిశుమూర్తిస్ఫూర్తి వర్తిల్లు ను
త్పలపత్త్రోజ్జ్వలనీలవర్ణు గుణసంకథామాధురీసాధురీ
తులలో నించుకయైన నావచనసందోహంబులం జెందెడున్ 7

తా॥ చూడంజూడఁగా మఱిమఱి యాశలు గొలుపునట్టి చక్కఁదనమును బాల్యమును గలదేహముగలిగి, అవ్యక్తమధురమైన వేణుధ్వనిచే మఱింతమనోహరమై చంద్రునివలెఁ బ్రకాశించుచున్న ముఖముతోఁ గూడి, బెడఁగారుచున్న శ్రీకృష్ణునియొక్క యప్పటియపూర్వసౌందర్యాతిశయమును, అంతయు వర్ణింపఁ జాలనివాఁడ నైనను, మిక్కిలి యించుకంతయైనను వర్ణింపఁగలుగుదునుగాక.

అవల ఆజ్యోతి తాను వేఁడికొన్నట్లు తనవాక్కునందును విజృంభింపఁగా దానిని మంగళాశాసనము సేయుచున్నాఁడు.

శ్లో॥ మదశిఖణ్డిశిఖణ్డవిభూషణం
మదనమన్థరముగ్ధముఖామ్బుజమ్।
వ్రజవధూనయనాఞ్చలవఞ్చితం
విజయతాం మమ వాఙ్మయజీవితమ్॥ 8

టీ. మద షణం-మద=మత్తిల్లిన, శిఖణ్డి=నెమిలియొక్క, శిఖణ్డ=పురియనెడి, విభూషణం=భూషణముగలదియును - నెమిలిపురిని జెరువుకొన్నదియనుట, మదన.. మ్బుజమ్-మదన=మన్మథునిచేత, మన్థర=బరువైన-మన్మథావేశము మిక్కుటముగాఁ గల, ముగ్ధ=సుందరమైన, ముఖ అమ్బుజమ్=మోముఁదామర గలదియు-తామరవలె చెలువుగానున్న మొగము మరులువెల్లుచే మఱింతసుందరముగా నున్నదనుట, ఇట్లు మిక్కిలి మన్మథవికారము కలిగియుండుటచేతనే, వ్రజ ఞ్చితమ్-వ్రజవధూ=గొల్లపడఁతులయొక్క, నయన=కన్నులయొక్క, అఞ్చల=కొనలచేత-కడగంటిచూపులచేత ననుట, వఞ్చితం=వంచింపఁబడినదియు - ఆకడగంటి చూపులకు లోబడి వారివశమై తిరుగుచున్నదియనుట, నయనములకన్న నయనాంచలములు మఱింతమోహాకరములు గాన వంచించి వశము చేసికొన్నవని భావము ఇట్టిపూర్వోక్తలక్షణములు గలదియై, మమ=నాయొక్క-వాఙ్మయజీవితం-వాఙ్మయ=కవిత్వమునకు, జీవితం=జీవనమైనవస్తువు-దేనిచేతనే నాకు కవిత్వము పుట్టెనో యావస్తువనుట విజయతాం=సర్వోత్కర్షము కలిగియుండునుగాక.

ఉ॥ చక్కనిముద్దుమోము సుమసాయకుపెక్కుల ధిక్కరింపఁగాఁ
జొక్కపునెమ్మిబోదనునుసోగసరంబు శిరంబునందుఁ జెం

పెక్క వ్రజాంగనాజననికరేక్షణవంచిత మైననాదుస
ద్వ్యక్కృతవాక్యజీవిత మహాజాండకటాహము నిండి యుండెడిన్. 8

తా॥ చక్కనినెమిలిపురిని జెరువుకొనినముఖారవిందమును మఱింతసుందరము గా వింపుచున్నమరులు పెల్లున, గొల్లగుబ్బెతలకడగంటిచూపులకు లోనయి-వారివెంటఁ దిరుగుచును నాకవిత్వమునకు ప్రాణమై రాణించువస్తువు సర్వోత్కృష్టమై వర్తించుఁగాతఁ.

అవ ఇట్లు కవిత్వమును గృపసేసినవస్తువును భక్తికృతజ్ఞతాపూర్వకముగా రెండుశ్లోకముల నాశ్రయించుచున్నాఁడు

శ్లో॥ పల్లవారుణపాణిపఙ్కజసఙ్గివేణురవాకులం
ఫుల్లపాటలపాటలీపరివాదిపాదసరోరుహమ్ ।
ఉల్లసన్మధురాధరద్యుతిమఞ్జరీసరసాననం
వల్లవీకుచకుమ్భకుఙ్కుమపఙ్కిలం ప్రభు మాశ్రయే ॥ 9

టీ॥ పల్ల ... కులమ్-పల్లవ=చిగుళ్లవలె, అరుణ=ఎఱ్ఱనైన, పాణిపఙ్కజ=కేలుఁదమ్మితో-తామరవంటి చేతితో, సఙ్గి=కూడియున్న, వేణు=పిల్లఁగ్రోవియొక్క, రవ = ధ్వనియందు, ఆకులమ్=ఆసక్తమైనవాఁడును, లేక, రవ=ధ్వనిచేత, ఆకులమ్=నిండినవాఁడును, వేణుధ్వని మిక్కిలిగలవాఁడనుట, ఫుల్ల ... రుహమ్-ఫుల్ల=వికసించిన, పాటల=కలుగొట్టుపూవులయొక్క, పాటలీ=ఎఱుపును, పరివాది=దూషించుచున్న, పాదసరోరుహమ్=అడుగుఁదమ్ములు గలవాఁడును, తామరలవంటిచరణములు గలవాఁడనుట; ఉల్ల ... సాననమ్-ఉల్లసత్=ప్రకాశించుచున్న, మధుర=చక్కనైన- తీయనైన, అధర=మోవియొక్క, ద్యుతి=కాంతులయొక్క, మఞ్జరీ=గుత్తులచేత-మోవిని గుత్తులవలె గాయుచున్న యెఱ్ఱనికాంతులచేత ననుట, సరస=రసముతోఁ గూడిన, సౌఖ్యరసమునుఁ గలిగించునట్టియనుట, ఆననం = ముఖముగలవాఁడును, వల్లవీ ... పఙ్కిలమ్-వల్లవీ=గోపికలయొక్క, కుచకుమ్భ=కుంభములవంటి స్తనములయందలి, కుఙ్కుమ=కుంకుముచేతను, పఙ్కిలం=రొంపిగలవాఁడును-గొల్లపడుచులచన్నులయందలికుంకుము దట్టముగా నంటుకొని రొంపియైయున్నదేహము గలవాఁడనుట, అగు, ప్రభుమ్=(ఆశ్రితరక్షణమునకు) సమర్థుండైనకృష్ణుని, ఆశ్రయే=ఆశ్రయించుచున్నాను. కవియిచట శ్రీకృష్ణునిమూర్తినంతయును నెఱుపుగావించినాఁడు చిగుళ్లవంటి చేతులును కలుగొట్టుపూవులవంటిపాదములును మోవియును సహజముగా నెఱ్ఱనివి తక్కినయవయవములు నల్లనివిగాన వానిలో మొగమునకు మోవియొక్క ద్యుతిమంజరులచేతను తక్కినదేహమునకు గోపికలకుచకుంకుమము రొంపి చేతను ఎఱుపుఁగూర్చినాఁడు కుచకుంకుమముచే పంకిలమైనాఁ డనుటచే పెక్కుగోపికల కుచాశ్లేషము స్ఫురించెడిని ఇట్లు మేనంతయు నెఱ్ఱగాఁ గానిపించుటచే ఎఱ్ఱనిపూవులు పూచినసల్లనిద్రుమామువలెఁ జూపట్టెనని తాత్పర్యము ధ్వనించుచున్నది

ఉ. పల్లవకోమలం బయినపాణితలంబునఁ దేనెమోవి రం
జిల్లెడుమోముఁదమ్మిపయిఁ జేర్చినవేణువు మ్రోయఁ జొక్కుచు
న్వల్లవకామినీజనఘనస్తనకుంకుమపంకభాసి యా
వేల్లితపాటలారుణనవీనపదాబ్జు విభుం దలంచెదన్ 9

తా. కలుగొట్టుపూవులవంటి పాదములతో నిలిచి చిగుళ్లవలె నెఱ్ఱనైన చేతులతో వేణువును బట్టి రవళిని జెలంగం జేయుచు, కెమ్మోవికాంతులు పువ్వుగుత్తులవలె గుమురుకొని నెమ్మొగమునందుఁ బ్రసరింపఁగా, నట్టిసొంపును జూచి మరులుగొని గోపికలు కౌఁగిలించుకొనునపుడు వారికుచములయందలి కుంకుమము తనదేహమునందు దట్టముగా నంటుకొని రొంపిగొనఁగా, నాశ్రితరక్షణసమర్థుఁ డై యొప్పు కృష్ణుని నాశ్రయించెదను

శ్లో॥ అపాఙ్గరేఖాభి రభఙ్గురాభి, రనఙ్గలేఖారసరఞ్జితాభిః ।
అనుక్షణం వల్లవసున్దరీభి, రభ్యర్చ్యమానం విభు మాశ్రయామః॥

టీ. వల్లవసుందరీభిః = గొల్లచెలువలచేత, అన  రఞ్జితాభిః-అనఙ్గ = మన్మథునియొక్క, లేఖా = పత్రికలయొక్క, రస = సారస్యముచేత-పత్రికలవలె రసమును గలిగించు విన్నాణముచేత, రఞ్జితాభిః = మనోహరములుగాఁ జేయఁబడినవియు - మన్మథుఁడు పంపినజాబులవలె శృంగారరసమును ఉద్దీపింపఁజేయు శక్తివలన మనోజ్ఞములుగాఁ గావింపఁబడినవియు ననుట, అభఙ్గురాభిః=వంకరలేక నిడుదలై సొగసవియు, అగు, అపాఙ్గ రేఖాభిః-అపాఙ్గ = కడగన్నులయొక్క-- కడగంటిచూపులయొక్క, రేఖాభిః=పంక్తులచేత, అనుక్షణం=మాటిమాటికి, అభ్యర్చ్యమానం=పూజింపఁబడుచున్నవాఁడగు, విభుమ్ = ప్రభుండైన కృష్ణుని, ఆశ్రయే = ఆశ్రయించుచున్నాను అభంగురములైన రేఖ లనుటచే లేఖలవలె నుండెడు సామ్యము సిద్ధించుచున్నది అవి అత్యంతమోహనములైన యపాంగములయొక్క అభంగురరేఖ లగుటచె జగన్మోహనుఁడైన యనంగునియొక్క లేఖలుగా రూపింపఁబడినవి అపాంగరేఖలు అభిప్రాయములను జెప్పకయే రహస్యముగా లేఖలవలెఁ దెలుపుటచే లేఖ లనఁబడినవి మఱియు, లేఖలు తమ్ముఁ బంపువారిసందేశమును దెలుపునట్లే అపాంగరేఖలనెడిలేఖలు మన్మథప్రేరితములైనవి గావున మన్మథునిసందేశమును దెలుపును అనఁగా మన్మథుఁడు గోపికల నావేశించి యుండుటను దెలుపునని భావము లేక, రాజుపంపులేఖ యెట్లు ప్రజలకు ఆజ్ఞ సేయునో, యట్లే త్రిలోకరాజ్యము వశమైయుండు మన్మథునియీలేఖలును కృష్ణుని కాజ్ఞ సేయును అనఁగా 'వ్రజవధూనయనాఞ్చలవఞ్చితమ్' అన్నట్లు గోపికలకు వశవర్తియై యుండునట్లు నియమించుననియు భావ మూహ్యము ఆయపాంగరేఖలు మన్మథోద్దీపకము లని యాశయము. 'అనుక్షణమ్' అనుటచే గోపికలకామాతిశయము దెలియుచున్నది కావుననే వారిచే కేవలము 'అర్చ్యమానుఁ'డు గాక 'అభ్యర్చ్యమా

నుఁ' డయ్యె 'అపాంగరేఖ' లచే 'అభ్యర్చ్యమానుఁ' డనఁగా భక్తులయర్చనలచే నెట్టిప్రీతియో గోపికలయపాంగరేఖలచేతను అట్టిప్రీతిని బొందు నని భావము 'అభి' యను ఉపసర్గ ఆప్రీతియొక్క అతిశయమును దెలుపుచున్నది

ఉ॥ ఇంచుక యైనఁ జాలు నని యెంచక వ్రేతలమించుఁబోండ్లు క్రొ
మ్మించులమించు లీనెడు నమేయమనోభవమాధురీరసో
దంచితచారుచంచలదృగంచలధారల సారె పూజఁ గా
వించఁగఁ జెల్వు మీఱువిభు వేణునినాదవినోదుఁ గొల్చెదన్ 10

తా॥ గోపసుందరులు, మన్మథుఁడు పంపు చీట్లవలె మరులు కొలుపునట్టి నిడు వాలుఁగడగంటిచూడ్కులచాలును మాటిమాటికి నిగుడ్చుచుఁ దనకు మిక్కిలి ప్రీతి గలిగింపఁగా వెలుఁగువిభుఁ డగు కృష్ణుని ఆశ్రయించెదము

అవ॥ తా నాశ్రయించినజ్యోతిని తనహృదయమునందు పొడసూపునట్లు ఏడుశ్లోకములచేఁ బ్రార్థించుచున్నాఁడు

శ్లో॥ హృదయే మమ హృద్యవిభ్రమాణాం
హృదయం హర్షవిశాలలోలనేత్రమ్ ।
తరుణం వ్రజబాలసున్దరీణాం
తరళం కిఞ్చన ధామ సన్నిధత్తామ్ ॥ 11

టీ॥ హృద్యవిభ్రమాణాం - హృద్య=మనోహరములైన, విభ్రమాణాం=విలాసములయొక్క, హృదయం=సారమైనదియు-విలాససర్వస్వమైనది యనుట, లేక 'అశ్వహృదయమ్' 'అక్షహృదయమ్' ఇత్యాదిప్రయోగములందు హృదయశబ్దమునకు రహస్యశాస్త్ర మని యర్థముగాన విలాసరహస్యములను ప్రతిపాదించుశాస్త్ర మైనదియు ననియర్థము మనోజ్ఞములైన విలాసవిశేషములు ప్రకాశించునది యనుట హర్ష నేత్రమ్ - హర్ష = సంతోషముచేత-విశాల = మిక్కింతవిరివియై, లోల = చంచలములైన - బెళుకులీనెడు, నేత్రమ్ = కన్నులుగలదియు, తరుణమ్=యౌవనముగలదియు, కావుననే, వ్రజ రణామ్ - వ్రజ = వ్రేపల్లెయందలి, బాల = లేఁబ్రాయము గల, సున్దరీణామ్ = చెలువలకు, తరళమ్ = చపలమైనదియు- వారికొఱకు చాపల్యముగలది యనుట, కిఞ్చన = ఇట్టిదట్టిదని చెప్పనలవికానిదియు, అగు, ధామ = తేజస్సు, మమ = నాయొక్క, హృదయే = హృదయమునందు, సన్నిధత్తామ్=సన్నిధిగలిగియుండును గాక లేక, హృద్యవిభ్రమాణాం = మనోహరములైన విలాసములు గల, వ్రజబాల సున్దరీణామ్ = గొల్లప్రాయపుచెలువలకు, హృదయమ్ = ప్రాణపదమైనదియు - లేక వారియభీప్సితసర్వస్వ మైనదియు - లేక 'హృత్+అయితే' అను వ్యుత్పత్తిచే, వారి హృదయములను బొందినదియు, తరుణమ్ = లేఁజవ్వనముగలదియు, కావుననే, తరళమ్ = చంచల మైనదియు, స్థిరముగా సన్నిధానము నేసియుండనిదియు, అగుధామము

అనియు నర్థము సేయవచ్చును ఐ స్తువో అనిర్వాచ్యమైన తేజస్సు అది యట్టియ ప్రాకృతస్వరూపముతో నాహృదయమునఁ దోఁచెనేని నే ననుభవింప శక్తుఁడను గాను కావున విలాసంపువగలును వాలుఁజెళుకుఁగన్నులును యౌవనంపుసొంపును గలిగి జవరాం డ్ర వెంబడి తిరుగుచు, శృంగారరసము లొలుకుచున్నరూపముతో నాహృదయము నందుఁ బొడసూపునుగాక యని కవి ప్రార్థనము

ఉ. మంజువిలాసవిభ్రమసమగ్రమహాశ్రయమున్ వ్రజభామినీమనో
రంజకయౌవనాకరము రాజితహార్ద విలాసదృక్ప్రభా
పుంజము పింఛభూషణవిభూషితధామము నెమ్మి నామనః
కంజనివాస మై మనుచుఁ గావుత సత్కరుణాధురీణ మై 11

తా. మనోహరములగు విలాసములు గులుకుచు, హార్దముచే మఱింతవిశాలవములైన బెళుకుఁగన్నులు గలిగి, యౌవనంపుఁదమిచే గొల్లవూపజవరాండ్రకు లోనయి వర్తించునట్టి యనిర్వాచ్యతేజస్సు నామనస్సునందుఁ బొడసూపుఁ గాత

అవ శ్రీకృష్ణునిపాదాబ్జములను స్తుతించుచున్నాఁడు

శ్లో॥ నిఖిలభువనలక్ష్మీనిత్యలీలాస్పదాభ్యాం
కమలవిపినవీథీగర్వసర్వఙ్కషాభ్యామ్ ।
ప్రణమదభయదానప్రౌఢిగాఢోద్ధతాభ్యాం
కిమపి వహతు చేతః కృష్ణపాదామ్బుజాభ్యామ్ ॥ 12

టీ. నిఖిల ...లీలాభ్యామ్-నిఖిల = సమస్తములైన, భువన = లోకములందలి, లక్ష్మీ=లక్ష్మియొక్క, కాంత్యధిదేవతయొక్క, నిత్య=ఎడతెగని, లీలా=విలాసక్రీడలకు, ఆస్పదాభ్యామ్=స్థానములైనవియు, లోకములందలి శోభాసంపత్తియంతయు ఎపుడును అందు వన్నెలు చూపుచుండునని యర్థము, మఱియు, కమల...షాభ్యామ్ - కమల విపిన=పద్మవనములయొక్క-తామరతంపరలయొక్క, వీథీ=పంక్తులయొక్క, గర్వ = గర్వమును-మనోజ్ఞత్వముయొక్కనిక్కును, సర్వఙ్కషాభ్యామ్=అంటటిని బోఁగొట్టు నవియు-తామరతంపరవరుసలయొక్క, చెలువంపునిక్కు నంతయు కొంచెమైనను నిలువక నిర్మూలము గావించునవియనుట; ప్రణమ...ద్ధతాభ్యామ్ - ప్రణమత్ = నమస్కరించువారలకు, అభయదాన=అభయము నిచ్చుటయొక్క, ప్రౌఢి = ఆధిక్యమునందు-మిక్కిలి యభయమిచ్చుటయం దనుట, గాఢ=మిక్కిలి, ఉద్ధతాభ్యామ్=విజృంభించియుండునవియు - నమ్రులకు మీఁదుమిక్కిలి యభయమిచ్చువిషయమునందు ఎంతయు నుత్సాహముతో నాయత్తమై యుండునవియనుట, అగు, కృష్ణపాదామ్బుజాభ్యామ్=శ్రీకృష్ణునిచరణారవిందములచేత, చేతః=నామనస్సు, కిమపి=చెప్పనలవికానిసంతోషమును, వహతు=వహించుఁగాక. ఇచట కేవలలక్ష్మిని జెప్పక 'నిఖిలభువన' ములలక్ష్మి యనుటచే

లోకములలోని లక్ష్ములనన్నిటిని ఏర్చి కూర్చి చేయఁబడుటచే, ఈపాదములలక్ష్మి నిరుప మానమైనదనియు, నిత్యశబ్దముచే తక్కినలక్ష్ములవలె అనిత్యము గాక అది నిత్య మైన దనియు స్ఫురించెడి కేవల 'కమల'మును చెప్పక కమలముయొక్క 'విపినపఙ్క్తి' లను చెప్పుటచే తామరతంపరలన్నింటి యొప్పులను కుప్పచేసినను దానినిగూడ అవి నిరసిం పఁజాలినంత నిరతిశయమైనదనియు, 'సర్వంకష' శబ్దముచే ఆనిరసించుటయొక్క ప్రౌ ఢత్వమును దానిచే వానిశోభాప్రకర్షమును దెలియుచున్నవి కేవల 'మభయదాన' మనఁగాక 'అభయదానప్రౌఢి'యందు 'ఉద్ధత'ములైన దనుటచే ఆదానమును కొలఁదికి మీఱనిచ్చునట్టి కారుణ్యాతిశయము గలదనియు, ఉద్ధతత్వమును 'గాఢ' మైన దనుట చే ఆ కరుణాతిశయముయొక్క ఔత్కట్యమును సూచితము లయ్యెడిని ఇట్లు నిరవధి కాతిశయలక్షణలక్షిత మైన కృష్ణపాదాంబుజములచే నామనస్సు నిరవధికాతిశయ మైనదేదో కలిగియున్నది దానిని సంతోషమని చెప్పుట చాలదు కావున 'కిమపి' 'ఏదోయొకటి' యని మాత్రము చెప్పెదననిభావము మఱియు అంబుజములందు లక్ష్మి యున్నది కృష్ణపాదములనెడి యంబుజములందో నిఖిలభువనలక్ష్మియున్నది మఱియు నవి తక్కినయంబుజములన్నిటికంటె విలక్షణము లైనవనియుఁ దాత్పర్యము స్ఫురించెడి

మ॥ లలితాశేషదిశాధినాథనగరీశ్రీలక్ష్మీవిలాసాస్పదం
బులు నీరేరుహగర్వసర్వవిభవశ్రీప్రోన్మూలనశ్రీపదం
బులు వందారుమనోరథార్థఘటనాశ్రీపూర్ణానుకంపాస్పదం
బులు శ్రీకృష్ణపదంబు లూని మన మాశ్రీమోదంబునం బొందెడిన్

తా॥ సకలలోకంబులందలి సిరులకు చెలువారుపట్టులై తామరపువ్వులం దెగడు నట్టివిట్టులై శరణాగతులకు మీఁదుమిక్కిలి యభయ మొసంగుటయందు మిక్కిలి యుత్సాహము గలిగియున్న చిన్నికృష్ణునియడుగుఁదమ్ములు నామనంబున కింతింతనరాని సంతసంబును గూర్చుచున్నవి

అవలోచనములను వర్ణించుచున్నాఁడు

శ్లో॥ ప్రణయపరిణతాభ్యాం ప్రాభవాలమ్బనాభ్యామ్
ప్రతిపదలలితాభ్యాం ప్రత్యహం నూతనాభ్యామ్।
ప్రతిముహురధికాభ్యాం ప్రస్నువల్లోచనాభ్యామ్
ప్రభవతు హృదయే నః ప్రాణనాథః కిశోరః ॥ 13

టీ॥ ప్రణయపరిణతాభ్యామ్-ప్రణయ = ప్రేమచేత, ఆశ్రితులయెడల అనురక్తి యందు, పరిణతాభ్యామ్=పరిపక్వములైనవియు, భక్తులయెడ పరిపక్వమైనప్రేమ గలవి యనుట- ఇది సౌలభ్యసూచకము; ప్రాభవ ఆలమ్బనాభ్యామ్- ప్రాభవ=ప్రభుత్వము నకు, ఆలమ్బనాభ్యామ్=ఆశ్రయములైనవియు, ఐహికాముష్మికసామ్రాజ్యాధిపత్యమును

దెలుపునట్టి గరువంపురీవి గులుకునవియు ననుట-ఇది పరత్వసూచకము, ప్రతిపదలలితాభ్యామ్-ప్రతిపద=అడుగడుగునకు-ప్రతిక్షణమును అనుట, లలితాభ్యాం=సుందరములైనవియు-ఇది సౌలభ్యమునకుఁ బోషకము, ప్రత్యహం=ప్రతిదినమును, నూతనాభ్యామ్=క్రొత్తలైనవియు-ఇది సౌలభ్యమును జగన్మోహనముఁ గావించినది-మఱియు నీరెండు విశేషణములచేత 'ప్రతిక్షణం యన్నవతాముపైతి,తదేవరూపం రమణీయతాయాః-క్షణక్షణమును ఏది క్రొత్తక్రొత్తగా నీటుగులుకునో యదియే రమణీయత్వమునకు రూపము' అనఁబడు రామణీయకము ప్రతిపాదింపఁబడినది, ప్రతిముహుః=మాటిమాటికి, అధికాభ్యామ్=(విలాసమునందుఁ గాని ప్రభుత్వంపురీవియందుఁ గాని) హెచ్చు అగునదియు-ఇది పరత్వసౌలభ్యప్రకాశకము, ఇట్టివి యగు, ప్రస్నువత్ లోచనాభ్యామ్-ప్రస్నువత్=మిక్కిలి(కారుణ్యరసము) ఒలుకుచున్న-లేక, ఆశ్రితాభీష్టములను గురియుచున్న, లోచనాభ్యామ్=నేత్రములతోడ, ప్రాణనాథః=మాజీవితమునకు అధినాథుఁడైన-మాకాంతయు ఏలికయైన, కిశోరః=బాలుఁడు-చిన్నికృష్ణుఁడు, నః=మాయొక్క, హృదయే=చిత్తమందు, ప్రభవతు=కలుగుఁగాక- మాకు ధ్యానగోచరుం డగుఁ గాక యనుట, 'ప్రాణనాథ'శబ్దము అంతర్యామిత్వలక్షణమైన పరత్వమునకును, 'కిశోర'శబ్దము అవతారప్రయుక్తమైన సౌలభ్యమునకును సీమలు ఇట్లు పరత్వసౌలభ్యములుగల వస్తువగుటచేతనే తదీయలోచనములకును, పరత్వసౌలభ్యనిరూపకములైన విశేషణములను కవి గూర్చినాఁడు

చ ప్రతిదినముఁ విలాసరసవిభాసుర మై నిరతంబుఁ జూచినన్
మతిహిత మై ప్రభుత్వమహిమంబున కెల్లను బట్టుఁగొమ్మ యై
యతులదయాకళోదితము లై విలసిల్లెడుకన్నుదోయితో
సతతముఁ బ్రాణబంధుఁ డగుచక్కనిబాలుఁడు దోఁచుఁ గావుతన్

తా మిక్కిలి ప్రేమను నూపుచు, ప్రభుత్వమును బ్రకాశింపఁజేయుచును, క్షణక్షణమును సొబగై, నాఁడునాఁటికి వింతయై, మాటిమాటికి మురువు హెచ్చుచు, ఇష్టార్థములఁ గురియుచున్నట్టి కన్నుఁగవతో ప్రాణేశ్వరుఁడైన చిన్నారికృష్ణుఁడు మాహృదయమునందుఁ బొడసూపును గాక

శ్లో॥ మాధుర్యవారిధిమదాన్ధతరఙ్గభఙ్గీ
శృఙ్గారసఙ్కలితశీతకిశోరవేషమ్ ।
ఆమన్దహాసలలితాననచన్ద్రబిమ్బ
మానన్దసంప్లవ మనుప్లవతాం మనో మే ॥ 14

టీ మాధుర్య . వేషమ్-మాధుర్య=సౌందర్యమనెడి,వారిధి=సముద్రముయొక్క, మద+అన్ధ=మదముచే కన్నుగాననివైన-మిక్కుటముగా విజృంభించుచున్నవైనయనుట,

తరఙ్గ=అలలయొక్క, భఙ్గీ=పంక్తులరూపముగా నున్న, శృఙ్గార = శృంగారరసము తోడ, సఙ్కలిత=కూడినట్టి, శీత=చల్లని-చూచువారికన్నులకు సుఖప్రదమైనట్టియనుట, కిశోరవేషం=బాలునియాకారముగలదియు-ఇట సౌందర్యమును సముద్రముగాను అందు పొంగి పారలుచున్న యలలే శృంగారరసముగాను రూపితములైనవి కావున సౌందర్యము మిక్కిలి విజృంభించి శృంగారరస మొలుకుచున్నదని యర్థము. అట్టిశృంగారరసముచేత ఆర్ద్రమగుటచే కిశోరవేషము శీతముగానున్నదని చమత్కారము, మఱియును, ఆమన్ద . బిమ్బమ్-ఆమన్దహాస=కొంత నెఱసిన చిఱునవ్వుచేత, లలిత=మనోహరమైన, ఆనన=ముఖము అనెడి, చన్ద్రబిమ్బమ్=చంద్రబింబము గలదియు-చిఱునగవుచే సొగసు గులుకుచు చంద్రబింబమువలెఁ బ్రకాశించుచున్న మొగము గలదియు ననుట, ఇటువంటిదైన, ఆనన్ద సంప్లవమ్=ఆనందప్రవాహమును, మే=నాయొక్క, మనః=మనస్సు, అనుప్లవతాం=అనుసరించునుగాక, లేక, అను=అనుసరించి, ప్లవతామ్=తెప్పలఁదేలునుగాక-ఆనందమయమైన యాప్రవాహమునందు నామనసు ఓలలాడునుగాక యనుట, ఇందు 'ఆమన్దహాస' అని మందహాసరూపమైన వెన్నెలగల 'ఆననచన్ద్రబిమ్బమ్' అని ఆననరూపమైన చంద్రునిచేతి, 'మాధుర్య' మనెడి 'వారిధి,' 'మదాన్ధతరఙ్గభఙ్గీ' యని పొంగి, 'ఆనన్దసంప్లవమ్' అని యానందమయముగా ప్రవహించినదనియు, ఆప్రవాహమునందుఁ దనమనంబు నోలలాడుఁగాక యనియు నర్థము శబ్దశక్తిచే ధ్వనించుచున్నది

చ కందళితస్మితామృతవికాసముఖాబ్జము మాధురీవిని
ష్యందతరంగభంగినవయౌవనవిభ్రమగోపవేష మా
నందరసైకరూప మగునందకుమారసుధాబ్ధిలోన నా
డెందము తేలియాడఁగఁ గడిందియఘం బనుపంక మంటునే! 14

తా చక్కదనము మిక్కిలి యతిశయించి సింగారము గులుకుచున్న చల్లని చిన్నిబాలునిరూపుఁదాల్చి, చిఱునవ్వుతోఁ గూడినచంద్రునివంటి మొగము గలిగి, వెలుఁగుచున్న కృష్ణుండనెడి యానందపువెల్లియందు నామనస్సు తేలియాడును గాక

శ్లో॥ అవ్యాజమఞ్జులముఖామ్బుజముగ్ధభావై
రాస్వాద్యమాననిజవేణువినోదనాదమ్ ।
ఆక్రీడతా మరుణపాదసరోరుహాభ్యా
మార్ద్రే మదీయహృదయే భువనార్ద్ర మోజః ॥ 15

టీ అవ్యాజ భావైః-అవ్యాజ = నిరుపాధికముగా- మఱియొక హేతువుచేతఁగాక తనంతటనే, మఞ్జుల=సుందరమైన-స్వభావసిద్ధమైన సౌందర్యముగల యనుట, ముఖ అమ్బుజ=తామరవంటి మొగముయొక్క, ముగ్ధ=సొగసైన, భావైః=చేష్టలతోడ-

వేణువు నూఁదునపుడు గలుగు బొమలువంచుట కనులు ద్రిప్పుట మొదలగుశృంగారచేష్ట లతోఁ గూడ ననుట, ఆస్వా నాదమ్-ఆస్వాద్యమాన=అనుభవింపఁబడుచున్న, నిజ= తనదైన, వేణు=పిల్లఁగ్రోవియొక్క, వినోద=క్రీడార్థమైన, నాదమ్=ధ్వనిగలదియు- భ్రూవిక్షేపాదులైన ముఖచేష్టలు సొగసుగాఁ జేయుచు వినోదముగా వేణువు నూఁదు చున్నదియనుట, మఱియు, భువన ఆర్ద్రిమ్-భువన = లోకములకు-యాచులోకులకెల్ల న నుట, ఆర్ద్రిమ్=శృంగారరసముచేఁ దడిసినదియు-చల్లనైనది యనుట, అగు, ఓజః= (కృష్ణాఖ్యమైన) తేజము, అరుణ ..హాభ్యామ్-అరుణ = ఎఱ్ఱనైన, పాదసరోరుహా భ్యామ్=తామరలవంటి యడుగులతో, ఆర్ద్రే=భక్తిరసముచేఁ దడసియున్న-గడుసు గాక మెత్తనైయున్న యని భావము మదీయహృదయే=నాహృదయమునందు, ఆక్రీడ తామ్=అంతటఁ విహరించుఁ గావుత ముఖము 'అవ్యాజమంజుల'మైనది గావుననే దాని భావములు 'ముగ్ధ'ము లయ్యె వీనుల విందయినవేణుగానముయొక్క మనోజ్ఞత యిట్టిముగ్ధభావములచే మఱింత యతిశయము నొందిన దని యాశయము. ముగ్ధభావము లచేఁ గన్నులపండువును వేణువినోదనాదముచే వీనులవిందును జేయుటచే నాహృ దయము ఆర్ద్రిమైనది యని ఆకూతము. ఆర్ద్రిమైనతేజస్సు ఆర్ద్రిమైన హృదయమున విహరించుట తగునని చమత్కారము పాదములు 'అరుణసరోరుహములవలె మృదు వైనవి గాన దాని కనుగుణముగా నాహృదయమును ఆర్ద్రిమై మెత్తిగిలియున్నదని యాశయము అరుణపాదసరోరుహములతో క్రీడించుటను జెప్పుటచే క్రీడాసౌకుమార్య మును అట్టిదానిని అనుభవించుటయందుఁ గలభోగ్యతాతిశయమును ధ్వనితములు.

మ. హాసదవ్యాజమనోహరాననముతో౯ నాలోలదృక్పాళితో
నసకృల్లీఢనిరూఢవేణులతతో౯ నాతామ్రక్రమాంఘ్రిసా
రసయుగ్మంబున నింపుసొంపులు దలిర్పం దాండవం బాడుచు
న్వసియించు౯ భువనార్ద్రితేజము మహానందంబున౯ నామది౯ 15

తా. మఱియొకయలంకారముచేతఁ గాక స్వభావసిద్ధముగానే సుందరమై యున్న ముఖారవిందముయొక్క భ్రూవిక్షేపాదివ్యాపారములు మనోహరముగా నెఱపుచు, వినోదముగా వేణువు నూఁదుచు, జగంబులకెల్లఁ జల్లనై యున్న కృష్ణాఖ్య తేజము భక్తిరసముచేఁ దడిసి మృదువైయున్న నాహృదయమునందు నెఱ్ఱనియడుగుఁ దామర లిడుచుఁ గ్రీడించుఁగాక

శ్లో॥ మణినూపురవాచాలం, వన్దే తచ్చరణం విభోః।
లలితాని యదీయాని, లక్ష్మాణి వ్రజవీథిషు ॥ 16

టీ. యదీయాని=దేనివైన-ఏపాదమును సంబంధించినట్టి, లక్ష్మాణి = (హలకులిశాంకుశాదిరేఖారూపము లైన) చిహ్నములు, వ్రజవీథిషు=వ్రేపల్లెవీథులయందు, లలి

తా॥=పన్నోద్గ..చైతన్యో, విభో=వ్యాపకుండైన శ్రీకృష్ణునియొక్క, మణి ..చాలం-
పదకిరాప్రక=పద్మరాగాది రత్నములు దాపిన యందియలచేత, వాచాలం = మ్రోయు
చున్నట్టి, తత్=ఆ, చరణం=పాదయుగ్మము గూర్చి, వందే = నమస్కరించుచున్నాను,
'విభో' అని సర్వవ్యాపకుండైన పరుండయ్యును, వ్రేపల్లెవీధుల నందియలు మ్రోయఁ
జేసినాఁ డనుటచే సౌభాగ్యాతిశయమును లీలాసౌభాగ్యమును దెలియుచున్నది

చ. హలకులిశాదిలక్షణసమాహితముద్రనచంచలస్థితిఁ
వెలసి సిరిం జెలంగు వ్రజవీథుల నూపురరత్నకింకిణీ
లలితఝుళంఝుళారవముఖరలఁ నలుదిక్కులు పిక్కటిల్లఁగాఁ
దలసరి నాఁ బ్రవర్తిలుపదద్వయి గల్గుహరిఁ భజించెదన్ 16

తా॥ హలకులిశాంకుశాదిరేఖాలక్షణంబులచే వ్రేపల్లెవీథుల నలంకరించుచు, రత్నంపు టందియలరవళిని జెలఁగించుచున్న శ్రీకృష్ణచరణంబులను భజించుచున్నాఁడను.

అవ అందియలరవళిని వర్ణించుచున్నాఁడు

శ్లో॥ మమ చేతసి స్ఫురతు వల్లవీవిభో
ర్మణినూపురప్రణయిమఞ్జుశిఞ్జితమ్ ।
కమలావనేచరకళిన్దకన్యకా
కలహంసకణ్ఠకలకూజితాదృతమ్ ॥ 17

టీ॥ కమలా .తాదృతమ్-కమలా = లక్ష్మీదేవియొక్క, వనే = విహారవనమైన పద్మవనమందు, చర =సంచరించుచున్నవియు, కళిన్దకన్యకా=యమునానదియందుండునవియు, అగు, కలహంస=రాజహంసలయొక్క-యమునానదియందలి తామరతంపరలలో తిరుగునట్టి రాయంచలయొక్క యనుట, కణ్ఠ=కంఠములందలి,కల=అవ్యక్తమధురమైన, కూజిత=కూఁతలచేత,ఆదృతమ్=ఆదరింపఁబడినదియైన-ఆకూజితములవంటిదైన యనుట, 'కూజితాదృతమ్' అనుపాఠమున కూజితములవంటిదైన యని యర్థము, వల్లవీవిభోః = గొల్లచెలులకు నాయకుండైన శ్రీకృష్ణునియొక్క, మణి శిఞ్జితమ్-మణినూపుర=రత్నపుటందియలయొక్క-ప్రణయి = ప్రేమపాత్రమైనదియు-లేక, ప్రేమఁ జూపునదియు, మఞ్జు=ఇంపైనదియు, అగు, శిఞ్జితమ్=రవళి, మమ=నాయొక్క, చేతసి=హృదయము నందు, స్ఫురతు=స్ఫురించునుగాక 'కాళిన్దీ పులినాఙ్గణ ప్రణయినమ్' అన్నట్లు కాళింది కడ తిరుగువాఁడు గావున అంచలి రాయంచలకూఁతలచే అందియలరవళి ఆదృతము లగుటను జెప్పినాఁడు అనఁగా కృష్ణుని నూపురశింజితమును విని యాకలహంసలు తమ జాతివారిధ్వని యని యెంచి మాఱుకూజితములు సేయుచున్న వనుట హంసలను 'కమలావనేచర'ము లనుటచేతను, అందును 'కలహంస'ము లనుటచేతను వానిపుష్టియు మ త్త

తయుఁ దెలియుచున్నది వానిచే ఆకూజితధ్వనులయొక్క పెంపును దన్మూలముగా వానిం బోలునట్టి నూపురశింజితముయొక్క సొంపును వ్యంజితము లగుచున్నవి

మ. దినము& నాదుహృదంతరాళమున వర్తిల్లుం గళిందాత్మజా
వనజాళి& విహరించునంచకలరావంబుల్ విడంబించున
వ్వనజాతేక్షణపాదనూపురమణిధ్వానంబు గోపాంగనా
జనరాసోత్సవనృత్తగీతకలనాసాచివ్యధౌరేయమై 17

తా. యమునానదియందలి తామరతంపరయందు విహరించు రాయంచలయొక్క యవ్యక్తమధురకంఠధ్వనులకు సమానమై యింపుచూపు శ్రీకృష్ణుని యందియలరవళి నామనస్సునందు స్ఫురించుఁ గాలి

అవ. ఇట్లు దివ్యపాదాబ్జములతోను, ప్రసన్నవల్లోచనముల తోను, శీతకిశోరవేషముతోను, ముగ్ధభావములతోను, వేణువినోద నాదముతోను, మణినూపురప్రణయిమంజుశింజితముతోను, తనహృద యమునందు క్రీడించునట్లు కవి ప్రార్థించినాఁడు శ్రీకృష్ణుండును అట్టి నయనములతోను, అట్టి రూపములతోను, అట్టి మురళీధ్వనితోను తన హృదయమందు క్రీడించుటను గవి తెలుపుచున్నాఁడు

శ్లో॥ తరుణారుణకరుణామయ విపులాయతనయనం
కమలాకుచకలశీభరవిపులీకృతపులకమ్ ।
మురళీరవతరళీకృతమునిమానసనలినం
మమ ఖేలతి మదచేతసి మధురాధర మమృతమ్ ॥ 18

టీ. తరుణ ... నయనమ్-తరుణ అరుణ = లేఁతయెఱ్ఱఁదనముగలవియు-కొంచెము గా నెఱ్ఱనివియు, కరుణామయ = దయాస్వరూపములైనవియు, విపుల = వెడలుపుగల వియు, ఆయత=నిడుపలైనవియు, అగు, నయనమ్ = కన్నులుగలదియు-కొంతయెఱ్ఱనై కరుణారసమొలుకు నిడువాలుఁగన్నులు గలది యనుట, కమలా ... పులకమ్—కమలా =లక్ష్మియొక్క, కుచకలశీ = కలశములవంటి కుచములయొక్క, భర=ప్రేకనయందలి-ప్రేకనిగబ్బిగుబ్బలయందు అనుట, విపులీకృత = మిక్కిలిగా చేయఁబడిన, పులకమ్= గగ్గురుపాటుగలదియు-లక్ష్మీదేవికి శృంగారరసవశమునఁ జన్నుఁగవ పయిపయి గగురు పాడుమనట్లు చేయునది యనుట; మురళీ ... నలినమ్-మురళీరవ=వేణునాదములచేత, తర ళీకృత=చలింపఁజేయఁబడిన, ముని = మునులయొక్క-మననశీలు[illegible] యొగ్యుల యొక్క, మానసనలినమ్=హృదయకమలములు గలవియు-దృఢ[illegible]తో మననము సేయ[illegible] చుండు మునులచిత్తములనుగూడ చలింపఁజేయఁజాలినంత మో[illegible]నముగా మురళిని [illegible]

ముఖక్త్రికి యగుటు, మధుర+అధరమ్-మధుర=మనోజ్ఞమైన, అధరమ్=క్రింది పెదవి గల
దియు. అగు, అమృతమ్=అమృతమువలె నత్యంత భోగ్యమైన-లేక మోక్షస్వరూపమైన
శ్రీకృష్ణాఖ్యవస్తువు, మమ=నాయొక్క, మనచేతసి=మత్తమైన చిత్తమునందు, ఖేలతి
=క్రీడించుచున్నది. నాచేతస్సు విషయవిషామిషభోగముచే మత్తిల్లినది. దాని కాయ
మృతంపుభాగ్యత తెలియదు అయినను ఆ యమృతము తన యొజ్జిలి నిడువాలుఁగన్ను
లును, లచ్చికిని చన్నుఁగవయందు గగురుపుట్టించునట్టి చక్కనిరూపును, మునులమనస్సు
లనుగూడ గలంచునట్టి మోహనమైన మురళిరవళిని, మధురమైన యధరమును, జూపి
అట్టి నామనస్సును వశముచేసికొని యందు క్రీడించుచున్న దని యాశయము

మ తరుణాబ్జారుణలోచనద్వయిఁ గృపాశోభారేయ నైయొప్ప సా
గరకన్యాకుచకుంభపాళిఁ బులకల్ శోగన్పట్ట మౌనీంద్రహృ
త్సరసీజంబులు సంచలింప మురళీసంజాతగీతామృత
స్ఫురణన్ రాల్ గరఁగం జరించుహరికై శోరంబు భావించెదన్ 18

తా ఇంచుకంత యొజ్జెనై కరుణారస మొలుకు నిడువాలు విడఁదగన్నులు చెన్నా
ర, లచ్చియొక్క బంగరుకుండలవంటి గుబ్బపాలిండ్లయందు మిక్కిలి గగురుపుట్టించు
శృంగారరసమొలుకు చక్కనిమేను దళుకొత్త, మునులయొక్క సమాధినిగూఢఁ గలం
చునంత మోహనముగా మురళిచూఁదుచు, మధురమైనయధరము గలిగి యున్నకృష్ణాఖ్య
మగు నమృతము నామత్తచిత్తమునందుఁ గ్రీడించుచున్నది

అవ అట్టిముగ్ధభావములును స్ఫురించుట చెప్పుచున్నాఁడు

శ్లో॥ ఆముగ్ధ మర్ధనయనామ్బుజచుమ్బ్యమాన
హర్షాకులవ్రజవధూమధురాననేన్దోః ।
ఆరబ్ధవేణురవ మాదికిశోరమూర్తే
రావిర్భవన్తి మమ చేతసి కేఽపి భావాః ॥ 19

టీ అర్ధ. . నేన్దోః-అర్ధ=అర్ధనిమీలితములైన - అరమోడ్చిన, నయన అమ్బుజ =
కన్నుఁదామరలచేత- తామరలవంటికన్నులచేత, చుమ్బ్యమాన=చుంబింపఁబడుచున్న-
కన్నులు చుంబించుటయనఁగా చుంబనమువలె సుఖప్రదముగాను మోహోద్దీపకముగాను
జూచుట యని యర్థముగాన కన్నులచే అట్లు చూడఁబడుచున్నదియైన, హర్ష ఆకుల=
సంతోషముచే తత్తఱపాటుకలవా రగు, వ్రజవధూ=గోపస్త్రీలయొక్క, మధుర =
మనోజ్ఞమైన, ఆనన ఇన్దోః=ముఖచంద్రులు - అనఁగా చంద్రునివంటి నెమ్మోగములు గల
వాఁడైన, ఆది మూర్తేః-ఆది = పురాణుఁడైన, కిశోరమూర్తేః=బాలకృష్ణమూర్తి
యొక్క, కేఽపి=ఇట్టివియని చెప్పనలవిగాని, భావాః=చేష్టలు, ఆముగ్ధమ్=అంతటను

సుందరమగునట్టుగాను, ఆరబ్ధవేణురవమ్-ఆరబ్ధ=ఆరంభింపఁబడిన, వేణురవమ్ = వేణు నాదము గలుగునట్టుగాను, ఆవిర్భవన్తి=స్ఫురించుచున్నవి ఆదికిశోరమూర్తి వేణురవము నారంభించి ముగ్ధములైన భావములను జేయుచున్నాఁడు. ఇవియె, 'అవ్యాజమఞ్జులముఖామ్బుజ ముగ్ధభావైః' అనఁబడినవి ఆచేష్టలను ఇట్టి వట్టి వని వర్ణింప నాతరము గాదు అయినను అందొక చేష్టను చెప్పెదను అది యేదనఁగా, వేణు వూఁదునప్పుడు కన్నుఁదమ్ములు అరమోడ్చినవాఁడై యా వేణుధ్వనికి సంతోషపడి తొడిఁబడుచున్న గొల్ల ముద్దుగుమ్మల నెమ్మొగములందు మోహోద్దీపకముగాఁ జూడ్కులు నిగుడ్చుచున్నాఁ డను భావము అరమోడ్పుఁగంటి చూడ్కు లత్యంతమోహనము లని తెలియునది

మ. మురళీగానసుధాపయోనిధి మదింకై బొంగం దరంగావళు
ల్దరికిన్ మీఱె నసం గటీతటదుకూలంబుల్ వడిన్ జాఱ న
బ్బురపుంగొల్లమిటారిపేటు లరమోడ్పుంగన్నులం గాంచువి
త్తరపుముద్దులగోపబాలునివినోదప్రౌఢి భావించెదన్. 19

తా. వేణుగానము విని సంతసముచేఁ దత్తఱపడుచున్న గొల్లచిత్తరులచందురుని వంటి నెమ్మొగంబులందు, అరమోడ్చిన కన్నుఁదామరలను మరులుపుట్టునట్లు నిగుడ్చుచు, మురళీగానము సేయుచున్న పురాణపురుషుండగు బాలకృష్ణుండు ఇట్టి వట్టి వని వర్ణింపనలవిగాకుండునట్లు అతిమనోహరముగాఁ జేయుశృంగారచేష్టలు నామనంబునఁ దోఁచుచున్నవి

అవ. మదనకేళిశయ్యనుండి లేచు ముగ్ధభావమును వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ కలక్వణితకఙ్కణం కరనిరుద్ధపీతామ్బరం
క్రమప్రసృతకున్తలం కలితబర్హభూషం విభోః ।
పునఃప్రసృతిచాపలం ప్రణయినీభుజాయన్త్రితం
మమ స్ఫురతు మానసే మదనకేళిశయ్యోత్థితమ్॥ 20

టీ. విభోః=విభుండైన శ్రీకృష్ణునియొక్క, మదనకేళిశయ్యోత్థితమ్-మదనకేళి= రతిక్రీడకొఱకైన-రతిగావించినట్టి, శయ్యా=సెజ్జనుండి, ఉత్థితమ్=లేచుట-క్రియురాలితో రతి సలిపి పడుకనుండి లేచుట-ఇది కర్త ఇచట ఉత్థితశబ్దమునకు భావమున క్త ప్రత్యయము, ఆ ఉత్థిత మెట్టిదనఁగాఁ జెప్పుచున్నాఁడు:- కల..కణమ్-కల=అవ్యక్త మధురమైన, క్వణిత=ధ్వనిగల, కఙ్కణమ్=కడియములుగలది, కర. బరమ్-కర = హస్తముచేత, నిరుద్ధ=జాఱనీక అడ్డగింపఁబడిన, పీతామ్బరం=పచ్చనివలువగలది-పీతాంబరధరుఁడు గనుక నిచట పీతాంబరము చెప్పఁబడియె, క్రమ తలమ్-క్రమ=సరిగా,

ప్రసృత=సాఁగింపఁబడిన-సాఁగునట్లు దువ్వఁబడినయనుట, కున్తలమ్=వెండ్రుకలుగలది; కలిత బర్హభూషమ్ - కలిత=అమర్పఁబడిన, బర్హ=నెమిలిపురి యనెడు, భూషమ్=భూషణము గలది-జాతిన నెమిలిపురిని జెరువుకొన్న దనుట, ప్రణయినీభుజాయన్త్రితమ్-ప్రణయినీ=ప్రియురాలియొక్క, భుజా=బుజములచేత, యన్త్రితమ్ సత్=అడ్డగింపఁబడినది అగుచు-ప్రియురాలు బిగియఁ గౌఁగిలించుకొని యాలేచుటను సాఁగ నీయక నిలుపఁగా ననుట, కావున నే, పున లమ్-పునః=మరల, ప్రసృతి=నిక్కుటయందు, చాపలమ్=ఆసక్తిగలది-నిక్కుచుండిన ఉత్థితము ప్రణయినిచే అడ్డగింపఁబడుటచే నిలిచి మరల నిక్కుటకుఁ బూనినదనుట, ఇట్టిఉత్థితము, మమ=నాయొక్క మానసే=మనస్సునందు, స్ఫురతు=ప్రకాశించుఁగాత ఇచట 'ఉత్థితమ్' అని లేచి యుండుట చెప్పఁబడినది ఈలేచుటకే 'పునః ప్రసృతిచాపలమ్' అనువిశేషణము చెప్పఁబడినది ఇట్లు లేచియే యుండఁగా 'పునః ప్రసృతి' అని మరల లేచుటకై నిక్కుట యెట్లు? అని సందేహముగలిగెడిని కాన 'ఉత్థితమ్' అనుటచే శయ్యనుండి సగము లేచెననియు, అపుడే ప్రణయిని భుజాయంత్రణముచే దానిని అట్లేనిలిపెననియు, మరల కడమసగమును లేవఁ గోరుటచే 'పునః ప్రసృతి చాపలమ్' అని చెప్పఁబడె ననియు గ్రహించునది దీనిచే మొదట లేచుట శయ్యనుండి యనియు, పిదపలేచుట ప్రియురాలియొడినుండి యనియు వ్యంజిత మగుచున్నది

చ అరవిరిజాఱుకుంతలము లట్టిటు వీడినపీలిదండయుం
గరవలయంబు ఘల్లు రనఁ గైకొనునట్టి సువర్ణచేలముం
బరఁగఁగ సెజ్జ డిగ్గుతఱిఁ బద్మవిలోచన గౌఁగిలించుచోఁ
దిరుగ రమింపఁగాఁ దివురుదేవుని నామది నాశ్రయించెదన్ 20

తా కంకణము అవ్యక్తమధురముగా మొరయ, విడినపీతాంబరమును జేతం బట్టుకొని, చెదరి చిక్కుపడిన వెండ్రుకలను సాఁగ దువ్వి, చక్కఁగా నమర్చిన నెమిలిపురితో, ప్రియురాలితో రతిసలిపినపడుకనుండి కొంత లేచునపు డాప్రణయిని బుజములందితియఁ బట్టుకొని యట్లే నిలుపఁగా మరల మిగత లేవ నుంకించుచున్న విభుండు శ్రీకృష్ణుండు నామనస్సునందు వెలుఁగుఁ గాత

అవ కపటనిద్ర యనుముగ్ధభావమును వర్ణించుచున్నాఁడు

శ్లో॥ స్తోకస్తోకనిరుధ్యమానమృదులప్రస్యన్దిమన్దస్మితం
ప్రేమోద్భేదనిరర్గళప్రసృమరప్రవ్యక్తరోమోద్గమమ్।
శ్రోత్రశ్రోతృమనోహరవ్రజవధూలీలామిథోజల్పితం
మిథ్యాస్వాప ముపాస్మహే భగవతః క్రీడానిమీలద్దృశః॥ 21

టీ. క్రీడా. దృశః- క్రీడా = వేడుకకొఱకు- నిజముగాఁ గాదనుట, నిమీలత్ = మొగుడుచున్న, దృశః = కన్నులు గల- వేడుకకై కన్నులు మోడ్చుచున్నవాఁడైన యనుట, భగవతః = భగవంతుఁడగు శ్రీకృష్ణమూర్తియొక్క, మిథ్యాస్వాపం = కపటనిద్రను, ఉపాస్మహే = ఉపాసించుచున్నారము ఆమిథ్యాస్వాప మెట్టిదనఁగా- శ్రోతృ జల్పితమ్- శ్రోతృ = వినువారలకు, శ్రోత్ర = చెవులకు, మనోహర = ఇంపైన, వ్రజవధూ = గోపస్త్రీల యొక్క, లీలా = విలాసప్రయుక్తమైన, మిథోజల్పితమ్ = పరస్పరసంభాషణముగలది- గొల్లచెలువలు చెవుల కింపుగా విలాసముతోఁ దన్ను గుఱించి యొకరితో నొకరు మాటలాడికొనుమాటలు గలది- కృష్ణుఁడు గోపస్త్రీలమర్మము లెఱుంగుటకై కపటనిద్ర వోవఁగా నిజముగా నతఁడు నిద్రించె నని అతని గుఱించి గొల్లకన్నియలు ఒండొరులతో విలాసముతో నింపుగులుకుమాటలాడుకొనుదు రనుట, అట్లు తనకుఁ దెలియదని తలంచి వా రాడుకొనుమాటలు వినుటచే, 'స్తోక.. స్మితమ్- స్తోకస్తోక = కొంచెముకొంచెముగా, నిరుధ్యమాన = అడ్డగింపఁబడుచున్నదియు, కావుననే, మృదుల = కోమలముగా- మెల్లగా, ప్రస్యన్ది = పిక్కటిలుచున్నదియు, అగు, మన్దస్మితమ్ = చిఱునవ్వుగలది- ఇది మిథ్యాస్వాపమునకు విశేషణము- వారాడుకొనుమాటలు విని నవ్వు పిక్కటిలఁగా దానిని వెలువడకుండునట్లు కొంతకొంత లోపల నాఁగుచున్నాఁడనుట, ఆజల్పితములు 'శ్రోత్రమనోహర'ములును 'లీలా'ప్రయుక్తములు నగుటచే, ప్రేమోద్గమమ్ - ప్రేమ = వలపుయొక్క, ఉద్భేద = ఆవిర్భావముచేత, నిరర్గళ = అడ్డములేనట్టుగా, ప్రసృమర = దేహమెల్ల వ్యాపించుచున్నట్టియు, కావుననే, ప్రవ్యక్త = మిక్కిలి స్పష్టముగాఁ దెలియునదియు, అగు, రోమ ఉద్గమమ్ = వెండ్రుకలు నిట్టవొడుచుట - గగ్గురుపాటుగలదియు - ఇదియు మిథ్యాస్వాపవిశేషణము వారి లీలాప్రయుక్తములైన శ్రుతిమనోహరజల్పితములను వినుటచే మరులుపుట్టి మేనెల్ల గగురుపొడిచె ననుట ఇట్టిమిథ్యాస్వాపమును, ఉపాసించుచున్నామని యన్వయము 'మిథ' అనుట మందస్మితమునకును, 'లీలా' అనుట రోమోద్గమమునకును హేతువు లని తెలియునది

చ. వలపులు గుల్కు గోపికలవారణ నొండొరుతోడ నాడుమా
టలఁ జెవి కింపుగా వినఁ దొడంగి తనర్చినమందహాసముం
బలుమఱు నాఁగి మేను గరుపాఱఁగ నూరక కన్నుమోడ్చు న
జ్జలరుహపత్రనేత్రుని యసత్యపునిద్దుర కేను మ్రొక్కెదన్ 21

తా. తాను వేడుకకొఱకు నిదురించువానివలె కన్నులు మూసికొనియుండఁగా, గొల్లయిల్లాండ్రు వీనులవిందుగా నొకరితో నొకరు మాటాడుకొను విలాసంపుఁబలుకులు వినుచును, దానిచేఁ దనకు పిక్కటిల్లిన వెడనవ్వును వారికిఁ దెలియకుండునట్లు కొంచెముకొంచెముగా లోపల నాఁగుచును, వారిమాటలనీటునకు మరులుకొని మేనెల్ల దట్టము

గా గనుపడువఁగా, వెడఁగుచూపు భగవంతుం డగు బాలకృష్ణునియోకపటనిద్రను ఉపాసించెదము.

శ్లో॥ విచిత్రపత్రాఙ్కురశాలిబాలా
స్తనాన్తరం మానిమనోన్తరం వా ।
ఉపాస్య బృన్దావనపాదపాస్య
ముపాస్య మన్య న్న విలోకయామః ॥ 22

టీ॥ విచిత్ర... స్తనాన్తరంవా-విచిత్ర=నానావిధములైన, పత్రాఙ్కుర=మకరికాపత్రవిశేషములచేత, శాలి=ఒప్పుచున్న, బాలా=లేఁబ్రాయపు కన్నియలయొక్క, స్తన=చన్నులయొక్క, అన్తరంవా=మధ్యప్రదేశమునుగాని, మాని మనోన్తరంవా-మాని=మానులయొక్క, మనః = మనస్సులయొక్క, అన్తరంవా = మధ్యప్రదేశమును గాని, బృన్దావనపాదపాస్యమ్-బృన్దావన=బృందావనమందలి, పాదప=వృక్షములయొక్క, ఆస్యం=ముఖప్రదేశమును గాని, అపాస్య=విడిచి-ఈ చెప్పఁబడిన మూఁడుస్థానములను విడిచిన మొదల, ఉపాస్యం=(కృష్ణుని కనుఁగొనుటకై మనకు) పొందఁదగినదానిని-లేక, (కృష్ణుఁడు [illegible] స్థానముగా మనకు) గౌరవింపఁ దగినదానిని, అన్యత్=మఱియొకటిని, నవిలోకయామః=చూడము-ఈమూఁడుచోట్లనుదప్ప మఱొకచోటఁ గృష్ణునిఁ జూడఁజాలమని యర్థము. విచిత్రపత్రాంకురములచే మనోహరములును, లేఁబ్రాయముచే మోహాకరములును అగుటచే బాలాస్తనములందును, నిరంతరధ్యానవిలసితము లగుటచే మానిమనంబులందును, అవతారప్రయుక్తమైన గోరక్షణవ్యాపారముచే బృందావనపాదపములందును కృష్ణుఁడు గనఁబడుచున్నాఁడని యాశయము. ఏమియు నెఱుఁగని బాలల స్తనము లెక్కడ! అప్రాకృతవిషయములను దెలియు మానులమనము లెక్కడ! మిక్కిలి సామాన్య మగు నిట్టి స్థానమునందును మహోత్కృష్టమైన యట్టిస్థానమునందును సరిగాఁ గనఁబడువట్టి యీ లీలావైచిత్ర్యము నిరతిశయ మైన దని భావము. బాలాస్తనాంతరమునఁ గానఁబడుట సౌలభ్యమునకు సీమ; మానిమనోంతరమునఁ గానఁబడుట పరత్వమునకు కాష్ఠ.

చ॥ లలితవిచిత్రపత్రమహితోజ్జ్వలకుచపాళిఁ గళిందజావన
స్థలలసలీలతాగృహవితర్దికలున్ మునిమానసాబ్జముల్
జలరుహపత్రనేత్రుని విలాసనివాసము లిందుఁ దక్క నే
నెలవున నైనఁ గన్గొనఁగ నేర్తుమె ధూర్తశిఖావతంసునిన్ 22

తా॥ మకరికాపత్రాదులచే సొగసైన లేఁబ్రాయపుఁగన్నెలపూపచన్నులనడుమను, మానులహృదయములనడుమను, బృందావనవృక్షములముంగలను దప్ప మఱియొకచోటఁ గృష్ణునిఁ జూడలేము.

అవ ఇట్లు హృదయంబునఁ బొడసూపిన శ్రీకృష్ణమూర్తిని కన్ను లార కనుఁగొనవలయు నని ప్రార్థించుచున్నాఁడు

శ్లో॥ సార్థం సమృద్ధై రమృతాయమానై
రాధ్మాయమానై ర్మురళీనినాదైః।
మూర్ధాభిషిక్తం మధురాకృతీనాం
బాలం కదా నామ విలోకయిష్యే॥ 23

టీ ఆధ్మాయమానైః=తనచేనూఁదంబడుచున్నవియు, కావుననే, సమృద్ధైః=పరిపూర్ణములైనవియు-సర్వగుణసంపన్నములైనవి యనుట, కావుననే, అమృతాయమానైః=అమృతమువలె నాచరించుచున్నవియు-అత్యంతభోగ్యములైనవి యనుట, అగు, మురళీనినాదైః సార్థమ్=వేణుధ్వనులతోఁగూడ - మిక్కిలి శ్లాఘ్యముగా వేణువు ననేకవిధస్వరములచే నూఁదుచున్నవాఁడై యనుట, మధుర ఆకృతీనాం=సుందరమైన ఆకారము గలవారలలోపల, మూర్ధాభిషిక్తమ్=పట్టాభిషిక్తుఁడైన-అత్యంతశ్రేష్ఠుఁడైన యనుట, బాలం=బాలుని, కదానామ=ఎప్పుడు, విలోకయిష్యే = చూడఁగలనో-వీనులవిందులైన వేణుధ్వనులు సేయుచు కన్నులవిందైన యతిసుందరాకృతితో నా కెప్పుడు కనఁబడునో యనుట

ఉ చక్కనివారినెల్ల నెకసక్కెము లాడెడుచక్కనయ్యయై
చొక్కుచుఁ దానమానలయశోభితగానరసామృతంబు న
ల్దిక్కులఁ బిక్కటిల్ల మురళిం బలికించెడిబాలు నెన్నఁడో
గ్రక్కునఁ గాంచి యెత్తికొని కన్నుల నొక్కుదుఁ దత్పదాబ్జముల్

తా రంజించుటకు వలయు సకలగుణంబులు నిండి యమృతమువలె అతిభోగ్యముగా నుండునాదములు సెలంగ పిల్లంగ్రోవి నూఁదుచు, చక్కనివారికెల్లఁ దలమిన్నయై యొప్పు చిన్నిబాలుని కృష్ణుని నే నెప్పుడు గాంతునో

శ్లో॥ శిశిరీకురుతే కదాను న, శ్శిఖిపిఞ్ఛాభరణ శ్శిశు ర్దృశోః।
యుగళం విగళన్మధుద్రవస్మిత,ముద్రామృదునా ముఖేన్దునా॥ 24

టీ శిఖి—రణః-శిఖిపిఞ్ఛ=నెమిలిపురిని, ఆభరణః=భూషణముగాఁ గలవాఁడైన, శిశుః=బాలుఁడు-చిన్నికృష్ణుఁడు, విగళ దునా-విగళత్=మిక్కిలి కాఱుచున్న, మధుద్రవ=తేనియయనుద్రవముగల-తేనియలుగాఱునట్లు తీయనైన యనుట, స్మిత=చిఱునగవుయొక్క, ముద్రా=ముద్రచేత-అచ్చొత్తినట్లు వీడకున్న చిఱునవ్వుచేత ననుట, మృదునా=కోమలమైన-మఱింత చల్లనైన యనుట, ముఖ ఇందునా=మోముచందు

రుచిచేత, నః=మాయొక్క, దృశోః=నేత్రములయొక్క, యుగళం=జోడిని, కదాను=
ఎప్పుడు, శిశిరీకురుతే=చల్లగాఁ జేయుచున్నాఁడు-కన్నులు చల్లగా కనఁబడుట యెప్పు
డో యని యర్థము. స్మితము విగళన్మధుద్రవము గావుననే ముఖేందువును మృదువుఁగా
వించినది చంద్రుఁడు సహజముగా చల్లనివాఁ డయ్యు వెన్నెలగాయునపుడు మఱింత
సుఖముగా చల్లఁదనము గూర్చునట్లు ముఖచంద్రుఁడును సహజశీతలుఁ డయ్యు చిఱునవ్వు
గులుకునపుడు మఱింతహాయిగా చలువ దొలుకు నని యాశయము కేవల 'ముఖ' మనక
కేవల 'స్మిత' మను జెప్పక 'ముఖేందు' వనక 'స్మితముద్ర' ను జెప్పుటచే, చంద్రునికి
వెన్నెలవలె ముఖమునకు స్మితము 'ముద్ర' గా అనఁగా ఎడతెగని గుఱుతుగా, నున్న
దను సారస్యము వ్యంజిత మగుచున్నది ముఖేందువు మృదు వగుట యనఁగా
అది మఱింతసుకుమార మైన చల్లఁదనము గలిగియుండుట యని భావము దానిచే మఱిం
త సుఖప్రద మగుటయు నూహ్యము

మ. తళుకుంగన్నులచూపుఁదోపు సుధఁ జిందన్ మందహాసంబు వె
న్నెలనిగ్గుల్ వెదచల్ల నెమ్మిపురివన్నెల్ చిన్నెలై మీఱ ని
ర్మలవక్త్రేందుకళావిలాసమునఁ జేరన్ వచ్చి కందోయి శీ
తలముం జేయఁగ నందనందనుని నాత్మం గాంచు టిం కెన్నఁడో।

తా. నెమిలిపురిని దలయందుఁ జెరువుకొని, తేనె లొలుకు తీయని చిఱునవ్వు
గుఱుతువలె గిఱికొనుటచే మఱింత చల్లఁదనంపుసొంపు గులుకు మొగముచందురునితో
బాలుండగు చిన్నిగోపాలుఁడు నాకన్నుఁగవను చల్లఁజేయుట యెన్నఁడో.

శ్లో॥ కారుణ్యకర్బురకటాక్షనిరీక్షణేన
తారుణ్యసంవళితశైశవవైభవేన ।
ఆపుష్ణతా భువన మద్భుతవిభ్రమేణ
శ్రీకృష్ణచన్ద్ర శిశిరీకురు లోచనం మే ॥ 25

టీ. కారు ... క్షణేన-కారుణ్య=కరుణచేత,కర్బుర=చిత్రవర్ణముగలదియైన-ఇచట
కర్బురశబ్దము మేళనమాత్రపరముగాన కరుణతోఁ గూడుకొన్న, కటాక్ష=కడగంటి
యొక్క, నిరీక్షణేన=చూపులుగలదియు, అద్భుతవిభ్రమేణ - అద్భుత=(మనుష్యులకును
అందును బాలకులకును అతిమాత్రములైనవి గావున) ఆశ్చర్యకరములైనట్టి, విభ్రమేణ=
(సౌందర్యశౌర్యాదులయొక్క) విలాసములు గలదియు, ఇట్టివిలాసములచేత, భువనమ్=
జగత్తును, ఆపుష్ణతా = తడుపుచున్నదియు-లేక, నిండించుచున్నదియు-జగత్తునం దెల్ల
యెడలను సౌందర్య శౌర్య ధైర్యాది విభ్రమములు నెఱపునదియు ననుట-'ఆపుష్ణతా
అను పాఠమున ఇట్టి విభ్రమములచే దుష్టశిక్షణ శిష్టరక్షణములు సేసి జగంబు నెల్లఁ

ప్రోచుచున్నదియు ననుట, అగు, తారు వైభవేన-తారుణ్య=యౌవనముతోడ, సంవలిత=కూడుకొన్న, శైశవ=బాల్యముయొక్క, వైభవేన=సంపదచేత, శ్రీకృష్ణచంద్ర=శ్రీకృష్ణుఁడనెడి చంద్రుఁడా-చంద్రునివలెఁ జల్లనైన శ్రీకృష్ణా యనుట, మే=నాయొక్క లోచనం=నేత్రమును, శిశిరీకురు=చల్లగాఁ జేయుము ఇచటఁ గృష్ణునికి బాల్యయౌవన సంధి చెప్పఁబడినది 'శైశవవైభవేన' అనుటచే పరిపూర్ణబాల్యమును యౌవనలేశమును స్ఫురింపజేసి యౌవన మిప్పుడే ప్రవేశించినది, అద్భుతవిభ్రమములో జగమెల్ల నిండినది అని భావము.

శా. కూడెం గూడెనిప్రాయపున్నొసఁగుపెక్కుల్ నిక్కి కై వెక్కఁగా
నీడుం జోడును లేనివీక్షణసుధావృష్టిన్ జగత్పుష్టికిం
దోడున్ నీ డగుగోకులాంబునిధిచంద్రుం గాంతిసాంద్రుం దమిం
జూడం జూడఁగ దృక్చకోరికలు గాంచున్ సంతతానందమున్ 25

తా. కరుణారసములుకుకడగంటిచూపులుగలిగి,లోకంబునంతయు నద్భుతములైన నిజవిలాసములచేఁ బోషించుచు, యౌవనంబుతోఁ గూడినబాల్యంబు పొలుపుచూప, ఏపారు నోకృష్ణా! చంద్రునివలె నాకన్నులు చల్లగాఁజేయుచు నాకుం గనఁబడుమా

శ్లో॥ కదా వా కాళిన్దీకువలయదళశ్యామలతరాః
కటాక్షా లక్ష్యన్తే కిమపి కరుణావీచినిచితాః ।
కదా వా కన్దర్పప్రతిభటజటాచన్ద్రశిశిరాః
కమప్యన్తస్తోషం దదతి మురలీకేళినినదాః ॥ 26

టీ. కాళిన్దీ ... తరాః-కాళిన్దీ = యమునయందలి, కువలయ = నల్లగలువలయొక్క, దళ=రేకులవలె, శ్యామలతరాః = మిక్కిలినల్లనివియు, కిమపి=చెప్పనలవిగానట్లు, కరుణా ... చితాః-కరుణా=కృపారసముయొక్క, వీచి = అలలచేత-ఇట్టి అలలచే నెడతెగనిసరుస గాఢమ్యము గాన పయిపయి నెడతెగక పొడముచున్న కరుణారసముచేత ననుట, నిచితాః=వ్యాప్తములైనవియు-కటాక్షములందు వ్యాపించుసౌకర్యముకొఱకు కరుణాశబ్దమునకు 'వీచి' కూర్పఁబడినది-మీఁదుమిక్కిలి కరుణచే ప్రేరితములైనవి యనుట, అగు, కటాక్షాః = కడగంటిచూపులు, కదావా=ఎప్పుడు, లక్ష్యన్తే=చూడఁబడునో, కన్ద ... శిశిరాః-కన్దర్ప = మన్మథునికి, ప్రతిభట=శత్రువైన శివునియొక్క, జటా=జడలయందలి, చన్ద్ర=చంద్రునివలె, శిశిరాః=చల్లనివైన-చల్లఁదనముచే ఆహ్లాదకరములైనవి యగు, మురళీ ... నినదాః-మురళీ = పిల్లఁగ్రోవియొక్క, కేళి=క్రీడార్థమైన, నినదాః=ధ్వనులు- విలాసార్థముగా చేయఁబడు వేణుధ్వనులు, కిమపి=చెప్పనలవికానట్లు, అన్తస్తోషమ్ = లోపలిసంతోషమును- అంతఃకరణముయొక్క సంతుష్టిని, కదావా=ఎప్పుడు, దదతి=ఇచ్చునో. ఇట కేవల 'కువలయ'ము

లనక 'కాళిందీకువలయ'ము లనుటచే కటాక్షములు శ్యామలతరము లగుట యేర్పడి నది. అనఁగా కువలయములే నల్లనివి, అందును నల్లనైన కాళిందీనదియందు మొలచిన కువలయములు మఱింత నల్లనివి అట్టివానిం బోలినకటాక్షములు 'శ్యామలతరాః' మిక్కిలి నల్లని వని యాశయము ఇచ్చో కేవల 'చంద్రు'నిం జెప్పక 'కన్దర్పప్రతిభట జట'లయందలి చంద్రుని జెప్పుటచె మురళీనినదములయొక్క శిశిరత్వాతిశయము దెలియుచున్నది అనఁగా చంద్రుఁడే సహజముగా చల్లనివాఁడు అందు గంగానదీజలములు నిరంతరము నెలకొనియుండు శివునిజడలయందలి చంద్రుఁడో మఱియు చల్లనివాఁడు అట్టిచంద్రునిఁ బోలిన మురళీనినదములచల్లఁదనము-అనఁగా ఆహ్లాదకరత్వము, మిక్కిలి యగునని భావము 'కేళినినదాః' అనుచో కేళిశబ్దము ఆనినదముల శిశిరత్వమునకును విలాసమును గూర్చుచున్నది

ఉ॥ ఎన్నఁడొ యామునోత్పలసితేతరలోలదయార్ద్రదృగ్విలా
సోన్నతి నాపయిన్ నిగిడిరయుండుట శంభుజటాటవీతటా
సన్నసుధాంశుశీతలలసన్మురళీనినదామృతంబుచే
వెన్నుఁడు నాదువీనులకు విందొనరింపఁ దలంచు టెన్నఁడో 26

తా॥ యమునానదియందలి నల్లగలువ లకులవలె మిక్కిలినల్లవై, పయింబయి తరఁగలుగా కరుణారసముచే నిగుడింపఁబడుచున్న కడగంటి నాడ్కులను ఎపుడు గాంతునో! శివుని జడలయందలి చందురునివలెఁ జల్లగానున్న వేణువినోదధ్వనులు నామనంబునకు నెపుడు మిక్కిలి సంతోషముఁ గూర్చునో

శ్లో॥ అనీర మాలోకిత మార్ద్రజల్పితం, గతంచ గమ్భీరవిలాసమన్థరమ్।
అమన్ద మాలిఙ్గిత మాకులోన్మద,స్మితం చ తే నాథ వదన్తి గోపికాః॥

టీ. హేనాథ=ఓస్వామీ, గోపికాః=గోపస్త్రీలు, తే=నీయొక్క, అధీరమ్=ధీరముకానిదైన - బెళుకైనదనుట, ఆలోకితం=చూచుటను, ఆర్ద్రజల్పితమ్-ఆర్ద్ర=సరసమైన, జల్పితమ్=మాటాడుటను, గమ్భీ రమ్థరమ్-గమ్భీర = తెలియరాని-లేక గరువముతోఁగూడిన, విలాస=ఒయ్యారముచేత, మన్థరమ్ = బరువైనట్టి-మిక్కిలి యొయ్యారముగలదైన అనుట, గతంచ = నడకను, అమన్దమ్ = గాఢమైన- ఆలిఙ్గితమ్=కౌఁగిలించుటను, ఆకులోన్మదస్మితం-ఆకుల = వ్యాప్తమైనదియు, ఉన్మద = మిక్కిలి మదముతోఁ గూడినదియు-లేక, మదము-మరులు గొలుపునది యనుట, అగు, స్మితం = నవ్వును-ఒరులకు మన్మథావేశముఁ బుట్టించునవ్వు ననుట, వదన్తి = చెప్పుదురు ఇట మొదట చూపును, పిదప సరసమగు మాటలును, నడకయు, కౌఁగిలియుఁ జెప్పఁబడినవి కాఁబట్టి, బెళుకుఁజూపులఁజూచి, చిఱునవ్వు దొలుకఁబలుకుచు, మురిపంపునడతో వచ్చి, బిగియారం గౌఁగిలించుక్రమమును తమనుభవధన్యలగుగోపకన్యలు చెప్పిరని తెలియునది.

ఉ॥ అందము గుల్కు నీయలసకరయానము మాటలు తేనెసోనలం
జిందు మృదుస్మితంబు సుధఁ జిందుఁ గటాక్షము లార మించుకున్
విందులు కౌఁగిలింత కడుఁ గవింత యటంచును గోపకాంత లా
నందముతోడఁ బల్కుదురు నాథ భవన్మహిమానుభావముల్ 27

తా॥ ఓ ప్రభూ! గొల్లచెలువలు నీచూపు అతిచపలముగను, మాటలు సరసమై నవిగను, నడక మిక్కిలి హొయలుగలదిగాను, కౌఁగిలింత మిక్కిలి నిబ్బరమైనదిగాను, చిఱునవ్వు తేనెయతేటలు మిటారించునదిగాను జెప్పుదురు

శ్లో॥ అస్తోకస్మితభర మాయతాయతాక్షం
నిశ్శేషస్తనమృదితం వ్రజాఙ్గనాభిః।
నిస్సీమస్తబకితనీలకాన్తిధారం
దృశ్యాసం త్రిభువనసున్దరం మహస్తే॥ 28

టీ॥ అస్తోక భరం-అస్తోక = అల్పముకాని-మిక్కిలిసాంద్రమైన, స్మిత=చిఱునవ్వుయొక్క, భరం=భారముగలదియు-చిఱునవ్వు మిక్కిలియుఁ గలది యనుట, ఆయతాక్షమ్-ఆయత ఆయత=మిక్కిలి వెడలుపులైన, అక్షం=కన్నులుగలదియు, వ్రజ అఙ్గనాభిః=గొల్లపడఁతులచేత, నిశ్శే దితమ్-నిశ్శేషమ్ యథాతథా=మిగుల లేకుండునట్లు-పరిపూర్ణముగా ననుట, స్తన=చన్నులచేత, లేక-నిశ్శేష స్తన=చన్నులందఱిచేతను-చన్నులకొలందిని అనుట, మృదితం=నలుపఁబడినదియు-నిశ్శేష శబ్దముచే ఒహుగోపికల కుచాశ్లేషము సూచింపనగుచున్నది, 'మృదితమ్' అనుటచే వారికౌఁగిలిబిగియు సరసులవీనల్పము ధ్వనించెడిని, మఱియు, నిస్సీమ . ధారం-నిస్సీమం యథాతథా=మేర లేనట్లుగా-మితిమీఱినట్లుగా, స్తబకిత=గుత్తులు గలదిగాఁ జేయఁబడిన-గుత్తులవలె గుబురుకొన్నయనుట, నీల=నల్లని, కాన్తి=కాంతులయొక్క, ధారం=ధారలు గలదియు-మితిమీఱినట్టు దట్టముగా గుబురుకొన్న నల్లనికాంతిప్రసారములు గలది యనుట, త్రిభువన సున్దరమ్=ముల్లోకములయందును మిక్కిలిసుందర మైనదియు, అగు, తే=నీయొక్క, మహః=తేజస్సు-తేజోమయమైన విగ్రహమనుట, దృశ్యాసం=చూతునుగాక స్మితమో అస్తోకము, అక్షిణో ఆయతాయతము, స్తనమృదితత్వమో నిశ్శేషము, నీలకాన్తి ధారయో నిస్సీమ స్తబకితము, ఏది చూచినను మిక్కిలికొలఁదికి మీఱియున్నది, కావున నే నీమహస్సు త్రిభువనసుందర మైనదని భావము

ఉ॥ మబ్బు జిగిన్ నగం దగుసకమంచితకోమలనీలదేహమున్
గుబ్బమిటారిచన్గవలకొద్దిని వేత్రతలు కౌఁగిలింపఁగా

నుబ్బుచు మందహాసరుచి యొప్పఁగ గొప్పగుకన్నుదోయిచే
నబ్బురమైనచక్కనియొయారపుఁదేజముఁ గాంచెదన్ మదిన్ 28

తా అతిశయం బగుచిఱునవ్వును మిక్కిలివిశాలము లయిన కన్నులును గలిగి గొల్లయిల్లాండ్రు గబ్బిగుబ్బలను గ్రుమ్మటచే నెంతయు నలంగి, నెమ్మేను నిగనిగలాడు నల్లనికాంతులు వెగడింపఁగా, ముల్లోకములందును మిక్కిలిసుందరమై తేజస్సు దొలుకు నీదివ్యమంగళవిగ్రహమును జూచెదఁగాత

శ్లో॥ మయి ప్రసాదం మధురైః కటాక్షై, ర్వంశీనినాదానుచరై ర్విధేహి।
త్వయి ప్రసన్నే కి మిహాపరై ర్న, స్త్వయ్యప్రసన్నే కిమి హాపరై ర్నః॥

టీ వంశీ చరైః—వంశీ=వేణువుయొక్క, నినాద=ధ్వనికి, అనుచరైః=అనుస రించునవియు-దానిస్వరములకు అనురూపముగా తిరుగునవియునను‌ట, మధురైః=మనోహ రములైనవియు, అగు,కటాక్షైః=కడగంటిచూపులచేత, మయి=నాయందు, ప్రసాదం= అనుగ్రహమును, విధేహి=చేయుము త్వయి=నీవు-సృష్టిస్థితిలయకర్తవైననీవు, ప్రసన్నేసతి=ప్రసన్నుఁడవు అగుచుండఁగా, ఇహ=ఈలోకమునందు, అపరైః = ఇతరుల తోడ, నః=మాకు, కిం=ఏమిప్రయోజనము? త్వయి=నీవు, అప్రసన్నేసతి=ప్రసన్నుండవు గాకుండఁగా, ఇహ=ఈలోకమందు, అపరైః=ఇతరులతోడ, కిం=ఏమిప్రయోజనము? నీవుప్రసన్నుండవైతి వేని అంతటితో నేను కృతార్థుండనైతిని గాన ఈలోకమందు మఱొ కరివలని నాకక్కఱలేదు నీవు ప్రసన్నుండవుకావేని ఇందుమఱెవ్వరివలనను నేను కృతా ర్థుఁడు గా నేరను కావున అప్పుడును మఱెవ్వరివలనను నా కక్కఱలేదు ఇట్లు నీవు ప్రసన్నుండవైననుగాని కాకపోయిననుగాని యింకొకరివలనను నాకుఁ బ్రయోజనము లేదు ఏప్రయోజనమైనను మంచిదిగాని చెడ్డదిగాని నీవొక్కనివలననే కలుగవలయును కావున నేను గోరెడియొకమంచిప్రయోజనమును నాకుఁ జేయుము అది నుకష్టమియుఁ గాదు పిల్లనగ్రోవి యూఁదునపుడు దాని స్వరములకు అనురూపముగా గిఱుపు నీసొ గసుంగడగంటిచూపులను జూడఁగోరెద. అట్టిచూపులతో నన్ననుగ్రహింపుము అని తాత్పర్యము

ఉ॥ నీవు ప్రసన్నదృష్టిఁ గరుణించిన నాగుణ మెట్టిదేనియుం
బావన మౌను నీకృపకుఁ బాత్రము గాక చరించువేళ నన్
గావఁగఁ జాల రెవ్వరును గావున వేణురవానుసారిలీ
లావహ మౌకటాక్షమున లాలనఁ జేయుము నందనందనా. 29

తాత్పర్యము సుగమము

శ్లో॥ నిబద్ధమూర్ధాఞ్జలి రేష యాచే, నీరన్ధ్రదైన్యోన్నతముక్తకణ్ఠమ్।
దయామ్బుధే దేవ భవత్కటాక్ష, దాక్షిణ్యలేశేన సకృ న్నిషిఞ్చ॥

[illegible] = [illegible] కృపాతిశయము కల [illegible] వలువువాఁడా యనుట, ఏషం= ఈ [illegible], అఖిలేశ్వర = శేలు మో [illegible], దైన్య=దీనత్వము చేత, [illegible] [illegible] = [illegible] గొంతుబిగ్గఱగా [illegible] కూచిదుటు [illegible] [illegible] వామాప్పులయొక్క, [illegible] [illegible] కడగంటి మాపు నాపయి [illegible] = [illegible] = కొంచెము [illegible] [illegible] సని యర్థము, [illegible] నీకడగంటితో [illegible]

[illegible] నెలుఁగెత్తి యుత్తలికిన్
[illegible]
[illegible]
[illegible] 30

[illegible] కూర్చి [illegible] కూచిదుమనున్నాను అని మనేమి [illegible]

[illegible]

[illegible]
[illegible]
[illegible] 31

[illegible], అ [illegible] = [illegible] యొక్క, [illegible] = [illegible] = సిగగలదియుం, [illegible] = [illegible] సబ్బజా [illegible] = పూజింపంద గినదియు [illegible] సౌందర్యము [illegible] [illegible] = పూనియున్న [illegible], అగు, [illegible] = నియొక్క, శైశవే = బాల్యమందు,

నాం=వారియొక్క, నయనం=నేత్రము చాపల్యం=చపలత్వమును, ఏతి = పొందుచున్నది-'ఏన త్రే' అనుటచే పూర్ణయౌవనమును మన్మథపారవశ్యమును సూచింపబడు వయసో శేషం 'శైశవ' ము దాని సౌందర్యమహిమమో మంచి యౌవనవతులకుఁగూడ మరులుగొలుపుచున్నదని యాశయము అరవిందములను వానిని అడంచుచంద్రునిని మొగముచే గెలువఁ జాలినశైశవమును కేవలపంకజములచే పూజించుట విరసము కీనస్తనుల నయన పంకజములచేతనే పూజింపఁదగు నని సారస్యము

మ॥ పొగరున్నిబ్బపుగుబ్బ లుబ్బఁగఁ దమిం బూఁబోండ్లు గందోయిద
మ్మిగమిం బూజ లొనర్ప నెమ్మిపురిఁ గ్రొక్కమ్మించుల్ సిగన్ గట్ట మై
నిగుడం జందురుఁ జౌక సేయుముఖకాంతిన్ వింతనై యొప్పునీ
సొగసుంబ్రాయముఁ జూచి నానయనముల్ సొంపొందఁగాఁగోరెడిన్

తా॥ నెమిలిపురిని జెరువుటకు అనువుగా ముడిఁచినసిగ గలిగి, గబ్బిగుబ్బలాండ్రకు మిక్కిలియు చూడందగి, చందురునిని దామరను గెలువఁజాలిన ముఖబింబముతోఁ గూడి, మురువుఁ జూపుచున్న నీ బాల్యమును చూచుటకు మాకన్నులు ఆసపడుచున్నవి

శ్లో॥ త్వచ్ఛైశవం త్రిభువనాద్భుత మి త్యవైమి
యచ్చాపలంచ మమ వాగవివాదగమ్యమ్ ।
తత్కిం కరోమి విరణన్మురళీవిలాస
ముగ్ధం ముఖామ్బుజ ముదీక్షితు మీక్షణాభ్యామ్॥ 32

టీ॥ యత్=ఎందుచేత, త్వత్ శైశవం=నీబాల్యమును, త్రిభువన అద్భుతమ్-త్రిభువన=మూఁడులోకములకును, అద్భుతమ్=ఆశ్చర్యమైనది-ముల్లోకంబులయందు సాటి లేనిది అనుట, ఇతి=అని, అవైమి=ఎఱుఁగుదునో, మమ=నాయొక్క, చాపలంచ=ఆశయును - నీశైశవమును చూడఁగోరెడి ఆశయును అనుట, వాక్ అవివాదగమ్యమ్ - వాక్=వాక్కులకు, అవివాదగమ్యమ్=వివాదముచే పొందఁదగినది కానిది వాక్కుల యొక్క చర్చకు విషయము కానిదనుట-వాక్కులచే ఇట్టిదట్టిదని వర్ణింపరానిదని భావము, ఇతి=అనియు, అవైమి=ఎఱుఁగుదునో, తత్=అందుచేత-శైశవము త్రిభువనాద్భుతమనియు నాచాపలము వాగవివాదగమ్యమనియు నే నెఱిఁగియుండు కారణముచేత ననుట, 'యత్' 'తత్' ఇచట హేతువాచకములు, విరణన్ముగ్ధమ్-విరణత్ = మిక్కిలి మ్రోయుచున్న, మురళీ=వేణువుయొక్క-వేణుగానముయొక్క అనుట, విలాస=విభ్రమముచేత, ముగ్ధం=సుందరమైన, ముఖ అమ్బుజమ్ = మోముదామరను-తామర వంటి నీమొగమును, ఈక్షణాభ్యామ్=నాకన్నుదోయిచేత, ఉదీక్షితుమ్=చూచుటకొఱకు, కిం=ఏమి, కరోమి=చేయుదును నీశైశవమో మూఁడులోకములందు దెచ్చటను సాటి లేని సౌందర్యము గలదిగాన ముల్లోకములకును ఆశ్చర్యమైనదిగా నున్నది కావున అట్టి

దానిని ముల్లోకములందును చూచుట అరిది దానిని చూడఁగోరు నాచాపల్యమా ఇట్టిదట్టి దని చెప్పుటకు అరిది నీశైశవమును చూచుట మిక్కిలి కష్టమని యెఱుఁగుదును కాఁబట్టి చూచుట మానుకొనెదనంటినా నాచాపలమును ఓర్చుట కష్టమని ఎఱుఁగుదును. చూచు టయు అశక్యము, చూడకుండుటయు అశక్యము ఈరెంటిని ఎఱుఁగ కుండినయెడల ఏచింతయు నుండదు , ఎఱిఁగియుండుటచేతనే నీ ముఖాంబుజమును చూచుటకు ఏమి చేయుదునో యని చింత కలుగుచున్నది ఏమిచేయుటకును దోఁపకున్నది యని తాత్ప ర్యము ఇచట శైశవమునే చూడఁగోరినాఁడు గాన శైశవలీలయైన విరణన్మురళీవిలాస ముతోఁ గూడిన ముఖమునే చెప్పినాఁ డని తెలియునది

మ పరమాశ్చర్యము నీదుశైశవము చెప్పన్ రాదు లోకంబునన్
వరుసన్ నాచపలత్వ మట్టిద యనిర్వాచ్యంబు చర్చింపుమా
మురళీనాదసుధామనోహరముఖాంభోజాత మీకన్నులం
బరిశీలింపఁగఁ గోరినాఁడ సులభంబా తారతమ్యజ్ఞతల్ 32

తా నీబాల్యము ముల్లోకంబులకును ఆశ్చర్యమైనదని ఎఱుఁగుదును. నాచాప లము ఇట్టిదట్టిదని చెప్పరానిదనియు ఎఱుఁగుదును కాఁబట్టియే మురళీగానముచే మురు వు గులుకుచున్న నీముఖారవిందమును జూచుట కేమి చేయుదునో యని చింతించు చున్నాఁడను

శ్లో॥ పర్యాచితామృతరసాని పదార్థభఙ్గీ
వల్గూని వల్గితవిశాలవిలోచనాని ।
బాల్యాధికాని మదవల్లవభావితాని
భావే లుఠన్తి సుదృశాం తవ జల్పితాని ॥ 33

టీ పర్యాచితామృతరసాని, పరి ఆచిత = అంతటను వ్యాప్తములైన. అమృతరసాని= సుధారసముగలవియు-మిక్కిలి యమృతమొలుకునట్టివియు అనుట, పదార్థభఙ్గీవల్గూని-పదా ర్థ=పదములయొక్కయు అర్థముయొక్కయు, భఙ్గీ=ప్రకారములచేత, వల్గూని=మనో హరములైనవియు-మనోహరములైన పదములును అర్థములును గలవియు అనుట, వల్గి తవిలోచనాని-వల్గిత = మిక్కిలి కదల్పఁబడిన-ఇటునటు వేగముగా గిఱపంబడిన, విశాల=వెడఁ దులైన, విలోచనాని=కన్నులు గలవియు, మదవల్లవభావితాని-మద=యౌవనముచే మత్తిలిన, వల్లవ=గోపకులచేఁ, భావితాని=అనుసంధింపఁబడినవియు-యౌవనవంతు లగు గోపకులచే చెప్పఁగూడినవియు అనుట, కావున నే, బాల్య అధికాని-బాల్య=బాలత్వమునకు, అధి కాని=ఎక్కుడైనవియు, బాలురకుఁ జెప్ప నలవికానివి యని అనుట-కృష్ణుఁడు బాలుం డైనను వయసుకాండ్రగు గొల్లలవలె బలుకుచునుట, ఇట్టివి అగు, తవ=నీయొక్క, జల్పి తాని=పలుకులు, సుదృశాం = చక్కనికన్నులు గల చెలువలయొక్క-లేక గొల్ల చెలువల

యొక్క, భావేనునస్సునందు, ఉరస్తి=పొరలుచున్నవి-మీఁదు మిక్కిలి ప్రకాశించు చున్నవి జల్పితములు అమృతరసములకు వసుటచే తీయనైనవియనియు, పదార్థముల పొందికలచే సొగసైనవనియు, వాలుఁగన్నులు గిలుపుటచేఁగులుకుఁ జూపునవనియు, బాల్యాధిక్యముచే మనస్సున భావితములు వసుటచే శృంగారరసోద్దీపకములనియుఁ దెలియునది కావుననే అవి భావమునందు 'ఉరస్తి' పొరలుచున్న వనఁబడినవి

ఉ॥ కమ్మని తేనియల్ గులుకఁగా వెల దేఱనిమానికమ్ములం
జిమ్ముచు బెళ్కుఁజూపు విలసిల్లఁగ వల్లవభావితమ్ములై
యిమ్మగుబాల్యరీతి కెనయింపఁగ రానినిజోక్తి బాలికల్
నెమ్మది నెంచి యెంచి తమినెక్కొనఁ జేర్చిన శౌరిఁ గాంచెదన్ 33

తా. మిక్కిలియమృతరస మొలికించుచు, పదార్థములు పొందికగాఁ బచరించుచు, వాలుఁగన్నులు గిలుపుచు, వయసుకాండ్రవలె నీవు పలుకుపలుకులు గొల్లచెలువల మనసులందు మిక్కిలి విలసిల్లుచున్నవి

శ్లో॥ పునః ప్రసన్నేన ముఖేన్దుతేజసా
పురోఽవతీర్ణస్య కృపామహామ్బుధేః।
తదేవ లీలామురళీరవామృతం
సమాధివిఘ్నాయ కదాను మే భవేత్ ॥ 34

ప్రసన్నేన = మిక్కిలి తేటనైన, ముఖేన్దు = ముఖచంద్రునియొక్క, తేజసా = కాంతితోడ-చందురునివంటినెమ్మొగము మిక్కిలి కాంతి గొలుకఁగా నుటు, పురః=ముందట, అవతీర్ణస్య=అవతరించినవాఁడైన-పొడమూపినవాఁడైన అనుట, కృపామహామ్బుధేః-కృపా=కరుణాప్రధానమైన, మహాత్ మహాంబుధేః=గొప్ప సముద్రమైన వానియొక్క-అత్యంతకరుణాంబుధమైన శ్రీకృష్ణునియొక్క, తత్=ఆ పూర్వము పురించినపుడు స్ఫురించిన, లీలా మురళీ లీలా=విలాసప్రయుక్తమైన, మురళీ= పిల్లనగ్రోవియొక్క, రవ అమృతమ్ రవ=అమృతమువంటిధ్వనియే, సమాధివిఘ్నాయ-సమాధే=సాధ్యానముయొక్క, విఘ్నాయ=భంగముకొఱకు-సాధ్యానమును జెఱుపుట కనుట, పునః=మరల, కదా=ఎప్పుడు, భవేత్=అగునో, శ్రీకృష్ణుండు నాకుఁ గనఁబడునుగాక యని యెప్పుడు నాతని మూర్తిని ధ్యానించుచున్నాఁడను అకృష్ణుఁడు నాప్రేమం బొంది నాకు గనఁబడి ధ్వనిచే సాధ్యానము చెఱిపి నాకన్నుల కఱవు నెప్పుడు తీర్చునో యని భావము 'కృపామహాంబుధ' యగుటయే 'పురోఽవతీర్ణఁ' డగుటకు హేతువు. అకృప వెల్లివిరియుటచేరనే 'ముఖేందుతేజస్సు' 'పునః ప్రసన్న' మైనది. మురళీరవము అమృతప్రాయ మగుటచేతనే సమాధివిఘ్నమునకు సమ

ర్థమైన దని యాశయము ఇదియె 'మురళీరవతరళీకృతమునిమానసనలినమ్' అని చెప్పఁబడినది

ఉ॥ అందెలు ఘల్లుఘల్లు రన ♦ నాడుచు వేణువునందు గీత మా
నందముతోడఁ బాడుచును ♦ నాఁటి తెఱంగునఁ గన్నుదోయికిన్
విందు ఘటిల్లఁ గట్టెదుట ♦ నిల్చి ప్రసన్నముఖాంబుజంబుతో
నందకుమారుఁ డెన్నఁటికిఁ గొనర్చునొ నాదుసమాధిభంగమున్ 34

తా॥ చందురునివంటి మొగము మిక్కిలి కాంతులు వొలుకఁగా, దయారసము మగులఁ దళుకొత్తఁగా, నామనంగల, కృష్ణుఁడు పాదమూఁది యమృతమువంటి తన మురళిరవళిచే నాధ్యానమును ఎప్పుడు చెఱుచునో.

శ్లో॥ భావేన ముగ్ధచపలేన విలోకనేన
మన్మానసే కిమపి చాపల ముద్వహన్తమ్।
లోలేన లోచనరసాయన మీక్షణేన
లీలాకిశోర ముపగూహితు ముత్సుకోఽస్మి॥ 35

టీ॥ భావేన=చేష్టచేతను, ముగ్ధచపలేన-ముగ్ధ=సుందరమైనదియు, చపల=వెసకైనదియునగు, విలోకనేన=చూపుచేతను, మత్ మానసే=నామనస్సునందు, కిమపి=చెప్పనలవికాని, చాపలం=ఆశను, ఉద్వహన్తమ్=పురికొలుపుచున్నవాఁడును, లోచనరసాయనమ్=కన్నులకు రసాయనమువంటివాఁడును- కన్నులకు మిక్కిలి సుఖప్రదముగా నగపడువాఁడు ననుట, అగు, లీలాకిశోరమ్=లీలా-విలాసార్థమైన, కిశోరమ్=బాలుని-విలాసముకొఱకు బాలుఁడైనట్టి శ్రీకృష్ణుని, లోలేన=మిక్కిలి ఆసక్తిగల, ఈక్షణేన=చూపుచేత, ఉపగూహితుమ్ = కాఁగిలించుటకు-చేతులతో అంటి కాఁగిలించుటకు భాగ్యాతిశయము లేకున్నను చూపులతోనైన కాఁగిలించుటకు, ఉత్సుకః=వేడుకను గలవాఁడను, అస్మి=అగుచున్నాఁడను. ముగ్ధమగుభావముతో చపలమగు విలోకనముచేత నామనస్సున చాపలము కలిగెడిది 'లోచనరసాయనుఁ' డనుటచే నా ఈక్షణము లోలమైనది, కావుననే నేను ఈక్షణముచే కాఁగిలించుటకు ఉత్సుకుఁడ నయితి నని యాశయము. మఱియు, 'కిశోరుఁ' డనుటచే కాఁగిలింపఁగోరితి. అయినను నిజమైనకిశోరుఁడుగాక లీలాకిశోరుఁ డైనవాఁ డనుటచే చేతులతోఁ గాక కన్నులతో మాత్రము కాఁగిలింపఁగోరితి నని ధ్వనించెడిని. కన్నులతో కాఁగిలించుట 'అభ్యామ్ విలోచనాభ్యామ్ పరిరబ్ధుమ్' అని యింకొకచోట 'నయనైరేవ నోపగూహనా' అని యొండుచోటను చెప్పఁబడెడిని

ఉ॥ చక్కనిమోముతోఁ జెలిమి ♦ సల్పెడునుద్దపుఁ గోసిగంబుతోఁ
జొక్కపునవ్వుతో బెళుకుఁజూపులతోఁ దమిఁగొల్పువాలకన్

గ్రక్కున నక్కఁ జేర్చుకొని కన్నులపండువుగా మనంబులో
నక్కఱ దీరఁ గాంచెద నహర్నిశమున్ వసుదేవభాగ్యమున్ **35**

తా॥ ముగ్ధభావములచేతను బెళుకుఁజూపులచేతను నామనస్సును మిక్కిలి యానసగొలుపుచు, లీలార్థము బాలుఁడై కన్నులపండువు సేయు చిన్నికృష్ణునిఁ జూడ నువ్విళులూరు నాకన్నులారఁ గాంగిలింపఁ దహతహపడుచున్నాఁడను

శ్లో॥ అధీరబిమ్బాధరవిభ్రమేణ, హర్షార్ద్రవేణుస్వరసమ్పదాచ ।
అనేన కేనాపి మనోహరేణ, హా హన్త హా హన్త మనో ధునోతి ॥

టీ॥ అధీర మేణ-అధీర=చపలమైన-వేణు పూఁదునపుడు ఇటునటు చలించు చున్న, బిమ్బ అధర=దొండపండువంటి క్రిందిపెదవియొక్క, విభ్రమేణ=విలాసముచేతను, హర్షా పదార్థ-హర్ష=ఉల్లాసముచేత, ఆర్ద్ర=తడిసిన-రసవంతములైన-సంతోషాతిశయముచే మిక్కిలి రసవంతిముగా ఊఁదఁబడుచున్న, వేణు=పిల్లఁగ్రోవియొక్క, స్వర=సప్తస్వరములయొక్క, సమ్పదాచ=సమృద్ధిచేతను, మనోహరేణ=మనోజ్ఞమైనదియు, కేనాపి=ఇట్టి దట్టి దని చెప్ప నలవి గానిదియు, అగు, అనేన=దీనిచేత-ఈ కృష్ణాఖ్యవస్తువుచేత, మనః=మనస్సు, ధునోతి=చలించుచున్నది హాహన్త=అకటా! హాహన్త=అకటా! అధరము సహజముగా 'బింబ'మువంటిదై యెఱుపు చూపునది, అందును వేణుగానముచే 'అధీర'మై మెఱయుచున్నది, మఱియు 'విభ్రమ'ములు చూపుచున్నది, కాన నిరతిశయమనోహర మైనది వేణుస్వరము సహజముగా శ్రావ్యమైనది, అందును హర్షముచే ఆర్ద్ర మగుటచే మిక్కిలి రసోద్దీపక మైనది, మఱియు 'సమ్పదా'సమృద్ధముగా నుండుటచే రసపారవశ్యము గలిగించునది, కావున నిరతిశయమోహన మైనది కాఁబట్టి సహజముగా మనోహరమైనవస్తువు ఇట్టి నిరతిశయములైన అధరవిభ్రమవేణుస్వరములచేత, 'కేనాపి మనోహరేణ' నిరతిశయమనోహరమై నామనస్సును 'ధునోతి' చలింపఁ జేయుచున్న దని భావము కేవలము 'అధీర'మును 'వేణుస్వర'మును జెప్పక 'అధీరవిభ్రమ'మును 'వేణుస్వరసంపద'ను జెప్పుటచే మనోహరవస్తువుయొక్క ఔత్కట్యము తెలియుచున్నది ఈఔత్కట్యమే 'హాహన్త హాహన్త' యని సువ్యక్త మైనది ఇట్టియత్యంత మనోజ్ఞవస్తువునకై నామనస్సు నిలుపోపక మిక్కిలి తత్తఱపడుచున్నది అక్కటా! నాకు నిలుపను శక్యము గా కున్న దని భావము

మ॥ చలబింబాధరలీల క్రొమ్మెఱుఁగుగా శారీరకాంతిచ్ఛటల్
జలదానీకముగా రణన్మురళి గర్జారీతిగా నెంచి ని
చ్చలు నాట్యంబు మనోమయూర మొనరించెం జూ మెచ్చుకొందోయికిన్
ఫల మీమోహనరూపముం గనెడుసౌభాగ్యంబు చింతింపఁగన్

తా దొండపండువలె నెఱ్ఱనైన క్రిందిపెదవిని ఇటునటు త్రిప్పుచునుండుటచేతను, ఉబ్బుచే మఱింతరస ముప్పొంగునట్లు ఊఁదు వేణుస్వరము పెంపుసొంపుచేతను, ఈ కృష్ణాఖ్యవస్తువు ఇంతింతనరాని మనోజ్ఞమై నామనస్సును హరించి కట్టిపెట్టుచున్నది అకటకటా !

శ్లో॥ యావ న్న మే నిఖిలమర్మదృఢాభిఘాత
నిస్సన్ధిబన్ధన ముదేతి నవోపతాపః ।
తావ ద్విభో! భవతు తావకవక్త్రచన్ద్ర
చన్ద్రాతపద్విగుణితా మమ చిత్తధారా ॥ 37

టీ. హేవిభో=ఓకృష్ణా, నవ ఉపతాపః = క్రొత్తవేదన- మరణవేదనావిశేషము, నిఖిల బన్ధనమ్ యథాతదా-నిఖిల=సమస్తములైన, మర్మ=సెలవులయందు, దృఢ=బిట్టుగా, అభిఘాత = కొట్టుటచేత, నిస్సన్ధిబన్ధనమ్-సంధిబంధములు లేకుండునట్లు-అవయవముల ఒండొంటితోడికూర్పు ప్రిదులునట్లుగా- అవయవములసంధులు వీడునట్లుగా ననుట, యావత్=ఎంతవఱకు, న ఉదేతి=పుట్టకుండునో, తావత్=అంతవఱకు, మమ=నాయొక్క, చిత్తధారా=చిత్తపరంపర-ఎడతెగక నాచిత్తము విస్తరిల్లుట, తావక గుణితా-తావక=నీయొక్క, వక్త్రచన్ద్ర = మొగమనెడి చంద్రునియొక్క, చన్ద్రాతప=వెన్నెలచేత, ద్విగుణితా = ఇనుమడిగాఁ జేయఁబడినది, భవతు=అగుఁగాక చిత్తదార యనఁగా చిత్తవిస్తారము ఇప్పుడు నాచిత్తము నీయం దెడతెగక విస్తరిల్లుచున్నది. అయినను నీవు నాకుఁ బ్రత్యక్షమై నీముఖచంద్రకాంతులు నాపయిని బొలయించి యాచిత్తధారను రెండంతలు చేయఁగోరుచున్నాను అనఁగా నాచిత్తము నిప్పటికంటె రెండింతలెక్కువగా నీయందు విస్తరించునట్లు చేయఁగోరుచున్నాఁడను ఇదియును నాకు ఉపతాపము రాకమునుపే నీవు చేయవలయును. ఏలన ఉపతాపము పుట్టినవెనుక మర్మములు పీడితములై యవయవములు ప్రిదిలి చిత్తము స్వస్థతఁ దప్పునుగాన అప్పుడు నీవు ప్రత్యక్షమైనను నాచిత్తధార వర్తిపఁజాలదు కావున నట్టియుపతాపము కలుగకమునుపే నాకు బొడసూపి నీముఖేందుదర్శనమువలన నాచిత్తధార యినుమడించునట్లు చేయుమా యని యర్థము నాకు మరణవేదన రాక స్వస్థతగానుండునపుడే నీవుప్రత్యక్షమై నాచిత్తముయొక్క ఆనందమును రెండింతలుగాఁ జేయు మని యాశయము.

మ శతవర్షంబులమీఁద నొందుదురవస్థం జెంది లోఁ గుంది బా
ధితమై యింద్రియగోళముల్ మిగుల సంరోధీభూతముల్ గాకముం
దతి నుప్పొంగెడుఁగాతఁ దావకసుధాధారాళవేణుస్వనో
న్నతలావణ్యరమానివాసముఖచంద్రజ్యోత్స్న నాముండటన్ 38

తా॥ శ్రీకృష్ణా! మఱ్ఱాకు లన్నిటిని పెడించుము అవయవములసంధి ప్రిదిలునట్లు చే [illegible] ము మఱణమే [illegible] నాకు [illegible] లుగకయునుపే నీవు ప్రత్యక్షమై నీముఖచంద్రునివెన్నెలను నాకు [illegible] ము [illegible] నాచి [illegible] అనంగనుచే ఇనుమడిగా విస్తరించునట్లు చేయుము.

శ్లో॥ తావన్న మే నరదశా దశమీ దృశోఽపి
రన్ధ్రా దుదేతి తిమిరీకృతసర్వభావా ।
లావణ్యకేళిభవనం తవ తావ దేతు
లక్ష్మ్యాః [illegible] త్క్వణితవేణు ముఖేన్దుబిమ్బమ్ ॥ 38

టీ॥ [illegible] దశమీ=పదియవదియు, అగు, నరదశా=మనుష్యులయవస్థ-ఎక్కువిఖుదిపిన [illegible] యవుట, [illegible] భావాసతీ-తిమిరీకృత=చీకట్లుగాఁజేయఁబడిన-కనఁబడని [illegible] సర్వభావాసతీ=సమస్తపదార్థములుగలది అగుమ, మే=నాయొక్క, [illegible] దృశః=నేత్రములయొక్క, రంధ్రాత్ అపి=రంధ్రమువలనఁగూడ, యావత్=ఎంతవఱకు, [illegible]=పుట్టదో, తావత్=అంతవఱకు, లక్ష్మ్యాః=లక్ష్మియొక్క, లావణ్య భవనమ్ -లావణ్య=కాంతికి శోభమునకు, కేళిభవనమ్=క్రీడాగృహ మైనదియు -ఎక్కువ తేట [illegible] యగుట, సముత్క్వణితవేణు-సముత్క్వణిత=ఎక్కువ ఊప్పబడ్డ [illegible], వేణు=పిల్లఁగ్రోవి గలిగినదియు, అగు, ముఖ ఇన్దుబిమ్బమ్-ముఖ=మొం [illegible], ఇన్దుబిమ్బమ్=చంద్రబింబము-చంద్రబింబమువంటి మొగ ము, ఏతు=పొందు [illegible] నాకన్నులు [illegible] పదియవదశ నయనరంధ్రములవలనఁ [illegible] గా, [illegible] అంత [illegible] తెలియఁబడ వుట, కావున నే అప్పుడు సర్వ పదార్థములు తిమిరీకృతము లగుమన్నవి అట్టిదశయందు నీముఖేందుబింబమును జూడఁజాలను కాన అంతకుమునుపే ప్రత్యక్షమై దానిని జూపుమా యని భావము. [illegible]

తా॥ [illegible] పదార్థము కనఁబడకుండునట్లు కన్నులను చీకట్లు గ్రమ్మమ మనుష్య [illegible] పదియవదశ యగు ఎక్కుటపుముదిమి నాకు సంభవించి నాకన్నులు కనఁబడకమునుపే ఎక్కువగు కాంతిచే వన్నెగులుకుచు [illegible] మొరయుం చున్న నీముఖచంద్రబింబమును నాకుఁ జూపుము.

శ్లో॥ ఆలోలలోచనవిలోకితకేళిధారా
నీరాజితాగ్రసరణైః కరుణాంబురాశేః ।
ఆర్ద్రాణి వేణునినదైః ప్రతినాదపూరై
రాకర్ణయామి మణినూపురశిఞ్జితాని ॥ 39

టీ॥ ఆలోల పరణైః-ఆలోల=చంచలములైన, లోచన=కన్నులయొక్క, విలోకిత=చూపులయొక్క, కేళి=విలాసప్రయుక్తమైన, ధారా=పంక్తులచేత, నీరాజిత=నివా

పంపఁబడిన, అగ్రసరిణిః=పురోభాగము గలవాఁడైన-బెళుకు కంటి చూపులచాలును ముంగల నగుడ్పఁగా ఆచూడ్కులకాంతిచె ఆముందటిప్రదేశము నివాళింపఁబడినట్లు ఉన్నదనుట-ఇట్టివాఁడైన, కరుణ అమ్బురాశేః = దయాసముద్రునియొక్క - కరుణానిధియగు కృష్ణునియొక్క, ప్రతినాదపూర్ణైః - ప్రతినాద=ప్రతిధ్వనులయొక్క, పూర్ణైః= సమృద్ధిగలవియైన-చక్కఁగా ప్రతిశబ్దించుచున్నవైన, వేణునినదైః = పిల్లఁగ్రోవిధ్వనులచేత, ఆర్ద్రాణి=రసవంతము లైనవియగు-వేణుధ్వనులతోను దాని ప్రతిశబ్దములతోను గూడి మఱియు సరసము లైనవియగు అనుట, మణి నూపుర శిఞ్జితాని-మణి=రత్నమయములైన, నూపుర=కాలియందెలయొక్క, శిఞ్జితాని=ధ్వనులను, ఆకర్ణయామి=వినుచున్నాను కరుణాంబురాశి గనుక సలీలముగా చల్లనిచూడ్కులు నిగుడ్చుచును, వేణువు నూఁదుచును, కాలియందెలు గల్లుగల్లని మొరయ నచ్చుచున్నాఁడు ఆచూడ్కులకాంతి అది వ్యాపించిన ముందటిప్రదేశమునకు నివాళియెత్తినట్లున్నది ఆచూడ్కులు కేవల 'లోచన'ము లవికాక 'ఆలోల'ములైన 'లోచన'ములని యనుటచే దానికాంతులును ఆలోలములై నివాళి త్రిప్పినట్లు ఒప్పుచున్నవని సారస్యము కావుననే నివాళితోడిసామ్యమును సిద్ధము విలోకనములు 'కేళి' యనుటచే విలాసయుక్తము లనియు, 'ధారా' యనుటచే కారుణ్యప్రయుక్తము లనియు సూచితము నూపురశింజితములు వేణునినదములతోడనే గాక వాని ప్రతిశబ్దములతోడను గూడుటచే ఆర్ద్రము లైనవని తెలియునది

మ. నను రక్షించుకృపాపయోధి యగుకృష్ణస్వామి లోలావలో
కనధారారుచి త్రోవ గారతు లొసంగగం జూచుచున్ వీకమై
జను వేణుప్రతినాదపూర్ణముగ లీలసంగీతతాళానురం
జనమంజీరరవామృతంబు చెవి నింపచున్ విందు నిం పొందఁగన్ 39

గా సుందరములైన చిన్నకన్నుంగవచూడ్కులను ముందఱ సలీలముగా నిగుడ్చుచు, సుందరంబగువానికాంతి ఆముందటిప్రదేశమునకు నివాళి త్రిప్పినట్లు మీఱఁగా, వేణువు పూఁదుచు కృష్ణుఁడు వచ్చుచున్నాఁడు కావుననే యావేణుధ్వనులతోడను వాని ప్రతిశబ్దములతోడను గూడి మిక్కిలి సరసములై యొప్పువాని రతనంపుటందియల శబ్దములను వినుచున్నాఁడను.

అవి కవి శ్రీకృష్ణమూర్తిని ప్రత్యక్షముగా చూడఁగోరి యాదేవుఁడు తనకుఁ గనఁబడకుండుటకు ఏయేకారణములు చెప్పునో యని తానే యూహించి యాకారణములకుఁ దగినసమాధానములు చెప్పుచుఁ బ్రత్యక్ష మగునట్లు ప్రార్థించుచున్నాఁడు

శ్లో॥ హే దేవ హే దయిత హే జగదేకబంధో
హే కృష్ణ హే చపల హే కరుణైకసింధో ।
హే నాథ హే రమణ హే నయనాభిరామ
హా హా కదా ను భవితాసి పదం దృశోర్మే ॥ 40

టీ॥ హే దేవ=ఓదేవా-కవి శ్రీకృష్ణుని ప్రత్యక్షమగునట్లు ప్రార్థింపఁగా ఆదేవుఁడు అప్రాకృతదివ్యమంగళవిగ్రహుండైన నేను ప్రాకృతుఁడవగు నీకుఁ గనఁబడుదునా యనఁగా అందులకుఁ గవి నీవు దేవుఁడవు-అనఁగా 'దీవ్యతే-ప్రకాశతే-క్రీడతే' అనువ్యుత్పత్తినిబట్టి క్రీడార్థముగాఁ గాని, సౌలభ్యముచేత నాశ్రితజనులకు ప్రకాశించుస్వభావముచేతఁగాని, నాకుఁ గనఁబడరాదా యని సమాధానపూర్వకముగాఁ బ్రార్థించినాఁడనుట శ్రీకృష్ణుఁడు 'నేను ఆశ్రితులకు నాస్వరూపమును ప్రకాశమగునట్లు ప్రత్యక్షమగువాఁడనైనను నీవు నాకు ఆశ్రితుఁడవు గావు కావున నీకుఁ గనఁబడను' అనునో యని హే దయిత=ఓప్రియుఁడా యనుచున్నాఁడు అనఁగా 'న మే ప్రియః' అన్నట్లు నిన్నెవరు ప్రియునిఁగా జూతురో, వారికి నీవు ప్రియుఁడవు నాకు నీవు ప్రియుఁడవు కాఁబట్టి నీవును నాకు ప్రియుఁడవై కనఁబడవలదా యనఁగా అందులకు కృష్ణుఁడు 'ప్రియులు అనేకులు ఉండినను అందఱియందును నాకు ప్రీతి గలుగునా' యనఁగా హే జగత్+ఏక+బంధో=ఓజగత్తులోనివారందఱికిని ఒకే బంధువైనవాఁడా యనుచున్నాఁడు ప్రియులు అప్రియులు అను భేదము లేక అందఱికిని నీవు బంధుభావమును చూపువాఁడవుగాన నాయందును అట్టిభావముంచి కనఁబడుమా యనుచున్నాఁడనుట శ్రీకృష్ణుఁడు నేను స్వతంత్రుఁడనుగనుక నీకుఁగనఁబడవలసిన విధికి లోనువాఁగాను అనునో యని, హే చపల=ఓచంచలుఁడా, అనుచున్నాఁడు-స్వతంత్రుఁడవుగాన చంచలుఁడవును గావచ్చును గాన చాపల్యముచేతనైన నాకుఁ గనఁబడుమనుట కృష్ణుఁడు 'నేను చపలుఁడను కాఁబట్టియే నీకు అగపడను' అనునో యని హే కరుణా+ఏక+సింధో=ఓదయయే ముఖ్యముగాఁగల సముద్రమైనవాఁడా-కేవలకరుణాత్మకమైన సముద్రమువంటివాఁడా యని యనుచున్నాఁడు అనఁగా చాపల్యముకన్న కారుణ్యము నీకు ఎక్కువగనుక కరుణచేతనైన కనఁబడుమనుట 'నేను కరుణాసముద్రుఁడను అయినను నీయందు కరుణ చూపుటకు నాకును నీకును ఏమి సంబంధము' అని కృష్ణుఁడు అడుగునో యని హే నాథ=ఓస్వామీ, అనుచున్నాఁడు-అనఁగా నీవు స్వామివి నేను నీసొమ్ము నీసొమ్మును నీవు పాలించి కనఁబడుమనుట 'నీవు నాసొమ్ము కాఁబట్టి నేను గోరినప్పుడు నీకుఁ గనఁబడుదునుగాని నీవు కోరినపుడు నేను గనఁబడవలసినది లేదు' అని కృష్ణుఁడు అనునో యని హే రమణ=ఓరమించువాఁడా, యనుచున్నాఁడు అనగా నీవు అందఱియందు నిరుపాధికముగా రమించుచుండువాఁడవు గాన నన్ను రమింపఁజేయుటకైనను అగపడుమా

యనుట నేను రమించువాఁడనైతినేని నీ హృదయమునందు రమించెదనుగాని నీకన్నుల కెట్లుగపడుదును అనునోయని తలఁచి, హేనయన+అభిరామ=ఓకన్నులకు మనోజ్ఞమైన వాఁడా, యనఁచున్నాఁడు కన్నులపండువు అయినవాఁడవుగాన కన్నుల కగపడుమనుట శ్రీకృష్ణా! ఇట్టి నీవు, మే=నాయొక్క, దృశోః=కన్నులు రెంటికి, పదం=విషయము, హాహా=అకటకటా, కదాను=ఎప్పుడు, భవితాసి=అగుదువో - ఎప్పుడు నాకుఁ బ్రత్యక్షమగుదువో యనుట

శా. ఓదేవోత్తమ యోరమేశ దయితా ! యోలోకరక్షామణీ
యోదామోదర కృష్ణ చంచల హరీ ! యోసత్కృపాంభోనిధీ
యోదీనావన నాథ యోరమణ ని ! న్నెప్పుడు రమ్యాకృతిన్
మోదం బొప్పఁగఁ జూతు నెన్నఁటికి నా కామోదింబు సంధిల్లఁగన్.

తా మీఁద సుగమము

శ్లో॥ అమూన్యధన్యాని దినాన్తరాణి
హరే త్వదాలోకన మన్తరేణ ।
అనాథబన్ధో కరుణైకసిన్ధో
హా హన్త హా హన్త కథం నయామి ॥ 41

టీ కరుణా ఏకసిన్ధో=కరుణయే ముఖ్యముగాఁ గల సముద్రము అయినవాఁడా-శుద్ధకారుణ్యమయమైన సముద్రమువంటివాఁడా-మహాకారుణ్యనిధీ యనుట, కావుననే, అనాథబన్ధో = దిక్కులేనివారికి చుట్టమైనవాఁడా - నను బోఁటి దిక్కులేనివారిని చుట్టములవలె ఆదరించువాఁడా యనుట, హేహరే = (సౌలభ్యప్రయుక్తమైన నిరవధిక సౌందర్యముచే మనస్సును హరించువాఁడా-శ్రీకృష్ణా యనుట,త్వత్ ఆలోకనమ్=నీయొక్క దర్శనము, అన్తరేణ=మాని-లేక యనుట, అధన్యాని = నిన్ను దర్శింపకయే కడపఁబడినవిగాన) కృతార్థములుగాని వైన, అమూని=ఈ-ఈ జరుపఁబడుచున్న, దినాన్తరాణి=దినములను, హాహన్త హాహన్త=అయ్యో అయ్యో,కథం=ఎట్లు-ఎంతవ్యర్థముగా అనుట, నయామి=కడపుచున్నాను నీవు 'అనాధబంధుఁ'డవు, నేనును అనాథుఁడను కాఁబట్టి నీవు నాకును బంధుఁడవై ప్రత్యక్షము గావలయును అయినను ఇంతకాలమున కును నీవు కనఁబడవైతివి ఇది నీవు 'కరుణైకసింధుఁ'డవు గావున నీతప్పుగాదు నాపాపమే యగునని కవినిర్వేదనము సూచితమగుచున్నది మఱియును నీదర్శనము లేమిచే వ్యర్థములైన దినములు ఒకటిరెండు గావు 'దినాన్తరాణి' అనేకదినములు అనుటచే నిర్వేదనముయొక్క ఔత్కట్యము వ్యంజితమగుచున్నది కావుననే 'హాహన్త హాహన్త' అని యాక్రోశము, 'కథం నయామి' అనుటచె ఇఁక నట్టిదినములను జరుపుట మిక్కిలి దుస్సహమని యాశయము

శా॥ నిన్నుం గానక నీకథల్ వినక నిన్ నే మాటున్ జిత్తంబులో
నెన్నం జాలక నిన్నుఁ బేర్కొనక నిన్ నే వేళఁ బూజింప లే
కన్నా! యార్తనికేతనాంగణనిధీ! నే యయ్యో కృపావారిధీ!
ఎన్నేనిక్క దినముల్ గ్రమించితి వృథా నే యేమందు నాదుర్దశన్ 41

తా॥ కృష్ణా! నీవు కరుణాసముద్రుండవు కావుననే దీనజనబంధుఁడవు నేనును దీనుఁడనైనను నీదర్శనములేక వ్యర్థముగా ఈదినములను అకటకటా! ఎట్లు గడపుదును?

శ్లో॥ కి మివ శృణుమః కస్య బ్రూమః కథం కృత మాశయా
కథయత కథం ధన్యా మన్యామహే హృదయేశయమ్।
మధురమధురస్మేరాకారే మనోనయనోత్సవే
కృపణకృపణా కృష్ణే తృష్ణా చిరం బత లమ్బతే॥ 42

టీ॥ మధుర . కారే-మధురమధుర=మిక్కిలి సుందరమును, స్మేర=చిరునవ్వు యొక్క వికాసముగలదియు-లేక-చిఱునవ్వుచే చెలువైనదియు, అగు, ఆకారే=ఆకృతి గలవాఁడును, కావుననే, మనో త్సవే-మనో=మనస్సునకు, నయన=కన్నులకును, ఉ త్సవే=పండువుఅయినవాఁడును-మనస్సునకును కన్నులకునుఆనందప్రదుఁడైనవాఁడును, అగు, కృష్ణే=కృష్ణునియందు, కృపణకృపణా=మిక్కిలియు దీనమైన, తృష్ణా = ఆశ, చిరం=బహుకాలముగా, బత=అయ్యో-లేక 'ధన్యా!' అని పూర్వపాదమున చెప్పంబడినధన్యులను ఇది పరామర్శించుచున్నది,లమ్బతే=వ్రేలుచున్నది-కృష్ణుని ఆశ్రయించి వర్తించుచున్న దనుట ఆశ చిరకాలముగా మిక్కిలి దీనముగా కృష్ణుని ఆశ్రయించి యున్న దనుట-బహుకాలముగా కృష్ణుని చూచుటకు మిక్కిలి దీనత్వముతో ఉవ్విళు లూరుచున్నాఁడనని భావము కావున ధన్యాః=ధన్యులారా, కిమివ=ఏమని, శృణుమ వినుదుము ఇట్టివాఁడని ఏమివిందు మనుట కస్య=ఎవనికి, బ్రూమః=చెప్పుదుము. ఇట్టివాఁడని ఎవరికి చెప్పుదు మనుట, కథం=ఎట్లు, ఆశయా=ఆశచేత,కృతం=తీరినది- చాలినది-ఆశ చాలించుకొనుట ఎట్లు, హృదయేశయమ్=హృదయమందు నెలకొనియున్నట్టి కృష్ణుని, కథం=ఎట్లు, మన్యామహే=తలంతుము కథయత=చెప్పుఁడు ఆకారము 'మధురమధుర' మనుటచేతనే దానియందలితృష్ణయు 'కృపణకృపణా' యైనది - 'నయనోత్సవే' అనుటచే ఆతృష్ణ, ఆకారదర్శనవిషయ మైనదని వ్యంజితము. కృష్ణుఁడే 'హృదయేశయ' నాహృదయమందు నెలకొనియున్నాఁడు నాహృదయము న గోచరించిన 'మధురమధురాకార' మును కన్నులారఁ జూడవలయు నని చిరకాలముగా ఆశపడి యున్నాను గాని ఆయాశ ఒనగూడినదికాదు ఆయాకారమును చూడ

లేకపోయినను ఎవ్వరైనను వర్ణింపఁగా వినియైనఁ దృప్తినొందెద మనఁగా ఇట్టిదని దాని
ని ఎవరు వర్ణింపఁగా వినఁగలము? ఒకరుచెప్పఁగా వినుటకు లేకపోయినను మనస్సున గో
చరించు విషయగాకృతిని మేమైనను ఒకరికి వర్ణించిచెప్పి తృప్తిఁబొందెదమనఁగా ఎవరికి ఏమని
వర్ణించి చెప్పఁగలము? చెప్పుటకు లేకపోయినను మననమైన చేయుద మనఁగా దాని
నైనను ఎట్లుచేయఁగలము? ఇట్లు చూడకపోయినను వినిగాని, చెప్పిగాని, తలంచిగాని
యాశతీర్చుకొనుటకును శక్యముకాదయ్యె కాఁబట్టి యాశను చాలించుకొనెదమన్న న
ది చిరకాలముగా నుండునది కాఁబట్టి దానిని మానుట యెట్లు? కృష్ణునిగూర్చి శ్రవణమన
నాదులు చేయుధన్యులు ఎవరేని ఉండినయెడల వారు అధన్యులైనమాకు నేదైన
నుపాయము చెప్పుదురు గాక యని యాశయము

శా॥ ఏశాస్త్రంబుల విందు నేగురునితో నే మందు నెల్లానొకో
యాశల్ ధన్యులు దెల్పలేర సదప్రత్యక్షంబుగా నద్దయా
రాశిన్ నేత్రమనోభిరాము స్మితవక్త్రప్రాభవున్ యాదవా
ధీశుం గోరి మనీయతృష్ణ యకటా దీనత్వముం జెందెడిన్ 42

తా॥ మిక్కిలిసుందరమై మందహాసము గలముఖముతోఁగూడిన యాకారము గల
వాఁడై మనస్సునకును కన్నులకును విందులొనర్చుకృష్ణుని జూడవలయునని బహుకాలము
గా నువ్విళ్ళూరుచు ఆశగొనియున్నవాఁడను ధన్యులారా! ఏమివిందును? ఎవరికిఁ జె
ప్పుదును? ఆశ యెట్లు చాలించుకొనవచ్చును? హృదయమునందు నెలకొనియున్నకృష్ణుని
నెట్లు పొందుదును? మీరు చెప్పుఁడు

శ్లో॥ అభ్యాం విలోచనాభ్యాం, అంబుజదళలలితలోచనం బాలమ్ ।
ద్వాభ్యామపి పరిరబ్ధుం, దూరే మమ హన్త దైవసామగ్రీ ॥ 43

టీ॥ అభ్యామ్=ఈ, విలోచనాభ్యామ్=కన్నులు, ద్వాభ్యామపి=రెంటిచేతనుగూ
డ, అంబుజదళ=తామరరేకులవలె, లలిత=సుందరములైన, లోచనమ్=
కన్నులుగలవాఁడగు, బాలమ్=బాలుఁడగు కృష్ణుని, పరిరబ్ధుం=కౌఁగిలించుటకు, దైవ
సామగ్రీ=అదృష్టము, మమ=నాకు, దూరే=దూరమగుచున్నది రెండుకన్నులార నేని కృ
ష్ణుని గాఁగిలించుకొను నవకాశము దైవము తోడుపడకున్నదనుట హన్త=అకటా- రెండు
చేతులార, లేక రెండుకన్నులారను గాఁగిలించుటను సువ్యక్తముగాఁ జెప్పుటకై 'ద్వా
భ్యామపి' అని విశేషించి చెప్పినాఁడు రెంటిచేతను అనుటవలన కౌఁగిలించుటయొక్క పూ
ర్తి తెలియుచున్నది కన్నులు రెంటిచేతను బిగియఁగౌఁగిలించుకొనఁగోరుట-అనఁ
గా రెండుకన్నులారఁ జక్కఁగాఁ జూచుటకు దైవము దూరమగుచున్నదే యని సంతా
పాతిశయము

ఉ. ముద్దులు గుల్కు బాలుఁ డని ముచ్చటఁ గౌఁగిటఁ గ్రుచ్చియెత్తఁగా-
నొద్దిక యై మెలంగెడు భుజోన్నతి కంబురుహాక్షుఁ డంచు నే
ప్రొద్దును వేడ్కఁ జూడఁ దలపోసినఁ జిక్కఁడు గన్నుదోయికిం
గొద్దిక యీతఁడే దైవ మనుకూలము గామికి నేమి సేయుదున్. 43

తా. తామరరేకులవలె సుందరములైన కన్నులు గలిగి చెన్నారు చిన్నిబాలకృష్ణుని నాయీ రెండుకన్నులారఁ గౌఁగిలించుకొనుటకు అదృష్టము అకటా! దూరమగుచున్నది

శ్లో॥ అశ్రాన్తస్మిత మరుణారుణాధరోష్ఠం
హర్షార్ద్రద్విగుణమనోజ్ఞ వేణుగీతమ్ ।
విభ్రామ్యద్విపులవిలోచనార్ధముగ్ధం
వీక్షిష్యే తవ వదనామ్బుజం కదా ను ॥ 44

టీ. అశ్రాన్తస్మితమ్ - అశ్రాన్త=ఎడతెగని, స్మితం=చిఱునవ్వు గలదియు, అరుణారుణాధరోష్ఠమ్- అరుణారుణ=ఎఱ్ఱఁబాఱిన, అధరోష్ఠమ్=క్రింది పెదవి గలదియు, హర్షార్ద్ర ... గీతమ్- హర్ష=సంతోషముచేత, ఆర్ద్ర=సరసమైనదియు, కావుననే, ద్విగుణ=రెండింతలు, మనోజ్ఞ=మనోహరమైనదియు, అగు, వేణుగీతమ్=మురళీగానము గలదియు - ఉబ్బుచే పిల్లనగ్రోవిని రెండింతలు మధురముగా ఊఁదుచుట్టిదియు అనుట, విభ్రా ... ముగ్ధం -విభ్రామ్యత్=(వేణుస్వరగతులకు అనుగుణముగా) మిక్కిలి చలించుచున్నవియు, విపుల=విశాలములైనవియు, అగు, విలోచన=కన్నులయొక్క, అర్ధ=సగముచేత-అరమోడ్చి స్వరానుగుణముగా ఇటునటు త్రిప్పఁబడుచున్న కన్నులచేత ననుట, ముగ్ధమ్=మనోహరమైనదియు, అగు, తవ=నీయొక్క, వదన అమ్బుజమ్=మోముఁదామరను - తామరవంటి మోమును, కదా ను=ఎప్పుడు, వీక్షిష్యే=చూడఁగలనో-స్మితము 'అశ్రాంత'మగుటయు, అధరోష్ఠము 'అరుణారుణ'మగుటయు, వేణుగీతము 'హర్షార్ద్రద్విగుణమనోజ్ఞ'మగుటయు, విపులవిలోచనములు 'విభ్రామ్య'మాణములును 'అర్ధ'ముకుళితములును అగుటయు, తామరవలె సహజముగా చెలువైన మొగమునకు మఱియు నిరవధికమనోహరత్వముగూర్చుచున్నది విలోచనములు విపులము లగుటచేతనే వాని విభ్రమములును అర్ధముకుళనములు ముగ్ధము లగుచున్నవి-అనఁగా వెడఁదకన్నులయొక్క బెళుకుఁద్రిప్పులు అరమోడ్పులు నే యత్యంతమనోహరములు కావుననే 'విలోచన'ములకు 'విపుల'శబ్దము గూర్పఁబడినది ఏతాదృశనిరతిశయసౌందర్యలక్షణలక్షితమై వదనాబ్జ ముండుటచేతనే దానిని ఎప్పుడు చూతునో యని యువ్విళు లూరెద ననుట

మ. మురళీగానసుధాధునీకలితసమ్మోదంబు నిండారఁగా
నరమోడ్పుంగనుదోయి బెళ్కమరఁగా నాతామ్రబింబాధర

స్ఫురణన్ వెన్నెలతేటలేనగన్నులన్ శ్రీ సొం పొందు నెమ్మోముఁదా
మరం సేవింపఁగఁ గల్గునుత్సవము సంశ్రావించు టెం దెన్నఁడో 44

తా. ఎప్పుడును గిఱిగొనియుండు చిఱునవ్వు గలిగి, మిక్కిలి యెఱ్ఱనైన క్రింది పెదవిచే నొప్పి, కుబ్బుచే రెండింతలు ఇంపుగా నూఁదఁబడుచున్న పిల్లఁగ్రోవితోఁ గూడి, యిటునటు తిరుగుచున్న వాలుఁగన్నులయురమోడ్పుచే ముద్దులు గులుకుచున్న నీ మోముఁదామరను నే నెప్పుడు చూతునో కదా.

శ్లో॥ లీలాయతాభ్యాం రసశీతలాభ్యాం
నీలారుణాభ్యాం నయనామ్బుజాభ్యామ్।
ఆలోకయే దద్భుతవిభ్రమాభ్యామ్
బాలః కదా కారుణికః కిశోరః ॥ 45

టీ. కారుణికః=దయామయుఁడైన, కిశోరః=బాలుఁడగు శ్రీకృష్ణుఁడు, లీలా ఆయతాభ్యామ్ - లీలా=విలాసములచేత, ఆయతాభ్యామ్=వెడలుపులైనట్టివియు - విలాసంపుఁద్రిప్పులచేత మఱింత విశాలమైనవియు ననుట, రస శీతలాభ్యామ్ - రస=శృంగారరసముచేత, శీతలాభ్యామ్=చల్లనైనవియు-శృంగారరసమును జల్లగాఁ జొలుకుటచే చూచుటకు సుఖప్రదమైనదియు ననుట, నీల అరుణాభ్యామ్ - నీల=(నల్లగ్రుడ్డుకాంతులచే) నల్లనివియు, అరుణాభ్యామ్=(కడఁగన్నులయెఱుపుచే) ఎఱ్ఱనివియు అయినవియు,అద్భుత విభ్రమాభ్యామ్-అద్భుత=ఆశ్చర్యకరములైన, విభ్రమాభ్యామ్=విలాసములుగలవియు, అగు, నయన అమ్బుజాభ్యామ్=కన్నుఁదామరలచేత, మామ్=నన్ను, కదా = ఎప్పుడు, ఆలోకయేత్ = చూచునో 'కారుణికుఁ'డనుటచేకరుణాతిశయమునుచే నన్నెప్పుడు చూచునో యనుట నయనాంబుజములకు లీలాయతములనుటచే పూర్ణదృష్టియు,రసశీతలము లనుటచేఁ జల్లఁదనమును, నీలారుణము లనుటచే అద్భుతవిభ్రమత్వమును దెలియనది

ఉ॥ తిన్ననికల్వచెల్వు లొకెదిక్కున నొక్కెడఁ గమ్మదమ్మిక్రొ
మ్మిన్నలఁ గుమ్మరించు నవకమేచకశోణత మించు మించులీ
ల న్నిరసించునిస్తులవిశాలాసరసాయతశీతలంబు లౌఁ
గన్నుల నన్ను నెన్నఁటికిఁ గాంచునొ బాలకుఁ డాదరంబునన్ 45

తా. లీలచే మఱింత వెడలుపై వికసిల్లి శృంగారరసముచేఁ జల్లనై, కనుగ్రుడ్డులు నల్లనికాంతియు కొలుకులు ఎఱ్ఱఁదనమును బొలుపఁగా, నాశ్చర్యములగు చిన్నెలువన్నెలు గలపు కన్నుఁదామరలతో, కరుణానిధి యగు చిన్నిబాలకృష్ణుఁడు నన్నుఁ జూచుట యెన్నఁడో కదా

శ్లో॥ బహుళచికురభారం బద్ధపిఞ్ఛావతంసం
చపలచపలనేత్రం చారుబిమ్బాధరోష్ఠమ్ ।
మధురమృదులహాసం మన్థరోదారలీలం
మృగయతి నయనం మే ముగ్ధవేషం మురారేః ॥ 46

టీ॥ బహు..దారమ్-బహుళ=దట్టమైన, చికురభారమ్=కేశసమూహము గలదియు, బద్ధ...తంసమ్-బద్ధ=కూర్పఁబడిన - చెరువుకొనఁబడిన, పిఞ్ఛ=నెమిలిపురి యనెడు, అవతంసమ్=శిరోభూషణముగలదియు - 'బహుళచికురభారాబద్ధపిఞ్ఛావతంసమ్' అనుపాఠమున దట్టమైన కేశసమూహమందుఁ గూర్పఁబడిన నెమిలిపురి యనెడు శిరోభూషణముగలదియు అని యర్థము, చప...నేత్రమ్- చపలచపల=మిక్కిలి చంచలములైన-చాలుకు లీనుచున్న, నేత్రమ్=కన్నులుగలదియు, చారు...రోష్ఠమ్-చారు=సొగసైనదియు, బింబ=దొండపండువంటిదియు, అగు, అధరోష్ఠమ్=క్రింది పెదవి గలదియు, మధు...హాసమ్- మధుర=మనోజ్ఞమును, మృదుల=కోమలమును,అయిన, హాసమ్=నవ్వుగలదియు -సొగసైనచిఱునవ్వు గలది యనుట, మన్థ...లీలమ్-మన్థర=బరువైనవియు - మిక్కిలి యైనవియు అనుట, ఉదార=గొప్పవైనవియు, అగు, 'లీలమ్' విలాసములుగలదియు,ఇది యే 'విలాసభరాలసమ్' అని మీఁదఁ జెప్పఁబడెడి,(మన్థరోదారలీలమ్=మందరపర్వతము యొక్క గొప్పలీలలుగలది, అనుపాఠము సరసముకాదు)అగు, మురారేః=శ్రీకృష్ణునియొక్క, ముగ్ధవేషమ్-ముగ్ధ=సుందరమైన, వేషమ్=వేషమును, మే=నాయొక్క, నయనమ్=నేత్రము, మృగయతి=వెదకుచున్నది - నేను గన్నులార చూడఁగోరుచున్నా ననుట. దట్టంపు నెఱికురులును, దానిఁదుముఁ జెరివిన నెమిలిపురియు, దానిక్రింద నున్న చాలుకన్నులును, దానికిఁ గ్రిందుఁగానున్న యెఱ్ఱని పెదవియు ఆపెదవియందలి లేఁతనవ్వును వేషముయొక్క 'ముగ్ధ'త్వమునకు హేతువులు మఱియు నాముగ్ధత్వమునకు హేతువులుగు సొబగులు పెక్కులు గలవుగాని అవన్నియును చెప్పుటకు శక్యముగామిచే వానినెల్ల 'మన్థరోదారలీలమ్' అను యొక్కమాటచే కవి సంగ్రహించినాఁ డని తెలియునగు

చ॥ లలితపుఁగెంపుసొంపుఁగళికలన్ విలసిల్లెడుమోవినవ్వుఁదే
టలు నునుగొప్పకొప్పున బెడంగగుపింఛము బెళ్కుఁజూపులున్
సలలితమందరాద్రిధృతిసంపదయుం జెలువారుశౌరిమం
జులతరవేషమున్ వెదకిచూడఁగ నాకనుదోయి గోరెడిన్ 46

తా॥ దట్టంపు నెఱికురులును, అందుఁ జెరివిన నెమిలిపురియును, బెళుకుఁజూపులును, సొగసైన దొండపండువంటి మోవియును, ఇంపైన లేఁతనవ్వును, మఱియు పెక్కు మిక్కిలియైన గొప్పచిన్నెలువన్నెలును గలిగి, మనోజ్ఞమై వెలుఁగుచున్న కృష్ణునివేషమును కన్నులారఁ జూడ నువ్విళులూరుచున్నాఁడను

శ్లో॥ బహుళజలదచ్ఛాయాచోరం విలాసభరాలసం
మదశిఖిశిఖాలీలోత్తంసం మనోజ్ఞముఖామ్బుజమ్ ।
కమపి కరుణాపాఙ్గోదగ్రప్రసన్నజగజ్జడం
మధురిమపరీపాకోద్రేకం వయం మృగయామహే ॥ 47

టీ. బహుళ చోరం-బహుళ=అధికమైన, జలద=మబ్బులయొక్క, ఛాయా=కాంతిని, చోరం=దొంగిలించునదియు-మబ్బువలె నల్లనిచాయగలదియు ననుట, విలాస . లసమ్-విలాస=విలాసముయొక్క, భర=బరువుచేత, అలసమ్=మందమైనదియును, 'భరాలసమ్' అనుట 'మన్థరమ్' అనుటతో సాటయైనది గాన మితిమీఱిన విలాసములుగలదియనుట, మద త్తంసమ్-మదశిఖి=మత్తిల్లిన నెమిలియొక్క, శిఖా=పురియనెడి, లీలా విలాసార్థమైన, ఉత్తంసమ్=శిరోభూషణముగలదియు, మనో జమ్-మనోజ్ఞ=సుందరమైన, ముఖ అమ్బుజమ్=మోముదామరగలదియు, కరుణా జడమ్-కరుణా=దయతోఁ గూడిన, అపాఙ్గ=కడగన్నులచేత-కడగంటిచూపులచేత, ఉదగ్రమ్ యథాతిథా=అత్యంతముగా, ప్రసన్న = తేటపడిన - కలఁకదేఱిన, జగత్=జగముయొక్క, జడమ్=జాడ్యము గలదియు - కడగంటిచూపు పొలయుటచేతనే జగత్తులోనివారి జాడ్యము నెల్లఁ బోఁగొట్టి ప్రసన్నత గలిగించునది యనుట, అగు, కమపి=ఒకానొకటి-ఇట్టిదట్టిదనరాని, మధురిమ ద్రేకమ్-మధురిమ=సౌందర్యముయొక్క, పరీపాక=పరిపాకముయొక్క - పెంపుసొంపుయొక్క యనుట, ఉద్రేకమ్=విజృంభణమును - ఉరవడిని-అత్యంతముగా పరిపక్వమైనసౌందర్యము ననుట - ఒకానొకపరిపూర్ణసౌందర్యాతిశయమునను-అట్టిసౌందర్యాతిశయముగల శ్రీకృష్ణుని అని భావము, వయం=మేము, మృగయామహే=వెదకుచున్నారము, కృష్ణమూర్తికి సాక్షాద్వాచకములగు, 'కృష్ణమ్' 'విభుమ్' 'కిశోరమ్' ఇత్యాదులను జెప్పక 'మధురిమపరీపాకోద్రేకమ్' అని గుణవాచకమును జెప్పుటచే ఇదియే 'మృగయామహే' అనుక్రియకు కర్మమగును మేము కృష్ణాఖ్యమైన వస్తువును వెదకుచున్నారము అయినను ఆవస్తువు కృష్ణుఁడనుటకంటె మీఁదుమిక్కిలి పరిపక్వమైన యొకానొక చక్కఁదనమే యనుట, మఱింత యొప్పు నని కవిహృదయము. కేవలసౌందర్య మనక దానియొక్క పరిపాకమును జెప్పుటచే అది పరిపూర్ణమైనదియు, ఆపరిపాకమునకు 'ఉద్రేక' శబ్దమును గూర్చుటచే అది మనస్సునకు పట్టఁగూడనంత నిరతిశయమనోహరమైన దనియు వ్యంజిత మగుచున్నది

మ॥ తనకారుణ్యకటాక్షవీక్షణముచేఁ ద్రైలోక్యజాడ్యంబు లె
ల్ల నివర్తింప మనోహరాననముతో లావణ్యవేషంబుతో
ఘనధారాధరకాంతితో శిఖిశిఖాకర్ణావతంసంబుతో
ననువై యుండెడువాని నారయుచు నుద్యత్ప్రీతి సేవించెదన్ 47

తా. దట్టంపుమబ్బులచాయ గలిగి, చిన్నెలు వన్నెలు మిక్కిలియు నెఱపుచు, నెమిలిపురిని తలయందుఁ దాల్చి, తామరవలె చెలువైనమొగమును గలిగి, కరుణతోఁ గూడినకడగంటిచూపుచే జగంబుల జాడ్యమునెల్లఁ బోఁగొట్టి ప్రసన్నత గలిగించుచు, నిట్టి దట్టి దనరానిదై, మీఁదుమిక్కిలి పరిపక్వమై, యొప్పుచున్న యొకసౌందర్యంపు రాశిని మేము వెదకుచున్నారము

శ్లో॥ పరామృశ్యం దూరే పరిషది మునీనాం వ్రజవధూ
దృశాం దృశ్యం శశ్వ త్త్రిభువనమనోహారివపుషమ్ ।
అనామృశ్యం వాచా మనిదముదయానామపి కదా
దరీదృ శ్యే దేవం దరదళితనీలోత్పలనిభమ్ ॥ 48

టీ మునీనాం = మునులయొక్క, పరిషది = సభయందు - లేక సమూహము నందు - మునిజనులకు అనుట, దూరే=దూరమునందు, పరామృశ్యమ్ = అరయఁదగిన వాఁడును - మునులకు దీర్ఘముగా విచారముచేసి తెలియవలసినవాఁ డనుట - అట్టివారికిని సులభముగా నగపడకుండువాఁ డని భావము-ఇది పరత్వసూచకము, ఇట్టిపరుఁ డైనను, వ్రజ ..దృశామ్ - వ్రజవధూ=గొల్లస్త్రీలయొక్క, దృశామ్=కన్నులకు, దృశ్యమ్= కనఁదగినవాఁడును-ఇది సౌలభ్యసూచకము,శశ్వత్ =వాలాయముగా త్రిభు వుషమ్- త్రిభువన = ముల్లోకములకును, మనోహారి = మనస్సును హరించునంటి సుందరమైన, వపుషమ్ = దేహము గలవాఁడును-ముల్లోకములవారిని తినయపూర్వసౌందర్యాదులచే ఆకర్షించి కృతార్థులను జేయుటకు అత్యంతసుందరశరీరుఁడై యవతరించినవాఁడు ననుట - ఇది సౌలభ్యప్రకాశకము, అనిదముదయానామ్ = అ ఇదమ్ ఉదయానా మ్- ఇది యిట్టిది ఇట్లు పుట్టినది అని చెప్పరానివైన - అపౌరుషేయములైన యనుటు, వాచా మపి = వాక్కులకుఁ గూడ- వేదాంతవాక్యములకు సైతము అనుట, అనా మృశ్యమ్ = తెలిసికొనరానివాఁడును-ఇది పరత్వసూచకము, దర నిభమ్- దర = కొంచెముగా, దళిత=విరిసిన, నీల ఉత్పల=నల్లగలువలతో, నిభం=సాటియైనవాఁడును- నల్లగలువలవంటికాంతి గలవాఁ డనుట -ఇది సౌలభ్యప్రయుక్తమైన అవతారమునకుఁ బ్రకాశకము, అగు, దేవమ్=దేవుఁడైన శ్రీకృష్ణుని, కదా=ఎప్పుడు, దరీదృశ్యే=చక్కఁ గాఁ జూతును మునిసమూహమునకు (దూరే) దూరముగా (పరామృశ్యః) విచారింప వలసినవాఁడు, వ్రజవధువులకో 'దృశామ్' చూపులకే-అనఁగా దాపున నే 'దృశ్య' కనఁ బడుచుండువాఁడు మొదటివాక్యమునందలి 'దూరే' అనుటకు ప్రతిగా రెండవవాక్యము న దాపున అనుటకు పర్యాయముగా 'దృశామ్' అని చెప్పఁబడినది ఇట్లు కానిచో ఇం దు 'దృశామ్'అని చెప్ప నక్కఱలేదు, 'దృశ్యమ్' అను ఒకటియే చాలును మునులకు దవ్వుగా విచారింపవలసినవాఁడు గోపికలకు దాపుననే కనఁబడుచున్నాఁడని పరత్వసౌ

లభ్యములు పరాకాష్ఠలను దెలియునది గొల్లచెలువలకు దృశ్యుఁడు గాన అట్టి మోహకుల
కుఁ [illegible] జూపే కలిగియుండు ననరాదు, 'త్రిభువన మనోహారి వపుషమ్' ముల్లోకముల
నారిని మోహింపఁజేయు రూపముగలవాఁడు అపౌరుషేయములగు వేదాంతములకే తెలి
యరానివాఁడైనను నల్లగలువలకాంతి గల రూపముతో తెలియుచున్నాఁడు కావున నే
[illegible] కనుఁగొనఁగలుగునో యని కోరిక గలిగిన దని యాశయము.

మ. మదిఁ గోరి నిల్పెద గోపికానయన[illegible]శ్రేణి కెల్లప్పుడున్
విదితంబై మునినాయకాగ్రసభ కన్వేషింపఁగా దూరమై
[illegible] బని వేదచాళికను [illegible] యెంచం బరించన్ మొదల్
తుద లేనట్టిది ప్రాప్యలాభ మగునన్ మోహనాకారమున్ 48

తా॥ మునిసమూహములకు దవ్వుగా విచారింపవలసినవాఁడు, అపౌరుషేయము
లైన వేదాంతములకు తెలియనిరానివాఁడు ఇట్టివాఁడయ్యు ముల్లోకములవారిమనస్సు
లను హరించుచుండు సుందరమైనదియు, ఇంచుక విచ్చిన నల్లగలువల కాంతి గలదియు నగు
మూర్తితో గొల్లగుబ్బెతలకు కన్నులకగపడుచునే యున్నాఁడు ఇట్టి సులభుని నేను
మాత్రము నా కన్నులకెప్పుడు గాంచుట యున్నదో

శ్లో॥ లీలాననాంబుజ మధీర ముదీక్షమాణం
నర్మాణి వేణువివరేషు నివేశయన్తమ్।
దోలాయమాననయనం నయనాభిరామం
దేవం కదా ను [illegible] వ్యతిలోకయిష్యే॥ 49

టీ॥ లీలా = విలాసముతోఁ గూడిన, ఆనన అంబుజమ్ = మోముదామర
[illegible], లీలాననాంబుజమ్ = విలాసార్థమైన తామర గలవాఁడును, అధీరం
[illegible] ఉదీక్షమాణం = చూచుచున్నవాఁడును- వెలుఁగా
[illegible], వేణువివరేషు- వేణు = పిల్లఁగ్రోవియొక్క, వివరేషు = రంధ్ర
ములను, [illegible] నర్మగీతములను, నివేశయన్తమ్ = ప్రవేశిం
[illegible] వేణురంధ్రములు దూరెడు ధ్వనివిశేషముల చేత గోపిక
[illegible] తెలుపుచున్నాఁడనుట, దోలాయమాన[illegible]- దోలాయమాన = ఊఁగు
[illegible] తిరుగుచున్నట్టుండుట, నయనమ్ = కన్నులు గలవాఁడును, నయన
అభిరామమ్- [illegible] మనోజ్ఞమైనవాఁడును, కావున నే, [illegible]డైన
వాఁడును, అగు, దేవం = [illegible], కదా ను = ఎప్పుడు, వ్యతిలోకయిష్యే = చూ
డఁగలనో స్వభావముచే [illegible] అధీరములైనను, [illegible] వశముచే [illegible]
[illegible] దోలాయమానములైనను దెలియునది ఇట్టి లక్షణములు గలిగియుండు
టచే నయనాభిరాముఁడు, కావున నే 'వ్యతిలోకయిష్యే' చూడఁగోరెద ననుట.

ఉ. ఏతెఱఁ బూచి క్రొమ్మొగ్గఁగల కేతకిఁ జూచు నతండు నవ్ సరో
జాతమృదుస్మితాననుని కంజచలలోచను వేణుగీతసం
కేతముచేత గోపికలఁ గేళికి నై జతగూర్చు నేర్పరిన్
నూతనపంచసాయకమనోహరమూర్తిని గంటి కింపుగన్, 49

తా. విలాసముతోఁ గూడిన ముఖారవిందము గలిగి, బెళుకువాలుఁజూడ్కులు నిగుడ్చుచు, పిల్లఁగ్రోవిరంధ్రములందు గోపికలకు సంకేతమును దెలుపునట్టి స్వరము లూఁదుచు, గానవశమున కన్నుల నిటు నటుఁ ద్రిప్పుచుఁ, గన్నులపండువై, మనస్సునకును బ్రియుఁడై యుప్పదేవుని శ్రీకృష్ణుని ఎప్పుడు గాంతునో

శ్లో॥ లగ్నం ముహు ర్మనసి లమ్పటసంప్రదాయి
లేఖావిలేఖనరసజ్ఞ మనోజ్ఞవేషమ్ ।
లజ్జామృదుస్మితమధుస్నపితాధరాంశు
రాకేన్దులాలితముఖేన్దు ముకున్దబాల్యమ్ ॥ 50

టీ. లేఖా — వేషమ్- లేఖా=చిత్తరువులను, విలేఖన=వ్రాయుటయందు, రసజ్ఞ = రసికులైనవారికి- నేర్పరులైనవారికి, మనోజ్ఞ=మనోహరమైన, వేషం=వేషముగలదియు, లజ్జా — రాంశు- లజ్జిత=సిగ్గుపడుచున్నదియు- వెలికిరాక పెదవిమాటున తొలఁకుచున్నదియు - స్వల్పమైన దనుట, మృదు = కోమలమైనదియు, అగు, స్మిత=నవ్వు అనెడి- లేఁతచిఱునవ్వు అనెడి యనుట, మధు = తేనియచేత, స్నపిత=తడుఁపబడిన, అధర = పెదవియొక్క, అంశు = కాంతులు గలదియు- తియ్యనికెమ్మోవి యొక్కనికాంతులతోఁ గూడినది యనుట, రాకే — ఖేన్దు - రాకా ఇన్దు = రాకాచంద్రునిచేత - పూర్ణచంద్రునిచేత ననుట, లాలిత=బుజ్జగింపఁబడిన - పూర్ణచంద్రునితో సాటియైనట్టి అనుట, ముఖ ఇన్దు=మోముచందురుని గలదియు-రాకనాఁటిచందురునివంటి మొగము గలది యనుట, లమ్పటసంప్రదాయి-లమ్పట=విటులయొక్క, సంప్రదాయి=సంప్రదాయముగలదియు- ఆచారముగలదియనుట- గోపికలవెంట విటుఁడై తిరుగువాడుకలు గలది యనుట- 'ప్రస్తరుద్దనివివిధస్తనోపీడహస్తావృతిమ్ కిశోరాకృతి' 'పీనస్తనీనయనపఙ్కజపూజనీయే .. తచ్ఛైశవే' ఇత్యాదులచే బాల్యమునందే గోపికలయెడ విటవ్యాపారములు జరుపుటచే ఇంట బాల్యమునకు 'లమ్పటసంప్రదాయి' అను విశేషణము చెల్లినది, లేక, లమ్పట=అత్యాసక్తి గలవారియొక్క, సంప్రదాయి=ఆచారము గలదియు-వేశ్యాదులవెంబడిని అత్యాసక్తితో తిరుగువారివలెనా మనస్సు వెంటనే అత్యాసక్తితో తిరుగువాడుకగలదియనుట- మృదుస్మిత మధురాధర ముఖచంద్రాదులచే మనోజ్ఞవేషమై నామనస్సునకు మోహము గొలిపి యందే యెప్పుడును వర్తించుచుండునది యనిభావము, ఇట్టిదైన, ముకున్దబాల్యమ్- శ్రీకృష్ణునియొక్క- శైశవము, మనసి=నామనస్సునందు, ముహుః=మాటిమాటికిని, లగ్నం=

తగులుపడినది 'లేఖావిలేఖిని' అనుపాఠమున, లేఖా విలేఖిని - లేఖా=చిత్రరూపముచే - తాను తలచినవస్తువులరూపులను, విలేఖిని=వ్రాయునట్టిదైన, మనః=మనస్సునందు, అని మనస్సునకు విశేషణము. మనస్సు తనయందు చిత్తరువులు వ్రాసికొనునట్టిది కావున నా మనస్సున మనోజ్ఞవేషమైన ముకుందబాల్యరూపు - అనఁగా బాలాకృతి - చిత్రరూపముగా తగులుపడియున్నదని భావము ఈపాఠము సరసము కాదు

ఉ॥ సన్నపునవ్వు నివ్వటిలుచందురుకావిమెఱుంగుమోవియుం
బున్నమచందమామయొఱపుం దగుమోమును ముద్దుగుల్కు క్రే
లన్నుల వైనమోహనవిలాసముఁ గాంచినగోపవేషసం
పన్నునిఁ జిన్నిప్రాయ మెడఁబాయక వ్రాసినయట్టు లుండెడున్.

తా॥ లేఁతచిఱునవ్వును, దేనియలుగాఱు కెమ్మోవిమెఱుఁగులును, రాకాచంద్రుని వంటిముఖమును గలిగి, చిత్తరువులువ్రాయు నేర్పరులకు ఇంపయిన వేషముతోఁ గూడియొప్పు కృష్ణునిబాలరూపము నామనస్సునందు చిత్తరువువలె నమ్చుపడి యున్నది

శ్లో॥ అహిమకరకరనికరమృదుమృదితలక్ష్మీ
పరసతరసరసిరుహసదృశదృశి దేవే।
వ్రజయువతిరతికలహవిజయినిజలీలా
మదముదితవదనశశిమధురిమణి లీయే॥ 51

టీ॥ అహిమ ... దృశి - అహిమకర=సూర్యునియొక్క, కర=కిరణములయొక్క, నికర=సమూహముచేత, మృదు=మెత్తగా, మృదిత=నలుపఁబడినదియు-వికసింపఁబడినదియు - 'మృదుమృదిత' అనుటచే తెల్లవాఱుజామున సూర్యునికిరణములే గ్రాహ్యము, అప్పటికిరణములు మిక్కిలి తీవ్రముగా నుండవుగాన అట్టికిరణములు మృదువుగా సోఁకఁగా వికసించినది యనుట-కావున నే, లక్ష్మీ=కాంతిచేత-శోభచే, పరసతర=మిక్కిలి మనోజ్ఞమైనదియు - తామరలు తెల్లవాఱుజామున వికసించునపుడు మిక్కిలిశోభ గలిగి యుండును గాన పరసతర మనఁబడియె, ఇట్టిదైన, సరసీరుహ=తామరలకు, సదృశ=సమానములైన, దృశి=కన్నులుగలవాఁడును - వేకువజామున సూర్యునికిరణములు మృదువుగా సోఁకఁగా విరిసి మిక్కిలి నిగనిగలాడుచున్న తామరరేకులవంటి కన్నులు గలవాఁడనుట, వ్రజయువతి ... మధురిమణి - వ్రజయువతి=గోపస్త్రీలతోడి, రతి=మన్మథకేళీప్రయుక్తమైన, కలహ=జగడములయందలి, విజయి=గెలుపొందిన, నిజ=తనయొక్క, లీలా=విలాసముచేతనైన, మద=మదముచేత - 'విజయజనిలీలా' అనుపాఠమున, విజయ=గెలుపుచేతనైన, జని=పుట్టుకగల, లీలా=మదముచేత - ఆజగడములందు జయించుటచేఁ గలిగిన విలాసంపుబిట్టుబ్బుచేత ననుట, ముదిత=సంతోషించిన - సంతోషముయొక్క సొంపుచే మఱింత ప్రకాశించుచున్న యనుట, వదన=ముఖమనెడి, శశి=చంద్రుని

రొక్క - లేక, చంద్రునివంటి ముఖముయొక్క, మధురిమణి = సౌందర్యముగలవాఁ డును - గోపస్త్రీలతో మన్మథయుద్ధము చేసి గెలుచుటచేఁ గలిగిన మదముచలని సొంపుచే మఱింత పెంపారుచున్న సుఖసౌందర్యము గలవాఁ డనుట, ఇట్టివాఁడగు, దేవే= దేవుఁడైన శ్రీకృష్ణునియందు, లీయే = లీనుఁడ నగుచున్నాను, ప్రభాతకమలముయొక్క వికాసలక్ష్మిని కన్నులయందును, గోపీరతికలహావిజయప్రయుక్తమైన ఔత్సుక్యమును మోమునందును, వర్ణించుట తనలీనత్వమునకు హేతువులు

చ॥ రతికలహమ్మునన్ సతులకోరాయిడిఁ జేసి జయించి మించును
ద్ధతి గనిపించుచేనగవుకందము గుల్కెడుమోముఁదమ్మిచే
నతులవిభాతభానుకిరణాప్తవికస్వరభాస్వరాంబుజా
యతనయనద్వయిం జెలఁగునామధురద్యుతి లీన మయ్యెదన్ 51

తా॥ ఉదయించుచున్న సూర్యునికిరణములు మృదువుగా సోఁకఁగా వికసిసి మిక్కిలి కాంతిచే మెఱయుచున్న తామరరేకులవంటి కన్నులును, గోపికలతోడిరతికలహము లందు గెలుపుగొనుటచేఁ గలిగిన మదంపుసొంపున మఱింతప్రకాశించుచున్న చందురుని వంటి మోమును, గల శ్రీకృష్ణదేవునియందు లీనుఁడ నగుచున్నాను

శ్లో॥ కరకమలదళదళితలలితతరవంశీ
కలనినదగళదమృతఘనసరసి దేవే।
సహజరసభరభరితదరహసితవీథీ
సతతవహదధరమణిమధురిమణి లీయే॥ 52

టీ॥ కర సరసి - కరకమల=చేయి అనెడు తామరయొక్కయు, దళ=రేకులచేత-తామరవంటిచేతియొక్క వ్రేళ్లచేతననుట, దళిత=భేదింపఁబడిన-స్వరభేదములు పొందింపఁబడిన, లలితతర=మిక్కిలి మనోజ్ఞమైన, వంశీ=వేణువుయొక్క, కల=అవ్యక్తమధురమైన, నినద = ధ్వనియందు, విగళత్=జాఱుచున్న - స్రవించుచున్న, అమృత=అమృతమయమైన, ఘన=గొప్ప, సరసి=కొలను అయినవాఁడును - వేణుస్వర మనెడి యమృతము నిండియున్నగొప్పసరస్సు అగువాఁ డనుట,అమృతనిధానము వలె అత్యంతభోగ్యముగా వేణువునూఁదువాఁడనుట,సహజ మధురిమణి-సహజ=స్వాభావిద్ధమైన, రస=సారస్యముయొక్క, భర=అతిశయముచేత, భరిత=నిండిన, దరహసిత=చిఱునవ్వుయొక్క, వీథీ=వరుసలను, సతత = ఎప్పుడును, వహత్=తాల్చుచున్న, అధరమణి = కెంపు వంటి మోవియొక్క, మధురిమణి=సౌందర్యము గలవాఁడును, స్వాభావికముగా మిక్కిలిరసవంతమైన మందహాసముప్రవను పీడనికెమ్మోవి గలవాఁడనుట, అగు, దేవే = దేవుండైన శ్రీకృష్ణునియందు, లీయే=లీనుఁడనగుచున్నాను పూర్వశ్లోకమున కన్నులును దాని కాశ్రయమగు మోమును వర్ణించినాఁడు ఇందు పిల్లఁగ్రోవిని దానికాశ్రయమైనమోవిని

వర్ణించినాఁడు వంశి, తామరవంటిచేతి వ్రేళ్లు తనపయిని మెలఁగుటచేతను, అధరము స్వభావసరసమైనచిఱునవ్వు తనపయిని వెలయుటచేతను, మిక్కిలి మనోజ్ఞములై నవి కెంపువలె నెఱ్ఱనైన యధరమును, దానిపయిని సరసమైన చిఱునవ్వును, దానిపైని కొలఁది లేని యమృత మొలుకు వేణువును, దానిపయిని తామరవంటిచేతియొక్క తామరసదళములవంటి వ్రేళ్లును అని యధరము ఒప్పిదములకుప్ప యగుట తెలుపఁబడినది

చ. లలితకరాంగుళీదళదళన్మురళీమధురస్వరామృతో
జ్జ్వలసరసస్మితే మనోజ్ఞసహాసజస్మితకందళచంద్రచంద్రికా
వలదరుణాధరోష్ఠమధువాసితచారుముఖాంబుజంబునం
దొలఁగక నాదుమానసమధువ్రత మియ్యెడ లీన మయ్యెడిన్ 52

తా. తామరవంటి చేతియొక్క మెత్తని వ్రేళ్లచే పిల్లనగ్రోవియందు కొలఁది లేని యమృతమువంటిస్వరము లూఁదుచు, సహజముగా సరసమైయుండు చిఱునవ్వు గాడఁబా యని యెఱ్ఱనిమోవి గలిగి యొప్పుకృష్ణదేవునియందు డేమఁడ నగుచున్నాను

శ్లో॥ కుసుమశరశరసమరకుపితమదగోపీ
కుచకలశఘుసృణరసలసదురసి దేవే।
మదలులితమృదుహసితముషితశశిశోభా
ముహురధికముఖకమలమధురిమణి లీయే॥ 53

టీ. కుసుమ దురసి-కుసుమశర=మన్మథునియొక్క, శర = బాణములచేతనైన, సమర=యుద్ధమునందు, కుపిత = కోపము నొందినవారును, మద=మత్తి లయినవారును, అగు, గోపీ = గోపికలయొక్క, కుచకలశ=కుండలవంటి పాలిండ్లయందలి, ఘుసృణ = కుంకుమపూవుయొక్క, రస=ద్రవముచేత-పూఁతచేతిననుట, లసత్=ప్రకాశించుచున్న, ఉరసి=ఱొమ్ముగలవాఁడును-మరుకేళియందు గోపికలు చెలరేఁగి గుబ్బచన్నులను గ్రుమ్మఁగా నందలికుంకుమపూఁతలు తనఱొమ్మునందు అంటుకొన్నవాఁడనుట,మద మధురిమణి-మద=మదముచేత - పెంపుసొంపుచేత ననుట, లులిత=ఇటునటు కదల్పఁబడిన-లేక, సొగసైన, మృదుహసిత=చిఱునవ్వుచేత, ముషిత=అపహరింపఁబడిన, శశి=చంద్రునియొక్క, శోభా=కాంతిచేత, ముహుః=మాటికి, అధిక=ఎక్కుడైన,ముఖకమల=మోముఁదామరయొక్క,మధురిమణి-సౌందర్యముగలవాఁడును చిఱునవ్వుపెంపుచందురునికాంతివంటికాంతిగలిగినదనియు అట్టికాంతిచే ముఖకమలముయొక్కశోభ మాటికి మిక్కిలియధికమైనదనియు నర్థము,ఇట్టివాఁడైన, దవే=దేవుఁడైనశ్రీకృష్ణునియందు,లీయే=లీనుఁడనగుచున్నాను-ఇచట మన్మథకేళిని 'సమర'మనుటచే, అదిఉత్కటమైనదని తెలియునది అది 'సమర'ము గావుననే అందు గోపికలను 'కుపిత' లన్నాఁడు కుపితశబ్దముచేతను గోపికల శృంగారరసోజ్జృంభణము లు,మదశబ్దముచే,వారియౌవనపరిపాకమును దెలియుచున్నది.

కుచ నాగరికజనములు సెంతెంతో చేసెను వారి కుచకలశమట్టనము అతిగాఢమైనదని సూచిత మగుచున్నది

ఉ. పుష్పముల దివ్వెఁగా వలుకఁ గై బూనినపల్లవపల్లవాధరల్
గొప్పవఁ జప్ప మీఱఁ జనుఁగుత్తుల నొత్తినకుంకుమం బెదన్
చిప్పిలఁ జిరు శశాంకుఁ జిగి నీటుల తేటలఁ గొల్లలాడు లే
నవ్వులమోము మోమునఁ గనం దగునందకుమారుఁ జెందెదన్ 53

తా. పుష్పరసక్రీడలందు గోపికలు రసావేశమున చెలరేఁగి మైమఱచి యిబ్బరముగా పుష్పగుచ్ఛములు బొమ్మన విసరఁగా సంపలికుంకుమపూఁతలు అంటుకొన్న యొప్పు గలిగి, చంద్రకాంతుల తేటలకన్న మిటారించు నవ్వు పెంపుచే మఱింత మురువు గులుకు మోమునుఁ బాయకి చే నొప్పి యున్న వాఁ డగు శ్రీకృష్ణునియందు లీనుఁడ నగుచున్నాఁడను.

శ్లో॥ ఆనమ్రా మసితభ్రువో రుపచితా మక్షీణపక్ష్మాంకురే
ష్వాలోలా మనురాగిణో ర్నయనయో రార్ద్రాం మృదౌ జల్పితే।
ఆతామ్రా మధరామృతే మదకలా మమ్లానవంశీరవే
ష్వాశాస్తే మమ లోచనం వ్రజశిశో ర్మూర్తిం జగన్మోహినీమ్॥ 54

టీ. అసితభ్రువోః అసిత=నల్లనైన, భ్రువోః=కనుబొమలయందు, ఆనమ్రామ్ = కొంచెము వక్రమైనదియు-కొంచెము వంపుగలకనుబొమలు గలది యనుట, అక్షీణ పక్ష్మాంకురేషు- అక్షీణ=చిక్కని తనములేనట్టివైన, పక్ష్మ=ఱెప్పలయొక్క, అంకురేషు = మొలకలయందు-వెండ్రుకలమొలకలయందు యనుట, ఉపచితామ్=వృద్ధిఁ బొందినదియు-నట్టుగాఁ బెరిఁగి క్రిక్కిఱిసియున్న ఱెప్పలవెండ్రుకలు గలది యనుట, అనురాగిణోః=అనురక్తిగల ఆశ్రితులయందు దయతోఁ గూడిన, నయనయోః=కన్నుదోయియందు, ఆలోలామ్=చంచలమైనదియు - చంచలములైన నేత్రములు గలదియనుట-బెళుకుఁగన్నులుగలది యని యర్థము, మృదౌ=మృదువయిన, జల్పితే=మాటయందు, ఆర్ద్రామ్=సరసమైనదియు-సరసముగా మాటాడునదియనుట, అధర అమృతే=అమృతమువంటిమోవియందు, ఆతామ్రామ్=అంతట ఎఱ్ఱనైనదియు-ఎక్కుడెఱ్ఱనైన పెదవి గలది యనుట, అమ్లాన రవేషు-అమ్లాన=కసుగందని - దిట్టమైన యనుట, వంశీ=పిల్లఁగ్రోవియొక్క, రవేషు=ధ్వనులయందు, మదకలామ్—మద=మనమునకు - సంతోషాదులచేతనైన సొంపు పెంపుచేత ననుట, కలామ్=అవ్యక్తమధురమైనదియు - సొంపుచే అవ్యక్తమధురముగా వేణుగానము సేయునది యనుట, జగత్ మోహినీమ్ - జగత్=లోకములకు, మోహినీమ్=మోహసంపాదకమైనదియు, అగు, వ్రజశిశోః=గొల్లచిన్నవానియొక్క, మూర్తిమ్=ఆకారమును- దివ్యమంగళవిగ్రహమును, మమ=నాయొక్క, లోచనమ్=నేత్రము, ఆశాస్తే=కోరుచున్నది

ఉ. కాంచుట యెన్నఁడో తనువిలోకనసౌఖ్యము గాంచి యెప్పుడున్ బనా
యించినవింటివంటి బొమలుం గలిగిన పలుమాటలు కెంపుమోవిఁ బొం
దించినపిల్లఁగ్రోవిఁ బలికించుమహాళిహాళియున్ దయారాస్నతిన్
మించిన తెల్లఁజూపుఁ గలకిమ్మిక్కిలిచక్కనిముద్దుబాలకున్. 54

తా వంపుగలకనుబొమలును, దట్టము లగుకెప్పవెండ్రుకలును, కరుణారస మొ లుకు తెలుకుఁగన్నులును, సరసంపుఁబలుకులును, ఎఱ్ఱనై యమృతమువలె చవిగులుకుమోవి యు, సొంపుగా మఱిఁతసుఖముగా నూఁదంబడుపిల్లఁగ్రోవిరవళియుఁ, గలగొల్లపిల్లవాని దివ్యమంగళవిగ్రహమును నాకన్నులు చూడఁగోరుచున్నవి

శ్లో॥ తత్కైశోరం తచ్చ వక్త్రారవిన్దం
తత్కారుణ్యం తేచ లీలాకటాక్షాః।
తత్సౌన్దర్యం సాచ మన్దస్మితశ్రీః
సత్యం సత్యం దుర్లభం దైవతేషు॥ 55

టీ తత్=ఆ - నామవంబుఁగదోఁచినట్టి-ఇట్టే తచ్ఛబ్దమునకు మీఁదనెల్ల గ్రహిం చునది, కైశోరమ్=బాల్యమును, తత్=ఆ, వక్త్రారవిన్దంచ=మోముతామరయును,తత్= ఆ, కారుణ్యం=దయయు, తే=ఆ, లీలాకటాక్షాశ్చ - లీలా=విలాసప్రయుక్తము లైన, కటాక్షాశ్చ=కడగంటిచూపులును, తత్=ఆ, సౌన్దర్యం=చక్కఁదనమును, సా=ఆ,మన్ద శ్రీశ్చ-మన్దస్మిత = చిఱునవ్వుయొక్క, శ్రీశ్చ=సంపత్తియు, దైవతేషు = దేవతల యందును, దుర్లభమ్=దొరకరానిది. సత్యం=ఇది యథార్థము - సత్యం=యథార్థము.

శా. ఆకారుణ్యకటాక్షవీక్షణము లాకైశోరదంపులేఁబ్రాయ మా
యాకారద్యుతి యాదరస్మితముత్రీ రామోముచక్కందనం
బాకెంజాయపదంబు లానడలయొయ్యారంబు లేవేల్పులం
దేకాలంబున లేదు లే దనుచు నే నెందేనిఁ జాటించెదన్. 55

తా నాహృదయమందు గోచరించినకృష్ణుని యాబాల్యమును, తామరవంటియా మొగమును. ఆదయయు, విలాసములోఁగూడినయాకడగంటిచూడ్కులును, ఆచక్కం దనమును, ఆచిఱునవ్వుసొగసును దేవతలయందును గానఁబడవు ఇది ముమ్మాటికి సత్యము.

శ్లో॥ విశ్వోపప్లవశమనైకబద్ధదీక్షం
విశ్వాసస్తబకితచేతసాంజనానామ్।
పశ్యామః ప్రతినవకాన్తికన్దళార్ద్రం
పశ్యామః పథి పథి శైశవం మురారేః ॥ 56

టీ విశ్వా . చేతసాం-విశ్వాస=విశ్వాసము చేత [illegible] పరమపురుషుఁడు [illegible] డును అను భక్తిపూర్వకమైన విశ్వాసము చేతననుట, స్తబకిత- [illegible] గలదిగాఁ [illegible] బడిన-మిక్కిలియు విశ్వాసముగలయనుట, చేతసాం=మనస్సు [illegible], జనానాం= జనులయొక్క, విశ్వో.. దీక్షమ్-విశ్వ=సమస్తమైన, [illegible] యొక్క, శమన=శాంతియందు,ఏక=ముఖ్యముగా, బద్ధ=కట్టఁబడిన ([illegible]), [illegible] నియతిగలదియును, ప్రతి .. శార్ద్రిమ్—ప్రతినవ=ప్రతిక్షణము [illegible] బడుచున్న, కాన్తి=కాంతులయొక్క, కన్దళ=మొలకలచేత, ఆర్ద్రిం=సరసమైనగిఁయు, అగు, మురారేః=శ్రీకృష్ణునియొక్క, శైశవం=బాల్యమును, పదపదు=ప్రతిమార్గమందున, మాటికి ననుట, పశ్యామః=చూచుచున్నాము, పశ్యామః=చూచుచున్నా [illegible]

మ నుతధారాధరకాంతికందళము కన్నుల్ చల్లఁ జేయ [illegible]
గతరాతంకపరంపరాశమనదీక్షన్ దేహముల్ ప్రజా
యతఁ గాంచన్ నెఱినమ్మినట్టిప్రజ కల్యాణద [illegible]
సుతునొయ్యారపుబాలలీలఁ గనవచ్చున నాదువృగ్గ్వఘు [illegible]

తా తనయందు పరమైప మనియు రక్షకుఁడనియు భక్తివిశ్వాస [illegible] రయొక్క సమస్తకష్టములను దీర్చుటయే ప్రతముగాఁ గలి [illegible] జిగిమొలకలు వెలుగొత్తుచుండ వెలుంగుచున్న బాలుఁడై యున [illegible] మును మాటికి కనుఁగొనుచున్నారము.

శ్లో॥ *మౌళి శ్చన్ద్రకభూషణా మరకతస్తమ్భాభిరామ [illegible]
ర్వక్త్రం చిత్రవిముగ్ధహాసమధురం [illegible]
వాచ శ్శైశవశీతలాః మదగజ [illegible] విలా [illegible]
ర్మన్దం మన్దమయే క యేష మధురాపీఠే [illegible] ॥ [illegible]

టీ. అయే బాలే = ఓచిన్నదానా, మౌలిః = [illegible] క=నెమిలిపురి యనెడి, భూషణా=ఆభరణము గలది, [illegible] మ్-మరకత=ఇంద్రనీలమణిమయమైన, స్తమ్భ=కంబము [illegible] వక్త్రం=మొగము, చిత్ర మధురం-చిత్ర=విచి [illegible] మును, అగు, హాస=నగవుచేత, మధురమ్=మనోహరము [illegible] మిక్కిలి చంచలములైనవి-తెలుసు లేనువని [illegible] వ=బాల్యము చేత, శీతలాః=[illegible] వనుట, విలాసస్థితిః-విలాస=గమనవిలాసముయొక్క [illegible]

* ఈశ్లోకము ఒకదివ్య [illegible] ములందుఁ గానిపింపదు.

- మదగజ=మదపుటేనుఁగువలె, శ్లాఘ్యా=కొనియాడఁదగినది - ఇట్టిగుణములు గలవాఁడై, మన్దం మన్దమ్=మెల్లమెల్లగా, ఇతః = ఇటనుండి, మధురావీథిం=మధురాపట్టణము యొక్క వీథిని, ఏషః=వీఁడు, కః=ఎవఁడు, గాహతే=ప్రవేశించుచున్నాఁడు-ప్రవేశించుచున్న వీఁ డెవఁ డనఁగా

ఉ. మౌళితటిన్ ఘటించినసకీమంచితపింఛము మందహాసమున్
లోలవిశాలలోచనముకేలం జిఱునవ్వును ముద్దుమాటలున్
నీలపుడాలు నేలు మెయికిబిగ్గులుఁ గల్గిన బాలుఁ డెవ్వఁడో
వ్రాలెడు వీనిఁ జూడు మధురాపురవీథులఁ బాటలాధరా. 57

బాలా తలయందు నెమలిపురిని జెక్కి, నీలపుకెంబుజువలె నిగనిగలాడునల్లనిమేను గలిగి, విశాలములైన సొగసునవ్వు మొగంబున నివ్వటిల్ల, బెళుకుఁగన్నులతో, పసితనపు ముద్దుఁబలుకులు పలుకుచు, మదపుటేనుంగువలె మురిపెంపునడతో నిచటనుండి మధురాపురవీథిని మెల్లమెల్లగాఁ బ్రవేశించుచున్నవీఁ డెవఁడు?

శ్లో॥ పాదౌ పాదవినిర్జితామ్బుజవనౌ పద్మాలయాలఙ్కృతౌ
పాణీ వేణువినోదనప్రణయినౌ పర్యాప్తశిల్పశ్రియౌ
బాహూ దోహదభాజనం మృగదృశాం మాధుర్యధారా గిరో
వక్త్రం వాగ్విభవాతిలఙ్ఘిత మహో బాలం కిమేత న్మహః॥ 58

టీ॥ పాద వినిర్జిత - పాద=అంశముచేత, వినిర్జిత=జయింపఁబడిన, అమ్బుజవన=తామరతీంవరలుగల-తినయందలి ఒక్కింతిభాగముచేతనే పెక్కుతామరలను ఓడించినవి అయినవనుట, పాదౌ=పాదములు, పద్మాలయాలఙ్కృతౌ-పద్మాలయా=లక్ష్మీదేవిచేత, అలఙ్కృతౌ=అలంకరింపఁబడినవి - లక్ష్మిచేఁ బ్రకాశించుచున్నవి - ఆశ్రితులకు లక్ష్మీప్రదములైనవనుట, వేణు ప్రణయినౌ—వేణు=పిల్లఁగ్రోవియొక్క, వినోదన=వాయించుటయందు, ప్రణయినౌ=ప్రీతిగలవైన, పాణీ=చేతులు, పర్యాప్త శ్రియౌ=పర్యాప్త=పరిపూర్ణమైన, శిల్ప=పనితనముయొక్క, శ్రియౌ=సంపదగలవి - శిల్పపుసొంపులన్నియు పరిపూర్ణముగాఁ గలవియనుట-ఇంతకంటె నెక్కుడుసొగసైనవి కలుగవనుట, బాహూ=భుజములు, మృగదృశామ్=(లేడికంటికన్నులుగల) స్త్రీలకు, దోహదభాజనమ్ - దోహద=దోహదక్రియకు - అకాలమునందు వృక్షలతాదులను పుష్పింపఁజేయు దోహదవ్యాపారమునకు, భాజనమ్=స్థానము-అనఁగా దోహదక్రియ అకాలమునందును వృక్షాదుల నెట్లు పుష్పింపఁజేయునో, అట్లే కృష్ణునిభుజములచే కౌఁగిలించినమాత్రమున బాలికలైనను ప్రౌఢలనుగా వించుచున్నవి అని తాత్పర్యము. గిరః=మాటలు, మాధుర్యధారాః=మాధుర్య=తియ్యఁదనముయొక్క, ధారాః=ప్రవాహములుగలవి-ఎడతెగని తేనియ లొలుకునవి అనుట. వక్త్రమ్=ముఖము, వాక్ లఙ్ఘితమ్ వాక్ విభవ=మాటలపెంపుయొక్క, అతిలఙ్ఘితమ్=అతిక్రమణముగలది-మాటలపెంపుగొంపును అతిక్రమించినది, 'వాగ్విభ

యాతిలక్ష్మితమ్' అనుపాఠమున, వాక్=వాక్కుయొక్క, విషయ=గోచరత్వముయొక్క, అతిలక్ష్మితమ్=అతిక్రమణముగలది-వాక్కునకు విషయముకానిది అనుట - మాటలచేత వర్ణింపరాని దనుట, ఏతత్=ఈ-ఈపూర్వోక్తలక్షణములుగల, మహః=తేజస్సు, బాలః కిమ్=బాలుఁడా ఏమి, అహో=ఆశ్చర్యము-ఈరూపమును ఒక తేజస్సు అని మొదట గ్రహించితిని - సావధానముగాఁ జూడఁగా అత్యంతసుందరములైన కరములు, చరణములు, మాటలు ముఖమును గాన్పించుటచే చూడఁగా బాలుఁడా ఏమి యని తోఁచుచున్నది అని యాశయము. బాలుని మొదల కేవలము తేజస్సుగా గ్రహించుటచే నిరవధిక కాంతిసముజ్జ్వలత్వముపలన కన్నులు మిఱుమిట్లుగొనుట స్ఫురించెడిని ఇది తేజఃపుంజమే అయిన నిది కరచరణాదులు గలిగి బాలుని రూపునఁ దోఁచుచున్నదే ఏమి వింత యని ఆశ్చర్యము ఇట్టి తేజస్సు బాలురకుఁ గలుగుట యరిది ఇట్టియనన్యసామాన్య తేజస్సు గల యొక బాలుఁడు ఉండఁడని యాశయము పాదములు తమయందలి అంశముచేతనే తామరతంపరలను గెలిచినవి ఇఁకఁ దాము పూర్ణముగా నెదిరించినయెడల తామరలు నిలుచునా యని వానియపూర్వసౌందర్యాతిశయము ధ్వనితము

చ. చెలువల కెల్ల దోహదము శ్రీ సేయుకరంబులు లచ్చి కాకరం
బులు జితపద్మముల్ చరణకమ్ముల్ మురళీరచనాచమత్కృతియా
కలితము కేలుఁదమ్మి ముఖశ్రీకాంతులు వింతలు తేనె లూరుమా
టలు గలయట్టిశైశవవిడంబన తేజ మి దేమి చిత్రమో. 58

తా. తామరతంపరలనెల్లఁ గెలువఁజాలు పాదములు లక్ష్మికి ఆటపట్టులు. మురళి నూఁదుచున్న చేతులు శిల్పంపుసొంపంతయుఁగూర్చి తీర్చినట్టిది ముఖములో బాలికలనేని శ్లాఘలను గావించునంతమనోహరములైనవి మాటలు తేనెలూరుచున్నవి. మొంగము ఇట్టిదట్టిదని వర్ణింపఁదరముకాదు మొదటఁ జూచినపుడు కేవలము ఒక తేజస్సుగానుండె నుగాని యిట్టియవయవసంపత్తినిబట్టి బాలుఁడా ఏమి యని తోఁచుచున్నది. ఔరా! ఇట్టి తేజస్సు గల యొక బాలుఁడుకూడ నుండునా!

శ్లో॥ బర్హం నామ విభూషణం బహుమతం వేషాయ శేషై రలం
వక్త్రం ద్విత్రవిశేషకాన్తిలహరీవిన్యాసధన్యాధరమ్।
శిల్పై రల్పధియా మగమ్యవిభవైః శృఙ్గారభఙ్గీమయం
చిత్రం చిత్ర మహో విచిత్ర మహహో చిత్రం విచిత్రం మహః॥59

టీ. బర్హం=నెమలిపురి, నామ=ఆగాదు, విభూషణం=ఆభరణము, బహుమతం=మిక్కిలి యంగీకరింపఁబడినది వేషాయ=అలంకారమునకొఱకు, శేషైః=ఇతరభూషణముల చేత, అలం=చాలు-వేషమునకు నెమలిపురియొక్కటే చాలును. తక్కినసొమ్ములు అక్క-

అలేదనుట, వక్త్రం=మొగము, ద్విత్ర. ధరమ్ - ద్విత్ర=రెండుమూఁడైన, విశేష=తిలకములయొక్క, కాన్తి=కాంతులయొక్క, లహరీ=ప్రవాహముయొక్క, విన్యాస=ఉనికిచేత-వ్యాప్తిచేత, ధన్య=సంపన్నమైన-ఇట్టికాంతిసంపత్తిగల, అధరమ్=పెదవిగలది, అల్పధియామ్=స్వల్పబుద్ధిగలవారికి, అగమ్యవిభవైః-అగమ్య-పొందరాని-తెలియరాని, విభవైః=వైభవముగల-పెంపుసొంపుగల, శీలైః=స్వభావములచేత, శృఙ్గారమయమ్ - శృఙ్గార=సింగారములయొక్క, భఙ్గీ=విధములచేత, మయమ్=ప్రచురమైనది-మిక్కిలియు సింగరంపువగలు గులుకునదియనుట ఇట్టిదగు, మహః=తేజస్సు, చిత్రం=ఆశ్చర్యము, చిత్రం=ఆశ్చర్యము, అహో=ఆశ్చర్యము, విచిత్రమ్=ఆశ్చర్యముగలది, అహహో=ఆశ్చర్యము, చిత్రం=ఆశ్చర్యము, విచిత్రం=ఆశ్చర్యమైనది-ఇంతింతని చెప్పరాని ఆశ్చర్యమైనదనుట ఇందును బాలుఁడనక 'మహః' తేజస్సు అనుటచే నిరవధికకాంతివిభవము తెలియునది ఇది యొకతేజోమయమైనవస్తువు, బాలరూపము గలది తేజస్స్వరూపమైన యీవస్తువునకు విశేషించి సొమ్ములేల? శిరస్సునకు నెమిలిపురి యొకటియు, మొగమునకు రెండుమూఁడుబొట్లును మోవియునే అలంకారమునకుఁ జాలును, ఇది నిలువెల్ల ఇంతింతనరానిశృంగారపుఁబుంజ మగుటచే శృంగారపువగలే తక్కినయవయవములకు సొమ్ములు. వస్తువో కేవలతేజస్సు రూపముసందో బాలునివలె కనఁబడుచున్నది అందును ఇట్టి సొమ్ములే చాలియున్నవి కనుక ఇది వింతలలో వింత అని భావము

ఉ. సొమ్ములు మేసి కంద మని చూడక పింఛమె పూని మోముపైఁ
గమ్మనిబొట్లు రెండొకటి గా విలసిల్లఁగఁ గావిమోవిచె
ల్వమ్మెరసోత్తరంగవిభవమ్మ నగమ్యము నై తనర్పఁ జి
త్రమ్మొకపాటివారికిఁ దరంబె నుతింప నొయారితేజమున్. 59

తా. శిరస్సునకెల్ల నెమిలిపురి యొకటియే అలంకారమునకు చాలినది, రెండుమూఁడుతిలకములకాంతిఁ దళుకొత్తుచున్న మొగమునకెల్ల మోవి యొక్కటియే వన్నె దెచ్చుటకుఁ జాలినది, నిలువెల్ల ఇట్టిదట్టిదని సామాన్యబుద్ధులకుఁ దెలియరానిశృంగారములరాశియై, యొక్కశృఙ్గాఖ్యతేజస్సు చూడఁజూడ మఱియుఁ విచిత్రముగా నున్నది ఔరా! ఇట్టిదియుం గలదా!.

శ్లో॥ అగ్రే సమగ్రయతి కామపి కేళిలక్ష్మీ
మన్యాసు దిక్ష్వపి విలోచనమేవ సాక్షీ ।
హాహన్త హన్త మథ దూరమహో కిమేత
దాసీత్కిశోరమయమమ్బ జగత్త్రయం మే॥ 60

టీ॥ అగ్రే=ముందట, తామపి=చెప్పనలవికాని కేళిలక్ష్మీం-కేళి=క్రీడయొక్క, లక్ష్మీం=సంపదను - విహారంపుసొంపును, సమగ్రయతి=పూర్ణముగాఁ జేయునది - ఎదుటనే మిక్కిలియుఁ గ్రీడించుచున్నదనుట, అన్యాసు=తక్కిన, దిక్షు అపి=దిక్కులయందును, తామపి కేళిలక్ష్మీం సమగ్రయతి=చెప్పనలవికాని విహారసంపదను సంచుచున్నది-అట్లుగా మిక్కిలియుఁ గ్రీడించుచున్నది ఇందులకు విలోచనమేవ=నాకన్నే, సాక్షీ=ప్రమాణము, హా హన్త=అకటకటా, హస్తం=మూర-మూరెఁడుదగ్గఱయున్నది, అథ=పిదప, దూరం=దూరమునుఅయినది-ముంగలనే క్రీడించుచుండుటచే మూరెఁడుదాపున నున్నట్లును, దిక్కులయందును గ్రీడించుచుండుటచే దవ్వులనును గనఁబడుచున్నదైన, ఏతత్=ఇది, కిం=ఏమి? అహో=ఆశ్చర్యము అమ్బ=తల్లీ, జగత్త్రయం=మూఁడు లోకములును, కిశోరమయమ్=బాలునిమయముగా, మే - నాకు, ఆసీత్=ఆయెను - ముంగల మూరెఁడుదాపునను కనఁబడుచున్నది, దవ్వుల దిక్కులకడలను కనఁబడుచున్నది. కాఁబట్టి ముల్లోకములను నిండియున్నది మఱియు నీతేజస్సు బాలరూపముఁ వ్యాపించియుండుటచే ముల్లోకములును బాలమయముగానున్నది ఇది యేమి యుప యాశ్చర్యము.

శా॥ చూడం జూడ మనోహరాకృతి గడుం దేజోద్యంబుగా బాలకుం
డాడున్ ముందటఁ గౌఁగిలింతు నని డాయం జిక్కఁ డారీతినే
క్రీడించున్ దిశలందు నిందులకు నక్షిద్వంద్వమే సాక్షి యీ
జాడన్ ముజ్జగమంబ బాలమయ మాశ్చర్యంబు నా కెంతయున్.

తా. ముంగల మూరెఁడుదాపునను, దవ్వుల దిక్కులయందును ఇంతంతనరాని యింపుసొంపుగా ఈవస్తువు ఆడుచున్నది. ఇందులకు నాకన్నులే సాక్షి. ఈవస్తువేమి? ఇట్లు దగ్గఱను దూరమునను అంతటను బాలరూప మైనయీవస్తువు ఆడుచుండుటచే ముల్లోకములును నాకు బాలమయ మయ్యెను

శ్లో॥ చికురం బహుళం విరళం భ్రమరం
మృదులం వచనం విపులం నయనమ్।
అధరం మధురం వదనం లలితం
చపలం చరితం చ కదానుభవే॥ 61

టీ॥ శ్రీకృష్ణునియొక్క, బహుళం=దట్టమైన, చికురమ్=కురులును, విరళం=పలుచనైన, భ్రమరం=ముంగురులును, మృదులం=కోమలమైన, వచనం=వాక్యమును, విపులం=విశాలమైన, నయనమ్=నేత్రమును, మధురం=మనోజ్ఞమైన, అధరం=పెదవిని, లలితం=సుందరమైన, వదనం=ముఖమును, చపలం=చంచలమైన, చరితం=చరిత్రమును, కదా=ఎప్పుడు, అనుభవే=అనుభవింతును-చూతుననుట చరితము బాల్యప్రయుక్తమైన చంచలత్వము కలిగి యున్న దనియు కావుననే మనోజ్ఞ మనియు నిట నూహ్యము.

ఉ. వెన్నెల గోపకాంతలను వేడుకఁ గోరెడుచాపలంబుతోఁ
గన్నులబెళ్కుతో నగుమొగంబున వ్రాలుచలాలకాళితోఁ
దిన్ననిపల్కుతో ముడిచి దిద్దినగొప్పశిరోజపాళితో
నెన్నఁడు నాదుమ్రోలఁ జరియించునొ వెన్నుఁడు కావిమోవితోన్.

తా. కృష్ణుని దట్టంపు నెఱికురులను, పలుచని మంగురులను, మెత్తనిపలుకులను, వాలుఁగన్నులను, సొగసైనమోవిని, చెలువైనమొగమును, చంచలమైన నడవడిని నే నెప్పుడు చూతునో!

శ్లో॥ పరిపాలయ నః కృపాలయే, త్యసకృ జ్జల్పిత మాత్మబాన్ధవః।
మురళీమృదులస్వనాన్తరే, విభు రాకర్ణయితా కదాను నః॥ 62

టీ. హేకృప ఆలయ=దయకు ఇల్లయినవాఁడా—దయానిధీ యనుట, నః=మమ్ము, పరిపాలయ=కాపుము, ఇతి=అని, అసకృత్=మాటిమాటికిని, నః=మాయొక్క, జల్పితం=చెప్పుటను, ఆత్మబాన్ధవః=నాకుబంధువు-అయిన, విభుః విభుఁడగుశ్రీకృష్ణుఁడు, మురళీ స్వనాన్తరే—మురళీ=పిల్లఁగ్రోవియొక్క, మృదుల=కోమలమైన, స్వన=ధ్వనియొక్క, అన్తరే=మధ్యమున, కదాను=ఎప్పుడు, ఆకర్ణయితా=వినఁగలఁడో? కృష్ణుఁడు ఆత్మబాంధవుఁడు కావున నే అవిభుని నన్ను గాచుమనట్లు మొఱయిడుచున్నాను ఆదేవుఁడు వేణుగానరతుఁ డగుటచే వేణుగానపారవశ్యమునఁ గాని వేణుధ్వనియందు గాని నా మొఱ వానికి వినఁబడదు అయినను నేను 'అసకృత్' మాటిమాటికి విడువక మొఱయిడుదు నేని వేణువు గట్టిగా నూదునప్పుడు లేకున్నను మృదువుగా నూఁదునప్పుడైనను నా మొఱ నావిభుఁడు వినవచ్చును. అట్లువినుట యెన్నఁడో యని భావము లేక 'స్వనాన్తరే' అనుటను ధ్వనులనడుమ అని యర్థము గ్రహించి, యెడల అధ్వనులనడిమియవకాశములందు ఎప్పుడు నా మొఱను వినునో అనియు గ్రాహ్యము

చ. నిరుపమవేణుగానమహనీయసుఖానుభవైకమగ్నతం
దిరిఁగి పరాకుఁ గైకొనినకంజదళాక్షుఁడు దత్తచిత్తుఁడై
నిరతము నన్నుఁ గావు నవనీతహరా యని మాటిమాటికిన్
మొఱయిడునట్టి నావచనఘోషముల్ దయతో నెపు డాలకించునో. 62

తా. ఆత్మబంధుఁడైన విభుఁడు శ్రీకృష్ణుఁడు కావుకావు మని పలుమాఱు నేను పెట్టినమొఱలను మురళీమృదుగానములయవసరములందుఁ గాని అధ్వనుల నిలుపు నట్టి నడుమఁగాని యెప్పుడు వినునో కదా!

శ్లో॥ కదాను కస్యాన్ను విపద్దశాయాం
కైశోరగన్ధిః కరుణామ్బుధి ర్నః।

విలోచనాభ్యాం విపులాయతాభ్యాం
వ్యాలోకయిష్య న్విషయీకరోతి ॥ 63

టీ. కదాను=ఎప్పుడు, కస్యాం=ఏ, విపద్దశాయామ్ = ఆపత్సమయమందు, కైశోరగన్ధిః-కైశోర = బాల్యముయొక్క, గన్ధిః = గంధముగలవాఁడు — ఒక్కింత బాల్యముగలవాఁడు అగు, కరుణ అమ్బుధిః=దయాసముద్రుఁడు-శ్రీకృష్ణుఁడు, విపుల ఆయతాభ్యామ్-విపుల=వెడల్పులును, ఆయతాభ్యామ్-నిడుపలును, అయిన, విలోచనాభ్యామ్= నేత్రముల చేత, వ్యాలోకయిష్యన్=మిక్కిలి చూడఁగలవాఁడై, నః=మమ్ము, విషయీకరోతి=(తనచూడ్కులకు) విషయముగాఁ జేయునో- ఎప్పుడు తనకన్నులార మమ్ముఁ జూచునో యనుట, మేము పట్టినసమయములందు ఎంతపిలిచినను కృష్ణుఁడు వచ్చుట అరుదు మాకు 'విపద్దశ' కలిగెనేని, వాఁడు 'కరుణాంబుధి' గావున కరుణాప్రేరితుఁడై మమ్ముఁ జూడవచ్చు నని భావము. 'కైశోరగన్ధి' అనుటచే శ్రీకృష్ణుఁడు దర్శన మొసంగునప్పుడు ఒక్కింతబాల్యముతోఁగూడినవాఁడై యుండవలయు నని కవియభిప్రాయము. కృష్ణుని బాలవేషమునందు వ్యామోహ మెక్కుడుగావున బాల్యము వీడి వీడని వయస్సును అప్పుడు మఱింత విడివిగాంచిన కన్నులును జూడవలయు నని కవిహృదయము.

చ. ఒకవలవంతఁ జింతిలుచు నుండెడినన్ను శిశుత్వగంధమా
త్రకలితయౌవనంబు తనరంగ గరుణావరుణాలయుండు వా
యక శతపత్రపత్రవిపులారుణలోచనలీలఁ జూచుచూ
డ్కికిఁ దగు వీఁ డటంచుఁ బరికించుట లెన్నఁడు గల్గనేర్చునో. 63

తా. విపత్తు కలిగినప్పుడు కరుణానిధి యైనకృష్ణుఁడు ఒక్కింత బాల్యము వీడనిప్రాయము గలవాఁడై నిడువాలుఁగన్నులార మమ్ముఁ జూడ వచ్చునో.

శ్లో॥ మధుర మధరబిమ్బే మఞ్జులం మన్దహాసే
శిశిర మమృతవాదే శీతలం దృష్టిపాతే ।
విపుల మరుణనేత్రే విశ్రుతం వేణునాదే
మరకతమణినీలం బాల మాలోకయే ను॥ 64

టీ. అధరబిమ్బే=దొండపండువంటి పెదవియందు, మధురం=తియ్యనైనవాఁడు-తియ్యనై దొండపండువలె ఎఱ్ఱనగు మోవిగలవాఁడనుట, మన్దహాసే=చిఱునవ్వునందు, మఞ్జులమ్=మనోజ్ఞమైనవాఁడును-సొగసైన చిఱునగవు గలవాఁ డనుట, అమృతవాదే = అమృతమువలె మాటాడుటయందు, శిశిరం=చల్లనయినవాఁడును-చల్లగా నమృత మొలుకునట్లు మాటాడువాఁ డనుట దృష్టిపాతే-దృష్టి=చూపుయొక్క,పాతే=పాటునందు-చూపు నిగుడ్చుటయందు-శీతలం=చల్లనైనవాఁడును-చల్లనిచూపులఁ జూచువాఁడనుట,

అరుణ నేత్రే-అరుణ=ఎఱ్ఱనైన, నేత్రే=కన్నులందు, విపులం=వెడల్పైనవాఁడును-వెడలుపైన యెఱ్ఱనికన్నులుగలవాఁడనుట, వేణునాదే=పిల్లఁగ్రోవియొక్క-ధ్వనియందు, విశ్రుతం=మిక్కిలి వినఁబడినవాఁడును-లేక ప్రసిద్ధుఁడైనవాఁడును-అందఱును మిక్కిలి వినునట్టి వేణుధ్వనిగలవాఁ డనుట, మరక నీలం-మరకతమణి=ఇంద్రనీలరత్నమువలె, నీలం=నల్లనైనవాఁడును, అగు, బాలం=బాలుని-శ్రీకృష్ణుని, ఆలోకయేను=చూతునారేమి

ఉ॥ చల్లనిబెళ్కుఁజూపు సుధఁ జిల్కెడుమాటలుఁ దియ్యమోవియున్
సల్లలితారుణద్యుతివిశాలవిలోచనముల్ మృదుస్మితో
త్ఫుల్లముఖాంబుజంబుఁ బరిపూరితవేణువినోదనాదమున్
నల్లనిమేనిక్రొమ్మెఱుఁగుఁగుల్కఁగన్ విలసిల్లినబాలుఁ గాంచెదన్ 64

తా॥ తియ్యనై దొండపండువలె ఎఱ్ఱనగు కెమ్మోవియు, సొగసైన చిఱునగవును, చల్లనై యమృత మొలుకు పలుకులును, చల్లనిచూడ్కులును, ఎఱ్ఱనైన వెడఁదకన్నులును, వీనులకు విందులు సేయు వేణుధ్వనియుఁ గలిగి, యింద్రనీలమణివలె నల్లనై విలసిల్లు చిన్నిబాలుని కృష్ణుని చూతునాయేమి!

శ్లో॥ మాధుర్యా దపి మధురం, మన్మథ తాతస్య కిమపి కైశోరమ్ ।
చాపల్యా దపి చపలం, చేతో మమ హరతి హ న్త కిం కుర్మః॥ 65

టీ॥ మాధుర్యాత్ అపి=సౌందర్యమునకంటెను-చక్కఁదనము అని లోకులచే సంకేతింపఁబడిన గుణవిశేషముకంటెను అనుట, మధురమ్=సుందరమైనది-లోకమునందలి సౌందర్యముకన్నను మించినసౌందర్యము గలది-లోకాతీతమై వర్ణింపసలవికాని సౌందర్యముగలది యనుట, చాపల్యాత్ అపి=చపలత్వముకంటెను-లోకమునందు చపలత్వము అనఁబడు గుణవిశేషముకంటెను, చపలమ్=చంచలమైనది-లోకు లెఱింగినచపలత్వముకంటెను మించినచపలత్వము గలది యనుట-ఇంతింతనరాని చాపల్యము గలది యనుట, కావున నే, కిమపి=ఇట్టిదట్టి దని చెప్పనలవికానిదియు, అగు, మన్మథ తాతస్య-మన్మథ=ప్రద్యుమ్నుఁడుగా పుట్టినమన్మథునికి, తాతస్య=తండ్రియైన శ్రీకృష్ణునియొక్క, కైశోరమ్=బాల్యము, మమ=నాయొక్క, చేతః=చిత్తమును, హరతి=హరించుచున్నది కిం=ఏమి, కుర్మః=చేయుదును, హ న్త=అకటా, మాధుర్యమునకంటె మధురమైనది కావున నా మనస్సును హరించుచున్నది కాఁబట్టి దానిని చూడఁగోరితినా చాపల్యమునకంటె చపలమైనది గావున నాకుఁ జిక్కదయ్యె కాఁబట్టి, 'హ న్త' అక్కటా ఏమిసేయుదు నని సంతాపాతిశయము మఱియు సౌందర్యమునకు ఉపమానభూతుఁడగు మన్మథునిఁ గన్న తండ్రి యనుటచే నిరవధికసౌందర్యనిధి యగుట వ్యంజితము

ఉ. గబ్బిమెఱుంగుఁబోఁడ్లు తటకాపడి లోలతఁ జూచునంతలో
నిబ్బర మైనతత్తఱము నెక్కొన నందముకన్న నంద మై
యబ్బుర మైనబాల్యమున నద్దిర యంగజుఁ గన్నతండ్రి యా
గుబ్బున నామదిం గలుగుఁగుట్టుఁ గలంచె నిఁకేమి సేయుదున్ 65

తా. అందముకన్న నంద మైనచిన్నికృష్ణుని బాల్యము నామనస్సును హరించుచున్నది అయినను అది చపలము లైనవానిలో నెల్ల మిక్కిలి చపలమైనది కావున నకటా నే నేమి చేయుదును?

శ్లో॥ వక్షఃస్థలే చ విపులం నయనోత్పలే చ
మన్దస్మితే చ మృదులం మదజల్పితే చ।
బిమ్బాధరే చ మధురం మురళీరవే చ
బాలం విలాసనిధి మాకలయే కదా ను॥ 66

టీ. వక్షఃస్థలేచ=ఱొమ్మునొక్క ప్రదేశమునందును, నయన ఉత్పలేచ=కలువవంటి కన్నులయందును, విపుల=విశాలమైనవాఁడును-విశాలమైన వక్షమును కన్నులును గలవాఁడు అనుట, మన్దస్మితేచ=చిఱునవ్వునందును, మదజల్పితేచ-మద=మదప్రయుక్తమైన, జల్పితేచ=మాటయందును, మృదులం=కోమలమైనవాఁడును-కోమలమైన చిఱునవ్వును, కోమలములైన మురువుమాటలును గలవాఁడనుట, బిమ్బ అధరేచ=దొండపండువంటిమోవియందును, మురళిరవేచ=పిల్లఁగ్రోవిధ్వనియందును, మధురం=ఇంపయినవాఁడును-మనోజ్ఞమైనమోవియు పిల్లఁగ్రోవిరవళియుఁ గలవాఁడనుట, విలాసనిధిం-విలాస=విలాసములకు, నిధిం = నిక్షేపమైనవాఁడును - సకలమైన విలాసములను బచరించువాఁ డనుట, అగు, బాలం=బాలుఁడైనకృష్ణుని, కదా=ఎప్పుడు, ఆకలయేను=పట్టుకొందునో-చూతునో యనుట, విశాలమైన ఱొమ్మును గన్నులును, మృదువైనచిఱునవ్వును మురువుమాటలును, సొంపయినమోవియు పిల్లఁగ్రోవిరవళియుఁ గలిగి యుండుటచేతనే విలాసనిధి యైనాఁడు. కావుననే 'ఆకలయే' చూడఁగోరెద నని భావము

మ. భళిరా కన్నులబెళ్కు ఱొమ్ముజిగి చెప్పన్ రాదు వేణుధ్వనుల్
దరమా యెంచఁగఁ గావిమోవిరుచి వింతల్ చెటలేనవ్వుని
గ్గులు మజ్జారె సుధామనోహరమృదూక్తుల్ మాయురే యిట్టియొ
ప్పులకుప్పం దిలకించుభాగ్యమహిమంబుల్ మాకు నిం కెన్నఁడో

తా. విశాలములైన వక్షమును కన్నులును, మృదువులైన చిఱునవ్వును మురువుపలుకులును, మనోజ్ఞమైన దొండపండువంటిమోవియు వేణుధ్వనియుఁ గలిగి యొప్పుల కుప్పయైన చిన్నిబాలుని కృష్ణునిఁ జూచుట యెన్నఁడో.

శ్లో॥ ఆర్ద్రావలోకిత దయాపరిణద్ధనేత్ర
మావిష్కృతస్మితసుధామధురాధరోష్ఠం ।
ఆద్యం పుమాంస మవతంసితబర్హిబర్హ
మాలోకయన్తి కృతినః కృతపుణ్యపుఞ్జాః ॥ 67

టీ ఆర్ద్ర=సరసములైన, అవలోకిత=చూపులుగలదైన, దయా=దయతో, పరిణద్ధ=కూర్పఁబడిన, లేక, దయా=దయచేత, పరిణద్ధ=విశాలములైన, నేత్రం=కన్నులుగలవాఁడును - కరుణావలోకనములచే మఱింత వికసిల్లినకన్నుదమ్ములు గలవాఁడనుట, ఆవిష్కృత . రోష్ఠమ్-ఆవిష్కృత=వెలిపుచ్చఁబడిన పెదవిమాటుననుండి వెలికి తోఁకినట్టి,స్మిత=నవ్వుఅనెడి, సుధా=అమృతముచేత, మధుర=సొంపైన, అధరోష్ఠ=మోవిగలవాఁడును-అమృతమువలె అతిభోగ్యమైన చిఱునవ్వు వెలికి పిక్కటిల్లుటచే అత్యంతమనోజ్ఞముగానుండు మోవిగలవాఁడనుట, అవత ర్హామ్-అవతంసిత=శిరోభూషణముగాఁ జేయఁబడిన, బర్హి=నెమిలియొక్క, బర్హామ్=పురిగలవాఁడును,ఆద్యం=ఆదిపురుషుఁడైనవాఁడును-జగత్కారణుఁడైన పురాణపురుషుఁడనుట,అగు, పుమాంసం=పురుషుని-కృష్ణాకృతితో పురుషరూపమున అవతరించినవానిని, కృత పుఞ్జాః - కృత=చేయఁబడిన, పుణ్య=పుణ్యముయొక్క, పుఞ్జాః=సమూహముగలవారు,అగు, కృతినః=విద్వాంసులు,ఆలోకయన్తి=చూచుచున్నారు 'ఆద్యం పుమాంసమ్' ఆదిపురుషుఁడుగనుక వానిని అందఱును జూడలేరు 'కృతినః' విద్వాంసులే చూతురు అందును వానిని,దయతోడి చూపులుగల వాలుఁగన్నులును, సొంపైనచిఱునవ్వుఁగల కెమ్మోవియుఁ గలవానినిగా కేవలవిద్వాంసులుగాక 'కృతపుణ్య' కొంతపుణ్యముగూడఁ జేసిన విద్వాంసులే చూడనేర్తురు అట్టిచూపులును మోవియును ఆయాదిపురుషునికి రామాద్యనేకావతారములందుఁ గలవు కాన అట్టిచూపులును మోవియునే కాక 'అవత ర్హామ్' తలయందు నెమిలిపురియుఁ జెరువుకొన్న శ్రీకృష్ణావతారమూర్తిని 'కృతినః' కేవలవిద్వాంసులుకాని, 'కృతపుణ్య' కొంతపుణ్యముచేసిన విద్వాంసులుకాని చూడలేరు, 'కృతపుణ్యపుఞ్జాః' విశేషించి పుణ్యముచేసిన విద్వాంసులే చూడనేర్తురని యాశయము

ఉ. అందముఁ జిందుమోము దరహాసనుధామధురాధరోష్ఠ మ
స్పందదయావలోకనవికాశవిశాలవిలోచనముల్ శిరంబునం
బొందుగ నెమ్మిపింఛమును బూనినయాద్యుని దేవదేవునిన్
నందకుమారుఁ గాంతురు సనాతనపుణ్యమునన్ బుధోత్తముల్ 67

తా. దయతోడి చల్లనిచూడ్కులచే మఱింతవిఱివియైనకన్నులును, అమృతమువంటి చిఱునవ్వు తోఁకుటచే మిక్కిలియు నొప్పైనవాతెఱయు, తలయందుఁజెరివిన

...ఖించియున్న గలిగి చెలువారెడి యాదిపురుషుని విశేషించి పుణ్యముచేసిన కన్నులచే చూతురు

ఇట్లు చూడుమని పరిపరివిధములఁ బ్రార్థింపఁగా, శ్రీకృష్ణుండు ... సాక్షాత్కరింపఁగా, కవి యామూర్తిని దర్శించి వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ మారః స్వయం ను మధురద్యుతిమణ్డలం ను
మాధుర్యమేవ ను మనోనయనామృతం ను।
వాణీమృజా ను మమజీవితవల్లభో ను
బాలోఽయ మభ్యుదయతే మమ లోచనాయ ॥ 68

టీ. మమ=నాయొక్క, లోచనాయ=నేత్రములకొఱకు, బాలః=బాలుఁడు, అభ్యుదయతే=ఆవిర్భవించుచున్నాఁడు - పొడసూపుచున్నాఁడు అయం = వీఁడు-ఈబాలుఁడు, మారః=మన్మథుఁడు, స్వయంను=తానేనా-మన్మథుఁడు తానే వీఁడగునా యనుటచే సౌందర్యాతిశయసూచకము మధురద్యుతిమణ్డలం ను—మధురద్యుతి=చంద్రునియొక్క మణ్డలంను=బింబమా యేమి! దీనిచే ఆహ్లాదకమగు కాంతివైభవము తెలియుచున్నది. మాధుర్యమేవ ను=సౌందర్యమేనా యేమి,సౌందర్యముతానే వీఁడగునాయేమి యనుట-దీనిచే 'రూపం కిమప్యనిర్వాచ్యం తనోర్మాధుర్యముచ్యతే' అన్నట్లు పూర్వోక్త రూపైక సౌందర్యమును శోభావిశేషమును బెరసి యిట్టిదట్టి దని చెప్పనలవికాని నిరతిశయమాధుర్యము గలదిగా నగుట తెలియునది లేక 'శీతలీక్రియతే తాపో యేన తన్మధురంస్మృతమ్' అన్నట్లు తాపమును చల్లార్చునట్టిది మధుర మనఁబడునుగాన చూడంజూడఁగా తాపత్రయమును బోఁగొట్టి సుఖము కలిగించునట్టి మాధుర్యము గ్రాహ్యము కావునసే, మనోనయనామృతం ను = మనస్సుయొక్కయు, నయన=కన్నులయొక్కయు, అమృతం ను=అమృతమా యేమి-దీనిచే నయనోత్సవత్వము హృదయాహ్లాదకత్వమును దెలియునది వాణీమృజానా-వాణీ = వాక్కుయొక్క, మృజాను = పరిశుద్ధియాయేమి-దీనిచే ... మృదుపలుకులయొప్పిదము తెలియునది మమ=నాయొక్క, జీవితవల్లభో ను=ప్రాణనాథుఁడా యేమి? దీనిచే అత్యంతప్రియత్వము తెలియునది ఇట్టి కళేబరమును, ఇట్టిజిగియు, ఇట్టిచల్లఁదనమును, ఇట్టి పలుకులును గలవాఁడు 'జీవితవల్లభుఁ'డే యగు నని యాశయము

సీ. మారుఁడో కాక యంబుధికుశమారుఁడో మానసలోచనామృతా
కారమో మాధురీగుణవిశేషాకారమో మంజులవాక్ప్రమతిక్రియా

సారెము నాదుజీవమణిసారెము లేక మమేమి చిత్రమో
మీఱెడుబాలభావమున నీ మెచ్చులు గుల్కెడు నాదుచూడ్కికిన్

తా॥ నాకన్నులకుఁ గనఁబడుచున్న యీబాలుఁడు మన్మథుఁడా? లేక చంద్రమండలమా? సౌందర్యపురాశియా? నామనస్సుయొక్క యానందమా? నాకన్నులపండువా? పలుకుల యచ్చందనమా? నాప్రాణవల్లభుఁడా?

శ్లో॥ బాలో౽య మాలోల విలోచనేన, వక్త్రేణ చిత్రీకృత దిఙ్ముఖేన।
వేషేణ ఘోషోచిత భూషణేన, ముగ్ధేన దుగ్ధే నయనోత్సుకం నః॥69

టీ॥ అయం=ఈ-ఈసాక్షాత్కరించినట్టి, బాలః=బాలుఁడు, ఆలోలవిలోచనేన-ఆలోల=చంచలములైన, విలోచనేన=కన్నులుగలదియు, చిత్రీకృతదిఙ్ముఖేన-చిత్రీకృత=చిత్తరువులుగాఁ జేయఁబడిన-చిత్తరువులు గలవిగాఁ జేయఁబడిన, దిఙ్ముఖేన=దిక్కుల మొగములుగలదియు-దిశల యందలిప్రదేశములు గలదియు- దిక్కులయందు అనేకములుగా తాను ప్రతిఫలింపఁగా అవి ఆప్రతిబింబములచే చిత్తరువులు గలవిగాఁ జేయఁబడిన వనుట, ఇట్టిదైన, వక్త్రేణ=ముఖముచేతను, ఘోషోచితభూషణేన-ఘోష=గొల్లపల్లెకు, ఉచిత=తగినట్టి, భూషణేన=సొమ్ములుగలదియు, ముగ్ధేన=సుందరమైనదియు, అగు వేషేణ=వేషముచేతను-ఇదియు 'ముగ్ధవేషం మురారేః' అనఁబడినది, నః=మాయొక్క- యొక్క నయనోత్సుకమ్-నయన=కన్నులయొక్క, ఉత్సుకం=అత్యంతాభిలాషమును...మండపలయు ననుపేరాసను,'నయనోత్సుకమ్'-అనుపాఠముగా, నయనోత్సుకమ్=కన్నులయొక్క పండువును, దుగ్ధే=పిదుకుచున్నాఁడు-కలిగించుచున్నాఁడు. మొగమునకు సహజములైన తెలుకన్నులును వేషమునకు సామాన్యములైన గొల్లసొమ్ములనే యలంకారమునకుఁ జాలును ఇంతమాత్రమైన యలంకారసంపత్తిగలిగియున్నను ఆవేషము అత్యంతమోహనములై మాకన్నులకు పండువలయు నని 'ఉత్సుక' శబ్దము గణించుచున్నవి

ఉ॥ ఎల్లెడఁ జిత్రరూపము నకల్పితమౌ దిక్కుని మొముదిమ్ముతో
గొల్లవిలాసవేషమున...దగుసామ్ములంకోడఁ బల్సయో
...శీతలస...విలసిల్లుబాలకుం
డుల్లము ఎల్లవిధముల...మాకుఁ జరించు...

తా॥ ...కుకుంగన్నులు గల్గి దిక్కులయందు ప్రతిబింబించుచున్న మొగంబుచేతను, గొల్లవారికిఁ దగిన సొమ్ములు దాల్చి సొంపుగులుకు వేషముచేతను, ఈకనఁబడుచున్న బాలుఁడు మాకు కన్నులపండువు సేయుచున్నాఁడు

శ్లో॥ ఆన్దోళితాగ్రభుజ మాకుల నేత్రలీల
మార్ద్రస్మితార్ద్రవదనామ్బుజచన్ద్రబిమ్బమ్।

[illegible] భూషణశతం శిఖిపింఛమౌళిం
శీతం విలోచనరసాయన మభ్యుపైతి॥ 70

టీ. [illegible] మ్-[illegible]=కొంతకపల్లవంబులు, అగ్ర=మొనలుగల, భుజం=బుజ[illegible] [illegible] మూఁపులు గొంచగదల్చుచున్నది యనుట, మూఁపులు కదలుట మొద [illegible] 'అభ్యుపైతి' అను [illegible] వలన కలిగినవిగాఁ దెలియునది ఆకు లీలమ్-ఆకుల=వ్యాకులములైన-ఇటునటు కదలిన, నేత్ర=కన్నులయొక్క, లీలమ్=విలాసములు గలదియు-క [illegible] ఇటు త్రిప్పఁగా ఒప్పులొలుకునది యనుట, ఆర్ద్రి బిమ్బమ్-ఆ[illegible]=[illegible], [illegible]=చిఱునవ్వుచేత, ఆర్ద్రి=సరసమైన, [illegible] అమ్బుజచన్ద్రబిమ్బమ్=[illegible] [illegible]పంటి ముఖకమలము గలదియు, శిఞ్జా [illegible]మ్-శిఞ్జాన=మొరయుచున్న, భూష[illegible]=ఆభరణములపంక్తులు గలదియు-అనేకములైన ఆభరణములుగలదియనుట, శిఖి [illegible]మ్-[illegible]=నెమలిపురి, మౌళిం=శిరస్సునందుఁ గలదియు, శీతం=చల్లనైనదియు-[illegible]మవారలకన్నులకు సుఖప్రద మైనదియు, అగు, విలోచనరసాయనమ్-విలోచన=కన్నులకు, రసాయనమ్=భోగ్యవస్తువు-అగుఁగా శ్రీకృష్ణుఁడు, అభ్యుపైతి=నాకు ఎదురుగా వచ్చుచున్నాఁడు మూఁపులుగదల్చుట, సొమ్ములుగల్లుగల్లని మ్రోయుట, [illegible]చే ప్రయుక్తములు ఇటునటు తిరుగు బెళుకుఁగన్నులచిన్నెలు, చిఱునవ్వు గులుకు [illegible]పంటి మొగము, నెమిలి=పురి, మొదలైనవి విలోచనరసాయనమగుటకు [illegible]వులు, విలోచనములకు నిరవధికసుఖము నిచ్చుటచే కృష్ణుఁ డనుటకన్న విలోచనరసాయన మనుటయే మఱింత యొప్పిద మని కవిహృదయము

సీ. [illegible] మూఁపులు గదలఁగఁ గంకణధ్వను
[illegible] జేయు నాననవికాసము చందురు గేలి సేయ నా
[illegible]విశాలలోలనయనమ్ములతో శిఖిపింఛమౌళితో
[illegible] కందులోచనరసాయన మల్లదె వచ్చెఁ జల్లఁగన 70

తా. మూఁపులు కొంకెగదల, ఒప్పులొలుక కన్నుల నిటునటుత్రిప్పుచు చందురుని [illegible] మోముఁదామరయందు చిఱునవ్వు సొంపుగులుక, సొమ్ములు పెక్కు గల్లుగల్లని మొరయ, తలయందు నెమలిపురి మెఱయ, చల్లనై నాకన్నులవిందగు కృష్ణుఁడు నన్నెదురుకొని వచ్చుచున్నాఁడు

శ్లో॥ పశుపాలబాలపరిషద్విభూషణం
శిశురేష శీతలవిలోలలోచనః ।
మృదులస్మితార్ద్రవదనేన్దుసమ్పదా
మదయ న్మదీయహృదయం విగాహతే॥ 71

టీ॥ పశు...భూషణమ్ - పశుపాలబాల=గొల్లబాలురయొక్క, పరిషత్=సభకు, విభూషణమ్=అలంకారభూతుఁడైనవాఁడును, శీతల...లోచనః - శీతల=చల్లనై, విలోల=చంచలములగు, లోచనః=కన్నులుగలవాఁడును, అగు, ఏషః=ఈ-ఈకనఁబడుచున్న, శిశుః=బాలుఁడు, మృదుల...సమృద్ధా-మృదుల=కోమలమైన, స్మిత=చిఱునవ్వుచేత, ఆర్ద్ర=సరసమైన, వదన ఇన్దు=ముఖచంద్రునియొక్క, సమృద్ధా=సమృద్ధిచేత-చిఱునవ్వుదొలఁకు చందురునివంటి మొగముయొక్క సొంపుపెంపుచే ననుట, మదీయ హృదయమ్=నాయొక్కహృదయమును, మదయన్=మదింపఁజేయుచు, విగాహతే=చొచ్చుచున్నాఁడు

చ॥ వికవిక నవ్వుచున్ నుదుటఁ గ్రేలుకురుల్ నునుపాలబుగ్గలుం
జికిలిమెఱుంగుఁజూపు రహిఁ జెందఁగ నాననశీతలద్యుతిం
బ్రకటితగోపశాబకసభానవభూషణ మై చెలంగుబా
లకుఁడు మదీయమానసతలంబున నిల్చెను సొంపు నించుచున్ 71

తా॥ గొల్లపిల్లవాండ్రకూటమునకు నలంకారమువలె వెలుఁగుచుఁ, జల్లనిబెళుకుఁగన్నులఁజూచు నీచిన్నిబాలుఁడు చిఱునవ్వుచే మురుపుచుంపుమొగముచందురునిచే నా హృదయమును మదించునట్లు ప్రవేశించుచున్నాఁడు

శ్లో॥ తదిద ముపనతం తమాలనీలం, తరళవిలోచనతారకాభిరామమ్।
ముదితముదితవక్త్రచన్ద్రబిమ్బం, ముఖరితవేణువిలాసజీవితమ్॥ 72

టీ॥ తమాలనీలమ్- తమాల=చీఁకటిమ్రాఁకువలె, నీలం=నల్లనైనదియు, తరళ...రామమ్ - తరళ=చంచలములైన, విలోచన=కన్నులయొక్క, తారక=గ్రుడ్లచేత, అభిరామమ్=మనోహరమైనదియు, ముదిత...బిమ్బమ్- ముదితముదిత=మిక్కిలిసంతోషించినట్టి సంతోషంపుసొంపుచే మిక్కిలి ప్రకాశించుచున్నట్టి యనుట, వక్త్రచన్ద్రబిమ్బమ్=చంద్రబింబమువంటి మొగము గలదియును, అగు, తత్=ఆ-ప్రసిద్ధమైన, ఇదం=ఈ-ఈకనఁబడుచున్న, ముఖరి...జీవితమ్-ముఖరిత=మ్రోయింపఁబడిన, వేణు=పిల్లంగ్రోవియొక్క, విలాస=సర్వవిశేషములయొప్పిదములకు, జీవితమ్=ప్రాణము-ప్రాణభూతమైన కృష్ణాఖ్యవస్తువు, మే=నాకు, ఉపనతం=ఎదురైనది

ఉ॥ నీలఘనాభ మయ్యు నతినిర్మలవేణువినాదజీవ మై
లోలతటిల్లతాలలితలోచనతారక మై ప్రసన్నతో
ద్వేలముఖేందుమండలసపీనవిలాసకలాకలాప మై
బాలునిలీల వచ్చి కనుపట్టె మహాద్భుతతేజ మియ్యెడన్ 72

తా. చీఁకటిక్రమ్మఁకువలె నల్లనికాంతి గలిగి, తెలుపు లేనుకను గ్రుడ్డులచే మిక్కిలి చెలువై, సొంపుపెంపునఁ బ్రకాశించుచున్న చంద్రబింబమువంటి మొగంబు గలిగి, వేణు ధ్వనుల విలాసంబులకుఁ బ్రాణమైన కృష్ణుఁడు నాకెదురయ్యె

శ్లో॥ చాపల్యసీమ చపలానుభవైకసీమ
చాతుర్యసీమ చతురాననశిల్పసీమ।
సౌరభ్యసీమ సకలాద్భుతకేళిసీమ
సౌభాగ్యసీమ తదిదం వ్రజభాగ్యసీమ॥ 73

టీ. తత్=అ-ప్రసిద్ధమైన, ఇదం=ఇది-ఈకనఁబడుచున్న కృష్ణాఖ్యవస్తువు, చాపల్యసీమ-చాపల్య=చపలత్వమునకు-చపలత్వప్రయుక్తములైన వ్యాపారములకు, సీమ = పొలిమేరయైనది, చపలా సీమ-చపలా=లక్ష్మీదేవియొక్క, అనుభవ=భోగమునకు, ఏక=ముఖ్యమైన, సీమ=స్థానమైనది, చాతుర్యసీమ-చాతుర్య=నేర్పునకు,సీమ=పొలిమేరయైనది, చతురా సీమ-చతురానన=బ్రహ్మయొక్క, శిల్ప=శిల్పమునకు-పనితనమునకు, సీమ=పొలిమేరయైనది, సౌరభ్యసీమ-సౌరభ్య=పరిమళమునకు, సీమ=ముఖ్యస్థానమైనది సక సీమ-సకల=సమస్తములైన, అద్భుత=ఆశ్చర్యములయొక్క-ఆశ్చర్యకరములైన యొప్పిదములయొక్క, కేళి=క్రీడకు - ప్రవర్తనమునకు, సీమ=ముఖ్యస్థానమైనది, ఆశ్చర్యకరములైన సౌందర్యవిశేషములన్నియు ఇందే నిరతిశయమై వర్తించుచున్నవనుట-ఇందలిసౌందర్యాదులకంటెను ఆశ్చర్యకరములైనవి మఱియెందునుగలుగవని భావము సౌభాగ్యసీమ - సౌభాగ్య=సౌందర్యమునకు, లేక, విభవసమృద్ధికి, సీమ=పొలిమేరయైనది - ఇంతకన్నను సౌభాగ్యముగలది మఱియెందును కలుగదనుట, వ్రజ సీమ - వ్రజ=గొల్లపల్లెయొక్క - గొల్లెపల్లియలోనివారలయొక్క, భాగ్య=అదృష్టఫలమునకు, సీమ=స్థానమైనది-వారలభాగ్యముయొక్క పూర్ణపరిపాకమే యిది-యనుట-చాపల్యచాతుర్యసౌరభ్యసౌభాగ్యాదులెల్లను గలిగియున్నది గావుననే వ్రజభాగ్యసీమ యైనదని నిగమము.

చ కలిమినెలంత వేడుకలకుకందువపంట విలోలవృత్తికిన్
నెలవు శుభాళి కాస్పదము నేర్పులప్రోవజశిల్పకల్పనా
ఫల మతిచిత్రలీలలకుఁ బాళెము తావుల కెల్లఁ దావు గో
కులజనభాగ్యసీమ యిదిగో కనుఁగొంటిని గంటి కింపుగన్ 73

తా చపలత్వమునకును, లక్ష్మియొక్క విలాసములకు, నేర్పులకు, బ్రహ్మయొక్క-శిల్పంపు విన్నాణములకును, పరిమళములకును, ఆశ్చర్యకరములైన యొప్పులకును, విభవంపుపెంపులకును ఎల్లయై ఆటపట్టయి కావుననే, గొల్లవారల భాగ్యములయొక్క-పూర్ణఫలమై యొప్పు ఆకృష్ణాఖ్యవస్తువు ఇదిగో

శ్లో॥ మాధుర్యేణ ద్విగుణశిశిరం వక్త్రచన్ద్రం వహన్తీ
వంశీవీథీవిగళదమృతస్రోతసా సేచయన్తీ।
మద్వాణీనాం విహరణపదం మత్తసౌభాగ్యభాజాం
మత్పుణ్యానాం పరిణతి రహో నేత్రయో స్సన్నిధత్తే ॥ 74

టీ॥ మాధుర్యేణ='శిరశ్రీక్రియతే తాపో యేన తన్మధురం స్మృతమ్' అన్నట్లు తాపమును జల్లార్చునట్టి గుణవిశేషముచేత, ద్విగుణశిశిరం=రెండింతలు చల్లనైన - మును పే తనంతటచల్లనిది, మఱి మాధుర్యగుణముతోఁ గూడుటచే మఱింత చల్లనిదయ్యెననుట, చూచుటకు మిక్కిలి సుఖప్రదమైనది యనుట, వక్త్రచన్ద్రం=మోమను చందురుని - చందురునిపంటి మొగమును, వహన్తీ=తాల్చుచున్నదియు, వంశీ స్రోతసా-వంశీ=పిల్లఁగ్రోవియొక్క, వీథీ=మార్గమునుండి, విగళత్=స్రవించుచున్న, అమృత=అమృతముయొక్క, స్రోతసా=ప్రవాహముచేత-అమృతమువలె అత్యంతభోగ్యమై ప్రవాహమువలె ఎడతెగక నిగుడుచున్నధ్వనిచేత ననుట, సేచయన్తీ=తడియఁజేయుచున్నదియు-మీఁద 'విలాసమురళీనినదామృతేన సిఞ్చన్తమన్తఃకరణం మదీయమ్' అనుటచే వీనులను వడుపుచున్నది యనుట-వినువారలకు ఆపిల్లఁగ్రోవినినాదము యమృతప్రవాహముచే అత్యంతానందమును గూర్చుచున్నదియనుట, మత్ వాణీనాం=నాయొక్కవాక్కులకు, విహరణపదమ్=విహారిచుటకైనదియు-విహరించుటకు ప్రయుక్తమైన సుఖమును స్వేచ్ఛయు గ్రంథకర్తకు విహారముచే సుఖముగా విచ్చలవిడిగాను జేయునట్టివర్ణనలకు విషయమైనదియు ననుట, అగు, మత్త భాజమ్-మత్త=మదించిన, సౌభాగ్య=విభవసంపత్తిని పెంపును, భాజామ్ = పొందినవి యైన-మిక్కిలి యధికమై విజృంభించుచున్నవైన యనుట-మితిమీఱి అతిశయించిన నావైన భాగ్యము, మత్+పుణ్యానామ్=నాసుకృతములయొక్క, పరిణతిః=పరిపాకము-నిరతిశయమైన నాపుణ్యములయొక్క పరిపూర్ణఫలస్వరూపమైన కృష్ణాఖ్యతేజస్సు, నేత్రయోః=నారెండుకన్నులకు, సన్నిధత్తే=సన్నిధానము చేయుచున్నది- నాకన్నులకు పొడసూపుచున్నదనుట ఇచట పరిణతికర్త 'విహరణపదమ్' అను చోట పదశబ్దము నిత్యనపుంసకాంతము గావున స్త్రీలింగమగు 'పరిణతి' శబ్దమునకు విశేషణ మయ్యు దోషము లేదు

శా॥ లావణ్యాంబుధిచంద్రబింబముఖలీలం దాల్చి వంశీనినా
దావిర్భూతసుధాప్రవాహమున నోలాడం బ్రవర్తిల్లు నా
దైవాకారము నావచోవిహరణస్థానంబు నాపుణ్యస
ద్భావం బారఁ బ్రసన్న మయ్యెను యశోదాపుత్రరూపంబునన్.

తా॥ [illegible] చిరునగవును గూర్చుచున్న మోముచందురుని గలిగి [illegible] యమృతంపువెల్లువలె నొలుకుచున్న మధురస్వరములచే వీనులవిందులు చేయుచు, నా [illegible] లకు సొంపయినవిషయమై, పెంపుసొంపారియున్న నాపుణ్యాము లయొక్క ఫలమై, యున్నకృష్ణుఁడు నాకన్నుఁగవకుఁ బొడతెంచుచున్నాఁడు

[illegible] ప్రత్యక్షమైన శ్రీకృష్ణునికి నమస్కరించుచున్నాఁడు.

శ్లో॥ తేజసేఽస్తు నమో ధేనుపాలినే లోకపాలినే ।
రాధాపయోధరోత్సఙ్గశాయినే శేషశాయినే ॥ 75

టీ॥ ధేనుపాలినే-ధేను=గోవులను, పాలినే=కాచునట్టిదియు, లోకపాలినే=లోకములను కాచునట్టియు, రాధా శాయినే-రాధా = రాధయొక్క, పయోధర=చన్నులయొక్క, ఉత్సఙ్గ=మీఁద, శాయినే=పవ్వళించునట్టిదియు, శేషశాయినే=ఆదిశేషునిపై పవ్వళించునట్టిదియు, అగు, తేజసే=శ్రీకృష్ణాఖ్యమైన తేజస్సుకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక. సౌలభ్యవశమున ధేనుపాలియు రాధాపయోధరోత్సఙ్గశాయియు అయినాఁడు, పరత్వవశమున లోకపాలియు శేషశాయియు అయినాఁడు గోవులఁ గాచువాఁడు జగములను గాచుటయు, ఒక గొల్లపడఁతిచన్నులపైఁ బవ్వళించువాఁడు జగములనెల్లఁ దాల్చు శేషునిపైఁ బవ్వళించుటయుఁ జెప్పి పరత్వసౌల [illegible] కాష్ఠల మేళనమును ఆశ్చర్యముగాఁ దెలిపినాఁడు ఇట 'తేజసే' అని [illegible] తేజ [illegible] చెప్పుటచే నిరవధిక తేజోమయత్వమును దెలియునది.

శ్లో॥ [illegible] యత్రీ [illegible] సకేవారకృపారసదేనుసౌఖ్యసం
[illegible] యికే [illegible] తక్షణవికేదాయికే భాసురరాధికాకుచ
[illegible] గాధిక [illegible] వికేశాలఘ [illegible] మణిసాధవీధికా
[illegible] గోపికానయనకేసారససారఫలప్రదాయికిన్ 75

తా॥ గోవులను జగములను గాచుచు రాధచన్నులమీఁదను ఆదిశేషునిమీఁదను [illegible] తేజస్స్వరూప మగుకృష్ణాఖ్యబ్రహ్మమునకు నమస్కరించుచున్నాను

శ్లో॥ [illegible] లదయితా స్తనస్థలీ, ధన్యకుఙ్కుమసనాథకాన్తయే ।
[illegible] గతిమూలవేధసే, తేజసే త దిద మోం నమో నమః ॥

టీ॥ [illegible] కాన్తయే-ధేనుపాల=గొల్లవారియొక్క, దయితా=ప్రియురాండ్రగు [illegible] యొక్క, స్తనస్థలీ=కుచప్రదేశముల చేత-కుచములందు అలందఁబడుటచేత [illegible] ధన్య=కృతార్థమైన, కుఙ్కుమ =కుంకుమతోడ, సనాథ=కూడుకొన్న, కాన్తయే=కాంతి గలదియు- [illegible] వేతలు కౌఁగిలించుకొనునప్పుడు వారికుచములంపలికుంకుమ అంటుకొనఁగా [illegible] కాంతితోఁ గూడిన తనమేనినీలకాంతి గలవాఁడనుట, వేణు వేధసే—

వేణు=పిల్లఁగ్రోవియొక్క, గీత=గానముయొక్క, గతి=స్వరవిశేషములకు, మూలకే
ధసే=మూలబ్రహ్మమైనదియు, అగు, తేజసే=శ్రీకృష్ణరూపమైన తేజస్సుకొఱకు, తత్=
ఆ, ఇదం=ఈ, ఓం నమోనమః='ఓం' అని ప్రణవపూర్వకములైన నమస్కారములు.
ఇందును 'తేజసే' అని నిరతిశయతేజోమయత్వము తెలియునది ఈ తేజస్సు వేణు
గానమునకు మూలబ్రహ్మమైనది గనుక ఇది సృజించు నతిమనోహరస్వరవైచిత్ర్యముల
కుఁ జొక్కి గొల్లపడఁతులు కౌఁగిలించుచున్నారని భావము కేవలము గొల్లపడఁతు
లను చెప్పక 'ధేనుపాలదయితా' అని గొల్లవారలయొక్క చెలువ లనుటచే పురుషుల
ను సైతము నిరాకరించి లిన్నుఁ గూడ వచ్చునంతి మోహము కలిగించునట్టి మనోజ్ఞవేణు
గానము గలవాఁ డగుట వ్యంజితము

మ. పసిగాపుంజిగురాకుఁబోఁడ్లమెఱుఁగుంగౌబాలిండ్లకాశ్మీరపు
స్రసముల్ జొబ్బిల నుబ్బి నిర్భరపరీరంభస్థితిం దెల్ప ను
ల్లసితం బై మురళీనినాదగతిమూలబ్రహ్మమై కంటి కిం
పొసఁగం జాలెడుమూర్తికి మ్రొక్కుదుఁ గేలోంకారపూర్వంబుగన్

తా. వేణుగానమునకు మూలబ్రహ్మముగాపున విచిత్రమధురస్వరముల సృజించుచు
గాని చేఁజొక్కి వచ్చిన స్త్రీలు బిగ్గఁగౌఁగిలించుకొనఁగా అపుడు అంటుకొన్న వారికుచ
కుంకుమపుఁగాంతితోఁగూడిన సంధ్యాచ్ఛాయ గలిగి వెలుఁగుచున్న కృష్ణరూపమైన తేజ
స్సునకు నమస్కారములు మాటికిఁ జేసెద

శ్లో॥ మృదుక్వణన్నూపురమన్థరేణ, బాలేన పాదాంబుజపల్లవేన ।
అనుక్వణన్మంజులవేణుగీత, మాయాతి మే జీవిత మాత్తకేళి ॥ 77

టీ ఆత్తకేళి—ఆత్త=పొందఁబడిన, కేళి=విహారములు గలదయ్యైన, మే=నాయొ
క్క, జీవితం=ప్రాణము-నాప్రాణమైన శ్రీకృష్ణాఖ్యతేజము, మృదు మన్థరేణ-మృదు
=మనోజ్ఞముగా-ఇంపుగాననుట, క్వణత్=మ్రోయుచున్న, నూపుర=అందియలచేత, మన్థరే
ణ=బరువైనదియు-అందియలను దాల్చుటచే మందమనోజ్ఞసంచారము గలదియనుట, బా
లేన=చిన్నదైనదియు-లేఁతదియనుట, అగు, పాదాంబుజపల్లవేన-పాద=పాదములయొక్క,
అంబుజపల్లవేన=చిగుళ్ళఁ బోలియుండుటఁ గూడిన-చిగుళ్లవలెను దామరలవలెను మృదు
వై యున్నవైన యడుగుల నిడుచు అనుట, అనుక్వణన్మంజులవేణుగీతమ్-అనుక్వణత్=(అందియ
లను) అనుసరించి మ్రోయుచున్న, మంజుల=మనోహరమైన, వేణుగీతమ్=వేణుధ్వని గలు
గునట్లుగా- గల్లుగల్లను అందియలరవమునకు అనుగుణముగా వేణుస్వరము లూఁదుచుననుట,
ఆయాతి=వచ్చుచున్నది తేజస్స్వరూపమును పొడసూపుమన్న వస్తువు ఇప్పుడా తేజోవిశేష
ముతోఁగూడ 'ఆత్తకేళి' కేళివిభ్రమములు గలదైనాయ 'జీవితమ్' ప్రాణములవలె అత్యం
తప్రియమూర్తమై ధారకమై వచ్చుచున్నది యనుట అట్లు వచ్చునప్పుడు చిగుళ్లవలె లేఁత

మైన మధుకుంజమ్ములును, అంజలి యందలి 'మృదుక్వణన'మును దానికి అనుసారిగా ఊఁదఁబడు వేణువుయొక్క 'మంజుగీత'మును ఆ రాకయొక్క యింపుసొంపును పయింబడి పెంచుచున్నది కావున నే అది 'శ్రుతకేళి' యై నాకు 'జీవిత' మైన దని యాశయము

ఉ. చల్లనివేణుగీతి కనుసారిగఁ దాళగతుల్ సెలంగ గల్
గల్లు రటించు నందియలు గజ్జెలు నొక్కటఁ బిక్కటిల్లఁగాఁ
పల్లవకోమలాంఘ్రులను దాలుపఁ ద్రొక్కుచుఁ బాడుచుండ నా
వెల్లితవృత్తి వచ్చెఁ గనుపింపఁగ జీవము వచ్చునై వడిన్. 77

తా॥ అందియలు గల్లుగల్లున మృదువుగా మొరయుచున్న లేఁతయడుగుఁదమ్ములనిడుచు, అంగియలమోఁతకు సరిగా వేణువును మధురముగా నూఁదుచు, నిట్లు క్రీడావిలాసములు చెలువుగ, నాయఁ బ్రాణములకు నత్యంతప్రియుఁడైన శ్రీకృష్ణుఁడు వచ్చుచున్నాఁడు.

శ్లో॥ సోఽయం విలాసమురళీనినదామృతేన
సిఞ్చన్నుదఞ్చిత మిదం మమ కర్ణయుగ్మమ్ ।
ఆయాతి మే నయనబన్ధు రనన్యబన్ధు
రానన్దకన్దళితకేళికటాక్షలక్ష్మీః ॥ 78

టీ॥ ఆనన్ద లక్ష్మీః—ఆనన్ద=ఆనందముచేత, కన్దళిత=మొలకరించిన - పుట్టిన, కేళి=లీలాప్రయుక్తమైన, కటాక్ష=కడగంటిచూపులయొక్క, లక్ష్మీః=లక్ష్ములుగలవాఁడును-ఆనందముచే సొంపుగాఁ గడగంటిఁజూచువాఁడనుట, మే=నాకు, నయనబన్ధుః—నయన=కన్నులకు, బన్ధుః=చుట్టమయినవాఁడును, అనన్యబన్ధుః - అనన్య = ఒకరికిఁగాక - అందఱికైనయనుట, బన్ధు = చుట్టమైనవాఁడును - సర్వబంధుఁడనుట, అగు, సః=ఆ-ప్రసిద్ధుఁడైన, అయం = ఈ-ముద్దు-శ్రీకృష్ణుఁడనుట, విలాస మృతేన—విలాస=లీలార్థమైన, మురళీ=పిల్లఁగ్రోవియొక్క, నినద=ధ్వనియనెడి, అమృతేన=అమృతముచేత, ఉదఞ్చితమ్=(వినుటకు) ఒగ్గియున్న, మమ=నాయొక్క, ఇదం=ఈ, కర్ణ=చెవులయొక్క, యుగ్మం=జంటను, సిఞ్చన్=తడుపుచున్నవాఁడై, ఆయాతి=వచ్చుచున్నాఁడు. 'అనన్యబన్ధు' వగుటచే 'ఆయాతి' వచ్చుచున్నాఁడు-ఆనందముచే కడగంట సొగసుంజూపులు నిండుచుటచే 'నయనబన్ధు' వైనాఁడు 'విలాసమురళీనినదామృత'ముచే చెవుల కింపును జేయుచున్నాఁడని యర్థము అంతగా తళుకుఁజూపులచే కన్నులపండువును అమృతమువంటి పిల్లఁగ్రోవిరవళిచే చెవులవిందును జేయుచు బంధువువలెఁ బ్రేమతో వచ్చుచున్నాఁడని యాశయము

ఉ. మాలిమిఁజేసి గోపికలమానముఁ గాచినవాఁడు వీఁడె నాఁ
బోలును నేఁడు వేణురవమునం జెవి నింపుచు నాదుకంటికిన్

మే లలరం బ్రమోదరసనిర్భర కేళికటాక్షలక్షుఁడై
బాలుఁ డనన్యబంధుఁ డెడఁబాయక యుల్లలయింప వచ్చెఁగా 78

తా ఆనందంపుసొంపుచే కడగంటిచూడ్కులు సొగసుగా నిగుడ్చుచు నాకుఁ గన్నులపండువై అమృతమువంటి పిల్లఁగ్రోవిరవళిచే వీనులకు విందులు గూర్చుచు సర్వబంధుఁడగు నాకృష్ణుఁ డిదె వచ్చుచున్నాఁడు

శ్లో॥ దూరా ద్విలోకయతి వారణఖేలగామీ
ధారాకటాక్షభరితేన విలోచనేన ।
ఆరా దుపైతి హృదయఙ్గమవేణునాద
వేణీదుఘేన దశనావరణేన దేవః ॥ 79

టీ దేవః=దేవుఁడగు శ్రీకృష్ణుఁడు, ధారా భరితేన - ధారా=ఎడతెగని దైన, కటాక్ష=కడగన్నులచేత-కడగంటిచూపులచేత, భరితేన=నిండింపఁబడిన, విలోచనేన=కన్నుచేత - కన్దోయిచేత, దూరాత్=దూరమునుండి, విలోకయతి=చూచుచున్నాఁడు, వారణ గామీ-వారణ=ఏనుఁగువలె, ఖేల=విలాసముతోఁ గూడునట్లుగా, గామీ=గమనము గలవాఁడై, హృదయ దుఘేన-హృదయఙ్గమ=మనోజ్ఞమైన, వేణునాద=మురళిధ్వనియనెడి, వేణీ=ప్రవాహము, దుఘేన=పిదుకుచున్నదైన, దశనావరణేన = వాతెఱతో-అధరోష్ఠముతో, వాతెఱతో ఎడతెగక పిల్లఁగ్రోవి నూదుచు ననుట, ఆరాత్=సమీపమునుండి-సమీపముగా, ఉపైతి=చేరవచ్చుచున్నాఁడు దూరమునుండియే అవ్వారిగాఁ గడగంటిచూడ్కులు నిగుడ్చుచును వాతెఱమెఱయఁ జెవుల కింపుగా వేణువు నూదుచును ఏనుఁగునడతో దగ్గఱకు వచ్చుచున్నాఁడని యర్థము దూరమున ధారాకటాక్షములతోఁ గూడిన విలోచనములును, దాపున వేణునాదప్రవాహముతోఁ గూడిన దశనావరణమును శోభాజనకము లని తెలియునది.

మ ఘనమత్తేభవిలాసయానము సెలంగఁగ న్దవ్వులం జూచి చ
ల్లనిధారాళకటాక్షవీక్షణసముల్లాసంబుతోఁ జెంగటం
జనువేళం దశనచ్ఛదంబు వెలయున్ నానావిధ సమ్మోదమో
హనవంశీనినదప్రవాహముఖలీలావాప్తి దెల్పుం దయన్ 79

తా దూరమునుండి ఎడతెగనికడగంటిచూడ్కులచాలు నిగుడ్చుచు, ఇంపుగా నెడతెగక వేణుధ్వనులు పరఁగించుచును, దేవుండగు శ్రీకృష్ణుండు మదపుటేనుఁగునడక వంటినడకతో దగ్గఱకు వచ్చుచున్నాఁడు

శ్లో॥ త్రిభువనసరసాభ్యాం దీప్తభూషాపదాభ్యామ్
దృశిదృశి శిశిరాభ్యాం దివ్యలీలాకులాభ్యామ్ ।

[illegible]ణాభ్యా మద్భుతాభ్యాం పదాభ్యామ్
[illegible] మనుకూజ ద్వేణు రాయాతి దేవః ॥ 80

[illegible] భ్యాం -త్రిభువన=ముల్లోకములకును, సరసాభ్యామ్=మనోహర [illegible] దీప్త దాభ్యామ్-దీప్త=ప్రకాశించుచున్న, భూషా=భూషణములకు, [illegible] లైనవియు, 'దృప్తభూషాపరాభ్యామ్' అనుపాఠమున, దృప్త=విజ్రి [illegible], భూషా=భూషణములనెడు, అపరాభ్యామ్=తక్కువైనవిగలవి [illegible] నటు, దృశిదృశి=ప్రతిదర్శనమందును- చూడఁగా [illegible] [illegible]=చల్లనైనవియు-ఆహ్లాదకరము లైనవి యనుట, దివ్య [illegible] లాభ్యామ్- [illegible] లైన, లీలా=విలాసముల చేత, అకులాభ్యామ్=వ్యాప్తములైనవియు,అశ [illegible]=గతిలేనివారికి, శరణాభ్యామ్=గతియైనవియు-రక్షకము లైనవి [illegible], అద్భుతాభ్యామ్=ఆశ్చర్యకరములైనవియు, అగు పదాభ్యామ్=అడుగు [illegible], [illegible]=ఈడె ఈడె, దేవః=దేవుఁడైన, శ్రీకృష్ణుఁడు-ఇదె ఇదె [illegible] కూజత్ వేణు-అనుకూజత్=అనుసరించి మొరయుచున్న-అడుగుల [illegible] మ్రోయుచున్న, వేణుస్సన్=పిల్లఁగ్రోవి గలవాఁడై-అడుగుల [illegible] వేణువు నూఁదుచునసుట,ఆయాతి=వచ్చుచున్నాఁడు, 'అయమయమ్' [illegible] కృష్ణుఁడు [illegible] మక్కటి సమీపించి వచ్చుట దెలియునది

[illegible] యశరణశ్రేయశ్శరణ్యంబు లై
[illegible] జల్లనై సగనునై శ చోద్యంబు లై దేవతా
[illegible]మ్మైము లైనపాదముల రా శ సొం పొంది వేణుధ్వనుల్
[illegible] వెల్వఁగ వీఁడె వీఁడె యన నాశస్వామిన్ విలోకించెదన్ 80

తా [illegible] లోకములకును మనోజ్ఞములై, మొరయుచున్న యందియలు మొదలగు సొ[illegible] [illegible] లకును పఁరించుచు,చూడంజూడఁడఁగాఁగంటికిఁ జల్లనై, అగతిక [illegible], కావునసే అత్యాశ్చర్యములైన యడుగులతో దేవుండగు శ్రీకృష్ణుఁడు [illegible] పిల్లఁగ్రోవి నూఁదుచు యిదె వచ్చుచున్నాఁడు

[illegible] మునిన్ద్రజనమానసతాపహారీ
[illegible] మదవ్రజవధూవసనాపహారీ ।
[illegible] త్రైలోక్యభువనేశ్వరదర్పహారీ
[illegible] మదీయహృదయామ్బురుహాపహారీ ॥ 81

టీ. [illegible]=ఎవ్వఁడు, ము...హారీ-మునీన్ద్ర=ముని శ్రేష్ఠులయొక్క, జన=సమూ[illegible] [illegible]=మనస్సుయొక్క, తాప=తాపమును- తుందుడుకును, హారీ=అప

హరించువాఁడో-పోఁగొట్టువాఁడో, సః=వాఁడు, అయం=ఇతఁడే, యః=ఎవఁడు, మద . హారీ - మద=మత్తతగల-యౌవనమత్తలైన యనుట, వ్రజవధూ=గోప స్త్రీలయొక్క, వసన=వస్త్రములను,అపహారీ=అపహరించువాఁడో, సః=వాఁడు, అయం=ఇతఁడే, యః=ఎవఁడు, తృతీయ . హారీ-తృతీయభువన ఈశ్వర=ఇంద్రునియొక్క, దర్ప=గర్వమును, హారీ=అపహరించువాఁడో, సః=వాఁడు, అయం=ఇతఁడే, యః=ఎవఁడు, మదీయ హారీ-మదీయ=నాయొక్క,హృదయ అమ్బురుహ=మనస్సుఅనెడి తామరను, అపహారీ=అపహరించువాఁడో,సః=వాఁడు, అయం=ఇతఁడే,'కేవల 'ముని'లయొక్క అనక 'మునీంద్రజను'లయొక్క-మానసముల హరించువాఁ డనుటచే పరత్వాతిశయమును, కేవల 'వ్రజవధు'వులయొక్క,అనక 'మదవ్రజవధు'వుల వసనములను హరించినాఁడనుటచే శృంగారరససంకీర్ణమైన సౌలభ్యాతిశయమును 'తృతీయభువనేశ్వరు'ని దర్పము హరించినాఁడనుటచే లోకేశ్వరేశ్వరత్వమును ధ్వనిలములు పరమముగ్ధలగు వ్రజవధువులవసనముల నెట్లో యట్లే పరతత్త్వవేత్తలగు మునీంద్రులమనస్సులను లోకోత్తరప్రభుత్వము గల యింద్రునిగర్వమును సులభముగాహరింపఁజాలినాఁ డనియు ధ్వనిలను అనఁగా .మునీంద్రుల మనస్సులుగాని దేవేంద్రుని గర్వముగాని గొల్లలవలువలవలెనే యలక్ష్యప్రాయము లని భావము కావున నే నాహృదయారవిందమును హరించు టెంత యని యాశయము.

ఉ చిక్కొర నాఁడు గోపికలచేలము లెత్తినదొంగ, శైలముల్
చెక్కులు సేయువానిమదిజృంభము నాఁచినదొంగ, భక్తిచే
నెక్కొనుమానికోటి మది నిల్చినతాపముఁ బాపుదొంగ, నా
చొక్కపుఁజిత్తసారసముఁ [illegible]లుగాఁ గొనుదొంగ, నేఁటికిన్ 81

తా॥ ఎవఁడు మునీశ్వరులమనంబులను గోపికలవసనములను హరింపఁజాలు పరతత్త్వమో, ఎవఁడు గొల్లపల్లె గొల్లవారల పుట్టువులను గైకొనిన సౌలభ్యలీలానిధియో, ఎవ్వఁడు ముల్లోకముల నేలు యింద్రునిగర్వము గూడను మహామహిముఁడో, కావున నే యెవ్వఁడు నాహృదయమును [illegible] గోపకుమారుఁడే యీపాద తెంగుచున్నాఁడని భావము

శ్లో॥ సర్వజ్ఞత్వే చ మౌగ్ధ్యే చ, సార్వభౌమమిదం మమ।
నిర్విశన్ నయనం తేజః, నిర్వాణపద మశ్నుతే॥ 82

టీ సర్వజ్ఞత్వే=సర్వజ్ఞత్వమందును, మౌగ్ధ్యే=బేలతనమందును-లేక సౌందర్యమందును, సార్వభౌమం=శ్రేష్ఠత్వముగల-సర్వోత్కృష్టమైనట్టి యనుట,ఇదం=ఈ-ఈముందుగలఁ గనఁబడుచున్న, తేజః=కృష్ణరూపమైన తేజస్సును, మమ=నాయొక్క, నయనం=కన్ను, నిర్విశన్=అనుభవించుచు-నిరవారఁ జూచుచు ననుట, నిర్వాణపదం=మోక్షపదవిని-అఖండమోక్షానందమునసుట, అశ్నుతే=అనుభవించుచున్నది - ఇంతకన్న

సర్వజ్ఞమైనదిగాని సౌందర్యము గలిగినా, సర్వోత్కృష్టి జగమున లేదు కావుననే దీనిని కన్నులారఁజూచినంతనే మోక్షసామ్రాజ్యము గలిగినంతపరమానందము గలుగుచున్నదని యాశయము

మ॥ విను సర్వజ్ఞతయందు మాధుర్యమున సుశ్రీక సార్వభౌమంబు నాఁ
జను నీ తేజముఁ జూచి నానయనముల్ సారూప్యముం జెందె వీఁ
కని యాలోకముఁ జేయఁగా భ్రమరకీటన్యాయముం గాంచి కా
వున జ్ఞానేంద్రియరాశి కన్నులకు నే కల్గు నూహింపఁగన్ 82

తా॥ సర్వజ్ఞత్వమందును సౌందర్యమునందు సకలజగంబుల యందును సాటిలేని యీ కృష్ణరూపము గల శ్రీకృష్ణుని తేజస్సును జూచినంతనే నాకన్ను లపరిమితానందమును బొందుచున్నది

శ్లో॥ కృష్ణాన మేత త్పునరుక్తశోభ
ముష్ణేతరాంశో రుదయం ముఖేన్దోః ।
తృష్ణామ్బురాశిం ద్విగుణీకరోతి
కృష్ణాహ్వయం కిఞ్చన జీవితం మే॥ 83

టీ॥ కృష్ణ ఆహ్వయం=కృష్ణుఁడను పేరు గలదియు, కించన=ఇట్టిదట్టిదని చెప్ప వలనికానిదియు, అగు, మే=నాయొక్క, ఏతత్=ఈ సంపాటఁ గానఁబడుచున్న, జీవితమ్=ప్రాణభూతమైనదియు - అత్యంతాదారకమైనది యనుట - అది లేనియెడల ప్రాణము లుండవనుట సరిలేదు గనుక అది నాకు ప్రాణమే యని హృదయము, ఇట్టి వస్తువు, ముఖ ఇన్దోః=దీనియొక్క మొగమనుచందురునకు, ఉష్ణ ఇతర అంశోః=చంద్రుని యొక్క, ఉదయం=పొడచూపుటవలన, పునరుక్తశోభమ్-పునరుక్త=రెండింతలైన, శోభం=కాంతి గలదిగా, కృష్ణానం=చేయుచున్నదై - చంద్రునికంటె ద్విగుణితమైన కాంతివిశేషము గలదైయనుట, తృష్ణ అమ్బురాశిం=నా ఆశ యనెడిసముద్రమును, ద్విగుణీకరోతి=రెండింతలుగాఁ జేయుచున్నది, చంద్రుఁడు సముద్రమును బొంగఁజేయునట్లు దీనిముఖచంద్రుఁడును, నాయాశాసముద్రమును బొంగఁజేయుచున్నాఁడు అందును చంద్రునికంటె ఈముఖచంద్రుఁడు రెండింతలు కాంతిగలవాఁడు గాన ఆశాసముద్రమును 'ద్విగుణీకరోతి' రెండింతలు సేయుచున్నాఁడని యర్థము కృష్ణుని జూడవలయు నని యువ్విళ్లూరుచుండిన నా పేరాస తదీయముఖచంద్రునిఁ జూడఁగానే మఱిమఱి రెండంతలు పెరిఁగినది గాని తనివి తీరినది గాదని యాశయము

---

* ఇట్టిమాధుర్యమునే కాళిదాసు 'నేత్రనిర్వేశనీయమ్' 'అయే లబ్ధం నేత్రనిర్వాణమ్' అనియు వర్ణించినాఁడు

మ. కమలోల్లాసకమై నిరంతరకళల్ గన్పట్టి శీతాంశుబిం
బము కంటెన్ ద్విగుణాభిరూప్యమున రమ్యంబైన నెమ్మోముఁ బు
న్నమజాబిల్లి వెలుంగుతో వెలయుకృష్ణాభిఖ్య మానాదుజీ
నము దృష్టాబ్ధితరంగలన్ ద్విగుణమై వర్ధిల్లఁ జేసెన్ మదిన్ 83

తా. ఇట్టిదట్టిదని వర్ణింప నలవి కానిదై నాకుఁ బ్రాణతుల్యమై కనఁబడుచున్న యీకృష్ణాఖ్యతత్త్వము, చంద్రునికంటె నినుమడి కాంతివిశేషము గలిగి మిక్కిలి యాహ్లాదమును గలిగించునదగుటచేత, మొదట నువ్విళ్లూరుచున్న నా పేరాసను మఱింత పెరుఁగఁ జేసినదే కాని తీర్చినది కాదయ్యె.

శ్లో॥ తదేతదాతామ్రవిలోచనశ్రీ-
సమ్భావితాశేషవిభ్రమవర్గమ్।
ముహుర్మురారేర్మధురాధరోష్ఠమ్
ముఖామ్బుజం చుమ్బతి మానసం మే॥ 84

టీ. ఆతామ్ర...వర్గమ్-ఆతామ్ర=కొంచెమెఱ్ఱనైన, విలోచన=నేత్రములయొక్క, శ్రీ=కాంతిచేత, సమ్భావిత=బహూకరింపఁబడిన, అశేష=సమస్తమైన, విభ్రమ=భ్రాంతులయొక్క, వర్గం=సమూహమును గలదియు, మధురాధరోష్ఠమ్-మధుర=మనోజ్ఞమైన, అధరోష్ఠం=అధరమును గలదియు, అగు, తత్=ఆ-ప్రసిద్ధమైన, ఏతత్=ఈ-ఇప్పుడు కనఁబడుచున్న, మురారేః=శ్రీకృష్ణునియొక్క, ముఖ+అమ్బుజమ్=మోముఁదామరను, మే=నాయొక్క, మానసం=మనస్సు, ముహుః=మాటికి, చుమ్బతి=చుంబించుచున్నది-చింతించుచున్నది-మనస్సునకు 'చుంబతి' అను చుంబనవ్యాపారము గలుగదు గాన చుంబించునటువలె సుఖమును అత్యంతభోగ్యముగా ఆస్వాదించుచున్నదని యాశయము. అది ఆముఖమును అంబుజమువంటిదిగాన చుంబించుచున్నది. కేవలము అంబుజమువంటిదే కాక 'ఆతామ్ర'మైన విలోచనములను 'మధుర'మైన అధరోష్ఠమును గలిగియుండుటచే 'ముహుః' మాటికి చుంబించుచున్నదని భావము. విభ్రమవర్గమందు విలోచనముల 'శ్రీ' కాంతి పాలసెనని చెప్పుటచే కటాక్షములు ప్రసరించెననియు, అవి ఆవిభ్రమవర్గమును 'సంభావిత' బహూకరించు ననుటచే కరుణారసప్రేరితములైనవనియు వ్యంజితములు. విభ్రమవర్గమును 'అశేష'మును సంభావించుటచే కరుణాబాహుళ్యము ధ్వనితము.

చ. కలశపయోధిశీకరనికాయముచే నునుఁగెంపు మీఱుక
న్నులనతపాళికిం బ్రియము నూల్కొనఁ జేయుచుఁ దత్సుధాకణం
బులు మధురాధరోష్ఠమునఁ బూనినయాదిమదేవు మోముఁ గా
వలె నది గాకయున్న యెడఁ బల్మఱు నామది యానఁ గోరునే 84

తా॥ కరుణాతిశయముచే ఎఱ్ఱనికడగంటికాంతులు వ్రాలయునట్లు ఆశ్రితసమూహమునంతయుఁ గటాక్షించుచున్న కన్నుఁగవయు, చెలువైన క్రిందిపెదవియుఁ గలిగి, యత్యంతమనోజ్ఞముగాఁ గనఁబడుచున్న యీకృష్ణుని ముఖారవిందముయొక్క సొంపును నామనస్సు మాటిమాటికి అనుభవించుచున్నది

శ్లో॥ కరౌ శరదుదఞ్చితామ్బుజవిలాసశిక్షాగురూ
పదౌ విబుధపాదపప్రథమపల్లవోల్లఙ్ఘినౌ ।
దృశౌ దళితదుర్మదత్రిభువనోపమానశ్రియౌ
విలోకయ విలోచనామృత మహో! మహచ్ఛైశవమ్ ॥ 85

టీ॥ కరౌ=హస్తములు, శరదుదఞ్చిత- శరత్=శరత్కాలమునందు, ఉదఞ్చిత=లేచిన-పుట్టిన, అమ్బుజ=తామరలయొక్క, విలాస=ఒప్పిదములకు, శిక్షాగురూ=శిక్షాగురువులైనవి-ఉపదేశించునట్టియాచార్యులైనవి - తామరలకు సొబగులు గఱపునట్టి వనుట-తామరల నతిశయించిన విలాసములు గలవని భావము పదౌ=పదములు, విబుధపాదపప్రథమపల్లవోల్లఙ్ఘినౌ-విబుధపాదప=దేవతావృక్షములయొక్క - కల్పవృక్షములయొక్క, ప్రథమ=నూతనమైన-తొలుతటిదైన, పల్లవ=చిగుళ్లను, ఉల్లఙ్ఘినౌ=అతిక్రమింపఁజాలినవి-కల్పవృక్షముల తొలిచిగుళ్లను మీఱునట్టి మెత్తఁదనమును ఎఱ్ఱఁదనమును గలవి యనుట దృశౌ=కన్నులు, దళితదుర్మదత్రిభువనోపమానశ్రియౌ - దళిత=చీల్పఁబడిన - పోఁగొట్టఁబడినయనుట, దుర్మద=గర్వాతిశయముగల, త్రిభువన=ముల్లోకములందలి, ఉపమాన=ఉపమానభూతములైనపదార్థములయొక్క, శ్రియౌ=కాంతులుగలవి-తమకు ఉపమానములుగా చెప్పంబడు తామరలు కలువలు మొదలగు ముల్లోకములందును గలవస్తువులయొక్క శోభాగర్వమును హరించిన వనుట ఇట్టి యత్యంతమనోజ్ఞములైన కరయుగమును పదయుగమును నయనయుగమును గలిగినదగుటచే, అహో=ఆశ్చర్యము, విలోచన+అమృతమ్-విలోచన=కన్నులకు, అమృతమ్=అమృతమైనది - అమృతమువలె అత్యంతభోగ్యమైనది, అగు, మహత్+శైశవమ్-మహత్=(శ్రీకృష్ణమూర్తియొక్క)గొప్పదైన, శైశవమ్=బాల్యమును, విలోకయ=చూడుము 'మనోనయనామృతంను' అన్నట్లు, ఇట 'విలోచనామృతమ్' అనఁబడినది లేక, హే విలోచన=ఓ నేత్రమా! అమృతమహః=అమృతమువలె తేజస్సుగలిగినమహచ్ఛైశవమనియర్థాంతరము ఇది సరసముగాఁ గానిపింపదు 'అమ్బ చిరం బత లమ్బతే' 'మహురమ్బ చిత్రమ్' ఇత్యాదులందు అంబాశబ్దసంబోధనము కానిపించుటచే ఇచట 'విలోకయ' అను క్రియకు 'అంబ' అనుసంబుద్ధి అధ్యాహార్యము కరములకు 'శరదుదఞ్చిత' ములైన అంబుజములను జెప్పుటచే విలాసాతిశయమును, పదములకు కల్పవృక్షముల 'ప్రథమ' పల్లవములను చెప్పుటచే సౌకుమార్యాతిశయమును, దృక్కులకు త్రిభువనములందలి ఉపమాన 'శ్రీ'లదళనమును జెప్పుటచే జగదేకమనోహరత్వమును వ్యంజితములు ఇట్టివి

గలది కావుననే శైశవము విలోచనామృత మనియు 'అహహా' యని యాశ్చర్యకర మనియుఁ జెప్పఁబడినది

ఉ॥ పాదము లంటిమా విబుధపాదపనూతనపల్లవావళిం
గా దనుఁ గన్నుదోయి సరసకాంతివిశేషము ముజ్జగంబునన్
లే దను శారదాబ్జవనకేలిలలఁ గెల్లవ గేరు లోచనా
హ్లాద మయారె శైశవవిలాసము గింటిమి సందసూతికిన్. ౮౫

తా॥ శరదృతువునం బొడముచున్నట్టి తామరలచెలువములను మించునట్టిచేతులును, కల్పవృక్షములతొలుచిగుళ్లను మీఱునట్టియడుగులును, ముల్లోకములందును గల ఉపమాన వస్తువుల యొప్పిదముల నెల్ల నతిశయించునట్టి కన్నులును గలిగి, కన్నులపండువై విం తలు గొలుపుచున్న శ్రీకృష్ణుని బాల్యమును జూడుమా

శ్లో॥ ఆచిన్వాన మహన్యహన్యహాని సాకారాన్ విహారక్రమా
నారున్ధాన మరున్ధతీహృదయ మప్యార్ద్రస్మితాస్యశ్రియా।
ఆతన్వాన మనన్యజన్మనయనశ్లాఘ్యా మనర్ఘ్యాం దశా
మామన్దం వ్రజసున్దరీస్తనతటీసామ్రాజ్య ముజ్జృమ్భతే ॥ ౮౬

టీ. అహాని అహాని అహాని=ప్రతిదినమును, స+ఆకారాన్=ఆకారములతోఁ గూడినవైన, విహారక్రమాన్=క్రీడాపద్ధతులను, ఆచిన్వానం=సంపాదించుచున్నదియు-అప్రాకృతస్వరూప మైనవస్తువైనను సౌలభ్యవశమున సకలజనమోహనములైన అద్భుతాకారములనొంది ఆయాక్రీడలను సలుపుచున్నదియనుట, ఆర్ద్ర (శ్రియా-ఆర్ద్ర)=సరసమైన, స్మిత=చిఱునగవుగల, ఆస్య=నెమ్మొగముయొక్క, శ్రియా=సంపదచేత-చిఱునవ్వుదొలఁకు నెమ్మొగంపుసొంపుచేత ననుట, అరున్ధతీ హృదయమపి-అరుంధతీ=(పతివ్రతాశిరోమణియు వసిష్ఠునిభార్యయునైన) అరుంధతియొక్క, హృదయమపి=హృదయమును గూడ, ఆరున్ధానమ్=కొంచెము అభిముఖముగాఁ జేసికొనుచున్నదియు-అరుంధతినిగూడ కొంత తన్ను వలచునట్లు చేయునది యనుట-ఇఁక ఇక్కడనవారిని వలపించుట చెప్ప నేలయని యాశయము, అనన్య జన్మనయనశ్లాఘ్యామ్-అనన్యజన్మ=మన్మథునియొక్క, నయన=కన్నులకు, శ్లాఘ్యామ్=కొనియాడఁ దగినదియు-మన్మథునంతటి సౌందర్యశాలియు చూచి మెచ్చుకొనఁదగినట్టిదియు, కావుననే, అనర్ఘ్యాం=వెలలేనిదియు-సాటిలేనిదియనుట, అగు, దశామ్=అవస్థను-స్థితిని-అత్యంతసౌందర్యము గలుపునట్టిదశ ననుట, ఆతన్వానమ్=సాఁగించుచున్నదియు-మన్మథునికంటెను అత్యంతమనోహరమైన సౌందర్యవిలాసములు పయింబడి నెఱపుచున్నది యనుట, అగు, వ్రజసున్దరీస్తనతటీసామ్రాజ్యమ్-వ్రజసున్దరీ=గొల్లచెలువలయొక్క, స్తనతటీ=కుచప్రదేశములయొక్క, సామ్రాజ్యమ్=సర్వాధిపత్యము-ఇట సామ్రాజ్యశబ్దముచే సర్వోత్కృష్టవైభవమును భోగమును సూచింపఁబడు గావున-కుచములు

యొక్క మహావైభవమును భోగమును అయినదనుట—కుచములకు మితిలేని యుబ్బును సుఖాతిశయమును గలిగించునది యనుట-ఇట్టి కృష్ణాఖ్యవస్తువు, అమన్దం=ఒక్కింతయు మంద మగునట్లుగా, ఉజ్జృమ్భతే=విజృంభించుచున్నది- కేవల 'స్తన'ములయొక్క అనక 'స్తనతటుల'యొక్క సామ్రాజ్యమనుటచే ఆలింగనముయొక్క గాఢత్వము వ్యంజితము వస్తువో గోపస్త్రీ స్తనతటమునకు 'సామ్రాజ్య' నిరతిశయభోగవిభవమును గూర్చునది అట్టి వస్తువు ప్రౌఢ్దనవాకారముతో చిన్నెలు వన్నెలు చూపుచు అరుంధతినిగూడ వలపించునట్టి ముద్దువగు మొగము గలిగియున్నది కనుక మన్మథునికి మెచ్చందగినట్టి మోహనాకృతిం గలిగియున్నది కావుననే వ్రజసుందరీస్తనతటులకు సామాన్యసుఖప్రద మైనది కాక 'సామ్రాజ్య'మే యైయున్నదని యర్థము అనగా ప్రౌఢ్దప్రౌఢ్దులకు వింతలు గులుకు చూపును, వన్నెలుగులుకు లీలలును, చిఱునవ్వు దొలుకు మొగమును, మన్మథునికంటె మించినమోహనవిగ్రహము, జూచి గొల్లచెలువలు చన్నుగుబ్బ లుప్పొంగ బిగ్గం గౌంగిలించినగా నిర్భరానందరసమగ్న లగుదు రని భావము

మ॥ నలినాస్త్రుండును జొక్కి కన్గొనుచు నాకీవందించ నెమ్మోముం గ్రొం
దసికున్నవ్వు లరుంధతీహృదయ మైకొనం బోవ నీ కౌంగి విం
తలుగాం బ్రౌఢ్దాకరూప మై మెలంగువిశ్వాణంబులం దేలి ని
శ్చలసంద్రవజసుందరీస్తనతటీసామ్రాజ్య ముప్పొంగెడిన్ 86

తా॥ అప్రాకృతస్వరూపమైన వస్తువు అయినను ప్రతిదినమును వింతలు గులుకు ఆకారంబులను దాల్చి చిన్నెలు వన్నెలు చూపుచు, అరుంధతికిం గూడ నొకింత మోహము గొలుపునట్టి చిఱునవ్వుతోడి మొగముతోను సొంపుతోను, మన్మథుండును గాంచి మెచ్చునట్టి మోహనవశంగిగి, గోపస్త్రీలు చొక్కి చన్నుగుబ్బలు బిగ్గ నత్తి కౌంగిలించ కొని యానంద విభవ మనుభవించు కృష్ణాఖ్యవస్తువు నాయెడ నెల్లం బ్రకాశించుచున్నది

శ్లో॥ సముచ్ఛ్వసితయౌవనం తరళశైశవాలఙ్కృతం
మదచ్ఛురితలోచనం మదనముగ్ధహాసామృతమ్।
ప్రతిక్షణవిలోభనం ప్రణయపీతవంశీముఖం
జగత్త్రయవిమోహనం జయతి మామకం జీవితమ్॥ 87

టీ॥ సము  యౌవనమ్-సముచ్ఛ్వసిత=లెస్సగా వికసించిన-చక్కంగా పొడసూపిన, యౌవనమ్=ఎలప్రాయము గలదియు, తరళ శైశవాలఙ్కృతమ్-తరళ=చంచలమైన-చపలస్వభావముగల, శైశవ=బాల్యముచేత, అలఙ్కృతమ్=అలంకరింపంబడినదియు-ఇది బాల్యయౌవనసంధి చెప్పంబడినది-బాల్యము కొంచెము విడకయు యౌవనము చక్కంగా స్ఫురించుచున్నదును వయస్సుగలది యనుట-బాల్యముయొక్క చపలత్వప్రయుక్తమైన

[illegible] శృంగారరసప్రయు[illegible] [illegible] తెలియు[illegible]

[illegible] = [illegible], [illegible] = కన్నులుగలదియు [illegible] వికారము[illegible]

[illegible]

[illegible] ౮౭

[illegible]

పంక్తి నిత్యహోగ్యముగా తెలియునవ్వునుగలిగి, ప్రతిక్షణమును పేరాసగొలుపుచు, సల్లప గ్రహి ... మూఁడులోకములవారిని మోహింపఁజేయుచుఁ, గావుననే నాకుఁ బ్రాణప్రదమై యొప్పు శ్రీకృష్ణాఖ్యవస్తువు సర్వోత్కృష్టమై వర్తించుచున్నది

శ్లో॥ చిత్రం తదేతచ్చరణారవిన్దం, చిత్రం తదేత న్నయనారవిన్దమ్।
చిత్రం తదేత ద్వదనారవిన్దం, చిత్రం తదేత త్పున రమ్బ చిత్రమ్॥

టీ॥ తత్=ఆ-ప్రసిద్ధమైన, ఏతత్=ఈ-కనఁబడుచున్న, చరణ+అరవిన్దమ్=(కృష్ణుని యొక్క) అడుగుఁదామర, చిత్రం=ఆశ్చర్యమైనది, తత్, అనుటచే తనకు పూర్వము ధ్యానవిషయమై ప్రసిద్ధమైయుండుట మఱియు 'ఏతత్' అనుటచే ఇప్పుడు ప్రత్యక్షముగా కనఁబడుచున్న దనియు నర్థము ఇట్లే మీఁదనెల్ల గ్రహించునది, తత్+ఏతత్=ప్రసిద్ధమై యీకనఁబడుచున్నట్టి, నయన+అరవిన్దం=కన్నుఁదామర- తామరవంటి కన్ను లనుట, చిత్రం=ఆశ్చర్యమైనది, తత్+ఏతత్=ప్రసిద్ధమై యీకనఁబడుచున్న-వదన అరవిన్దమ్=మోముఁదామర-తామరవంటి మొగము, చిత్రం=ఆశ్చర్యమైనది హే అమ్బ=ఓతల్లీ, తత్=ఆ-పూర్వము ధ్యానవిషయమై యుండిన, ఏతత్=ఇది-ఇట్టి పాదారవిందాద్యవయవములతోఁ గూడ కనఁబడుచున్న యీకృష్ణాఖ్యవస్తువు, చిత్రం=ఆశ్చర్యమైనది, పునః=మఱియు, చిత్రమ్=ఆశ్చర్యమైనది-మిక్కిలి ఆశ్చర్యమైన దనుట, 'పునరేవ చిత్రమ్=అనుపాఠమున, పునః=మఱియు, చిత్రమేవ=ఆశ్చర్యమైనదియే యని యర్థము అనుపమకాంతివిలాసయుక్తము లగుటచే చిత్రములైయున్న చరణనయనవదనములు దాల్చియున్నది గావున ఇది చిత్రాతిచిత్రమైన దని ఆశయము.

ఉ॥ లోకములోన మోములు విశాలవిలోచనముల్ పదముల్ సహస్రసం
ఖ్యాకము లంచు నెంచు శ్రుతులా పురుషోత్తము నివ్విధంబుగా
నీకనుఁదమ్మిదోయిచెలు వీముఖనారస మీపదాబ్జముల్
చెకొనఁ జిత్ర మంచు నుతి సేయఁగఁ బల్కుట నంబ శక్యమే। ౪౪

తా॥ కాంతియొప్పిదములచే చిత్రములై తామరలం బోలెడిచరణములును నేత్రములును ముఖమును గలిగి, యీకృష్ణాఖ్యవస్తువు చిత్రాతిచిత్రమై యున్నది.

శ్లో॥ అఖిలభువనైకభూషణ, మధిభూషితజలధిదుహితృకుచకుమ్భమ్।
వ్రజయువతిహారావలి, మరకతనాయకమహామణిం వన్దే॥ 69

టీ॥ అఖిల భూషణమ్-అఖిల=సమస్తమైన, భువన=లోకములకు, ఏక=ముఖ్యమైన, భూషణమ్=ఆభరణమైనదియు, జగములకెల్ల ముఖ్యాలంకారమైనదియు, అధి - కుమ్భమ్-అధిభూషిత=అలంకరింపఁబడిన, జలధిదుహితృ=సముద్రునికూఁతురైన లక్ష్మియొక్క, కుచకుమ్భమ్=కలశములవంటి స్తనములు గలదియు-లక్ష్మీదేవికుచములకు అలంకారమైనది

యనుట, అగు, వ్రజ మణీమ్-వ్రజయువతీ=గోపస్త్రీలయొక్క, లేక, గోపస్త్రీ లనెడి, హారావళి= ముత్తెపుసరులయొక్క, మరకత=మరకతమయమైన, నాయకమహామణీమ్=పెద్దదియైన నాయకరత్నమును గూర్చి యనుట, 'వ్రజయువతి హారవల్లీమరకత' అనుపాఠమున, వ్రజయువతి=గోపస్త్రీలయొక్క, హారవల్లీ=తీఁగవంటిహారమునకు, మరకతనాయకమణి యని యర్థము 'తరుణీ స్తనఏవ దీప్యతే మణిహారావళిరామణీయకమ్' అని హారావళీశబ్దప్రయోగము లోకోత్తరదేశతారత్నమైన లక్ష్మియొక్క కుచములకును కేవలమర్త్యస్త్రీలును అందును గడుముగ్ధలును అగు గోపస్త్రీల హారములకు నలంకారమైనాఁడని పరత్వసౌలభ్యముల సంకరము తెలియునది ఇట్టి కృష్ణునిగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను

చ. జలనిధికన్యకాఘనకుచస్థలిపచ్చలతాళి గోపికా
  విలసితహారనీలమణి వేశ్వజగద్వలయప్రకాశకో
  జ్జ్వలమహనీయరత్నమని వారితకాళియభోగిభోగమం
  డలగిరివజ్రమై వెలయునందతనూజు భజింతు నామదిన్ 89

తా. సమస్తలోకములకును అలంకారమై, లక్ష్మీదేవికుచకలశములకు భూషణమై గోపస్త్రీలహారములనడిమి పెద్దయింద్రనీలపునాయకమణియైయొప్పుకృష్ణునికి మ్రొక్కెద.

శ్లో॥ కాన్తాకచగ్రహణవిగ్రహబద్ధలక్ష్మీ, ఖణ్డాఙ్గరాగరసరఞ్జితమఞ్జులశ్రీ।
  గణ్డస్థలీముకురమణ్డలఖేలమాన, ఘర్మాఙ్కురం కిమపిఖేలతి కృష్ణతేజః॥

టీ. కాన్తా శ్రీ-కాన్తా=ప్రియురాలియొక్క, కచ=కురులయొక్క, గ్రహణ=పట్టుకొనుటచేతనైన, విగ్రహ=జగడమందు, బద్ధ=కట్టఁబడిన-బిగ్గఁ కౌఁగిలించి యిట్టిట్టు కదలనీక పట్టుకొనఁబడినయనుట, లక్ష్మీ=లక్ష్మీదేవియొక్క, ఖణ్డ=తునియలైన-చిట్లిన, అఙ్గరాగరస=మైపూఁతద్రవ్యముచేత, రఞ్జిత=వన్నె పూయఁబడిన - లేక అలంకరింపఁబడిన, మఞ్జుల=మనోజ్ఞమైన, శ్రీ=కాంతి గలదియు, కురులను పట్టుకొనుట అను జగడమున లక్ష్మీదేవితో పెట్టుకొని అందులకై పట్టునీయక పెనఁగులాడుచున్నయాలక్ష్మిని ఇట్టిట్టు పెనఁగులాడకుండునట్లు బిగియఁ గౌఁగిలించి పట్టుకొనఁగా ఆబిగికౌఁగిలివలన ఆదేవి మేనియందలిపూఁత చిట్లి చెమటచేఁ దడిసి శ్రీకృష్ణునిమేనియందు అంటుకొనఁగా దానిచే నతనిపొలుపు మఱింత మనోజ్ఞమైనదని యర్థము, గణ్డ కురమ్-గండస్థలీముకురమణ్డల=అద్దమువంటిచెక్కిళ్లగుండ్రనిప్రదేశములందు - ముకురశబ్దముచే నిద్దమై నిగనిగలాడుటయు, మండలశబ్దముచేఁ జబ్బగలిగి గుండ్రనైయుండుటయు స్ఫురితము, అట్టి చెక్కిళ్లప్రదేశములందు, ఖేలమాన=చిందులుద్రొక్కుచున్న, ఘర్మ=చెమటయొక్క అంకురమ్=మొలకలుగలదియు, కురులు పట్టుకొనెడి కలహమందలి పెనఁకువచేత చిఱుచెమ

[illegible] చెక్కుటద్దము [illegible] యగుట, కిసుకి=చెప్పఁదలవిగానిదియు, అగు [illegible] [illegible] =శ [illegible] [illegible], వేంతి=క్రీడించుచున్నది 'అఙ్గరాగరస'అనుచో [illegible] [illegible] గుటయు తన్మూల [illegible] లక్ష్మీదేవికిఁ గలిగినచెరుటయగు [illegible] [illegible] కృష్ణ కిఁజెమటగలుగుటను జెప్పుటచేవారిరువుర [illegible] [illegible] [illegible] వ్యంజితము 'శమ్బలితైక్ష తేజః' అనుపాఠ [illegible] [illegible] భావించుచున్న దని యర్థము

[illegible] చెక్కుటద్దములనై [illegible] ఘుర్మాంకురం బూరఁ గా [illegible] పయోధరాంతరలసత్కాశ్మీరసంబంధగం [illegible] [illegible] బంధుఁ డై నెయ్యపుం [illegible] కేళిఁ దేల్చుహరి నాకచిత్తంబునం జెందెడున్ 90

[illegible] లక్ష్మీదేవితో [illegible] సుకలహంబుఁ యాని యామె నిట్టట్టు పెనఁగనీక [illegible] [illegible] నాభినాకిచే నామెమేనియందలిపూఁత చిట్టి లనచే [illegible] [illegible] అతిశయిల్లినదై, ఆకలహ [illegible] అలఁతచే [illegible] [illegible] చెక్కుటద్దములందు నిగనిగలాడఁగా, ఇట్టి [illegible] దని వర్ణింపఁదలవి [illegible] [illegible] నాకు [illegible] మొదుటఁ [illegible] ఒకాశించుచున్నది

[illegible] మధురం [illegible] విభో
[illegible] మధురం వదనం మధురమ్।
[illegible] మృదుస్మిత మేత దహో
[illegible] మధురం మధురం మధురమ్ ॥ 91

[illegible] =ఈ-యుండలు [illegible] చున్న, విభోః=విభుండైన(శ్రీకృష్ణమూర్తియొక్క), [illegible] , [illegible] మధురమ్=మిక్కిలిసుందరమైనది, మధుగన్ధి-మధు=మకరంద [illegible] =పరిమళము గలదియు, మృదుస్మితమ్-మృదు=కోమలమైన, స్మితమ్=చి [illegible] , మధురమ్=సుందరమైన, (అస్యవిభోః=ఈకృష్ణమూర్తి [illegible] మిక్కిలిసుందరమైనది, ఏతత్=ఇది, [illegible] మున్న నాకృష్ణాత్మ తేజము, మధురం మధురం మధురం మధురం=మి [illegible] , అహో=ఆశ్చర్యము.

[illegible] మేనఁ దా నినుమడించుచున్ మాధురీసంపదల్ [illegible] మోమునందుఁ గోము మది మెచ్చుల్ గుల్కు మున్మాటికిం [illegible] మకరందబిందువుల మించుచున్ మందహాసంబు నీ [illegible] బల్లు అఱు మాధురిం జెలఁగు నాకస్వామిన్ విలోకించెదన్ 91

తా॥ చూడంజూడ మిక్కిలిసుందరమైనమేనును, తేనియనెత్తావి గలిగి చిఱునవ్వు గులుకుచు చూడంజూడ సొగసైనమొగమును గలిగియున్న యీ కృష్ణరూప మగు తేజస్సు ఔరా! చూడంజూడ మిక్కిలిసుందరమై యున్నది

శ్లో॥ శృఙ్గారరససర్వస్వం, శిఖిపిఞ్ఛవిభూషణమ్ ।
అఙ్గీకృతనరాకారం, మాశ్రయే భువనాశ్రయమ్ ॥ 92

టీ॥ శృఙ్గారరససర్వస్వమ్-శృఙ్గారరస=శృంగారరసముయొక్క, సర్వస్వమ్=సారాంశమైనవాఁడును, శిఖిపిఞ్ఛవిభూషణం-శిఖిపిఞ్ఛ=నెమిలిపురి, విభూషణం=అలంకారముగాఁ గలవాఁడును, అఙ్గీకృతనరాకారం-అఙ్గీకృత=కయికొనఁబడిన, నర+ఆకారమ్=మనుష్యరూపముగలవాఁడును-మనుష్యరూపమును గైకొన్నవాఁడనుట, భువన+ఆశ్రయమ్-భువన=లోకములకు, ఆశ్రయమ్=ఆధారుఁడైన శ్రీకృష్ణుని, ఆశ్రయే=సేవించుచున్నాను.

ఉ॥ చక్కనివాని ముద్దు వెదఁజల్లెడువాని దయారసంబుచే
నెక్కొనువాని మౌళితటి నించినపింఛమువాని లోకముల్
ప్రొక్కఁగ నేలువాని నతిమోహనమానుషవేషధారియై
యక్కఱలేనివాని జగదాశ్రయు నెప్పుడు నాశ్రయించెదన్. 92

తా॥ శృంగారరసంపుసారమై నెమిలిపురిని అలంకారముగా ధరించి లీలామానుషవిగ్రహము దాలిచి లోకంబుల కెల్ల నాధారభూతుండై వెలుంగుశ్రీకృష్ణమూర్తి నాశ్రయించెద.

శ్లో॥ నాద్యాపి పశ్యతి కదాచన దర్శనేన
చిత్తేన చోపనిషదా సుదృశాం సహస్రమ్ ।
స త్వం చిరం నయనయో రనయోః పదవ్యాం
స్వామి న్కయాను కృపయా మమ సన్నిధత్సే ॥ 93

టీ॥ సుదృశాం=విద్వాంసులయొక్క, సహస్రం=వేయి-విద్వాంసులసమూహమనుట, అద్యాపి=ఈదినమందైనను, కదాచన=మఱియేకాలమందైనను,(యం=ఎవ్వనిని), దర్శనేన=దృష్టిచేతను-ప్రత్యక్షముగాననుట, చిత్తేన=మనస్సుచేతను-ధ్యానమువలననుట, ఉపనిషదా=ఉపనిషత్తుచేతను-వేదాంతశాస్త్రములుగాననుట, పశ్యతిన=చూడదో, సః=అట్టివాఁడవైన, త్వం=నీవు-విద్వాంసులకేని ప్రత్యక్షముగాఁ గాని, ధ్యానమునఁ గాని, పరోక్షమగు వేదాంతశాస్త్రములముగాఁ గాని కానరానట్టివాఁడవగు నీవనుట, హేస్వామిన్=ఓస్వామీ, కయాను=ఇంతింతనరాని, కృపయా=దయచేత, మమ=నాయొక్క-విద్వాంసుఁడను గాక కేవలసామాన్యుఁడనగు నాయొక్క, అనయోః=ఈ-ప్రకృతిసంబంధులైన యనుట, నయనయోః=కన్నులయొక్క, పదవ్యాం=మార్గమునందు,

చిరం=బహుకాలమునకు, సన్నిధత్సే=సన్నిధానము సేయుచున్నావు నిన్ను 'దర్శనేన' ప్రత్యక్షముగా చూచుట యుత్తమము. 'చిత్తేన' మనస్సుచేఁ జూచుట మధ్యమపక్షము 'ఉపనిషదా' వేదాంతమూలమునఁ జూచుట అధమపక్షము ఈపక్షములందు దేనిచేతఁగాని యెక్కుడైనను మఱియెప్పుడైనను విద్వాంసులుకూడ నిన్నుం గనుఁగొన్నవారు కారు నేనో విద్వాంసుఁడనుగాను అట్టినాకు ఉత్తమపక్షమగు ప్రత్యక్షమూలమున నే కనుపట్టితివి నాభాగ్య మేమందు నని భావము విద్వాంసులకు వేదాంతమూలమున గనుపట్టనివాఁడు ననుబోఁటివానికి ప్రత్యక్షముగానే కనుపట్టుట 'కయానుకృపయా' నిరవధికకృపావిశేష మే యగు నని యాశయము

ఉ॥ కొందఱు యోగదృష్టి నొకకొందఱు వేదవిచారవాసనం
గందురు నిన్ను నెప్పుడో యొకకానొకవేళ నభిజ్ఞులైనవా
రందఱు నిట్టినీవు కరుణాంబుధి ప్రాకృతదృష్టిఁ జెందునా
ముందట నిల్చి యెన్నఁడు ప్రమోద మొనర్తువు నందనందనా. 93

తా॥ విద్వాంసులు పెక్కండ్రు నిన్నిపుడును మఱెప్పుడును కన్నారఁగాఁగాని, మనస్సుచేతఁగాని వేదాంతశాస్త్రమూలమునఁగాని కనుఁగొన్నవారుగారు అట్టినీవు ననుబోఁటివాని యీప్రాకృతపుఁగన్నులకు ఇంతింతనరానికరుణచే చిరకాలమునకు సాక్షాత్కరించితివి నాభాగ్య మేమందును?

శ్లో॥ కేయం కాన్తిః కేశవ త్వన్ముఖేన్దోః
కోఽయం వేషః కోఽపి వాచా మభూమిః।
సేయం సోఽయం స్వాదుతా మఞ్జులశ్రీః
భూయో భూయో భూయశ స్త్వాం నమామి ॥ 94

టీ॥ హేకేశవ=ఓకృష్ణా, త్వ న్ముఖేన్దోః—త్వత్=నీయొక్క, ముఖ+ఇన్దోః=ముఖచన్ద్రునియొక్క - చంద్రునివంటి మొగముయొక్క, ఇయం=ఈ- కనఁబడుచున్నట్టి, కాన్తిః=కాంతి, కా=ఏది-ఎద్దియనవచ్చుననుట, కోఽపి=ఇంతింతనరానిదియు,వాచామభూమిః=వాక్కులకు విషయముకానిదియు-వర్ణింపనలవికానిదియు, అగు, అయం=ఈ-కనఁబడుచున్న, వేషః=(శిఖిపింఛాద్యలంకృతమైయున్న) అలంకారము, కః=ఏది-ఎద్దియనవచ్చును. ఏమనవచ్చునో చెప్పుచున్నాఁడు సా=ప్రసిద్ధమైనదగు, ఇయం=ఇది-ఈముఖచంద్రకాంతియు, సః=ప్రసిద్ధమైన, అయం=ఇది-ఈవేషమును, స్వాదుతా=లావణ్యమును, మఞ్జులశ్రీః-మఞ్జుల=మనోజ్ఞమైన, శ్రీః=లక్ష్మియు-సౌందర్యలక్ష్మియు,అగును అని శేషము. నీముఖచంద్రకాంతిని లావణ్యమనియు, నీవేషమును సౌందర్యలక్ష్మి యనియును జెప్పవచ్చును, కాని కేవలముగా కాంతియనియు వేషమనియుఁ జెప్పరాదనుట,

ఇట్టివిగలవాఁడవు గనుక నే, త్వాం=నిన్ను, భూయఃభూయః=మాటిమాటికి, భూయశః=అధికముగా, నమామి=మ్రొక్కుచున్నాను నీ ముఖకాంతియును వేషమును లోకోత్తరములై అత్యంతవిలక్షణములుగా కానిపించుటచే వానిని కాంతియనియు వేషమనియుఁ జెప్పక లావణ్యమనియు సౌందర్యలక్ష్మియనియు నే చెప్పఁదగు నని యర్థము. కావున నిన్ను 'భూయశః' మఱిమఱి యధికముగా మ్రొక్కుచున్నా ననుట. 'కాపి వాచామభూమిః, సేయం సేయం' అనుపాఠమున, సా=ప్రసిద్ధమగు, ఇయం=ఈ, స్వాదుతా=లావణ్యమును, సా=ప్రసిద్ధమైన, ఇయం=ఈ, మఞ్జులశ్రీః=సౌందర్యలక్ష్మియు, కాపి=ఇంతింతనరానిదియు, వాచామభూమిః=వాక్కులకు అగమ్యమైనదియు నని యర్థము

ఉ॥ ఎక్కడిగోపరూప మది యెక్కడిముద్దుమొగంబుసోయగం
బెక్కడ నీకళావిభవ మెక్కడ నే మని యెన్నవచ్చు న
మ్మక్క యగోచరంబు భవదాకృతి పద్మభవాదిసూక్తికిన్
మ్రొక్కెద సారెసారెకు 'నమో హరయే' యని నందనందనా!94

తా॥ కృష్ణా! నీముఖచంద్రునికాంతియు, ఇట్టిదట్టిదని వాక్కులచే వర్ణింప నలవి కాని నీవేషమును అత్యంతవిలక్షణములుగా నుండుటచే వానిని ఏమని పేర్కొనవచ్చును? ఆయాకాంతిని లావణ్య మనియు, ఆయావేషమును సౌందర్యసంపత్తి యనియు నే చెప్పఁదగును ఇట్టికాంతియు వేషమును గల నిన్నుఁ గూర్చి మాటిమాటికి మిక్కిలి నమస్కరించుచున్నాఁడను

శ్లో॥ వదనేన్దువినిర్జితశ్శశీ, దశధా దేవ పదం ప్రపద్య తే ।
అధికాం శ్రియ మశ్నుతేతరాం, తవ కారుణ్యవిజృమ్భితం కియత్.

టీ॥ హే దేవ=ఓకృష్ణా! శశీ=చంద్రుఁడు, (తే=నీయొక్క, వదనేన్దు=ముఖచంద్రునిచేత, వినిర్జితః, సన్=గెలువఁబడినవాఁడై, దశధా=పదివిధములుగా-పదినఖములుగా నగుట, పదం=నీపాదయుగమును, ప్రపద్య=పొంది, అధికాం=మిక్కిలినదైన, శ్రియం=కాంతిని-శోభాసంపత్తిని, అశ్నుతేతరామ్=పొందుచున్నాఁడు. ఒక గుణవిశేషమునందు ఒకనికి ఓడిపోయినవాఁడు ఆ గెలిచినవానికి పాదాక్రాంతుఁడై వానివలన నాగుణవిశేషమును ఎక్కువగా కలిగించుకొనఁగలుగునుగదా అట్లే చంద్రుఁడు కాంతియందు నీముఖచంద్రునకు ఓడిపోయినవాఁడై గెలిచిన నీయొక్క పాదయుగమును పదినఖములరూపముగా ఆశ్రయించి యాకాంతివిశేషమును మిక్కిలి పొందినాఁడని యర్థము. కాఁబట్టి, తవ=నీయొక్క, కారుణ్యవిజృమ్భితమ్=కరుణయొక్క ఉప్పొంగుట-సమృద్ధియును, కియత్=ఎంత-ఎంతని చెప్పవచ్చుననుట పాదముల నాశ్రయించినవానికి నే అధికకాంతిని గలిగించితివిగాన నీకారుణ్యమునకు మితి లేదని భావము.

ఉ. [illegible]త్రోత్తర నెడుకరాని శశాంకుఁడు నిల్వ లేక నీ
మోవిపసందనక్ష్మములకమాలునఁ జేరి నఖాంకురాకృతిం
బూని భజంచినంతనె సమున్నతి శ్రీ లొనగూర్చి తౌర! నీ
జేనసమానరత్వము నుతింపఁగ శక్యమె నందనందనా! 95

తా. శ్రీకృష్ణా! చంద్రుఁడు నీముఖచంద్రునికాంతికి నోడి పదివిధములుగా నీపాదములను [illegible] నఖరూపమున నాశ్రయించినంతనే యధికకాంతి నొందినవాఁ డయ్యె. [illegible] మెంతయనమ్మను!

శ్లో. తత్త్వన్ముఖం కథమి వాబ్జసమానకక్షం
వాఙ్మాధురీబహుళపర్వకళాసమృద్ధమ్ ।
తత్కిం బ్రువే కి మపరం భువనైకకాన్తం
యస్యా త్వదాననసమా సుషమా సదా స్యాత్ ॥ 96

టీ. వాఙ్మా సమృద్ధమ్—వాక్+మాధురీ=వాక్కులయొక్క తీయందనమను, బహుళ=అధికమైన, పర్వ=ఉత్సవసుగల-మిక్కిలి నేత్రోత్సవము గలిగించు, కళా=[illegible]-రేఖలచేత,సమృద్ధం=నిండినదైన, తత్=ప్రసిద్ధమైన,త్వత్ ముఖమ్=నీయొక్క మోము, అబ్జ కక్షం అబ్జ=చంద్రునితోడ, సమాన=సమమైన, కక్షం=కోటిగలది-చంద్రునితోడి సామ్యమున జెప్పఁదగినది,కథమివ=ఎట్లుదా-చంద్రునిని దీనిని సామ్యమునందు ఒక[illegible] చేయరాదనుట-నీముఖము బహుళపర్వకళాసమృద్ధమైనది-అనఁగా అత్యంత నేత్రోత్సవము గలిగించుసౌందర్యరేఖలచేనిండారినది చంద్రుఁడో బహుళపర్వకళాసమృద్ధుఁడు[illegible]-అనఁగా, బహుళపర్వ=బహుళపక్షమియందలిపర్వదినము లగు అష్టమి అమావాస్యలయందు, కళా=కళలచేత,సమృద్ధం=నిండినవాఁడు, కాఁడు-అనఁగా కళలు [illegible]టు,బహుళపర్వకళాసమృద్ధమైన నీముఖమును బహుళపర్వకళాసమృద్ధుఁడు కాని చంద్రునితో సామ్యమునకుఁ దేరాదని శ్లేషమహిమచే ముఖము చంద్రుని అతిశయించినదని తెలుపఁబడినది తత్=కాఁబట్టి, చంద్రుఁడు నీమొగమునకు తక్కువయే యైనవాఁడు[illegible], కిం=ఏమి, బ్రువే=చెప్పుదును, యస్య=దేనికిఁ-త్వ సమా-త్వత్=నీయొక్క, [illegible]=మొగముతోడ, సమా=సమానమైన-నీముఖకాంతితోడ సమానమైన, సుషమా=[illegible]కాంతి, సదా=ఎప్పుడును,స్యాత్=అగునో, అట్టి,భువ కాన్తమ్-భువనం=లోకములందు, ఏక=ముఖ్యమైన, కాన్తం=మనోజ్ఞవస్తువైనది, అపరం=మఱియొకటి, కిం=, [illegible]సర్వకాలములందును జగదేకమనోహరముగా నుండువవస్తు[illegible]ట నీముఖముతో సమానముగా ఎన్నఁబడుచంద్రునికో ఎల్లప్పుడు కాంతి గలుగదు. నీముఖమువలెనే ఎప్పుడును అత్యంతకాంతి గలిగియుండు వస్తువు వేఱొకటియుఁ గానరాదు. కాన ఏమి చెప్పుదు నని యాశయము.

చ. సరసిజ మంటిమా తగదు సాటికి శారదపూర్ణిమాసుధా
కరరుచి యంటిమా సమము గా దిఁక వేఱె జగంబునన్ మనో
హర మగువస్తు వెండొకటి యారసి చూడ నొకానొకప్పుడుం
బురుడు ఘటిల్లునే భువనమోహన! నీముఖకాంత కాంతికిన్   96

తా. బహుళపర్వకళాసమృద్ధుఁడు కాని చంద్రునితో బహుళపర్వకళాసమృద్ధమైన నీముఖమును సామ్యమున నొకటిగాఁ జేయరాదు మఱి నీమొగమువలె ఎల్లప్పుడును ఉత్కృష్టకాంతి గలదై జగదేకమనోజ్ఞముగా నుండునది మఱివస్తువును గానరాదు ఏమని చెప్పుదును!

శ్లో॥ శుశ్రూషసే యది వచః శ్రుణు మామకీనం
పూర్వై రపూర్వకవిభి ర్న కటాక్షితం యత్ ।
నీరాజనక్రమధురం భవదాననేన్దోః
నిర్వ్యాజ మర్హతి చిరాయ శశిప్రదీపః ॥   97

టీ. శుశ్రూషసేయది=వినుటకు ఇచ్ఛగించితివేని, పూర్వైః=తొల్లిటివా రయిన, అపూర్వకవిభిః-అపూర్వ=సాటిలేని-అద్భుత చమత్కార ప్రబంధములు చెప్పుటచే ఎనలేనివారగు, కవిభిః=కవులచేత, యత్=ఏది, న కటాక్షితం=గమనింపఁబడలేదో-చెప్పఁబడలేదో, మామకీనం=నాసంబంధియైన, (తత్=ఆ) వచః=వాక్యమును, శృణు = వినుము-మహాకవితాచమత్కారు లగు పూర్వకవులుగూడ చెప్పనియొకమాట చెప్పెదను వినుమనుట, శశిప్రదీపః-శశి=చంద్రుఁ డనెడి, ప్రదీపః=దీపము, భవత్+ఆనన+ఇన్దోః=నీయొక్క ముఖచంద్రునియొక్క, నీరా ధురమ్-నీరాజన=నివాళియొక్క, క్రమ=విధియొక్క, ధురం = భారమును-నీముఖచంద్రునికి నివ్వాళిగా నుండవలయుటను, నిర్వ్యాజం=నిరుపాధికముగా, అర్హతి=తగుచున్నది-అట్లు ఉండుటకు అర్హమగుచున్నది లోకోత్తరసౌందర్యాదులుగలవస్తువులకుఁగలుగు దృష్టిదోషమును వానికి సజాతీయములై సౌందర్యాదులందు వానికంటె తక్కువ యగువస్తువులచే పరిహరించుట లోకసిద్ధము ఇట శ్రీకృష్ణునియొక్క ముఖచంద్రునికిఁ గలుగుదృష్టిదోషమును తత్సజాతీయమై దానికంటె తక్కువశోభ గలిగియుండు చంద్రునిచేతనే పరిహరింపఁ దగు నని యాశయము మఱియు దీపాదుల నారతి యెత్తుటచేతను దృష్టిదోషము పరిహృత మగుచున్నది గావ ఆచంద్రునే దీపముగా రూపించి కృష్ణుముఖచంద్రునికి నివాళియొనర్పఁదగు నని చెప్పఁబడియె మఱియు శశి నివాళియగుట 'ధురం అర్హతి' అనుటచే ఆవశ్యక మనియు, 'నిర్వ్యాజమ్' అనుటచే నెపము నెదురుచూడక తనంతటనే జరుగఁ దగు ననియు సూచితము లగుచున్నవి. పూర్వశ్లోకమునందు చంద్రుఁడు నఖము లనెడి నెపముచే ఆశ్రయించినాఁడు

గా కళంకము గల రూపుం ఆశ్రయింపలేదు ఇందు ఇట్టి లేపములు లేక చంద్రుఁడు తనం తనే కలరూపున నిర్వ్యాజము కాంతులయు నని 'నిర్వ్యాజ' శబ్దసారస్యము శ్రీకృష్ణాస్య ముఖచంద్రుఁడు చంద్రుని అతిశయించినవాఁ డని ఫలితార్థము

చ తొలుత టివ్యాసముఖ్యకవిశేఖరుర్యులు పల్కనిసాహసంబు నేఁ

ఒలికెద వింటివేని విను ర్ పంకజలోచన నీదుమోముతోఁ

గలుపలజేని నాటి యనఁ ర్ గాఁ దగ దారతి పళ్లెరంబులో

పల నిడి దివ్వెగా నతనిఁ ర్ బట్టి నివాళి యొనర్పఁగాఁ దగున్ 97

తా కృష్ణా! కవితాచమత్కృతియం దపూర్వు లైన తొల్లిటి వ్యాస వాల్మీకాది మహాకవులును పలుకని యొకమాట నేను సాహసించి చెప్పెద దానిని విన నిచ్ఛగించితి వేని వినుము చంద్రుని ఆరతిపళ్లెరంబున దీపముగా నుంచుకొని నీముఖచంద్రునికి నివాళి యొనర్పఁదగును

శ్లో॥ అఖణ్డనిర్వాణరసప్రవాహై, ర్విఖణ్డితాశేషరసాన్తరాణి ।

అయన్త్రితోద్వాన్తసుధార్ణవాని, జయన్తి శీతాని తవ స్మితాని॥

టీ అఖ వాహైః-అఖణ్డ = అవిచ్ఛిన్నమైన, నిర్వాణ=నిరతిశయసుఖమనెడి, రస=రసముయొక్క, ప్రవాహైః=ప్రవాహములచేత-ప్రవాహమువలె నెడతెగక యనుభవింపఁబడుచున్న నిరతిశయసుఖమును గూర్చుటచేత ననుట, విఖ రాణి-విఖణ్డిత=ముక్కలి కొట్టఁబడిన, అశేష=సమస్తమైన, రస+అన్తరాణి=ఇతరరసములు గలదియు-తక్కినరసముల నెల్ల నడంచి నిర్వాణరసమునే యనుభవింపఁ జేయుచున్నవి యనుట, అయ వాని-అయన్త్రిత=అడ్డగింపఁబడనిదై-విచ్చలవిడిగా ననుట, ఉద్వాన్త=క్రక్కఁబడుచున్న-వెలిపుచ్చఁబడుచున్న, సుధార్ణవాని=అమృతసముద్రము గలవియు-నిరవధిక మైనయమృతమును విచ్చలవిడిగా నొలుకుచున్నవి యనుట - అమృతమువలె నత్యంతభోగ్యము లైనవి యని భావము, శీతాని=చల్లనివియు-చూచుటకు సుఖప్రద మైనవియు, అగు, తవ=నీయొక్క, స్మితాని=చిఱునగవులు, జయంతి = సర్వోత్కృష్టము లై ప్రకాశించుచున్నవి నిర్వాణరసముయొక్క ప్రవాహములచె నితరరసములను ముంచి వైచినవి గాన విఖండితాశేషరసాంతరము లైనవి, సుధార్ణవములను నిగుడ్చుటచే శీతము లైనవి. మఱియు కేవల 'నిర్వాణరస'మునుగాక నిర్వాణరసప్రవాహములనును, కేవల 'సుధ'నుగాక సుధార్ణవమును,అఖండముగాను అయంత్రితముగాను వెలిపుచ్చునట్టివిగావుననే 'జయన్తి' సర్వోత్కృష్టము లైన వని యాశయము

మ. కలితానందమహానుభావమున వేశడ్కం జెంది యంతంతకుం

వెలియం బొంగుసుధాతరంగితపయోరాశిన్ లీలఁ గన్పించుచున్

దళితాశేషరసాంతరంబు లగులేఁనవ్వుల్ మిటారింప గో
కులకాంతాజనభోగభాగ్యమహిమాంకూరంబు సె ల్వొందెడిన్

తా॥ నిరతిశయసుఖరసప్రవాహములను ఎడతెగక కూర్చుచు నితరరసముల న
డంచి, విచ్చలవిడిగా నింతింతని కొలఁదియిడరాని యమృతము లొలుకుచుఁ జల్లనై
యుల్లసిల్లు నీ చిఱునగవులు పెంపు సొంపారుచున్నవి.

శ్లో॥ కామం సన్తు సహస్రశః కతిపయే సారస్యధౌరేయకాః
కామం వా కమనీయతాపరిమళస్వారాజ్యబద్ధవ్రతాః।
నైవైతైర్వివదామహే నచ వయం దేవ ప్రియం బ్రూమహే
యత్సత్యం రమణీయతాపరిణతి స్త్వయ్యేవ పారంగతా॥ 99

టీ॥ సారస్యధౌరేయకాః-సారస్య=రసజ్ఞతను-ధౌరేయకాః=వహించినవారు -
రసికశిరోమణులనుట, సహస్రశః=వేలకొలఁదిని, కతిపయే=కొందఱుగాని, కామంసం
తు=ఉండిన ఉండనీ కమనీ వ్రతాః వా-కమనీయతా=సౌందర్యముయొక్క, పరిమ
ళ=ఆధిక్యమనియెడి, లేక 'పరిణతి' అనుపాఠమున పరిపాక మనియెడి, స్వారాజ్య=స్వ
ర్గరాజ్యమందు-నిరతిశయమైన పదవియం దనుట, బద్ధ=కూర్పఁబడిన-దృఢముగా కైకొ
నఁబడిన, వ్రతాః=నియమము గలవారు-ఇట సౌందర్యపరిపాకమును స్వర్గరాజ్య మనుట
చే నిరతిశయపదవీవైభవము గాను, అందు 'బద్ధవ్రతాః' అనుటచే నియతముగా దానిని
వహించి యుండుటను దెలియునది గాన నిరతిశయసౌందర్యపరిపాకవైభవమును నియత
ముగాఁ దాల్చి యున్నట్టివా రనుట-మిక్కిలి సౌందర్యవంతు లనుట, సహస్రశః కతిప
యేవా=వేలకొలఁదిని గాని కొందఱు గాని, కామం సంతువా=ఉండినను ఉండనీ, హే
దేవ=ఓకృష్ణా, వయం=మేము, ఏతైః=వీరితో, నవివదామహే=వివాదమును జేయము,
ప్రియం=ప్రియమును, నచబ్రూమహే=చెప్పను జెప్పము యత్సత్యం=సత్యముగా, రమ
ణీయతా పరిణతిః-రమణీయతా=మనోజ్ఞత్వముయొక్క, పరిణతిః=పరిపాకము, త్వయి
ఏవ=నీయందే, పారంగతా=పారమును పొందినది-పరిపూర్ణమైనది సౌందర్యాదుల నిర్ణ
యించుటయందు నాకంటె మిక్కిలి రసజ్ఞులైనవారు పెక్కండ్రో కొందఱో ఉండి
న నుండనీ నీవలె మిక్కిలి సౌందర్యము గలవారును పెక్కండ్రో కొందఱో ఉండిన
నుండనీ, నాకొక్కటి సత్యమని తోఁచినది అది యేదన-సర్వోత్కృష్టమైనసౌందర్యా
తిశయము నీయందే యున్నది గాని యితరు లెవ్వరియందును లేదు దీనినిగుఱించి ఆరస
జ్ఞులు ఒప్పకుండినను వారితో నాకు వివాదమాడ నక్కఱ లేదు ఆసుందరులకు కోపము
వచ్చినను వారికి ప్రియము పలుక నక్కఱ లేదు ఇది మిక్కిలి సత్యమైనది గనుక ఎవ
రిని లక్ష్యపెట్టక సాహసించి చెప్పెదు మని యాశయము

ఉ. లోకములోపలన్ రసికలోక మనేకము గల్గుఁ గాక యు
ద్రేకమనోహరావయవశోభితు లుందురు గాక వారితో
నే కలహింపనేల మొగమిచ్చక మేటికి సత్య మాడెదన్
నీ కమనీయతామహిమ నీక తగున్ మఱి కాన మెయ్యెడన్ 99

తా. మిక్కిలి రసజ్ఞులైనవారు గాని మిక్కిలి సుందరులైనవారు గాని పెక్కండ్రు లోకములో యుండిన నుండుదురు గాక పరిపక్వమైన సౌందర్యము నీకు ఒకనికే కలదనుట సత్యము. దీనిని గుఱించి యారసికులతో వివాద మాడ నక్కఱ లేదు ఆ సుందరులకుఁ గోపము రాకుండునట్లు ఇచ్చకము లాడవలసినదియు లేదు.

శ్లో॥ మన్దారమూలే మదనాభిరామం, బిమ్బాధరాపూరిత వేణునాదమ్ ।
గోగోపగోపీజనమధ్యసంస్థం, గోపం భజే గోకులపూర్ణచన్ద్రమ్ ॥

టీ. మన్దారమూలే-మన్దార=కల్పవృక్షముయొక్క, మూలే = మొదటియందు, మదన+అభిరామం=మన్మథునివలె సుందరుఁడైనవాఁడును, బింబాధరాపూరితవేణునాదం-బింబ+అధర=దొండపండువంటి పెదవిచేత, ఆపూరిత=లెస్సగా పూరింపఁబడిన, వేణునాదం=వేణుధ్వని గలవాఁడును, గోగోపగోపీజనమధ్యసంస్థమ్-గో=గోవులయొక్కయు, గోప = గొల్లవారలయొక్కయు, గోపీ=గొల్లస్త్రీలయొక్కయు, మధ్య=నడుమ, సంస్థమ్= కూర్చున్నవాఁడును, గోకులపూర్ణచన్ద్రమ్-గోకుల=వ్రేపల్లెకు, పూర్ణచన్ద్రమ్=నిండుచంద్రుఁడైనవాఁడు పూర్ణచంద్రునివలె వ్రేపల్లెలోనివారి కెల్ల ఆహ్లాదము కలుగఁజేయువాఁడును, అగు, గోపం = గొల్లవానిని-మాయాగోపాలుఁడగు శ్రీకృష్ణుని, భజే=భజించుచున్నాను. ఆపూరితవేణునాదుఁడును గోపుఁడు నగుటచే గోవులును, ఆపూరితవేణునాదుఁడును గోకులపూర్ణచంద్రుఁడును గోపుఁడు నగుటచే గోపాలకులును, మదనాభిరాముఁడును, ఆపూరితవేణునాదుఁడును, గోకులపూర్ణచంద్రుఁడును, గోపుఁడు నగుటచే గోపికలును, బరివేష్టించి రనియు, కావుననే గోగోపగోపీజనమధ్యసంస్థుఁడైనాఁడనియును తెలియునది సంస్థితుఁడై మందారమూలము నాశ్రయించినాఁడని యూహ్యము

ఉ. గోపిక లోపికల్ నడలి కొల్వఁగ గోవులు గోవు లాడఁగాఁ
గ్రేఁపులు మేపు లాని పరికింపఁగఁ గెంజిగురాకుమోవిపై
మోపినవేణు వగ్గలము మ్రోయఁగఁ గల్పవనిన్ వసించు నా
గోపకుమారమన్మథుని గోకులవార్ధిశశిన్ భజించెదన్. 100

తా. కల్పవృక్షమూలమున గోవులయు గోపాలకులయు గోపికలయు నడుమ నుండి కెమ్మోవిచే పిల్లఁగ్రోవిని మ్రోయించుచు మన్మథునివలెఁ జక్కనివాఁడై వ్రేపల్లెకు పూర్ణచంద్రునివలె ఆహ్లాదమును గలిగించుమాయాగోపాలుని శ్రీకృష్ణుని భజియించెదను

శ్లో॥ గళద్వ్రీడా లోలా మదనవనితా గోపవనితా
మధుస్ఫీతం గీతం కిమపి మధురా చాపలధురా ।
సముజ్జృమ్భా గుమ్ఫా మధురిమకిరాం మాదృశగిరాం
త్వయి స్థానే జాతే దధతి చపలం జన్మ చ ఫలమ్ ॥ 101

టీ॥ త్వయి=నీవు అనెడి, స్థానే = స్థానము-విషయ మనుట, జాతేసతి=కలిగియుండఁగా=నీవు విషయమై యుండఁగా ననుట-నిన్ను గుఱించుటచేత నని భావము, గళత్ వ్రీడాః-గళత్ = (కామవశముచే) జాఱుచున్న, వ్రీడాః = లజ్జగలవారును, కావుననే, లోలాః=(నీయందు) ఆసక్తిగలవారును అయిన, గోపవనితాః=గోపస్త్రీలు, మదన వనితాః=మన్మథునియిల్లాండ్రు-అనఁగా రతీదేవితో సాటియైనవారు, జాతాః=అయిరి-అని శేషము-నిన్ను గుఱించి వలపుగొనుటచే కేవలము గొల్లపడఁతులు కూడ రతీదేవివంటివా రైరని యర్థము గీతం=గానము-నిన్ను సంబంధించి వేణుగానము, కిమపి=ఇట్టట్టు అనరానియట్లు, మధుస్ఫీతం-మధు=తేనియచేత, స్ఫీతం = మిక్కిలియైనది. (జాతం=అయినది,) చాపలధురా-చాపల = (నిన్ను సంబంధించిన) చపలత్వముయొక్క ధురా=భారము-అతిశయమనుట, కిమపి=చెప్పవలవిగానట్లు, మధురా = మనోహరమైనది (జాతా = అయినది), మాదృశగిరాం-మాదృశ = (కేవలురమైన) మనుబోఁటుల యొక్క, గిరాం=(నిన్నుగుఱించిన) వాక్యములయొక్క, గుమ్ఫాః=కూర్పులు, మధురిమకిరాం-మధురిమ=తీయఁదనమును, కిరాం=చల్లునట్టి వాల్మీకాదికవులవాక్యములయొక్క, సముజ్జృమ్భాః=విజృంభణముగలది-అట్టి అతిశయముగలవి యనుట, (జాతాః=అయినవి) -నీరసములైన మనుబోఁటివారి పలుకులుగూడ నీవిషయమునఁ బ్రవర్తింపఁగా అత్యంత మధురములై విజృంభించిన వనుట, చపలమ్=అస్థిరమైన, జన్మచ=జన్మమును, ఫలమ్=ఫలమును, దధతి=వహించుచున్నది-చరితార్థమైనది వ్యర్థమైన యీ నాజన్మము కూడ నీవిషయమునఁ బ్రవర్తింపఁగా కృతార్థ మగుచున్నది 'వనితా' శబ్దమునకు 'గోప' యనియు, 'ధురా' శబ్దమునకు 'చాపల' యనియు, 'గిరాం' శబ్దమునకు 'మాదృశ' అనియు, 'జన్మ' శబ్దమునకు, 'చపలం' అనియుఁ గూర్చుటవలనను, 'గీత' శబ్దమునకు విశేషణము లేక సామాన్యముగాఁ జెప్పుటవలనను, వీని కన్నిటికిని తక్కువపాటు చెప్పఁబడినది ఇట్టివి కూడ నీవిషయమునఁ బ్రవర్తింపఁగా మిక్కిలి యెక్కువ లైన వని యర్థము

ఉ॥ నాన వొఱంగి తత్తఱమునన్ మఱు లెత్తినగోపకామినుల్
దేనియ గుల్కుపాటలును దివ్యునిమాటలు నీకతంబునం
బూని ఫలంబుఁ జెందు క్రియ మోదముతోడను సన్నుతింపఁగా
నానుడువుల్ ఫలించె జనకనంబుఁ గృతార్థతఁ జెందె నెంతయున్.

తా కేవల సర్వదైన స్త్రీలు గృహవిడిచి యందు ఆసక్తురాం డ్రగుటచే రతీ దేవితో సాటియైన కోమలమైన వేణుగీతము వ్రూయుటచే తేనియ లొలికినది పనమా లినమైన చపలత్వము మిక్కిలి యందుం జూపట్టి అత్యంతమనోహరత్వము నొందినది. నీటు తో పసు కోయుల మాటలాదికలును చెప్ప గుతించుటచే తీయదనము పెంపు పొందినది నిరర్థకమైన నాజన్మము చెప్ప స్మరించుటచే మిక్కిలి కృతార్థమైనది.

శ్లో॥ భువనం భవనం విలాసినీ శ్రీ, స్తనయ స్తామరసాసనః స్మరశ్చ।
పరిచారకపరమ్పరా సురేన్ద్రాః, స్తదపి త్వచ్చరితం విభో విచిత్రమ్॥

టీ హేవిభో=ఓ ప్రభూ-కృష్ణా, భువనమ్=లోకము, భవనమ్=(నీకు)గృహము, శ్రీః=లక్ష్మీదేవి, విలాసినీ=భార్య, తామరసాసనః=బ్రహ్మయును, తనయః=కొడుకు, స్మరశ్చ=మన్మథుడును-కొడుకు, సురేన్ద్రాః=దేవతల కధిపతులైన ఇంద్రాదులు, పరిచారపరమ్పరా=పరిచారకులయొక్క సమూహము, తదపి=అట్లయినను, త్వత్ చరితం= నీయొక్క నడవడి, విచిత్రమ్=మిక్కిలి యాశ్చర్యము-ఇట్లు లోకోత్కృష్టమైన గృహ దారపుత్రభృత్యాదిసంపత్తి గలిగియు వ్రేపల్లెయందు జారచోరకృత్యము లాచరించు నీనడవడి అత్యాశ్చర్యముగా నున్నదని భావము

మ. లలనారత్నము శ్రీసతీమణి జగిమొకల్లం గేళికానాథ మా
జలజాతాసనశంబరారులు సుతుల్ శక్రాదిదిక్పాలవ
ర్యులు భృత్యుల్ విచరింప సమహిమ లోకసామ యిట్టిదై యుండ గో
కులవాటంబున జారచోరకృతి గోపికల్ సవ్వం గాంచుటెంతు రేని 102

తా శ్రీకృష్ణా! నీకు జగము వాసగృహము, సౌద్యంపు టిల్లాలు లక్ష్మి, బ్రహ్మయును మన్మథుడును కొడుకులు, ఇంద్రాదులు పరిచారకులు ఇట్టి సంపత్తి గల ప్రభుండవు అయ్యు నీజారచోరలీలలు చూడ మిక్కిలి యాశ్చర్యముగా నున్నవి

శ్లో॥ దేవ స్త్రిలోకీసౌభాగ్య, కస్తూరీతిలకాఙ్కురః।
జీయా ద్వ్రజాఙ్గనానఙ్గ, కేళీలలితవిభ్రమః॥ 103

టీ త్రిలోకీ శుర - త్రైలోకి = మూడులోకములయొక్క, స్త్రీలింగసారస్యము చేత ముల్లోకములనెడి స్త్రీయొక్క, సౌభాగ్య=మాంగల్యమునకు, లేక-మాంగల్యప్రయుక్తమైన-లేక-సౌందర్యమునకు, కస్తూరీతిలక=కస్తురిబొట్టుయొక్క, అఙ్కురః=మొలకయైనవాడును-ఒక స్త్రీకి కస్తురిబొట్టు ఎట్లు మాంగల్యసూచకమును సౌందర్యప్రయోజకమును అగునో, అట్లె ముల్లోకములకును మాంగల్యసూచకుడును సౌందర్యప్రయోజకుడును అగువాడని యర్థము, వ్రజా విభ్రమః-వ్రజా అఙ్గనా=గోపస్త్రీలయొక్క, అనఙ్గకేళి=మన్మథక్రీడలయందు, లలిత=సరసములైన,విభ్రమః=విలాసము గలవాడును, అగు, దేవః=శ్రీకృష్ణమూర్తి, జీయాత్ = సర్వోత్కృష్టుడై వర్తించుగాక-త్రిలోకి

సౌభాగ్యకస్తూరీతిలక మైనట్టి సౌందర్యవిభ్రమము గలదేవుఁడు కేవల గోపస్త్రీలతోడి రతిక్రీడలకు ననువైన విభ్రమములు గలిగినాఁడనుట సౌలభ్యాతిశయము నల్లనివాఁ డగుటచే 'కస్తూరీతిలక' మనియు, వ్రజాంగనలతోడి యనంగకేళికలను జరుపునాఁటి బాలుఁ డగుటచే 'తిలకాంకురుఁ' డనియు రూపణములు తెల్పియున్నవి

మ. కులుకుంజెక్కులఁ బిక్కటిల్లు పులకాంకూరంబు తోరంబుగాఁ
దళుకుంగస్తురిబొట్టు నెన్నొసలిపైఁ గై త్రైలోక్యభాగ్యాస్పదం
జెలఁగన్ గోపనితంబినీరతికళాశృంగారభావప్రసన్నతుల్
దొలఁకం గన్నులపండు వైనవిభుఁ గాంక్షింతున్ భాగ్యసంసిద్ధికిన్ 104

తా. స్త్రీకి చిన్నికస్తురిబొట్టుంబోలె ముల్లోకంబులకును పెను నల్లని చిన్నియా కారము మాంగల్యమును సౌందర్యమును కూర్పఁగా గొల్లచెలువలతోడిరతిక్రీడలకుఁ దగినవిలాసములు నెఱపుచున్నదేవుఁడు సర్వోత్కృష్టుఁడై వర్తించుఁగాక

శ్లో॥ ప్రేమదం చ మే కామదం చ మే, వేదనం చ మే వైభవం చ మే ।
జీవనం చ మే జీవితం చ మే, దైవతం చ మే దేవ నాపరమ్ ॥ 104

టీ. హేదేవ=ఓకృష్ణా, మే=నాకు, ప్రేమదంచ=ప్రేమము నిచ్చునదియును, మే=నాకు, కామదంచ=కోరికల నిచ్చునదియు, మే=నాకు, వేదనంచ=జ్ఞానమైనది యును, మే చ=నాకు, వైభవంచ=ఐశ్వర్యమైనదియు, మే=నాకు, జీవనంచ=ప్రాణమైనది యు, మే=నాకు, జీవితంచ=బ్రతుకైనదియు-నాప్రాణమునకు ధారకమైనదియు, మే= నాకు, దైవతంచ=దైవమైనదియును, అపరమ్=(నీవుతప్ప)వేఱొకటి, న=లేదు ప్రేమదమునకంటె కామదము ఎక్కువయనియు, దానికంటెను వేదన మతిశయించినదనియు నిట్లే లెక్కించినవానియందును ఉత్తరోత్తరాతిశయము తెలియునది మఱియు 'ప్రేమద' మనుట మాతాపితృత్వమును, 'కామద' మనుటచే సుఖప్రదత్వమును, 'వేదన' మనుటచే జ్ఞానప్రదమగు నాచార్యత్వమును 'వైభవ' మనుటచే సంపత్ప్రదమగు ప్రభుత్వమును, 'జీవనజీవిత' శబ్దములచే ధారకత్వమును సూచితములు ఇవన్నియు దైవతశబ్దమందు సంకలితములు గావునను అంతకన్న నతిశయించినది లేదు గావునను దానినే కాష్ఠగా కవి యిచట నునిచినాఁ డని తెలియునది - నాకు సర్వమును అనఁగా ధారకపోషక భోక్తలు ముగ్గురును నీవే యని భావము

ఉ. కోరిక లిచ్చినన్ నెనరుకై గూర్చిన జీవనజీవితమ్ములే
దారి నొనర్చినన్ దెలివిఁ దీర్చినఁ దల్లియుఁ దండ్రియుం బలెన్
నేరము లోర్చినం దరుగ నేర్పుగఁ దీర్చినఁ గల్మిఁ జేర్చినన్
భారము నీవె కాని మఱి పంకజనాభ! యెఱుంగ నన్యులన్ 104

తా ప్రేమఁ జూపుటకును, కోరిక లిచ్చుటకును, తెలివి గలిగించుటకును, సంప ద లొసంగుటకును, ప్రాణములు నిలఁబెట్టుటకును, జీవితయాత్ర జరపుటకును, దైవ మని మ్రొక్కి శరణుఁజొచ్చుటకును, శ్రీకృష్ణా! నీవు తప్ప నాకు మఱెవ్వరు లేరు

శ్లో॥ మాధుర్యేణ విజృమ్భన్తాం, వాచో న స్తవ వైభవే।
చాపల్యేన వివర్ధన్తాం, చిన్తా న స్తవ శైశవే॥ 105

టీ నః=మాయొక్క, వాచః=వాక్యములు, తవ=నీయొక్క, వైభవే=(గోవర్ధనో ద్ధరణాది లీలలయొక్క) అతిశయమునందు, అట్టివైభవమును వర్ణించుటయం దనుట, మాధుర్యేణ=తీయఁదనముచే, విజృమ్భన్తామ్=మిక్కిలి అతిశయించునుగాక- మిక్కిలి తియ్యారుచుండునుగాక యనుట నః=మాయొక్క, చిన్తాః=చింతారూపములైన మనో వ్యాపారములు, తవ=నీయొక్క, శైశవే=బాల్యమందు, చాపల్యేన=అత్యంతాసక్తిచేత, వివర్ధన్తామ్=మిక్కిలి వర్ధిల్లునుగాక-పయింబడి ఆసక్తము లగుచుండునుగాక యనుట, వాక్కు తియ్యారుపలుకుల నీ లీలావైభవములను వర్ణింపనట్లును, మనస్సును మిక్కిలి యాసక్తితో నీబాల్యమును చింతించుచుండునట్లును అనుగ్రహింపుమా యని భావము

ఉ ఏను భవత్కథామణుల కెన్నెడుపట్ల మదీయసూక్తిసం
తానము మాధురీగుణవితానముఁ జెంది పొసంగుఁగాత నా
మానసవృత్తి నిదునుకుమారకిశోరవయోవిహారము
ల్మాని నుతించుపట్ల సతిలోలతఁ గాంచి మెలంగుఁ గావుతన్.

తా నీయొక్క గోవర్ధనోద్ధరణాదిలీలల పెంపుసొంపును వర్ణించునపుడు నావా క్కులు మఱిమఱి తియ్యారుచుండునుగాత నీబాల్యమును చింతించునపుడు నామనస్సునకు తియింబడి ఆసక్తి గలుగుచుండును గాక.

శ్లో॥ యాని త్వచ్చరితామృతాని రసనాలేహ్యాని ధన్యాత్మనాం
యే వా శైశవచాపలవ్యతికరా రాధావరాధోన్ముఖాః।
యా వా భావితవేణుగీతగతయో లీలాముఖామ్భోరుహే
ధారావాహితయా వహన్తు హృదయే తాన్యేవ తాన్యేవ మే॥

టీ ధన్యఆత్మనాం=కృతార్థములైనమనస్సులు గలవారియొక్క,రసనాలేహ్యాని- రసనా=జిహ్వలకు, లేహ్యాని=నాకఁదగిన భోగ్యములైన, త్వత్ తాని-త్వత్=నీయొ క్క,చరిత అమృతాని=చరిత్రమనెడి అమృతములు, యాని=ఏవియో-చరిత్రములను అమృ తముగా రూపించుటచే నవి ధన్యాత్ముల రసనలకు లేహ్యము లైనవిగా వర్ణించినాఁ డు, మఱియు ధన్యాత్ము లనుటచే రసజ్ఞులైన సహృదయు లనియు వారిరసనలకు లే హ్యము లనుటచే నట్టివారినోటఁ గీర్తింపఁగా నమృతమువలె నత్యంతభోగ్యము లైన వని

యును గ్రాహ్యము, రాధా . న్ముఖాః-రాధా=రాధవలని, అపరాధ=తప్పునందు-రాధ యొడలతప్పుగానడచుకొనుటయందనుట, ఉన్ముఖాః=అభిముఖములైనవి, అగు, శైశవ వ్యతికరాః-శైశవ=బాల్యమునందలి, చాపల=చాపలత్వముయొక్క, వ్యతికరాః=సందర్భములు-కార్యములు-లేక-శైశవ=బాల్యముయొక్కయు, చాపల=చపలత్వముయొక్కయు, వ్యతికరాః=మేళనములు,ఆరెంటియొక్క మేళనముచేఁ గలిగినకార్యములు, యేవా=ఏవియో-బాల్యమునం దన్యకాంతలయందు చాపల్యముమాపుటచే రాధకు నపరాధము సేయు లీల లేవియో యనుట, లీలా రుహే-లీలా=విలాసముతోఁ గూడిన, ముఖ అమ్బురుహే=తామరవంటి మొగమునందు, [illegible] గలయః-భావిలి=కూడుకొన్న, వేణు=పిల్లఁగ్రోవియొక్క, గీత=గానముయొక్క గలయః=స్వరభేదములు, యూవా=ఏవియో, తాతానిఏవ=అవియే, తాని ఏవ= అవియే, మే=నాయొక్క,హృదయే=హృదయమునందు ధారావాహికయా=ధారగా ప్రవహించుభావముతోడ-ఎడతెగక, వహాన్తు=ప్రవహించును గాక-ప్రవాహంబయి నిగుడుచుండునుగాక యనుట, ఇనట చరితామృతములు, కేవలరసికులకుఁగాక ధన్యాత్ములకు [illegible] సేవ్యములనుటచేసెను, వ్యతికరము [illegible] కేవలచాపలముచేతఁగాక శైశవచాపల మనుటం బ్రయుక్తముగ ననుట చేసెను, వేణుగీతగతులు కేవలమైనవిగాక లీలా [illegible] ముఖాంబురుహమందలివి అనుటచేతను అత్యంతమనోజ్ఞత్వము ధ్వనితము

ను [illegible] న్యల [illegible] మృతిము [illegible] లేప [illegible] మేబాల్యచా
పలము [illegible] నదిన్ [illegible] నాయించుమ [illegible] యించిముల్
[illegible] లయు [illegible] పేమాలు నాటవ్యాచ
[illegible] నామా [illegible] దను [illegible] రా [illegible] బుగా నిల్వఁగన 106

తా [illegible] నాలుకలకు సేవ్యములైనట్టి చరితామృతములును బాల్యచాపలములచే రాధకుఁ గలుగు పుణ్యములు [illegible] చెయ్యులును, తామరవంటినీసన్ముఖమునం దుండి వెడలువేణుగానస్వరవిశేషములునే నాహృదయమందు ఎడతెగక విలసిల్లుచుండును గాక

శ్లో॥ భక్తి స్త్వయి స్థిరతరా భగవన్ యది స్యా
ద్దైవేన నః ఫలతి దివ్యకిశోరవేషే ।
ముక్తిః స్వయం ముకుళితాఞ్జలి సేవతేఽస్మాన్
ధర్మార్థకామగతయః సమయప్రతీక్షాః ॥ 107

శ్రీ భగవన్=షడ్గుణైశ్వర్యసంపన్నుఁడవైన యో కృష్ణ! దైవేన=దైవముచేత-అదృష్టవిశేషముచేత, నః=మాకు, ఫలతి వేషే-ఫలతి=ఫలించిన, దివ్య=అసాధారణమైన, కిశోరవేషే=బాలవేషముగలవాఁడవైన [illegible] భగవంతుండవు, కావున మాకు

అగోచరుఁడవు, అయినను మాయుపశ్రుష్టమువలన సౌలభ్యముచే బాలగోపాలవేషమున గో
చరుఁడ వైనవాఁడ వని భావము, ఇట్టివాఁడవైన, త్వయి=నీయందు, భక్తిః=భక్తి, స్థిరత
రా=మిక్కిలి స్థిరమైనది, యదిస్యాత్=అగునేని, ముక్తిః=మోక్షము, స్వయం=తానై,
ముకుళిత అంజలి యై భాతదా=మోడ్చిన చేమోడ్పు గలుగునట్లుగా, అస్మాన్=మమ్ము-ఇట్టి
నీయందు భక్తిసేయు మమ్ము, సేవతే=కొలుచుచున్నది-ముక్తిని ఇతరులెల్ల తామై భయ
భక్తులతోఁ గొలువరు-అట్టిముక్తి నీయెడ భక్తిసేయుమనుబోంట్లను తానై చేతులుమో
డ్చుకొని కొలుచుచుండు నటు-ముక్తి అత్యంతసులభముగా లభించుటయనే మాట సిద్ధించు
చున్నదనిభావము. ఇఁక చక్కని మూఁడుపురుషార్థములన్నియు ఎట్లనఁగాఁ జెప్పుచున్నాఁడు
ధర్మ అర్థ కామ సమయాః=ధర్మము, అర్థము, కామము అనువర్గములు, సమయప్రతీక్షాః-
నమయః=మాయుపాసకులము, ప్రతీక్షా = ఎదురుచూచునవి-మేము కోరినంతనే అడ్డులేక
తమంతట సిద్ధించునవి అగుట-నీయందు భక్తి దృఢముగా నుండినయెడల చతుర్విధపురుషా
ర్థములును మా అధీనములే అని భావము

ఉ॥ గోపకుమారవేషమునఁ గ్రుమ్మరు నీయెడ భక్తి దైవసం
ప్రాపితమై మనకే దృఢతరంబుగ నిల్చిన ముక్తికన్య నా
దాపునఁ జేతులు మోడ్చి సతతంబును గొల్వఁగ వేళఁ జూచు మ
మ్మెప్పుడుఁ బెల్చి నీవ్వఁగలుప సేచిన ధర్మము నర్థకామముల్ 107

తా॥ పరమాత్ముండ వగు కృష్ణా! మా భాగ్యవిశేషమున గోపాలబాలవేషమున నవత
రించిన నీయందు స్థిరంబగు భక్తి మాకుఁగలిగెనేని ముక్తి చేతులుమోడ్చుకొని తానై వచ్చి మ
మ్ముఁ గొలుచుచుండును. ఇఁకఁ జక్కని పురుషార్థములో మే మెప్పుడు గోరిన నప్పుడే సిద్ధిం
చుటకై యెదురు చూచుచుండును

శ్లో॥ జయ జయ జయ దేవ దేవదేవ, త్రిభువనమఙ్గళదివ్యనామధేయ।
జయ జయ జయ బాలకృష్ణదేవ, శ్రవణమనోనయనామృతావతార॥

టీ॥ దేవ=దేవా, దేవదేవ-దేవ=దేవతలకు, దేవ=దేవుఁడైనవాఁడా, త్రిభు ధే
య-త్రిభువన=ముల్లోకములకును, మఙ్గళ=శుభప్రదమైనదియు, దివ్య=అనితరసాధారణ
మైనదియు, అగు, నామధేయ=నామములు గలవాఁడా, జయజయజయ=సర్వోత్కర్ష
ముతో వర్తింపుము, శ్రవణ తార-శ్రవణ=చెవులకును, మనః=మనస్సునకును, నయన
=కన్నులకును, అమృత=అమృతమైన-అమృతమువలె అత్యంతభోగ్యమైన, అవతార=అ
వతారము గలవాఁడా-వేణుగానముచే చెవులకును, 'చింతాన స్తవ శైశవే' అన్నట్లు శైశ
వచాపలములచేత మనస్సునకును, శిఖిపింఛాద్యలంకృతమైన వేషముచేత కన్నులకును, అ
త్యంతభోగ్యుఁడైనవాఁడని తెలియునది బాలకృష్ణదేవ=బాలకృష్ణాకారమునఁబొడమిన
దేవా! జయ జయ జయ=సర్వోత్కర్షముతో వర్తింపుము.

చ. జయజయ దేవ కృష్ణ రిపుసైన్యమహాద్రితిభేదకృద్ఘనం
జయజయ కారణా భువనసన్నుతశోభననామధేయ సం
జయజయ బోధనాధన వచఃశ్రుతిసేవ్యమనోమనోహరా
జయజయ విశ్వజన్మలయశాసన గాఢతమోనిరాసనా ! 108

తా. సుశ్లోకంబులకును మంగళకరములైన దివ్యనామములుగలిగి, జీవులకు దేవుండవై, చెవులకును మనంబునకును నయనములకు అమృతములై నత్యంతభాగ్యముగా నవతరించిన బాలకృష్ణస్వామీ! సర్వోత్కృష్టుండవై వర్తింపుమా

శ్లో॥ తుభ్యం నిర్భరహర్షవర్షవివశావేశస్ఫుటావిర్భవ
ద్భూయశ్చాపలభూషితేషు సుకృతాం భావేషు నిర్భాసతే ।
శ్రీమద్గోకులమణ్డనాయ మహతే వాచాం విదూరాయ తే
మాధుర్యైకరసార్ణవాయ మహసే కస్మైచిదస్మై నమః ॥ 109

టీ. నిర్భర ... భూషితేషు- నిర్భర=అత్యంతమైన, హర్ష=సంతోషముయొక్క, వర్ష=వర్షముచేత, వివశ=పరవశమైన, ఆవేశ=రసావేశముచేత, స్ఫుట=స్పష్టముగా, ఆవిర్భవత్=పుట్టుచున్న, భూయః=అధికమైన, చాపల=పేరాసచేత, భూషితేషు=అలంకరింపఁబడినవైన, సుకృతాం=ధన్యులయొక్క, భావేషు=హృదయములందు-ధ్యానమునందు నిన్నుఁగాంచి యింతింతనరాని హర్షముచేత వివశులై యాహర్షావేశముచేత స్పష్టముగా నీయందుఁ గల హృదయచాపల్యమును ప్రకటించుచున్న ధన్యాత్ములమనోగతులయందనుట, నిర్భాసతే=మిక్కిలి ప్రకాశించుచున్నదియును - వారిభావములయందలి అత్యంతచాపల్యముచేత భూషితములైనవి గాన అందు అత్యంతము ప్రకాశించుచున్నవి యనుట, పరవశులై యానందరసావేశము నొందినవారగుటచేతనే హృదయచాపల్యమును మిక్కిలి ప్రకటించినవారైరనుట, శ్రీమ ... నాయ-శ్రీమత్=సంపద్యుక్తమైన, గోకుల=వ్రేపల్లెకు, మణ్డనాయ=అలంకారమైనదియును, మహతే = గొప్పదియు, వాచాం=వాక్కులకు, విదూరాయ తే=దూరమగుచుండునదియు, మాధు ... వాయ. మాధుర్య=చక్కఁదనముచేత, ఏక=ముఖ్యమైన, రస=రసముయొక్క అర్ణవాయ=సముద్రమైనదియు-కేవలము నిరవధికమాధుర్యమయమైనదియునగు, కస్మైచిత్=ఇట్టిదట్టిదని చెప్పనలవిగానిదియు, అస్మై=ఈ-కనఁబడుచున్నదియు నగు, మహసే=తేజోరూపమైన, తుభ్యం=నీకు, నమః=నమస్కారము

శా. ఆనందంబున బాహ్యముల్ మఱచి యాత్మారామలీలారతిన్
ధ్యానుల్ గొల్వఁగ ముంగలన్ నిలిచి వాక్చాగోచరంబై యశో

దానందాంగిణరత్నమై మధురిమాకథారార్ణవంబైనయే
దే నత్యుజ్జ్వల మట్టితేజమున కెంకతే మక్కువన్ మ్రొక్కెదన్.

తా॥ ధ్యానమునం దానందపారవశ్యమునం జొక్కి మిక్కుటమైన రమచాపల్యమును స్ఫుటముగాం దెలుపుచున్న ధన్యుల హృదయములందు ప్రకాశించుచున్నదియు, త్రైపల్లీ కలంకారమైనదియు, గొప్పదియు, వాచామగోచరమైనదియు, కేవలనిరవధికసౌందర్యమయ మైనదియు, ఇట్టిదని వచింప చెప్పరానిదియునైన తేజస్సు అగునీకు నమస్కారము.

శ్లో॥ ఈశానదేవచరణాభరణేన నీవీ
దామోదరస్థిరయశః స్తబకోద్గమేన ।
లీలాశుకేన రచితం తవదేవ కృష్ణ
కర్ణామృతం వహతు కల్పశతాన్తరేఽపి ॥ 110

టీ॥ దేవ=దేవా, కృష్ణ=శ్రీకృష్ణా, ఈశాన దేవచరణాభరణేన- ఈశానదేవ=దేవుండగు శివుని యొక్క, చరణ=అడుగులే, ఆభరణేన=భూషణములుగాం గలదియు, నీవీ దామోదర స్థిర యశః స్తబకోద్గమేన- నీవీ=మూలధనమైన, దామోదర=కృష్ణునియొక్క, స్థిర=నిశ్చలమైన, యశః=కీర్తియనెడు, స్తబక=పూగుత్తికొఱకైన, ఉద్గమేన=ఎగురుటగలదియు, అగు, లీలాశుకేన=లీలాశుకుండను విలాసార్ధమైన చిలుకచేత, రచితం=(కవిపరముగా) రచింపంబడినదియు - (శుకపరముగా) కావింపంబడినదియు, అనంగా శబ్దింపంబడినదియు, అగు, కర్ణామృతం=కర్ణామృతగ్రంథ మనెడి చెవులకు అమృతప్రాయమైన శబ్దము, కల్పశతాన్తరేఽపి=నూరుకల్పముల యందుంగూడ, వహతు=అవిచ్ఛిన్నమై విలసిల్లుచుండుం గాక.

మ॥ ఫలవాంఛన్ హరికీర్తిగుచ్ఛరతియున్ ఫాలాక్షుసంసేవయున్
గలలీలాశుకవాక్యముల్ దెనుంగునం గర్ణామృతఖ్యాతిగా
నలరం జెప్పితి వెల్లపూడిమణిశ్వేద్భావమాత్య వెంగన్న నే
నలరుందోయిటిమాక్కిం గైకొనుము కృష్ణా కల్పసంస్థాయిగాన్

తా॥ శివుని పాదారవిందసేవలయందు భక్తిగలిగి పూగుత్తికై యెగురు లీలాశుకమువలె నీకీర్తియందు అత్యంతాసక్తిగలిగియుండు లీలాశుకుం డనుకవి కర్ణామృతముగా రచించినయీకర్ణామృతగ్రంథము పెక్కుకల్పము లుండునుగాక

మాలిని॥ తనుజితజలవాహా ధారితశ్వేతవాహా ।
జననకృతతమోహా శాంతదుర్దాంతమోహా ।
యనఘగుణసమూహా యార్తరక్షస్సమూహా ।
వినతవినయగేహా వేంకటాహార్యగేహా ।

మ. ఇది కృష్ణాశ్రయయోగిపుంగవకృపావీక్షాత్తసారస్వతా
భ్యుదయశ్రీవిభవప్రసిద్ధచిదచిద్బోధక్షమాశాంతి స
త్త్వదయాభూషణ వెల్లపూడిమణిపెద్దామాత్యవెంగాగ్రణీ
గదితాశ్వాసము పొల్చుఁ బ్రాథమికమై కర్ణామృతశ్రీకృతిన్.

శ్రీ కృ ష్ణ క ర్ణా మృ త ము

ప్ర థ మా శ్వా స ము

---

## కొన్ని ప్రతులలోఁ గానిపించునధికపాఠము

శ్లో॥ ధన్యానాం సరసానులాపసరణీసౌభాగ్య మభ్యస్యతాం
కర్ణానాం వివరేషు కామపి సుధావృష్టిం దుహానం ముహుః ।
వశ్యానాం సుదృశాం మనోనయనయో ర్మగ్నస్య దేవస్య నః
కర్ణానాం వచసాం విజృమ్భిత మహో శ్రీకృష్ణకర్ణామృతమ్ ॥

టీ. సరసా సౌభాగ్యమ్-సరస=రసవంతములైన, అనులాప=పలుకులయొక్క, సరణీ=మార్గముయొక్క-రసవంతమైన పలుకులపొందికయొక్క, సౌభాగ్య=మనోజ్ఞత్వమును-పెంపుసొంపును, అభ్యస్యతాం=అభ్యసించుచున్నవారైన, ధన్యానాం=కృతార్థులయొక్క-సహృదయులయొక్క యనుట, కర్ణానాం=చెవులయొక్క, వివరేషు=రంధ్రములయందు, కామపి=కొలఁదియిడరాని, సుధావృష్టిం=అమృతవర్షమును, ముహుః=మాటికి, దుహానం = పిదుకుచున్నదియగు, శ్రీకృష్ణకర్ణామృతమ్ = శ్రీకృష్ణకర్ణామృతమనెడి యీగ్రంథము, వశ్యానాం = జితేంద్రియులైన-వశులైన, సుదృశామ్ = విద్వాంసులయొక్క - స్త్రీలయొక్క, మనోనయనయోః = మనస్సునందును కన్నులందును, మగ్నస్య=మునిఁగినవాఁడైన-లీనుఁడైన యనుట, దేవస్య=దేవునియొక్క, నః=మా, కర్ణానాం = చెవులయు, వచసాం = వాక్కులయు, విజృమ్భితమ్=చెలరేఁగుట-శ్రీకృష్ణుఁడు మాకర్ణములందును వాక్కులందును విజృంభించుటయే యీకర్ణామృతమయ్యెననుట-విద్వాంసులకును గోపస్త్రీలకును మనోనయనముల కానందప్రదమైన పరత్వసౌలభ్యసంగతి గలిగినవాఁడు గావున మాకర్ణములకును వాక్కులకును ఆనందప్రదుఁడైనాఁడు ఇట్టి మాకర్ణములయు వాక్కులయు కృష్ణవిషయమైన విజృంభణమే కర్ణామృత మయ్యె నని భావము అహో = ఆశ్చర్యము ధన్యులకర్ణములందు సుధావృష్టి గురియునదిగాక కర్ణామృత మనఁబడినది యని యభిసంధి

తా॥ సరసములైన మాటపొందికల పెంపును అలవాటు చేసికొనుచున్న సహృదయుల కర్ణములకు నమృతవర్షమువలె నత్యంతభోగ్యమై, కావుననె కర్ణామృతమనఁబడిన యీకర్ణామృతము విద్వాంసులకును స్త్రీలకును నానందప్రద మగు మూర్తివిశేషము గలవాఁడైన శ్రీకృష్ణుఁడు మాకర్ణములను వాక్కులను విజృంభింపఁజేయఁగానైన విజృంభణమే యగును.

శ్లో॥ అనుగ్రహాద్ద్విగుణవిశాలలోచనై
రనుస్వనద్ద్విగుణగళద్రవామృతైః।
యతో యతః ప్రసరతి మే విలోచనం
తత స్తతః స్ఫురతు తవైవ వైభవమ్॥

టీ. యతః యతః = ఎక్కడెక్కడ, మే=నాయొక్క, విలోచనమ్=కన్ను, ప్రసరతి=నిగుడునో, తతః తతః = అక్కడక్కడ, అను. లోచనైః - అనుగ్రహ = దయచేత, ద్విగుణ=ఇనుమడిగా, విశాల = వెడలుపైన, లోచనైః = కన్నులచేతను, అనుస్వన .మృతైః-అనుస్వన = అందెలు మొదలైనవానిని అనుసరించి మ్రోయుశబ్దములచేత, ద్విగుణ=రెండింతలుగా, గళత్=స్రవించుచున్న, రవ+అమృతైః=వేణుధ్వని యనెడి యమృతములచేతను-అమృతమువంటి వేణుధ్వనులచేతను, తవ = నీయొక్క, వైభవమేవ=వైభవమే, స్ఫురతు=ప్రకాశించుఁగాక

తా॥ నాకు ఎక్కడెక్కడఁ జూచినను దయచే ఇనుమడిగా విరివిచెందిన నీకన్నులచేతను, అందియలకడియముల మ్రోఁతచే నినుమడిగా నమృతమువలె నొలుకుచున్న వేణుధ్వనులచేతను, నీవైభవమే నాకుఁ దోఁచుచుండుఁగాక.





శ్రీ ర స్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణే నమః.

# శ్రీ కృష్ణకర్ణామృతము.

## ద్వితీయాశ్వాసము.

శ్లో॥ అభినవనవనీతస్నిగ్ధ మాపీతదుగ్ధం
దధికణపరిదిగ్ధం ముగ్ధ మఙ్గం మురారేః।
దిశతు భువనకృచ్ఛ్రచ్ఛేది తాపిఞ్ఛగుచ్ఛ
చ్ఛవి నవశిఖిపిఞ్ఛాలాఞ్ఛితం వాఞ్ఛితం నః॥ 1

టీ అభి . స్నిగ్ధం-అభినవ = మిక్కిలిక్రొత్తదైన-అప్పుడు చిలికి యెత్తంబడిన నవనీత=వెన్నవలె, స్నిగ్ధం = మిసిమిజిడ్డుగలదియు, ఆపీతదుగ్ధం-ఆపీత = త్రావఁబడిన, దుగ్ధం=పాలుగలదియు-పాలుద్రావినదియుననుట, దధి దిగ్ధం-దధి=పెరుఁగుయొక్క, కణ=బిందువులచేత, పరిదిగ్ధం=అంతట పూయఁబడినదియు, ముగ్ధం=సుందరమైనదియు, భువ చ్ఛేది-భువన=లోకములయొక్క, కృచ్ఛ్ర=సంకటములను, ఛేది=త్రుంచునదియు, తాపి .ఛవి-తాపిఞ్ఛ=కానుగుచెట్టుయొక్క, గుచ్ఛ=పూగుత్తులయొక్క, ఛవి=కాంతి వంటికాంతి గలదియు,నవ ఞ్ఛితమ్-నవ=క్రొత్తదైన, శిఖిపిఞ్ఛా=నెమిలిపురిచేత, లాఞ్ఛితం=గుఱుతిడఁబడినదియు, తనకృష్ణావతారమునకు విశేషలక్షణముగా నెమిలిపురిని దాల్చినది యనుట, అగు, మురారేః=శ్రీకృష్ణునియొక్క, అఙ్గం=దేహము, నః=మాయొక్క, వాఞ్ఛితం=అభీష్టమును,దిశతు=ఇచ్చుఁగాక,ఇట గొల్లలయిండ్లలో వెన్న పాలు పెరుఁగు త్రాగునప్పటిలీలావైలక్షణ్యమును కవి యనుసంధించినాఁడు, కావుననే వెన్నదిని యాజిడ్డు తగిలి మఱింత మిసిమిదేఱుటచే 'నవనీతస్నిగ్ధ' మనియు పాలుద్రావినసొంపు పెంపారుటచే 'ఆపీతదుగ్ధ'మనియు, పెరుఁగుతుంపరలు పైని వ్యాపించియుండుటచే 'దధికణపరిదిగ్ధ' మనియు అంగమును వర్ణించినాఁడు. ఆయంగ మితరమగునవతారముల నుండి వ్యావర్తించుటకై 'శిఖిపిఞ్ఛాలాఞ్ఛిత' మన్నాఁడు

శా॥ తాపింఛచ్ఛవి యై వినీలనవనీతస్నిగ్ధ మై ముగ్ధ మై
యాపీతామితదుగ్ధ మై దధికణాశీకరాదిగ్ధ మై లోకకృ

ఛాత్రపచ్ఛేదక మై వినీలశిఖిపింఛాలాంఛితం బై నశ్రీ
గోపాలప్రభుమూ_ర్తి వాంఛిత మొసంగుగా మాకు నశ్రాంతమున్

తా పచ్చివెన్నజిడ్డు దేలుచు, పాలు సొంపారఁద్రాగి, పెరుఁగుతుంపరలు పయి నలమి, కానుగుచెట్లకాంతివంటినల్లనికాంతి గలిగి, క్రొత్తనెమిలిపురిని దాల్చి, జగంబుల సంకటంబులను దూలించునట్టి శ్రీకృష్ణునిశరీరము మాకోర్కెల నొడఁగూర్చుఁగాత

శ్లో॥ యాం దృష్ట్వా యమునాం పిపాసు రనిశం వ్యూహో గవాం గాహతే
విద్యుత్వా నితి నీలకణ్ఠనివహో యాం ద్రష్టు ముత్కణ్ఠతే।
ఉ_త్తంసాయ తమాలపల్లవ మితి చ్ఛిన్ద_న్తి యాం గోపికాః
కా_న్తిః కాళియశాసనస్య వపుషః సా పావనీ పాతు నః॥ 2

టీ పిపాసుః=పానము సేయఁగోరుచున్న, గవాం=గోవులయొక్క, వ్యూహః=సమూహము, యాం=దేనిని-ఏకాంతిని, యమునాం=యమునానదినిగా, దృష్ట్వా=చూచి, అనిశం=ఎప్పుడును, గాహతే=ప్రవేశించుచున్నదియో, నీలకణ్ఠనివహః-నీలకణ్ఠ=నెమిళులయొక్క, నివహః=సమూహము, యాం=దేనిని-ఏకాంతిని, విద్యుత్వాన్ ఇతి=మేఘము అని, ద్రష్టుం=చూచుటకు, ఉత్కణ్ఠతే=తమకపడుచున్నదో, గోపికాః=గోపస్త్రీలు, యాం=ఏకాంతిని, తమాలపల్లవమ్-తమాల=నల్లకానుగుచెట్టుయొక్క, పల్లవమ్ ఇతి=చిగురునుగా, దృష్ట్వా=చూచి, ఉత్తంసాయ=శిరోభూషణముకొఱకు, ఛిన్ద_న్తి=గిల్లుచున్నారో, కాళి సనస్య-కాళియ=కాళియుని, శాసనస్య=శిక్షించినవాఁడైన శ్రీకృష్ణుని యొక్క, వపుషః=శరీరము యొక్క, సా=ఆ-ప్రసిద్ధమైన, పావనీ=పవిత్రమునైన, కా_న్తిః=కాంతి, నః=మమ్ము, పాతు=పరిపాలించునుగాక-యమునానదియు, నెమిళ్లును, కానుగు-చిగురును నల్లనివిగాన నల్లనిదైన శ్రీకృష్ణునికాంతిని గోవులు మొదలైనవి యమునానది మొదలైనవిగా భ్రమించినవని తెలియునది మఱియు గోవులకు నదీగాహనమందును, నీలకంఠములకు మేఘదర్శనమందును, స్త్రీలకు పల్లవచ్ఛేదనమందునుగలయౌత్సుక్యమునకు అనుగుణముగానుకృష్ణునికాంతిని వరుసగా యమునానది మొదలైనవిగారూపించినాఁడు

చ. అనిశము యామునాంబు విది యానెద మంచును గోగణంబు లె
ల్లను జొర, బర్హి పంక్తులు పయోలాహక మంచును వేడ్కతోడఁ గ
న్గొనఁగఁ, దమాలపల్లవము కొప్పున కౌ నని గోపకామినుల్
చినుమఁగ నొప్పుకృష్ణునివిశేషతనుద్యుతి నన్నుఁ బ్రోచుతన్ 2

తా ఏకాంతినిజూచి, దప్పిగొన్నగోవులు యమునానది యని చొచ్చునో, నెమిళులు మబ్బని తమకిపడునో, గోపికలు కానుగుచిగు రని కోయుదురో, ఆపవిత్రమైనకృష్ణునికాంతి నన్ను రక్షించుఁగాక

అవ గోపీవస్త్రాపహరణలీలను వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ *దేవః పాయా త్పయసి విమలే యామునే మజ్జతీనాం
యాచన్తీనా మనునయపదై ర్వఞ్చితా న్యంశుకాని।
లజ్జాలోలై రలసవిలసై రున్మిషత్పఞ్చబాణై
ర్గోపస్త్రీణాం నయనకుసుమై రర్చితః కేశవో నః॥ 3

టీ విమలే=నిర్మలమైనదియు, యామునే=యమునానదిని సంబంధించినదియు, అగు, పయసి=నీటియందు, మజ్జతీనాం=మునుఁగుచున్న వారును-స్నానముచేయుచున్న వా రనుట, వఞ్చితాని=ఏమఱింపఁబడిన-అపహరింపఁబడిన, అంశుకాని=వస్త్రములను, అనునయపదైః=లాలించుమాటలచేత, యాచన్తీనాం = వేఁడుచున్నవారును-యమునా నదీజలముల స్నానముసేయుచుండఁగా కృష్ణుఁడు తమవలువలను అపహరింపఁగా దానిని ఇమ్మని బతిమాలుచున్నవారు ననుట, అగు, గోపస్త్రీణాం=గొల్లచెలువలయొక్క, లజ్జా లోలైః-లజ్జా=సిగ్గుచేత, లోలైః=చంచలములైనవియు, ఉన్మిషత్పఞ్చబాణైః=ఉన్మిషత్= ఆవిర్భవించుచున్న, పఞ్చబాణైః=మన్మథుఁడు గలవియు - మరులుపొడసూపుచున్న వియు, కావుననే, అలసవిలసైః-అలస=మందములును, విలసైః=ప్రకాశించునవియు అయినవియు - లజ్జచేత చలించుచున్నవియు మన్మథవికారముచేత మందమైనవియు ననుట-అనఁగా గోపికలు వివస్త్రలై యుండి సిగ్గుచేత కృష్ణుని నెలుకడగా చూడనేరక కన్నుల నిటునటు త్రిప్పుచుండిరనియు, మోహావేశముచే నతనియందు చూడ్కులు నెల కొల్పుటచె కన్నులను మందముగా(అలసములుగా)చేసిరనియు లజ్జాకామములవలని లో లత్వాలసత్వములు తెలియునది, ఇట్టివైన, నయనకుసుమైః-నయన=నేత్రము లనియెడి, కుసుమైః=పువ్వులచేత-నేత్రముల నల్లనిచూడ్కులనెడి నల్లగలువలచేతననుట, అర్చితః= పూజింపఁబడినవాఁడగు, దేవః=దేవుఁడైన, కేశవః=శ్రీకృష్ణమూర్తి, నః=మమ్ము, పా యాత్=రక్షించుఁగాక - పంచబాణుఁడు బాగుగా పొడమియేయుండినయెడల కృష్ణుని యందు నయనములు స్థిరముగా నుండును, అట్లుగాక 'ఉన్మిషత్' అని పొడముచుండు టను చెప్పుటచే 'అలస'ము లని అనఁగా కొంత స్థిరముగా నుండె నని చెప్పఁబడియె

మ యమునావేణికయందు గోపికలు నీరాడఁ గ్స్వకీయాంశుకౌ
ఘములఁ దాఁచఁగ సిగ్గుచే మృదులవాక్యప్రౌఢితో వేడుకన్

---

* ఈశ్లోకమున కర్థము-'కదమ్బవృక్ష మారూఢం గోపీవస్త్రాపహారిణమ్। కృష్ణంధ్యా త్వార్ధరాత్రేతు జపేన్మన్త్రం సహస్రకమ్। దశరాత్రజపా దేవ మాకర్షేన్నాగకన్యకాం। కన్యకా స్త్రిదశాదీనాం కింపున ర్మర్త్యయోషితః' అని గోపాలకృష్ణమంత్రరాజమందలి వస్త్రాకర్షణప్రయోగధ్యాన మని సనత్కుమారసంహితయందుఁ జెప్పంబడి యున్నది.

సముదంచన్మదనాలసోల్లసనిరీక్షాసీలనీరేజమా
ల్యములన్ వారలు పూజసేయఁ దగునక్షయ్యాబ్జాక్షు సేవించెదన్.

తా గోపికలు యమునానది తేటనీటిలో జలకములాడుచుండునపుడు వారివలువలను గృష్ణుఁ డపహరింపఁగా ఆ స్త్రీలు వలువ లిమ్మని వేఁడుచును కన్నులను లజ్జచే ఇటునటు త్రిప్పుచును మన్మథవికారము పొడముచుండుటచే మందముగాను కృష్ణునిపై నిగుడ్పఁగా ఆచూడ్కు లనునల్లగలువలచేతఁ బూజితుం డైనశ్రీకృష్ణదేవుండు మమ్మురక్షించుఁగాక.

శ్లో॥ మాత ర్నాతః పర మనుచితం య త్ఖలానాం పురస్తా
దస్తాశఙ్కం జఠరపిఠరీపూ ర్తయే న ర్తితాఽసి।
తత్క్షన్తవ్యం సహజసరళే వత్సలే వాణి! కుర్యాం
ప్రాయశ్చి త్తం గుణగణనయా గోపవేషస్య విష్ణోః ॥ 4

టీ సహజసరళే-సహజ=స్వాభావికముగా, సరళే=మృదువైనదానా-స్వాభావికముగా ఆశ్రితులయెడ అభిముఖ్యముగలిగియుండుదానా యనుట,వత్సలే=వాత్సల్యము గలదానా-భక్తులదోషములను గణింపక భోగ్యముగాఁ గొనుదానా,మాతః=తల్లీ,హేవాణి=ఓసరస్వతీ, జఠర ర్తయే-జఠర=ఉదరమనెడి, పిఠరీ=పనఁటియొక్క, పూ ర్తయే=నిండుటకొఱకు, ఖలానాం=దుర్జనులయొక్క, పురస్తాత్=ముందఱ, అస్తాశఙ్కం=సందేహములేనట్టు, న ర్తితా=న ర్తనము చేయింపఁబడినదానవు, అపి ఇతి=అయితి వను నది, యత్=ఏదియో, అతః= ఇంతకంటెను-నిన్ను పొట్టనిండుటకొఱకై దుష్టులయొద్ద ఆడించుటకంటెను అనుట - పొట్టపోసికొనుటకై నిన్ను దుష్టులను వర్ణించుటయందు ఉపయోగించుటకన్నను అని భావము. అనుచితమ్ = తగనిది, పరం = మఱొకటి, న అ స్తి=లేదు తత్ = అది-దుష్టవర్ణనములందు నిన్ను వినియోగించుట. క్ష న్తవ్యం= క్షమింపఁదగినది గోపవేషస్య=గొల్ల వేషము గల, విష్ణోః=శ్రీవిష్ణుదేవునియొక్క-శ్రీకృష్ణునియొక్క యనుట, గుణగణనయా-గుణ = కల్యాణగుణములయొక్క, గణనయా= గణించుటచేత-కీ ర్తించుటచేత, ప్రాయశ్చి త్తం = నిష్కృతిని, కుర్యామ్=చేసెదను-నిన్ను దుష్టులయందు వినియోగించిన పాతకమునకు ప్రాయశ్చి త్తముగా కృష్ణమూ ర్తి కల్యాణగుణవర్ణనమందు వినియోగించెద - నీకల్యాణగుణములను వర్ణించి పాతకమును బాపికొనెద నని భావము, 'జఠరపిఠరీ పూ ర్తయే' అనుటచే అత్యంతనీచత్వమును అనుచితత్వమును ధ్వనించుచున్నవి ఇంతటిదోషముకు 'సహజసరళ'త్వమును 'వత్సల' త్వమును గలిగియుండునీవు క్షమింపఁదగు నని యర్థము

చ ఉదరము నించఁ గోరి ఖలు లుండెడుతావులు సేరి వారిక
ట్టెదుట నశంక నిన్ను నటికేయింపఁగఁ జేసినపాతకంబులన్

సదయత నోర్వఁగా వలెఁ బ్రసన్నమతిన్ ననుఁ గన్నతల్లి శా
రద యదువంశనాయకునిప్రస్తుతి నిష్కృతి నే నొనర్చెదన్ 4

తా తల్లీ! సరస్వతీ! ఈనాపాట్టనించుటకొఱకు నిన్ను దుష్టులనువర్ణించుటయం దు విచ్చలవిడిగా వినియోగించితిని ఇంతకంటె అనుచితమైనది మఱొకటి గలుగదు నీవు స్వభావసిద్ధముగా మృదుత్వమును వాత్సల్యమును గలదానవుగనుక ఈదోషమును క్షమింపవలయును శ్రీకృష్ణమూర్తికల్యాణగుణములను వర్ణించి యీపాతకమునకు ప్రాయశ్చిత్తము చేసికొనెద

అవ వేణుగానవైఖరిని వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ అఙ్గుళ్యగ్రై రరుణకిరణై ర్ముక్తసంరుద్ధరన్ధ్రం
వారంవారం వదనమరుతా వేణు మాపూరయన్తమ్ ।
వ్యత్యస్తాఙ్ఘ్రిం వికచకమలచ్ఛాయవిస్తారినేత్రం
వన్దే బృన్దావనసుచరితం నన్దగోపాలసూనుమ్॥ 5

టీ అరుణకిరణైః- అరుణ=ఎఱ్ఱనైన, కిరణైః=కాంతులుగల, అఙ్గుళీ+అగ్రైః=వ్రేలికొనలచేత, ముక్త రన్ధ్రం యథాతథా-ముక్త=విడువఁబడినవియు, సంరుద్ధ=కప్పఁబడినవియు, అగు, రన్ధ్రం యథాతథా=రంధ్రములు గలుగునట్లుగా, వేణు=పిల్లఁగ్రోవిని, వారంవారమ్=మాటిమాటికి, వదనమరుతా-వదన=ముఖముయొక్క, మరుతా=గాలిచేత, ఆపూరయన్తం=నిండింపఁ జేయుచున్నవాఁడును, వ్యత్యస్తాఙ్ఘ్రిం-వ్యత్యస్త=మార్పడిన, అఙ్ఘ్రిం=పాదములు గలవాఁడును-కుడిపాదము ఎడమప్రక్కను ఎడమపాదము కుడిప్రక్కను ఉంచుకొన్నవాఁడనుట, వికచ నేత్రమ్ - వికచ=వికసించిన, కమల=తెల్లదామరలరేకులయొక్క, ఛాయా=కాంతివంటికాంతిని, విస్తారి=విస్తరింపఁజేయుచున్న, నేత్రమ్=కన్నులు గలవాఁడును, బృన్దావ రితమ్-బృన్దావన=బృందావనమందు, సుచరితం=శోభనమైనసంచారము గలవాఁడును, అగు, నన్దగోపాలసూనుమ్=నందగోపాలునియొక్క కొడుకైన శ్రీకృష్ణమూర్తినిగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను.

మ. అరుణశ్రీ దళుకొత్తునంగుళుల నొయ్యం గప్పుచుక్ విప్పుచున్
మురళీరంధ్రము లాస్యమారుతమునం బూరించు చొయ్యారమై
చరణద్వంద్వము మార్పడన్ నిలుచుకంజాతాయతాలోకభా
సురబృందావనమందిరాంతరచరిష్ణుం గృష్ణుఁ గీర్తించెదన్. 5

తా. ఎఱ్ఱనికాంతులు నిగుడుచున్నవ్రేళ్లచే పిల్లఁగ్రోవిరంధ్రములు గప్పుచును విప్పుచును మాటిమాటికి ముఖవాయువుచే దానిని పూరించుచు పాదములు మార్పడఁబెట్టుకొని

నిలిచి, విరిదమ్ములకాంతులను వెల్లిగొలుపుచున్న కన్నుదోయితో బృందావనమందు సంచరించుచుండు నందగోపాలకుమారునిగూర్చి నమస్కరించుచున్నాను

అవ. జిహ్వను శ్రీకృష్ణకీర్తనమునకొఱకు సంబోధించుచున్నాఁడు

శ్లో॥ మన్దం మన్దం మధురనినదై ర్వేణు మాపూరయన్తం
బృన్దం బృన్దావనభువి గవాం చారయన్తం చరన్తమ్।
ఛన్దోభాగే శతమఖముఖధ్వంసినాం దానవానాం
హన్తారం తం కథయ రసనే గోపకన్యాభుజఙ్గమ్ ॥ 6

టీ. మధురనినదైః-మధుర=మనోహరములైన, నినదైః=ధ్వనులచేత, మన్దం మన్దం=మెల్లమెల్లన, వేణుం=పిల్లఁగ్రోవిని, ఆపూరయన్తం=నిండించుచున్నవాఁడును, బృన్దావనభువి=బృందావనభూమియందు, గవామ్=గోవులయొక్క, బృన్దమ్=సమూహమును, చారయన్తం=సంచరింపఁజేయుచున్నవాఁడును, ఛన్దోభాగే=వేదైకదేశమైన వేదాంతమందు, చరన్తమ్=సంచరించుచున్నవాఁడును, శత ధ్వంసినాం - శతమఖముఖ=దేవేంద్రుఁడు మొదలైనవారిని, ధ్వంసినాం=అడఁచుచున్న, దానవానాం=రాక్షసులకు, హన్తారం=నాశముసేయువాఁడును, తం=ప్రసిద్ధుఁడునైన, గోపకన్యాభుజఙ్గమ్-గోపకన్యా=గొల్లచెలువల, భుజఙ్గమ్=విటుఁడైనకృష్ణుని, హేరసనే=ఓనాలుకా, కథయ=కీర్తింపుము వేణువు నూఁదుచు గోవులను మేపుచు బృందావనమున తిరుగుగొల్లపడుచులవిటకాఁడైన సులభుఁడే వేదాంతప్రతిపాద్యుఁడై రాక్షసులకు హంత యగుపరుఁడు గాన వానియేతాదృశపరత్వసౌలభ్యవైచిత్ర్యములను వర్ణింపుమా యని భావము

శా॥ బృందారణ్యతరుప్రదేశముల గోబృందంబులన్ మేపుచున్
మందం బౌమధురధ్వనిన్ మురళిఁ బల్కించుచున్ వినోదించుచున్
ఛందోవీథిఁ జరించుచున్ విమతరక్షస్తోమవిధ్వంసనా
నందుం డైనవ్రజాంగనావిభు రసజ్ఞా! ప్రజ్ఞఁ గీర్తింపుమా 6

తా. మనోజ్ఞస్వరములచే మెల్లమెల్లన వేణువునూఁదుచు, బృందావనంబున గోగణంబులను మేపుచును, వేదాంతవీథులఁ జరియించుచు, సెల్లరాక్షసుల నడఁగించుచుఁ, ప్రసిద్ధుఁడైన గొల్లమిటారులవిటకానిని ఓనాలుకా! వర్ణింపుమా

అవ. స్వప్నమందుఁ బొడతెంచినశ్రీకృష్ణమూర్తిని వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ వేణీమూలే విరచితఘనశ్యామపిఞ్ఛావచూడో
విద్యుల్లేఖావలయిత ఇవ స్నిగ్ధపీతామ్బరేణ।

మా మాలిఙ్గన్మరకతమణి స్తమ్భగమ్భీరబాహుః
స్వప్నే దృష్ట స్తరుణతులసీభూషణో నీలమేఘః ॥ * 7

టీ. వేణీమూలే-వేణీ = కేశబంధవిశేషముయొక్క, మూలే = మొదటను, విరచిత చూడః-విరచిత = చెరువఁబడినదియు, ఘన=మబ్బువలె - లేక -మిక్కిలిగా, శ్యామ=నల్లనిదియు, అగు, పిఞ్ఛ=నెమిలిపురి, అవచూడః=శిరోభూషణముగాఁ గల వాఁడును, స్నిగ్ధ రేణ-స్నిగ్ధ=నిద్దమైన-నిగనిగలాడు, పీతామ్బరేణ = పీతాంబరము చేత - పచ్చనిబంగారుపలువ చేత, విద్యు ల్లయితి ఇవ-విద్యుత్ = మెఱపులయొక్క, లేఖా=పంక్తులచేత, వలయితః ఇవ=చుట్టుకొనఁబడినవానివలె నున్నవాఁడును, మర .. బాహుః-మరకతమణి=ఇంద్రనీలమణివికారమైన, స్తమ్భ=స్తంభమువలె, గమ్భీర = దిట్టమైన, బాహుః = భుజములు గలవాఁడును, తరు ..భూషణః-తరుణ = లేఁత యగు, తులసీ=తులసీమాలిక, భూషణః=అలంకారముగాఁ గలవాఁడును, అగు, నీల మేఘః=కారుమబ్బువంటి వర్ణము గలవాఁడు, మాం=లక్ష్మిని, ఆలిఙ్గన్=కౌఁగిలించువాఁ డగుచు, స్వప్నే=స్వప్నమందు, దృష్ట=చూడఁబడెను ఇచట 'నీలమేఘః' అనుటచే నీలమేఘసదృశచ్ఛాయగల శ్రీకృష్ణవిగ్రహము గ్రాహ్యము అట్టి నల్లనివిగ్రహమును చుట్టుకొన్న నిగనిగని పీతాంబరము నీలమేఘమును చుట్టుకొన్న విద్యుల్లేఖవలె నుండె నని భావము.

చ అలరు మెఱుంగురంగు గలకోమలకాటిక వహాళిపాలి భా
సిలునవపింఛకంబు తులసీదళదామముఁ గల్గినట్టిమే
ఘలలితమూర్తి మానికపుఁ గంబముఁబోనిభుజద్వయంబుచే
నలమి గమానఘాటిఁ జెలువందఁ గలం గనిపించె నింపుగన్. 7

తా జడమొదట నల్లని నెమిలిపురిని జెరివి, నిగనిగలాడుపీతాంబరము మెఱుఁగుల బంతివలె మబ్బువంటినల్లనిరంగుమేన మెఱయఁగా, ఇంద్రనీలమణిస్తంభమువంటిబాహువు లొప్ప, లేఁతతులసీమాలికను దాల్చి, లక్ష్మీదేవిని కౌఁగిలించుకొని, శ్రీకృష్ణమూర్తి నాకుఁ గలలోఁ గానఁబడియెను.

అవ శ్రీకృష్ణుఁడు వలువ లపహరించినయొకానొకముగ్ధయొక్క మాధుర్యమును వర్ణించుచున్నాఁడు

---

*ఈశ్లోకమునర్థము 'వామాఙ్కస్థితయా వామపాణిపద్మస్థపద్మయా। పద్మావతారయాశ్లిష్టం రుక్మిణ్యా కనకాభయా॥ హరిం తాపిఞ్ఛసచ్ఛాయ మాసీనం కాఞ్చనామ్బుజే। ఆశ్లిష్యన్తం ప్రియందేవ్యా ఫలోద్యద్వామపాణినా। సౌవర్ణవేత్రవిలసద్దక్షపాణితలంస్మరేత్। పీతామ్బరధరం దివ్యభూషామాలావిభూషణమ్' అని గోపాలకృష్ణషోడశాక్షరమంత్ర ధ్యానముగా సనత్కుమారసంహితయందుఁ జెప్పఁబడినది.

శ్లో॥ *కృష్ణే హృత్వా సిచయనిచయం కూలకుఞ్జాధిరూఢే,
ముగ్ధా కాచి న్ముహు రనునయైః కిన్న్వితి వ్యాహరన్తీ ।
సభ్రూభఙ్గం సదరహసితం సత్రపం సానురాగం
ఛాయాశ్లేషైః కరతలగతా న్యమ్బరా ణ్యాచకర్ష ॥ 8

టీ॥ సిచయనిచయమ్-సిచయ=వస్త్రములయొక్క, నిచయం=సమూహమును, హృత్వా=హరించి, కృష్ణే=శ్రీకృష్ణుఁడు, కూల రూఢే-కూల=యమునాతటమందలి, కుంజ=పొదయందు, అధిరూఢేసతి=ఎక్కినవాఁ డగుచుండఁగా, కాచిత్=ఒకానొక, ముగ్ధా=ముద్దరాలు, ముహుః=మాటికిని, అనునయైః=ఊఱడింపుపలుకుల చేత, కిన్ను ఇతి=ఏమి యని-ఏమిప్రయోజనమని, వ్యాహరన్తీ=చెప్పుచున్నదై, సభ్రూభఙ్గం=బొమముడితోఁ గూడినట్లును, సదరహసితం=చిఱునవ్వుతోఁ గూడినట్లును, సత్రపం=సిగ్గుతోడఁ గూడినట్లును, సానురాగమ్=అనురాగముతోఁ గూడినట్లును, ఛాయాశ్లేషైః=ఛాయారూపమున నుండు శ్రీకృష్ణునియొక్క-శ్రీకృష్ణునిఛాయారూపముయొక్క, కర తాని-కరతల=అఱచేతిని, గత=పొందినవైన, అమ్బరాణి=వస్త్రములను, ఆచకర్ష=లాగెను ఎంత యూఱడింపుమాటలతో వేఁడుకొన్నను వలువలు ఇయ్యనందున అట్టిమాటలచే పని యేమి యని బలాత్కారమునకుఁ జొచ్చినదనియు ముగ్ధ గావున కృష్ణుని నీడయొక్క చేతియంబరములను లాగినదనియుఁ దెలియునది కోపముచే భ్రూభంగమును నిరర్థకప్రయత్న మగుటచే దరహసితమును, వస్త్రమును ఏమఱుటచే త్రపయును, కామముచే అనురాగమును దెలియునది. కోపముయొక్క ఆతురత్వముచే నీడ యనియుఁ దలంపక లాగినదనుట.

ఉ॥ కోకలు ముచ్చిలించి తటకుంజగృహంబున నిల్వ సిగ్గునున్
భ్రూకుటియున్ దరస్మితనికరూఢియుఁ బ్రేమముఁ దోఁప గట్టకున్
రాక యి దేమిరా తగదురా యని ముగ్ధవధూటి నీటిలోఁ
జేకొనఁ బూనె నీడ యగుకచిన్నముకుందునిచేతిచేలముల్ 8

తా॥ శ్రీకృష్ణుఁడు జేల యైనయొకానొకపడఁతియొక్క వలువలను దొంగిలి యమునానదిగట్టునందలి పొదరింటి నెక్కఁగా నామెగుద యెంతసమాధానపుఁబలుకులతో వేఁడినను వలువల నియ్యనందున మాటికి బలిమాలుకొనుటలో పసయేమి యని బొమముడి

* ఈ శ్లోకమునర్థము 'కదమ్బవృక్ష మారూఢం గోపీవస్త్రాపహారిణమ్ । కృష్ణం ధ్యాత్వార్ధరాత్రేతు జపేన్మన్త్రం సహస్రకమ్ । దశరాత్రజపాదేవ మాకర్షేన్నాగకన్యకాః। కన్యకా స్త్రీదశాదీనాం కింపున ర్మర్త్యయోషితః' అని గోపాలకృష్ణమన్త్రరాజమని సనత్కుమారసంహిత

పాటును చిఱునవ్వును సిగ్గును ప్రేమయు ముప్పిరిగొనఁగా, నాకృష్ణుని సీడయొక్క చేతియందలి వ స్త్రములను లాగెను

అవ జన్మాంతరమం దైనను వేణువుగానేని పుట్టఁ గలనా యని యువ్విళులూరుచున్నాఁడు.

శ్లో॥ అపి జనుషి పరస్మి న్నాత్తపుణ్యో భవేయం
తటభువి యమునాయా స్తాదృశో వంశనాళః ।
అనుభవతి య ఏవ శ్రీమదాభీరసూనో
రధరమణిసమీపన్యాసధన్యా మవస్థామ్ ॥ 9

టీ శ్రీమత్+ఆభీరసూనోః-శ్రీమత్=సంపన్నుఁడైన, అభీరసూనోః-ఆభీర=గొల్లవాఁడైన నందునియొక్క, సూనోః=కుమారుఁడైన శ్రీకృష్ణునియొక్క, అధర ధన్యామ్-అధరమణి=కెంపురతనమువంటి పెదవియొక్క, సమీప=పగ్గతి, న్యాస=ఉంచుటచేత, కెంపువంటి మెఱయు పెదవులదాపున ఉంపఁబడుటచేత, ధన్యామ్=కృతార్థమైనదగు, అవస్థామ్=దశను, యః ఏషః=ఏ ఇది-ఏ యీపిల్లఁగ్రోవి యనుట, అనుభవతి=అనుభవించుచున్నదో కృష్ణుని పెదవిదాపున నుండు భాగ్యాతిశయమును ఏయీ వేణువు అనుభవించుచున్నదో, తాదృశః=అటువంటిదైన-అట్టిభాగ్యమును అనుభవించునదైన, వంశనాళః=పిల్లఁగ్రోవితూఁడుగా, యమునాయాః=యమునయొక్క, తట భువి=గట్టునందలి ప్రదేశమున, పరస్మిన్=మఱియొక్క, జనుషి=జన్మమందు, ఆత్త పుణ్యః సన్-ఆత్త=పొందఁబడిన, పుణ్యః సన్=పుణ్యము గలవాఁడ నగుచు, అపి భవేయమ్=అగుదునా? ఇచట అపిశబ్దము ఆశంసార్థకము. ఈజన్మమునందు కృష్ణుని అంటి అనుభవించుపుణ్యమునకు నోఁచకపోయితిని. అచేతన మైన యీవేణువో కృష్ణునియెట్టని పెదవికడ నుండు భాగ్యవిశేషమునకు నోఁచినంతపుణ్యము గల దయ్యె కాఁబట్టి పుణ్యము చేసికొని నేను మఱియొకజన్మమందైనను శ్రీకృష్ణుఁడు సంచరించు యమునా నదీతీరమునందు ఇటువంటికృతార్థ మైన వేణువుగా నేని పుట్టి యిది యనుభవించు భాగ్యాతిశయమును నేనును అనుభవింపఁ గలుగుదునా యని యర్థము

ఉ. నందతనూజు మోవిరతనంబుసమీపముఁ జేరి ధన్యతం
బొందెఁ గళిందజాతటముసొంత వసించినవంశనాళ మా
యందముఁ గాంతునొక్క జననాంతర మంది య శేషసత్క్రియా
బృందము వెంటనంటి ఫలకమియ్యఁగఁ గోర్కులపంట పండఁగన్

తా. యమునాతీరమందుఁ బుట్టినయీవంశనాళము కృష్ణునికెమ్మోవిపొంతం జేరి కృతార్థత్వము నొందె నేనును అట్టిపుణ్యము చేసికొని మఱియొకజన్మమందైనను అయ్యమునానదీతీరమున నొకవేణువుగాఁ బుట్టి యట్టికృతార్థత్వమును బొందుదునా !

అవ. మనస్సును సంబోధించి చెప్పుచున్నాఁడు

శ్లో॥ అయి పరిచినుచేతః ప్రాతరమ్భోజనేత్రం
కబరకలితచఞ్చత్పిఞ్ఛదామాభిరామమ్ ।
వలభిదుపలనీలం వల్లవీభాగధేయం
నిఖిలనిగమవల్లీమూలకన్దం ముకున్దమ్ ॥ 10

టీ అయిచేతః=ఓమనసా, ప్రాత నేత్రమ్-ప్రాతఃఅంభోజ=ప్రాతఃకాలమందలితామరవంటి, నేత్రం=కన్నులు గలవాఁడును, కబర రామమ్-కబరీ(?)=సిగయందు, కలిత=చుట్టఁబడి, చంచత్=ఒప్పుచున్న, పిఞ్ఛదామ=నెమిలిపురి దండచేత, అభిరామమ్=మనోజ్ఞుఁడైనవాఁడును, వల...నీలమ్ - వలభిత్+ఉపల=ఇంద్రనీలమణివలె, నీలం=నల్లనైనవాఁడును, వల్లవీభాగధేయమ్-వల్లవీ=గోపస్త్రీలయొక్క, భాగధేయం=భాగ్యస్వరూపుఁడైనవాఁడును, నిఖిల కన్దమ్-నిఖిల=సమస్తమైన, నిగమ=వేదము లనియెడి, వల్లీ=తీవెలయొక్క, మూల=మొదలు అగు, కన్దమ్=గడ్డయైనవాఁడును, వేదములకు మూలభూతుఁడైనవాఁ డనుట, అగు, ముకున్దమ్=శ్రీకృష్ణునిఁగూర్చి, పరిచిను=పరిచయము చేయుము-చింతింపు మనుట, కన్నులు కేవల మంభోజములవంటివి గాక తెల్లవాఱు పూఁట మతింతనీటు గలుగు అంభోజములవంటివి సిగయా నెమిలిపురిసరిచే మఱింత సొగసు గలుగునది నెమ్మేనో యింద్రనీలమణివలె నిగనిగని నల్లని కాంతులు గలది. ఇట్టి వానిని చింతించుట యత్యంతభోగ్యముగా నుండును గాన చింతింపుమా. ఇట్టియొప్పిదములన్నియుఁ దాల్చియు గొల్లపిల్లలకు సొంపుగూర్చు కేవలుఁడైనవాఁడే కదా యనవలదు. వేదముల కెల్ల మూలభూతుఁడైన పరమపురుఁడు గూడ యగునుజుమీ-కావున వానిని చింతించుట వాని నేత్రాదిసౌందర్యముబట్టి యత్యంత భోగ్యమును వానిపరమపురుషత్వమునుబట్టి ఆముష్మికసామ్రాజ్యప్రదమును అగు నని భావము

మ. లలితాంభోరుహనేత్రు గోపరమణీకలావణ్యపాత్రున్ సము
జ్జ్వలపౌరందరనీలగాత్రుఁ గబరాంకచత్పింఛలీలున్ వివి
శ్చలవేదాంతలతాలవాలు మురళీకసంగీతలోలున్ దయా
నిలయున్ సమ్మతి మీఱఁ గోరి మనమా కనిత్యంబు సేవింపుమా!

తా. ఓ మనసా ! తెల్లవాఱునప్పటితమ్మి రేకులవంటి కన్నులు గలిగి, సిగయందుఁ జెరివిన నెమిలిపురిచే సొగసు గలుగుచు, ఇంద్రనీలమణివంటి నల్లనికాంతి గలిగి, గోపస్త్రీలభాగ్యమై, సమస్తవేదములకును మూలమై యొప్పుశ్రీకృష్ణుని మచ్చికచేసికొనుమా.

అవ వేణువును సంబోధించి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ అయి మురళి ముకున్దస్మేరవక్త్రారవిన్ద
శ్వసనమధురసజ్ఞే! త్వాం ప్రణమ్యాద్య యాచే।
అధరమణిసమీపం ప్రాప్తవత్యాం భవత్యాం
కథయ రహసి కర్ణే మద్దశాం నన్దసూనోః॥ 11

టీ ముకున్ద .రసజ్ఞే-ముకున్ద=శ్రీకృష్ణమూర్తియొక్క, స్మేర=నవ్వుతోఁ గూడిన, వక్త్ర+అరవిన్ద=మోముదామరయొక్క-తామరవంటి మొగముయొక్క, శ్వసన=ఊర్పుఅనెడి, మధు=తేనియయొక్క, రసజ్ఞే=రసమును దెలిసినదైన, అయిమురళి = ఓ వేణునాళమా! త్వాం=నిన్నుఁగూర్చి, అద్య=ఇప్పుడు, ప్రణమ్య=నమస్కరించి, యాచే=(ఒకటి) యాచించుచున్నాను, అది యేదనఁగా — అధరమణిసమీపం- అధరమణి= మణివంటి పెదవియొక్క, సమీపం=దగ్గఱను, భవత్యాం=నీవు, ప్రాప్తవత్యాంసత్యాం= పొందినదానవు అగుచుండఁగా-అధరముపొంత నున్నప్పు డనుట, నన్దసూనోః=శ్రీకృష్ణ మూర్తియొక్క,కర్ణే=చెవియందు, రహసి=ఏకాంతమున,మత్ దశాం=నాయవస్థను, కథయ=చెప్పుమా, ఊఁదునప్పుడు కృష్ణుఁడు ముఖవాయువుచే పూరించుటచే మురళి అతని శ్వసనమధువుయొక్క రసము నెఱిఁగినదిగాఁ జెప్పఁబడియె నేనై యెంత చెప్పకొన్నను నాదుర్దశ కృష్ణునికిఁ దెలియలేదు నీవు అతనిశ్వసనమధువు ననుభవించెడి కృతార్థమవు. కాఁబట్టి కృష్ణుఁడు నిన్ను పెదవిని మోపునపుడు ఆపెదవికి దాపున నున్న చెవిలో నా దుర్దశను జెప్పుమనుచున్నాఁడు

చ హరియధరాంతికస్థలవిహారమునన్ స్మితపూర్ణవక్త్రతా
మరససమీరసీధురసమాధురిఁ జెందిననిన్ను వేఁడెద
న్మురళిరొ నందసూను మది నూల్కొనఁగాఁ జెవిదండ నుండి యె
వ్వరు వినకుండ నాదు వలవంత సమస్తముఁ దెల్పు మ్రొక్కెదన్

తా ఓ మురళీ! నీవు కృష్ణునినగు మొగమందలియూర్పుల తేనియను ఆనునట్టికృతార్థమవు కాఁబట్టి నీకు మ్రొక్కి యొకటి యాచించుచున్నాను అది యేమికాదు. నీవు కృష్ణునికెమ్మోవిపొంత నున్నపుడు దాపుననున్న యతనిచెవిలో నాదుర్దశను రహస్యముగాఁ జెప్పుమా.

శ్లో॥ *సజలజలదనీలం వల్లవీకేళిలోలం
శ్రితసురతరుమూలం విద్యుదుల్లాసిచేలమ్।
సురరిపుకులకాలం సన్మనోబిమ్బలీలం
నతసురమునిజాలం నౌమి గోపాలబాలమ్॥ 12

---

* ఈశ్లోకమందలియర్థము, సనత్కుమారసంహితయందు, 'ధ్యాయే త్కల్పద్రుమాధస్తా ద్రత్నపీఠాసనం శుభమ్।కృష్ణం పీతామ్బరధరమ్ శఙ్ఖచక్రకరామ్బుజం। సిఞ్చ

టీ. సజల నీలం-సజల=జలముతోఁ గూడిన, జలద=మేఘమువలె, నీలం=నల్లనైన వాఁడును, వల్ల వీలోలమ్-వల్లవీ=గోపస్త్రీలతోడి, కేళీ=సురతసల్లాపాదులందు, లోలమ్=ఆసక్తుఁడైనవాఁడును, శ్రిత మూలమ్-శ్రిత=ఆశ్రయింపఁబడిన, సురతరు=కల్పవృక్షముయొక్క, మూలం=మొదలు గలవాఁడును-కల్పవృక్షమూలమును ఆశ్రయించినవాఁడనుట, విద్యు చ్చేలం-విద్యుత్=మెఱుపువలె, ఉల్లాసి = ప్రకాశించుచున్న, చేలం=వస్త్రము గలవాఁడును-మెఱుపువలె తళుకుతళుక్కని మెఱయు పీతాంబరము గలవాఁడనుట, సుర కాలమ్-సురరిపు = రాక్షసులయొక్క, కుల =వంశములకు, కాలమ్=యముఁడైనవాఁడును - రాక్షసులను వంశములతోనే నాశము సేయువాఁ డనుట, సన్మ లీలం-సత్=సజ్జనులయొక్క, మనః=మనస్సులందు, బిమ్బ=బింబరూపముగా నుండు, లీలమ్=విలాసము గలవాఁడును-సత్పురుషులహృదయములందు ప్రతిఫలించువాఁడనుట, నత జాలమ్-నత=నమస్కరించిన, సుర=దేవతలయొక్కయు, ముని=ఋషులయొక్కయు, జాలమ్=సమూహము గలవాఁడును, అగు, గోపాలబాలమ్=గొల్లపిల్లవాఁడైన శ్రీకృష్ణుని, శామి=స్తుతించుచున్నాను

మ. సజలాంభోధరజాలనీలు విలసత్సౌదామినీచేలునిన్
  వ్రజభామానవకేళిలోలుని సుపర్వద్వేషకృత్కాలునిన్
  ద్విజరాణ్మానసబింబలీలుని శ్రితాకాదిత్యద్రుమామూలుని
  న్భజియింతున్ మది గోపబాలు నతనానాదేవతాజాలునిన్ 12

తా. నీటితోఁగూడినమబ్బువలె నల్లనై, గొల్లచెలువలతోడి సురతసల్లాపాదులందగిలి, మెఱుపువలె మెఱయుచున్నవలువ గట్టి, కల్పవృక్షముమూల నిలిచి, రాక్షసుల నిర్మూలము సేయుచును, సజ్జనులహృదయములఁ బ్రతిఫలించుచును, దేవతలును మునులును గొలువఁగా చెలువొందు గొల్లపిల్లవానిని చిన్నికృష్ణుని నుతించుచున్నాను

శ్లో॥ అధరబిమ్బవిడమ్బితవిద్రుమమ్, మధురవేణునినాదవినోదినమ్ ।
  కమలకోమలకమ్రముఖామ్బుజం, కమపి గోపకుమార ముపాస్మహే॥

టీ. అధరబిమ్బ=దొండపండువంటి పెదవిచేత, విడమ్బిత=అనుకరింపఁబడిన, విద్రుమమ్=పగడముగలవాఁడును-పగడమును అనుకరించునట్టి దొండపండువంటి యొఱ్ఱని పెదవి గలవాఁడనుట, మధుర నోదినమ్-మధుర=ఇంపైన, వేణు=పిల్లఁగ్రోవియొక్క, నినాద=ధ్వనిచేత, వినోదినమ్ = క్రీడించుచున్నవాఁడును-ఊఁబుసుపుచ్చుచున్నవాఁ డనుట,

---

మానం సుధాంశుమ్బైః రైరావణకరాప్తైః। శక్రేణ శాన్తదర్పేణ సన్నుతంతపసాత్మనా। స్తూయమానం సురగణైః పుష్పవృష్టికరైర్దివి। సేవ్యమానంచ మునిభి స్సిద్ధసాధ్యైర్మహోరగైః' అని గోపాలకృష్ణద్వాదశాక్షరీమంత్రధ్యాన మని చెప్పఁబడి యున్నది

కమల . బుగాం కమల=తామరవలె, కోమల=మృదువైనదియు, కమ్ర=సుందరమైనదియు, అగు, ముఖ+అమ్బుజమ్=మోముదామర గలవాఁడును, కమపి=ఇట్టిట్టని చెప్పనలవి గానివాఁడును, అగు, గోపకుమారమ్=గొల్లచిన్నవానిని-శ్రీకృష్ణుని, ఉపాస్మహే=ఉపాసించుచున్నాము పగడమువంటిమోవియు దానిపై మోపినపిల్లఁగ్రోవి తీయనిరవళియు, ఈరెంటిచే సొగసు గులుకు తామరవంటి మొగమును గలుగుటచే అత్యంత సుందరుఁడైనాఁడని యాశయము

మ మురళీనాదమధూళికాకలితసమ్మోహ్నదున్ సుధాసారమే
దురబింబాధరధూతవిద్రుమవినోదున్ రాధికాంఘ్రిద్వయీ
సరలాతూలసమానప లతలు శ్రీవత్సాంకవక్షఃస్థలున్
సరసీజాతమనోహరాననుఁ మదిం జక్రాయుధుం గొల్చెదన్ 13

తా పగడమును గొడపఁడును బోలిన మోవి గలవాఁడును. పిల్లఁగ్రోవి తీయని రవళిచే ఉబుసుబుచ్చుచున్నవాఁడును, తామరవలె మృదువై సొగసైన మొగము గలవాఁడును, ఇట్టిట్టని చెప్ప నలవి గానివాఁడును, అగు గొల్లపిల్లవానిని శ్రీకృష్ణుని ఉపాసించుచున్నాను

౯ ప. వేణుగానవైఖరిని వర్ణించుచున్నాఁడు

శ్లో॥ అధరే వినివేశ్య వంశనాళం, వివరాణ్యస్య సలీల మఙ్గులీభిః ।
ముహు రన్తరయన్ముహుర్వివృణ్వన్, మధురం గాయతి మాధవో వనాన్తే॥

టీ మాధవః=శ్రీకృష్ణుఁడు, అధరే=మోవియందు, వంశనాళమ్=పిల్లఁగ్రోవిని, నివేశ్య=ఉంచి, అస్య=ఈపిల్లఁగ్రోవియొక్క, వివరాణి=రంధ్రములను, సలీలం=విలాసముతోఁ గూడునట్లుగా, ముహుః=పలుమారు, అఙ్గులీభిః=వ్రేళ్లచేత, అన్తరయన్=కప్పుచును, ముహుః=పలుమారు, వివృణ్వన్=విప్పుచును, వనాన్తే-వన+అన్తే=రమ్యమైన బృందావనమందు-లేక అన్తశబ్దమునకు రమ్యవాచకము, మధురమ్=ఇంపుగా, గాయతి=గానముసేయుచున్నాఁడు

ఉ సమ్మది యోమున నుతగ నకనిప పసిఁడియుగ దమ దమఁ గావిమోవి సం
గ్రమ్మగ నాఁగిఁ గీల్కొలిపి నద్వారమ్ముల నంగుళీతతిం
గ్రమ్ముచుఁ బప్పుచున్ శ్రుతిసుఖమ్ముగ గానముఁ దానమానముల్
గు మ్మని మ్రోయఁ జేయుగ సిరకుం గనుఁగొంటిరె కంటి కింపుగన్

తా. మోవియందు పిల్లఁగ్రోవిఁ జొనిపి, దానిసందులను వ్రేళ్లచేత మాటికిఁ గప్పుచును మాటికి విప్పుచును రమణీయమైనబృందావనమున కృష్ణుఁడు మధురముగా గానము చేసెను.

అవ వెన్న దొంగిలి వచ్చినప్పుడు యశోద పట్టుకొనఁగా కృష్ణుఁడు సేయుచిన్నెలను చెప్పుచున్నాఁడు

శ్లో॥ *వదనే నవనీతగన్ధవాహం వచనే తస్కరచాతురీధురీణమ్ ।
నయనే కుహనాశ్రుమాశ్రయేథా, శ్చరణే కోమలతాణ్డవం కుమారమ్ ॥

టీ॥ వదనే=ముఖమందు, నవ వాహమ్-నవనీత=వెన్నయొక్క, గన్ధ=పరిమళమును, వాహం = వహించుచున్నవాఁడును, వచనే=వాక్యమందు, తస్క ధురీణమ్-తస్కర=దొంగయొక్క, చాతురీ=విన్నాణముయొక్క, ధురీణమ్=భారము గలవాఁడును-లెక్కలేని దొంగవిన్నాణముల నెఱపుమాటలు గలవాఁడనుట, నయనే=కన్నులయందు, కుహానా+అశ్రు=అబద్ధమైనకన్నీరు గలవాఁడును-కన్నులయందు నీరు రాకపోయినను వచ్చినట్లు తోఁపించుటకై కన్నులు దులుపుకొనుచు తుడుచుకొనుచున్నవాఁడునుట, చరణే=పాదమందు-అడుగులయందు, కోమలతాణ్డవం - కోమల = మృదువైన, తాణ్డవమ్ - నృత్యము గలవాఁడును, అగు, కుమారం=బాలుఁడైనకృష్ణుని, ఆశ్రయేథాః=ఆశ్రయింపుము-శ్రీకృష్ణుఁడు వెన్నతిని రాఁగా యశోదపట్టుకొని నోరువాసన చూడఁగా వెన్నవాసనగొట్టెననియు, ఏల దొంగిలి తింటివని యదలింపఁగా తినలేదని లేనిపోని పెక్కుతక్కరిమాటలు పలుకుచు, కంట నీరురాకుండినను వచ్చినట్లు కన్నులు నులుముకొనుచు, బెదరుచే అడుగుల అల్లల్ల త్రొక్కినాఁ డనియు ఆశయము

ఉ॥ కమ్మనివెన్నవాసన ముఖమ్మున ఘుమ్మని పోడుముట్ట వా
క్యమ్ములఁ జౌర్యనైపుణులు కన్పడఁ గన్నుఁగవన్ మృషాశ్రువు
ల్గ్రమ్మఁగఁ గోమలాంఘ్రియుగళమ్మునఁ దాండవకేళి యొప్పఁగాఁ
గ్రుమ్మరుగోపబాలకు ముకుందుని నామది నాశ్రయించెదన్ 15

తా. నోటియందు వెన్నవాసనలు పొలయ, మాటలందు దొంగతనపుఁజదురులు మీఱ, కన్నుఁగవయందు కల్లకన్నీరుగాఱ, అడుగుదామర లిటునటునిడుచు నాడుచున్న చిన్నికృష్ణుని ఆశ్రయించెద

అవ దావాగ్నిని మ్రింగుటను జెప్పుచున్నాఁడు

శ్లో॥ అమునాఖిలగోపగోపనార్థం, యమునారోధసి నన్దనన్దనేన ।
దమునా వనసమ్భవః పపే నః, కిము నాసౌ శరణార్థినాం శరణ్యః ॥

* ఈశ్లోకమందలియర్థము, 'హరన్తం నవనీతాదిచౌర్యేణ వ్రజయోషితామ్। గోపస్త్రీభిర్వృతం కృష్ణం ధ్యాయన్మన్త్రమిమం జపేత్' అని సనత్కుమారసంహితయందు గోపాలకృష్ణైకాదశాక్షరీమంత్రధ్యానముగా చెప్పఁబడి యున్నది

టీ. అమునా=ఈ యగపడుచున్న, నన్దనన్దనేన=నందునికొడుకైన శ్రీకృష్ణుని చేత, యమునారోధసి=యమునాతటమందు, అఖిలగోపగోపనార్థం-అఖిల=సమస్తమైన, గోప=గొల్లవారలయొక్క, గోపనార్థం=రక్షణముకొఱకు, వనసమ్భవః = వనమందు పుట్టిన, దమునాః=అగ్ని, పపే=పానము సేయఁబడియెను 'అమునాకిల గోపగోపనార్థమ్' అను పాఠమున, గోపగోపనార్థము, అగ్ని, 'పపేకిల' పానము సేయఁబడియెఁగదాయనియర్థము ఇట కిలశబ్దము లోకవార్తయందు వర్తించుచున్నది. అసౌ=ఇతఁడు-ఈకృష్ణమూర్తి, శరణ+అర్థినామ్=శరణుగోరునట్టివారైన,నః=మాకు, శరణ్యః=రక్షకుఁడు, నకిము=కాఁడా యేమి- అగునే యనుట-దావాగ్ని మ్రింగి గొల్లవారినెల్లఁ గాపాడినవాఁ డని లోకులు చెప్పెదరు ఇట్టికరుణాళుఁడు శరణుఁజొచ్చినమమ్ముఁ గాపాడకపోవునా యనుట

త్రిప్రాసము త్తేభము

యమునాతీరవనాంతసంజనితదావాగ్నిస్ఫుటార్చిర్నికా
యము నానాజనభీకరం బగుచు డాయన్ వేల వే కాచునె
య్యము నాయం బని దాని నానెనఁట నిత్యంబున్ హరిన్ గుప్తసం
యము నారాధన సేయు నా కిపు డభీష్టావాప్తి గా కుండునే 16

తా కృష్ణుఁడు యమునాతీరమందు మును పుట్టిన దావాగ్నిని మ్రింగి గొల్లవారినందఱిని గాపాడె నని వింటిమి అట్టివానిని శరణుసొరఁగా మమ్మును గాపాడకపోవునా ? పోవఁడు

శ్లో॥ జగదాదరణీయజారభావం, జలజాపత్యవచోవిచారగమ్యమ్ ।
తనుతాం తనుతాం శివేతరాణాం, సురనాథోపలసున్దరం మహో నః॥

టీ జగ భావమ్-జగత్=లోకముచేత, ఆదరణీయ=అంగీకరింపఁదగిన, జారభావమ్=జారత్వముగలదియు, జల గమ్యమ్=జలజ+అపత్య=తామరకు బిడ్డయైనవాఁడగు బ్రహ్మయొక్క, వచః=వాక్యములయొక్క-బ్రహ్మముఖమునుండివచ్చినవేదాంతవాక్యములయొక్క, విచార=విచారముచేత, గమ్యమ్=తెలియఁదగినదియు, సుర దరం-సురనాథ+ఉపల = ఇంద్రనీలమణివలె, సున్దరమ్ = అందమైనదియు, అగు, మహః=తేజము, నః=మాయొక్క, శివ ఇతరాణామ్=అశుభములయొక్క, తనుతామ్=కృశత్వమును, తనుతామ్=కొనసాగించుఁగాక-అశుభములు కృశించి నశించునట్లు సేయునుగాక యనుట, జారుఁడైనవాఁడు అశుభములను దూలించునా యనవలదు-జారుఁడైనను వేదాంతవేద్యుఁ డగుపరుఁ డని భావము

చ సరసిజసంభవప్రముఖసర్వసువర్వవచోవిచారగో
చర మగుదివ్యతేజ మనిశంబు జగంబులు మెచ్చ జారుఁడై

మరకతనూత్నరత్నసుషమం జెలు వందఁ గుమారమూర్తియై
పరఁగ దయార్ద్రదృష్టి నశుభంబు లడంచి శుభంబు లీవుతన్ 17

తా. జగంబులకు నంగీకరింపఁదగు జారత్వంబు గలదయ్యు వేదాంతవేద్యమైన పరబ్రహ్మమై యింద్రనీలమణివలె చెలువారుచున్న శ్రీకృష్ణాఖ్యతేజము మాయశుభముల నెల్లఁ దొలఁగించుఁగాత

శ్లో॥ యా శేఖరే శ్రుతిగిరాం హృది యోగభాజాం
పాదామ్బుజే చ సులభా వ్రజసున్దరీణామ్ ।
సా కాపి సర్వజగతా మభిరామసీమా
కామాయ నో భవతు గోపకిశోరమూర్తిః ॥ 18

టీ యా=ఏది- ఏకృష్ణునిమూర్తి, శ్రుతిగిరాం=వేదవాక్యములయొక్క, శేఖరే=శిరస్సునందు-వేదాంతమునందనుట, యోగభాజాం =యోగమును పొందినవారియొక్క-బ్రహ్మనిష్ఠులయొక్క, హృది=హృదయములందును, వ్రజసున్దరీణాం=గోపస్త్రీలయొక్క, పాదామ్బుజేచ=పాదకమలమునందును, సులభా=సుఖముగా లభింపఁదగినదియో, సర్వజగతామ్=ఎల్లలోకములయొక్క, అభిరామ సీమా-అభిరామ =మనోజ్ఞత్వముయొక్క, సీమా=పొలిమేరయైనదియు-లోకమునందలిసౌందర్యములకెల్ల ఎల్లయైనది యనుట, కాపి =ఇట్టిదట్టి దని చెప్ప నలవికానిదియు అగు, సా=ఆ-ప్రసిద్ధమైనట్టి, గోప మూర్తిః-గోపకిశోర=గొల్లబాలునియొక్క, మూర్తిః=విగ్రహము, నః = మాయొక్క, కామాయ కోరికకొఱకు-కోరిక లీడేర్చుకొఱకు, భవతు = అగుఁగాక, వేదముల శిరస్సున నుండు పరుఁడు గోపికలపాదములందును ఉన్నాఁ డని సౌలభ్యవిశేషము తెలుఁగునది వేదశిరస్సును యోగిమనస్సును గోపీపదములును వరుసగాఁ జెప్పుటచే, శిరస్సునుండి హృదయమునకును హృదయమునుండి పాదములకును దిగినాఁడనుసారస్యము ధ్వనితము-వేదాంతములు ప్రతిపాదించు పరబ్రహ్మమును-యోగులు హృదయారవిందమున ధ్యానించు పరమాత్మయు నే గోపికలకడ ఊడిగములు సేయుచున్న యాకృష్ణుఁ డని భావము

ఉ॥ ఎల్లజగంబులున్ రహిఁ వహించుశుభాస్పదసీమ యోగిహృ
త్ఫుల్లసరోజవాళిఁ బదకమ్ముల్ ములకింపఁ ద్రయీవధూటికా
హల్లకసీమలం బొలుచునద్భుతగోపకిశోరమూర్తి యీ
పల్లవకామినీచరణవారిజసేవకు తెస్సఁ జిక్కఁగా 18

తా. వేదాంతములందు ప్రతిపాద్యమై, యోగిజనులు హృదయములందుధ్యానించు వస్తువై, గోపస్త్రీలకడ అనువర్తించుచుండునదియునై లోకంబులందలిచక్కఁదనంబున కెల్ల ఎల్లయై యున్న చిన్నికృష్ణునిమూర్తి మాకోరికల నొడఁగూర్చుఁగాత

శ్లో॥ అత్యన్తబాల మతసీకుసుమప్రకాశం
దిగ్వాససం కనకభూషణభూషితాఙ్గమ్ ।
విస్రస్తకేశ మరుణాధర మాయతాక్షం
కృష్ణం నమామి మనసా వసుదేవసూనుమ్ ॥ 19

టీ అత్యన్తబాలమ్=మిక్కిలి బాలుఁడైనవాఁడును,అత . కాశమ్-అతసీకుసుమ=నల్ల అగిసె పువ్వులయొక్క, ప్రకాశమ్ =ప్రకాశమువంటిప్రకాశము గలవాఁడును, దిక్+వాససం=దిక్కులే వస్త్రము గాఁగలవాఁడును-దిస్సమొలవాఁడనుట, కనక తా ఙ్గమ్-కనకభూషణ = బంగారుమయ మైనసొమ్ముల చేత, భూషిత = అలంకరింపఁబడిన, అఙ్గమ్=అవయవములు గలవాఁడును, విస్రస్తకేశమ్-విస్రస్త = జాఱిన-ముడివేయనట్టి, కేశం=వెండ్రుకలు గలవాఁడును-అత్యంతబాల్యముగలవాఁడుగాన ముడికంవనివెండ్రుకలు గలవాఁడనుట, అరుణ+అధరమ్=ఎఱ్ఱని పెదవిగలవాఁడును,ఆయత+అక్షమ్=విశాలము లైన కన్నులు గలవాఁడును,కృష్ణం=నల్లనివాఁడును, అగు, వసుదేవసూనుమ్=వసుదేవుని కుమారుఁడగు కృష్ణునిగూర్చి, మనసా=మనస్సుచేత, నమామి=నమస్కరించుచున్నాను

ఉ కోమలసుందరాకృతియు కొ న్నొప్పకనుంగవ కెంపుమోవియు
న్నోమున వ్రేలుముంగురులు నూత్నవిభూషణభూషితాంగము
న్దామదిగంబరాకృతియుఁ దాల్చిన వెన్నునిఁ జిన్నిబాలునిన్
శ్రీ మెఱయన్ భజింతు నతసీసుమభానుని నందసూనునిన్ 19

తా మిక్కిలి బాల్యము కలిగి, నల్లగిసెపూవులకాంతిచే వెలుఁగుచు, దిగంబరుఁడై, బంగరుసొమ్ములు మేనం దాల్చి,ముడికంవని కురులతోను, ఎఱ్ఱని పెదవితోను, విశాలమైనకన్నులతోను, చెన్నారుచున్న చిన్నికృష్ణునికి మనస్సునందు మ్రొక్కుచున్నాను

శ్లో॥ *హస్తాఙ్ఘ్రినిక్వణితకఙ్కణకిఙ్కిణీకం
మధ్యేనితమ్బ మవలమ్బితహేమసూత్రమ్ ।
ముక్తాకలాపముకుళీకృతకాకపక్షం
వన్దామహే వ్రజచరం వసుదేవభాగ్యమ్ ॥ 20

టీ హస్తా ణీకమ్ హస్తఅఙ్ఘ్రి=కాలుచేతులందు,నిక్వణిత=మ్రోయింపఁబడుచున్న, కఙ్కణ=కడియములయొక్క-అందియలయొక్క,కిఙ్కిణీకం=చిఱుగంటలుగలవాఁడును, మధ్యే నితమ్బమ్=పిఱుఁదు నడుమ, అవ సూత్రమ్ - అవలమ్బిత=వ్రేలఁ

* ఈశ్లోకము సర్వము ‘ సఞ్చరమాయన మీశానం ధాయమానం వ్రజాఙ్గణే ! కిఙ్కిణీనూపురగ్రీవా కర్ణభూషోజ్జ్వలం స్మరేత్ ’ అని శ్రీకృష్ణాష్టకరీధ్యానముగా సనత్కుమారసంహితయందు చెప్పఁబడియున్నది

బడిన, హేమసూత్రమ్=బంగరుమొలనూలు గలవాఁడును, ముక్తా పక్షమ్-ముక్తాకలాప= ముత్తెపురావిరేక చేత, ముకుళీకృత=మోడ్చఁబడిన, కాకపక్షమ్=చిప్పకూఁకటికలవాఁడౌను, చిప్పకూఁకటిని రావిరేకచే మోడ్చినవాఁడనుట, వ్రజచరం-వ్రజ=వ్రేపల్లెయందు, చరం=సంచరించువాఁడును,అగు, వసుదేవభాగ్యమ్=వసుదేవునియొక్క-భాగ్యమును, వసు దేవుని భాగ్యస్వరూపుండైన శ్రీకృష్ణునిగూర్చి, వన్దామహే=నమస్కరించుచున్నారము - కాలు చేతులందలి గజ్జెలును పిఱుఁదులందు వ్రేలాడు మొలనూలును కూఁకటియందుఁ జెరి విన ముక్తావళియు, బాల్యమందలి యలంకారము లని తెలియునది

చ సరసనితంబమధ్యమున జాఱెడు పెన్మొలనూలు చిన్నముం
గుడులు దళంబుగాఁ గమిచి కూర్చినముత్తెపురావిరేకయుం
గరచరణాగ్రనిక్వణితకంకణకింకిణులొప్ప నందమం
దిరమున సంచరించువసుదేవతపఃఫలముఁ భజించెదన్. 20

తా కరచరణములందు మ్రోయుచున్న కంకణములందలి చిఱుగజ్జెలును, పిఱుఁదుల నడుమ వ్రేలాడుచున్న బంగరుమొలనూలును, చిప్పకూఁకటిని మోడ్చి చెరివిన ముత్తెపు రావిరేక గలిగి, వసుదేవునిభాగ్యస్వరూపమైన యా నొప్పుచిన్ని బాలకృష్ణునకు నమస్కరించుచున్నాను

శ్లో॥ బృన్దావనద్రుమతలేషు గవాం గణేషు
వేదావసానసమయేషు చ దృశ్యతే యత్।
తద్వేణునాదనపరం శిఖిపిఞ్ఛచూడం
బ్రహ్మ స్మరామి కమలేక్షణ మభ్రనీలమ్॥ 21

టీ బృన్దావన=బృందావనమందలి, ద్రుమ=వృక్షములయొక్క, తలేషు=ప్రదేశ ములందును, గవాం = గోవులయొక్క, గణేషు=సమూహములందును, వేదా యేషు= వేద+అవసాన=వేదాంతములయొక్క, సమయేషు=సిద్ధాంతములందును, యత్ = ఏది- ఏబ్రహ్మము,దృశ్యతే= చూడఁబడుచున్నదియో,తత్ =ఆ-ప్రసిద్ధమైనదియు,వేణు పరం- వేణు=పిల్లఁగ్రోవియొక్క,నాదన=వాయించుటయందు,పరం=ఆసక్తమయినదియు, శిఖి చూడం-శిఖిపిఞ్ఛ=నెమిలిపురి, చూడం=శిరోభూషణముగాఁగలదియు, కమల+ఈ క్షణమ్-కమల=తామరరేకులవంటి, ఈక్షణమ్=నేత్రములుగలదియు, అభ్రనీలం-అభ్ర =మేఘమువలె, నీలమ్=నల్లనైనదియు, అగు,బ్రహ్మ=కృష్ణాఖ్యపరబ్రహ్మమును,స్మరామి =స్మరించుచున్నాను బృందావనద్రుమతలములందును గోగణములందును వేణునాదన పరుఁడయ్యు, శిఖిపింఛచూడుఁడయ్యు కనఁబడుచున్నాఁడు, వేదావసానసమయము లందు బ్రహ్మమయ్యుఁ గనఁబడుచున్నాఁ డని పరత్వసౌలభ్యములపరిపాటి యెఱుంగ గునది.

శా॥ బృందారణ్యతరుప్రదేశముల గోబృందాంగణక్షోణులన్
ఛందోవీథులఁ గానిపించుపరమస్వచ్ఛందమాతేజమా
నందబ్రహ్మము వందనీయమురళీనాదానుమోదంబు నా
యందున్ నిల్పదె బింఛచూడముఁ బయోజాతుంబు మేఘాభమున్

తా॥ బృందావనమందలి చెట్లనీడలను, గోసమూహములందును, వేదాంతసమయములందును గానఁబడునదియు, వేణువు నూదుటయం దాసక్తి గలదియు, నెమిలిపురి తలయందు చెరివినదియు, తామరరేకులవంటి కన్నులు గలదియు, మబ్బువలె నల్లనైనదియు నగు శ్రీకృష్ణాఖ్యపరబ్రహ్మమును స్మరించుచున్నాను.

అవ — మరణసమయమునఁ దనకుఁ బ్రత్యక్షము కాఁగోరినమూర్తి విశేషమును వర్ణించుచున్నాఁడు

శ్లో॥ వ్యత్యస్తపాద మవతంసితబర్హిబర్హం
సాచీకృతాననవివేశితవేణురన్ధ్రమ్ ।
తేజః పరం పరమకారుణికం పురస్తాత్
ప్రాణప్రయాణసమయే మమ సన్నిధత్తామ్॥ 22

టీ॥ వ్యత్యస్తపాదం-వ్యత్యస్త=మార్పడిన-కుడిని యెడమప్రక్కగాను ఎడమది కుడిప్రక్కగాను పెట్టుకొనఁబడిన యనుట, పాదం=చరణములు గలదియు, అవతంసిత బర్హిబర్హం-అవతంసిత=శిరోభూషణముగఁ జేయఁబడిన, బర్హిబర్హమ్=నెమలిపురి గలదియు, సాచీకృతాననవివేశితవేణురన్ధ్రమ్-సాచీకృత=ఓరగాఁ జేయఁబడిన, ఆనన=మొగమునందు, నివేశిత=చొనుపఁబడిన, వేణు=పిల్లఁగ్రోవియొక్క, రన్ధ్రమ్=బిలము గలదియు, పరమకారుణికమ్=మిక్కిలి దయాళువైనదియు, పరమ్=ఉత్కృష్టమైనదియు, అగు, తేజః=తేజము, మమ=నాయొక్క ప్రాణప్రయాణసమయే-ప్రాణప్రయాణ=ప్రాణముల పోకయొక్క-మరణముయొక్క, సమయే=కాలమందు, పురస్తాత్=ఎదుట, సన్నిధత్తామ్=సన్నిధిసేయుఁగాక-సాక్షాత్కరించుఁగాక యనుట పాదములను మార్పడఁబెట్టుకొని, నెమిలిపురిని జెరువుకొని, మొగము నోరగావంచి వేణువు నూఁదునట్టి శ్రీకృష్ణునియాకారమైఖరి కవికి మిక్కిలి మనోహరమును ప్రియతమమునుగా నుండుటచే మరణకాలమునం దట్టిమూర్తియే పొడసూపవలయు నని కోరినాఁడు

చ॥ మొగ మొకయోర సేసికొని మోవిని వేణువుఁ జేర్చి తిర్యగం
ఘ్రిగ విలసిల్ల మాళితటిఁ గేకికలాపకలాప ముంచి రీ
విగఁ గనుపట్టు సౌఖ్యపదవిం గనువేళ మదీయసన్నిధిన్
నిగమనివాసతేజము వినిర్మలసత్కరుణాధురీణమై 22

తా. కుడియెడమల ఎడమకుడిపాదంబు లుంచుకొని, నెమిలిపురిని జెరువుకొని, మొగము కొంతయోరగా వంచి వేణువు నూదుచు, పరమకరుణానిధియైన శ్రీకృష్ణాఖ్యతేజము మరణకాలమందు నాముందటఁ బొడతెంచుఁగాత

అవ. యశోద కృష్ణునిఁ గవ్వపుఁద్రాటితోఁ గట్టుటను జెప్పుచున్నాఁడు

శ్లో॥ ఘోషప్రఘోషశమనాయ మథోగుణేన
మధ్యే బబన్ధ జననీ నవనీతచోరమ్।
తద్బన్ధనం త్రిజగతా ముదరాశ్రయాణా
మాక్రోశకారణ మహో నితరాం బభూవ ॥ 23

టీ. ఘోష ప్రఘోష శమనాయ-ఘోష=గొల్లపల్లెయొక్క, ప్రఘోష=ఆక్రోశముయొక్క, శమనాయ=శాంతికొఱకు, జననీ=తల్లి-యశోద, నవనీతచోరమ్=వెన్నదొంగయైనకృష్ణుని, మధ్యే=నడుమునందు, మథస్+గుణేన=కవ్వపుత్రాటిచేత, బబన్ధ=కట్టెను, తత్+బన్ధనమ్=ఆకట్టుట, ఉదర+ఆశ్రయాణామ్-ఉదర=శ్రీకృష్ణునికడుపును, ఆశ్రయాణాం=ఆశ్రయముగాఁగల-శ్రీకృష్ణునికడుపులోనున్న, త్రిజగతాం=ముల్లోకములకు, ఆక్రోశకారణమ్-ఆక్రోశ=అత్యంతఘోషమునకు, కారణమ్=హేతువు, నితరాం=మిక్కిలియు, బభూవ=అయ్యెను - వ్రేపల్లెయందుఁ దిరుగునట్టిపిల్లవాఁడు ముల్లోకములను కడుపులోనఁ దాల్చియున్న పరమపురుషుఁడు ఇట్టివాఁడని తెలియక తల్లి వానినడుమున దారము గట్టఁగా లోపలిమూఁడులోకములకును గాసి గలిగెనని యర్థము గొల్లెపల్లెకు బాధ తీర్పఁబోయి ముల్లోకములకు బాధ గలిగించె నవుట

శా. వాలున్ వెన్నయు ద్రుచ్చిలించె నని గోపాలాంగనల్ గుయ్యిడన్
జాలిం జెందుచుఁ దల్లి మట్టువఱుపం బర్చించి యాబాలకున్
లోలం గవ్వపుఁద్రాటఁ గట్టె నఁట యాక్రోశించెఁ దత్కుక్షిలోఁ
దైలోక్యంబును దన్మహామహిమ ముగ్ధల్ గాంచఁగా నేర్తురే 23

తా. యశోద కృష్ణుఁడు గొల్లెపల్లెయందు వెన్న దొంగిలించుటకు అందలివారు మొఱపెట్టుకొనఁగా నతనిని కవ్వపుఁద్రాటిచే నడుమున చుట్టి కట్టివైచెను. ఆకట్టుటచేత ఆతనికడుపులో నున్న ముల్లోకములును గాసినొంది మొఱపెట్టిన వయ్యె

అవ. తాను శైవుం డయ్యును కృష్ణునియందు భక్తి గలుగుటకు కారణమును జెప్పుచున్నాఁడు

శ్లో॥ శైవా వయం న ఖలు తత్ర విచారణీయం
పఞ్చాక్షరీజపపరా నితరాం తథాపి ।

చేతో మదీయ మతసీకుసుమావభాసం
స్మేరాననం స్మరతి గోపవధూకిశోరమ్॥ 24

టీ. వయం=మేము, శైవాః=శివసంబంధులము, నితరాం=మిక్కిలియు, పఞ్చా పరాః-పఞ్చాక్షరీ=పంచాక్షరీ మంత్రముయొక్క, జప = జపమునందు, పరాః=ఆసక్తుల ము-వీరశైవుల మనుట, తథాపి=అయినప్పటికిని, మదీయం=నాదైన, చేతః=చిత్తము, అత భాసం- అతసీకుసుమ=నూనెయగిసెపువ్వుయొక్క, అవభాసమ్ = కాంతివంటి కాంతిగలవాఁడును, స్మేరఆననమ్-స్మేర=నవ్వునట్టి, ఆననమ్=మొంగముగలవాఁడును, అగు, గోప .రమ్-గోపవధూ=గొల్లపడఁతియగు యశోదయొక్క, కిశోరమ్=శిశువును-కృష్ణుని, నితరాం=మిక్కిలియు, స్మరతి=స్మరించుచున్నది మేము శైవులమే అయినను నల్లని కాంతియు నగుమొంగమును గలచిన్నికృష్ణుఁడు మామనస్సునుహరించుచున్నాఁడు కావున వానినే అది మిక్కిలి స్మరించుచున్నది యనుట పంచాక్షరీజపపరులగు శైవులెక్కడ! ఒక గొల్లపిల్లవానిని స్మరించుట యెక్కడ! అట్టిమమ్ముఁ గూడ ఆపిల్లవాని నల్లనికాంతియు నవ్వుమొంగమును ఆకర్షించునంతమనోహరము లగు నని యాశయము.

మ అనుమానింపఁగ నేమి శైవులము మే ర్మత్యంతపంచాక్షరీ
మనుపారీణుల మాదు మైన నెపుడున్ ర్మందస్మితభ్రాజితా
ననచంద్రుం గపిలాతసీసుమసమాభాసద్యోతని స్తంద్రుఁ గృ
ష్ణుని గోపాలకబాలు నెంచనె తలంచుం జిత్త మాసక్తితోన్ 24

తా మేము పంచాక్షరీమంత్రమును జపించుటయందు ఆసక్తి గల శైవులము అయినను మామనస్సు నల్లనిసెపువ్వులకాంతి గలిగి నవ్వుమొంగంబుతోఁ దులకించు యశోదచిన్నిబాలుని శ్రీకృష్ణునే మిక్కిలి చింతించుచున్నది

అవ రాధకును కృష్ణునికిఁ బరస్పరము గలమోహావిశేషమును వర్ణించుచున్నాఁడు

శ్లో॥ రాధా పునాతు జగ దచ్యుతదత్తచిత్తా
మన్థాన మాకలయతీ దధిరిక్తపాత్రే ।
తస్యాః స్తనస్తబకచఞ్చలలోలదృష్టి
ర్దేవోఽపి దోహనధియా వృషభం నిరున్ధన్ ॥ 25

టీ అచ్యు చిత్తా-అచ్యుత=శ్రీకృష్ణునియందు, దత్త=ఉంపఁబడిన, చిత్తా సతీ =మనస్సుగలదియగుచు, దధి పాత్రే-దధి=పెరుఁగుచేత, రిక్త=శూన్యమైన-పెరుఁగు లేక-ఉత్తిదిగానున్న యనుట, పాత్రే=కుండయందు, మన్థానం=కవ్వమును, ఆకలయతీ= త్రిప్పుచున్నది, అగు, రాధా=రాధ యనెడి గోపిక, జగత్=జగమును, పునాతు=పవి

త్రము సేయుఁగాక-రాధ కృష్ణునియందే మనస్సంతయు మిక్కిలి లీనమైయుండుటచేత పె రుఁగులేని ఉత్తకుండను గొని పెరుఁగు అందున్నదని తలఁచి కవ్వముతో చిలికెనని యా ర్థము తస్యాః=దానియొక్క-ఆరాధయొక్క, స్తన దృష్టిః-స్తనస్తబక=పూగుత్తులవంటిపాలిండ్లయందు, చఞ్చల=మాటికి వర్తించుచుండునదియు, లోల=ఆసక్తిగలదియు, అగు, దృష్టిః సన్=మాపు గలవాఁడు అగుచు పూగుత్తులవలె సొగసు గులుకు రాధ చన్నుఁగవపయి మాటిమాటికి మిక్కిలి యాసక్తితో చూడ్కులు నిగుడ్చుచున్నవాఁడై యనుట, దోహనధియా=పిదుకుటయందలి బుద్ధిచేత-పిదుకుతలంపుతో ననుట, వృషభం =ఎద్దును, నిరున్ధన్=కట్టుచున్నవాఁడైన, దేవః అపి=దేవుఁడైన శ్రీకృష్ణుఁడును, జగత్ =లోకమును, పునాతు = పవిత్రము సేయుఁగాక - శ్రీకృష్ణుఁడు రాధ చన్నుఁగవపయి చూడ్కులు నిగిడ్చియుండుటచే ఎద్దును ఆవుగా తలఁచి కట్టి పాలుపిదికె ననుట-రాధ పెరుఁగులేని కుండను కవ్వముతో చిలుకుటయు, కృష్ణుఁడు ఎద్దును ఆవుగాఁగొని పాలు పిదుకుటయు, నొండొరులయందలి మోహాతిశయముచే నైనపారవశ్యమువలనఁ గలిగిన వని తెలియునది

చ. భ్రమసి హరిం దలంచి దధిభాండముదండ వసించురిక్తభాం
   డము మథియించురాధయు మనంబునఁ దత్కుచకుంభికుంభవి
   భ్రమముఁ దలంచి యొక్కవృషభంబును దోహనబుద్ధిఁ గట్టుస
   క్కమలదళాక్షుఁడుం గరుణఁ గాతురు గాత జగద్వితానమున్ 25

తా కృష్ణునియందు మనస్సు నిలిపి యాపారవశ్యముచే పెరుఁగు లేనివట్టికుండను కవ్వముతోఁ జిలుకుచున్నరాధయు, దాని చన్నుగుత్తులయందు చూడ్కులు నిలిపి యాపరవశత్వముచే ఎద్దును గొని పాలు పిండఁ దలంచుచున్నకృష్ణదేవుండును లోకమును గాపాడుదురు గాక

శ్లో॥ గోధూళిధూసరితకోమలకున్తలాగ్రం
   గోవర్ధనోద్ధరణకేళికృతప్రయాసమ్ ।
   గోపీజనస్య కుచకుఙ్కుమముద్రితాఙ్గం
   గోవిన్ద మిన్దువదనం శరణం భజామః ॥ 26

టీ. గో . లాగ్రమ్-గోధూళిధూసరిత=గోవులసమ్మర్దమువలనఁ బుట్టినదుమ్ముచేత బూడిదవన్నెగలదిగాఁ జేయఁబడినవియు, కోమల=మృదువులైనవియు, అగు, కున్తల= కురులయొక్క, అగ్రం=కొనలుగలవాఁడును, గోవ ప్రయాసమ్-గోవర్ధన=గోవర్ధనపర్వతమును, ఉద్ధరణ=ఎత్తుటయనెడి, కేళి=క్రీడయందు, కృత=చేయఁబడిన, ప్రయాసమ్= ప్రయాసముగలవాఁడును-కొండ నెత్తుటకై ప్రయాసము పుచ్చుకొన్నవాఁడనుట - ఆ యెత్తుటచూచువారికి ప్రయాసముగాతోఁచినను కృష్ణునికి అతిసులభముగానుండుటచే,

'శౌరి' యనువాఁడు, గోపీ తాజ్గమ్-గోపీజనస్య=గోపికాసమూహముయొక్క - కుచ= చన్నులయందలి,కుంకుమ=కుంకుమచేత, ముద్రిత=చిహ్నితములైన,అజ్గం=అవయవము లు గలవాఁడును-గోపికలు బిగ్గఁ గౌఁగిలించుకొనఁగా వారిచన్నులయందలి కుంకుమ పూఁ తలు తన మేన నంటుకొన్నవాఁడనుట, ఇన్దువదనమ్-ఇన్దు=చంద్రునివంటి, వదనమ్=మొగ ముగలవాఁడును, శరణం=రక్షకుఁడును, అగు, గోవిన్దమ్=శ్రీకృష్ణుని,భజామః=సేవించు చున్నాము 'గోధూళి' యనుటచే గోవులను 'గోపీజనస్య' అనుటచే గోపికలును గ్రస్త కానియుండఁగా ఇంద్రుఁడు శిలావర్షము గురియుటయు, అపుడు 'గోవర్ధన' అనుటచే గోవర్ధనమెత్తుటయు, అందులకు సంతుష్టలై గోపికలు 'కుచకుఙ్కుమ' అనుటచే కౌఁగిలిం చుటయు, ఆసొంపుచే 'ఇన్దువదనమ్' అని మొగము ప్రకాశించుటయు ఈశ్లోకంబునఁ దెలియునది గోగోపికాజనములకు శరణుఁడై గోవర్ధనము నెత్తినవాఁడు గావున మాకును 'శరణమ్' శరణుఁ డైనాఁ డని భావము

ఉ॥ గోపదధూళిధూసరితకోమలకుంతలు గోపికాకుచ
స్థాపితకుంకుమాంకితవిశాలభుజాంతరుఁ బాణిపంకజా
రోపితభూమిభృద్వరనిరూఢసుఖాస్పదనందగోకులున్
గోపకుమారు నిందువదనున్ మదనుగ్రహవాంఛఁ గొల్చెదన్ 26

తా॥ గోవులగుంపులవలని దుమ్ముచే కురులకొనలు బూడిదవన్నె గలవికాఁగా,గోవ ర్ధనపర్వతమును లీలతో నెత్తిన యలసటతోఁ గూడి, గోపికలు చన్నుఁగవలందలి కుంకుమ పూఁతలు తన మేనియం దంటుకొనునట్లు బిగ్గఁ గౌఁగిలించుకొనఁగా, మొగంబు చందు రునివలెఁ బ్రకాశించుచున్న శ్రీకృష్ణునిఁ గొలుచుచున్నాము

అవ వరాహావతారవైభవమును వర్ణించుచున్నాఁడు

శ్లో॥ యద్రోమరన్ధ్రపరిపూర్తివిధావదక్షా
వారాహజన్మని బభూవు రమీ సముద్రా।
స్తం నామ నాథ మరవిన్దదృశం యశోదా
పాణిద్వయాన్తరజలైః స్నపయాం బభూవ॥ 27

టీ॥ వారాహజన్మని=వరాహావతారమందు,అమీః=ఈ,సముద్రాః=సముద్రములు, యత్ ధా-యత్=ఎవ్వనియొక్క, రోమ=వెంట్రుకలయొక్క,రన్ధ్రి=బిలములయొక్క రోమకూపములయొక్క, పరిపూర్తి = పూరించుట యను, విధౌ=కార్యమునందు, అద క్షాః=అసమర్థములు, బభూవుః=అయినవియో, తం=ఆ, అరవిన్దదృశమ్=తామరవంటి కన్నులు గలవాఁడైన, నాథమ్=ప్రభువగు శ్రీకృష్ణుని, యశోదా=యశోద, పాణి జ

ర్యైః-పాణిద్వయ=రెండుచేతులయొక్క-దోయిలియొక్క-యనుట, అన్తర=మధ్యమందలి, జలైః=జలములచేత-దోయిటిని పట్టునంతటినీళ్లచేత, స్నపయాంబభూవనామ=స్నానము చేయించెను కదా-వరాహజన్మమందు సప్తసముద్రములును ఎవ్వని రోమకూపములను నిండింపఁజాలక పోయినవో, యట్టిప్రభుఁ డగుపుండరీకాక్షుని యశోద కృష్ణావతారమందు దోయిటిజలములచే తడపి స్నానముచేయించెను ఏమి యాశ్చర్యమని యర్థము. సప్తసముద్రములను రోమకూపములను నిండింపఁజాలనిపరుఁడు దోయిటిజలములలో తడియునంత సులభుఁడైనాఁ డని తెలియునది

ఉ. ఏయధికుండు క్రోడతను వహించిన నాతనిరోమరంధ్రము
న్తోయధు లెల్ల నించుమహాపగణంబుల్ గన నేరక యుండె నట్టినా
రాయణుఁ డర్భకాకృతిని కౌఁగిలి నందవధూటిదోయిటం
దోయము చల్లఁగాఁ దనిసి కతోఁగుచు నుండె ని దేమి చిత్రమో.

తా. వరహావతార మెత్తినపుడు ఎవ్వనిరోమకూపములను ఈసప్తసముద్రములును బూరింపఁజాలకపోయినవో ఆపుండరీకాక్షుం డగుప్రభుని కృష్ణావతారమున యశోద దోయిటిజలములచేఁ దడిపి స్నానముచేయించెను ఇ దేమి యాశ్చర్యము!

అవ వేదాంతవిదులు వెదకి కాననితత్త్వము సులభముగా దొరకునట్టిచోటును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ వర మిమ ముపదేశ మాద్రియధ్వం
నిగమవనేషు నితాన్తచారఖిన్నాః।
విచినుత భవనేషు వల్లవీనా
ముపనిషదర్థ ములూఖలే నిబద్ధమ్॥ 28

టీ. నిగమవనేషు-నిగమ=వేదము లనెడి, వనేషు = వనములయందు, నితాం..ఖిన్నాః-నితాన్త=మిక్కిలియు, చార=తిరుగుటచేత, ఖిన్నాః = బడలినవారా-అడవులవలె చిక్కుపడుచున్న వేదములందు వెదకివెదకి కోరినవస్తువును దెలియలేక యలసియున్న విద్వాంసులారా యనుట, వరం=మేలైన, ఇమం=ఈ, ఉపదేశమ్ = ఉపదేశమును-మీరు విచారించువస్తువును దెలుపునట్టి యీయుపదేశము ననుట, ఆద్రియధ్వం = ఆదరింపుఁడు-ఆలించివినుఁడనుట - ఆయుపదేశమును జెప్పుచున్నాఁడు - వల్లవీనాం= గోపస్త్రీలయొక్క, భవనేషు=గృహములందు, ఉలూఖలే=ఱోటియందు, నిబద్ధం = కట్టఁబడిన, ఉపనిషత్+అర్థమ్-ఉపనిషత్=వేదాంతములయొక్క, అర్థం=లక్ష్యమైన-లేక-విషయమైనదానిని-శ్రీకృష్ణుని అనుట, విచినుత=వెదకుఁడు-గొల్లయిండ్లలో వెదకితిరేని అచట మీరు వేదాంతములందు వెదకి కానరానిపరతత్త్వము కృష్ణరూపమున ఱోటఁ

గట్టఁబడియుండుట కనుఁగొనవచ్చు నని యర్థము వేదాంతములందును తెలిసికొనరాని పరుఁడు గొల్లయిండ్లలోకడ నుండు సులభుఁ డైనాఁ డని యాశయము

చ నిగమమహావనాంతముల నే వెదకన్ వలె నంచు ఖిన్నులై
వగవఁగ నేల యే నొకయుపాయముఁ జెప్పెదఁ బోయి చూడుఁడీ
యగణితవల్లవీమణిగృహాంగణభూమి నులూఖలంబుతో
డ గుణనిబద్ధ మై శ్రుతుల నేడాఁగిన భావము గాన నయ్యెడిన్ 28

తా వేదంబులనెడి యడవులందు తిరిగితిరిగి వేసరియున్న విద్వాంసులారా! మీ రంను వెదకెడువస్తువు దొరకెడు మేలైనయీయుపాయమును ఉపదేశించెద నాలించి వినుఁడు గొల్లయిల్లాండ్రయిండ్లయందుఁ బోయి వెదకుఁడు. మీరు ఉపనిషత్తులయందు వెదకుచున్నయర్థము కృష్ణరూపమున వారియిండ్లలో ఱోటికిఁ గట్టఁబడియుండును. మీరును సులభముగాఁ గనుఁగొనవచ్చును.

అవ శ్రీకృష్ణపూజన స్మరణాదులచే నరకభయంబువాయుననుచున్నాఁడు.

శ్లో॥ దేవకీతనయపూజనపూతః
పూతనారిచరణోదకధౌతః ।
య ద్యహం స్మృతధనఞ్జయసూతః
కిం కరిష్యతి స మే యమదూతః ?॥ 29

టీ అహం=నేను, దేవకీ .పూతః-దేవకీతనయ = దేవకీదేవికొడుకైన శ్రీకృష్ణునియొక్క, పూజన = పూజచేత, పూతః = పవిత్రుఁడును, పూత ధౌతః-పూతనా+అరి=పూతనకు శత్రువైన కృష్ణునియొక్క, చరణ=పాదములయొక్క, ఉదక=జలముచేత, ధౌతః=కడుగఁబడినవాఁడును-పరిశుద్ధుఁడును, స్మృత సూతః-స్మృత=స్మరింపఁబడిన, ధనఞ్జయ సూతః = అర్జునునియొక్క సారథి యైనకృష్ణుఁడు గలవాఁడును-శ్రీకృష్ణుని స్మరించినవాఁడు ననుట, యది=అయితినేని, మే=నాకు, సః=ఆ-ప్రసిద్ధుఁ డైన, యమదూతః=యమకింకరుఁడు, కిం=ఏమి, కరిష్యతి=చేయఁగలఁడు? ఏమియును జేయలేఁ డనుట-కోరినట్లు దేవకికడుపునఁ బుట్టి, ఆశ్రయించిన యర్జునునకు రథమును దోలినట్టి కారుణ్యసౌలభ్యములు గలవానిని బూజించి శ్రీపాదతీర్థమును గ్రహించి స్మరించితినేని నరకభయమే కలుగ దని యర్థము

మ సకలప్రార్థితదేవకీతనయపూజాపూజితుం బూతనాం
తకపాదాంబుజవారిధౌతుని మనోనాళీకహేళీభవ
త్ప్రకటాటోపకిరీటిసూతుని వచోరాజీవరాజన్ముఖుం
దకధాన్వీతుని నన్ను నాశమనదూతల్ సేరఁగాఁ జూతురే. 29

తా॥ దేవకికడుపునం బుట్టి, దుష్ట యగుపూతనం జంపి, ఆశ్రితుండైనయర్జునునకు సారథ్యంబును జేసినశ్రీకృష్ణుని పూజించి పాదతీర్థమును గ్రహించి స్మరించితినేని యమకింకరుఁడు నన్నేమియుఁ జేయలేఁడు

శ్లో॥ భాసతాం భవభయైకభేషజం।
మానసే మమ ముహుర్ముహుర్ముహుః।
గోపవేష ముపసేదుష స్స్వయం
యాపి కాపి రమణీయతా విభోః॥ 30

టీ॥ భవ భేషజమ్ - భవభయ = సంసారభయమునకు, ఏక = ముఖ్యమైన, భేషజమ్=ఔషధమైనది యగు - సంసారభయమును బోఁగొట్టునదియైన, గోపవేషం= గోపాలవేషమును, స్వయం=తానై, ఉపసేదుషః=పొందినవాఁడైన-సౌలభ్యమువలన తనంతటనే సర్వపాపవినాశక మైన గోపాలకృష్ణరూపమున అవతరించినవాఁడైన, విభోః=విభునియొక్క, శ్రీకృష్ణమూర్తియొక్క, యాపికాపి = అనిర్వాచ్యమైన-ఇట్టిదని చెప్పరాని, రమణీయతా=సౌందర్యము, మమ=నాయొక్క, మానసే = మనస్సునందు, ముహుః ముహుః ముహుః = మాటికిమాటికి, భాసతామ్=ప్రకాశించుఁగాక - సకలజనులకును నేత్రగోచరమైన తనరమణీయతచే వారి నాకర్షించి వారిపాపముల నెల్లఁ బోఁగొట్టునట్టి సౌలభ్యాతిశయము గలదిగాన గోపాలకృష్ణవేషమే భవభయమునకు ఏకభేషజ మని చెప్పఁబడినది 'స్వయం' తానై గోపవేషమును పొందినాఁ డనుటచే కర్మముచేఁగాక సౌలభ్యముచే అట్టివేషమును బొందినాఁ డని భావము

చ॥ భవభయభేషజంబు శ్రుతిశీర్షభావ్యము నై తగుగోపవేష ము
త్సవమునఁ బూనినట్టిహరి సర్వమనోహరదివ్యరూపవై
భవము మదీయభావమున భాసిలుఁగాత నిరంతరంబు మా
ఘవమణినీలకాంతి కరణ కౌశలపేశలతేజ మొప్పఁగన్. 30

తా॥ సంసారభయ మనెడి రోగమునకు ముఖ్యౌషధం బైనగోపవేషమునుతానై పూనిన శ్రీకృష్ణమూర్తియొక్క యనిర్వాచ్యమైన సౌందర్యము నామనస్సునఁ బ్రకాశించును గాక

శ్లో॥ *కర్ణలమ్బితకదమ్బమఞ్జరీ, కేసరారుణకపోలమణ్డలమ్।
నిర్మలం నిగమవాగగోచరం, నీలిమాన మవలోకయామహే॥ 31

*ఈశ్లోకమునర్థము గోపాలకల్పమునందు, 'నీలోత్పలదళశ్యామం పీతవాససమచ్యుతమ్। శుద్ధస్ఫటికసఙ్కాశ మథవా పురుషోత్తమమ్। ధ్యాత్వా నిత్యం జపేన్మన్త్రం యాతార్థీ త్రిసహస్రకమ్' అని గోపాలమంత్రరాజమునొయొక్క యాత్రోపయోగప్రయోగమందలిధ్యానముగాఁ జెప్పఁబడి యున్నది

టీ కర్ణ మణ్డలమ్-కర్ణ=చెవులయందు, లమ్బిత=వ్రేలుచున్న, కదమ్బ=కడిమియొక్క, మఞ్జరీ=పూగుత్తులయొక్క, కేసర=కింజల్కములచే, అరుణ=ఎఱ్ఱనైన, కపోల=చెక్కిళ్లయొక్క, మణ్డలమ్=ప్రదేశముగలవాఁడును, నిర్మలమ్=పరిశుద్ధుఁడైనవాఁడును, నిగమవాగగోచరమ్-నిగమవాక్=వేదాంతవాక్యములకు, అగోచరమ్=విషయముకానివాఁడును-వేదాంతములకును ఇట్టివాఁడని ప్రతిపాదింపరానివాఁడును, అగు, నీలిమానమ్=నల్లనివానిని-శ్రీకృష్ణునిని, అవలోకయామహే=చూచుచున్నారము-వేదాంతములకును దెలియరానిపరుఁడే కడిమిపూగుత్తులు చెవులందు వ్రేలవేసికొని వ్రేపల్లెయందుఁ దిరుగుచుండఁగా చూచుచున్నార మని యర్థము

మ చెవులన్ వ్రేలుకదంబమంజరులచేఁ జెన్నారిచెక్కుల్ జ్వల
న్నవసంధ్యారుణితాభ్రకాంతి చెలువంపడన్ మందహాసప్రభా
లవముఖ్ వెన్నెలతళ్కుఁ జూప మృదులాలంకారుఁడై వేదసం
స్తవనాగోచరుఁడైనశౌరి యసితచ్ఛాయుఁ విలోకించెదన్ 31

తా చెవులందు వ్రేలాడుచున్న కడిమిపూగుత్తుల యకరువులచే ఎఱ్ఱవాఱిన చెక్కులు గలిగి, నిర్మలుఁడై, వేదాంతములకును ప్రతిపాదింపరానివాఁడై, నలయు నల్లనికృష్ణుని జూచుచున్నాము

అవ వేణుగానసమయమందలియభినయమును వర్ణించుచున్నాఁడు

శ్లో॥ సాచిసఞ్చలితలోచనోత్పలం, సామికుట్మలితకోమలాధరమ్ ।
వేగవల్గితకరాఙ్గులీముఖం, వేణునాదరసికం భజామహే ॥ 32

టీ సాచి త్పలమ్-సాచి=ఓరగా, సఞ్చలిత = చలింపఁజేయఁబడిన, లోచన+ఉత్పలమ్=కన్నుఁగలువలు గలవాఁడును-కలువలవంటికన్నులు గలవాఁడును-తల యొక ప్రక్కకువాంచి కన్నులనడ్డముగా మెలపుచున్నవాఁడనుట, సామి లాధరమ్-సామి=సగము, కుట్మలిత=మోడ్పఁబడిన, కోమల=మృదువైన, అధరమ్=పెదవిగలవాఁడును-పిల్లఁగ్రోవి యూఁదునపుడు పెదవిని సగముమోడ్చినవాఁడనుట, వేగ . ముఖమ్-వేగ=త్వరితముగ, వల్గిత=మెలపఁబడిన, కర+అఙ్గులీ=చేతివ్రేళ్లయొక్క, ముఖమ్=మొనలుగలవాఁడును-వేణువును ఊఁదునపుడు దానిసందులపై వ్రేళ్లమొనలను అతిశీఘ్రముగా జరుపువాఁడనుట, అగు, వేణు రసికమ్-వేణునాద=వేణుగానముయొక్క, రసికమ్=రసమును తెలిసినవాఁడు, అగుశ్రీకృష్ణుని, భజామహే=భజించుచున్నాము వేణువు నూఁదునపుడు తల యొక ప్రక్కకువంచి కన్నులు అడ్డముగా ఇటునటు స్వరముల కనుగుణముగా త్రిప్పుచును, వేణురంధ్రములందు ముఖవాయువును పూరించునపుడు పెదవులను సగము మోడ్చుచు, ఆవేణురంధ్రములమీఁద స్వరభేదములు కలుగునట్లు మునివ్రేళ్లను అతివేగముగా త్రిప్పుచును ఉన్నాఁడని భావము కావుననే వేణుగానరసికుఁడని యాశయము.

చ. నిరతము నంఘ్రి మార్పడఁగ౯ నిల్పి యొయారపుటోరచూపులోఁ
దరళవిలోచనంబును ము౯దం బలరన్ దరహాసచంద్రికల్
మురు వగుముద్దుమోవి నర౯మోడ్పుఁ జెలంగఁ గరాంగుళీతతిన్
మురళి నటింపఁ జేయు నతి౯మోహనగానధురీణుఁ గొల్చెదన్. 32

తా॥ తల యొకప్రక్కకు వాల్చుటఁజేసి కన్నులోరగాఁ ద్రిప్పుచు, లేఁత వాతెఱను సగము మోడ్చి, మునివ్రేళ్లను వేగముతో పిల్లఁగ్రోవిరంధ్రములపైని మెలపుచు నొప్పుచున్న వేణుగానరసజ్ఞుని శ్రీకృష్ణుని భజించుచున్నాము

అవ రుక్మిణీకల్యాణమున రుక్మిణిని గొనిపోవుటను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ స్యన్దనే గరుడమణ్డితధ్వజే, కుణ్డినేశతనయాధిరోపితా ।
కేనచి న్నవతమాలపల్లవ, శ్యామలేన పురుషేణ నీయతే ॥ 33

టీ॥ కుణ్డినేశతనయా-కుణ్డిన+ఈశ=కుండినపట్టణమునకు ప్రభువైన భీష్మునియొక్క, తనయా = కూఁతురైన రుక్మిణీదేవి, గరు...ధ్వజే-గరుడ = గరుడునిచేత, మణ్డిత=ప్రకాశించుచున్న, ధ్వజే=టెక్కెముగల, స్యన్దనే=రథమందు, తమా . లేన-తమాలపల్లవ=నల్లకానుగు చిగురువలె, శ్యామల=నల్లనైన, కేనచిత్=ఒకానొక, పురుషేణ=పురుషునిచేత, అధిరోపితా సతీ=ఎక్కింపఁబడినదియై, నీయతే=కొనిపోవంబడుచున్నది 'గరుడమణ్డితధ్వజ' మనుటచే కృష్ణునిరథ మనియు, 'శ్యామలుఁ' డైన పురుషుఁ డనుటచే శ్రీకృష్ణుఁ డనియు నూహ్యములు

మ. కదనోర్వి౯ శిశుపాలమాగధవిపక్షక్ష్మాతలాధీశదో
ర్మదనిర్భేదవినోద మొప్పఁగ గరుత్మత్కేతుభాస్వద్రథా
స్పదపీఠంబున రుక్మిణీరమణి నిశ్శంకస్థితిం దెచ్చె నే
విదితుం డట్టితమాలనీలపురుషు౯ విశ్వంభరుం గొల్చెదన్. 33

తా॥ నల్లకానుగుచిగురువలె నీలవర్ణము గల యొకానొకపురుషుఁడు గరుడధ్వజము గల తనరథమునందు రుక్మిణీదేవి నెక్కించుకొని పోవుచున్నాఁడు

శ్లో॥ మాయాత పాన్థాః పథి భీమరథ్యా
దిగమ్బరః కోఽపి తమాలనీలః ।
విన్యస్తహస్తోఽపి నితమ్బబిమ్బే
ధూర్త స్సమాకర్షతి చిత్తవిత్తమ్ ॥ 34

టీ॥ హేపాన్థాః=ఓ తెరువరులారా, భీమరథ్యాః=భీమరథి అనెడినదియొక్క, పథి=మార్గమందు, మాయాత=పోకుఁడు ఏలనఁగా - తమాలనీలః-తమాల=నల్లకానుగువలె, నీలః-నల్లనైనవాఁడును, దిగమ్బరః=దిసమొలతోనున్నవాఁడును, అగు, కోఽపి=ఒకానొక

ధూర్తః=దుష్టుఁడు-బాలకృష్ణుఁడనుట, నితమ్బబిమ్బే=కటిప్రదేశమునందు, విన్యస్తహస్తోఽపి-విన్యస్త=ఉంచఁబడిన,హస్తఃఅపి-చేతులుగలవాఁడైనను-దొంగిలించుటకుచేతులు చాఁపక తనమొలయందే ఉంచుకొని యున్నవాఁడైనను అనుట, చిత్తవిత్తమ్-చిత్త=మనస్సనియెడి, విత్తం=ధనమును,సమాకర్షతి=లెస్సగాగ్రహించుచున్నాఁడు చిత్తవిత్తమును హరించుచున్నాఁడుగావుననే ధూర్తుఁడు,ఏఁడుతక్కినధూర్తులవంటివాఁడుగాఁడు, చేతులుచాఁపక మొలయందేపెట్టుకొనియుండిననుతక్కినధూర్తులకంటెనుచక్కఁగాదొంగిలించుచున్నాఁడు ఇట్టివిపరీతధూర్తుఁడుఉండునట్టిభీమరథీమార్గమునకుఁబోవకుఁడనియర్థము. ఇంచుమించుగా దిగంబరత్వమును నలుపును ధూర్తులకు బాలుఁడగు కృష్ణునికింబోలె విశేషణము లగును భీమరథీనదియొద్దిమార్గమునందు-నల్లనికానుఁగు-చిగురువంటికాంతి గలిగి దిగంబరుఁడై తిరుగుచుండుచిన్నికృష్ణుఁడు ఆదారిని పోవువారిమనస్సులను తననిరతిశయ సౌందర్యకాంతివిలాసవిశేషములచే హరించుచున్నాఁ డని భావము

చ. పధికులు పోకుఁ డచ్చటికిఁ గొబ్బను భీమరథీపథంబునం
 బృథులతమాలమేచకశరీరుఁ డొకండు దిగంబరాకృతిం
 బ్రథితకటీతటీఘటితపాణితలుం డయి ప్రోన్నమన్మనో
 రథుఁ డయి చిత్తవిత్తము నిరంతరమున్ హరియించు ధూర్తుఁడై

తా. బాటసారులారా! భీమరథీనదిమార్గమునఁ బోకుఁడు అందు దిగంబరుండై నల్లకానుగుచిగురువలె నల్లనైన యొకానొకధూర్తుఁ డున్నాఁడు వాఁడు చేతులు చాఁపక నడుమునందే యుంచుకొని యున్నను మనస్సు లనెడిధనములు హరించుచున్నాఁడు.

## రాసక్రీడాష్టకము.

అవ కవి యీపద్యము మొదలుగ ఎనిమిదిపద్యములవఱకు రాసక్రీడలను వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ అఙ్గనా మఙ్గనా మన్తరే మాధవో
 మాధవం మాధవం చాన్తరే ణాఙ్గనా।
 ఇత్థ మాకల్పితే మణ్డలే మధ్యగః
 సఞ్జగౌ వేణునా దేవకీనన్దనః॥ 35

టీ అఙ్గనామ్ అఙ్గనామ్=ఒక్కొకస్త్రీని, అన్తరే=విడిచి - ఒక్కొకస్త్రీకి నడుమ, మాధవః=శ్రీకృష్ణుఁడును, మాధవం మాధవం=శ్రీకృష్ణుని శ్రీకృష్ణుని, అన్తరేణ=విడిచి-ఒక్కొకకృష్ణునియొక్కనడుమ, అఙ్గనాచ=అంగనయును - ఒక్కొక అంగనకు నడుమ ఒక్కొకకృష్ణుఁడును ఒక్కొకకృష్ణునికి నడుమ ఒక్కొక అంగనయును గాఁ జని యర్థము, ఇత్థం=ఈప్రకారముగా, ఆకల్పితే=కల్పింపఁబడిన, మణ్డలే=మండలాకార

మైన సమూహమునందు - లేక వలయమునందు, దేవకీనన్దనః = దేవకికొడుకైన శ్రీకృ
ష్ణుఁడు, మధ్యగః సన్ = మధ్యమును బొందినవాఁడగుచు - అనఁగా ఒక్కొక్కయంగన
కును నడుమ తా నొక్కఁడొక్కఁడుగా ఏర్పడుటయే కాక ఇట్లు ఏర్పడిన వలయము
నడుమనుగూడ తానొక్కఁడు నిలిచి యనుట, లేక, మధ్యగః=మధ్యస్వరమును బొం
దినవాఁడగుచు అనియు నర్థాంతరము, వేణునా=పిల్లఁగ్రోవిచేత, సజ్ఞగా = లెస్సగా
గానముచేసెను ఇట కృష్ణుఁడు పెక్కుఆకారము లొంది ఒక్కొక్కస్త్రీకిని నడుమ
తా నొక్కొక్కఁడుగా ఏర్పడి మండలాకారముగా నిలుచుటయేగాక ఆమండలము
నకు నడుమనుగూడ తా నొక్కఁడు నిలిచి యుండెనని యూహించునది

చ॥ ఇరుదెసఁ దాను నిల్చి తన కింతులు పార్శ్వములన్ వసింపఁగాఁ
గరములు కంరపాళిఁ జెలఁగ గన్ బలభిన్మణివిద్రుమంబులన్
సర మొనరించినట్లు సరసస్థితి మండలమధ్యవర్తియై
మురళిరవంబునం జెలఁగు మోహనమూర్తి మురారిఁ గొల్చెదన్

తా ఒక్కొక్కస్త్రీకిని నడుమ తానును తన రెండురూపులనడుమ నొక్కొక్క
స్త్రీయునుగా మండలముగా తీరి నిలిచి వారినడుమఁగూడ తాను వేఱొకఁడై నిలిచి
శ్రీకృష్ణుఁడు చక్కఁగా గానము సేసెను

శ్లో॥ కేకికేకాదృతానేకపఙ్కేరుహా, లీనహంసావళీహృద్యతాహృద్యతా।
కంసవంశాటవీదాహదావానలః, సజ్ఞగా వేణునా దేవకీనన్దనః ॥ 36

టీ॥ కేకి ... హృద్యతా- కేకి=నెమిళ్లయొక్క, కేకా=కూఁతలయొక్క, ఆదృతి=
ఆదరించుటచేత-నెమిళ్లకూఁతలను వినుటచేత ననుట, అనేక = అనేకములైన, పఙ్కే
రుహా=తామరలనుండి, అలీన=లేచినవైన, హంస=అంచలయొక్క, ఆవళీ=పంక్తులకు,
హృద్యతా=సంతోషమును, ఆహృద్యతా=సంపాదించుచున్నవైన-శ్రీకృష్ణునిఁ జూచి
మేఘముగాఁదలఁచి నెమిళ్లుకేకలు పెట్టెననియు, వర్షాసమయమందు నెమిళ్లు కేకలిడునుగాన
వానియా కేకలను విని తమకు మిక్కిలి అనిష్టమైనవర్షాకాలము వచ్చెనని తలఁచి హంసలు
తామరలనుండి లేచి పోఁజూచినవనియు మరల పిల్లఁగ్రోవిరవళిని వినఁగానే మేఘము
గాదు కృష్ణుండని సంతోషమునొందినవనియు భావము, కాన వర్షాకాలమని బెదరినహంఁ
సలకు అభయమును మాన్పి సంతోషమును గూర్చుచున్నదైన, వేణునా=పిల్లఁగ్రోవిచేత,
కంస... దావానలః-కంసవంశ=కంసునికులమనెడి, అటవీ=అడవియొక్క, దాహ=కాల్చు
టయందు, దావానలః=కార్చిచ్చు అయినవాఁడగు-కార్చిచ్చు అడవినిదహించునట్లు
కంసవంశమును నాశము సేసినవాఁడైనయనుట. దేవకీనన్దనః=శ్రీకృష్ణుఁడు, సజ్ఞగా=లెస్స
గా గానము సేసెను వర్షాకాలము హంసలకు అనిష్టమగుటయు నెమిళ్లకు ఇష్టమగుటయు
ఆసమయమునందు హంసలు మానససరస్సునకుపయనమైపోవుటయు నిటనను సంధించునది.

మ. తనుకాంతుల్ జలదంబటంచు శిఖిసంఘాతానంబుఁ గేకాస్వనం
బును మీఱన్ విని యంచపిండు లలితాంభోజాళిలో నుండి చ
య్యన లేవన్ భ్రమ మాన్పి సంతసము సేయం జాలువంశీమృదు
స్వనముం గాంచినకంసవంశదహనజ్వాలిక్ హరిం గొల్చెదన్ 36

తా. కృష్ణునిదేహచ్ఛాయను జూచి మబ్బు అని నెమిళ్లు కేకలిడఁగా, పద్మాకాలము చెదరి పెక్కుతామరలయందుండెడు హంసలు లేవఁగా మబ్బు గాదు శ్రీకృష్ణుండని తన ధ్వనిచే తెలిపి వానికి సంతోషమును గలిగించునట్టి పిల్లఁగ్రోవిగాని కంసవంశవినాశకుఁడైన శ్రీకృష్ణుఁడు లెస్సగా గానము సేసెను

శ్లో॥ క్వాపి వీణాభిరారావిణా కమ్పితః, క్వాపి వీణాభిరా కిఙ్కిణీనర్తితః।
క్వాపి వీణాభిరామాన్తరం గాపితః, సఙ్గగా వేణునా దేవకీనన్దనః॥37

టీ. దేవకీనన్దనః=శ్రీకృష్ణుఁడు, క్వాపి=ఒకచోట, వీణాభిః=వీణలచేత, ఆరావిణా=ధ్వనిగలవానిచేత-వీణనువాయించువానిచే- ఒకరువీణవాయింపఁగా ఆవాద్యమునకు అనుగుణముగా ననుట, కమ్పితః=నటనము చేయింపఁబడినవాఁడును ఒకరువాయించువీణకు అనుగుణముగా ఆడినవాఁడనుట, క్వాపి=ఒకచోట, వీణాభిరా=వీణకు అనుగుణముగా శబ్దించుచున్న, కిఙ్కిణీ=చిఱుగంటలతో, నర్తితః=నర్తనము సేయింపఁబడినవాఁడును, క్వాపి=ఒకచోట, వీణాభిరామాన్తరం-వీణా=వీణచేత-వీణాధ్వనిచేత, అభిరామ=మనోజ్ఞమైన, అన్తరం యథాతథా=అవకాశము గలుగునట్లుగా-నడుమనడుమ వీణెలు మనోజ్ఞముగా వాయించుచుండఁగా ననుట, గాపితః=గానము పొందింపఁబడినవాఁడును, తాను పాడుచును పాటనిలిపిన నడిమియవకాశములందు వీణలను వాయింపఁగా వినుచును అనుట, వేణునా=పిల్లఁగ్రోవిచేత, సఙ్గగా=లెస్సగా గానము సేసెను

మ. ఒకచో గాణాలు మీటువీణియలకున్ యుక్తంబుగా నాడు వే
ఱొకచో వీణెకు వియ్యమై యొనరఁ జేయుం గింకిణీనాద మొం
డొకచో వీణియతోడఁ బాడు జతగా నుత్సాహియై యట్టినం
దకుమారాగ్రణి వేణునాద మొనర న్వర్తిల్లె నుల్లాసియై 37

తా. శ్రీకృష్ణుఁడు ఒకచోట వీణెలు వాయించుటకు అనుగుణముగా ఆడుచును, ఒకచోట వీణాధ్వనులకు అనుగుణముగా చిఱుగంటలు మ్రోయించుచును, ఒకచోట నడుమనడుమ వీణలు వాయింపఁ

గానము సేసెను

శ్లో॥ చారుచన్ద్రావళీలోచనై శ్చుమ్బితో
గోపగోబృన్దగోపాలికావల్లభః ।
వల్లవీబృన్దబృన్దారకః కాముకః
సఙ్గగా వేణునా దేవకీనన్దనః ॥ 38

టీ॥ చారు లోచనైః-చారు=మనోహరములైన, చన్ద్రా=(వెండి) భూషణములు గల స్త్రీలయొక్క, ఆవళీ=పంక్తులయొక్క, లోచనైః=నేత్రములచేత, చుమ్బితః=చుంబింపఁబడువాఁడును- చూడఁబడువాఁడనుట గోప వల్లభః-గోప=గోపకులయు, గోబృన్ద=గోవులయు, గోపాలికా=గోపస్త్రీలయు, వల్లభః=ప్రియుఁడైనవాఁడును, వల్లవీ బృన్దారకః-వల్లవీబృన్ద=గోపస్త్రీసమూహములకు, బృన్దారకః=దైవతమైనవాఁడును, వారు కోరినకోర్కులిచ్చువాఁ డనుట, కాముకః=వారలను కామించువాఁడును, అగు, దేవకీనన్దనః=శ్రీకృష్ణుఁడు, వేణునా=పిల్లఁగ్రోవిచేత, సఙ్గగా=లెస్సగా గానము సేసెను- స్త్రీజనులు ప్రేమపూర్వకముగా చూచుచుండఁగా, గొల్లలకును గోవులకును గొల్ల చెలువలకును ఇంపు పెంపొందుచుండఁగా, గోపికలకు కోరినకోర్కు లిచ్చువాఁడై, వారలయెడ మరులు చెలరేఁగ వేణుగానము సేసినాఁ డని యర్థము

ఉ॥ ప్రేకపులు గోపదంపతులుః గేవలభక్తి భజింప నప్సరో
రూపముఁ గన్నువ్రేతలు మరులొక్కని క్రీడ యొనర్ప సంభ్రమా
ష్టాపదభూమ లౌ చెలులు కె సౌధములం దిలకించి చూడఁగా
గోపకుమారుఁ డొప్పెం బసగుంభిత వేణువినాదలోలుఁడై 38

తా॥ స్త్రీసమూహములు మోహముతో పయిఁ చూడ్కులు అల్లల్లనిగుడ్చుచుండఁగా, గోగోపగోపీజనులకు ఇంపు పుట్టఁగా, గొల్లచెలువలకు దైవమై కాముకుఁడై యొప్పుచిన్నికృష్ణుఁడు లెస్సగా వేణుగానము సేసెను

శ్లో॥ మౌళిమాలామిళన్మత్తభృఙ్గీలతా
భీతభీతప్రియావిభ్రమాలిఙ్గితః ।
స్రస్తగోపీకుచాభోగసమ్మేళితః
సఙ్గగా వేణునా దేవకీనన్దనః ॥ 39

టీ॥ దేవకీనన్దనః=శ్రీకృష్ణమూర్తి, మౌళి లిఙ్గితః-మౌళి=సిగయందలి, మాలా=పూసండమందు, మిళత్=కూడుచున్న, మత్త=మదించినవైన, భృఙ్గీ=ఆఁడుతుమ్మెదలు, లతా=తీఁగెలవలన-తీఁగలవలె పన్నసిగిడుపబంతులుగా సిగయందలి పూమాలికల నలమియున్న ఆఁడుతుమ్మెదలచేత ననుట, భీతభీత=మిక్కిలి భయపడినవారైన-భయపడినట్లున్న, ప్రియా=ప్రియురాండ్రచేత, విభ్రమ=విలాసముతోఁగూడినట్లు, ఆలిఙ్గితః=కౌఁ

గిలింపఁబడినవాఁడును-సిగయందలి పూదండను జారులుగా నలమియున్న యాఁడుతుమ్మె
దలకు నయపడు బ్రియురాండ్రు తన్ను విలాసముతోఁ గాఁగిలించుకొనిరనుట, ఇట్టివాఁ
డును, కావుననే, స్రస్త మేళితః-స్రస్త=జారిన-వస్త్రము జారిన యనుట-కౌఁగిలిం
చుకొను నురివడిచే పైఁటలు జాఱఁగా వెలువడిన యనుట, గోపీ=గోపస్త్రీలయొక్క,
స్తన= స్తనములయొక్క, ఆభోగ=పరిపూర్ణతతోడ - వెలువడుచన్నుఁగవలతోడ ననుట,
సమ్మేళితః= కూడినవాఁడును-గోపికలు భయమునఁ గాఁగిలించుటచే పైఁటలు జాఱఁ
గా స్ఫుటముగా వెలువడిన వారిగబ్బిగుబ్బలు మేనఁ గ్రమ్మినవాఁ డనుట, ఇట్టి
వాఁడై, వేణునా=పిల్లఁగ్రోవిచేత, సజ్ఞగా=లెస్సగా గానము చేసెను- మొదట భయము
చే నైన గోపికల గాఢాలింగనమును, దానిచే ముక్తవస్త్రులైన వారికుచముల మట్టన
మును కృష్ణునికి నిర్భరానందహేతు వయ్యె ననియు, అట్లు ఆనందమగ్నుఁ డవుటచేత,
లెస్సగా వేణుగానము చేసె ననియుఁ దెలియునది

ఉ. మాళితటిని ఘటించినసుమమ్ముల వెంబడి వచ్చుభృంగరా
జీలలితధ్వనిం గలఁగి చేలము లూడఁగఁ గాఁగిలించు గో
పాలకభీరుకోకకుచభారముఁ బూరమ్మున నానురాగలీ
లాలసమానమానసవిలాసుని వేణువినోదు గాంచెదన్ 39

తా॥ సిగలయందలిపూదండలపై [illegible] ఆఁడుతుమ్మెదల
గానకు బెదరి గొల్లచెలువలు బిగ్గఁ గౌఁగిలింపఁగా అట్లు కౌఁగిలించునప్పుడు వారు
పయిటలూడి వెలువడినబలితంపుగుబ్బలను మేన్గ్రమ్మఁగా పరమానందంబున
కృష్ణుఁడు లెస్సగా వేణుగానము చేసెను.

శ్లో॥ చారుచామీకరాభాసభామావిభు
ర్వైజయన్తీలతావాసితోరస్థ్సలః।
నన్దబృన్దావనేవాసితామధ్యగః
సజ్ఞగా వేణునా దేవకీనన్దనః ॥ 40

టీ॥ చారు విభుః- చారు=సుందరమైన, చామీకర=బంగారుయొక్క, ఆభాస=
కాంతివంటి కాంతి గల, భామా=సత్యభామకు, విభుః=ప్రభుఁ డైనవాఁడును, వైజ
యన్తీ స్థలః - వైజయన్తీలతా=తీఁగెవంటి వైజయంతి అనువనమాలచేత, వాసిత=
పరిమళించుచున్న, ఉరఃస్థలః=వక్షఃస్థలము గలవాఁడును, నన్ద మధ్యగః-నన్ద=నందు
నియొక్క, బృన్దావనే = బృందావనమందలి, వాసితా=స్త్రీలయొక్క-గోపస్త్రీల
యొక్క, మధ్యగః=మధ్యమును బొందినవాఁడును, అగు, దేవకీనన్దనః=శ్రీకృష్ణమూర్తి,
వేణునా=పిల్లఁగ్రోవిచేత, సజ్ఞగా=లెస్సగా గానముచేసెను.

మ జత తై బంగరుతీఁగెగుంపు నడలింపించు జాలుబృందావనాం
చితబిబ్బోకవతుల్ విలాసగతులన్ సేవించ రాసక్రియా
చతురత్వంబున వైజయంతి నటియింపంగ వేణుగానస్వనా
మృతధారాపటిమం జెలంగుహరి నెమ్మిం బ్రోచు మమ్మెప్పుడున్. 40

తా. మేలిబంగారువాయుగల సఖ్యాభామకు వల్లభుఁడై, వైజయంతీమాల నతు ముల ప్రాల, నందుబృందావనమందలి గోపికలనడుమం జేరి శ్రీకృష్ణుఁడు లెస్సగా గానము సేసెను

శ్లో॥ బాలికాతాళికాతాళలీలాలయా
సఙ్గసన్దర్శితభ్రూలతావిభ్రమః ।
గోపికాగీతదత్తావధాన స్స్వయం
సఙ్గగా వేణునా దేవకీనన్దనః ॥ 41

టీ బాలికా=గోపాలబాలికల నెడి, తాళికా=తాళకర్త్రియలయొక్క, తాళలీలా= తాళక్రియయొక్క, లయ = లయయొక్క-ధ్యానాధిక రాహిత్యముయొక్క, ఆసఙ్గ = కూడికయందు, సన్దర్శిత=చూపఁబడిన, భ్రూలతా=తీఁగవంటి కనుబొమలయొక్క, విభ్రమః=విలాసముగలవాఁడగు, దేవకీనన్దనః=శ్రీకృష్ణుఁడు-బాలికలు వేయుతాళములు ఎక్కువ తక్కువలు లేక సరిగా నుండునట్లు దిద్దుటకై కనుబొమలు సొగసుగాఁ ద్రిప్పు చున్నవాఁ డనుట, కనుబొమల కులుకుం ద్రిప్పులచే వారితాళముల లయను తారకా ణముగా నుండుటను దెలుపుచున్నవాఁ డనుట, స్వయం=తాను, గోపి ధానః- గోపికా=గోపికలయొక్క, గీత=గానమందు, దత్త=ఉంపఁబడిన, అవధానః సఙ్గ=హె చ్చరిక గలవాఁడగుచు-గోపికలపాటలను హెచ్చరికతో వినుచు ననుట, వేణునా=పిల్లఁ గ్రోవిచేత, సఙ్గగా= లెస్సగా గానముచేసెను గోపికలు పాడుపాటలను హెచ్చరికతో వినుచును బాలికలు వేయు తాళములు ఎక్కువతక్కువలు లేక సరిగా నమరునట్లు కను బొమలత్రిప్పులచే దిద్దుచును, తాను పిల్లఁగ్రోవి యూఁదినాఁ డని భావము.

ఉ. తాళము లుగ్గడించువనితాకరతాళలయానుభావిత
భ్రూలతసొంపు వల్లవసరోజముఖీమృదుగానవైఖరిం
దాలిమి నెచ్చరించునవధానము మీఱఁగ వేణువాణియై
లాలితగానవైభవకళానిపుణుం డగుశౌరిఁ గొల్చెదన్ 41

తా. తాళకర్త్రులైనబాలికలు వేయుతాళములు ఎక్కువతక్కువలులేక తారకాణ గా నుండునట్లు దిద్దుటకై కనుబొమలను నీటుగాఁ ద్రిప్పుచును, గోపికలపాటలను ఎచ్చరికతో నాలకించుచును, శ్రీకృష్ణుఁడు లెస్సగా వేణువు నూఁదెను.

శ్లో॥ పారిజాతం సముద్ధృత్య రాధావరో
రోపయామాస భామాసృహా న్యాజ్ఞణే।
శీతశీతే వటే యామునియే తటే
సజ్జగా వేణునా దేవకీనన్దనః॥ 42

టీ రాధావరః=రాధకు పెనిమిటియైన. దేవకీనన్దనః=శ్రీకృష్ణమూర్తి భామాస్పృహాన్య=సత్యభామ యింటియొక్క, అఙ్గణే=ముంగిటియందు, పారిజాతం=పారిజాతవృక్షమును - సముద్ధృత్య=(ఇంద్రునివద్ద నుండి) పెల్లగించి, రోపయామాస = నాటపెంచెను, అట్లె, దేవకీనన్దనః=శ్రీకృష్ణుఁడు, యామునియే=యమునా సంబంధియైన, తటే=తీరమందు, శీతశీతే=శీతసమృద్ధమైన, వటే=ఫాండీర మనెడి మఱ్ఱిచెట్టునందు, వేణునా=వేణువుచేత, సజ్జగా=లెస్సగా గానముచేసెను

మ *రమతోడన్ సమనైనకాంతిగుణముల్ రాధావయోరూపవి
భ్రమముల్ గల్గినభామముంగిటను గల్పద్రుమము న్నిల్పి య
య్యమునానైకతమధ్యశీతలతలన్యగ్రోధవీధిన్ ముదం
బమరన్ వేణువినోదనాదరతుఁడై సౌభాగ్యు నీక్షించెదన్ 42

తా రాధావల్లభుండైనశ్రీకృష్ణుఁడు పారిజాతమును ఇంద్రునివద్దనుండి పెల్లగించి సత్యభామయింటిముంగిట మొలవనిచ్చి నాటెను. అట్లె కృష్ణుఁడు యమునానదిగట్టున మిక్కిలి చల్లనైన మఱ్ఱిచెట్టుక్రింద లెస్సగా వేణుగానము సేసెను

శ్లో॥ †అగ్రే దీర్ఘతరో౽యమర్జునతరు స్తస్యాగ్రతో వర్త్మనీ
సా ఘోషం సముపైతి తత్పరిసరే దేశే కళిన్దాత్మజా।
తస్యాస్తీరతమాలకాననతలే చక్రం గవాం చారయన్
గోపః క్రీడతి దర్శయిష్యతి సఖే పన్థాన మవ్యాహతమ్॥ 43

టీ హేసఖే=ఓచెలికాఁడా, అగ్రే=ఎదుట, అయం=ఈ కానఁబడుచున్నదియు,

---

* ఈపద్యము, 'పారిజాతం సముద్ధృత్య రాధాయారూపయామాసభామాసాగుణైరఙ్గణే, శీతశీతే' అనుపాఠమున రాధావయోరూపయా=రాధయొక్క వయోరూపములుగలదియు, గుణైః=గుణములచేత, మాసభా సా=లక్ష్మీదేవితో సమానురాలైనదియునగు నొకస్త్రీతోడ, అఙ్గణే=దాపునుంగిటియందు, పారిజాతం=పారిజాతమును, సముద్ధృత్య=స్థాపించి' అనునర్థమునకు అనుగుణముగా రచింపఁబడినది ఈపాఠము సమంజసముకాదు

†కొందఱు దీనికీయర్థముచెప్పుచున్నారు అదెట్లనఁ: హేసఖే=ఓమిత్రుఁడా, అగ్రే=ముందట-తేరుముందట, దీర్ఘతరః=మిక్కిలి ఉన్నతుఁడైన, అయం=ఈ, అర్జున

శిష్టిం పరి=ఒక్కలి పాడనైనదియు, అగు, అర్జునతరుః=మద్దిచెట్టు, ఉన్నదని శేషము తస్య=ఆ మొక్క-మద్దిచెట్టుయొక్క, అగ్రతః=ముందట, వర్త్మని=కాలిత్రోవ, ఉన్నదని శేషము-సా=ఆ కాలిత్రోవ, ఘోషం=గొల్లపల్లెను, సముపైతి=పొందుచున్నది తత్+పరిసరే=దాని యొక్క సమీపమునందలి, దేశే=ప్రదేశమందు, కళిందాత్మజా=యమునానది, ఉన్నదను టి, తస్యాః=యమునానదియొక్క, తీర తలే-తీర=గట్టునందలి, తమాల=కానుగు చెట్లయొక్క, కాననే=వనమునయొక్క, తలే=ప్రదేశమునందు, గవాం=గోవులయొక్క, చక్రం=సమూహమును చారయన్=త్రిప్పుచు-మెలపుచు. గోపః=గొల్లవాడు, క్రీడతి=క్రీడించుచున్నాడు, వాడు. అవ్యాహతం=కొట్టుపడని-సరియైనదనుట, పన్థానమ్=మార్గమును, దర్శయిష్యతి=నీకు చూపఁగలఁడు మోక్షమార్గమును చూపఁగలఁడని భావము

---

తరుః=పరుపులెంచి యర్జునుఁడు-బంధువధము చేయఁజాలక శోకముచే తిరువులె ప్రాప్తిపడియున్న యర్జునుఁ డనుట, తస్య=ఆయర్జునునియొక్క, అగ్రతః=ముందర, వర్త్మని=మార్గము - ఉపదేశమార్గమనుట గీతారూపమై తత్త్వోపదేశకమైనమార్గ మనుట, సా=ఆ మార్గము, ఘోషం=శబ్దమును-శబ్దప్రధానమైన ఉపనిషత్తుల ననుట, సముపైతి=పొందుచున్నది-ఆ గీతామార్గము ఉపనిషత్తులను సంబంధించినది-అని ఉపనిషత్తులవిషయమే గీత యనుట, తత్పరిసరే దేశే=దానికి సమీపప్రదేశమందు-దానికి అందియుండకుండునట్లు-ఆ యుపనిషత్తులచే స్పష్టముగా ప్రతిపాదింపఁబడుటకు అశక్యమై, కళిందాత్మజా=యమునానది-యమునానదివలె నల్లనైన కాంతిప్రవాహ మనుట, తస్యాః=అద్దానియొక్క, తీర...తలే-గట్టునందలి కానుగుచెట్లపట్టునందు, గవాం చక్రం = ఉపనిషద్వాక్యములను, చారయన్ = అన్వయమును సేయించుచు, గోపః=శ్రీకృష్ణుఁడు క్రీడతి=విహరించుచున్నాఁడు, అవ్యాహతం=అక్షతమైన, పన్థానం=మార్గమును-మోక్షమార్గమును, దర్శయిష్యతి=చూపఁగలఁడు ఈయర్థము మిక్కిలి క్లిష్టము తత్పరిసరదేశే కళిందాత్మజా' 'తస్యాస్తీరతమాలకాననతలే' అను నీ రెండువాక్యములును ఈ యర్థాంతరమునకు అనుకూలముగా వ్యవస్థితములు గావు. కాన నిది కవిహృదయముగాఁ గానిపింపదు 'అగ్ర' మొదలుకొని 'సఖే' అనునంతవరకు అర్థమొక్కటే గ్రహింపఁదగును, 'పన్థాన మవ్యాహతమ్' అనుటకు సరియైనమార్గమనియు మోక్షమార్గమనియు రెండుఅర్థములు గ్రాహ్యములు మఱియు ఈశ్లోకము ఈయర్థమున 'పార్థే శ్వేతం గీతార్థం ధ్యానముద్రాలసత్కరమ్। రథస్థం భావయన్ జప్త్వా దశలక్ష మిమం మనుం । నోచిరాల్లభతే జ్ఞానం పరమైశ్వర్యదాయకమ్' అని గోపాలకృష్ణసర్వగతైకాక్షరీమంత్రధ్యానముగా సనత్కుమారసంహితయందుఁ జెప్పంబడియున్నది

మ. అదిగో ముంగల పెద్దమద్ది యట పోవు నాచెంత వ్రేపల్లె యు
న్నది యాదండఁ గళిందజాతటమునం దాపింఛభూజాళిలోఁ
గదుపుల్ మేపుచు గోపబాలకుఁడు నిక్కం బొప్పఁగాఁ జెల్వు న
త్పదవిం జొమ్ము సఖా శుభాస్పదముగా భావంబు రంజిల్లఁగన్ 43

తా. చెలికాఁడా! ముందట నదిగో ఒక పెద్దమద్దిచెట్టు కనఁబడుచున్నది ఆచెట్టు నకు ముందర నొకకాలిత్రోవ పోవుచున్నది ఆత్రోవ వ్రేపల్లెను జేరును ఆవ్రేపల్లెకు సమీపమున యమునానది పాఱుచున్నది దాని తీరమందలి కానుగుచెట్ల యడవిలో గోవులను మేపుచు ఒకగొల్లవాఁడు విహరించుచున్నాఁడు వానియొద్దకు పోయితివేని నీకు చెఱుపు లేనిమార్గమును (మోక్షమార్గమును) జూపును

అని కృష్ణుఁడు సాయంకాలమున గోవులను మేపుకొని వచ్చి వానిని ఆయాయింటఁ గట్టుటను జెప్పుచున్నాఁడు

శ్లో॥ గోధూళిధూసరితకోమలగోపవేషం
గోపాలబాలకశతై రనుగమ్యమానమ్ ।
సాయన్తనే ప్రతిగృహం పశుబన్ధనార్థం
గచ్ఛన్త మచ్యుతశిశుం ప్రణతోఽస్మి నిత్యమ్॥ 44

టీ. గోధూ ... వేషం-గోధూళి=గోవులసమూహమువలన పుట్టినదుమ్ముచేత, ధూసరిత= బూడిదవన్నె గలదిగాఁ జేయఁబడిన, కోమల=సుకుమారమైన, గోపవేషం=గొల్లఆకారము గలవాఁడును, గోపాల ... శతైః-గోపాలబాలక=గొల్లపిల్లవాండ్రయొక్క, శతైః= నూఱులచేత-వందలకొలఁది గొల్లపిల్లవాండ్రచేతను, అనుగమ్యమానమ్=వెంబడించఁబడుచున్న వాఁడును, సాయన్తనే=సాయంకాలమందు, పశుబన్ధనార్థమ్=-పశు= ఆవులయొక్క, బన్ధనార్థమ్=కట్టుటకొఱకు, ప్రతిగృహమ్=ఇంటింటికిఁగూర్చి, గచ్ఛన్తమ్=పోవుచున్నవాఁడును, అగు, అచ్యుతశిశుమ్ - అచ్యుత=శ్రీకృష్ణుఁడైన శిశుం= బాలునిగూర్చి-చిన్నికృష్ణునిగూర్చి, ప్రణతః=నమ్రుఁడను, అస్మి=అగుచున్నాను

ఉ. గోపదధూళిధూసరితకోమలవేషముతోడ సంపెలం
గోపకశాబకాళి తనకుం గయిదోడుగ నింటనింటనుం
గ్రేపులఁ గట్టఁగాఁ దిరుగుకృష్ణుని దామకరాభిశోభితున్
గోపకుమారు నిందువదనున్ మదనున్ మహనీయుఁ గొల్చెదన్ 44

తా. గోవులగుంపుచేఁ బుట్టినదుమ్ముచే బూడిదవన్నె పాఱినసుకుమారంపుగొల్ల యాకారము గలిగి, వందలకొలఁదిని గొల్లపిల్లవాండ్రు తన్ను వెంబడించి రాఁగా,

సాయంకాలమున గోవులను గట్టుటకు వ్రేపల్లెయందు ఇంటింటను దిరుగుచున్న చిన్ని కృష్ణునికి నమస్కరించుచున్నాను

శ్లో॥ నిధిం లావణ్యానాం నిఖిలజగదాశ్చర్యనిలయం
నిజావాసం భాసాం నిరవధికనిశ్శ్రేయసరసమ్।
సుధాధారాసారం సుకృతపరిపాకం మృగదృశాం
ప్రపద్యే మాఙ్గల్యం ప్రథమ మధిదైవం కృతధియామ్॥ 45

టీ లావణ్యానాం = కాంతివిశేషములకు, నిధిం = నిధానమైనవాఁడును-తళతళ కాంతులప్రోవు అయినవాఁడనుట, నిఖిల జగదాశ్చర్యనిలయమ్-నిఖిల=సమస్తమైన, జగత్ = జగమునందలి, ఆశ్చర్య=ఆశ్చర్యములకు-ఆశ్చర్యకరములైన సౌందర్యాదివిశేషములకు అనుట, నిలయమ్=పట్టు అయినవాఁడును, భాసాం=కాంతులకు, నిజ+ఆవాసమ్-నిజ= సొంతమైన, ఆవాసమ్=గృహమైనవాఁడును, నిరవధికనిశ్శ్రేయసరసమ్-నిరవధిక=మేరలేని, నిశ్శ్రేయస = ఆనందముయొక్క, రసమ్=రసమైనవాఁడును - నిరవధికానందరసస్వరూపుఁ డనుట, సుధాధారాసారం-సుధా=అమృతముయొక్క, ధారాసారమ్ = జడియైనవాఁ డును, మృగదృశామ్=(లేడికంటికన్నులు గల) స్త్రీలకు, సుకృతపరిపాకమ్-సుకృత= పుణ్యముయొక్క, పరిపాకమ్=పరిణామమైనవాఁడును-యువతులు చేసికొన్నపుణ్యముల యొక్క ఫలమే యైనవాఁ డనుట, కృతధియామ్ = సంస్కారము నొందినబుద్ధి గల వారగువిద్వాంసులయొక్క, మాఙ్గల్యమ్=మంగళమైనవాఁడును-తత్త్వవేత్తలైనవారికి శుభప్రదుఁడైనవాఁ డనుట, అగు, ప్రథమం=మొదటివాఁడైన-జగత్కారణుఁడైన, అధిదైవమ్=దైవమైనవానిని-శ్రీకృష్ణుని, ప్రపద్యే=సేవించుచున్నాను 'నిధిం లావణ్యా నామ్' అనుటచే లావణ్యాతిశయమును, 'నిఖిలజగదాశ్చర్యనిలయమ్' అనుటచే లోకో త్తరలక్షణలక్షితత్వమును, 'నిజావాసమ్ భాసామ్' అనుటచే నిరతిశయకాంతిమత్త్వ మును, 'నిరవధి రసమ్' అనుటచే నిరవధికానందస్వరూపత్వమును, 'సుధాధారాసా రమ్' అనుటచే అత్యంతభోగ్యత్వమును, 'సుకృత దృశామ్' అనుటచే సౌందర్యాతి శయమును, 'కృతధియాం మాఙ్గల్యమ్' అనుటచే కల్యాణప్రదత్వమును, 'ప్రథమ మధి దైవమ్' అనుటచె జగత్కారణత్వమును అత్యంతపరత్వమును ఊహ్యములు

ఉ॥ చక్కఁదనంబుప్రోవు రుచిరసంతతి వొల్చినతావు లోక మ
మ్మక్కన నుండుదంట వికసించాంబుజనేత్రలనోముపంట పెం
పెక్కుడుముక్తిధామము ముకసీశుల కాదిమధామ మాంగ్యస
మ్యక్కృతసాధవర్గ మజకీహార్ఘము నైనమురారిఁ గొల్చెదన్. 45

తా॥ లావణ్యములపుంజమై, లోకమునందలి యద్భుతము లగుసౌందర్యాదుల కెల్ల వాసస్థానమై, మితిలేనియానందమే స్వరూపముగాఁగలిగి, అమృతంపుజడివలె భోగ్యమై, యువతులపుణ్యఫలమో యనునట్లు మిక్కిలి మోహనాకారముగలిగి, విద్వాంసులకు శుభప్రదమై జగత్కారణ మైనతొలుదైవ మగుశ్రీకృష్ణపరబ్రహ్మమును గొలుచుచున్నాను

అవ. అర్జునునికి సారథ్యము సేయువైఖరిని వర్ణించుచున్నాఁడు

శ్లో॥ ఆతామ్రపాణికమలప్రణయప్రతోద
మాలోలహారమణికుణ్డలహేమసూత్రమ్ ।
ఆవిశ్శ్రమామ్బుకణ మమ్బుదనీల మవ్యా
దాద్యం ధనఞ్జయరథాభరణం మహో నః ॥ 46

టీ॥ ఆతామ్ర తోదమ్-ఆతామ్ర=అంతటను ఎఱ్ఱనైన, పాణికమల=చేఁదమ్మియందు-తామరవంటిచేతియందు, ప్రణయ=మనోజ్ఞమైన, ప్రతోదమ్=ముల్కోలగలదియు, ఆలోల . సూత్రమ్-ఆలోల=చలించుచున్న, మణి=రత్నమయములైన, కుణ్డల=కుండలములును, హేమ=బంగారుమయమైన, సూత్రమ్=మొలనూలును గలదియు, ఆవి కణమ్-ఆవిః=వెలికిపొడచుచున్న, శ్రమామ్బు=చెమటయొక్క, కణం=బొట్టుకలదియును, అమ్బుదనీలమ్-అమ్బుద=మేఘమువలె, నీలమ్=నల్లనైనదియును, ధనం భరణమ్-ధనఞ్జయ=అర్జునునియొక్క, రథ=రథమునకు, ఆభరణమ్=భూషణమయినదియు, అగు, మహః=తేజము, నః=మమ్ము, అవ్యాత్=రక్షించునుగాక

ఉ. కెంజిగురాకుఁ గేలఁ దులకించుప్రతోదముచేత నాజి దా
నంజయవాజిరాజిగమనక్రియ యేర్పఱుపన్ మొగంబునం
గ్రొంజెమ రూర హారమణికుండలముల్ చలియింప నొప్పున
య్యంబుదనీలతేజము రథాభరణం బనయంబుఁ బ్రోచుతన్. 46

తా॥ ఎఱ్ఱనై తామరవలె నొప్పుచేతియందు ప్రియ మయినచబుకును దాల్చి, రథగమనాముల చే చెవులయందలి రత్నాలకుండలములును నడుమునబంగరు మొలనూలును మిక్కిలి చలించుచుండఁగా, సారథ్యమువలన చెమటబొట్లు మాపట్టఁగా, అర్జునిరథంబునం గూర్చుండి, దానికొకయలంకారమువలె తేజరిల్లుచు, మబ్బువలెనల్లనై యుల్లసిల్లుచున్న శ్రీకృష్ణాఖ్యతేజము మమ్ము రక్షించుఁగాత

అవ. అర్జునునికి సారథియైచేయువ్యాపారవిశేషములనే చెప్పుచున్నాఁడు

శ్లో॥ నఖనియమితకణ్డూ న్పాణ్డవస్యన్దనాశ్వా
ననుదిన మభిషిఞ్చ న్నఞ్జలిస్థైః పయోభిః ।

అవతు వితతగాత్ర స్తోత్రనిష్ఠ్యూతమౌళి
ర్దశనవిధృతరశ్మి ర్దేవకీపుణ్యరాశిః ॥ 47

టీ. దశన రశ్మిః-దశన=దంతముల చేత, విధృత=ధరింపఁబడిన, రశ్మిః=పగ్గము లుగలవాఁడును-గుఱ్ఱపుపగ్గములనుపండ్లతో కొఱికి పట్టుకొన్న వాఁడు ననుట, తోత్ర . మౌళిః-తోత్ర=మునికోలతోడ, నిష్ఠ్యూత=కూర్పఁబడిన, మౌళిః=శిరస్సు గలవాఁడును-మునికోలను తలమీఁదఁ బెట్టుకొన్న వాఁడునను ట, వితత గాత్రః-వితత=విజృంభించెందిన, గాత్రః=దేహముగలవాఁడును-గుఱ్ఱమును కడుగుటకై దేహమును అవయవములను నిగిడించిన వాఁ డనుట, నఖ కణ్డూ-నఖ=గోళ్ల చేత, నియమిత=అడఁపఁబడిన-నివిరి పోఁగొట్టఁ బడిన, కణ్డూన్=దురద గలవియైన, పాణ్డవ . శాశ్వాన్-పాణ్డవ=అర్జునునియొక్క, స్యన్దన=తేరియొక్క, అశ్వాన్=గుఱ్ఱములను, అఞ్జలిస్థైః=దోయిటనున్న, పయోభిః=జలములచేత, అనుదినం=ప్రతిదినమును, అభిషిఞ్చన్=స్నానము సేయించుచున్న వాఁడును, అగు, దేవకీపుణ్యరాశిః=దేవకీదేవియొక్క పుణ్యముల ప్రోవు-దేవకీపుణ్యసమూహమే యిట్లు కృష్ణుఁడై పుట్టినదనుట-ఇట్టి శ్రీకృష్ణుఁడు, అవతు=రక్షించుఁగాక. గుఱ్ఱములను కడుగునపుడు పగ్గములను నోటఁగఱచుకొని మునికోలను తలపైఁబెట్టుకొని ఆగుఱ్ఱములను దురద పోవ గోళ్లతో నివురుచు దోసిటితో నీళ్లు గొని తనదేహమును జాఁచి వానిని ప్రతిదినమును కడుగుచున్నాఁడనియు ఇట్టినీచమైన సారథికృత్యములను చేయుచున్న కృష్ణుఁడు కేవలుఁడు గాక దేవకీపుణ్యఫలమైనవాఁడే యనియు నర్థము.

మ తలఁ దోత్రంబు ధరించి పగ్గములు దంతశ్రేణిఁ గీలించి య
గ్గలికన్ మే నిగిడించి పార్థరథకంఠీఖాణంబులన్ దోయిటన్
జలముల్ సల్లి నఖాళిమై నివురుచున్ ఱ రక్షించునా దేవకీ
లలనాపుణ్యఫలంబు నన్నుఁ గరుణాలంకారుఁగాఁ జేయుతన్. 47

తా. దంతములచే వాగెలుపట్టుకొని, మునికోలను తలపయిం బెట్టుకొని, మేనివిరివిగాఁజేసికొని గుఱ్ఱంబులను తీఁటవోవగోళ్లతో నివిరి రుద్దుచు, దోసిటనీళ్లుగొని ప్రతిదినమును వానిని కడుగుచున్న వాఁడును దేవకీపుణ్యసమూహమైనవాఁడును అగు శ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాత.

శ్లో॥ వ్రజయువతిసహాయే యౌవనోల్లాసికాయే
సకలశుభవిలాసే కున్దమన్దారహాసే ।
నివసతు మమ చిత్తం తత్పదాయత్తవృత్తం
మునిసరసిజభానౌ నన్దగోపాలసూనౌ ॥ 48

టీ॥ వ్రజ .. సహాయే-వ్రజ=వ్రేపల్లెయందలి, యువతి=ఎలప్రాయముగల స్త్రీలకు, సహాయే=సహాయుఁడైనవాఁడును-వలపుకాఁడైనవాఁడనుట, యౌవ .. కాయే-యౌవన=ప్రాయముచేత, ఉల్లాసి=ప్రకాశించుచున్న, కాయే=శరీరముగలవాఁడును, సకల .. విలాసే-సకల=సమస్తమైన, శుభ=మంగళకరములగు-లేక-మంగళములయొక్క, విలాసే=విలాసములు గలవాఁడును-శుభలీల లన్నియుఁ గలవాఁడనుట, కున్ద .. హాసే-కున్ద=మొల్లలవంటియు, మన్దార=కల్పవృక్షమువంటియు, హాసే=నవ్వుగలవాఁడును, ముని .. భానౌ-ముని=మునులు అనెడి, సరసిజ=తామరలకు, భానౌ=సూర్యుఁడైనవాఁడును, అగు, నన్ద .. సూనౌ-నన్దగోపాల=గొల్లవాఁడైన నందునియొక్క, సూనౌ=కుమారుఁడగు శ్రీకృష్ణమూర్తియందు, మమ=నాయొక్క, చిత్తం=మనస్సు, తత్ .. వృత్తంసత్-తత్=ఆనందకుమారునియొక్క, పద=పాదములకు, ఆయత్త=అధీనమైన, వృత్తంసత్=వ్యాపారముగలదియగుచు, నివసతు=ఉండుఁగాత-నందకుమారునే చింతించుచు అతనియందే వర్తించుచుండుఁగాక యనుట 'యౌవనోల్లాసికాయుఁడు' గావుననే వ్రజమందలి 'యువతి' యౌవనవతులకు సహాయుఁడైనాఁడనుట. ఆయువతులకు ముఖ్యులై భర్తలుండఁగా సహాయుఁడైకృష్ణుఁడున్నాఁడని అనఁగా వారలకు విటకాఁడైనవాఁడని-యాశయము. 'సకలశుభవిలాసుం' డనుటచే శుభప్రదుఁ డనియు 'కున్దమన్దారహాసుఁ' డనుటచేఁ గరుణాళుఁ డనియు నర్థము ఇట్టిసామాన్యుఁ డయ్యు 'మునిసరసిజభానుఁడు' అగుపరుఁడే యగునని భావము

చ॥ వ్రజయువతీసహాయు నతిరాజితయౌవనకాయు మానిచి
త్తజలజమిత్రు విశ్వజనతానుతిపాత్రు వినీలగాత్రుఁ దో
యజదళనేత్రుఁ గుందనిభహాసు శుభైకదయావిలాసునిన్
సుజనహితుం దదంఘ్రిరతిఁ జొప్పడునామతి నామతించెదన్. 48

తా॥ యౌవనవతులగు గోపికలకు వలపుకాఁడై, యౌవనముచే మేను విలసిల్ల, సకలశుభలీలలు నెఱపుచు, మొల్లలవలెను మందారవృక్షమువలెను తెల్లనైననవ్వు మొగమునఁ దొలఁకాడ, మునులకెల్లను తామరలకు సూర్యుండుఁబోలె నుల్లాసము గలిగించుచు, నందగోపాలునికి కొమరుఁడై కొమరారుశ్రీకృష్ణుని పదారవిందములయందే నామనస్సు లీనమై నెలకొనియుండును గాత.

శ్లో॥ అరణ్యానీ మార్ద్రస్మితమధురబిమ్బాధరసుధా
సరణ్యా సంక్రాన్తై స్సపది మదయ న్వేణునినదైః।
ధరణ్యా సానన్దోత్పులక ముపగూఢాఙ్ఘ్రికమలః
శరణ్యానా మాద్య స్స జయతు శరీరీ మధురిమా॥ ౪౯

టీ. ఆర్ద్ర సరణ్యా-ఆర్ద్ర=సరసమైన లేక క్రొత్తదైయైన, స్మిత=చిఱునగవు చేత, మధుర=మనోహరమైన, బిమ్బాధర=దొండపండువంటి యధరమందలి, సుధా= అమృతముయొక్క, సరణ్యా=ప్రవాహముతోడ, సంక్రాన్తైః=సంక్రమించినవి-కూడు కొన్నవి, అగు,వేణునినదైః=వేణునాదముల చేత, సపది=తోడనే, అరణ్యానీం=పెరడ విని,మదయన్=విజృంభింపఁజేయునదియు,క్రొమోళ్లు-చిగురుచ్చుట మొదలైనవానిచే బృందా రణ్యము నతిశయింపఁజేయున దనుట-అధరమో దొండపండువంటిది అందును ఆర్ద్రస్మిత ముచే మదురమైనది కాఁబట్టి యమృతప్రవాహ మొలుకునది. అట్టియమృతప్రవాహము తోఁగూడుటచేత నే వేణునినదములుఅరణ్యమును'సపది'తోడనే విజృంభింపఁజేయునవని భావము ధరణ్యా=భూమిచేత-భూదేవిచేతిననుట, సాన లకంయథాతథా-స+ఆనం ద+ఉత్పులకమ్=ఆనందముతోడను దానిచే వెలికి పిక్కటిల్లినపులకలతోడనుగూడినట్లు గా, ఉప . కమలః-ఉపగూఢ=ఆలింగనము సేయఁబడిన, అఙ్ఘ్రికమలః=పాదపద్మములు గలదియును శ్రీకృష్ణునిపాదపద్మములు సోఁకఁగా భూదేవికి ఆనందమును దానిచే పులక లును బుట్టెననుట శరణ్యానామ్=రక్షకులలోపల, ఆద్యః=మొదటిదియును,శరీరీ=శరీర ముగలదియును-మనుష్యాకృతిని పొందినదియనుట,అగు,సః=ఆ-ప్రసిద్ధమైన,మధురిమా= సౌందర్యము-శరీరమును దాల్చినసౌందర్యమే యనఁదగు శ్రీకృష్ణమూర్తి యనుట-శ్రీ కృష్ణుని నిరతిశయసౌందర్యవిభవమునుచూడఁగా కృష్ణుఁడుగాఁడు శరీరముకయికొన్న సౌందర్యమే యనఁదగు నని భావము, జయతి=సర్వోత్కృష్టమై వర్తించుచున్నది

మ స్మితబింబాధరమాధురీకలితవంశీనాదమోదంబుచే
నతివిస్ఫూర్తిని గాననం బలరఁ బాదాంభోజసంసక్తిచే
క్షితి రోమాంచము గాంచెనో యని వితర్కింపం బ్రవర్తించున
చ్యుతుఁ డుద్యన్మధురాభిరూప్యమున సర్వోత్కృష్టుఁడై వర్తిలున్.

తా సొగసైనచిఱునవ్వుతోఁగూడి దొండపండువలె ఎఱ్ఱనైయొప్పు నధరమందలి యమృతప్రవాహముతోఁగూడినవేణుధ్వనులచేబృందారణ్యమునుతోడనే యుల్లసిల్లఁజే యుచు, పయినిసోఁకు తనపాదకమలములను ఆనందముతోడిగగ్గురుపాటున భూమియుఁ గౌఁగిలించుకొనఁగా, రక్షకములకెల్ల మొట్టమొదటివాఁడై, రూపము నొందినసౌంద ర్యమే యయినశ్రీకృష్ణమూర్తి సర్వోత్కర్షముతో వర్తించుచున్నాఁడు.

శ్లో॥*ముగ్ధం స్నిగ్ధం మధురమురలీమాధురీధీరనాదైః
కారం కారం కరణవివశం గోకులవ్యాకులత్వమ్ ।

* ఈశ్లోకము ఒకానొకప్రతియందే కనుపట్టుచున్నది సవ్యాఖ్యానము లగు ప్రతులందును గానిపింపదు, కావున దీనికి తెనుఁగుకవియుఁ బద్యము రచించినవాఁడుగాఁడు.

శ్యామం కామం యువజనమనోమోహనం మోహనాఙ్గం
చిత్తే నిత్యం నివసతు మహో వల్లవీవల్లభం నః॥ 50

టీ. ముగ్ధం=మనోజ్ఞమైనదియు, స్నిగ్ధమ్=స్నిగ్ధమైనది-స్నిగ్ధమైనకాంతిగలదియనుట-లేక స్నేహస్వభావము గలదియు,మధుర నాదైః-మధుర=మనోహరమైన,మురళీ=పిల్లఁగ్రోవియొక్క, మాధురీ=తీయఁదనముచేత, ధీర=దిట్టయైన - అతిశయించిన, నాదైః=ధ్వనులచేత-పిల్లఁగ్రోవియొక్క మిక్కిలియింపైనధ్వనులచేత ననుట, కరణవివశం యథాతథా-కరణ=ఇంద్రియములు, వివశం యథాతదా=పరవశమగునట్లు, గోకులవ్యాకులత్వమ్ - గోకుల=వ్రేపల్లెయొక్క-వ్రేపల్లెయందలి గోగోపగోపికలయొక్క, వ్యాకులత్వమ్=ఆకులపాటును, కారంకారం=చేయుచున్నదియు, శ్యామం=నల్లనైనదియు, కామం=మిక్కిలియు, యువ మోహనమ్-యువజన=యౌవనవంతులయొక్క, మనో=మనస్సులను-మగవారి మనస్సులనుగూడ ననుట, మోహనం=మోహింపఁజేయునది-నిరవధికసౌందర్యముచేత మగవారినిగూడ వలపించునదియు, మోహన+అఙ్గమ్=మోహమును బుట్టించునట్టి అవయవములుగలదియు, వల్లవీవల్లభమ్-వల్లవీ=గొల్లపడఁతులకు, వల్లభమ్=ప్రియమైనదియు, అగు, మహః=కృష్ణాఖ్యతేజము, నః=మాయొక్క, చిత్తే=మనస్సునందు, నిత్యం=ఎల్లప్పుడును, నివసతు=నివసించును గాక.

తా మనోజ్ఞమై, నిద్దంపుఁగాంతులతోఁ గూడి,మధురములైన వేణుధ్వనులచేత వ్రేపల్లెలోనివారినెల్ల పారవశ్యము గలుగునట్లు ఆకులపఱచుచు,నల్లనై,యువతులకాంత్రను గూడ వలపించునంత సుందరమై, మనోహరమైనయవయవములతోఁ గూడి, గొల్లచెలువలకు మిక్కిలి ప్రియమైన శ్రీకృష్ణాఖ్యతేజము మాహృదయమందు ఎప్పుడును వెలుఁగుచుండును గాక

శ్లో॥ విదగ్ధగోపాలవిలాసినీనాం
సంభోగచిహ్నాఙ్కితసర్వగాత్రమ్ ।
పవిత్ర మామ్నాయగిరా మగమ్యం
బ్రహ్మ ప్రపద్యే నవనీతచోరమ్ ॥ 51

టీ విదగ్ధ విలాసినీనామ్-విదగ్ధ=సుందరులైన-లేకదిట్టలయిన, గోపాలవిలాసినీనామ్=గోపస్త్రీలయొక్క, సమ్భోగ గాత్రమ్-సమ్భోగచిహ్న=రతియొక్క గుఱుతులచేత,చిహ్నిత=గుఱుతిడఁబడినగోపస్త్రీలతో సంభోగించినగుఱుతులు గల సర్వ=సమస్తమైన,గాత్రమ్=శరీరము గలదియు-సర్వగాత్రమునను సంభోగచిహ్నములు ఉన్నవనుటచే నానావిధబంధములతోఁ గూడిన గాఢరతి వ్యంజితమగుచున్నది పవిత్రం=

---

ఇందు పదసారస్యమేకాని లీలాశుకునియర్థవైభవము చూపట్టదు. కాన యిది లీలాశుకప్రణీతము గాకుండవచ్చు ననియుఁ దోఁచుచున్నది.

పాపనహైరుదియు, ఆమ్నాయగిరాం=వేదాంతవాక్యములకు, అగమ్యం=పొంద నలవి గా నిదియు, నవనీతచోరమ్-నవనీత=వెన్నను, చోరం=దొంగిలించునదియు, అగు, బ్రహ్మ= శ్రీకృష్ణాఖ్యపరబ్రహ్మమును, ప్రపద్యే=భజించుచున్నాను గోపాలవిలాసినులు విదగ్ధలు అగుటచేతనే తమ గోపకులనుగూడ సరకు సేయక ఏమఱించి కృష్ణునితోఁ గూడిరని హృదయము గోపకులభార్యలతో సంభోగించుట యనుజారత్వదోషము గలవాఁడయ్యు 'జారచోరశిఖామణి' అన్నట్లు 'పవిత్రుఁ డే' యగుననియు, వేదాంతములకును అందరానివాఁడయ్యు వెన్నలు దొంగిలించునట్టి కేవలుఁడు నగు ననియు పరత్వవిభవమును అవతారప్రయుక్తలీలాసూచితమైన సౌలభ్యసౌభాగ్యమును తెలియునది

మ. నవలావణ్యవిలాసినీనికరనానానాబంధసంబంధసం
భవదర్ధాంకశరీరు విశ్వపరమామ్నాయాంతవాచోవిధే
యవిహారుకా నవనీతచోరుని బవిత్రాచారసంచారునిన్
భువనాధారుని శాంతిసారుని నిసుం గొ బూజింతు నెల్లప్పుడున్. 51

తా. నేనుపుక త్తెలగు గొల్లమిటారులతో రతికేళిసలిపినచిన్నెలుశరీరమునం దంతయు ఐన్నెఁజూప పవిత్రుఁడై, వేదాంతవాక్యముల కందరానివాఁడయ్యు వెన్నలు దొంగిలించులీలలు నెఱపుచు పరబ్రహ్మమై యొప్పు శ్రీకృష్ణుని భజించుచున్నాను.

అవ. ఒకానొక గోపికయెడ శ్రీకృష్ణుఁడు చూపిన యాశ్చర్యలీలను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ అన్తర్గృహే కృష్ణ మవేక్ష్య చోరం
బద్ధ్వా కవాటం జననీం గతైకా।
ఉలూఖలే దామనిబద్ధ మేనం
తత్రాపి దృష్ట్వా స్తిమితా బభూవ ॥ 52

టీ. ఏకా=ఒకతె-ఒకానొకగోపిక, అన్తర్గృహే=లోపలియింటను-ఇంటిలోఁగిటను, చోరం=నవనీతాదులను దొంగిలించుచున్నవాఁడైన, కృష్ణం=శ్రీకృష్ణుని, అవేక్ష్య=చూచి, కవాటం=తలుపును, బద్ధ్వా=బంధించి-లోపలనుండి బయటికి కృష్ణుఁడు తప్పించుకొని రాకుండునట్లుతలుపు ఈవలిగడియవైచి యనుట,జననీంప్రతి=(శ్రీకృష్ణుని తల్లి) యశోదనుగూర్చి, గతాసతీ=పోయినదగుచు, తత్రఅపి=అక్కడఁగూడ-ఆయశోదయింటియందుఁగూడ, ఉలూఖలే=ఱోటియందు, దామనిబద్ధం-దామ=త్రాటిచేత, నిబద్ధం=కట్టఁబడిన, ఏనం=వీనిని-తనయింట చూచి తలుపుగడియ వైచివచ్చినయాకృష్ణునినే, దృష్ట్వా=చూచి, స్తిమితా=నిశ్చేష్టురాలు, బభూవ=ఆయెను-తన యింటిలోఁగిట దొంగతనముతో చిక్కుకొని యున్నాఁడు గదా-ఇది తల్లి యగు యశోదకుఁ దెలిపి

తోడ్కొనివచ్చి కృష్ణుని దొంగతనముగా రూపింపవచ్చునని తలఁచి యశోదయింటికి రాఁగా అక్కడను తోటఁ గట్టఁబడియుండుటను చూచి యాశ్చర్యపరవశయై భ్రమను పడి నిలిచె నని యర్థము.

చ. నిలయములో నొక ర్తు నవనీతహరుఁ డగు హరిఁ గాంచి గట్టిగాఁ
దలుపు బిగించి యక్కొడుకుఁ దల్లికిఁ జెప్పఁగఁ బోయి యందులూ
ఖలగుణబద్ధుఁ డౌనతనిఁ గన్గొని యూఱడి వచ్చి రిత్తబా
నలు గని సారె కేక లిడ నవ్వ ర్తిలునాబలుదంటఁ గొల్చెదన్. 52

తా. ఒకానొకగోపిక తనయింటిలోఁగిట కృష్ణుఁడు వెన్న దొంగిలించుచుండఁగాఁ జూచి వాఁడు తప్పించుకొని పోకుండునట్లు ఆలోఁగిలితలుపు మూసి యశోదాదేవికిఁ జెప్పి చూపుటకై యామె యింటికిఁ బోవఁగా అచ్చటను ఆకృష్ణుఁడే తోటను గట్టఁబడి యుండఁగాఁ జూచి ఆశ్చర్యపరవశయై యేమియుఁ దోఁపక యుండెను

అవ—శ్రీకృష్ణునిశైశవమందలిమానుషలీలను వర్ణించుచున్నాఁడు

శ్లో॥ రత్నస్థలే జానుచరః కుమారః
సఙ్క్రాన్త మాత్మీయముఖారవిన్దమ్ ।
ఆదాతుకామ స్త దలాభ ఖేదా
ద్విలోక్య ధాత్రీవదనం రురోద ॥ 53

టీ జానుచరః-జాను=మోఁకాళ్లచేత, చరః=సంచరించుచున్న, కుమారః=బిడ్డఁడగు శ్రీకృష్ణుఁడు, రత్నస్థలే=రతనములు దాపఁబడినప్రదేశమునందు-రతనంపునెలకట్టునందు, సఙ్క్రాన్తం=తగులుకొన్న-ప్రతిబింబించిన యనుట. ఆత్మీయ.. విన్దమ్-ఆత్మీయ=తనదైన, ముఖ+అరవిన్దమ్=ముఖకమలమును, ఆదాతుకామః=గ్రహింపఁగోరినవాఁడగుచు-రత్నస్థలమందు మోఁకాలితో జరుగుచుఁ బోవఁగా అందుఁ దామరవంటితన మొగము ప్రతిఫలించెననియు దానిని శిశువుగావున ఒకతామర యని తలఁచి పట్టుకొనఁ గోరినవాఁడై, తత్+అలాభ ఖేదాత్-తత్=ఆ ప్రతిబింబించినముఖారవిందముయొక్క, అలాభ=అప్రాప్తివలననైన-లభింపమిచేతఁ గలిగిన, ఖేదాత్=వగపువలన-ధాత్రీవదనం ధాత్రీ=దాదియొక్క, వదనమ్=మొగమును, విలోక్య=చూచి, రురోద=ఏడ్చెను.

మ. ఘనరత్నస్థగితావనిన్ నిజముఖాకారంబు పద్మాకృతిం
గనుపట్టం గని నవ్వి తద్గ్రహణకాంక్షం జిన్నికేల్ సాఁచి చే
రనిఖేదంబున జానుయానము దలిర్పన్ దాని నీక్షించి కా
వనుచుం బో రిడునందనందనుని మాయాడింభకుం గొల్చెదన్. 53

తా. బాలకుండగు చిన్నికృష్ణుఁడు రత్నములు దాపిన నేలకట్టునందు మోఁకాళ్లచే జరుగుచుఁ బోవఁగా అందుఁ దామరవంటి తన మొగము ప్రతిఫలించుటఁ జూచి దాని నిసుగుకటచే ఒక తామరగాఁ దలఁచి పట్టుకొనఁ గోరఁగా అది చిక్కకుండుటచే దుఃఖము కలిగి వాడిమొగమును గాంచి యేడ్చెను

శ్లో॥ ఆనన్దేన యశోదయా సమదనం గోపాఙ్గనాభిశ్చిరం
సాశఙ్కం బలవిద్విషా సకుసుమైః సిద్ధైః పృథివ్యాకులమ్ ।
సేర్ష్యం గోపకుమారకైస్సకరుణం పౌరైర్జనైస్సస్మితం
యో దృష్టః స పునాతు నో మురరిపుః ప్రోత్క్షిప్తగోవర్ధనః ॥ 54

టీ॥ యశోదయా=యశోద చేత, ఆనన్దేన=ఆనందముతోడను, గోప+అఙ్గనాభిః=గోపస్త్రీలచేత, సమదనం యథాతథా=మన్మథునితోఁ గూడుకొన్నట్లును-మన్మథవికారముతోడను, బలవిద్విషా=దేవేంద్రునిచేత, చిరం=తడవుగాను, సాశఙ్కమ్=శంకతోఁ గూడుకొన్నట్లును-కృష్ణుఁడేమి సామాన్యుఁడా అతిశయుఁడా అను శంకతోడ ననుట, సకుసుమైః=పువ్వులతోఁ గూడిన, సిద్ధైః=సిద్ధులచేత- సిద్ధులచే పువ్వులతోడను అనుట, పృథివ్యా=భూమిచేత, ఆకులం=కలఁగినట్లును-కలఁతతోడను-పర్వతమును ఎత్తెడు ఉరవడికి కలఁత నొందియనుట, గోపకుమారకైః=గొల్లపిల్లవాండ్రచేత, స+ఈర్ష్యమ్=అసూయతోఁ గూడినట్లును-మనకంటె వీఁడు అతిశయుఁ డయ్యెనుగదా అని అసూయతోడను అనుట, పౌరైః=పురజనులచేత, సకరుణం=దయతోఁ గూడినట్లుగాను-బాలుఁడు పెద్దకొండనెత్తి యేమికష్టపడునో అను జాలితోడననుట, జనైః=తక్కినజనులచేత, సస్మితం=నవ్వుతోఁ గూడినట్లును-నవ్వుతోడను, యః=ఎవఁడు, దృష్టః=చూడఁబడెనో, ప్రోత్క్షిప్తగోవర్ధనః-ప్రోత్క్షిప్త=చక్కఁగా పైకి ఎత్తఁబడిన, గోవర్ధనః=గోవర్ధనపర్వతము గలవాఁడైన-గోవర్ధనపర్వతమును పొడవుగా ఎత్తినవాఁడైన, సః=ప్రసిద్ధుఁడైన, మురరిపుః=శ్రీకృష్ణమూర్తి, నః=మమ్ము, పునాతు=పవిత్రులను జేయుఁగాత

చ. ముదమున నంద గోపికలు మోహమునన్ జనపాళి నవ్వునం
త్రిదశవిభుండు సాధ్వసమతిన్ విరివానల సిద్ధపుంగవుల్
పొదలినయాకులత్వమున భూమియు గోపకుమారు లేపునన్
సదయతఁ బౌరులుం గన రసాధర మెత్తినచక్రి ప్రోచుతన్. 54

తా. శ్రీకృష్ణుఁడు గోవర్ధనపర్వతమును ఎత్తఁగా ఆనందముతో యశోదయు, మన్మథవికారముతో గోపికలును, వీఁడేమి సామాన్యుఁడు కాఁడు కాఁబోలునని శంకతో దేవేంద్రుఁడును, మెప్పుచే పువ్వులు చల్లుచు సిద్ధులును, కొండనెత్తిన యురవడికి కలఁతపడి భూమియు, మనకంటె మించినవాఁడయ్యెను గదా యని అసూయతో గొల్లపిల్ల

వాండ్రును, అయ్యో పసిబాలుఁ డెంతకష్టమో యని జాలితో పురజనులును, పసిబాఁడు అని నవ్వుచు తక్కినజనులును మాఁచిరి అట్లు చూడఁబడిన శ్రీకృష్ణుఁడు మమ్ముఁ బవిత్రులను జేయుఁగాక!

అవ కవి తనకు భగవంతునికృష్ణావతారమందును అందును కృష్ణునిబాల్యలీలలయందు నే మిక్కిలియు తాత్పర్యము గలదు అని చెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఉపాసతా మాత్మవిదః పురాణాః
పరం పుమాంసం నిహితం గుహాయామ్ ।
వయం యశోదాశిశుబాలలీలా
కథాసుధాసిన్ధుషు లీలయామః ॥ 55

టీ- పురాణాః = పూర్వికులైన, ఆత్మవిదః=ఆత్మస్వరూపమును దెలిసినవారు-తత్త్వవేత్తలు, గుహాయాం=హృదయమందు-దహరాకాశమందు, నిహితం=ఉంపఁబడిన వాఁడగు-హృదయమధ్యంబున పరమాత్మస్వరూపముగా వెలుఁగుచున్నవాఁడైనయనుట, పరం పుమాంసమ్=పరమ పురుషుని,'పరం పరస్మాత్' అనుపాఠమున-పరస్మాత్=పరమున కన్నను-పరం=పరమయిన తత్త్వమును అనుట, ఉపాసతాం=ఉపాసింతురుగాక-ఆత్మస్వరూపవిదులు పరమాత్మస్వరూపమును కనుఁగొని యుపాసించిన నుపాసింపనీ, వయం=మేము, ఆత్మస్వరూపమును దెలియని సామాన్యులమైన మేము, యశోదా సిన్ధుషు-యశోదా=యశోదయొక్క, శిశు=సిసువైన కృష్ణునియొక్క, బాలలీలా=బాలక్రీడలనుసంబంధించిన, కథా=కథ లనెడి, సుధాసిన్ధుషు=అమృతనదులయందు- అమృతప్రవాహములవలె అత్యంతభోగ్యము లైన శ్రీకృష్ణుని బాలక్రీడాచరిత్రములందు, లీలయామః=విహరించుచున్నాము పరస్వరూపము మాకు వలదు,సౌలభ్యప్రయుక్తమై శ్రీకృష్ణాఖ్యమైన అవతారరూపమే మాకు ప్రియ మని భావము.

మ దహరాకాశనివాస మాంపగము నాత్మజ్ఞాను లీక్షించి ప్ర
త్యహముం గాంతురు గాక నే నలయశోదాబాలలీలాసుధా
లహరీవీచిపరంపరం గదిసి కోల్లల్ గాఁగఁ గ్రీడించున
న్నహానప్రౌఢిఁ జెలంగుడెందమున నానందంబు సంధించెదన్. 55

తా పూర్వులైన పరతత్త్వవిదులు హృదయమందలి దహరాకాశమున నున్న పరమపురుషుని పరమాత్మస్వరూపమును ఉపాసించిన నుపాసింతురుగాక మేమో సౌలభ్యముచే యశోదకు చిన్నిబాలుఁడై యవతరించి శ్రీకృష్ణునిబాలక్రీడాచరిత్రము లనెడి అమృతప్రవాహములందే నోలలాడెదము.

అవ శ్రీకృష్ణునియం దాసక్త యైనయొకగోపికపారవశ్యమును జెప్పుచున్నాఁడు

శ్లో॥ విక్రేతుకామా కిల గోపకన్యా, మురారిపాదార్పితచిత్తవృత్తిః।
దధ్యాదికం మోహవశా దవోచ,ద్గోవిన్ద దామోదర మాధవేతి॥56

టీ దధి+ఆదికమ్=పెరుఁగు మొదలగువానిని, విక్రేతుకామా=విక్రయింపఁగోరిక గల, గోపకన్యా=ఒక గొల్లకన్నియ, మురారి వృత్తిః-మురారి=శ్రీకృష్ణునియొక్క, పాద=పాదములందు, అర్పిత=సమర్పింపఁబడిన,చిత్తవృత్తిః=మనోవ్యాపారముగలదియై శ్రీకృష్ణునియడుగులే చింతించుచున్నదైయనుట,మోహవశాత్=(కృష్ణునియందలి) మోహముවలన, గోవిన్ద=గోవిందా అనియు, దామోదర=దామోదరా యనియు, మాధవ ఇతి= మాధవా అనియు, అవోచత్ కిల=పలికెనఁట, పెరుఁగు అమ్మునపుడు పెరుఁగో యని పలుకక 'గోవిందా మాధవా' యని మోహపారవశ్యముచేఁ బలికిన దని యర్థము

మ నవలావణ్యవిలాసినీతిలక మాకానందంబునన్ నందనం
దనపాదార్పితచిత్తవృత్తి మరలింకపక నేరకే వీటిలో
నవనీతాదిక మమ్ముచో మఱపుఁజెంకదం బౌరులం గాంచి మా
ధవ గోవింద ముకుంద కృష్ణ యను సుకద్యన్మోహవిభ్రాంతితోన్. 56

తా ఒకగోపకన్య వ్రేపల్లెయందు పెరుఁగు మొదలగువానిని అమ్మఁగోరి శ్రీకృష్ణునిపాదంబులయందే తనమనంబు తగులువడి మోహము మించఁగా పెరుఁగో పెరుఁగు అనుటకు మాఱుగా గోవిందా దామోదరా మాధవా యని పలుకుచుఁ దిరిగెనఁట

అవ శ్రీకృష్ణుఁడు దొరకఁగూడినచోటులు మూఁటిని జెప్పుచున్నాఁడు

శ్లో॥ఉలూఖలం వా యమినాం మనో వా
గోపాఙ్గనానాం కుచకుట్మలం వా।
మురారినామ్నః కలభస్య నూన
మాలాన మాసీ త్త్రయ మేవ భూమౌ॥ 57

టీ మురారినామ్నః-మురారి=శ్రీకృష్ణుఁడనెడి, నామ్నః=పేరుగల, కలభస్య= ఏనుఁగుగున్నకు,ఉలూఖలంవా=ఱోలుగాని, యమినాం=మునులయొక్క,మనోవా=మనస్సుగాని, గోపాఙ్గనానాం=గోపస్త్రీలయొక్క, కుచకుట్మలం వా=చనుమొగ్గగాని-మొగ్గలవంటిచన్నులుగాని- ఇటజాత్యేకవచనము, భూమౌ=భూమియందు, త్రయమేవ=(ఈ-)

మూఁడే, ఆలానం=కట్టుఁగంబము, ఆసీత్=ఆయెను, నూనం=నిశ్చయము-మురారిని కలభ మనుటచే కలభమువలె నిరంకుశమైనవిహారము గలిగియుండుటను దెలియునది అట్టివానికి కట్టుఁగంబములవంటివి మూఁడే కాన మఱియొకచోట నది చిక్కుపడదు గాన కానరాదని భావము యశోదకు వాత్సల్యముచేతను మునులకు మనోనిగ్రహాదులంబట్టియు గోపికలకు మోహామువలనను జిక్కినాఁడని తెలియునది

చ. మునిజనమానసాంబురుహకోశముఁ బశువాలకబాలికామణీ
స్తనవనజాతకోరకవితానములూఖలముఁ మురారిమోహనకలభంబు నిల్పుటకు నైన విలసిల్లినకట్టుఁగంబముల్
దనరెను నొండురెండు నివి దక్క ధరాస్థలిఁ గల్గనేర్చునే. 57

తా యశోదయింటిఱోలును, మునుల మనస్సులును, గోపికల చనుమొగ్గలును, అనెడి యీమూఁడే శ్రీకృష్ణుఁ డనెడి యేనుఁగుగున్నకు కట్టుఁగంబములు. మఱొకచోట అది కట్టువడ దనుట నిక్కము

అవ. వటపత్రమున శయనించువైఖరిని జెప్పుచున్నాఁడు

శ్లో॥ కరారవిన్దేన పదారవిన్దం, ముఖారవిన్దే వినివేశయన్తమ్।
వటస్య పత్రస్య పుటే శయానం, బాలం ముకున్దం మనసా స్మరామి॥

టీ. కర+అరవిన్దేన-హస్తకమలముచేత=తామరవంటిచేయిచేత, పదారవిన్దమ్=అడుగుఁదామరను-తామరవంటి యడుగును, ముఖ+అరవిన్దే=మోముఁదామరయందు-తామరవంటి మొగమునందు, వినివేశయన్తం=చొనుపుచున్నవాఁడును, వటస్య=మఱ్ఱియొక్క, పత్రస్య=ఆకుయొక్క, పుటే=దొన్నెయందు-దొన్నెవలె నడుమ పల్లముగానున్న మఱ్ఱియాకునందు, శయానమ్=శయనించువాఁడును, బాలం=బాలుఁడును, అగు, ముకున్దమ్=కృష్ణుని, మనసా=మనస్సుచేత, స్మరామి=స్మరించుచున్నాను

శా. కేలుందామరచేఁ బదాబ్జ మెలమిం గీలించి నెమ్మోముపై
హాళిన్ నిల్పి వటప్రవాళమృదుశయ్యం బొల్చునబ్బాలునిన్
లీలాలోలవిశాలలోచనుని లాలిం బెట్టి లాలించుచున్
జోలల్ వాడుయశోదభాగ్యమున కే జోహారు గావించెదన్. 58

తా కరకమలమునఁ బాదకమలమునుబట్టి ముఖకమలంబునఁ జొనుపుచు వటపత్రంబునఁ బవ్వళించు బాలుండైన ముకుందుని మనంబున స్మరించుచున్నాను.

అవ శ్రీకృష్ణుఁడు ఒకప్పుడు నిజపరత్వసూచకముగా కలలోఁ బలికినమాటలను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ శమ్భో స్వాగత మాస్యతా మిత ఇతో వామేన పద్మాసన
క్రౌఞ్చారే కుశలం సుఖం సురపతే విత్తేశ నో దృశ్యసే।
ఇత్థం స్వప్నగతస్య కైటభజిత శ్శ్రుత్వా యశోదా గిరః
కిం కిం బాలక జల్పసీతి రచితం ధూధూకృతం పాతు నః॥ 59

టీ హే శమ్భో=ఓశివుఁడా, స్వాగతం=స్వాగతము పద్మాసన=ఓబ్రహ్మా, ఇతః ఇతః=ఇటు ఇటు-ఈప్రక్క, వామేన=దాపల, ఆస్యతామ్=కూర్చుండుట సేయఁబడును గాక-కూర్చుండుమా యనుట, హేక్రౌఞ్చారే=ఓయికుమారుఁడా, కుశలం=కుశలమా, హేసురపతే=ఓయియింద్రుఁడా, సుఖం=సుఖమా ఏమి, హేవిత్తేశ=ఓకుబేరుఁడా, నోదృశ్యసే=మాడఁబడవు-కనఁబడవేమి యనుట, ఇత్థం=ఈప్రకారముగా, స్వప్నగతస్య-స్వప్న=కలను, గతస్య=పొందిన-కలగనుచున్న, కైటభజితః=కృష్ణునియొక్క, గిరః=వాక్యములను, యశోదా=యశోదాదేవి, శ్రుత్వా=విని, హేబాలక=ఓరిబాలకుఁడా, కిం కిం=ఏమియేమి, జల్పసి=గొణఁగుచున్నావు ఇతి=అని, రచితం=చేయఁబడిన - యశోద చేసిన, ధూధూకృతమ్=ధూధూకారము, నః=మమ్ము, పాతు=రక్షించునుగాక.

మ హరరా రమ్ము శుభంబె డాపలను భాగ్యపాధీశ కూర్చుండుమా
పరిణామంబె కుమార యింద్ర సుఖమే ధనపాలత్వ వీక్షింప మే
సరణిన్ నిన్ననఁగా యశోద విని వత్సా యేమి యే మంచు ని
ద్దురమబ్బానినకృష్ణుపై నిడినధూధూకారముల్ ప్రోచుతన్ 59

తా ఒకప్పుడు శ్రీకృష్ణుఁడు కలగనుచు ఆకలలో 'ఓశివుఁడా! నీకు స్వాగతము. ఓబ్రహ్మా! ఇటుదాపలిప్రక్క కూర్చుండుము కుమారుఁడా! నీకుఁగుశలమా? దేవేంద్రా! నీకు సుఖమా? కుబేరా! కనఁబడవేమి?' అని పలుకుచుండఁగా యశోద విని 'నాయనా! ఏమేమి గొణఁగుచున్నావు? ధూధూ ఊరకుండుము! చిరకాలముజీవింపుము., అని చేసిన ధూధూకారము మమ్ము రక్షించుఁగాక

అవ ఒకప్పుడు యశోదకును శ్రీకృష్ణునకును జరిగినసంవాదముఁ జెప్పుచున్నాఁడు

శ్లో॥ మాతః, కిం యదునాథ, దేహి చషకం, కిం తేన, పాతుం పయ
స్తన్నా స్త్యద్య, కదా స్తివా, నిశి, నిశా కా, వాన్ధకారోదయః।
ఆమీల్యాక్షియుగం నిశా ప్యుపగతా దేహీతి మాతు ర్ముహు
ర్వక్షోజాంశుకకర్షణోద్యతకరః కృష్ణ స్స పుష్ణాతు నః॥ 60

టీ. హేమాతః=ఓతల్లీ-ఇది కృష్ణునివాక్యము, యదునాథ=కృష్ణా! కిం=ఏమి-ఇది యశోదవాక్యము (కృష్ణ) చషకం=పానపాత్రను, దేహి=ఇమ్ము (యశో) తేన=ఆ

పానపాత్రిచేత, కిం=ఏమి? (కృష్ణ) పయః=పాలను, పాతుం=త్రాగుటకొఱకు (యశో) తత్=ఆపాలు, అద్య=ఇప్పుడు, నాస్తి=లేదు (కృష్ణ)కదావా=ఎప్పుడు,అస్తి=కలదు. (యశో)నిశి=రాత్రియందు.(కృష్ణ)నిశా=రాత్రి,కావా=ఏది (యశో)అన్ధకార+ఉపయః-అన్ధకార=చీఁకటియొక్క, ఉపయః= తోఁపిక-ఇట్లుయశోద చెప్పఁగా,అక్షియుగం=కనుదోయిని, ఆమీల్య=మూసికొని, నిశాఅపి=రాత్రియును, ఉపగతా=వచ్చినది, దేహి ఇతి=(పానపాత్రను) ఇమ్ము అని, ముహుః=మాటికిని మాతుః=తల్లియైనయశోదయొక్క, పయోజ+అంశుక=పయ్యెదయొక్క,కర్షణ=లాగుటయందు,ఉద్యతకరః-ఉద్యత=ఉద్యుక్తమైన, కరః=హస్తముగలవాఁడగు, సః=ప్రసిద్ధుఁడైన, కృష్ణః = శ్రీకృష్ణమూర్తి, నః= మమ్ము, పుష్ణాతు=పోషించుఁగాక-రాత్రియనఁగా చీఁకటిపచ్చుట అని యశోద చెప్పఁగా కన్నులు మూసికొని చీఁకటి వచ్చినది పాలగిన్నె నిమ్మన్నాఁ డని తెలియునది.

ఉ. అమ్మ, యిదేమిరా యదుకులాగ్రణి, గిన్నె యొసంగు, మేల, పా
లిమ్ముగఁ ద్రావ, లే దిపు, డవెప్పుడు, రే,యది యెట్టి, దంధకా
ర మ్మగు నన్నఁ గన్మొగిచి రాతిరి వచ్చెను వేగ పాలు తే
తె మ్మని తల్లిపైఁట వడిఁ దీయుముకుందుఁడు నన్నుఁ బ్రోచుతన్.

తా. ఓతల్లీ! యదుకులనాథా! ఏమి? పానపాత్రనిమ్ము, అదియెందుకు? పాలుత్రాగుటకు, పాలిప్పుడులేదు, మ రెప్పుడుకలుగును, రాత్రి, రాత్రి యనఁగా నేమి? చీఁకటి వచ్చుట, అనితల్లిచెప్పగా కన్నులు రెండును మూసికొని 'రాత్రివచ్చినది పాలగిన్నె ఇమ్ము' అని తల్లిపైఁటచెఱఁగును చేతఁబట్టి లాగుశ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాత!

అవ. శ్రీకృష్ణుఁడు మాగ్ధ్యము నటించునొకలీలను జెప్పుచున్నాఁడు

శ్లో॥ కాళిన్దీపులినోదరేషు ముసలీ యావద్గతః ఖేలితుం
తావ త్కార్పరికం పయః పిబ హారే వర్ధిష్యతే తే శిఖా
ఇత్థం బాలతయా ప్రతారణపరాః శ్రుత్వా యశోదాగిరః
పాయా న్నః స్వశిఖాం స్పృశన్ ప్రముదితః క్షీరేర్ధపీతే హరిః ॥ 61

టీ. ముసలీ=బలరాముఁడు, కాళిన్దీ రేషు-కాళిన్దీ=యమునానదియొక్క, పులిన=ఇసుకదిన్నెలయొక్క, ఉదరేషు=మధ్యప్రదేశములందు- ఖేలితుం=విహరించుటకు, యావత్=ఎంతపర్యంతము, గతః=పోయెనో,తావత్ =అంతలోపల-బలరాముఁడు యమునానదియిసుకదిన్నెలలో విహరించి వచ్చునంతలోపల ననుట, కార్పరికం=గిన్నెతో సంబంధించిన-గిన్నెయందలిదైన, పయః=పాలను, పిబ=త్రాగుము తే=నీయొక్క, శిఖా= సిగ, వర్ధిష్యతే= పెరుఁగును-పాలుత్రాగితివేని నీసిగ పెరుఁగు ననుట ఇత్థం=ఈప్రకారముగా, బాలతయా=బాలునిభావముచేత- బాలుఁడగుటనుబట్టి,ప్రతారణపరాః-ప్రతారణ=

పించుటయందు-పాలు త్రాగినచో సిగ పెరుఁగుననియూరక యే యబద్ధము చెప్పించిం చుటయందు, పరాః=ఆసక్తములైన, యశోదాగిరః=యశోద వాక్యములను, శ్రుత్వా=విని, ప్రముదితః సన్=మిక్కిలిసంతోషించినవాఁడగుచు, క్షీరే=పాలు, అర్ధ పీతేసతి=సగము త్రాఁగఁబడఁగా, స్వశిఖామ్-స్వ=తనయొక్క, శిఖాం=సిగను, స్పృశన్=తాఁకుచున్న వాఁడై న-పాలు త్రాగితిమే సిగ పెరిఁగెనా యని తెలపలె దానిని ముట్టిచూచుచున్న, హరిః=శ్రీ కృష్ణుఁడు, వః=మమ్ము, పాయాత్=రక్షించుఁగాత! యశోద కృష్ణుని ఇతరబాలుర తోపాటిగాఁ బలఁచి ఏమఱించి పాలు త్రాగింపఁజూచినదై బలరాముఁడు వచ్చునంతలో పాలు త్రాగుము లేకున్న వాఁడువచ్చి దానిని త్రాగివైచునని బెదరుచూపెననియు, పాలు త్రాగినయెడల సిగ పెరుఁగునని యబద్ధము చెప్పించించెననియు, కృష్ణుఁడు అది తెలిసియుఁ దెలియనివానివలె పాలగిన్నె యెత్తుకొని సగముపాలు త్రాగినంతటనే తనసిగ పెరిఁగెనా యని దానిని అంటిచూచుకొనె ననియు మౌగ్ధ్యనాటకము తెలియునది

ఉ॥ హేళితనూభవాపులినకేళిఁ జరించుబలుండు రాకమున్
బాలక పైఁడిగిన్నెఁగలకేపాల్ వెస నానుము గొప్ప వెండ్రుక
ల్గాలు నటన్న నందసతికేలాలనమాటల కుబ్బి సామపాల్
గ్రోలుచుఁ జుంచుఁ జూచికొను కేగోపకుమారుఁడు నన్నుఁ బ్రోచుతన్.

తా॥ యశోద కృష్ణునిఁ జూచి ‘ఓకృష్ణా! బలరాముఁడు యమునానదియిసుకదిన్నె లలో విహరింపఁబోయెను వాఁడు వచ్చునంతలోపల గిన్నెలోనిపాలు త్రాగుము మఱియును పాలు త్రాగినయెడల సిగ పెరుఁగును’ అని తన్ను బాలునిఁగా నెంచి పాలు త్రాగించుటకై ఏమఱించుమాటలు విని కృష్ణుఁడు తెలిసియు, తెలియనివానివలె గిన్నె దీసికొని సగము పాలు త్రాగినంతనే సిగ పెరిఁగెనాయని దానిని దడవిచూచుకొనెను ఇట్లు మౌగ్ధ్యలీలను నటించిన శ్రీకృష్ణుఁడు మమ్ముఁ బ్రోచుఁగాత!

అవ॥ యశోద ఒకప్పుడు కృష్ణుఁడుమన్ను దినెనని విని యతనిని ‘మన్నేలతింటివి’ వనఁగా నతఁడు ‘నేను మన్ను దినలేదు నానోరుచూడు’ మని నోరు తెఱచిచూపఁగా అందు పర్వతసముద్రములతోఁగూడిన ప్రపంచమును జూచినదయ్యు అది నిజ మని నమ్మక వేఱువిధముగా గ్రహించి అజీర్తి కలిగిన దని యాశీర్వదించుటను జెప్పుచున్నాఁడు

శ్లో॥ కైలాసో నవనీతతి క్షితి రయం ప్రాగ్జగ్ధమృల్లోష్టతి
క్షీరోదోఽపి నిపీతదుగ్ధతి లస త్స్మేరే ప్రఫుల్లే ముఖే।
మాత్రాఽజీర్ణధియా దృఢం చకితయా నష్టాఽస్మి దృష్టః కయా
ధూధూ వత్సక జీవ జీవ చిర మి త్యుక్తోఽవతా న్నో హరిః ॥ 62

టీ లసత్ స్మేరే-లసత్=ప్రకాశించుచున్న, స్మేరే=చిఱునగవుగల, ముఖే=శ్రీకృష్ణుని మెంగి ము-నోరుఅనుట, ప్రఫుల్లేసతి=మిక్కిలి వికసించినదికాఁగా-కృష్ణుఁడు నోరుతెఱచి చూపఁగా ననుట, కైలాసః=కైలాసపర్వతము, నవనీతతి=వెన్నవలె నాచరించుచున్నది ఇయం=ఈ, క్షితిః=భూమి, ప్రా . ప్తతి-ప్రాక్=పూర్వము, జగ్ధ=భక్షింపఁబడిన, మృల్ +లోష్టతి=మట్టిపెళ్లవలె నాచరించుచున్నది క్షీరోదః అపి=పాలసముద్రమును, నిపీతదుగ్ధతి-నిపీత=మిక్కిలి త్రావఁబడిన, దుగ్ధతి = పాలవలె నాచరించుచున్నది. అజీర్ణధియా=అఱుకము అనెడిబుద్ధిచేత, దృఢం=మిక్కిలి, చకితయా=భయపడినదైన, మాత్రా=తల్లియైనయశోదచేత, కయా=ఎవ్వతెచేత, దృష్టః= చూడఁబడినాఁడో, నష్టా=చెడినదానను, అస్మి=అగుచున్నాను- ఎవ్వతెకనుఁజూటు నాబిడ్డకుఁ దగిలెనో నేను చెడిపోతిని అని జాతీయము హేపుత్రక=ఓబిడ్డా, ధూధూ=ధూధూయని అనుకరణము, జీవజీవ=జీవింపుము జీవింపుము, ఇతి=అని, ఉక్తః=చెప్పఁబడినవాఁడైన, హరిః=శ్రీకృష్ణుఁడు, నః=మమ్ము, అవతాత్=రక్షించుఁగాక కైలాసాదులను నోటియందుఁజూచియు బాలుఁడనెడు బుద్ధిచేత వానినెల్ల నవనీతాదులుగా గ్రహించి అవి యెవ్వతెకన్ను పడెనో జీర్ణింపక యట్లె నిలిచియున్న వనుచు 'జీవజీవ'యని యశోద యాశీర్వదించె నని యర్థము జగత్తంతయు లోపలఁ గలవాఁ డని తెలియునది.

చ. వనిచిననవ్వునెమ్మొగముసన్ ధర భక్షితమృత్తుగాఁ బయో
వనధి నిపీతదుగ్ధసమవస్థితిగా రజతాద్రి వెన్నగాఁ
గని భ్రమఁ జెల్ల నేచెలువ గాంచెనో దృష్టిగ నంచు నంబ దీ
వనమును ధూత్కృతుల్ నినుప వర్తిలుపావనిప్రాపుఁ గాంచెదన్

తా యశోద కృష్ణుఁడు నోరు చక్కఁగా తెఱచి చూపఁగా లోపలఁగనఁబడిన వెండికొండను వెన్నముద్దగాను, భూమిని మునుదిన్నమట్టిపెళ్లగాను, పాలసముద్రమును మిక్కిలిగా త్రాగినపాలుగాను, గ్రహించినదై యివి యంతయు అఱుగలేదని తలంచి మిక్కిలిభయపడి॥ 'అమ్మో! ఎవ్వతెకన్ను పడనదో నేనుచెడిపోతినే, ధూధూ! నాయనా! చిరకాలము బ్రతుకుము బ్రతుకుము' అనిచెప్పెను అట్లు తల్లిచేత చెప్పఁబడినకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక!

అవ. శ్రీకృష్ణుఁడు చనుఁబాలు ద్రావునప్పటివైఖరిని జెప్పుచున్నాఁడు

శ్లో॥ కిఞ్చిత్కుఞ్చితలోచనస్య పిబతః పర్యాయపీతస్తనం
సద్యఃప్రస్నుతదుగ్ధబిన్దు మపరం హస్తేన సమ్మార్జతః।

మాత్రాకాఙ్గుళిలాలితస్య చుబుకే స్మేరాననస్యాధరే
శౌరేః క్షీరకణాన్వితా నిపతితా దన్తద్యుతిః పాతు నః॥ 63

టీ పర్యాయపీతం-పర్యాయ=క్రమముచేత, పీతం=త్రాగఁబడిన-అనఁగా ఒకచన్నుత్రాగిపిదప క్రమముగాత్రాగఁబడునదైన, స్తనం=చన్నును, పిబతః=త్రాగుచున్నవాఁడును-దీనిచేత ఇంతకుముందు ఒకచన్నును త్రాగివిడిచినాఁడనియు ఇప్పుడు మఱొకచన్నును త్రాగుచున్నాఁడనియుఁ దెలియునది బిడ్డలుఒక్కొకచన్నుగావరుసగామార్చిమార్చి త్రాగుటను ఇట అనుసంధించునది కిఞ్చిత్ లోచనస్యకిఞ్చిత్=కొంచెము,కుఞ్చిత-ఐంపఁబడిన,లోచనస్య=కన్నులుగలవాఁడును,సద్య బిన్దుమ్-సద్యః=అప్పుడే,ప్రసున్నత=కాఱిన, దుగ్ధబిన్దుమ్=పాలబొట్లుగలిగిన,అపరం స్తనం=మఱియొకచన్నును-ఇది యింతకు కొంతమునుపే త్రాగి విడువఁబడినదిగాన నిం దిప్పుడే పాలబొట్లుకొన్ని కాఱియుండున్న వనుట ఇట్టియాచన్నును,హస్తేన=చేతితోడ, సమ్మార్జతః=రాయుచున్నవాఁడును,మాత్రా=తల్లిచేత, చుబుకే=గడ్డమునందు, ఏకా లాలితస్య-ఏక=ఒక, అంగుళి=వ్రేలిచేత, లాలితస్య-బుజ్జగింపఁబడినవాఁడును, స్మేర+అననస్య=నవ్వుమొగము గలవాఁడును,అగు, శౌరిః=కృష్ణునియొక్క, అధరే=మోవియందు, నిపతితా=పడియున్నదియు, క్షీరాన్వితా-క్షీరకణ=పాలబిందువులతోడ, అన్వితా=కూడినదియు, అగు, దన్తద్యుతిః-దంత=పండ్లయొక్క, ద్యుతిః=కాంతి, నః=మమ్ము,పాతు=రక్షించుఁగాక, కన్నులుకొంతవంచి ఒకచన్ను మార్చియొకచన్నుఁగా పాలుత్రాగుటయు ఒకచన్నుత్రాగునపుడుమఱియొకచన్నును చేతితోఁబుడుకుచుండుటయు బాలురలక్షణము. యశోదవ్రేలితో-చిన్నకృష్ణుని గడ్డమును బుడుకఁగా నతఁడు'స్మేరానన' చిఱునవ్వునవ్వెననియు నపుడు పాలబొట్లతోఁ గూడినపలుమెఱుంగులు పెదవిపయిని బడె ననియు భావము

చ ఒకకుచ మాని పాల్ గురియుచున్నొక్కకుచంబొక కేలఁ బూని యోరామకుళిత నేత్రుఁడై జననిచేముద్దునకుం జుబుకంబు వ్రేలఁ జిట్టకముగ నంటి మోవిఁ బ్రకటింబ బగులేనగ వ్రుప్పుశౌరి దుగ్ధకణసమేతదంతరుచిచేతత్పరతన్ ననుఁ బ్రోచుఁగావుతన్ 63

తా కన్నులు కొంతవంచి మునుపు త్రాగినచన్నును విడిచి మఱొకచన్నునుఁ బట్టి త్రాగుచు నపుడె బొట్లు గాఱియున్న మునుపటిచన్నును చేతితోఁ బుడుకుచు, తల్లియొక్క-వ్రేలితో నల్లల్ల చుబుకమును బుడుకఁగా,చిఱునవ్వునవ్వ దానిచేత లోపలిపండ్లకాంతులు పాలబొట్లతోఁగూడి పెదవిపయిని బడఁగా బెడగారుచిన్నికృష్ణుఁడు మమ్ముఁ బ్రోచుఁగావుత

అవ లక్ష్మీకల్యాణమండలియొకలీలావిశేషమును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఉత్తుఙ్గస్తనమణ్డలోపరిలసత్ప్రాలమ్బముక్తామణే
రన్తర్బిమ్బిత మిన్ద్రనీలనికరచ్ఛాయానుకారిద్యుతేః।
లజ్జావ్యాజ ముపేత్య నమ్రవదనా స్పష్టం మురారే ర్వపుః
పశ్యన్తీ ముదితా ముదేఽస్తు భవతాం లక్ష్మీ ర్వివాహోత్సవే। 64

టీ. వివాహ+ఉత్సవే=వివాహమనెడి ఉత్సవకాలమందు, లజ్జావ్యాజమ్-లజ్జా=సిగ్గుఅనెడి, వ్యాజం=నెపమును, ఉపేత్య=పొంది-సిగ్గునబట్టియనట, నమ్రవదనా-నమ్ర=వంగిన, వదనా=సతీ=ముఖముగలదియై, ఉత్తుఙ్గ మణేః-ఉత్తుఙ్గ=పొడవైన, స్తనమండల=కుచప్రదేశముయొక్క, ఉపరి=మీఁద, లసత్=ప్రకాశించుచున్న, ప్రాలంబ=మెడనుండి ఱొమ్మునందు సరిగాఁ వ్రేలెడి హారముయొక్క, ముక్తామణేః=ముత్తెముయొక్క, అంతః=నడుమ, బింబితం=ప్రతిఫలించినదైన, ఇన్ద్ర) ద్యుతేః-ఇంద్రనీల=ఇంద్రనీలమణుల యొక్క, నికర=సమూహముయొక్క, ఛాయా=కాంతిని, అనుకారి=అనుకరించునట్టి, ద్యుతేః=కాంతిగలవాఁడైన, మురారేః-కృష్ణునియొక్క, వపుః=దేహమును, స్పష్టం=విశదముగా, పశ్యన్తీ=చూచుచున్నదియు, కావుననే, ముదితా=(పురుషునిఁ జూడవలయునను కోరిక ఈతీరున సిద్ధించుటచే) సంతోషించినదియు, అగు, లక్ష్మీః=లక్ష్మీదేవి-లక్ష్మీరూపయైన రుక్మిణీదేవి, భవతాం=మీయొక్క, ముదే=సంతోషముకొఱకు, అస్తు=అగుఁగాక రుక్మిణిదేవి తనపెండ్లియపుడు శ్రీకృష్ణుని చూడఁగోరి పెండ్లికూఁతురుగావున చక్కఁగా అతనిని చూచుటకుఅనువుపడక సిగ్గునెపమున తలవంచి యుబ్బుగుబ్బలమీఁద నున్న తెల్లి ముత్తెమునందు చక్కఁగా ప్రతిఫలించినయతనినల్లనిమూర్తిని జూచి ముదమునొందె నని యర్థము. ముక్తామణియందు ప్రతిబింబమును స్పష్టముగాఁ జూచుటను చెప్పుటచే ఆ ముత్తెము ప్రతిబింబమును స్పష్టముగాఁ గనఁబఱుచునంత పెద్దనాయకమణిగా నుండునని తెలియునది మఱియు కృష్ణునిదేహము నల్లనిదిగాన తెల్లనిముక్తామణియందు 'స్పష్ట'ముగాఁ గనఁబడెనని యూహ్యము ఆముక్తామణిఱొమ్మునందు సరిగాఁ వ్రేలుచుండిననే రుక్మిణి తలవంచికొన్నపుడు అందలి ప్రతిబింబము కనఁబడఁజాలును గాని ఱొమ్మునకు దైనికంటెను దుఁగాని ఱొమ్మునకుక్రిందుగాఁగాని వ్రేలుచుండెనేని ఆప్రతిబింబము కనఁబడనేరదు కావుననే 'ప్రాలంబ'ముయొక్క-అనఁగాఱొమ్మునకుసరిగా వ్రేలుహారముయొక్క-ముక్తామణి యన్నాఁడు ఇంతేకాక ఆముక్తామణి సరిగాక్రిందికి వ్రేలుచుండెనేని అందలి ప్రతిబింబము రుక్మిణికిమిక్కిలితలవంచుకొన్ననుచక్కఁగా కనఁబడనేరదు అట్లుగాక అది 'ఉత్తుఙ్గస్తనమణ్డలోపరి'ముందఱికి నిక్కియున్నవిశాలగుబ్బలమీఁద జాఱుపుగా ఊనియుండుటచే అందలి ప్రతిబింబము తలవంచుకొన్నంతనే సుఖముగాను స్పష్టముగాను కనఁబడఁగూడును కావుననే, ఉత్తుంగస్తనమండలముమీఁదిదిగా దానిని చెప్పినాఁడని తెలియునది.

ఆప్రతిబింబమును జూచి ముదము నొందినది గావున నే మీకును ముదము నొసంగు ననుట.

మ. హరినీలచ్ఛవి గేరు శౌరిమృదుదేహచ్ఛాయ వక్షోరుహా
పరిముక్తామణియందుఁ గన్పడఁ బ్రదాహవ్యాజంబునం బెండ్లికూఁ
తురు దాఁ గావున మోము వాంచికొని సంతోషస్థితిం జెందు నిం
దిర మా కీవుత నిష్టసంపద దయార్ద్రదృష్టిన్ విలోకించుచున్ 64

తా. తనవివాహమునందు రుక్మిణీదేవి శ్రీకృష్ణుని చూడఁగోరి పెండ్లికూఁతురు గావున చక్కఁగా చూడనేరక సిగ్గునెపమున తలవంచుకొని తనయుబ్బుగుబ్బలమీఁదను సరిగా వ్రేలుచున్న హారపుముత్తెమునందు ఇంద్రనీలములకాంతి గల శ్రీకృష్ణునిశరీరకాంతి ప్రతిఫలింపఁగా స్పష్టముగాఁ జూచుచు కోరికి యీడేఱినందున సంతోషించిన దగుచున్నది. అట్టిరుక్మిణి మీకు సంతోషము కలిగించుఁగాక

అవ. బలభద్రునికిని కృష్ణునికిని యశోదకును నైనసంవాదమును జెప్పుచున్నాఁడు

శ్లో॥ కృష్ణే నామ్బ గతేన రన్తు మధునా మృద్భక్షితా స్వేచ్ఛయా
తథ్యం కృష్ణ క ఏవ మాహ ముసలీ మిథ్యామ్బ పశ్యాననమ్।
వ్యాదేహీతి విదారితే శిశుముఖే దృష్ట్వా సమస్తం జగ
న్మాతా యస్య జగామ విస్మయపదం పాయాత్స నః కేశవః॥ 65

టీ. హేఅమ్బ=ఓయమ్మా, రన్తుం=ఆటలాడుటకు, గతేన=పోయినట్టి, కృష్ణేన=కృష్ణునిచేత, స్వేచ్ఛయా=తనయిచ్ఛచేత-ఒకరిప్రేరణములేక తానేయనుట, మృత్=మన్ను, భక్షితా=భక్షింపఁబడినది (ఇది బలభద్రుఁడు యశోదతో చెప్పినమాట ఇటు పిమ్మట యశోద కృష్ణునితో) కృష్ణ=కృష్ణా, తథ్యం=యథార్థమా-నీవు మన్నుదింటివన్నవిషయము నిజమా(అనియడుగఁగా, కృష్ణుఁడు) ఏవం=ఇట్లు, కః=ఎవ్వఁడు, ఆహ=చెప్పెను, నేను మన్నుదింటినని ఎవఁడుచెప్పెను, (అనియడుగఁగా, యశోద) ముసలీ=బలరాముఁడు (చెప్పెననఁగా కృష్ణుఁడు) అమ్బ=అమ్మా, మిథ్యా=అబద్ధము - బలరాముఁడు చెప్పినది కల్ల, ఆననమ్=నాముఖమును, పశ్య=చూడుము, (అని చెప్పఁగా, యశోద) వ్యాదేహి=తెఱువుము-నోరు తెఱువుము (అని చెప్పి) విదారితే=తెఱవఁబడిన, శిశుముఖే=శిశువైన శ్రీకృష్ణునినోటియందు, సమస్తం=సకలమైన, జగత్=లోకమును, దృష్ట్వా=చూచి, యస్య=ఎవ్వనియొక్క, మాతా=తల్లియైన యశోద, విస్మయపదం=ఆశ్చర్యమనెడిస్థానమును, ఆశ్చర్యమునననుట, జగామ=పొందినదో, సః=ఆ, కేశవః=శ్రీకృష్ణుఁడు, నః=మమ్ము, పాయాత్=రక్షించుఁగాక-మన్ను నోటియందలికైలాసాదులను [illegible]

నమ్మక నవనీతాదులుగా గ్రహించి సమాధానము చేసికొన్నది. ఇప్పుడు రెండవమాటును జూచుటచే నమ్మి ఆశ్చర్యమును బొందిన దనుట

మ. మను భక్షించితె కృష్ణ, యెవ్వ రని రమ్మా, యన్న యన్నా మను, గ
న్గొను నామో మని కల్ల, చూపు మనుచుం గన్గొంటె విశ్వంబు లె
ల్లను గన్పించిన నింతిపెల్లిం దన నీకిలా గయ్యె నాశ్చర్య మం
చును వీక్షించుయశోదం గాంచి నగు శ్రీకృష్ణుం గాంతుం గ్రాంతముగ్

తా. బలరాముఁడు యశోదతో 'అమ్మా! కృష్ణుఁడు ఆటలాడఁబోయి తాను మన్నుదిన్నాఁ' డని చెప్పఁగా యశోద, కొడుకుతో 'కృష్ణా! మన్నుదినుట నిజమా?' యని యడుగఁగా, కృష్ణుఁడు 'ఎవరు నేను మన్ను గిన్నట్లు చెప్పి' రనఁగా, యశోద 'బలరాముఁడు చెప్పె' ననెను కృష్ణుఁడు 'అమ్మా! అది యబద్ధము నానోరు చూడు' మనఁగా యశోద 'నోరు తెఱవు' మని చెప్పి తెఱవఁబడిన యానిసువునోటియందు సమస్తప్రపంచమును జూచి ఆశ్చర్యపడెను అట్టికృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక

అవ.—శ్రీకృష్ణుఁడు రోహిణీనక్షత్రమం దవతరించుటను ఉత్ప్రేక్షించుచున్నాఁడు

శ్లో॥ స్వాతీ సపత్నీ కిల తారకాణాం, ముక్తాఫలానాం జననీతి రోషాత్,
సా రోహిణీ నీల మసూత రత్నం, కృతాస్పదం గోపవధూకుచేషు ॥66

టీ. తారకాణాం=నక్షత్రములకు, సపత్నీ=సవతియైనట్టి, స్వాతీ=స్వాతియనెడి నక్షత్రము- అశ్విని మొదలగు నిరువదియేడు నక్షత్రములును చంద్రునికి భార్యలని ప్రతీత గనుక అందు స్వాతి తక్కిననక్షత్రములకు సవతి యగుననుట, ముక్తాఫలానాం=ముత్తెములకు, జననీకిల=తల్లిగదా-ఉత్పాదింగునదిగదాయని భావము, ఇతి=అని, రోషాత్= రోషమువలన, సా=ఆ-చంద్రునికిఁ బ్రియురాలుగాఁ బ్రసిద్ధిఁ బొందిన, రోహిణీ=రోహిణీ యనెడు నక్షత్రము, గోపవధూకుచేషు-గోపవధూ=గోపస్త్రీలయొక్క, కుచేషు= గుబ్బలయందు, కృత+ఆస్పదం=చేయఁబడిన స్థానము గలిగినదైన-వారి గుబ్బలయందు నెలకొన్న, నీలం=నీలమైన, రత్నం=రత్నమును- నీలరత్నవర్ణుఁడైనకృష్ణుని అని భావము అసూత=కనెను సవతులు ఒండొరులమేలు చూడఁజాలరు గనుక రోహిణి తన సవతియైనస్వాతి ముత్తెములను గని ప్రసిద్ధినొందుటను సహింపక తాను నీలరత్నమునుగనెనని యర్థము ముక్తారత్నము స్త్రీలకుచంబులపయిని విలసిల్లునట్లు ఈ నీలరత్నమును గోపికలకుచములపయి విలసిల్లుచున్న దని రత్నముతోడి సాధర్మ్యమును దీనికిఁ జెప్పినాఁడు మఱియు ముత్యములకంటె రత్నము విశేషము గావున ముత్యమును గన్న స్వాతికన్న రత్నమును గన్నరోహిణియే యధికురాలనియు ఆశయము స్ఫురించెను స్వాతి ముక్తాఫల

ములను-అనఁగా 'ముక్త-అఫల' ముక్తలను అఫలమైనవానిని-ఫలము కానివారిని-కనఁగా, రోహిణికి ముక్తలకు ఫలరూపమైన [illegible] యు తాత్పర్యము ధ్వనించెడిని స్వాతీ ప్రవేశించినప్పుడు [illegible] ముత్తెపుఁజిప్పలందుఁ బడి ముత్తెము లగుచుని రత్నశాస్త్రప్రసిద్ధము [illegible] స్వాతి ముత్తెములతోఁ [illegible] యుత్ప్రేక్షితమైనది శ్రీకృష్ణుఁడు రోహిణీనక్షత్రమున జన్మించుటను బట్టియు ఆప్రసిద్ధుఁడగుటను బట్టియు రోహిణి నీలరత్నమును కన్నదియని యుత్ప్రేక్ష తెలియునది కృష్ణుఁడు గోపికాలోలుఁడు గావున 'కృతాప్తకోటిగోపవధూకుచేషు' అని గోపికాకుచములందు నీలరత్న నీలరత్నముగాఁ జెప్పినాఁడని తెలియునది

ఉ. తారల కెల్లను సవతి యై దా నగుస్వాతి విశుద్ధమౌక్తికో
దారమణుల్ గనంగని నిజాత్మ నసూయ వహించి రోహిణీ
తారక గాంచె గోపవనితాకుచకోరకహారసంతతి
జారినకృష్ణనాయకమణిన్ రవికోటిఘృణిన్ ముదంబునన్. **66**

తా. స్వాతీనక్షత్రము ముత్తెములను గనుఁగొని ప్రఖ్యాతిఁ బొందుచున్నదని రోషముచేత దానిసవతి యగు రోహిణి తానును గోపికాకుచములందుఁ బ్రకాశించుచున్న యొకనీలరత్నమును (శ్రీకృష్ణుని) గని మించిన దయ్యెను

శ్లో॥ నృత్యన్త మత్యన్త విలోకనీయం, కృష్ణం మణిస్తమ్భగతం మృగాక్షీ।
నిరీక్ష్య సాక్షాదివ కృష్ణ మగ్రే, ద్విధా వితేనే నవనీత మేకమ్॥ 67

టీ. నృత్యన్తం=నర్తనము సేయుచున్నవాఁడును, అత్యన్త విలోకనీయమ్-అత్యన్త=మిక్కిలియు, విలోకనీయం=చూడఁదగినవాఁడును మణిస్తమ్భగతం-మణిస్తమ్భ=రతనపుకంబమును, గతం=పొందినవాఁడును-ప్రతిబింబరూపమైనవాఁడనుట, అగు, కృష్ణం=కృష్ణుని, మృగాక్షీ=లేడివంటికన్నులుగలయశోద, అగ్రే=ఎదుట, నిరీక్ష్య=చూచి, ఏకం=ఒకటియైన, నవనీతం=వెన్నను, ద్విధా=రెండుభాగములుగా, వితేనే=చేసెను.
యశోద రత్నస్తంభమునందలి ప్రతిబింబమును నిజముగా కృష్ణుఁడు గాఁడని తెలిసినదయ్యు అది నృత్యమువలన 'అత్యంతవిలోకనీయ'ముగా నుండుటచే నందు వ్యామోహముగలదై ఆవ్యామోహమునఁ దానికిని సాక్షాత్కృష్ణునివలెనే వెన్నముద్దను పంచి యిచ్చెనని భావము

మ. ప్రకటానందవిచిత్రనాట్యపరుఁ డౌ బాలున్ విలోకించుచుం
జకితాలోకకురంగలోచన మణిశ్రీస్తంభంబులో నిక్కమై
నకుమారుం బలెఁ దోఁచునీడఁ జెలువొందం గాంచి భాగించె నాం
త్మికరాంభోజమునందు నున్న నవనీతం బయ్యెడన్ రెండుగన్. **67**

తా॥ శ్రీకృష్ణుఁడు మిక్కిలి రమణీయముగా ఆడుచుండఁగా అతని ప్రతిబింబము ను రత్నస్తంభంబునందు మిక్కిలి చూడఁదగినట్లు సాగరై కనఁబడఁగా అప్రతిబింబము నందలి వ్యామోహముచేత దానిఁగూడ నిజముగా కృష్ణునిగానే భావించి యశోద చేతనున్న వెన్నముద్దను ఇద్దఱు కృష్ణులకును రెండుగాఁ బంచెను.

అవ యశోద కృష్ణుని మేలుకొలుపుటను జెప్పుచున్నాఁడు

శ్లో॥ వత్స జాగృహి విభాతి మాగతం జీవ కృష్ణ శరదాం శతం శతమ్।
ఇత్యుదీర్య సుచిరం యశోదయా, దృశ్యమానవదనం భజామహే॥

టీ॥ హే వత్స=ఓ బిడ్డా, విభాతం=ప్రాతఃకాలము, ఆగతం=వచ్చెను, జాగృహి=మేలుకొనుము, హే కృష్ణ=ఓ కృష్ణా, శరదాం=సంవత్సరములయొక్క, శతం శతమ్=నూఱునూఱు-నూఱులకొలఁది సంవత్సరము లనుట, జీవ=జీవింపుమా ఇతి=అని, ఉదీర్య=చెప్పి, సుచిరం=బహుకాలము-చాలసేపు, యశోదయా=యశోదచేత, దృశ్యమాన వదనమ్-దృశ్యమాన=చూడఁబడుచున్న, వదనం=ముఖము గలవాఁడగు శ్రీకృష్ణుని, భజామహే=భజించుచున్నాము తెల్లవాఱుజామున కృష్ణుని మేలుకొలిపి అతఁడు లేచు నప్పటి నిద్దురమబ్బు మొగిముయొక్క చెలువము మిక్కిలి కంటికి ఇంపుగా నుండుటచే చాలసేపు యశోద చూచుచుండె నని యర్థము

ఉ॥ వెన్నయుఁ బాలుఁ ద్రాగుదువు వేగము లెమ్ము కుమార తెల్లవా
ఱె న్ననుఁ గన్నతండ్రి నిదురింపకు లే పదివేలయేండ్లు నీ
కు న్నెఱయాయు వయ్యెడు ముకుంద యటన్న యశోదఁ జూచునా
వెన్నునిముద్దుమోము మిగు వేడుక మీఱ భజింతు నెప్పుడున్ 68

తా॥ యశోద వేకువను కృష్ణునిఁజూచి 'నాయనా! మేలుకొనుము తెల్లవాఱెను కృష్ణా! పదివేలయేండ్లు బ్రతుకుము' అని చెప్పి నిద్దురలేచుచున్న యతని ముద్దుమొగ మును చాలసేపు చూచుచుండెను అట్టికృష్ణుని మేము భజించెదము

అవ శ్రీకృష్ణుఁడు శైశవమునఁ జేయు ధూర్త్యలీలను జెప్పుచు న్నాఁడు

శ్లో॥ ఓష్ఠం జిఘ్రన్ శిశు రితి ధియా చుమ్బితో వల్లవీభిః
కణ్ఠం గృహ్ణ న్తరుణితపదం గాఢ మాలిఙ్గితాఙ్గః।
దోర్భ్యాం గాఢం జ్ఞాపద మభిమృశ న్నఙ్క మారోపితాత్మా
ధూర్తస్వామీ హరతు దురితం దూరతో బాలకృష్ణః॥ 69

టీ॥ శిశురితి=శిసువు అను, ధియా=బుద్ధిచేత, వల్లవీభిః=గోపస్త్రీలచేత, చుమ్బితః సన్=ముద్దు ఇడఁబడినవాఁడగుచు, ఓష్ఠం=అధరమును, జిఘ్రన్ = నీత్కారముతోఁ

గొనువాఁడును-బిడ్డఁడని గోపికలు ముద్దిడఁగా ఆతెఱపిని వారికెమ్మోవులను చుంబించు
చనుట, ఆలిఙ్గితాఙ్గ-సన్-ఆలిఙ్గిత=కౌఁగిలింపఁబడిన-అఙ్గః-సన్ = దేహముగలవాఁడగుచు,
అరుణితపదం-అరుణిత=ఎఱ్ఱగాఁ జేయఁబడిన, పదం యథాతథా=ప్రదేశము గలుగున
ట్లుగా, కంఠం=గోపికలకంఠమును, గాఢం=గట్టిగా, గృహ్ణన్=గ్రహించువాఁడును-బిడ్డఁ
డని గోపికలు కౌఁగిలించుకొనఁగా ఆయనువున వారికంఠములను ఎఱ్ఱఁబాఱునట్లు
బిగ్గఁ గౌఁగిలించుకొనుట, అఙ్కే=ఒడిని, ఆరోపిత+ఆత్మా - ఆరోపిత=ఎక్కింపఁబడిన,
ఆత్మాసన్=దేహముగలవాఁడగుచు, లజ్జాపదం=లజ్జాస్థానమును-మర్మస్థానమును అనుట,
దోర్ణా=చేతితో, అభిమృశన్=తడవుచున్నవాఁడును, బిడ్డఁడని గొల్లచెలువలు తొడల
యందిడుకొనఁగా ఆయెడల వారిమర్మప్రదేశములను అంటుననుట కావుననే, ధూర్త
స్వామీ-ధూర్త=విటులకు, స్వామీ=అధిపతియైనవాఁడును-శిశువుఅని గోపికలులాలించు
నపుడు విటకానిచేష్టలు ప్రసరించువాఁడు గాన ధూర్తుఁడనియు కేవలశైశవమందే
ధూర్తత్వము అలవడుటచే కేవలధూర్తుఁడుగాక ధూర్తస్వామి యగు ననియు భావము,
ఇట్టివాఁడైన, బాలకృష్ణః=చిన్నికృష్ణుఁడు, దురితం=పాపమును, దూరతః=దూరమున-
దవ్వుగా, హరతు=తొలఁగించుఁ గాత-తాను ధూర్తుఁడైనవాఁడు ఒకరిదురితములను
హరించుట శక్యముకాదు అందును ధూర్తస్వామియైనవాఁడు దురితములను హరించుట
యసంగతము మఱి వాఁడు 'దూరతః' దవ్వుగాను హరించుట మిక్కిలియు అసంభా
వ్యము అయినను పరమపురుషుఁడుగాన హరింపఁజాలు నని యాశయము ధ్వనితము

ఉ॥ బాలుఁడటంచు ముద్దులిడుఁ బాలలఁ బట్టుక మోవి నొక్కి కెం
గేలఁ దెమల్చి మన్మథనిః కేతన మంకముమీఁద నుంపఁ జాల్
చాలు వటంచు నెత్తికొనఁ జన్గవఁ బట్టుక కౌఁగిలించుఁగో
పాలకధూర్తశేఖరుఁడు పాపముఁ బాపి కృతార్థుఁ జేయుతన్. 69

తా॥ గోపికలు శిశువుగాఁ దలఁచి ముద్దుపెట్టుకొనఁగా వారలకెమ్మోవిని చుం
బించుచును, బిడ్డఁడని కౌఁగిలించుకొనఁగా వారికంఠము ఎఱ్ఱగా నగునట్లు బిగ్గఁ గౌఁగి
లించుకొనుచును, కూన యని ఒడియందు వారెత్తి పెట్టుకొనఁగా తనచేతితో వారి
మర్మస్థానమును అంటుచును, పెనువిటకానివలె నడచు బాలకృష్ణుఁడు మాపాపములను
దవ్వుగా తొలఁగించుఁగాక

అవ శ్రీకృష్ణుఁడు ఒకనాఁడు కన్నకలను జెప్పుచున్నాఁడు

శ్లో॥ ఏతే లక్ష్మణ జానకీవిరహితం మాం ఖేదయ న్త్యమ్బుదా
మర్మాణీవ చ ఘట్టయ న్త్యల మమీ క్రూరాః కదమ్బానిలాః।

ఇత్థం [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] 

టీ [illegible] లక్ష్మణ=ఒలక్ష్మణా [illegible] [illegible] జానకీ=సీత [illegible] [illegible] [illegible] [illegible] కూడి [illegible] [illegible] యనుట, అని [illegible] [illegible] [illegible] తో గూడిన [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] యున [illegible] [illegible] ఈ ప్రకారముగా, [illegible] [illegible] [illegible] చెప్పఁబడిన, పూర్వజన్మ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] 'వ్యాహృతిపూర్వజన్మ [illegible] [illegible] డును అనియర్థము - ఇట్టివాఁడును, [illegible] [illegible] యా=(తన్ను గుఱించి) [illegible] [illegible] [illegible] వాఁడును - కలలో [illegible] [illegible] [illegible] మండఁగా ప్రక్కనున్న [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] గలవాఁడై కృష్ణుని [illegible] [illegible] [illegible] [illegible] హరిః=శ్రీకృష్ణుఁడు, వః=మిమ్ము, [illegible] [illegible] [illegible] లను, కదంబవాయువులును మొదలగు [illegible] [illegible] [illegible]

శా॥ అన్నా లక్ష్మణ జానకి [illegible] [illegible] [illegible]
సన్నంపువ్వులిగాలి [illegible] [illegible] [illegible] [illegible]
భిన్నత్వంబు [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] రాధిక గాంచఁగా [illegible] [illegible] [illegible] 70

తా॥ కృష్ణుఁడొకరాత్రి [illegible] [illegible] [illegible] [illegible] వతారమందలి సీతావిరహమందు అనుసంధించుచు 'లక్ష్మణా' ఈ [illegible] జానకి [illegible] బాసియున్న [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తాంతమును జెప్పఁబోవుచు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మఱొకపడఁతియున్నదని తెలియుటచే అసూయయు, [illegible] [illegible] [illegible]

టనే 'పరమపురుషుఁడావతేఁకేమి' యని పంకయును గలదై చూడఁగా నొప్పుచున్న శ్రీకృష్ణుఁడు మమ్ము సుఖులనుగాఁ జేయుఁగాత

ఇక లక్ష్మీరూప యైనరుక్మిణీదేవి శ్రీకృష్ణునితో నొకప్పు డాడిన సరసోక్తులను జెప్పుచున్నాఁడు

శ్లో॥ ఓష్ఠం ముఞ్చ హరే బిభేమి భవతా పానై ర్హతా పూతనా
కణ్ఠాశ్లేష మముం జహీహి దళితా వాలిఙ్గనే నార్జునౌ
మా దేహి చ్ఛురితం హిరణ్యకశిపుర్నీతో నఖైః పఞ్చతా
మిత్థం వారితరాత్రికేళి రవతా ల్లక్ష్మ్యాపహాసా ద్ధరిః 71

టీ॥ హేహరే=ఓకృష్ణా,ఓష్ఠం= అధరమును, ముఞ్చ=విడువుమా-మోవిని నొక్కకుమా యనుట-ఏలనఁగా, బిభేమి=భయపడుచున్నాను భయమునకు కారణ మేమనఁగా, భవతా=నీచేత,పానైః= పానములచేత-చన్నుఁబాలు ఒకటిరెండుగ్రుక్కలు త్రాగుటచేత, పూతనా=పూతనయనరక్కసి, హతా=చంపఁబడినది-నీవు పూతనవంటిబలాఢ్యురాలగురక్కసినే రెండుమూఁడుగ్రుక్కలు చన్నుఁబాలు ఆనినంతనే చంపితివిగాన నను బోఁటిదానియధరమును ఆనితివేని నాకేమిచేటుపు గలుగునోయని భయపడుచున్నాను గనుక మోవినొక్కకుమాయ ని యర్థము అముం=ఈ-ఇదిగో నీవుకావించుచున్న,కణ్ఠాశ్లేషమ్=కుత్తుకకౌఁగిలి-కంఠాలింగనమును, జహీహి= విడువుమా,ఏలనఁగా, ఆలిఙ్గనేన= నీకౌఁగిలిచేత, అర్జునౌ- రెండుమద్దిచెట్లు, దళితౌ= చీల్పఁబడినవి-మద్దిచెట్లవంటి వానిని కౌఁగిలించుటచే చీల్చితివిగావున ననుబోఁటిని కౌఁగిలించితివేని యేమిచేటుకలుగునోయని భయపడుచున్నాను గనుక కంఠమును కౌఁగిలింపకుమా యనుట, ఛురితం=నఖక్షతమును, మాదేహి=ఇయ్యకుమా-నఖక్షతమును జేయకుమా యనుట-ఏలనఁగా, హిరణ్యకశిపుః=హిరణ్యకశిపుఁడనురాక్షసుఁడు, నఖైః=నీగోళ్లచేత, పఞ్చతామ్=మరణమును, నీతః=పొందింపఁబడెను-నీవు గోళ్లగిల్లులచేతనే హిరణ్యకశిపునట్టివానిని చంపితివిగాన ననుబోఁటిదానికి నీగోళ్లగిల్లులచే నేమికలుగునోయని వెఱచుచున్నానుగాన నఖక్షతములు ఉంపకుమాయనుట, ఇత్థం=ఈప్రకారముగా,లక్ష్మ్యా=లక్ష్మిచేత-రుక్మిణిచేత, అపహాసాత్=అపహాసమునుహేతువునుబట్టి, వారిత కేళిః-వారిత=నివారింపఁబడిన, రాత్రికేళిః=రాత్రియందు మన్మథక్రీడగల,హరిః=విష్ణుఁడు-శ్రీకృష్ణుఁడు,అవతాత్=(మమ్ము)రక్షించుఁగాక రుక్మిణీదేవి ఒకరాత్రితనతో రతిక్రీడ సలుపఁబూనినకృష్ణుని నిజముగాఁగాక వేడుకకొఱకు ఇట్టిసరసోక్తు లాడి ఆరతిక్రీడ నివారింపఁజూచెన దని యర్థము

ఉ॥ ఇమ్మక చెల్ల మోవిచవి కీయానకు పూతన సోలెఁ గ్రోలఁగాఁ
గ్రమ్మకు ఔమ్ము ఒల్మిని ధకీరం బడె మద్దులు కాన గోటిచేఁ

టనే పరమపురుషుండనుకొనెనని యనియెంచి కలదై చూడఁగా నొప్పుచున్న శ్రీకృష్ణుఁడు మమ్ము సుఖులనుగాఁ జేయుఁగాత

ఇక లక్ష్మీస్వరూప మైనరుక్మిణీదేవి శ్రీకృష్ణునితో నొకప్పు డాడిన సరసోక్తులను జెప్పుచున్నాఁడు

శ్లో॥ ఓష్ఠం ముఞ్చ హరే బిభేమి భవతా పానై ర్హతా పూతనా
కణ్ఠాశ్లేష మముం జహీహి దళితా వాలిఙ్గనే నార్జునౌ
మా దేహి చ్ఛురితం హిరణ్యకశిపుః క్షీణో నఖైః పఞ్చతా
మిత్థం వారితరాత్రికేళి రవతా ల్లక్ష్మ్యాపహాసా ద్ధరిః 71

టీ॥ హే హరే=ఓకృష్ణా, ఓష్ఠం= అధరమును, ముఞ్చ=విడువుము-మోవిని నొక్కకుమా యనుట-ఏలనఁగా, బిభేమి=భయపడుచున్నాను భయమునకు కారణమేమనఁగా, భవతా=నీచేత, పానైః= పానములచేత-చన్నుఁబాలు ఒకటిరెండుగ్రుక్కలు త్రాగుటచేత, పూతనా=పూతనయను రక్కసి, హతా=చంపఁబడినది-నీవు పూతనవంటి బలాఢ్యురాలగు రక్కసినే రెండుమూఁడుగ్రుక్కలు చన్నుఁబాలు ఆనినంతనే చంపితివిగాన నను పోఁటిదానియధరమును ఆనితివేని నాకేమిచేటు గలుగునోయని భయపడుచున్నాను గనుక మోవి నొక్కకుమా యని యర్థము అముం=ఈ-ఇదిగో నీవుకావించుచున్న, కణ్ఠాశ్లేషమ్=కుత్తుకకౌఁగిలి-కంఠాలింగనమును, జహీహి= విడువుమా, ఏలనఁగా, ఆలిఙ్గనేన= నీ కౌఁగిలిచేత, అర్జునౌ= రెండుమద్దిచెట్లు, దళితౌ= చీల్పఁబడినవి-మద్దిచెట్లవంటి వానిని కౌఁగిలించుటచే చీల్చితివిగావున నను పోఁటిని కౌఁగిలించితివేని ఏమిచేటు కలుగునోయని భయపడుచున్నాను గనుక కంఠమును కౌఁగిలింపకుమా యనుట, ఛురితం=నఖక్షతమును, మా దేహి=ఇయ్యకుమా-నఖక్షతమును జేయకుమా యనుట-ఏలనఁగా, హిరణ్యకశిపుః= హిరణ్యకశిపుఁడను రాక్షసుఁడు, నఖైః= నీ గోళ్లచేత, పఞ్చతామ్=మరణమును, నీతః=పొందింపఁబడెను-నీవు గోళ్లచేతనే హిరణ్యకశిపువంటివానిని చంపితివిగాన నను పోఁటికి గోళ్లచే నేమికలుగునోయని వెఱచుచున్నానుగాన నఖక్షతములు ఉంపకుమా యనుట, ఇత్థం=ఈప్రకారముగా, లక్ష్మ్యా=లక్ష్మిచేత-రుక్మిణిచేత, అపహాసాత్=అపహాసము నుహేతువుగఁబట్టి, వారిత రాత్రికేళిః-వారిత=నివారింపఁబడిన, రాత్రికేళిః=రాత్రియందు మన్మథక్రీడగల, హరిః=విష్ణుఁడు-శ్రీకృష్ణుఁడు, అవతాత్=(మమ్ము)రక్షించుఁగాక రుక్మిణి యొకరాత్రి తనతో రతిక్రీడ సలుపఁబూనినకృష్ణుని నిజముగాఁగాక వేడుకకొఱకు ఇట్టిసరసోక్తు లాడి ఆరతిక్రీడ నివారింపఁజూచిన దని యర్థము.

ఉ॥ ఉమ్మకచెల్ల మోవిచవి నీయనకు పూతన పోలెఁ గ్రోలఁగాఁ
గ్రమ్ముకు కౌఁగిలి ఒల్లని ధరం బడె మద్దులు కాన గోటిచేఁ

జిమ్మకుమీ హిరణ్యకశిపుచే మది భీతిలె నంచుఁ దచ్చనల్
బ్రమ్మచుఁ గేళి మాన్పరమఁ గైకొని కూడినశౌరిఁ గొల్చెదన్

తా॥ లక్ష్మీస్వరూప యైన రుక్మిణీదేవి యొకనాఁటిరాత్రి శ్రీకృష్ణుఁడు తనతో మరు కేళి సలుపఁబూనఁగా వేఁడుకగా 'కృష్ణా! నీవు ఒకటి రెండు గుక్కలా నినంతనే పూతనను చంపితివి కావున నామోవిని ఆనినయెడల ఏమి కలుగునో యని భయపడుచున్నాను. కనుక నామోవిని విడువు నీవు కౌఁగిలించినంతనే మద్దిచెట్లు రెంటిని గూల్చితివి నన్ను కౌఁగిలించినను ఏమగునో కనుక నాకంఠమును కౌఁగిలించుటను మానుము నఖములచే హిరణ్యకశిపునిఁ జంపితివి కాఁబట్టి నీనఖక్షతములకు వెఱచుచున్నాను వానిని జేయకుమా' యని సరసోక్తు లాడుచు నతని యధరచుంబన కంఠాలింగన నఖక్షతములను వారించుచు రతికేళిని మాన్పఁజూచినది అట్టిశ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక

అవ॥ యశోద ఒకనాఁడు కృష్ణుని నిదురపుచ్చుటకై రామాయణ కథను జెప్పుచుండఁగా ఊఁకొట్టుచు వినుచున్నకృష్ణుఁడు అందు రావణుఁడు సీతను గొనిపోయె ననుఘట్టమును విని తనపూర్వవృత్తాంత మగుటచే అప్పటియవతారమును మఱచి సీతను విడిపించుటకై సంభ్రమించుటను జెప్పుచున్నాఁడు

శ్లో॥ రామోనామ బభూవ హుం తదబలా సీతేతి హుం తాం పితు
ర్వాచా పఞ్చవటీతటే విహరత స్తస్యాహర ద్రావణః।
నిద్రార్థం జననీకథా మితి హరే ర్హుఙ్కారతః శృణ్వతః
సౌమిత్రే క్వ ధను ర్ధను ర్ధను రితి వ్యగ్రా గిరః పాన్తు వః॥ 72

టీ॥ రామోనామ=రాముఁడనుపేరుగలవాఁడు, బభూవ=ఉండెను- ఇది యశోద వాక్యము హుం=హుం అని కృష్ణుని ఊఁకొట్టుట-ఇట్లే మీఁదనెల్ల తెలియునది తత్+ అబలా=అతని పడఁతి-సీతా ఇతి=సీత అని-సీత అను అతనిభార్య-ఇది యశోదవాక్యము హుం=ఇది కృష్ణుని ఊఁకొట్టుట, పితుః=తండ్రియైన దశరథునియొక్క, వాచా=వాక్యముచేత-తండ్రి అడవికి పొమ్మన్న మాటనుబట్టి, పఞ్చవటీతటే = పంచవటియొక్క ప్రాంతమందు, విహరతః=విహరించుచున్న, తస్య=ఆరామునియొక్క, తాం=ఆమెను-రామునిభార్యయైన ఆసీతను, రావణః=రావణుఁడు, అహరత్=దొంగిలించుకొని పోయెను, ఇతి=ఈప్రకారముగా, నిద్రార్థమ్=నిదురకొఱకు, జననీకథామ్-జననీ = తల్లియైన యశోదయొక్క, కథామ్=కథను, హుఙ్కారతః=హుంకారమువలన-హుం అని ఊఁకొట్టుచుననుట, శృణ్వతః=వినుచున్న, హరేః=శ్రీకృష్ణమూర్తియొక్క, సౌమిత్రే=ఓలక్ష్మణా ధనుః ధనుః ధనుః=విల్లు విల్లువిల్లు, క్వ ఇతి=ఎక్కడ అనెడు, వ్యగ్రాః=తొందరపాటుతో

చెప్పఁబడిన, గిరః=మాటలు-సీతను కొనిపోయినాఁడని విన్నంతనే నిలుపోపక 'లక్ష్మణా విల్లు విల్లెక్కడ' అని సంభ్రమముతోఁ జెప్పఁబడినమాటలనుట, వః=మిమ్ము, పాన్తు= రక్షించుఁగాక సీతను విడిపించుటకై విల్లు దెమ్మన్నాఁడని తెలియునది

మ॥ ఇలలో రాఘవుఁ డొప్పు వానిసతి యయ్యోషా సీత వారికి వనం
బులకుం బంచె గురుం డటంచు నిదురం బొందించునయ్యంబ ప్రవిల్
ల్కులు దా నూఁకొని రావణుండు మహిజం గొంపోయె నా నుల్కి
విలు దే లక్ష్మణ యంచుఁ బల్కుహరియుక్తుల్ ద్వేల్లో త్తి నన్ బ్రోచుతన్

తా॥ యశోద ఒకనాఁడు కృష్ణుని నిదురపుచ్చుటకై రామాయణకథను జెప్పఁ బూని 'రాముఁడనువాఁ డొకఁడు ఉండెను అతనిభార్య సీత అతఁడు తండ్రియాజ్ఞచొప్పున పంచవటియొద్ద విహరించుచుండఁగా అతనిభార్యయైనసీతను రావణుఁ డనురాక్షసుఁడు దొంగిలించుకొనిపోయెను' అనఁగానే ఇంతవఱకు హుం హుం అని ఊఁకొట్టుచు వినుచుండినకృష్ణుఁడు సీతను గొనిపోవుటకు నిలుపోపక 'లక్ష్మణా! విల్లు విల్లు విల్లెక్కడ' అని వేగముచే తొట్రుపడుచుఁ జెప్పినమాటలు మిమ్ము రక్షించుఁగాత.

శ్లో॥ బాలోఽపి శైలోద్ధరణాగ్రపాణిః, నీలోఽపి నీరన్ధ్రతమఃప్రదీపః।
ధీరోఽపి రాధానయనావబద్ధో, జారోఽపి సంసారహరః కుత స్త్వమ్॥

టీ॥ హేకృష్ణ=ఓకృష్ణా-అని అధ్యాహార్యము, త్వం=నీవు, బాలః+అపి=బాలుఁడవయ్యును, కుతః=దేనిచేత, శైలో పాణిః- శైల=గోవర్ధనపర్వతముయొక్క, ఉద్ధరణ= ఎత్తుటగల, అగ్రపాణిః=ముంజేయిగలవాఁడవు, బాలుఁడెక్కడ! కొండ నెత్తుట ఎక్కడ! నీవెట్లు గోవర్ధనమును ఎత్తితివో తెలియరాకున్నది యని భావము నీలః+అపి=నల్లనివాఁడైనను, కుతః=ఎందువలన-ఏప్రకారమున, నీరన్ధ్ర ప్రదీపః-నీరన్ధ్ర=దట్టమైన, తమః= చీఁకటికి, ప్రదీపః=దీపమైనవాఁడవు-నల్లనివస్తువు నల్లనిచీఁకటిని బోఁగొట్టఁజాలదు-నీవో నల్లనివాఁడవయ్యును చీఁకటినిగూడ వెలిఁగించుచున్నావు ఇది యెట్లుకలిగెనో తెలియరాదనుట ధీరః+అపి=ధైర్యముగలవాఁడవైనను-ధీరత్వమనఁగా మనోవికారము లేకుండుట-దేనికిని మనోవికారము పొందనివాఁడయ్యు, కుతః=ఎందువలన, రాధా బద్ధః- రాధా=రాధయొక్క, నయన=కన్నులకు, అవబద్ధః=కట్టుపడినవాఁడవు రాధకు కనుసన్నల మెలఁగునంతవశుఁడవు-వికారపడనిమనస్సు గలవాఁడవయ్యును ఏకారణముచేత రాధకన్నులకు బేలుపోయి దానికి కట్టుపడితివో తెలియరాదనుట, జారః+అపి=జారుఁడవైనను, కుతః=ఏహేతువువలన, సంసారహరః-సంసార=జననమరణాదిరూపమైన యీసంసారమును, హరః=హరించువాఁడవు-సంసారమునందు మగ్నుఁడైన విటకాఁడెక్కడ! సంసారమును పోఁగొట్టుట యెక్కడ! జారుఁడవైననీవు ఏరీతిని సంసారమును పోఁగొట్టెదవో తెలియరాదు అని యర్థము

ఉ. బాలుఁడ వయ్యు శైల మొకఁ బాణితలంబునఁ దాల్చి నిల్పఁగాఁ
జాలుట పాపపుంజముల జారుఁడ వయ్యు హరించుటల్ మహా
నీలతనుండ వయ్యు నతినిర్భరగాఢతమఃప్రదీప మై
వ్రాలుట ధైర్యశాలి వయి రాధకుఁ జిక్కుట వింతగా హరీ! 73

తా. కృష్ణా! నీవు బాలుఁడ వయ్యు కొండను చేత నెత్తుటయు, నల్లనివాఁడ వయ్యు పట్టంపుఁజీఁకటినికూడ వెలిఁగించుటయు, మనస్సు వికారపడనివాఁడవయ్యు రాధకు కన్నుసన్నల మెలఁగునంతటివాఁ డగుటయు, విటకాఁడవయ్యు సంసారబంధములను పోఁగొట్టుటయు మిక్కిలి వింతగా నున్నవి

శ్లో॥ బాలాయ నీలవపుషే నవకింకిణీక
జాలాభిరామజఘనాయ దిగమ్బరాయ।
శార్దూలదివ్యనఖభూషణభూషితాయ
నన్దాత్మజాయ నవనీతముషే నమస్తే॥ 74

టీ. నీలవపుషే నీల=నల్లనైన, వపుషే=శరీరముగలవాఁడును, జఘనాయ- నవ=నూతనములైన, కింకిణీక=చిఱుగంటలయొక్క, జాల=సమూహముచేత, అభిరామ=మనోజ్ఞమైన, జఘనాయ=కటిపురోభాగము-మొల గలవాఁడును, దిగమ్బరాయ=దిక్కులె మొలగా నుండువాఁడును, శార్దూల భూషితాయ-శార్దూల=పులియొక్క, దివ్య=శ్రేష్ఠమైన, నఖ=చిటికెనవ్రేలిగోరు నెడి, భూషణ=సొమ్ముచేత, భూషితాయ=అలంకరింపఁబడినవాఁడును, నవనీతముషే=వెన్నదొంగిలించువాఁడును, నన్ద+ఆత్మజాయ=నందుని కొడుకును, బాలాయ=బాలుఁడును, అగు, తే=నీకొఱకు, నమః=నమస్కారము.

చ. అలుపపసిండికంకణము లందెలు మువ్వలు రావిరేక సం
గలపులిగోరుఁ దాయెతులుఁ గుప్పెడపున్నెలనూలు మద్దికా
యలుఁ గలనందనందను దిగంబరుఁ జారుకటీతటోజ్జ్వలు
న్విలసితనీలదేహు నవనీతహరుం డగుబాలుఁ గొల్చెదన్ 74

తా. నల్లని మేను గలిగి, క్రొత్తగజ్జెలచే సొగసు గులుకు మొల గలవాఁడై, దిక్కు మొలతో, మేలిపులిగోరుసొమ్ము దాల్చి, వెన్న దొంగిలించువాఁడై, నందునికొమరుఁ డగుబాలునికి నీకు నమస్కారము

శ్లో॥ పాణౌ పాయసభక్తమాహితరసం బిభ్రన్ముదా దక్షిణే
సవ్యే శారదచన్ద్రమణ్డలనిభం హైయంగవీనం దధత్
కణ్ఠే కల్పితపుణ్డరీకనఖము ద్దామదీప్తం వహన్
దేవో దివ్యదిగమ్బరో దిశతు నః సౌఖ్యం యశోదాశిశుః॥ 75

టీ. దక్షిణే=ఎలపలి-కుడిప్రక్కది యైన, పాణౌ=చేతియందు, ఆహితరసమ్-ఆహిత=ఉంపఁబడిన, రసం=మధురసముగల, పాయసభక్తం=పరమాన్నమును, ముదా=సంతోషముచేత, బిభ్రత్=ధరించుచున్నవాఁడును, సవ్యే=డాపలి, పాణౌ=చేతియందు, శారద నిభమ్-శారద=శరత్కాలసంబంధి యైన, చంద్రమండల=చంద్రమండలముతోడ, నిభమ్=సాటియైన, హైయంగవీనమ్=అప్పుడు వెన్న కాఁచిన నెయ్యిని, దధత్=వహించుచున్నవాఁడును, కణ్ఠే=కంఠమందు, ఉద్దామదీప్తమ్-ఉద్దామ=అతిశయమైన, దీప్తిం=కాంతిగల, కల్పిత=రచింపఁబడిన, పుండరీకనఖమపి=పులిగోరును, వహన్=ధరించువాఁడును, దివ్యదిగమ్బరః-దివ్యః=అప్రాకృతుఁడైనవాఁడును-లేక-దివ్యమ్ యథాతథా=మిక్కిలి ఒప్పిదమగునట్లుగా, దిగమ్బరః=దిస్సమొలతో నుండువాఁడును, యశోదాశిశుః=యశోదశిశువైన, దేవః=శ్రీకృష్ణమూర్తి, నః=మాకు, సౌఖ్యమ్=సుఖమును, దిశతు=ఇచ్చుఁగాక. ఎలపలిచేత 'ఆహితరస' మైన పాయసభక్తము, డాపలిచేత 'శారదచంద్రమండలనిభ' మైన హైయంగవీనము, కంఠమున 'ఉద్దామదీప్త' యైన పుండరీకనఖము ఇట్లు మిక్కిలి సౌఖ్యప్రదముగా ఆయావస్తువులను దాల్చినవాఁడు గాన మనకును 'సౌఖ్య'మును ఇచ్చుఁగాతి మని హృదయము

మ. అలడాకేల శరన్మృగాంకనిభ మౌ హైయంగవీనంబు న
వ్వలికేలన్ రసయుక్తపాయసము గ్రీవాబద్ధచామీకరో
జ్జ్వలశార్దూలనఖం బనం బరకటీచక్రంబుఁ బెంపొంద ని
చ్చలుఁ గ్రీడించుయశోదపట్టి కరుణన్ సౌఖ్యంబు మా కీవుతన్ 75

తా. ఎలపలిచేతియందు మధురసముతోఁ గూర్పఁబడినపరమాన్నమును దాల్చి డాచేతియందు శరత్కాలపు చంద్రమండలముతో సాటియైన వెన్న కాఁచిన నెయ్యి నుంచుకొని, కంఠమందు మిక్కిలి ప్రకాశించుపులిగోరు ధరించి మిక్కిలి యొప్పిదముగా దిస్సమొల గలవాఁడై యశోదకూనయగుశ్రీకృష్ణదేవుఁడు మాకుసౌఖ్యము నొసంగుఁగాతి.

శ్లో॥ కిఙ్కిణికిణికిణిరభసైరఙ్గణభువి రిఙ్గణైః సదాఽటన్తమ్।
ఝుణుఝుణుఝుణుపదయుగళం కఙ్కణా, కరభూషణం హరిం వన్దే॥ 76

టీ. కింకిణి రభసైః-కింకిణి=గజ్జెలయొక్క, కిణికిణి=కిణికిణి యనెడి, రభసైః=ధ్వనులుగల, రిఙ్గణైః=ప్రాఁకుటలచేత, అంగణభువి-అంగణ = ముంగిలియొక్క-భువి=ప్రదేశమునందు, సదా=ఎప్పుడును, అటన్తం = తిరుగాడుచున్నవాఁడును, శైశవమున గజ్జెలుకిణికిణియని మ్రోఁగుచుండఁగా ముంగిట నెప్పుడు ప్రాఁకులాడుచుఁ దిరుగులాడుచుండువాఁ డనుట, ఝుణు యుగళమ్-ఝుణుఝుణుఝుణు=ఝుణుఝుణుఝుణు అనెడిధ్వని గల, పదయుగళం=పాదద్వయము గలవాఁడును, అగు, హరిం=శ్రీకృష్ణమూర్తిని గూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను

చ. గణనకు నెక్కుడై నకరకంకణనిక్వణనంబు మీఱఁగుం
కుణుకుణునాదపాదములకుం దగుహేమమణీనిబద్ధకిం
కిణికిణినాదసంభ్రమ మనఃప్రియకాడ దాఁటుచు నందమందిరాం
గణమున సంచరించు యశోదాగారపుముద్దులబాలుఁ గొల్చెదన్. 76

తా. కిణికిణియని చిఱుగంటలు మొరయఁ బ్రాఁకులాడుచు ముంగిట నెప్పుడుఁ దిరుగుచు, కుణుకుణు అని యడుగుల రెంటియందును అందెయలు మ్రోఁగఁగా, చేతులందు కడియములు మెఱయఁగా నొప్పుచున్న కృష్ణమూర్తికి నమస్కరించుచున్నాను

శ్లో॥ *సమ్బాధే సురభీణా మమ్బాం మాయాసయన్త మనుయాన్తీమ్।
లమ్బాలక మవలమ్బే తం బాలం తనువిలగ్నజమ్బాలమ్॥ 77

టీ. సురభీణాం=గోవులయొక్క, సమ్బాధే=సమ్మర్దమందు, అనుయాన్తీం=వెంబడిగావచ్చుచున్న, అమ్బామ్=తల్లిని, ఆయాసయన్తం=శ్రమ నొందించుచున్నవాఁడును-తల్లి రమ్మనఁబట్టుకొనుటకై వెనుకొనిరాఁగ మందపుగోవులగుంపులోఁ దూఱి యాగోవుల మోఁకాళ్ల చిక్కులకి ఇటునటు పాఱుచు ఆమెను అలయించుచున్నవాఁడనుట, లమ్బ+అలకమ్-లమ్బ=వ్రేలుచున్న, అలకమ్=ముంగురులుగలవాఁడును-ఇటునటు పరుగిడుటచే కురులు మఱియు ముంగురులును వ్రేలుచున్నవాఁడనుట, తను జమ్బాలమ్ తనౌ=దేహమునందు, విలగ్న=మిక్కిలి తగిలిన, జమ్బాలమ్=బురదగలవాఁడును-గోవుల సమ్మర్దమున బరుగెత్తుటచే వానిగొరిజలందున్న సమినిబడి చెమటతోఁ గలసి దేహమునందు పెక్కులి గొంపిగలిగియున్నవాఁడనుట, తం=ఆ-ప్రసిద్ధుఁడైన, బాలం=బాలుఁడైనకృష్ణుని, అవలమ్బే=ఆశ్రయించుచున్నాను

ఉ. బాలుని తల్లి నాలఁగుమిఁ గ్రొల్లలు నాఁగి యంబ వెంబడన్
బ్రాలిమి సేసి తా గునగునఁ బరువెత్తులలాటభాగజం
బాలముఁ జక్రవాలిశకకటదివిఖాలకు సంగలగ్నజం
బాలముఁ బాలకులఁ దలఁతుఁ గ్రొవ్వారితత్తరలోకపాలకున్. 77.

తా. తల్లియగుయశోద పట్టఁబట్టుకొనుటకు వెంబడించి రాఁగా, గోవులగుంపులోఁ గాళ్ల చిక్కులని ఆమెను అలయించుచు, ముంగురులు మొగమున వ్రేల, మేనంటయు దుమ్మును చెమటయును గలసి బురదగాఁగా, చెలువారుచున్న బాలకృష్ణు నాశ్రయించెద

* ఈశ్లోకముయొక్కయర్థము 'సర్వచ్ఛమోయను మీశానం ధామవిం ప్రజార్ఘకేళే। కింకిణీనూపురగ్రీవా కర్ణభూషోజ్జ్వలం స్మరేత్' అని గోపాలకృష్ణసంపత్కల్పద్రుమస్థ తత్వగీమూర్తి ధ్యానమని వనితకుమారసంహితయందుఁ జెప్పఁబడియున్నది

శ్లో॥ అఞ్చితపిఞ్ఛాపీడం వఞ్చితసౌజన్యవల్లవీవలయమ్।
అధరమణినిహితవేణుం బాలం గోపాలమనిశమవలమ్బే॥ 78

టీ॥ అఞ్చిత=ఒప్పుచున్న, పిఞ్ఛ=నెమిలిపురియనెడి, ఆపీడం=శిరోభూషణము గలవాఁడును, వఞ్చిత వలయమ్-వఞ్చిత= వంచింపఁబడిన, సౌజన్య=ప్రేమను గల, వల్లవీ=గోపస్త్రీలయొక్క, వలయమ్=సమూహము గలవాఁడును-గోపస్త్రీల ప్రేమలను హరించినవాఁడనుట-'సఞ్చితసౌజన్యవల్లవీవలయమ్' అనుపాఠమున సఞ్చిత=సంగ్రహింపఁబడిన, సౌజన్య=సుజనభావము-ప్రేమను-గల, వల్లవీవలయమ్=గోపస్త్రీసమూహము గలవాఁడు-గోపస్త్రీలప్రేమను సంగ్రహించినవాఁడని యర్థము, అధర వేణుం-అధరమణి-మణివంటిఅధరమందు, నిహిత=ఉంపఁబడిన, వేణుం=పిల్లఁగ్రోవిగలవాఁడును, గోపాలం=గోపరిపాలకుఁడైనవాఁడును-గొల్లజాతిని జనించినవాఁడనుట, అగు, బాలం= బాలుఁడగు కృష్ణుని, అనిశం=ఎల్లప్పుడును, అవలమ్బే=ఆశ్రయించుచున్నాను

మ॥ విలసత్పింఛవతంసుఁడై చిగురుమోవిన్ వేణువుం జేర్చి కం
దళితాలాపసుధాపరంపరలచేతం జేతనాచేతన
మ్ములకున్ విశ్చలతాచలత్వములపెంపుల్ గూర్చునగ్గోపికా
లలితాంగీసుజనత్వవంచకుని గొల్వం గాంతు గోపాలకున్ 78

తా॥ తలయందు నెమిలిపురి దొప్పుచున్నవాఁడును, గోపస్త్రీలవలపును కొల్లలాడినవాఁడును, మోవి కెంపున పిల్లఁగ్రోవిని మోపినవాఁడును, గొల్లవంశమునఁ బుట్టినవాఁడును, అగు చిన్నిబాలుని శ్రీకృష్ణుని ఎప్పుడును ఆశ్రయించుచున్నాను

శ్లో॥ *ప్రపన్నభాగధేయం నిగమమహాద్రేర్గుహాన్తరాధేయమ్।
సరహరిసదాభిధేయం విబుధవిధేయం మమానుసంధేయమ్॥ 79

---

*'అవతారాస్సన్త్వన్యే సరసిజనయనస్య సర్వతోభద్రాః। కృష్ణాదన్యః కో వా ప్రభవతి' 'ప్రాయశ్చిత్తం గుణగణనయా గోపవేషస్య విష్ణోః' 'ఉపాసతామాత్మవిదః పురాణాః ..వయం యశోదాశిశుబాలలీలాకథాసుధాసిన్ధుషు లీలయామః' 'విహాయ కోదణ్డశరౌ ముహూర్తం గృహాణపాణౌ మణిచారువేణుమ్' ఇత్యాదులచే శ్రీవిష్ణుదేవునవతారములందు కృష్ణావతారమునే కంఠోక్తిగా తనకభీష్టతమమని చెప్పుటే కాక ప్రతిశ్లోకమందును కృష్ణావతారమునకుమాత్రమే ఉపలక్షకములగు పింఛ, వ్రజ, నంద, యశోదా, గోపికా, వేణు రాధాదిపదములందేదేని ప్రయోగించి కృష్ణునందే కాని తక్కినయవతారములందది అన్వయింపకుండునట్లు నిబంధించి యున్నాఁడు. ఏశ్లోకమందేని తక్కినయవతారములలీలలు వర్ణించినను అందే కృష్ణావతారమందు పర్యవసించుపదములను గూర్పకమానఁడు ఈశ్లోకమందో 'ప్రపన్నభాగధేయం' 'సరిహారిపదాభిధేయమ్' అనుచిక్కులిసరసంహావతారమందే

టీ ప్రహ్లాదభాగధేయమ్- ప్రహ్లాద=ప్రహ్లాదునియొక్క, భాగధేయమ్=భాగ్యమైనదియు, నిగమమహాద్రేః-నిగమ=వేదమనెడి, మహాద్రేః=పెనుగొండయొక్క, గుహా+అంతర=గుహానడుమ, ఆధేయమ్=ఉంపఁదగినదియు-ప్రతిపాదింపఁదగినదనుట, నరహరినామధేయమ్-నరహరిపద=నృసింహుఁడనుపదముచేత, అభిధేయమ్-చెప్పఁదగినదియు-నరసింహుఁడని పేరుకొనఁబడునదియు, విబుధవిధేయమ్-విబుధ=దేవతలకు, విధేయమ్=లోనైనదియు-విబుధులకులోనై రక్షించుటకు నరసింహావతారమెత్తినదియనుట, అహవస్తువు, మమ=నాకు, అనుసంధేయం=అనుసంధింపఁదగినది వేదమును 'మహాద్రి' అనుటచే అతివిస్తృతమైనదనియు అందలి 'గుహ'లో ఆధేయుఁడనుటచే రహస్యప్రతిపాద్యుఁడనియు గ్రాహ్యములు

మ యమిసంభావితరూపధేయమును ప్రహ్లాదోల్లసద్భాగధే
యము నామ్నాయమహాగుహాంతరనితాంతాధేయముం బ్రోల్లస
త్సుమనశ్శ్రేణివిధేయముఁ నరమృగాధీశాభిధానాభిధే
యముఁ గొల్తుం గమలామనఃకమలనిత్యాధేయముఁ వేడుకన్ 79

తా ప్రహ్లాదునిభాగ్యమై, అతివిస్తృతములైనవేదములందుఁ బ్రతిపాద్యుఁడై, దేవతలకు కరుణచే లోనై వారిని రక్షింప స్తంభమున నవతరించి, నరసింహుఁడను పేరొందినపరతత్త్వము నాకు అనుసంధింపఁదగినది

శ్లో॥ సంసారే కిం సారం కంసారే శ్చరణకమలపరిభజనమ్ ।
జ్యోతిః కి మన్ధకారే యదన్ధకారే రనుస్మరణమ్॥ 80

టీ సంసారే=సంసారమందు-జననమరణాత్మకమై సుఖదుఃఖరూపమైనసంసారమందు, సారం=శ్రేష్ఠమైనది, కిం=ఏమి-ఇది ప్రశ్నము ఇందులకు ఉత్తరము —కంసా

---

తాత్పర్యముకనఁబడుటేకాక కృష్ణునకుఅసాధారణములైనవిఏవియుఁగానరావు అయినను 'ఉత్తుఙ్గస్తనమణ్డలోపరి లక్ష్మీర్వివాహోత్సవే' ఇత్యాదులు కేవలకృష్ణునిగూర్చి కాక సాధారణముగా విష్ణుపరములుగానే నిబద్ధములై యుండునట్లు ఇదియును నరహరిపరముగా నుండునన్నయెడల 'కాన్తాకచగ్రహణవిగ్రహబద్ధలక్ష్మీ ఖడ్గాఙ్గరాగరసరఞ్జితమఞ్జులశ్రీః కృష్ణతేజః' 'వారితరాత్రికేళి రవతా ల్లక్ష్మ్యుపహాసా ద్ధరిః' ఇత్యాదులందు లక్ష్మీశబ్దమునకు 'కృష్ణతేజః' 'వారితరాత్రికేళిః' ఇత్యాదిపదములతోడి సంగతిని బట్టి లక్ష్మీదేవికాక రుక్మిణీదేవియనియే యర్థము గ్రాహ్యముగాన పూర్వశ్లోకమందలిలక్ష్మీశబ్దము రుక్మిణీపరముగానే యగునుగాన ఆశ్లోకమును కృష్ణునిగుఱించినదనియే యూహింపఁదగియున్నది ఇట్లు ఈశ్లోకము కృష్ణావతారపరము గామిచే ప్రక్షిప్తమే యగును.

రేః=కంసునికి విరోధియైనకృష్ణునియొక్క, చరణ భజనమ్-చరణకమల= అడుగుదామరలయొక్క, పరిభజనమ్=కొలుచుట-ధ్యానించుట-శ్రీకృష్ణుపాదారవిందములచింతనమే సంసారమంతెల్ల సారమైనదనుట-దుష్టుఁడగు కంసునికి విరోధియైనట్లు దుష్టమగు సంసారమునకు విరోధియగునని 'కంసారి' పదాభిప్రాయము అంధకారే=చీఁకటియందు-తమఃఫలమైన అజ్ఞానమందనుట, జ్యోతిః=వెలుతురు-బుద్ధిప్రకాశకమైనదనుట, కిం=ఏది-ఇదిప్రశ్నము. ఇందులకుత్తరము —అంధక+అరేః=అంధకాసురునికి విరోధియైన శివునియొక్క, అనుస్మరణమ్=స్మరణము, యత్=ఎదియో, (తత్=అది అని యధ్యాహార్యము) శివుని స్మరించుటయే అజ్ఞానమును బోఁగొట్టునది యని యర్థము

ఉ. సారము కంసవైరిపదసారసచారుతరార్చనంబు సం
సారమునందు నిందుధరసన్నుతి గాఢతమాంధకారని
స్తారము వీనికిం దగినసద్గురుసేవయు కారణంబు గా
కారయ నింతకంటెను శుభావహమైనవిశేష మున్నదే. 80

తా. సంసారమునందు కంసారి యగుకృష్ణునిపాదారవిందములను భజించుటయే, శ్రేష్ఠము. అజ్ఞానమును బోఁగొట్టుటకు శివుని స్మరించుటయే మేలైనది

శ్లో॥ కలశనవనీతచోరే కమలా, దృక్కుముదచన్ద్రికాపూరే।
విహరతు నన్దకుమారే చేతో, మమ గోపసున్దరీజారే॥ 81

టీ. కలశ చోరే-కలశ=కుండయందలి, నవనీత=వెన్నను, చోరే=దొంగిలించువాఁడును, కమలా. పూరే-కమలా=రుక్మిణీదేవియొక్క, దృక్-కన్నులనెడి, కుముద=కలువలకు, చన్ద్రికాపూరే=వెన్నెలప్రవాహమైనవాఁడును=వెన్నెలవెల్లికి కలువ లెట్లు వికాసముఁ జెంది చెలఁగునో శ్రీకృష్ణుఁజూచినయెడల లక్ష్మీదేవినేత్రములును అట్లే హర్షముచేత వికాసముఁ బొందుననుట-ఇట్టివాఁడును, గోప జారే-గోపసున్దరీ= గొల్లచెలువలకు, జారే=విటకాఁడైనవాఁడును, అగు, నన్దకుమారే=నందునికొడుకైన శ్రీకృష్ణునియందు, మమ=నాయొక్క, చేతః=చిత్తము, విహరతు=విహరించుఁగాక-శ్రీకృష్ణుని శైశవమందు అత్యంతాసక్తుఁడగుకవికి శైశవలీల లగునవనీతచోరత్వ గోపీజారత్వములు తనహృదయమునకు అతిభోగ్యములుగాన ఇట అనుసంధించినాఁడు కావుననే [illegible] మునకు అందు 'విహరతు' అని విహార శబ్దసూచితమైన సుఖస్వైరసంచారమును-అనఁగా స్నేహపూర్వకమైన అత్యంతచింతనమును-జెప్పినాఁడు

ఉ. శ్రీరమణీమణీవికచదృక్కుముదస్మితసాంద్రచంద్రికా
సారు వ్రజాంగనానివహజారు జగజ్జనతామనోహరా

కారు విశుద్ధమానినిహృదయకీగారుఁ బయోనవనీతచోరు నా
భీరకుమారు నాహృదయకేళికయందు వసింపఁ జేసెదన్ 81

తా కలశంబులందలి వెన్నను దొంగిలించువాఁడును, రుక్మిణిదేవికనులకు ఆనందముచే వికాసముఁ గలిగించునట్టిమనోహరాకారము గలవాఁడును, గొల్ల చెలువలకు విటకాఁడును, నందునికుమారుఁడు నైనకృష్ణునియందు నామనస్సు విహరించుఁగాక.

అవ ఒకగోపికయింట కృష్ణుఁడు వెన్న దొంగిలించుచుండఁగాఁ గాంచినయాగోపికకును కృష్ణునకును జరిగిన ఉక్తిప్రత్యుక్తికలను గవి చెప్పుచున్నాఁడు

శ్లో॥ *కస్త్వం బాల బలానుజః కి మిహ తే మన్మన్ది రాశఙ్కయా
యుక్తం తన్నవనీతపాత్రవివరే హస్తం కిమర్థం న్యసేః।
మాతః కఞ్చన వత్సకం మృగయితుం మాగా విషాదం క్షణా
ది త్యేవం వరవల్లవీప్రతివచః కృష్ణస్య పుష్ణాతు నః॥ 82

టీ హేబాల=ఓబాలుఁడా, త్వం=నీవు, కః = ఎవ్వఁడవు-ఇది గోపికవచనము, బల+అనుజః=బలరాముని తమ్ముఁడను-ఇది కృష్ణునివాక్యము, (గోపిక) తే=నీకు, ఇహ=ఇక్కడ, కిం=ఏమి-ఏమిపని యనుట, (కృష్ణ) మత్ శంకయా-మత్ = నాయొక్క, మన్దిర=ఇల్లు అనెడి, ఆశఙ్కయా=సందేహము చేత-నాయిల్లు అని సందేహపడి వచ్చితి ననుట, (గోపిక)తత్=అది, యుక్తం=యుక్తము-నాయిల్లు అనిభ్రమపి వచ్చితి ననుట యుక్తమేకాని, నవ వివరే-నవనీత=వెన్నయొక్క, పాత్ర=పాత్రియొక్క, వివరే= రంధ్రమునందు-నోటియందు ననుట, కిమర్థం=ఎందులకు, హస్తం=చేతిని, న్యసే=పెట్టుచున్నావు,(కృష్ణ)హేమాతః=ఓతల్లీ,కంచన=ఒక, వత్సకం=దూడను, మృగయితుం=వెదకుటకొఱకు-దూడను ఒకటిని వెదకుటకై వెన్నకుండలో చేయిపెట్టుచున్నా ననుట,క్షణాత్=క్షణకాలము, విషాదం=ఖేదమును, మాగాః=పొందకుము, ఇతి=అని, ఏవం=ఈ ప్రకారము, కృష్ణస్య=కృష్ణునియొక్క, వర వల్లవ-వర=శ్రేష్ఠమైన, వల్లవి=గోపిక కిచ్చ్యబడిన, ప్రతివచః=ప్రత్యుత్తరము, నః=మమ్ము, పుష్ణాతు=పోషించునుగాక.

ఉ చిన్నికుమార యెవ్వఁడవు శ్రీ సీరికిఁ దమ్ముఁడ నేలయిందు రా
మన్నిలయం బటంచు నిది శ్రీ మంచిదె కే లటుః సాఁచె చేటికి

* ఈశ్లోకమునర్థము 'హరస్తం నవనీతాదిచౌర్యేణ వ్రజయోషితామ్। సుగోపాలైర్వృతం కృష్ణం ధ్యాయే న్మంత్రం జపే దినమ్' అని గోపాలకృష్ణైకాదశాక్షరీ మంత్రధ్యానముగా సనత్కుమారసంహితయందుఁ జెప్పంబడియున్నది.

న్వెన్నపసంటిలోన జననీయొకదూడను జూడవచ్చితిఁ
విన్నఁదనంబు మాను మని కిన్రేతకుఁ బల్కుమురారిఁ గొల్చెదన్.

తా. ఒకగోపిక తనయింట వెన్నకుండలోఁ జెయిపెట్టుచున్నకృష్ణునిగాంచి 'ఓ బాలా! నీవెవ్వఁడ' వనఁగా కృష్ణుఁడు 'నేను బలరామునితమ్ముఁడ' ననియె గోపిక నీకు నాయింట పనియేమి' అని యడుగఁగా, కృష్ణుఁడు 'నాయిల్లు అని సందేహపడి వచ్చితి' ననెను అందుకు గోపిక 'అదిసరియేకాని వెన్నకుండలో చేయి పెట్టితివేల? అనఁగా కృష్ణుఁడు 'లక్ష్మీ! ఒకదూడనువెదకుటకై అందుచేయిపెట్టినాను కాని అందులకు క్షణకాలమును దుఃఖింపకుమా' అని చెప్పెను ఇట్లు కృష్ణుఁడు గోపికకు చెప్పినహేళైనప్రత్యుత్తరము మమ్ముఁ గాపాడునుగాక

శ్లో॥ గోపాలాజిరకర్దమే విహరసే విప్రాధ్వరే లజ్జసే
బ్రూషే గోకులహుంకృతైః స్తుతిశతైర్మౌనం విధత్సే విదామ్।
దాస్యం గోకులపుంశ్చలీషు కురుషే స్వామ్యం న దాన్తాత్మసు
జ్ఞాతం కృష్ణ తవాఙ్ఘ్రిపఙ్కజయుగం ప్రేమ్ణాచలం మఞ్జులమ్॥ 83

టీ హేకృష్ణ=ఓకృష్ణా, గోపాలాజిర కర్దమే-గోపాల=గొల్లలయొక్క, అజిర=ఇంటిముంగిళ్లయందలి, కర్దమే=రొంపియందు, విహరసే=విహరించెదవు, విప్ర+అధ్వరే=బ్రాహ్మణులయజ్ఞమందు, లజ్జసే=సిగ్గుపడెదవు-గొల్లముంగిళ్లయందు తిరుగాడుటకు సిగ్గుపడవు గాని బ్రాహ్మణులయజ్ఞములకు వచ్చుటకు సిగ్గుపడెద వనుట గోకులహుంకృతైః - గోకుల=గొల్లపల్లెయొక్క - గొల్లపల్లెలోనివానియొక్క - లేక-గోసమూహముయొక్క, హుంకృతైః=హుంకారములతోడ, బ్రూషే=పలికెదవు, వానిహుంకృతులకు మాఱుపలికెద వనుట, విదాం=తత్త్వవేత్తలైనవారియొక్క, స్తుతిశతైః=వందలకొలఁది స్తోత్రములచేత, మౌనం=మూకత్వమును, విధత్సే=చేయుచున్నావు-గోకులహుంకారములకు ఒదులు పలికెదవు గాని జ్ఞానులెంతస్తోత్రములు చేసినను పలుక వనుట, గోకులపుంశ్చలీషు-గోకుల=వ్రేపల్లెయందలి, పుంశ్చలీషు=స్వైరిణులవిషయమందు-స్వైరిణులకు అనుట, దాస్యం=దాసభావమును ఊడిగమును, కురుషే=చేయుచున్నావు, దాన్త+ఆత్మసు-దాన్త=దమముగల-విషయములనుండి నివృత్తమైన, ఆత్మసు=మనస్సు గలవారియందు, స్వామ్యం=స్వామిత్వమును-స్వామిగా నుండుటను, న (కురుషే)= చేయవు-గొల్లకుటారికత్తెలకు ఊడిగమైన చేయుదువు గాని జితేంద్రియు లగుమహాత్ములను ఏలుకొనుటను చేయవు అనుట-కాఁబట్టి, తవ=నీయొక్క, మఞ్జులమ్=మనోజ్ఞమైన, అఙ్ఘ్రి...యుగం-అంఘ్రిపంకజ=అడుగుఁదామరలయొక్క, యుగం=దోయి, ప్రేమ్ణా=ప్రేమచేత, అచలం=స్థిరమైనదిగా-లేక, చలం=చలించునదిగా-నిగుడునదిగా, జ్ఞాతం=తెలియఁబడినది. గొల్లలముంగిళ్లు మొదలైన నికృష్టవస్తువులు నీకు ఎక్కువ గాను మిక్కిలి ఉత్కృష్టమ

లైన విప్రయజ్ఞాదులు నీకు తక్కువగాను ఉండుటను చూడఁగా ఆయావస్తువుల ఎక్కువ తక్కువలనుబట్టి కాదు ప్రేమనుబట్టియే వానివానికి నీయంఘ్రికమలములు చూపుదు వనుట-నీ కెక్కడ ప్రేమ గలదో అక్కడికే నీయడుగుఁదమ్ములు నిగుడును-అనఁగా నీవు పోదు వని తాత్పర్యము

మ॥ క్రతుభూమిం జొరఁ బోవు గోపగృహపంక్తిం బన్న మెట్టేవు గో
తతిహుంకారము విన్నఁ బల్కెదవు విప్రద్విడ్గోష్ఠికిం బల్క వా
నతి గావింతువు గోపజారులకు దాక్షస్త్రశ్రేణిఁ గైకోవు యో
గ్యల యే హేతువు ప్రేమ కారణము గాదా దేవ నీచర్యకున్ 83

తా॥ కృష్ణా! గొల్లలయింటిముంగిళ్లయందు తిరుగాడెదవు గాని బ్రాహ్మణులు సేయుయజ్ఞములందు పాదమూనుటకు ఒగ్గపడెదవు గోవులహుంకారధ్వనులకు మాఱు పలికెదవు గాని బ్రాహ్మణవిదులు ఎన్నిస్తోత్రములుచేసి పిలిచినను మాఱుపలుకవు గొల్లవిట కత్తెలకు దాసుఁడుగా నుందువు గాని యింద్రియనిగ్రహము గలమహాత్ములకు ఎలిక గా నేని యుండవు ఈ కారణములనుబట్టిచూడఁగా ఆయావస్తువులయోగ్యతలనుబట్టికాక ప్రేమను బట్టియె వానివానికడకు నీయడుగుఁదమ్ములు సాఁగును నాకు తెలియవచ్చెనది.

శ్లో॥ నమస్తస్మై యశోదాయాదాయాదాయాస్తు తేజసే ।
యద్ధా రాధాముఖాంభోజం భోజం భోజం వ్యవర్ధత ॥ 84

టీ॥ యత్=ఏది-ఏ తేజము, రాధాముఖాంభోజం-రాధా=రాధయొక్క, ముఖ+అంభోజమ్=మోముఁదామరను, భోజంభోజం=భుజించిభుజించి- రాధయొక్క తామర వంటిమొగమును ఆస్వాదించి ఆస్వాదించి యనుట, వ్యవర్ధత=పెరిఁగినదో-రాధయొక్క ముఖారవిందసమాస్వాదనముచే పయింబడి తులకించినదో యని భావము, యశోదాయాః=యశోదయొక్క, దాయాదాయ=పుత్రుఁడైన, తస్మై=ఆ-ప్రసిద్ధమైన, తేజసే=తేజముకొఱకు, నమః=నమస్కారము, అస్తు=అగుఁగాక 'యశోదాయాదాయాదాయ', అనుటచే పిన్ననాఁటిమొదలుగా, 'భోజంభోజం' అనుటచే రాధాముఖారవిందమును మిక్కిలి ఆస్వాదించి వర్ధిల్లినది అనఁగా బాల్యమునుండి రాధాభోగపరతంత్రుఁ డని భావము.

ఉ॥ ఏమహితప్రకాశ ముదయించినపిన్ననాఁటనుండి రా
ధామధురాధరాంచితసుధారసధారలఁ గ్రోలుచున్ యశో
దామహనీయదాయసముదాయముఁ గాంచి ప్రవర్ధమాన మా
నామహ మిచ్చుఁగా కిహపరగ్రహంబు సశేషసుఖాయురున్నతుల్ 84

తా॥ యశోదకుం బుత్రుఁడై యుదయించి రాధాదేవిముఖారవిందమును మిక్కిలి యాస్వాదించి వర్ధిల్లినశ్రీకృష్ణాఖ్యతేజమునకు నమస్కారము.

ఇవి కృష్ణావతారమునకు సర్వసమాశ్రయణీయత్వరూప మైన ప్రాలభ్యముచేతఁ గలిగిన వైలక్షణ్యమును జెప్పుచున్నాఁడు

శ్లో. అవతారాః సన్త్వన్యే సరసిజనయనస్య సర్వతోభద్రాః ।
కృష్ణాదన్యః కోవా ప్రభవతి గోగోపగోపికాముక్త్యై ॥ ౮౫

టీ సరసిజనయనస్య=(తామరవంటికన్నులు గల) శ్రీకృష్ణునియొక్క, సర్వతోభద్రాః=ఎల్లెడల శుభకరము లైన, అన్యే=ఇతరము లైన,అవతారాః=అవతారములు, సన్తు=కలుగుఁగాక, కృష్ణాత్=కృష్ణునికన్నను, శ్రీకృష్ణావతారమునకన్నను, అన్యః= ఇతరమైన, కోవా = ఏది-ఏయవతారము, గో ముక్త్యై- గో = గోవులయొక్కయు, గోప=గోపకులయొక్కయు, గోపికా=గోపికలయొక్కయు, ముక్త్యై=ముక్తికొఱకు,ప్రభవతి=సమర్థమగుచున్నది-కృష్ణావతారము తప్ప మఱేదియు సమర్థము కా దనుట. శ్రీవిష్ణుదేవునియవతారములలో కొన్ని ఒకానొకటికి భద్రము లైనవియు కొన్ని 'సర్వతోభద్రాః' అన్నిటికి భద్రము లైనవియు నగును కృష్ణావతారమును సర్వతోభద్రము లైనయవతారములలో ఒకటియగును అయినను ఈసర్వతోభద్రావతారములలో కూడ కృష్ణావతారమే సామాన్యము లగుగోగోపగోపికాజనములకుఁగూడ ముక్తిప్రదమైనదిగాన సర్వతోభద్రము లగువానిలో నెల్ల నిదియే మేలైన దని భావము. కావుననే తనకు మిక్కిలి యభీష్ట మైన దని హృదయము

మ అవతారంబులు లేవె శౌరి కతికళ్యాణంబు లిద్ధాత్రిలో
నవి పెక్కుల్ గల వెంచ గోనికరగోపవ్రాతగోపాంగనా
నివహాశ్రేయ మొసంగఁ జాలెనె కృపాసాంద్రుఁ డై నట్టిశౌ
రివలెన్ వేఱొకమూర్తి గావునఁదదంఘ్రిం గొల్తు నెల్లప్పుడున్ .౮౫

తా శ్రీవిష్ణుదేవునియవతారములలో సర్వత్ర శుభకరము లైన యవతారములు ఉండినను వానిలోనెల్ల కృష్ణావతారమే సామాన్యములైన గోగోపగోపీజనములకును ముక్తి నొసంగ నేర్చినది గావున అదియే శ్రేష్ఠ మైనది

శ్లో॥ *మధ్యేగోకులమణ్డలం ప్రతిదిశం చామ్బారవోజ్జృమ్భితే
ప్రాతర్దోహమహోత్సవే నవఘనశ్యామం రణన్నూపురమ్ ।

* ఈశ్లోకముసర్ధము 'పఞ్చోత్ఫుల్లనయన మీశానం ధావమానం వ్రజాఙ్గణే। కిఙ్కిణీనూపురగ్రైవాకర్ణభూషోజ్జ్వలం స్మరేత్' అని గోపాలకృష్ణసర్వసంపత్ప్రదస్తోత్రమందు ప్రాశ్యాన నుః సనత్కుమారసంహితయందు చెప్పంబడినది

ఫాలే బాలవిభూషణం కటిరటత్సత్కింకిణీమేఖలం
కణ్ఠే వ్యాఘ్రనఖంచ శైశవకళాకల్యాణకార్త్స్న్యం భజే. 86

టీ ప్రాత. హోత్సవే-ప్రాతః= రేపకడ, దోహ=పిదుకుటఅనెడి, మహోత్సవే= గొప్పఉత్సవమందు, ప్రతిదిశం=ప్రతిదిక్కునందును, అమ్భా జ్జృమ్భితే-అంభా రవ=అంభాఅనెడి ధ్వనులచేత, ఉజ్జృమ్భితే=మిక్కిలియుం బ్రకాశించుచున్న, మధ్యే మణ్డలమ్-గోకుల=గోసమూహముయొక్క, మండలం=ప్రదేశముయొక్క, మధ్యే=నడుమ, న వ శ్యామమ్-నవ=నూతనమైన, ఘన=మబ్బువలె, శ్యామమ్=నల్లనైనదియును, రణత్ + నూపురమ్-రణత్=మ్రోగుచున్న, నూపురమ్=అందియలు గలదియును, ఫాలే=నొసటి యందు, బాలవిభూషణం=రావిరేక గలదియు, కటర మేఖలమ్-కట=మొలయందు, రటత్=శబ్దించుచున్న, సత్=శ్రేష్ఠమైన, కిఙ్కిణీ=గజ్జెలుగల, మేఖలం=మొలనూలుగలగియును, కణ్ఠే=కంఠమునందు, వ్యాఘ్రనఖం=పులిగోరుగలదియు, అగు, శైశవ. కార్త్స్న్యమ్-శైశవ=శిశుసంబంధమైన, కళా=కళలయొక్క-రేఖలయొక్క, కల్యాణ= శుభములయొక్క, కార్త్స్న్యమ్=సర్వమును అత్యంతశుభములైనశైశవలక్షణములన్నింటియొక్క రాశియైనశ్రీకృష్ణునిఅనుట-శిశురేఖలయొక్క శుభప్రపంచమంతయునీతీరున అయ్యెనో అన్నట్లున్న కృష్ణుని అనుట, భజే = భజించుచున్నాను. రణన్నూపురము, ఫాలమందలి బాలవిభూషణము, కటిరటత్కింకిణీమేఖలము, కంఠమందు వ్యాఘ్రనఖము మొదలైనవి శైశవకళలుగా నిబంధించినాడని తెలియునది

మ. మొలనూలందెలు గజ్జెలున్ మొరయ జీమూతాకృతిం జేరి మం
దల సంభారవ మెల్లెడం జెలఁగఁ బ్రాతర్దోహ మీక్షింపఁ జా
రులలాటంబున రావిరేక పులిగోరుం గంఠపీఠం దటి
త్తులగా ముద్దులు గుల్కు బాలకునిఁ గాంతుం జవనప్రౌఢికిన్. 86

తా. వేకువను మిక్కిలి వేడుకగా పాలుపిదుకునప్పుడు ఎలుగడల అంభాయనియఱచుచున్న ఆవులగుంపునడుమ, క్రొత్తమబ్బువలె నల్లనై అందియలు కాలియందు మొరయ మొలనూలిగజ్జెలు మ్రోఁగ, కంఠమందు పులిగోరు విలసిల్ల, నొసటియందు రావిరేక ప్రకాశింప, నిట్లు శిశువుయొక్క శుభరేఖలన్నియు మిక్కిలి యొప్పుచున్నచిన్నికృష్ణుని భజించుచున్నాను

శ్లో॥ సజలజలదనీలం దర్శితోదారలీలం
కరతలధృతశైలం వేణునాదైరసాలమ్।
వ్రజజనకులపాలం కామినీకేళిలోలం
కలితలలితమాలం నౌమి గోపాలబాలమ్॥ 87

టీ సజల నీలం-సజల=నీటితోఁగూడిన, జలద=మబ్బువలె, నీలం=నల్లనైన వాఁడును, దర్శి తలీలమ్-దర్శిత=చూపఁబడిన,ఉదార=అధికములైన,లీలమ్=(పూఁలనా విధములైన)విలాసములుగలవాఁడును, కర తల శైలమ్-కరతల=హస్తప్రదేశమందు, ధృత=ధరింపఁబడిన, శైలమ్=(గోవర్ధన)పర్వతముగలవాఁడును, వేణునాదైః=వేణుధ్వనులచేత, రసాలమ్=రసవంతుఁడైనవాఁడును-రసవంతములైన వేణుధ్వనులు గల వాఁడను-రసము చిప్పిలునట్లు వేణువునూఁదువాఁడనిభావము, వ్రజ పాలమ్-వ్రజ=వ్రేపల్లెయందలి, జనకుల=జనసమూహముయొక్క పాలమ్=పాలకుఁడైనవాఁడును, కామినీ లోలమ్-కామినీ=(కామవతులైన) స్త్రీలతోఁడి, కేళి=క్రీడలయందు, లోలమ్=ఆసక్తుఁడైన వాఁడును,కలిత మాలమ్-కలిత=ధరింపఁబడిన, లలిత=మనోజ్ఞమైన,మాలమ్=వనమాల గలవాఁడును, అగు, గోపాలబాలమ్ = గొల్లపిల్లవాఁడగు కృష్ణుని, నౌమి = నుతించుచున్నాను

మ మురళీనాదవిశాలు నీలమణిజీమూతాతసీనిలు నీ
రరుహాక్షీరతిలోలు హస్తజలజాగ్రన్యస్తశైలుఁ సదా
దరశీలుఁ వ్రజలోకపాలుఁ గరుణోదారైకలీలుఁ భుజాం
తరరాజద్వనమాలుఁ గొల్చెద సమగ్రవ్యగ్రగోపబాలుఁ మదిన్. ౪౭

తా నీటితోఁగూడిన మేఘమువలె నల్లనై, పూఁతనాసంహారాదులైన పెనులీలలు సంచరించుచు,అఱచేత గోవర్ధనమునెత్తి, రస మొలుకునట్లు పిల్లఁగ్రోవినూఁదుచు, వ్రేపల్లెయందలిజనములఁ గాచుచు, అంగనలతోఁడిక్రీడలు సలుపుచు,నుంచివనమాలికగ్రాల, వెలుఁగుచుండు గొల్లపిల్లవానిని శ్రీకృష్ణుని నుతించుచున్నాను

శ్లో॥ స్మితలలితకపోలం స్నిగ్ధసంగీతలోలం
లలితచికురజాలం చౌర్యచాతుర్యలీలమ్ ।
శతమఖరిపుకాలం శాతకుమ్భాభచేలం
కువలయదళనీలం నౌమి గోపాలబాలమ్॥ ౪౮

టీ. స్మిత కపోలం-స్మిత=చిఱునగవుచేత,లలిత=చెలువైన, కపోలం=చెక్కిళ్లుగలవాఁడును, స్నిగ్ధ . లోలమ్-స్నిగ్ధ=మనోజ్ఞమైన, సంగీత=వేణుగానరూపమైన సంగీతమందు, లోలమ్=ఆసక్తుఁడైనవాఁడును-లేక,'మురళీనినదలోలమ్' అనుమీఁదిపద్యము నందలిదానితో పునరుక్తిలేకుండుటకై, స్నిగ్ధ=తనయందు భక్తిరూపమైన స్నేహముగల నారదాదులయొక్క, సంగీత=గానమందు, లోలమ్=ఆసక్తుఁడైనవాఁడును అనియు నర్థము,లలిత జాలమ్-లలిత=సుందరమైన,చికుర=ముంగురులయొక్క,జాలమ్=సమూహము గలవాఁడును, చౌర్య లీలమ్ చౌర్య=దొంగతనముయొక్క, చాతుర్య= నేర్పుతోఁ గూడిన, లీలమ్ = విలాసచేష్టలుగలవాఁడును - వెన్న దొంగిలించుట మొదలైన

నెయురయి లగుచోరలీలలు గలవాఁ డనుట, శత కాలమ్-శతమఖ=ఇంద్రునికి, రిపు=శత్రువులైన రాక్షసులకు, కాలమ్=యముఁడైనవాఁడును, శాత చేలమ్-శాతకుమ్భ=బంగారుతో, ఆభ=సాటియైన-లేక 'ఆభా' యనఁగా కాంతి గనుక బంగారువలె మెఱయుచున్న, చేలమ్=వస్త్రము గలవాఁడును, కువ నీలమ్-కువలయదళ = కలువరేకులవలె, నీలమ్=నల్లనైనవాఁడును, అగు, గోపాలబాలమ్=గొల్లపిల్లవానిని - చిన్నికృష్ణుని, నౌమి=నుతించుచున్నాను

మ. సరసస్మేరకపోలుఁ గొల్తు మురళీసంగీతలోలుఁ శుభా
కరచామీకరచేలు నీలమణిరుక్సంగత్కుంతలశ్రీవిశా
లు రమాపాలు నితాంతచౌర్యగుణశీలుం దానవప్రాణహృ
త్కరవాలుం గపిలాదనీకువలయోద్యన్నీలు గోపాలునిన్ 88

తా. చిఱునగవుచే చెలువైన చెక్కిళ్లు గలిగి, ఇంపైన వేణుగానమం దాసక్తుఁడై శోభనమైన ముంగురులు గ్రాల, మిక్కిలి నేర్పుతోఁ గూడిన వెన్నదొంగిలించుచులీలలు నెఱపుచు, ఇంద్రునిపగఱ లైనరాక్షసులకు యముఁడై, బంగారువన్నె చేలగట్టి, కలువరేకులవలె నల్లనై యొప్పుగొల్లపిల్లవానిని కృష్ణుని నుతించుచున్నాను

శ్లో॥ మురలీనినదలోలం ముగ్ధమాయూరచూళం
దలితదనుజజాలం ధన్యసౌజన్యలీలమ్।
పరహితనవహేలం పద్మసద్మానుకూలం
నవజలధరనీలం నౌమి గోపాలబాలమ్॥ 89

టీ. మురలీ లోలమ్-మురళీ=పిల్లఁగ్రోవియొక్క, నినద=నాదమందు - పిల్లఁగ్రోవిని యూఁదుటయందు, లోలమ్=ఆసక్తుఁడైనవాఁడును, ముగ్ధ మాయూరచూళమ్-ముగ్ధ=సుందరమైన, మాయూర=నెమిలిసంబంధమైన, చూళం=జుట్టుగలవాఁడు-నెమిలిపురిగలవాఁడనుట, దలిత జాలమ్-దలిత=చెండఁబడిన, దనుజ=రాక్షసులయొక్క, జాలం=సమూహము గలవాఁడును, ధన్య లీలమ్ ధన్య=కృతార్థులవిషయమైన, సౌజన్య=సుజనత్వముయొక్క - లీల=విలాసములు గలవాఁడును- ధన్యులైన నిజభక్తులకు సౌజన్యముతోఁ గూడినలీలలు నెఱపువాఁ డనుట, పర హేలమ్-పర = అన్యులకు, హిత=మేలు కలిగించునట్టి, నవ=క్రొత్తలైన, హేలమ్=విలాసములు గలవాఁడును-లేక, పర=శత్రువులకు, హిత=పథ్యములైన, నవ=క్రొత్తయి-విచిత్రములగు, హేలమ్=(సంహరించుట మొదలైన)విలాసములు గలవాఁడును, పద్మ కూలమ్-పద్మసద్మ=(తామరలయందు వసించెడి) లక్ష్మికి, అనుకూలమ్=అనుకూలనాయకుఁడైనవాఁడును, నవ నీలమ్-నవ=క్రొత్తయైన-సద్యము కురియని యనుట, జలధర=మబ్బువలె, నీలమ్=నల్ల

నైనవాఁడును, అగు, గోపాలబాలమ్ = గొల్లపిల్లవానిని-శ్రీకృష్ణుని, నౌమి=నుతించుచున్నాను

చ మురళినినాదలోలు నతికమ్రశిఖావళిపింఛచూళునిం
బరహితశీలు రాత్రిచరపాళివిఘాలుఁ గృతార్థలోలుఁ బం
కరుహగృహానుపాలు వ్రజకంజముఖీహితహేలు నవ్యపు
ష్కరధరనీలుఁ గొల్తు శుభకాంచనచేలుని గోపబాలునిన్ 89

తా మురళీగానమందాసక్తుఁడై, మనుపైన నెమిలిపురిని జెరివి, రాక్షససమూహములను జీల్చి, ఆశ్రితులైనధన్యులకు సుజనత్వలీలలు పచరించి, మఱియు నితరులకు హితములై మాత్మములైనవిలాసములు నెఱపుచు, లక్ష్మీదేవికి అనుకూలనాయకుఁడై, క్రొత్తమబ్బుకరె నల్లనై విలసిల్లుగొల్లపిల్లవానిని శ్రీకృష్ణుని నుతించుచున్నాను

శ్లో॥ సరసగుణనికాయం సచ్చిదానన్దకాయం
శమితసకలమాయం సత్యలక్ష్మీసహాయమ్।
శమదమసముదాయం శాన్తసర్వాన్తరాయం
సుహృదయజనదాయం నౌమి గోపాలరాయమ్॥ 90

టీ. సరస కాయం-సరస=రసయుక్తములైన, గుణ=సౌందర్య సౌకుమార్యాది గుణములయొక్క నికాయం=సమూహముగలవాఁడును, సత్ + చిత్ + ఆనంద కాయం=సత్యము జ్ఞానము ఆనందము అనెడిమూఁటిచేనైన దేహము గలవాఁడును, సత్యజ్ఞానానంద స్వరూపుఁడనుట, శమిత మాయం--శమిత=అడపఁబడిన, సకల=సమస్తమైన, మాయమ్=మాయలుగలవాఁడును, సత్య హాయం—సత్యలక్ష్మి=సత్యరూపమైనలక్ష్మికి, సహాయమ్=సహాయుఁడైనవాఁడును, శమ=బహిరింద్రియనివృత్తియొక్కయు, దమ=అంతరింద్రియనివృత్తియొక్కయు, సముదాయమ్=సమూహమైనవాఁడును, శాంత రాయమ్-శాంత=వశించిన, సర్వ=సమస్తములైన, అంతరాయమ్=విఘ్నములుగలవాఁడును, సుహృదయ దాయమ్—సుహృదయ=నిర్మలమైన అంతరంగము లు గల, జన=జనములకు, దాయం=భాగమైనవాఁడును- వశుఁడైనవాఁడనుట, అయిన, గోపాలరాయమ్—గొల్లవారికి రాజైన కృష్ణుని, నౌమి=నుతించుచున్నాను

చ సరసగుణోదయున్ శమితసర్వనిశాచరమాయునిన్ సుహృ
న్నరవరదాయు సత్యచిదసంగతసుఖోజ్జ్వలకాయు సత్యకా
హారిణపృగిందిరాచిరసహాయుని శాంతమహాంతరాయు జి
త్వరు దమశాంతముఖ్యసముదాయునిఁ గొల్చెద గోపరాయునిన్.

తా. సౌందర్యాదిగుణములరాశియై, సత్యజ్ఞానానందస్వరూపుఁడై, నాకసాధు
ల సకలమాయలను మాలించుచు, సత్యసంపన్నులకు సహాయుఁడై, శమదమాదియుక్తుఁ
డై, సకలవిఘ్నములను బోఁగొట్టుచు, నిర్మలాంతరంగులపాలిసొమ్మై, గొల్లవారలకెల్ల
మొనకాఁడై వెలయుకృష్ణుని నుతించుచున్నాను

శ్లో॥ లక్ష్మీకళత్రం లలితాబ్జనేత్రం, పూర్ణేన్దువక్త్రం పురుహూతమిత్రమ్।
కారుణ్యపాత్రం కమనీయగాత్రం, వన్దే పవిత్రం వసుదేవపుత్రమ్॥ 91

టీ. లక్ష్మీకళత్రం-లక్ష్మీ=లక్ష్మీదేవి, కళత్రమ్=భార్యగాఁ గలవాఁడును, లలితనేత్రం-లలిత=సుందరములైన, అబ్జ=కమలములవంటి, నేత్రం=కన్నులు గలవాఁడును, పూర్ణేన్దువక్త్రం-పూర్ణ+ఇన్దు=నిండుచందురునివంటి, వక్త్రం=మొగము గలవాఁడును, పురుహూతమిత్రం-పురుహూత=ఇంద్రునికి, మిత్రం=స్నేహితుఁడైనవాఁడును, కారుణ్యపాత్రం-కారుణ్య=దయకు, పాత్రం=ఆస్పదమైనవాఁడును, కమనీయగాత్రం - కమనీయ=మనోజ్ఞమైన, గాత్రం=శరీరము గలవాఁడును, పవిత్రం=పావనుఁడైనవాఁడును, అగు, వసుదేవపుత్రమ్=వసుదేవునికుమారుఁడైన శ్రీకృష్ణుని, వన్దే=నమస్కరించుచున్నాను

ఉ. శ్రీరమణీకళత్రు సరసీరుహపత్రవిశాలనేత్రు బృ
న్దారకనాథమిత్రుఁ గరుణాగుణపాత్రుఁ బవిత్రుఁ బూర్ణిమా
నీరజవైరివక్త్రుఁ గమనీయవయఃపటుగాత్రు నాబృహ
ద్ధీరనవోఘుచైత్రు వసుదేవునిపుత్రు మదిం దలంచెదన్. 91

తా. లక్ష్మీదేవి భార్యగాఁ గలిగి, చెలువైన తామరరేకులంబోలు కన్నులు గలిగి, నిండుచందురునివంటి మొగముతోఁ గూడి, ఇంద్రునికి చెలికాఁడై, కరుణానిధియై, సుందరమైనదేహము గలిగి, లోకములనెల్ల పవిత్రమును జేయునట్టివసుదేవునికొడుకగు శ్రీకృష్ణుని నుతించుచున్నాను

శ్లో॥ మదమయ మదమయ దురగం యమునా మవతీర్య వీర్యశాలీ యః।
మమ రతి మమరతిరస్కృతిశమనపరః స్న క్రియాత్కృష్ణః॥ 92

టీ. యః=ఎవఁడు-శ్రీకృష్ణుఁడు, వీర్యశాలీసన్-వీర్య=పరాక్రమముచేత, శాలీసన్=ఒప్పుచున్నవాఁడగుచు, యమునాం=యమునానదిని- యమునానదియందు దనుట, అవతీర్య=దిగి, మదమయం=మిక్కిలి మదము గల, ఉరగం=(కాళియుఁ డనెడి) సర్పమును, అదమయత్=అణంచెనో, అమరతిరస్కృతిశమనపరః-అమర=దేవతలయొక్క, తిరస్కృతి=పరిభవమును - రాక్షసాదులచే తనభక్తులైనదేవతలకుఁ గలుగు అవమానమును, శమన=అణఁచుటయందు-పోఁగొట్టుటయందు, పరః=ఆసక్తుఁడైనవాఁడగు, సః=ఆ, కృష్ణః=శ్రీకృష్ణుఁడు, మమ=నాకు, రతిం=సుఖమును, క్రియాత్=చేయుఁగాక

శా. కాళిందీజల మబ్బి గట్టు కెదు రెక్కం జొచ్చి హాలాహల
జ్వాలాలీఢకరాళకాళియఫణాజాలంబు నృత్తక్రియం
గాలం గేల నడంచి నిర్జరతిరస్కారంబు వారించునో
పాలస్వామికటాక్షవీక్షణము మాకుం బాలం దిరం బయ్యెడిన్. 92

తా. పరాక్రమము మీఱ యమునాహ్రదములోదిగి, మిక్కిలి మదించిన కాళియ సర్పమును అణంచి, దేవతలకు రాక్షసులు మొదలైనవారిచేఁ గలుగునవమానమును బోఁగొట్టుటయుం దాసక్తుఁడై యొప్పు శ్రీకృష్ణుఁడు నాకు సుఖమును కలిగించుఁగాక

శ్లో॥ మౌళౌ మాయూరబర్హం మృగమదతిలకం చారులాలాటపట్టే
కర్ణద్వన్ద్వే చ తాళీదళ మతిమృదులం మౌక్తికం నాసికాయామ్।
హారో మన్దారమాలాపరిమళభరితే కౌస్తుభస్యోపకణ్ఠే
పాణౌ వేణుశ్చ యస్య వ్రజయువతియుతః పాతు పీతాంబరో నః॥93

టీ. యస్య=ఎవనికి, మౌళౌ=శిరస్సునందు, మాయూరబర్హం = నెమిలిపురియో, లాలాటపట్టే-లాలాట=నుదుటిని సంబంధించిన, పట్టే=భాగమునందు, చారు=సుందరమైన, మృగమదతిలకం=కస్తురిబొట్టో, కర్ణద్వన్ద్వే-కర్ణ=చెవులయొక్క, ద్వన్ద్వే= రెంటియందు, అతిమృదులం = మిక్కిలి మృదువైన, తాళీదళంచ=తాటియాకో, నాసికాయాం=ముక్కునందు, మౌక్తికం=ముత్యమో, మన్దార భరితే-మన్దారమాలా=మందారపుష్పములదండయొక్క, పరిమళ=వాసనచేత, భరితే=నిండినదైన, కౌస్తుభస్య=కౌస్తుభమణియొక్క, ఉపకణ్ఠే=సమీపమునందు, హారః=హారమో, 'మన్దారమాలాపరిమళభరితః' అనుపాఠమున మన్దారమాలాపరిమళముతోనిండినహారము అని యర్థము పాణౌ=చేతియందు, వేణుశ్చ=పిల్లఁగ్రోవియో, సః=అ, వ్రజయువతియుతః-వ్రజయువతీ=గొల్లజవ్వనులతోడ, యుతః=కూడినవాఁడు, అగు, పీత+అంబరః=పచ్చనివస్త్రముగలవాఁడైన శ్రీకృష్ణుఁడు, నః=మమ్ము, పాతు=రక్షించుఁగాక

మ. నుదుటం గస్తురిబొట్టు నాసికతుద న్ముత్యంబు కర్ణద్వయిన్
మృదుతాళీదళయుగ్మమున్ మురళి పాణిన్ మౌళిఁ బింఛంబు పే
రెదపైఁ గౌస్తుభహారకల్పసుమనోహేమాంబరాడంబరం
బాదవన్ గోపికలెల్లఁ గొల్వ హరి డాయున్ మమ్ము నెల్లప్పుడున్.

తా. శిగయందు నెమిలిపురియు, నెన్నుదుటఁ గస్తురిబొట్టును, చెవుల రెంటను లేఁతతాటియాకును, ముక్కునందు ముత్యమును, కౌస్తుభమణియొద్ద మందారపుష్పముల పరిమళముతోఁ గూడినహారమును, చేత పిల్లంగ్రోవియును, దాల్చి పచ్చనివలువఁ గట్టి కొని గొల్లచెలువలతోఁ గూడి యుండుకృష్ణుండు మమ్ము కాపాడుఁగాతి

శ్లో॥ మురారిణా వారివిహారకాలే, మృగేక్షణానాం ముషితాంశుకానాం
కరద్వయంవా కచసంహతిర్వా,ప్రమీలనంవా పరిధాన మాసీత్॥

టీ వారి కాలే-వారివిహార=జలక్రీడయొక్క, కాలే=సమయమందు, మురారిణా=కృష్ణునిచేత, ముషిత+అంశుకానాం-ముషిత=దొంగిలింపఁబడిన, అంశుకానాం=వస్త్రములు గలవారైన, మృగ+ఈక్షణానాం=(లేడివంటికన్నులు గల) స్త్రీలకు, కరద్వయంవా-కర=చేతులయొక్క,ద్వయంవా=రెండుగాని, కచసంహతిః వా-కచ=కురులయొక్క, సంహతిర్వా=సమూహముగాని, ప్రమీలనంవా = కన్నులుమూసికొనుటగాని, పరిధానం=వస్త్రముగా, ఆసీత్=ఆయెను కృష్ణుండు వలువలు అపహరింపఁగా ప్రౌఢలు కొందఱు తమగుహ్యములను కురులచేతను చేతులతోను మూసికొని రనియు ముగ్ధలు కొందఱు కన్నులు మూసికొని దానిచే తమగుహ్యములు ఇతరులకుఁ దెలియ వని తలఁచి రనియు భావము

ఉ వారివిహారకాలమున శ్రీ వారిరుహాక్షుఁడు చీర లెత్తఁగా
వారిజపత్త్రపాళి కచశ్రీభారము కన్నులమోడ్పుఁ జేతుల
వ్వారిగ మాటులై యొసఁగె శ్రీ వారిచరాక్షుల కెల్ల నారయన్
వారికి మాటు లేటికె నశ్రీవారితమోహతమంబు గ్రమ్మఁగన్. 94

తా గోపికలు జలక్రీడలు సలుపునపుడు కృష్ణుండు వారిచీరలను అపహరింపఁగా వారిలో కొందఱు చేతులతో గుహ్యములను మూసికొనిరి మఱికొందఱు వెండ్రుకలతో వానిని గప్పిరి కొందఱు ముగ్ధలు ఊరక కన్నులు మూసికొనిరి

శ్లో॥ యాసాం గోపాఙ్గనానాం లసదసితతరాలోలలీలాకటాక్షా
యన్నాసాచారుముక్తామణిరుచినికర వ్యోమగఙ్గాప్రవాహే।
మీనాయన్తేఽపి తాసా మతిరభసచలచ్చారునీలాలకాన్తా
భృఙ్గాయన్తే యదఙ్ఘ్రిద్వయసరసిరుహే పాతు పీతామ్బరో నః॥ 95

టీ యన్నాసా ప్రవాహే-యత్=ఎవ్వనియొక్క, నాసా=ముక్కుయొక్క, చారు=సుందరమైన, ముక్తామణీ=ముత్యముయొక్క, రుచి=కాంతులయొక్క, నికర=సమూహమనెడి, వ్యోమగఙ్గా = ఆకాశగంగయొక్క, ప్రవాహే=ప్రవాహమునందు, యాసాం=ఏ, గోపాఙ్గనానాం=గోపస్త్రీలయొక్క,లసత్ కటాక్షాః-లసత్=ప్రకాశించుచున్నవియు, అసితతర=మిక్కిలి నల్లనైనవియు, ఆలోల=చలించుచున్నవియు, అగు, లీలా=విలాసప్రయుక్తములైన, కటాక్షాః=కడగంటిచూపులు, మీనాయన్తే=మత్స్యములవలె నాచరించుచున్నవో, తాసాం = ఆగోపస్త్రీలయొక్క, 'యాసాం'అను పాఠమున 'ఏగోపస్త్రీలయొక్క'యనియర్థము, అతిరభస కాన్తా-అతిరభస=అతివే

గముచేత, చలత్=చలించుచున్నట్టి, చారు=మనోజ్ఞములైన, నీల=నల్లని,అలక=ముంగురులయొక్క, అన్తాః=కొనలు,యదంఘ్రి . రుహే-యత్=ఎవ్వనియొక్క, అంఘ్రేర్వ్వయ=అడుగుదోయియనెడు, సరసిరుహే=తామరయందు,భృఙ్గాయన్తే+అపి=తుమ్మెదలవలె ఆచరించుమను ఉన్నదో,సః=ఆ,పీతామ్బరః=కృష్ణుఁడు,'యాసాం'అనుపారమున, 'తాసాం' అని అధ్యాహరించుకొనఁదగును గాన 'తాసాం'ఆగోపస్త్రీలను సంబంధించిన, సః=ఆ,పీతామ్బరః=కృష్ణుఁడు అనియర్థము, నః=మమ్ము, పాతు=రక్షించుఁగాక ఆకాశగంగ తెల్లనిది గనుక కృష్ణునియొక్క ముక్కుముత్యముయొక్క తెల్లనికాంతి ప్రవాహము తెల్లనిగంగానదిగాను అందు 'లసత్'తళతళమనిప్రకాశించుచు 'ఆలోల'మిక్కిలి చలించుచున్న గోపీకటాక్షములను తళతళమనిప్రకాశించుచు మిక్కిలియిటునటు చలించుచున్న చేఁపలుగాను రూపించినాఁడు కృష్ణుని అడుగుఁదామరయందు 'చలత్' చలించుచు 'నీల' నల్లనైనముంగురులను, చలించుచున్న నల్లనితుమ్మెదలను గారూపించినాఁడు అనఁగా కటాక్షములను 'లసత్' 'అసితతర' 'ఆలోల'అనువిశేషణములచే ప్రవాహమునందు తళతళ మని యీఁదులాడు నల్లనిచేఁపలతోడిసామ్యమును, అలకాంతములకు 'చలత్' 'నీల'అనువిశేషణములచే తామరలయందు వ్రాలుచున్న నల్లనితుమ్మెదలతోడిసామ్యమును మిక్కిలియు పొసఁగించినవాఁ డని తెలియునది గోపికలచూపులు కృష్ణునిముక్కుముత్యము కాంతియందు నిగిడె ననుటచే ఆచెలువలు కృష్ణునిమొగమును చూచిరనియు 'తాసాం భృఙ్గాయన్తేపి' అని అట్లుచూచినచెలువలయొక్క ముంగురులు కృష్ణుని అడుగుదమ్ములయందు తుమ్మెదలవలె వ్రాలినవియనయ్యెననుటచేకృష్ణునిమొగమునుచూచినంతనే కామపరవశ లై మాకోరికల నొడఁగూర్చి కావు మని యతనిచరణములందు నుదురుసోఁక పడిమ్రొక్కి ప్రార్థించి రనియు భావము ముంగురులు 'అతిరభస'ముగా చలించుటనుచెప్పుటచే వారు కృష్ణునిపాదములందు అతిరభసముగా పడి వేఁడిరనియు దానిచే వారికామాతిశయము అతిదుస్సహముగా నుండె ననియు, ఇట్టికామోద్రేకమును గలిగించునంతమనోజ్ఞమై కృష్ణునిమొగ ముండెననియు నాశయములుధ్వనించెడిని 'యాసాం' అనుచో కృష్ణునిఁ జూచినచెలువలే 'తాసాం' 'అపి' అనుటచే కృష్ణునిపాదములం బడి రనితెలియుచున్నది 'యాసామ్' అనుపారమున చూచినచెలువలు ఒకరనియు మ్రొక్కినచెలువలు మఱొక రనియు భావమున కవకాశమిచ్చెడిని గాన అది సరసము గాదు ముత్యములతెలికాంతి ఆకాశమునవ్యాపించుటచే ఆకాశగంగగారూపితమైనది

మ. సరవిన్ మీనము లయ్యె నే విభుని నాకసామహా త్రిక్రోద్యత్ప్రభా
మరగంగన్ వ్రజభామినీచటులశంకసాలోలదృక్పాళు లే
హరిపాదాంబురుహంబునందు నళులై క్రొ వ్యాపించె గోపాంగనా
తరళారాళివినీలకుంతలము లాకధన్యుండు నన్ బ్రోచుతన్. 95

తా॥ ఎవ్వని ముక్కుముత్యముయొక్క తెల్లనికాంతిప్రవాహ మనెడి ఆకాశగంగయందు గోపస్త్రీలయొక్క తళతళమని ప్రకాశించుచు చలించుచున్న నల్లనికలుకుఁజూపులు తేఁపలవలె నుండునో, ఎవ్వనియొక్క అడుగులనెడి తామరయందు ఆచూచిన గోపస్త్రీలయొక్క చలింపుచున్న సొగసైన నల్లని ముంగురులకొనలు తుమ్మెదలవలె నుండునో అట్టి శ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ యద్వేణుశ్రేణిరూపస్థితసుషిరముఖోద్గీర్ణనాదప్రభిన్నా
ఏణాక్ష్యస్తత్క్షణేన త్రుటితనిజపతిప్రేమబన్ధా బభూవుః।
అస్తవ్యస్తాలకాన్తాః స్ఫురదధరకుచద్వన్ద్వనాభిప్రదేశాః
కామావేశప్రకర్షప్రకటితపులకాః పాతు పీతామ్బరో నః॥ 96

టీ॥ యత్ ... భిన్నాః-యత్=ఎవ్వనియొక్క, వేణు=పిల్లఁగ్రోవియందు, శ్రేణిరూప=పంక్తిరూపముగా, స్థిత=ఉన్నట్టి, సుషిర=రంధ్రములయొక్క, ముఖ=ముఖములనుండి ఉద్గీర్ణ=వెలిపుచ్చఁబడిన, నాద=ధ్వనులచేత, ప్రభిన్నాః=మిక్కిలి భేదింపఁబడినవారు-తమపురుషులనుండి మిక్కిలియు వేఱుపడినవారనుట, అగు, ఏణ+అక్ష్యః=(లేడివంటి కన్నులుగల) స్త్రీలు, తత్క్షణేన=ఆక్షణమందే, త్రుటిత ... బన్ధాః-త్రుటిత=తెంపఁబడినదైన, నిజ=తమయొక్క, పతి=మగలవలని, ప్రేమ=ప్రీతివిశేషముయొక్క, బన్ధాః సత్యః=బంధము (ముడి)గలవారు అగుచు-కృష్ణుని అతిమోహనమైన వేణునాదము విన్నంతనే స్త్రీలు తమపురుషులవలనఁ గలిగియున్న ప్రేమను వీడి వారలను విడిచి వచ్చినవారైరనుట, మఱియును, అస్త ... కాన్తాః-అస్త=తిరస్కరింపఁబడినవియు-వ్యస్త=తాఱుమాఱైనవియు-వీడినవి అనుట, అగు, అలక+అన్తాః=ముంగురులకొనలుగలవారును- పురుషులను బాసి కృష్ణునొద్దకు పోవువేగమున ముంగురులువిడిపడి చెల్లచెదరైనను కృష్ణునివలని పారవశ్యమున వానిని చక్కఁగా సవరించుకొనక నిరాకరించిరనుట, స్ఫుర ... ప్రదేశాః-స్ఫురత్=అదురుచున్న, అధర=మోవియును, కుచద్వన్ద్వ=చన్నుదోయియు, నాభిప్రదేశాః=పొక్కిలిపట్లునుగలవారును, కామా ... పులకాః-కామ+ఆవేశ=మన్మథావేశముయొక్క, ప్రకర్ష=అతిశయముచేత, ప్రకటిత=బయలుపఱుపఁబడిన, పులకాః=గగ్గురులు గలవారును - మన్మథావేశము మిక్కుటమగుటచే దానిచేఁ గలిగిన గగ్గురులును స్పష్టముగాఁ గనఁబడుచుండెననుట-ఇట్టివారును, బభూవుః=అయిరో, సః=అట్టి, పీతామ్బరః=కృష్ణుఁడు, నః=మమ్ము, పాతు=రక్షించుఁగాక-శ్రీకృష్ణుఁడు తనవేణునాదముచేతనే స్త్రీలను భర్తలనురోసి విడనాడి తనయొద్దకుఁ బాఱివచ్చునట్లు చేసినాఁడు ఇఁక తనదర్శనస్పర్శనాదులచే నెంత చేయునో చెప్ప వశము గాదనుట

మ॥ మురళీరంధ్రవినిర్గతస్వరముచే స మోహించి గోపాంగనల్
మరుబారిన్ బలుగుబ్బ లుబ్బ పులకింపం గ్రొమ్ముడుల్ వీడ వా

తెలిసొంపుల్ నిగిడింప నీవియును భక్తప్రేమముల్ జాఱ నే
వారివెంటం జరియింతు రట్టిసుకుమారాకారుఁ గీర్తించెదన్. 96

తా॥ ఏవని వేణునాదమును విన్నంతనే స్త్రీలు మిక్కిలియు నతనియందు మోహాక్రాంతలై తమపురుషులయెడలఁ గల ప్రేమబంధములనువీడి వారిని విడఁబాసి ముంగురులు చెదర, మోవియు చన్నుదోయియు పొక్కిలియు చెదర, మరులు పయింబడి మీఱి పులకలు స్ఫుటముగాఁ గ్రమ్మ, ఒద్దకు వేగ వచ్చిరో అట్టి శ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక

శ్లో॥ దేవక్యా జఠరాకరే సముదితః క్రీతో గవాం పాలినా
నన్దే నానకదున్దుభే ర్నిజసుతాపణ్యేన పుణ్యాత్మనా।
గోపాలావళిముగ్ధహారతరళో గోపీజనాలఙ్కృతిః
స్థేయా న్నో హృది సన్తతం సుమధురః కోఽపీన్ద్రనీలో మణిః॥ 97

టీ॥ దేవక్యాః=దేవకియొక్క, జఠరాకరే-జఠర=గర్భమనెడి, ఆకరే=గనియందు, సముదితః=పుట్టినదియు, పుణ్య+ఆత్మనా=పావనమైన ఆత్మగలవాఁడును, నందేన=నందుఁడు అనువాఁడును అగు, గవాం పాలినా=గోవులయొక్క కాచువానిచేత-గొల్లవానిచేత, నిజసుతాపణ్యేన-నిజసుతా=తనకూఁతుర నెడి, పణ్యేన=వెలచే-తనకూఁతురైన యోగమాయను వెలగా నిచ్చి యనుట, క్రీతః=కొనఁబడినదియు, గోపాలావళిముగ్ధహారతరళః-గోపాల=గొల్లవాండ్రయొక్క, ఆవళి=వరుస-సమూహము-అనెడి, ముగ్ధ=మనోజ్ఞమైన, హార=హారమునకు, తరళః=నాయకమణియైనదియు, గోపీజనాలంకృతిః-గోపీజన=గోపస్త్రీసమూహమునకు, అలంకృతిః=అలంకారభూతమైనదియు, సుమధురః=మిక్కిలి అందమైనదియు, కోఽపి=ఇట్టిదట్టిదని వర్ణింప నలవికానిదియు, అగు, ఇంద్రనీలః=ఇంద్రనీలరూపమైన, మణిః=రత్నము, నః=మాయొక్క, హృది=(మణిపరముగా) వక్షమునందు (కృష్ణపరముగా) మనస్సునందు, సతతం=ఎప్పుడును, స్థేయాత్=ఉండుఁగాక. ఒకరత్నము మొదట గనిలో దొరకుటయు పిదప వెలయిచ్చి దానిని కొనుటయు పిదప సొసఁదేరి జనులకు అలంకారమగుటయు మిక్కిలి శ్రేష్ఠమైనయెడ హారమునకు నాయకమణియగుటయు వక్షమునఁ దాల్పఁబడుటయు లోకమునఁ గలదుగదా. అట్లే కృష్ణుఁడనెడు ఇంద్రనీలమణి దేవకి అనెడి గనిలో పుట్టినదియు వసుదేవునికి దొరకఁగా అతనినుండి నందుఁడనెడి గొల్లవాఁడు తనకూఁతురైన యోగమాయను వెలగా నిచ్చి కొనెననియు గోపికలకు అలంకారమయ్యెననియు శ్రేష్ఠమైనదిగాన గోపకులసమూహమనెడి హారమునకు నాయకమణియయ్యెననియు, కావున మా వక్షమునందును నెలకొనియుండుఁగాక మఱియు నర్థము దేవకి కడుపునం బుట్టి నందునిపాలం జేరి గోపాలురకెల్ల మేలుబంతియై గోపీజనులను శోభిలు

నట్లు చేసి యింద్రనీలమణివంటి కాంతితో వెలుఁగు శ్రీకృష్ణుఁడు మాహృదయములలో విలసిల్లునుగాక యని భావము

మ వసుదేవప్రియదారగర్భఖనిజశ్రీత్వంబు బొప్ప జన్మించి యా
వసుదేవుం డిడ నందగోపుఁడు సుతాశ్రీపణ్యంబునం గొంచు రా
ననమానవ్రజజాలహారతరళం బై గోపికాకల్ప మై
రసలీలాకృతి నైనకృష్ణమణి నశ్రాంతంబు వెలయ నిల్పెడన్. 97

తా మీఁద సుగమము

అవ. శ్రీకృష్ణునిబాల్యలీలలను గొన్నిటిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ పీఠే పీఠనిషణ్ణబాలకగళే తిష్ఠన్స గోపాలకో
యన్త్రాన్తః స్థితదుగ్ధభాణ్డమవకృష్యాచ్ఛాద్య ఘణ్టారవమ్।
వక్త్రోపాన్తకృతాఞ్జలిః కృతశిరఃకమ్పం పిబన్యః పయః
పాయాదాగతగోపికానయనయోర్గణ్డూషఫూత్కారకృత్॥ 98

టీ యః=ఎవఁడు ఏబాలకుఁడు, పీఠే=పీఁటయందు, పీఠ గళే-పీఠ=పీఁటయందు, నిషణ్ణ=కూర్చున్నట్టి, బాలక=బాలునియొక్క, గళే=కంఠమందు-అనఁగా మూఁపులందు, తిష్ఠన్=నిలిచియున్నవాఁడై - మీఁదియుట్టియందు వ్రేలాడుచున్న పాలకుండ బాలుఁడగుటచే తనకు అందకుండఁగా దానిని అందుటకై క్రింద ఒకపీఁటవైచి దానిమీఁద ఒకబాలునిఁ గూర్చుండఁబెట్టి వానిమూఁపులమీఁద ఎక్కి నిలుచుకొన్నవాఁడై యనుట, యన్త్రాన్తః స్థిత దుగ్ధభాణ్డం-యన్త్ర=ఉట్టియొక్క, అన్తః=నడుమ, స్థిత=ఉన్నట్టి, దుగ్ధభాణ్డమ్=పాలకుండను, అవకృష్య=ఈడ్చి-వంచి, ఘణ్టారవమ్-గంటయొక్కధ్వనిని-కృష్ణుఁడు వచ్చి ఆకుండను బట్టి లాగునెడ తెలిసికొనుటకై సొంతగాండ్రు దానికిఁ గట్టియున్న గంటయొక్కధ్వనిని అనుట, ఆచ్ఛాద్య=కప్పి-ఆగంటయొక్క ధ్వనిని నిలిపి యనుట, వక్త్రోపాన్తకృతాఞ్జలిః సన్-వక్త్ర=నోటియొక్క, ఉపాన్త=సమీపమందు, కృత=చేయఁబడిన అంజలిః సన్=దోయిలిగలవాఁడగుచు త్రాగుటకై నోటియొద్ద దోయిలిపట్టికొనియనుట, కృతశిరఃకమ్పమ్ యథాతథా-కృత=చేయఁబడిన, శిరఃకమ్పం యథాతథా=తల యూఁచుట గలుగునట్లుగా-వేడుకచె తల యూఁచుచు ననుట, పయః=పాలును, పిబన్=పానము సేయువాఁడగుచు, ఆగత నయనయోః-ఆగత-(పాలు త్రాగుచున్న సడి తెలిసి) వచ్చిన, గోపికా=గోపికయొక్క, నయనయోః=కన్నులయందు, గణ్డూష కృత్-గణ్డూష=పుక్కిటిపాలయొక్క, ఫూత్కార=ఫూత్ అనుశబ్దముతో ఉమియుటయొక్క, కృత్=చేయువాఁడైన, సః=ఆ, గోపాలకః=గొల్లవాఁడైన శ్రీకృష్ణుఁడు, పాయాత్=రక్షించుఁ

గాక-చిలమూ నమ పాలు త్రాగుచుండఁగా ఆజాడ తెలిసివచ్చినగోపిక కన్నులయందు
పాలు పుక్కిలించువాఁడగుట

ఉ. తోరపుఁబెద్దగద్దియలు కై దొంతరగా నిడి బాలు నాపయిం
జేరిచి వానిమూఁపున వ్రేసించుచు సుట్టిపనంటి వంచి ఘుం
జారుతి నిల్పి వాల్ కరముకొనం దల యూఁచుచు నాని వచ్చునా
ఘోటకకన్నులందు ముసి కై పెట్టుక దూటినజూటుఁ గొల్చెదన్. 98

తా॥ ఒకగోపికయింట చొచ్చి మీఁదనున్న యుట్టిలోనిపాలకుండ పసివాఁడగు
టవలన అందకపోఁగా ఒకపీఁటవైచి దానిమీఁద ఒకబాలునినిలిపి వానిమూఁపులమీఁదఎ
క్కి ఏలుమకొని ఉట్టినిలాగి తనజాడను చెలుపుటకై దానికిఁ గట్టఁబడియున్నగంటను
మ్రోఁగకుండునట్లు చేసి దానిని వంచి నోటియొద్ద నోసెలి పట్టుకొని తలయూఁచుచును
నోటిలోఁబడుచున్నపాలు త్రాగుచుండఁగా ఆజాడ తెలిసి ఆయింటిగొల్లది రాఁగా దాని
కన్నులయందు పుక్కిఁడుపాలును ఉమిసినకృష్ణుఁడు రక్షించుఁగాక

శ్లో॥ యజ్ఞైరీజిమహే ధనం దదిమహే పాత్రేషు నూనం వయం
వృద్ధా న్భేజిమహే తప శ్చకృమహే జన్మాన్తరే దుశ్చరమ్।
యేనాస్మాక మభూదనన్యసులభా భక్తి ర్భవద్వేషిణీ
చాణూరద్విషి భక్తకల్మషముషి శ్రేయఃపుషి శ్రీజుషి॥ 99

టీ॥ వయం=మేము. జన్మాంతరే=మఱియొకజన్మమందు-పూర్వజన్మమందనుట-యజ్ఞైః=
యాగములచేత, ఈజిమహే=యజించినవారము, పాత్రేషు=తగినవారియందు తగినవారి
కనుట, ధనం-ధనమును, దదిమహే=ఇచ్చినవారము, వృద్ధాన్=పెద్దలను, భేజిమహే=
సేవించినవారము, దుశ్చరమ్=ఆచరింపరానట్టిదైన-మిక్కిలికఠినమైన, తప=తపస్సును,
చకృమహే=చేసినారము, నూనం=నిశ్చయము-ఇందుకుఁగారణము చెప్పుచున్నాఁడు,
యేన=కారణముచేత-ఏకారణముచేత, అస్మాకం=మాకు, భక్తకల్మషముషి-భక్త=భక్తులయొక్క,
కల్మష=పాపములను, ముషి-అపహరించువాఁడును, శ్రేయఃపుషి-శ్రేయస్సు=మేళ్లను, పుషి=
పోషించువాఁడును శ్రీజుషి-శ్రీ=లక్ష్మీదేవిని, జుషి=పొందినవాఁడును-లక్ష్మీపతియైనవాఁ
డనుట, అగు, చాణూరద్విషి-చాణూర=చాణూరుఁడనెడికంసుని మల్లువానిని, ద్విషి=
ద్వేషించువాఁడగు శ్రీకృష్ణునియందు, భవద్వేషిణీ-భవ=సంసారమునకు, ద్వేషిణీ=విరో
ధియైనదియు, కావుననే, అనన్యసులభా=ఇతరులకు సులువుగా లభింపనిదియు, అగు,
భక్తిః=భక్తి, అభూత్=కలిగెనో, ఆకారణముచేత నిజముగా జన్మాంతరమందు యజ్ఞా
ది పుణ్యకార్యములు చేసినవారమని పూర్వముతో నన్వయము. అట్టిమహనీయకార్యము
లు చేయనియెడల సామాన్యముగా ఇతరులకు లభింపని కృష్ణభక్తి మాకుఁగలుగనేరదని

భావము. సాధారణముగా నందఱును సంసారమున బద్ధులగుటచే సంసారద్వేషిణి యైనభక్తి వారికి దుర్లభము. కనుకనే యది అసులభ యైనది. కృష్ణునియందలి భక్తియే సంసారమును బోఁగొట్టునదనియు అది జన్మాంతరమందలి యజ్ఞదానాది మహాపుణ్యకార్యములచేతనే సిద్ధింపఁగూడిన దనియు భావము. ఇచట 'భక్తముషి' అనుటచే ఆశ్రితరక్షకత్వమును 'చాణూరద్విషి' అనుటచే దుష్టశిక్షకత్వమును 'శ్రేయఃపుషి' అనుటచే సకలపురుషార్థదాయకత్వమును 'శ్రీజుషి' అనుటచే సర్వోత్కృష్టత్వమును బ్రతిపాదితములు.

మ. మును జన్మాంతరవేళ దుష్కరతపంకబుల్ పాత్రదానంబు స
జ్జనసంసేవయు నధ్వరంబు లొనరింపఁచం గంటిఁ గా కున్నఁ గ
ల్గునె లోకోత్తరభక్తి నాదుమది నాకాలోకింపఁ బాదావనే
జనకృల్లోమణు దుష్టభీమణు మహాకచాణూరవిద్వేషణున్. 99

తా. పూర్వజన్మమందు మేము నిజముగా యాగములను జేసితిమి. సత్పాత్రములకు ధనము నొసంగితిమి. పెద్దలను సేవించితిమి. కఠినమైన తపస్సు ఆచరించితిమి. కాఁబట్టియే మాకు భక్తులపాపములను దూలించి శ్రేయస్సులను గలిగించువాఁడై లక్ష్మీపతియై చాణూరసంహారకుఁడై యొప్పు శ్రీకృష్ణునియందు సంసారమును బోఁగొట్టునదై కావుననే యితరులకు సులువుగాఁ బడయనిదై యుండు భక్తి సిద్ధించినది.

శ్లో॥* త్వయి ప్రసన్నే మమకిం, గుణేన త్వయ్యప్రసన్నే మమ కిం గుణేన
రక్తే విరక్తేచ వరే వధూనాం,నిరర్థకః కుఙ్కుమపత్రభఙ్గః॥100

టీ. త్వయి=నీవు, ప్రసన్నేసతి=(నాయెడ) ప్రసన్నుఁడగుచుండఁగా, మమ=నాయొక్క, గుణేన=గుణముచేత, కిం=ఏమి-ఏమిప్రయోజనమనుట,త్వయి=నీవు,అప్రసన్నే సతి=ప్రసన్నుఁడవు కాకుండఁగా, మమ=నాయొక్క, గుణేన = గుణముచేత, కిం=ఏమిప్రయోజనము? నీవు ప్రసన్నుఁడగుట నాగుణముచేతఁ గాదు. నీవు అప్రసన్నుఁడైనయెడల నాగుణము ప్రసన్నునిగాఁ జేయఁజాలదు అనుట- నాగుణమునుబట్టి కాక నీయంత నీవే ప్రసన్నుఁడవుగాఁ గాని అప్రసన్నుఁడవుగాఁ గాని అగుదువనిభావము. ఇందులకు దృష్టాంతము చెప్పుచున్నాఁడు —వరే=నాయకుఁడు, రక్తేసతి=అనురక్తి గలవాఁడై యున్నను,విరక్తేసతి=అనురక్తి లేనివాఁడై యున్నను,వధూనాం= నాయికలయొక్క, కుంకుమ . భంగః-కుంకుమ=కుంకుమచేతనైన, పత్ర=మకరికాపత్రముల

* ఈశ్లోకమునకు 'త్వయి ప్రసన్నే మయి కిం గుణేన' త్వయ్యప్రసన్నే మయి కిం గుణేన। రక్తే విరక్తే దయితేఽఙ్గనానాం, వృథా భవే త్కుఙ్కుమపత్రభఙ్గః' అని పాఠాంతరము.

యొక్క, భఙ్గః=రచన, నిరర్థకః=వ్యర్థము. వరునికి మకరికాపత్రములనుబట్టి రక్తి గాని విరక్తిగాని కలుగుటలేదు. అది వానికి తనయంతనే కలుగవలసినది కాఁబట్టి మకరికాపత్రరచన వ్యర్థమే. ఇట్లే నీయొక్క ప్రసన్నతగాని అప్రసన్నతగాని తమయంతనే కలుగునవి గాని నాగుణమునుబట్టి కలుగునవి కావు. కాఁబట్టి నీప్రసన్నత్వాపలకొఱకు నాగుణము వ్యర్థమే యగు నని భావము.

చ. నివు ప్రసన్నమైనయెడ నేరుపు లేటికి నప్రసన్నతన్
నివు పరాకుచేసినను నేరుపు లేమిటి కెంచి చూడఁ గృ
ష్ణా విభుఁ డాదరించుసమయంబున నొల్లమి సేయువేళలం
గావలెనే లతాంగులకుఁ గైపగుకుంకుమపత్రభంగముల్. 100

తా. వరునికి నాయికయందు రక్తిగాని విరక్తిగాని కలుగుటకు మకరికాపత్రరచన కారణము గానట్లు, నీకు నాయందు ప్రసన్నతగాని అప్రసన్నతగాని కలుగుటకు నాగుణము కారణము కానేరదు. అవి నీకు నీయంతటనే కలుగవలయును.

శ్లో॥ గాయన్తి క్షణదావసానసమయే సానన్ద మిన్దుప్రభా
రున్ధన్త్యో నిజ దన్తకాన్తి నివహై ర్గోపాఙ్గనా గోకులే।
మథ్నన్త్యో దధిపాణికఙ్కణఝణత్కారానుకారం జవా
ద్వ్యావల్గద్వసనాఞ్చలా య మనిశం పీతామ్బరోఽవ్యాత్స నః॥

టీ. గోకులే=వ్రేపల్లెయందు, క్షణ సమయే-క్షణదా=రాత్రియొక్క, అవసాన=ముగియుట యగు, సమయే=సమయమందు, 'క్షణదా విరామసమయే' అను పాఠమున రాత్రి ఉడుగుసమయమున అనుట-తెలతెలవాఱునపు డనుట, జవాత్=వేగమువలన-పెరుఁగు చిలుకునురవడివలన, వ్యావ .చలాః - వ్యావల్గత్=మిక్కిలి చలించుచున్న, వసన=చీరలయొక్క, అంచలాః=కొనలుగలవారును,పాణి .కారం యథాతథా-పాణి=చేతియందలి, కఙ్కణ=కడియములయొక్క, ఝణత్కార=ఝణఝణయను శబ్దములయొక్క, అనుకారం యథాతథా=అనుకరించుట గలుగునట్లుగా-చేతికడియముల ఝణఝణధ్వనులను అనుకరించుచు అనుట, దధి=పెరుఁగును, మథ్నన్త్యః=చిలుకుచున్నవారును, నిజ నివహైః-నిజ=తమయొక్క, దన్తకాన్తి=పలుమెఱుఁగులయొక్క, నివహైః=సమూహములచేత, ఇన్దుప్రభాః=చంద్రునికాంతులను, రున్ధన్త్యః=తిరస్కరించుచున్నవారును-పాడునప్పుడు వారిపంతకాంతులు చంద్రకిరణములకంటె తెల్లనై ప్రసరించు ననుట, అగు, గోపాఙ్గనాః=గోపస్త్రీలు, స+ఆనన్దమ్=ఆనందముతోడ, యం = ఎవనిని, అనిశం = ఎల్లప్పుడును, గాయన్తి=పాడుచున్నారో, సః=ఆ, పీతామ్బరః=కృష్ణుఁడు, నః=మమ్ము, అవ్యాత్ = రక్షించుఁ

గాక-తెల్లవాఱు జామున గోపస్త్రీలు కడియములు మ్రోఁగఁగా చీరచెఱఁగులు అల్లలాడఁగా పెరుఁగు చిలుకుచు పలుమెఱుఁగులు తెల్లగా నిగుడఁగా కృష్ణునిగూర్చి సొంపుగా పాడుదు రని యర్థము.

ఉ. ప్రాకటకంకణారవము ♦ భాసిలి పయ్యెదకొంగు దూఁగఁగా
వేకువ మోద మొప్ప నర ♦ విందముఖుల్ పెరుఁగుల్ మథించుచుం
గోకవిరోధికిం గలలు ♦ గూర్చ్చురదద్యుతి మీఱ నేపారిఁ
గోకులవాటిఁ బాడుదురు ♦ కోరిక లాహరి యిచ్చుఁ గావుతన్. 101

తా. వ్రేపల్లెయందు గోపికలు తెలతెలవాఱునప్పుడు లేచి చేతికడియముల ఝణఝణశబ్దములకు సరిపడునట్లుగాను పయ్యెదకొంగు చిలుకువేగమున అల్లలాడఁగాను పెరుఁగు చిలుకుచు పలుమెఱుఁగులు చంద్రకిరణములను దిరస్కరించుచు నిగుడఁగా వేడుకగా ఎవనిని గూర్చి పాడుదురో అట్టిశ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ అంసాలమ్బితవామకుణ్డలభరం మన్దోన్నతభ్రూలతం
కిఞ్చిత్కుఞ్చితకోమలాధరపుటం సాచిప్రసారేక్షణమ్॥
ఆలోలాఙ్గులిపల్లవై ర్మురళికా మాపూరయ న్తం ముదా
మూలే కల్పతరో స్త్రిభఙ్గిలలితం జానే జగన్మోహనమ్॥ 102

టీ. అంసా ..భరం-అంస=మూఁపున, ఆలమ్బిత=ఆశ్రయించిన, వామ=ఎడమప్రక్కదైన, కుండలభర=కుండలముల భారముగలవాఁడును- ఎడమప్రక్కఁగా తలవంచుటచే ఆప్రక్క చెవికుండలము మూఁపును అనిన దనుట, మన్ద లతమ్-మన్ద=వంగినదియు, ఉన్నత = పొడవైనదియు, అగు,భ్రూలతం=తీఁగవంటి కనుబొమలు గలవాఁడును-ఒకకనుబొమ వంగి మఱియొకటి పొడవైనవాఁ డనుట, కిఞ్చిత్. పుటమ్-కిఞ్చిత్=కొంచెము, కుఞ్చిత=మూడ్చఁబడిన, కోమల=మృదువైన, అధరపుటమ్=మోవిపుటము గలవాఁడును-పిల్లఁగ్రోవిని ఊఁదునప్పుడు పెదవులను కొంత మోడ్చినాఁడనుట, సాచి . క్షణమ్-సాచి=అడ్డముగా, ప్రసార=వ్యాప్తిగల-నిగుడ్చినట్టి యనుట, ఈక్షణమ్=చూపులు గలవాఁడును-తల కొంత వంచి యొకప్రక్కకు వాల్చి వేణువును ఊఁదునపుడు చూపులు అడ్డముగా నిగుడుచుండె ననుట, ఆలోల .. పల్లవైః-ఆలోల=చలించుచున్న మురళిపైని రంధ్రములమీఁదుగా సంచరించుచున్న యనుట, అఙ్గులిపల్లవైః-చిగుళ్లవంటి వ్రేళ్లచేత, మురళికాం=వేణువును, ముదా=సంతోషముతోడ, ఆపూరయన్తం=పూరించుచున్నవాఁడును, త్రిభఙ్గిలలితమ్-త్రిభఙ్గి=మూఁడువంపులచేత, లలితం=సుందరమైనవాఁడును, జగత్ + మోహనమ్-జగత్=లోకములను, మోహనమ్=మోహింపఁజేయువాఁడును అగు కృష్ణుని, కల్పతరోః=

కల్పవృక్షముయొక్క, మూలే=అడుగుప్రదేశమందు, జానే=తెలియుచున్నాను, పాదములు మొదలు కటివఱకు నొకవంపును కటి మొదలు మెడవఱకు నొకవంపును తల యొకవంపునుగా మూఁడువంపులు తెలియునది.

ఉ. మూఁపున వామకుండలము సోఁకి మోవి నొకించుక మోడ్చు నందమున్
జూపెడు నోరచూపు సొగసుం బొమ నొక్కట నిక్కఁ గన్పడన్
గ్రేఁపులు సోకఁ గల్పకము క్రిందఁ ద్రిభంగిగ నిల్చి యంగుళీ
వ్యాపితవంశపూర్తియయి వర్తిలు మోహనమూర్తిఁ గొల్చెదన్.

తా. వేణుగానమందు ఎడమప్రక్క తల వంచుటచే ఆప్రక్క చెవికుండలము లు మూఁపున అనఁగా, ఒకకనుబొమ వంగియు మఱొకబొమ పొడుగయ్యెఁ గ్రాలఁగా, మోవిపుటమును గొంత మోడ్చి అడ్డముగా ఇటునటు చూడ్కులు నిగుడ చిగుళ్ల వంటి వ్రేళ్లను బఱపి వేణువును ఆనందముతో పూరించుచు జగన్మోహనాకారముతో కల్పవృక్షముక్రింద విలసిల్లు కృష్ణుని తెలియుచున్నాను.

అవ. శ్రీకృష్ణుఁడు మధురలో మల్లయుద్ధరంగమందు కంసాదులకుఁ గనఁబడిన ఆయావిధములను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ మల్లైః శైలేన్ద్రకల్పః శిశు రితరజనైః పుష్పచాపోఽఙ్గనాభి
ర్గోపైస్తు ప్రాకృతాత్మా దివి కులిశభృతా విశ్వకాయోఽప్రమేయః।
క్రుద్ధః కంసేన కాలో భయచకితదృశా యోగిభి ర్ధ్యేయమూర్తి
ర్దృష్టో రఙ్గావతారే హరి రమరగణానన్దకృత్పాతు యుష్మాన్ ॥

టీ. రంగ + అవతారే-రంగ=కంసుఁడు పన్నించినమల్లయుద్ధరంగము నందు, అవతారే=దిగుటయందు-మల్లరంగమును చొచ్చి నిలిచినపు డనుట, మల్లైః=చాణూరుఁడు మొదలైనమల్లులచేత, శైలేన్ద్రకల్పః-శైల + ఇన్ద్ర=పెద్దకొండతో- లేక కొండలకు రాజైన హిమవంతముతో, కల్పః=సమానుఁడుగాను-కొండవలె ఎదిరింపరాకయు చలింపకయు నుండు ధైర్యాతిశయము గలవాఁడుగాను అనుట, ఇతరజనైః=తక్కినజనులచేత, శిశుః=బాలకుఁడుగాను, అఙ్గనాభిః=స్త్రీలచేత, పుష్పచాపః=(పూవిలు గల) మన్మథుఁడుగాను, గోపైస్తు=గొల్లవారిచేత నన్ననో, ప్రాకృత + ఆత్మా=ఈప్రకృతికి లోనైనస్వభావము గలవాఁడుగాను-సామాన్యుఁడుగా ననుట, దివి=ఆకాశమందు, కులిశభృతా=ఇంద్రునిచేత, విశ్వకాయః-విశ్వ=ప్రపంచమె నెడి, కాయః=శరీరము గలవాఁడు-సర్వశరీరకుఁడగు, అప్రమేయః=కొలఁది పెట్టరానివాఁడుగా-ప్రపంచ మంతయు తానై యుండుటచేత ఇంతిం తనరానివాఁడుగా ననుట,

భయ ..దృశా - భయ = భయముచేత, చకిత = చంచలమైన, దృశా = కన్నులు గల, కంసేన = కంసునిచేత, క్రుద్ధః = కోపించినట్టి, కాలః = యముఁడుగాను, యోగిభిః = యోగులచేత, ధ్యేయమూర్తిః-ధ్యేయ = ధ్యానము సేయఁదగిన - ధ్యానమునకు విషయమైన, మూర్తిః= స్వరూపము గలవాఁడుగాను, దృష్టః=చూడఁబడినవాఁడును-కావున నే, అమర ..కృత్-అమరగణ=దేవతాసమూహమునకు, ఆనంద=ఆనందమును, కృత్=చేయువాఁడును, అసౌ, హరిః=శ్రీకృష్ణుఁడు, యుష్మాన్=మిమ్ము, పాతు=రక్షించుఁగాక - కంసాదిదుష్టులను జంపి లోకము నిష్కంటకము సేయుననుచు దేవతల కానందము కలిగె నని తెలియునది.

చ. నగ మని జెట్లు పాపఁ డని నాగరికుల్ మరుఁ డంచుఁ గాంత ల
భగపతి విశ్వరూపుఁ డని ప్రాకృతుఁ డంచును గోపబాలు రు
గ్రగతిఁ దనర్చుమృత్యు వని కంసుఁడు యోగులు స్వామిగాఁ గనం
దగి సురలుబ్బ రంగమునఁ దారొ్కను దేవుఁడు మిమ్ముఁబ్రోచుతన్.

తా. కంసుని మల్లరంగమును జొచ్చి నిలిచినపుడు చాణూరాదిమల్లులచే పెనుఁగొండవలె అతిధీరుఁడుగాను, తక్కినవారికి పసిబాలుఁడుగాను, స్త్రీలకు మన్మథుఁడుగాను, గొల్లవారికి తమవలె నొకప్రాకృతుఁడుగాను, ఆకాశమునందు ఇంద్రునికి విశ్వరూపుఁడుగాను, భయపడి చూచుచున్న కంసునికి కోపితుఁడైనయముఁడుగాను, యోగులకు ధ్యానింపఁదగినమూర్తి గలవాఁడుగాను, కనఁబడుచు దేవతాసమూహములకు హర్షము గూర్చుకృష్ణుఁడు మిమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ సంవిష్టో మణివిష్టరేఽఙ్కతల మధ్యాసీనలక్ష్మీముఖే
కస్తూరీతిలకం ముదా విరచయన్ హర్షాత్కుచౌ సంస్పృశన్।
అన్యోన్య స్మితచన్ద్రికా కిసలయై రారాధయ న్మన్మథం
గోపీగోపపరివృతో యదుపతిః పాయా జ్జగన్మోహనః॥ 104

టీ. మణివిష్టరే=రత్నమయమైన ఆసనమందు, సంవిష్టః = కూరుచున్నవాఁడును, అఙ్కతలమ్=తొడను-తనతొడమీఁదను, అధ్యా ముఖే-అధ్యాసీన=కూర్చున్న, లక్ష్మీ=లక్ష్మీదేవియొక్క, 'రాధా' అనుపాఠమున-రాధయొక్క, ముఖే= మొగమునందు, కస్తూరీతిలకం=కస్తూరిబొట్టును, ముదా = సంతోషముచేత, విరచయన్=దిద్దుచున్నవాఁడును, హర్షాత్=సంతోషమువలన, కుచౌ=స్తనములను, సంస్పృశన్=మిక్కిలిస్పృశించుచున్నవాఁడును, అన్యో ..కిసలయైః-అన్యోన్య=పరస్పరమును, స్మిత=చిఱునగవులనెడి, చన్ద్రికా=వెన్నెలయొక్క, కిసలయైః=చిగుళ్లచేత-వెన్నెలవలె తెల్లనై చిగురొత్తుచున్న నవ్వులచేత అని భావము, మన్మథమ్=మన్మథునిని,

ఆరాధయన్=ఆరాధించుచున్నవాఁడును-ఆరాధనమున కుపయుక్తముగా'కిసలయ'
తల్పముఁ గూర్చినాఁ డని తెలియునది. జగత్ + మోహనః=లోకమును మోహింపఁ
జేయువాఁడును, కావుననే, గోపీ .వృతః-గోపీ=గోపస్త్రీలచేతను, గోప = గొల్ల
వారిచేతను, పరీవృతః = పరివేష్టింపఁబడినవాఁడును, అగు, యదుపతిః=కృష్ణుఁడు,
పాయాత్=రక్షించుఁగాత. మొదట తొడమీఁద లక్ష్మిని ఉంచుకొనుటచే మన్మథుఁ
డుదయించినాఁ డనియు; కావుననే కస్తురిబొట్టును దిద్దఁగా వాఁడు కొంత విజృం
భించినాఁడనియు, ఆవిజృంభణమువలన కుచముల నంటఁగా వాఁడు మఱియు నతి
శయించినాఁడనియు; ఆయతిశయించుటవలన ఒండొరులకు లేనవ్వులు మొలకలెత్తె
ననియు, మన్మథవికారప్రయుక్తమైన సొగసుందెలినవ్వుమొలకలచే ఆమన్మథుఁడు
మిగులమిక్కిలి వృద్ధిఁ బొందింపఁబడినాఁ డనియు-అనఁగా మన్మథవికారము పుష్టి
నొందినదనియు-తెలియునది. జగన్మోహనుఁడు గావుననే ఆమోహనాకృతికి చొక్కి-
గోపికలే కాక గోపకులును చుట్టుకొని కొలుచుచుండి రని యాశయము.

చ. చెలు వగురత్నపీఠమున శ్రీసతి నంకముఁ జేర్చి కస్తురిం
దిలకము దిద్ది దిద్ది తమి దీరఁగ వెంటన గుబ్బ లంట మో
ములఁ దళుకొత్తునవ్వు విరిమొత్తములన్ మరుపూజ సేయు న
చ్చెలు వగువల్లవప్రకరసేవితమోహనమూర్తి బ్రోచుతన్. 104

తా. రత్నమయమైన పెరమునఁ గూర్చుండి తొడయం దిడుకొన్న లక్ష్మీదేవి
నెమ్మోగమునందలికస్తురిబొట్టును దిద్దుచును, దానిచేఁ గలిగినమరులున కుచము లంటు
చును, దానిచే ఒండొరులకుఁ గలిగిన వెన్నెలవంటి తెలినవ్వుమొలకలచేత మన్మథ
వికారము పయింబయి నతిశయింపఁజేయుచును, జగన్మోహనాకృతి గలుగుటచే గోపి
కలును గోపకులును చుట్టు బలసి కొలుచుచుండఁగా విలసిల్లుకృష్ణుఁడు రక్షించుఁగాత.

శ్లో॥ ఆకృష్టే వసనాఞ్చలే కువలయశ్యామా త్రపాధఃకృతా
దృష్టిః సంవలితా రుచా కుచయుగే స్వర్ణప్రభే శ్రీమతి।
బాలః కశ్చన చూతపల్లవ ఇతి ప్రాన్తస్మితాస్యశ్రియం
శ్లిష్యం స్తా మథ రుక్మిణీం నతముఖీం కృష్ణ స్స పుష్ణాతు నః॥

టీ. (యస్యాః=ఎవతెయొక్క- ఏరుక్మిణియొక్క) వసన + అఞ్చలే=పయ్యెద
చెఱఁగు, ఆకృష్టేసతి=లాగికొనఁబడునది అగుచుండఁగా-కృష్ణునిచేతననుట, అధః=
పిమ్మట, త్రపా కృతా-త్రపాః= సిగ్గుచేత-పైఁట లాగికొనఁబడుటచేత కలిగినసిగ్గు
చేత-'హ్రియా' అనుపాఠమునను ఇదియే యర్థము, అధః.కృతా=క్రిందుగాఁ జేయఁ

బడినదియు-ఆసిగ్గుచేత తలవంచుకొనఁగా క్రిందుగా నిగిడినదియు, కువలయశ్యామా-కువలయ=నల్లగల్వవలె, శ్యామా=నల్లనయినదియు, అగు, దృష్టిః=చూపు, రుచా=కాంతిచేత, స్వర్ణప్రభే-స్వర్ణ=బంగారుయొక్క, ప్రభే=కాంతివంటికాంతి గలిగినదియు, శ్రీమతి=సౌందర్యముతోఁ గూడినదియు, అగు, కుచయుగే=చనుదోయియందు, సంవలితా=తగులుపడినదో, తాం=ఆ-అట్టులజ్జాయుక్తురాలైనదియు, కావుననే, నత=వంపఁబడిన, ముఖీం=మొగముగలదియు, బాలః=లేఁతదైన, కశ్చన=ఒకానొక, చూత పల్లవ ఇతి=మామిడిచిగురు అని-పయఁటలేనిచనుగుబ్బలమీఁద తలవాల్చుటచే క్రిందికి నిగిడినచూపు పడఁగా ఆగుబ్బలబంగరుచాయతో చూపులనలుపు గలసి ఒకమామిడిచిగురువలెఁ గనుపట్టెననుట-ఇట్లు మావిచిగురు అని, ప్రాన్త శ్రియమ్-లేక-ప్రాన్తే=సమీపమం దున్న-దాపున ఉన్న, స్మిత+ఆస్యశ్రియం= చిఱునవ్వు గల మొగము యొక్క కాంతిగలదియు-మొగమునందు చిఱునవ్వు దళుకొత్తఁగా దాపున నున్నది అనుట, లేక —ప్రాన్తే=కెలఁకులయందు-పెదవి యోరలయందలి-స్మిత=చిఱునగవు గల, ఆస్య=ముఖముయొక్క, శ్రియం=కాఁతి గలదియు-సిగ్గు పైకొనుటచే నవ్వు చక్కఁగా పిక్కటిల్లక పెదవికెలఁకులమాత్రము వ్యాపించినదనుట, 'భ్రాన్త్యా స్మితాస్య శ్రియమ్' అనుపారమున భ్రాన్త్యా=మామిడిచిగు రను భ్రాంతిచేత, స్మితాస్య శ్రీయగు అనియర్థము. ప్రాంతమందుండుటయే వసనాంచలము లాఁగికొనుటకును పిద పఁ జేర్చి కౌఁగిలించుకొనుటకును అనువై శృంగారరసము మతింత గూర్చుచున్నది గావున 'ప్రాన్త' యనుపారమే సరసము, ఇట్టిదగు, రుక్మిణీం=రుక్మిణీదేవిని, శ్లిష్యన్=కౌఁగిలించుచున్న, సః=ఆ, కృష్ణః=కృష్ణుఁడు, నః=మమ్ము, పుష్ణాతు=పోషించుఁ గాక, ఇట 'సంవలితా' అనుటచే చూపు సిగ్గుచేత నిశ్చలముగా చనుదోయియందు తగులువడినదనియు, కావుననే ఆతగులువడినచోట చూపుయొక్కయు చన్నుయొక్కయు కాంతి గలిసిమావిచిగురులాగున నిలుకడగాఁ గనుపట్టెననియుఁ దెలియునది.

మ. అలరుంబయ్యెదకొంగు దీయఁ దపనీయశ్రీ విడంబించుగు
బ్బలపై సిబ్బితి గబ్బిచూపు నెలకొల్పం దద్ద్యుతిన్ నూత్నచూ
తలతాపల్లవరీతిఁ గాంచి స్మితవక్త్రప్రౌఢ యారుక్మిణీ
లలనం గౌఁగిట గారవించుహరి కళ్యాణంబు మా కిచ్చుతన్. 105

తా. శ్రీరుక్మిణీదేవి కొంతసమీపమునఁ గూర్చుండఁగా శ్రీకృష్ణుఁడు విలాసముగా నామెపైఁటచెఱఁగును లాగికొనెను. అపుడాలలన సిగ్గుచే తలవంచుకొనఁగా నల్లగలువవలె నల్లనైనయామెచూపు క్రిందుగా బంగరుచాయ గల తనచనుదోయిపై నిగిడి నెలకొని యుండఁగా, నెలకొన్నచోట చూపుయొక్కనలుపును చన్నులబంగరుచాయయుఁ గలిసి మామిడిచిగురువలెఁ గనఁబడఁగా 'మామిడిచిగు రెక్కడిది' అని భ్రమసి రుక్మిణి చిఱునవ్వుతో సిగ్గున తలవంచికొనియుండెను. కృష్ణుం

పడి రొమ్మెక్కి దగ్గఱకుఁ జేర్చి ఆమెను కౌఁగిలించుకొనియె. అట్టికృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాత.

అవ. కృష్ణునకును రుక్మిణీదేవికిని అయినయొకానొకసంవాద మును జెప్పుచున్నాఁడు.

శ్లో॥ ఉర్వ్యాం కోఽపి మహీధరో లఘుతరో దోర్భ్యాం ధృతో లీలయా
తేన త్వం దివి భూతలే చ సతతం గోవర్ధనోద్ధారకః।
త్వాం త్రైలోక్యధరం వహామి కుచయో రగ్రే న తద్గణ్యతే
కిం వా కేశవ భాషణేన బహునా పుణ్యైర్యశో లభ్యతే॥ 106

టీ. హే కేశవ=ఓకృష్ణా! ఉర్వ్యాం=భూమియందు, కోఽపి=ఒకానొక, లఘుతరః = మిక్కిలిచులుకనైన, మహీధరః = కొండ - గోవర్ధనపర్వత మనుట, దోర్భ్యామ్=హస్తములచేత, లీలయా=విలాసముగా, ధృతః=ధరింపఁబడెను-నీచేత ననుట, తేన=దానిచేత-అట్లుధరించినకారణముచేత, త్వం=నీవు, దివి=స్వర్గమందును, భూతలే చ=భూమియందును, సతతం=ఎప్పుడును, గోవర్ధన + ఉద్ధారకః=గోవర్ధనము ఎత్తినవాఁడవు-గోవర్ధనోద్ధారకుఁడనుబిరుదునొందితివనుట. త్రైలోక్యధరం=త్రిలోకమును ధరించుచున్న, త్వాం=నిన్ను, కుచయోః=స్తనములయొక్క, అగ్రే=తుదను, వహామి=వహించుచున్నాను. తత్=అది-అట్లు నిన్ను వహించుట, గణ్యతే న=లెక్కింపఁబడలేదు. మిక్కిలిచులుకనైన కొండను నీవెత్తుటయే గణింపఁబడినది కాని, ఒకకొండమాత్రము కాదు, మూఁడులోకములను ధరించియున్న నిన్ను చన్నుమొనమీఁద నేను వహించుట గణింపఁబడలేదు; ఏమి అన్యాయ మనుట. బహునా=అనేకమైన, భాషణేన= పలుకుటచేత, కిం=ఏమి-ఏమి ప్రయోజనము-పెక్కుమాట లేల యనుట, పుణ్యైః=పుణ్యములచేత, యశః=కీర్తి, లభ్యతే=పొందఁబడుచున్నది, కీర్తి పుణ్యముచేతనే కలుగుచున్నదిగాని శక్తినిబట్టి కలుగదనుట.

మ. ధరణిం జేతుల నొక్కచిన్నగిరి యెత్తన్ నిన్ను గోవర్ధనో
ద్ధరణుం డంచు నుతించె నీదశదిశల్ త్రైలోకధారేయు ని
న్నురువక్షోజములన్ భరింప ననుఁ బేర్కొ రెవ్వరుం బుణ్యవి
స్ఫురణం గీర్తి చెలంగుఁ బెక్కువచనంబుల్ కృష్ణ యింకేటికిన్.

తా. కృష్ణా! నీవు భూమియందు మిక్కిలి చులుకనయిన గోవర్ధన మనునొక కొండను లీలగా చేతులతో నెత్తఁగానే దేవలోకమందును భూలోకమందును నిన్ను గోవర్ధనోద్ధారకుఁడని జనులు పొగడుచున్నారు. నేను మూఁడులోకములను ధరించిన నిన్ను నాచనుమొనలమీఁదఁ దాల్చుచున్నానుగాని నన్నెవ్వరును బొగడుటలేదు. పెక్కుమాటలేల? కీర్తి పుణ్యముచేతనే కలుగుచున్నది కాని యోగ్యతచేతఁ గాదు.

అవ. కృష్ణస్మరణముతప్ప పాపపరిహారమునకు తక్కినయను ష్ఠానము లేమియు నక్కఱలే దనుచున్నాఁడు.

శ్లో॥ సన్ధ్యావన్దన భద్ర మస్తు భవతే భోః స్నాన తుభ్యం నమో
భోదేవాః పితరశ్చ తర్పణవిధౌ నాహం క్షమః క్షమ్యతాం।
యత్రక్వాపి నిషీద్య యాదవకులోత్తంసస్య కంసద్విషః
స్మారం స్మార మఘం హరామి త దలం మన్యే కి మన్యేన మే॥

టీ. హేసన్ధ్యావన్దన=ఓసంధ్యావందనమా, భవతే=నీకు, భద్రం=మంగళము, అస్తు=అగుఁగాక, భోఃస్నాన=ఓస్నానమా, తుభ్యం=నీకొఱకు, నమః=నమస్కారము. భోదేవాః=ఓదేవతలారా, హేపితరః=ఓపితరులారా, తర్పణవిధౌ-తర్పణ=మీకు జలాదితర్పణములను, విధౌ=చేయుటయందు, అహం=నేను, క్షమః న=శక్తుఁడనుగాను. క్షమ్యతాం=క్షమింపఁదగినది. యత్రక్వాపి=ఎక్కడనైనను, నిషీద్య=కూర్చుండి యాదవ...త్తంసస్య-యాదవకుల=యదువంశమునకు, ఉత్తంసస్య=శేఖరుఁడైన-అలంకారభూతుఁడైన, కంసద్విషః=కంసునికివిరోధి యగుకృష్ణుని, స్మారం స్మారం=స్మరించి స్మరించి, అఘం=పాపమును, హరామి=పోఁగొట్టుచున్నాను. తత్=అది-ఆకంసవిరోధిస్మరణము-కంసవిరోధియనుటచే దుష్టవిరోధియనియు, కావున దుష్టములగుపాపములను హరించువాఁడనియు, కావున అతనిని స్మరించుటచేత నే పాపము లన్నియుఁ బోఁగొట్టుకొనవచ్చు ననియు హృదయము, ఇట్టివానిస్మరణము, అలం=(పాపనివృత్తికి) చాలునని, మన్యే=తలఁచుచున్నాను, అన్యేన=ఇతరముచేత-తక్కినసంధ్యావందనాదినిత్యనైమిత్తికకర్మానుష్ఠానములచేత, మే=నాకు, కిం=ఏమిప్రయోజనము-ప్రయోజనము ఏమియు లేదనుట.

చ. సతతము సంధ్యకున్ శుభము స్నానజపాదివిశేషసత్క్రియా
తతికిని మ్రొక్కు దేవపితృతర్పణచర్యకు శక్తియుక్తుఁడన్
మతిఁ గరుణింప నొక్కనియమస్థితిఁ గంసరిపున్ యదూద్వహున్
స్తుతి యొనరించి కల్మషవిదూరుఁడ నౌదు ననన్యకర్మతన్. 107

తా. ఓ సంధ్యావందనమా! నీకు శుభం బగుఁగాక; నీవు నా కక్కఱలేదు. స్నానమా! నీకు నమస్కారము. నీజోలియు నక్కఱలేదు. ఓదేవతలారా! పితృదేవతలారా! మీకు తర్పణము విడుచుటకు నేను శక్తుఁడను గాను. ఎక్కడనైనను గూర్చుండి యదుకులతిలకుండును కంసాదిదుష్టసంహారకుఁడు నైనకృష్ణునే స్మరించి నాపాపమును బోఁగొట్టుకొనెద. పాపనివృత్తికి ఇదియే చాలు. కాఁబట్టి తక్కిన సంధ్యావందనాదులతో నాకుఁ బనిలేదు.

శ్లో॥ హేగోపాలక హేకృపాజలనిధే హేసిన్ధుకన్యాపతే
హేకంసాంతక హేగజేన్ద్రకరుణాపారీణ హేమాధవ
హేరామానుజ హేజగత్త్రయగురో హేపుణ్డరీకాక్ష మాం
హేగోపీజననాథ పాలయ పరం జానామి న త్వాం వినా॥ 108

టీ. హేకృపాజలనిధే = ఓయిదయాసముద్రుఁడా, హేసిన్ధుకన్యాపతే-సిన్ధుకన్యా=సముద్రునికూఁతురైనలక్ష్మికి, పతే=పెనిమిటియైనవాఁడా, హేకంస + అంతక=కంసునికి యముఁడైనవాఁడా, హేగజే...పారీణ-గజేంద్ర=గజశ్రేష్ఠునివిషయమైన, కరుణా=దయచేత, పారీణ=నిండినవాఁడా-గజేంద్రునివిషయమై మిక్కిలి కరుణచూపినవాఁడా యనుట, హేమాధవ=ఓమాధవుఁడా, హేరామ + అనుజ=ఓబలరామునితమ్ముఁడా, హేజగ. గురో- జగత్ + త్రయ=ముల్లోకములకును, గురో=తండ్రియైనవాఁడా, హేపుండరీక + అక్ష=ఓ తెల్లదామరలవంటికన్నులుగలవాఁడా, హేగోపీ .నాథ- గోపీజన=గోపస్త్రీసమూహమునకు, నాథ=ప్రభువైనవాఁడా, హేగోపాలక=ఓగోపాలకృష్ణా, మాం=నన్ను, పాలయ=రక్షింపుమా, ఏలనఁగా, త్వాంవినా=నిన్నుతప్ప, పరం=మఱియొక్కటిని, నజానామి=ఎఱుఁగను, కావున నీవే నన్ను రక్షింపవలయు ననుట.

శా. ఓకారుణ్యసముద్ర యోకరటిరక్షోదీర్ణ యోమాధవా
యోకంసాంతక యోరమాసహచరా శ్రీయోవల్లవీకింకరా
యోకంజేక్షణ యోజగద్గురుమణీ శ్రీయోరౌహిణేయానుజా
మీకన్నన్ మఱియన్యు నే నెఱుఁగఁ జుమ్మీ నన్ను రక్షింపుమీ.

తా. ఓదయాసముద్రుఁడా! ఓలక్ష్మీనాథా! ఓకంససంహారకా! గజేంద్రుని యందు మిక్కిలి కరుణచూపినవాఁడా! ఓమాధవా! ఓబలరామునితమ్ముఁడా! ఓముల్లోకములకును తండ్రీ! ఓతెల్లదామరలవంటికన్నులుగలవాఁడా! ఓగోపస్త్రీమనోహరా! ఓగోపాలకృష్ణా! నన్నుఁగాపాడుమా. నిన్నుఁదప్పమఱియొక్కటిని నేనెఱుఁగను.

శ్లో॥ కస్తూరీతిలకం లలాటఫలకే వక్షఃస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌక్తికం కరతలే వేణుం కరే కఙ్కణమ్॥
సర్వాఙ్గే హరిచన్దనం చ కలయన్ కణ్ఠేచ ముక్తావళిం
గోపస్త్రీపరివేష్టితో విజయతే గోపాలచూడామణిః॥ 109

టీ. లలాటఫలకే=పలకవంటినుదుటియందు, కస్తూరీతిలకం=కస్తురిబొట్టును, వక్షఃస్థలే=ఱొమ్ముపట్టునందు, కౌస్తుభం=కౌస్తుభమణియు, నాసా + అగ్రే=ముక్కుతుదయందు, నవమౌక్తికమ్-నవ=క్రొత్తదైన, మౌక్తికమ్=ముత్తెమును, కరతలే=హ

స్తప్రదేశ ... , ... =పిల్లఁగ్రోవియు, కరే=హస్తమునందు, కఙ్కణమ్=కడియ
మును, కణ్ఠే=కంఠప ... , ముక్తావళిం= ముత్తెపుహారమును, సర్వ + అఙ్గే=దేహ
మంతటను, హరిచన్దనం=శ్రీచందనమును, కలయన్=తాల్చుచున్నవాఁడును, గోప
... వేష్టితః-గోప స్త్రీ=గోపికలచేత,పరివేష్టితః=చుట్టఁబడినవాఁడును, అగు,గోపాల
చూడామణిః- గోపాల=గొల్లవారలకు, చూడామణిః = శిరోరత్నము-శ్రేష్ఠుఁడైన
కృష్ణుఁడు, విజయతే=సర్వోత్కృష్టుఁడై వర్తించుచున్నాఁడు.

మ. నుదుటం గస్తురిబొట్టు నాసికతుదం గస్తూరిత్తెంబు శ్రీగంధనం
పద నెమ్మేనఁ గరంబులం గటకముల్ సవంశంబు హస్తాగ్రమం
దెదపై నిస్తులకౌస్తుభంబు నళుతన్ సశృంగారహారంబు నిం
పొదవం గృష్ణుఁడు గోపికావృతుఁడు సర్వోత్కృష్టుఁడై వర్తిలున్.

తా. పలకవలె నిద్దమైన నెన్నుదుటియందు కస్తురిబొట్టును, ఱొమ్మునందు
కౌస్తుభమనెడికెంపును, ముక్కుతుదను శ్రోత్తముత్తెమును, అఱచేత వేణువును, చే
తులందు కడియములును, మెడయందు ముత్తెపుసరియు, దేహమంతటను మంచిగంధ
మును దాల్చి గొల్లచెలువలు చుట్టునుబలసి కొలువఁగా గొల్లవారికెల్ల తలమిన్నయై
యొప్పుశ్రీకృష్ణుఁడు సర్వోత్కృష్టుఁడై వర్తించుచున్నాఁడు.

శ్లో॥ లోకా నున్మదయన్ శ్రుతీ ర్ముఖరయన్ క్షోణీరుహాన్ హర్షయన్
శైలా న్విద్రవయన్ మృగా న్వివశయ న్గోబృన్ద మానన్దయన్
గోపాన్ సంభ్రమయన్ మునీ న్ముకుళయన్ సప్తస్వరాన్ జృమ్భయ
న్నోఙ్కారార్థ ముదీరయ న్విజయతే వంశీనినాద శ్శిశోః॥ 110

టీ. లోకాన్=లోకములను, ఉన్మదయన్=ఉన్మత్తములుగాఁ జేయుచున్న
దియు-ఆనందముచే పరవశమైనదిగాఁ జేయుచున్న దనుట, 'ఉద్ధరయన్' అనుపాఠ
మున-లోకములను ఉద్ధరించుచున్నదియనుట, శ్రుతీః=వేదములను, ముఖరయన్=ధ్వ
నింపఁజేయుచున్నదియు-ప్రత్యర్థములను ప్రతిపాదించుచున్నది యనుట, క్షోణీరు
హాన్=వృక్షములను, హర్షయన్=ఉబ్బించుచున్నదియు - చిగిరింపఁ జేసి సొంపు
గూర్చుచున్నది యనుట, శైలాన్=కొండలను, విద్రవయన్=మిక్కిలి కరఁగించుచు
న్నదియు, మృగాన్=మృగములను, వివశయన్=పరవశములైనవానినిగాఁ జేయు
చున్నదియు, గోబృన్దమ్=గోవులసమూహమును, ఆనన్దయన్=ఆనందింపఁజేయుచు
న్నదియు,గోపాన్=గొల్లవారిని,సంభ్రమయన్=తొట్రుపడఁజేయుచున్నదియు, ము
నీన్=మునులను, ముకుళయన్=మోడ్పుఁగేలుగలవారినిగాఁ జేయుచున్నదియు-లేక

ధ్యానసమాధియందు లయించునట్లు చేయునదియు, సప్తస్వరాన్ = 'సరిగమపధనిస' అను ఏడుస్వరములను, జృమ్భయన్ = చెలఁగునట్లు చేయుచున్నదియు, ఓఙ్కార + అర్థం = ప్రణవముయొక్క అర్థమును, ఉదీరయన్ = ప్రతిపాదించుచున్నదియు, అగు, శిశోః = నిసువైన-చిన్నికృష్ణునియొక్క, వంశీనినాదః-వంశీ = వేణువుయొక్క, నినాదః = ధ్వని, విజయతే = సర్వోత్కర్షముతో వర్తించుచున్నది.

మ. మృగములుసొక్కమ్రాఁకులిగుర్కరింపఁగరాలుగరంగ మ్రాన్పడఁగా
నిగమము లావు లుబ్బఁగ మునిచ్చట మ్రాన్పడ గోవు లాడఁగా
జగము సెలంగ నోంకృతి యొనంగఁగ సప్తవిధస్వరాంగుళు
ల్నిగుడఁ గడంగె బాలమురళీనినదంబు ముదం బెసంగఁగన్. 110

తా. శ్రీకృష్ణుని వేణునాదము, లోకములఁ జొక్కించుచును, వేదములను ప్రోయించుచును, వృక్షములను చిగుర్పంజేయుచును, పర్వతములను కరఁగించుచును, మృగములను ప్రాన్పడఁజేయుచును, గోవులను ఆనందింపఁజేయుచును, గోపకులను తొట్రుపఱుచుచును, మునులను ధ్యానముద్రనొందించుచును, సప్తస్వరములను చెలఁగించుచును, ప్రణవముయొక్క తాత్పర్యమును ప్రతిపాదించుచును, అంతట సర్వోత్కర్షముతో వర్తించుచున్నది.

శ్లో॥*యస్యాత్మభూతస్య గురోః ప్రసాదా
దహం విముక్తోఽస్మి శరీరబన్ధాత్ ।
సర్వోపదేష్టుః పురుషోత్తమస్య
తస్యాఙ్ఘ్రిపద్మం ప్రణతోఽస్మి నిత్యమ్॥ 111

టీ. ఆత్మభూతస్య = అంతరాత్ముఁడై యున్న-(సోమగిరిపరముగా) ఆత్మవలెధారకుఁడైన, యస్య = ఏ, గురోః = గురువుయొక్క, ప్రసాదాత్ = అనుగ్రహమువలన, శరీరబన్ధాత్ = దేహబంధమునుండి-దేహరూపబంధమును గలిగించుకర్మపటలమునుండి, అహం = నేను, విముక్తః = విడివడినవాఁడు, అస్మి = అగుచున్నానో, సర్వ + ఉపదేష్టుః-సర్వ = 'సోమగిరి గురుర్మే శిక్షాగురుశ్చ భగవాన్ శిఖిపిఞ్ఛమౌళిః' అన్నట్లు సోమగిరియు శ్రీకృష్ణుఁడును తనకు గురువులుగా కవి మొదటఁ జెప్పియుండుటచే ఇట కృష్ణపరముగా సమస్తమైనవారికి, ఉపదేష్టుః = ఉపదేశించువాఁడైన-సోమగిరిపరముగా, సర్వ = సమస్తములైన అర్థములును, ఉపదేష్టుః = ఉపదేశించువాఁడైన, తస్య = ఆ-ప్రసిద్ధుఁడైన, పురుషోత్తమస్య = కృష్ణునియొక్క, (సోమగిరిపరముగా) పురు

---

* ఈశ్లోకము ఒకానొకప్రతియందే చూపట్టుచున్నది; కాఁబట్టి తెనుఁగుపద్యము లేదు.

షోత్తమస్య=పురుషశ్రేష్ఠునియొక్క, అఙ్ఘ్రిపద్మం=అడుగుఁదామరనుగూర్చి, నిత్యమ్ =ఎప్పుడును, ప్రణతః =నమస్కరించినవాఁడను, అస్మి=అగుచున్నాఁడను.

తా. పరమాత్మస్వరూపుఁడైన (ఆత్మధారకుఁడైన) యోగురువుయొక్క అనుగ్రహముచేత నేను సంసారబంధములైనకర్మములనుండి విడివడితినో యట్టిసర్వజనోపదేశకుఁడు (సర్వార్థోపదేశకుఁడు) అగు శ్రీకృష్ణునియొక్క (పురుషశ్రేష్ఠుడైన సోమగిరియొక్క) పాదారవిందములకు ప్రణామము సేయుచున్నాను.

ఇతి శ్రీలీలాశుకవిరచితే శ్రీకృష్ణకర్ణామృతే

ద్వితీయశతకం సమాప్తమ్.

శ్రీలీలాశుకుఁడు రచించిన శ్రీకృష్ణకర్ణామృతమందు

ద్వితీయశతకము సమాప్తము.

---

మాలినీవృత్తము. నతతవినుతభీమా ♦ సచ్చిదానందసీమా
శతమఖనుతనామా ♦ సాధుమానిప్రణామా
దితిజకులవిరామా ♦ దేవతాసార్వభౌమా
వితతతపనధామా ♦ వేంకటాహార్యధామా.

మ. ఇది కృష్ణాశ్రయయోగిపుంగవకృపాపీయూషసారస్వతా
భ్యుదయశ్రీవిభవప్రసిద్ధచిదచిద్బోధకుమారశాస్త్రిస
త్సదయాభూషణ వెల్లపూడిమణిపెద్దామాత్యవెంగాగ్రణీ
గదితాశ్వాసము వొల్చుఁ బ్రాథమికమై ♦ కర్ణామృతశ్రీకృతిన్.





శ్రీ

# శ్రీకృష్ణకర్ణామృతము.

## తృతీయాశ్వాసము.

---

శ్లో॥ అస్తి స్వస్త్యయనం సమస్తజగతా మభ్యస్తలక్ష్మీస్తనం
వస్తు ధ్వస్తరజస్తమోభి రనిశం న్యస్తం పురస్తాదివ
హస్తోదస్తగిరీన్ద్రమస్తకతరుప్రస్తారవిస్తారిత
స్రస్తస్వస్తరుసూనసంస్తరలసత్ప్రస్తావి రాధాస్తుతమ్. 1

టీ. సమస్తజగతాం=సకలలోకములకు, స్వస్త్యయనం=రక్షకమైనదియు, అభ్యస్త . స్తనం-అభ్యస్త= అలవాటుచేయంబడిన-పెక్కుమాఱులుఅనుభవింపఁబడిన, లక్ష్మీ=లక్ష్మీదేవియొక్క, స్తనం=కుచములుగలదియు,ధ్వస్త . తమోభిః-ధ్వస్త=నష్టములైన,రజఃతమోభిః= రజోగుణతమోగుణములచేత-రజస్తమోగుణముల నాశముచేత-లేక రజస్తమోగుణములు నశించినవారిచేత, అనిశం=ఎల్లప్పుడును, పురస్తాత్=ముందట, న్యస్తమివ=ఉంపఁబడినదానివలె నున్నదియు-రజస్తమోగుణములు నశించి శుద్ధసత్త్వనిష్ఠులైనవారిచే ఎదుటనే యున్నదానివలె అతివిశదముగా వర్ణితమైయున్నదియు, హస్త లసత్-హస్త=హస్తముచేత, ఉదస్త=ఎత్తఁబడిన, గిరీన్ద్ర=గోవర్ధన పర్వతముయొక్క, మస్తక=శిఖరమందలి, మీఁదిభాగమందలి, తరు=చెట్లయొక్క, ప్రస్తార=సమూహమునందు, విస్తారిత= విస్తరించినదిగా చేయఁబడినదియు- ఆచెట్ల పువ్వులతోఁ గూడి మిక్కిలి యధికమైనది యనుట, స్రస్త=జాఱినదియు, అగు, స్వస్తరు=కల్పవృక్షములయొక్క, సూన= పుష్పములయొక్క, సంస్తర = అంచెల చేత-పైపైని పడుటలచేత, లసత్=ప్రకాశించుచున్నదియు - గోవర్ధనమును ఎత్తఁగా దానిశిఖరములందలి వృక్షములనుండి రాలినపుష్పములును దేవతలు మెచ్చి కురిసిన కల్పవృక్షపుష్పములును గూడి విస్తారమై పయిని బళుఁగా ప్రకాశించుచున్నది యనుట, ప్రస్తావి స్తుతమ్-ప్రస్తావి=(ఆగోవర్ధనపర్వతము నెత్తుటను) జెప్పుచున్న, రాధా=రాధచేత, స్తుతమ్=స్తోత్రము చేయఁబడుచున్నదియు, లేక 'హస్తో స్తుతమ్ అని యొక శేసమాసముగా గ్రహించినయెడల గిరీంద్రమస్తకతరుప్రస్తారములచేత, విస్తారితములైన కల్పతరుప్రసూనములచేతనైన, సంస్తర=పడుకయందు, లసత్=ప్రకాశించుచున్నదియు, ప్రస్తావి=ఆ గోవర్ధనమును ఎత్తినప్రస్తావము గలదియు, అగు,

రాధచేత స్తుతమైన దని యర్థాంతరము. గోవర్ధనము నెత్తి యైనతర్వాత దానిపైఁ గాడి క్రింద రాలినకల్పవృక్షపుష్పములసెజ్జయందు రాధ కృష్ణునితోఁ గూర్చుండి, ఆ గోవర్ధనపర్వతము నెత్తినప్రస్తావము దెచ్చి అతనిని బొగడినదనుట, ఇట్టిదైన, వస్తు=శ్రీకృష్ణాఖ్యమైన వస్తువు, అస్తి=కలదు.

శా. హస్తోదస్తగిరీంద్రమస్తకతరుప్రవ్యత్యస్తవిస్తారిత
ప్రస్తస్వస్తరుసూనసంస్తరలసత్ప్రస్తార మభ్యస్తప
ద్మాస్తోకస్తన మస్తకల్మషపురోపన్యస్తంబు నుద్యజ్జగ
త్స్వస్తిశ్రీదము రాధికాస్తుతము చంచద్వస్తు వెంతే తగున్. 1

తా. సకలజగత్తులకును రక్షకమై, లక్ష్మీదేవిచన్నుదోయిని అనుభవించుట యందు మరగినదై, శుద్ధసత్త్వనిష్ఠులచే విశదముగా ప్రతిపాదింపఁబడినదై, గోవర్ధనము నెత్తఁగా అందలికొనలలోని చెట్లనుండి రాలినపుష్పములచేతను దేవతలు కురిసిన కల్పవృక్షపుష్పములచేతను నెఱసి, యాకొండ నెత్తినందున రాధ మిక్కిలి పొగడఁగా, నొప్పుచున్న కృష్ణుం డనెడితత్త్వము ఒకటి కలదు.

శ్లో॥ రాధారాధితవిభ్రమాద్భుతరసం లావణ్యరత్నాకరం
సాధారణ్యపదవ్యతీతసహజస్మేరాననాంభోరుహమ్।
ఆలమ్బే హరినీలగర్వగురుతాసర్వస్వనిర్వాపణం
బాలం వైణవికం విముగ్ధమధురం మూర్ధాభిషిక్తం మహః॥ 2

టీ. రాధా .రసం-రాధా=రాధచేత, ఆరాధిత=గారవింపఁబడుచున్న, విభ్రమ=విలాసముచేత, అద్భుత=ఆశ్చర్యకరమైన, రసమ్=శృంగారరసము గలదియును-శృంగారరసాతిశయము అత్యాశ్చర్యముగాఁ జిప్పిలుచున్నదనియు, శృంగారరసప్రయుక్తము లైన తదీయవిలాసములకు రాధయు మిక్కిలి మెచ్చి కొలుచుచున్న దనియు భావము. లావణ్యరత్నాకరమ్-లావణ్య=కాంతివిశేషముయొక్క, రత్నాకరమ్=సముద్ర మైనదియును-నిరతిశయకాంతివిశేషము గలదియును, సాధారణ్య . రుహమ్- సాధారణ్య=సాధారణముగా నుండుటయొక్క-సమానమైయుండుటయొక్క, పద=మార్గమును, వ్యతీత=అతిక్రమించినదియు-తనకు సమానమైనది మఱియొక్కటి లేనిదియు అనుట, సహజ=స్వభావసిద్ధముగా, స్మేర=చిఱునవ్వుతోఁ గూడినదియు, అగు, ఆనన+అమ్భోరుహమ్=మోముఁదామరగలదియు, ఈడుజోడు లేక యెపుడును చిఱునవ్వుదొలఁకుచున్న తామరవంటినెమ్మొగము గలదియనుట, హరి

నిర్వాపణమ్-హరినీల=ఇంద్రనీలమణులయొక్క, గర్వ=అహంకారముయొక్క, గురుతా=గొప్పతనముయొక్క, సర్వస్వ=సమస్తమును, నిర్వాపణమ్=పోఁగొట్టునదియు-ఇంద్రనీలమణులగర్వాతిశయము నంతయు పోఁగొట్టునట్టి నల్లనికాంతి

గలది యనుట, వైణవికం=వేణువు నూదునదియు, విముగ్ధమధురం-విముగ్ధ=మిక్కిలి సుందరమైనవానిలో, మధురం=సుందరమైనదియు, మూర్ధాభిషిక్తం=మనోజ్ఞవస్తువులకన్నిటికిని రాజైనదిగా పట్టాభిషిక్తమైనదియు-నిరతిశయమనోజ్ఞమైనది యనుట, అగు, మహః=తేజము-శ్రీకృష్ణాఖ్యతేజస్సును, ఆలంబే=ఆశ్రయించుచున్నాను.

శా. సాధారణ్యపరవ్యతీతదరహాసశ్రీముఖాంభోజుఁ డై
మాధుర్యైకనిధానుఁ డై మరకతాశ్మప్రౌఢిగర్వార్భటీ
వైధుర్యావహతేజుఁ డై సరసనిర్వ్యాజాంగశృంగారుఁ డై
రాధారాధితుఁ డై సవైణవికమూర్ధన్యుఁ డే మదిం గొల్చెదన్. 2

తా. రాధకుఁగూడ మిగులగొప్పగాఁ గొనియాడఁదగినంత యాశ్చర్యకరమైన శృంగారరసముగలదియును, విశేషకాంతివైభవముగలదియు, సాటిలేనిదై చిఱునవ్వు సహజముగాఁ దొలఁకుచుండు మోముఁదామర గలదియు, ఇంద్రనీలముల కాంతి నతిశయించిన నల్లనికాంతిచే మించినదియు, వేణువు నూదునదియు, చక్కనివానిలోపల మిగుల చక్కనైనదియు, లోకోత్కృష్టమైనదియు, నగు బాలకృష్ణాఖ్యతేజమును ఆశ్రయించుచున్నాను.

శ్లో॥ కరిణా మలఙ్ఘ్యగతివైభవం భజే
కరుణావలమ్బితకిశోరవిగ్రహామ్।
యమినా మనారతవిహారి మానసే
యమునావనాన్తరసికం పరం మహః ॥ 3

టీ. కరిణాం=ఏనుఁగులకు, అలఙ్ఘ్యగతివైభవమ్-అలఙ్ఘ్య=అతిక్రమింపరాని-మీఱరాని, గతి=గమనముయొక్క, వైభవమ్=పెంపుగలదియును-ఏనుఁగులనడకను మించిననడకపెంపు గలది యనుట, కరుణా .. విగ్రహామ్-కరుణా=దయచేత, అవలమ్బిత=స్వీకరింపఁబడిన, కిశోర=బాలకునియొక్క, విగ్రహామ్=శరీరముగలదియును-కరుణచే బాలుఁడై యవతరించినదియనుట, యమినాం=ఋషులయొక్క, మానసే=మనస్సునందు, అనారతవిహారి-అనారత=ఎడతెగక, విహారి=విహరించునదియు, యమునా .రసికం-యమునా=యమునానదితీరమందలి, వన + అంత=రమణీయమైన వనమందు-ఇచట అంత శబ్దము రమణీయవాచకము, రసికం=(సంచారముచేయుట యందలి) రసముతెలిసినదియు, పరం=ఉత్కృష్టమైనదియు, అగు, మహః=శ్రీకృష్ణాఖ్యతేజమును, భజే=సేవించుచున్నాను. ఋషులమనంబుల విహరించుటచే పరత్వమును, యమునానదివనాంతములందు విహరించుటచే సౌలభ్యమును బొలఁకు చున్నవి.

ఉ. అల్లన మందయానమున గ౯జావలి గోరఁగ మానిమానసో
త్ఫుల్లసరోజపాళిఁ బద౯ముల్ సెలఁగఁగ యమునాతరంగిణీ
నల్లలితాంబుపూరములు౯ సారవయస్యలమీఁదఁ జిమ్ముచుం
జల్లనిచూపులం గరుణ౯ జల్లెడునల్లనిబాలుఁ గొల్చెదన్. 3

తా. మదపుటేనుఁగులనడను మించినవడకసొంపు పెంపు గలదియు, కరుణారసముచే బాలకుఁడై యవతరించినదియు, యోగులమనంబులయం దెపుడును విహరించుచుండునదియు, యమునానదీతీరమందలి రమణీయమైనయడవియందు తిరుగాడుటయందు నిపుణమైనదియు, సర్వోత్కృష్టమైనదియు నగుకృష్ణాఖ్యతేజమును భజించుచున్నాను.

శ్లో॥ అతన్త్రితత్రిజగదపి వ్రజాఙ్గనా
నియన్త్రితం విపులవిలోచనాజ్ఞయా।
నిరన్తరం మమ హృదయే విజృమ్భతాం
సమన్తతః సరసతరం పరం మహః॥ 4

టీ. అతన్త్రితత్రిజగత్ అపి-అతన్త్రిత= స్వతంత్రములు కానివిగాఁ జేయఁబడిన-తనకు పరతంత్రములైన యనుట, త్రిజగత్ అపి=మూఁడులోకములు గలదైనను, 'నియన్త్రితత్సకలజగత్' అనుపాఠమున, యత్=ఏతేజము, సకలజగత్=సమస్తలోకమును, నియన్త్రి = నియమించునదో, తత్=అది - సర్వలోకనియామకమైన దని యర్థము, విపుల...జ్ఞయా- విపుల = విశాలములైన, విలోచన-కన్నుల యొక్క, అజ్ఞయా=అజ్ఞచేత-వాలుంగనుసన్నలచే చేయునట్టియాజ్ఞలచేత ననుట, వ్రజా. త్రితమ్-వ్రజ+అఙ్గనా=గోపస్త్రీలచేత, నియన్త్రితమ్=నియమింపఁబడినదియో,-గొల్లచెలువలు కనుసన్నలచే చేయునాజ్ఞలకు లోనై ప్రవర్తించునది యనుట, సమన్తతః=అంతటను, సరసతరం = మిక్కిలిసరసమైనదియు - ఎచ్చటఁ జూచినను ఏమి చేసినను మిగులరసవంతముగానే యుండునదనుట, పరం=ఉత్కృష్టమైనదియు, అగు, మహః=తేజము-కృష్ణాఖ్యతేజము, మమ=నాయొక్క, హృదయే =హృదయమునందు, నిరన్తరం=ఎప్పుడును, విజృమ్భతాం = ప్రకాశించుఁగాక - ముల్లోకములను నియమించునంతటి దేవదేవుఁడు గొల్లచెలువలు మాట చెప్పి చెప్పకపట్టికనుసన్నలచేతనే చేసినయాజ్ఞలకు లోనై నడచుకొన్నాఁ డనుట సౌలభ్యాతిశయ ముద్ఘోషించుచున్నది. కనుసన్నలకే లోనై నడచుకొనుట అత్యంతవిధేయత్వమును సూచించుచున్నది. ముల్లోకములయేలిక గొల్లచెలువలకు గులామైనాఁడని భావము. ఇట్టిసౌలభ్యమునుబట్టి సులభాశ్రయణీయమై, 'సమన్తతః సరసతరమ్'అంతటను రసము చిప్పిలుటఁబట్టి అత్యంతభోగ్యమై యుండుటచే నామనస్సునందు ఒకప్పుడు గాక 'నిరన్తరమ్' ఎప్పుడును, అందును, ఉండుట మాత్రమే కాక 'విజృమ్భతామ్' పయిపయి నతిశయిల్లుచును, ఉండును గాక యని యాశయము.

ఉ. లోకము లన్నియుం దనకు క్రీలోఁకువగాఁ గొని యేలుమేటి య
స్తోకమనోహరావయవశోభితుఁ డెంతటివింత గోపికా
లోకనలీల నెల్లపనుకలుం దనుఁ డాన రొనర్చి వారిదే
కాక ప్రభావ మట్టిత్రిజగత్సులభుఁ డమది నాశ్రయించెదన్. 4

తా. ముల్లోకములును తనకు వశముగా నడపుచుండునట్టి ఏలిక యయ్యును, గొల్లచెలువలు కనుసన్నలతోఁ జెప్పినపనులు సేయునంతసౌలభ్యము గలదై, సమస్త విషయములందును మిక్కిలిసరసమై, యొప్పుశ్రీకృష్ణాఖ్యతేజము నాహృదయమందు నిరంతరము పయింబయి అతిశయిల్లుచుండుఁగాక

శ్లో॥ కన్దర్పప్రతిమల్లకాన్తివిభవం కాదమ్బినీబాన్ధవం
బృన్దారణ్యవిలాసినీవ్యసనినం వేషేణ భూషామయమ్।
మన్దస్మేరముఖామ్బుజం మధురిమవ్యామృష్టబిమ్బాధరం
వన్దే కన్దళితార్ద్రయౌవనవనం కైశోరకం శార్ఙ్గిణః॥ 5

టీ. కన్దర్ప విభవమ్-కన్దర్ప=మన్మథునికి, ప్రతిమల్ల=ప్రతిభటమైన-ఎదిరియైన యనుట, కాంతి=కాంతియొక్క, విభవమ్ = పెంపుసొంపు గలదియు-మన్మథునికాంతిని అతిశయించునట్టికాంతి గలది యనుట, కాదమ్బినీబాన్ధవమ్-కాదమ్బిని=మేఘపంక్తికి, బాన్ధవమ్=చుట్టమైనదియు-మేఘసమూహముయొక్క కాంతివంటి కాంతి గలది యనుట-ఇచట మేఘము అనక మేఘసమూహమును చెప్పుటచే కాంతియొక్క అతిశయము తెలియునది. బృన్దా వ్యసనినం బృన్దారణ్య=బృందావన మండలి, విలాసినీ=కులుకులాండ్రయిన గోపికలయందు, వ్యసనినం=ఆసక్తిగలదియు, వేషేణ=వేషముచేత-తాను ధరించియున్న నెమిలిపురి వేణువు మొదలైనసామాన్య పరికరముచేతనే, భూషామయమ్=భూషణప్రచురమైనదియు - మిక్కిలిసొమ్ములు గలది యనుట-సామాన్యములైనవి తొడిగినను మిక్కిలి భూషణములు దాల్చినట్లు ఉండునది, లేక, భూషామయమ్=భూషణస్వరూపమయినది-భూషణములు వేఱు అక్కఱ లేదు. సామాన్యమైన వేషమే భూషణముగా నుండునది యనుట; లేక భూషామయమ్=మిక్కిలి భూషణములు గలది-నానావిధభూషణములతోఁ గూడిన వేషముగలది యనుట,మన్ద..బుజమ్-మన్దస్మేర=చిఱునగవుతోఁ గూడిన, ముఖ+అమ్బుజమ్=మోముఁదామర గలదియు, మధురిమ .ధరమ్-మధురిమ=సౌందర్యముచేత, వ్యామృష్ట=మిక్కిలియు తడుపఁబడిన-చక్కఁదనము పూర్ణముగా నెఱసి యున్న-అంతటను చక్కనై యున్న,బిమ్బ+అధరమ్=దొండపండువంటి యధరము గలదియు. కైశోరకం=బాల్యముగలదియు- మిక్కిలిబాల్యముతోఁ గూడియున్నది యనుట, శార్ఙ్గిణః=కృష్ణునియొక్క,కన్ద .వనం-కన్దళిత=మొలకెత్తినదియు,

ఆర్ద్రి=సరసమైనదియు, అగు, యౌవన=ఎలప్రాయమనెడి, వనం=వనమునుగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను-ఇట కందళితమైనవనము(చిగిర్చినయడవి)వలె కందళితమైన యౌవనమును మిక్కిలిరమణీయముగా నుండుటచే యౌవనమును వనముగా రూపించినాఁడని తెలియునది. లేక-'యౌవనమిదమ్' అనుపాఠమున, ఇదం=ఈ-ప్రసిద్ధమైన 'కందళితార్ద్రియౌవన' మని అన్వయము. దానినిగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను. ఇచట 'కన్దర్ప ..విభవమ్' అనుచో ప్రతిమల్లశబ్దముచే మన్మథుని కంటె సౌందర్యము మఱింతమోహన మగుటయు, 'కాదమ్బిని' అని మేఘమునుగాక మేఘపంక్తిని జెప్పుటచే నీలచ్ఛాయ మఱియు నతిశయించుటయు, 'బృన్దా=వ్యసనినం'అనుటచే గోపస్త్రీలయందు వ్యామోహము హెచ్చుటయు, 'వేషేణ .మయమ్' అనుటచే అలంకారము హెచ్చుగుటయు, 'మన్ద   మ్బుజం' అనుటచే-మొగము చిఱునవ్వుచే చక్కఁగా నివ్వటిలుచు తామరవలె మఱియు తులకించుటయు,మధురిమ .. ధరం' అనుటచే మోవియందు ఎఱుపును మురువును మఱింత మీఱుటయు, బాల్యము మిక్కిలియు వీడని యౌవనప్రాదుర్భావముయొక్క లక్షణములుగా తెలియునగు.

శా. కందర్పప్రతిమల్లధాము నవమేఘశ్యాముఁ బ్రేమోల్లస
ద్బృందారణ్యవధూరతుఁ మధురిమాకమ్రోష్ఠాధరోష్ఠాన్వితు
స్స్యందస్మేరకపోలు వేషకృతనానాభూషణోద్వేలుఁ జె
ల్వొందం గొల్చెద బాల్యయౌవనవిలాసాలంకృతుఁ శ్రీయుతున్. 5

తా. మన్మథుని నిరసించునట్టి సౌందర్యశోభ గలిగి, మబ్బులపంక్తితో సాటియైన నీలచ్ఛాయతో నొప్పి, బృందారణ్యమందలి గొల్లకులుకులాండ్రయందుఁ దగులు వడి, సొమ్ములు పెక్కులు దాల్చి, చిఱునవ్వు దొలఁకు మోముఁదామరయు సొగసు మిక్కిలి గులుకు దొండపండువంటిమోవియుఁ బ్రకాశింపఁగా, బాల్యముతో మిక్కిలి కూడినదై క్రొత్తగా మొలకొత్తుచున్నట్టి కృష్ణుని సరసయౌవనమునుగూర్చి నమస్కరించుచున్నాను.

అవ. బాల్యము మిక్కిలి వీడని యౌవనాగమమునే వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ అముక్తమానుష మముక్తనిజానుభావ
మారూఢయౌవన మగూఢవిదగ్ధలీలమ్ ।
అమృష్టయౌవన మనష్టకిశోరభావ
మాద్యం మహః కి మపి మాద్యతి మానసే మే॥ 6

టీ. అముక్తమానుషమ్-అముక్త=కొంచెముగావిడువఁబడిన, మానుషమ్=మనుష్యభావముగలదియు, అముక్త... భావమ్-అముక్త=విడువఁబడని, నిజ=తనదైన,

అనుభావమ్=ప్రభావము గలదియు-మనుష్యభావము గలిగియుండియు తనమహత్త్వమును విడనాడకుండునది యనుట, ఆరూఢవిగ్రహమ్-ఆరూఢ=పైకొనిన-పరిగ్రహింపఁబడిన యనుట- లేక-పెరిఁగినదైన, విగ్రహమ్= శరీరముగలదియు, అగాఢ . లీలమ్-అగాఢ =రహస్యములుకాని - ప్రకాశించుచున్న, విదగ్ధ=ప్రౌఢము లైన, లీలమ్=విలాసములుగలదియు-శరీరముపెరుఁగుచును ప్రౌఢలీలలు కుదురుచును ఉండుటనుబట్టియే, అమృష్ట యౌవనమ్-అమృష్ట=కొంచెము స్పృశించిన, యౌవనమ్= ఎలప్రాయముగలదియు-ఎలప్రాయము తలసూపుచున్న దనుట, కావున నే, అనష్ట . భావమ్-అనష్ట=నశింపని-వీడని, కిశోరభావం =బాలత్వముగలదియు-బాల్యము వీడనిదనుట, కిమపి=ఇట్టిదట్టి దనరానిదియు, ఆద్యం = జగత్కారణమైనదియు, అగు, మహః= తేజము, కృష్ణాఖ్యతేజము, మమ = నాయొక్క, మానసే=మనస్సునందు, మాద్యతి=విజ్రుమ్భించుచున్నది-విజృంభించుచున్నదనుట.ఇట విగ్రహము ఆరూఢమగుటయు, విదగ్ధలీలలు అగాఢ మగుటయు,కిశోరభావము అనష్టమగుటయు, యౌవనము కందళించుటయొక్క లక్షణములని తెలియునది.

ఉ. మానవలీలయుఁ నిరుపమానమహామహిమానుభావముఁ
మేనిపరిగ్రహంబు మితి మీఱిన ప్రౌఢియు బాల్యచాపలా
నూనవిలాసముఁ నవమనోహరయౌవనముం జెలంగ నెం
తేనియు హర్ష విస్మయము లిచ్చుఁ జెలంగ వెలుంగు నామదిన్. 6

తా మనుష్యభావమును దాల్చియుండియు పూతనాసంహారాదులచే తన ప్రభావము వదలక నెఱపుచుండునదియు, వృద్ధిక్షయములు లేనిదయ్యు శరీరమునఁ బెరుఁగుచున్నదియు,సర్వజ్ఞ మయ్యును యౌవనము వచ్చినందులకు సూచకము గా ప్రౌఢములై నలీలలు పచరించునదియు, బాల్యము తీసిపోవకుండునదియు, యౌవనము తలసూపుచుండునదియు, ఇట్టిదట్టిదని నిర్వచింపరానిదియు, మొట్టమొదటిది గావున జగత్తునకెల్ల కారణమైనదియు, అగు శ్రీకృష్ణాఖ్యతేజము నామనస్సునందు మిక్కిలి చెలరేఁగుచున్నది

అవ. లోకమునందలి సమస్తమనోజ్ఞ వస్తువులకంటె శ్రీకృష్ణుఁడే అతిమనోజ్ఞుఁ డని కవి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ తే తే భావా స్సకలజగతీలోభనీయప్రభావాః
నానాతృష్ణా సుహృది హృది మే కామ మావిర్భవన్తు।
వీణావేణుక్వణితలసితస్మేరవక్త్రారవిన్దా
న్నాహం జానే మధుర మపరం నన్దపుణ్యామ్బురాశేః॥ 7

టీ. సకల.. ప్రభావాః సకల=సమస్తమైన, జగతీ=జగములకును, లోభనీయ = మిక్కిలి ఆసింపఁదగిన, ప్రభావాః = సామర్థ్యములు గలవి-లేక మహిమలు

గలవి, అగు, తేతే=ఆయాప్రసిద్ధములైన, భావాః=భావములు - పదార్థములు, నానా సుహృది- నానా=అనేకములైన-పుత్రకళత్రధనధాన్యాదివిషయములైన, తృష్ణా=పేరాసలకు, సుహృది=మిత్రమైన, మే=నాయొక్క, హృది=హృదయము నందు, కామం=యథేచ్ఛముగా, ఆవిర్భవన్తు=పుట్టునుగాక- నాహృదయము అనేక విధములైన పేరాసలచే పూరితమైనదిగావున లోకమునందలిరమ్యపదార్థంబు లెల్లను దానికి మిక్కిలియింపై యాసగొలుపుచు ప్రకాశించుఁగాక యనుట, అయినప్పటి కిని, వీణా విన్దాత్- వీణా=వీణియవలె నున్న, వేణు=పిల్లఁగ్రోవియొక్క, క్వణిత =ధ్వనిచేత, లసిత=ప్రకాశించుచున్న, స్మేర=చిఱునగవుతోఁగూడిన, వక్త్ర+ అరవిన్దాత్=ముఖకమలము గలదైన, నంద రాశేః-నంద=నందునియొక్క, పుణ్య +అమ్బురాశేః- పుణ్య=సుకృతరూపమైన, అమ్బురాశేః=సముద్రముకంటెను- సము ద్రమువలె అపారమై యున్ననందుని పుణ్యసమూహమే యిట్లు పుట్టినదని చెప్పఁ దగిన శ్రీకృష్ణునికంటెను, మధురం=మనోజ్ఞమైన, అపరం=మఱియొకవస్తువును, అహం=నేను, నజానే=ఎఱుఁగను-శ్రీకృష్ణుఁడే లోకోత్కృష్టమనోహరుఁ డనుట. లోకోత్కృష్టమైనయిట్టిమనోజ్ఞత్వమునకు 'వేణుక్వణిత'మును 'స్మేరవక్త్రారవింద' మును పోషకము లని తెలియనది. లోకమునందు అత్యంతలోభనీయములైనవస్తు వులు పెక్కులు. హృదయముపేరాసలచే అత్యంతచపలమైనదిగాన ఒక్కొక్కవస్తు వునందును తగులుఁపడినది అట్టివస్తువులన్నిటిని అతిశయించి, యిట్టిచపలహృదయ మును తనయందే లీనము సేసికొని మించునంతటిమాధుర్యాతిశయము, మంజులవేణు నాదమును మందహాసముఖమును గలకృష్ణునికే కలదని యాశయము.

మ. అమితాశావశ మామదిఁ నిఖిలలోకాశాస్య మౌ పెక్కుభా
వము లెన్నేనియు నిల్చుఁగాక విలసద్వంశీనినాదానుమో
దము మందస్మితసుందరం బగుయశోదానందపుణ్యాంబుసా
రము కన్నఁ మధురంబు లే దొకటి చర్చల్ సేయ నిం కేటికిన్. 7

తా. సర్వలోకములకును మిక్కిలియుఁ గోరఁదగినసౌందర్యాదిమహత్త్వములచే ప్రసిద్ధములైనవస్తువు లనేకములు గలవు. అవి పేరాసలకు పట్టయిన నాహృదయమందు మిక్కిలియు ఆసగొలుపుచు ప్రకాశించినను ప్రకాశింపనీ. వీణవలె మొరయుచున్న వేణునాదముచే విలసిల్లుచు చిఱునవ్వుతోఁ గూడుచు తామరలవలె నున్న మొగము గలవాఁడై నందునిపుణ్యసమూహమే యిట్లు పుట్టెననఁదగిన శ్రీకృష్ణుని కంటె సుమనోజ్ఞమైనపదార్థము మఱియొకటి నాకుఁ దెలియకున్నది.

శ్లో॥ సుకృతిభి రాదృతే సరసవేణునినాదసుధా
రసలహరీవిహారనిరవగ్రహకర్ణపుటే।

వ్రజవరసున్దరీముఖసరోరుహసారసికే
మహసి కదాను మజ్జతి మదీయ మిదం హృదయమ్॥ 8

టీ. సుకృతిభిః=పుణ్యాత్ములచేత, ఆదృతే=ఉపలాలింపఁబడినదియు, సరస..పుటే-సరస=రసయుక్తమైన, వేణునినాద=వేణుధ్వనియనెడి, సుధారస=అమృతరసముయొక్క లహరీ=ప్రవాహమందు, నిరవగ్రహ=నిరాటంకమైన, కర్ణపుటే=చెవిపుటముగలదియు-అమృతరసప్రవాహమువలె అత్యంతభోగ్యముగా నిగుడుచున్న వేణునాదమును సొంపుగా ఆలించుచున్నది యనుట, వ్రజ సారసికే-వ్రజ=వ్రేపల్లెయందలి, వర=శ్రేష్ఠమైన, సున్దరీ=చెలువలయొక్క-గోపస్త్రీలయొక్క, ముఖసరోరుహ=ముఖపద్మవిషయమయి, సారసికే=రసజ్ఞమైనదియు-గోపస్త్రీల తామరలవంటిమొగముల సౌందర్యసౌకుమార్యాదిరసములను చుంబనాదులచే అనుభవించునేర్పుగలది యనుట, 'ముఖసరోరుహ సన్మధుపే' అనుపాఠమున, ముఖసరోరుహ=మొగమనెడి తామరయందు సత్=శ్రేష్ఠమైన, మధుపే=తుమ్మెదయైనదియు-తామరయందలి రసమును గ్రోలుతుమ్మెదవలె గోపస్త్రీముఖతామరసములరసమును ఆస్వాదించునదియనుట, ఇట్టిదైన, మహసి=తేజస్సునందు-కృష్ణాఖ్యమైన తేజస్సునందనుట, మదీయం=నాదైన, ఇదం=ఈ, హృదయం=మనస్సు, కదాను=ఎప్పుడు, మజ్జతి=మునుఁగును - ఆతేజస్సునందు నాహృదయము ఎపుడు పూర్ణముగా లీనమగునో యనుట.

చ. విమలతపోధనామృతము ♦ వేణురవామృతసారపూరవి
 శ్రమపదకర్ణగోళము వ్ర♦జప్రమదాముఖపద్మచంచరీ
 కము కమనీయనాకము న♦కామజనావనమైనదివ్యతే
 జమున మునుంగు టెన్నఁడొకొ ♦ చల్లగ నుల్లము పల్లవింపఁగన్.

తా. పుణ్యాత్ములచే నుపలాలితమైనదియు, అమృతరసప్రవాహమువలె నిగుడుచున్న వేణునాదములను ఎచ్చరికతో నాలించుచుండునదియు, గొల్లచెలువల ముఖారవిందముయొక్క భోగ్యతను ఆస్వాదించుటయందు రసజ్ఞమైనదియు, అగు శ్రీకృష్ణాఖ్యతేజమునందు నామనస్సు ఎపుడు పూర్ణముగా లీనమగునో

శ్లో॥ తృష్ణాతురే చేతసిజృమ్భమాణం, మున్ముహుర్మోహమహాన్ధకారమ్।
 పుష్ణాతు నః పుణ్యదయైకసిన్ధోః, కృష్ణస్య కారుణ్యకటాక్షకేళిః॥ 9

టీ. పుణ్య సిన్ధోః--పుణ్య=పుణ్యముయొక్కయు, దయా=దయయొక్కయు, ఏక=ఏకరూపమైన, సిన్ధోః=సముద్రమైన-అపారమైనదయయు పుణ్యమును గలవాఁడైన, కృష్ణస్య=కృష్ణునియొక్క, కారుణ్య .కేళిః- కారుణ్య=కరుణచే ప్రయుక్తమైన, కటాక్ష=కడగంటిచూపులయొక్క, కేళిః=క్రీడ-విలాసముగా నిగుడుట,

తృష్ణ + ఆతురే - తృష్ణ=పేరాసచేత, ఆతురే=తమకించుచున్న, చేతసి=మనస్సునందు, ముహుః=మాటికి, జృమ్భమాణం=విజృంభించుచున్న, మోహా . కారం-మోహ=మోహమనెడి, మహత్ + అన్ధకారం=కటికచీఁకటిని, ముష్ణన్=హరించుచున్నదై, నః=మమ్ము, పుష్ణాతు=పోషించుఁగాక. చేతము 'తృష్ణాతుర' మైనది గావున నే 'మోహమహాంధకార' ము అందు 'జృంభమాణ' మైనది. ఇట్టి జృంభమాణ మహామోహమును 'దయైకసింధుఁ' డగుటచే పోఁగొట్టునంత దయాతిశయము గలవాఁడును, 'పుణ్యైకసింధుఁ' డగుటచే 'కటాక్షకేళి' చేతనే పోఁగొట్టునంత శక్త్యతిశయము గలవాఁడును అగు నని గ్రాహ్యము

మ. అమితాశావశమైననామది నవశ్యంబైనమోహాంధకా
రము గారుణ్యకటాక్షవీక్షణవిభాసద్రాశిఁ విఘాలించి నె
య్యమునం బ్రోచు దయాపయోధి ఘనబృంశదారణ్యకర్ణందిబృం
దమనోలోచనసాధుసేవధి ప్రమోదం బొప్ప నెల్లప్పుడున్. 9

తా. పుణ్యస్వరూపుఁడును దయానిధియు నగు శ్రీకృష్ణునికరుణాకటాక్షము లీంగా పొలసి, పేరాసచే నామనస్సున మాటికి చెలరేఁగుచున్న అజ్ఞాన మనెడి పెనుఁ జీఁకటిని హరించి, మమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ నిఖిలనిగమమౌళిలాలితం పద, కమలం పరమస్య తేజసః।
వ్రజభువి బహుమన్మహేతరాం సర, సకరీషవిశేషభూషితమ్। 10

టీ. పరమస్య=సర్వోత్కృష్టమైన, తేజసః=శ్రీకృష్ణాఖ్యతేజముయొక్క, నిఖిల .. లాలితం-నిఖిల=సమస్తములైన, నిగమ=వేదములయొక్క, మౌళి=శిరస్సులచేత -వేదాంతములచేత ననుట, లాలితం=లాలింపఁబడినదియు, వ్రజభువి-వ్రజ=వ్రేపల్లెయొక్క, భువి=భూమియందు, సరస రూషితమ్-సరస=రసయుక్తమైన, కరీషవిశేష=రేణుచేత, రూషితమ్=పూయఁబడినదియు, 'భూషితమ్' అనుపాఠమున, అలంకరింపఁబడినదియు, అగు, పదకమలం=అడుగుఁదామరను, బహుమన్మహేతరాం=మిక్కిలియుబహూకరించుచున్నాము-గొప్పగా నెన్నుచున్నామనుట. వేదశిరస్సు లెక్కడ! వ్రేపల్లెవీథు లెక్కడ! అలంకారభూతమైన పాదకమలము వ్రజభూమికరీషముచేత రూషితమైనది అని పరత్వాతిశయమును సౌలభ్యాతిశయమును సూచితములు.

మ. సిరి కేల్దమ్ముల నొత్తఁగా శ్రుతివధూసీమంతసింధూరసుం
దరమై యొప్పెసలార నందముగ మంశదన్ నందగోపాలమం
దిరశాలాంతకరీషరూషితరసోద్దీర్ణంబు లౌపాదము
ల్పరమానందముఁ జేయు నామదికనుల్లాసంబు గల్పించుచున్ .10

తా. వేదాంతములం దుపలాలిత మగుచు, వ్రేపల్లెవీధులయందలి రేణువుచేఁ బూయంబడి యొప్పుచున్న శ్రీకృష్ణాఖ్యమహాతేజస్సుయొక్క పాదపద్మమును మిక్కిలి గొనియాడుచున్నాము.

శ్లో॥ ఉదారమృదులస్మితవ్యతికరాభిరామాననం
ముదా ముహు రుదీర్ణయా మునిమనోమ్బుజామ్రేడితమ్।
మదాలసవిలోచనవ్రజవధూముఖాస్వాదితం
కదాను కమలేక్షణం కమపి బాల మాలోకయే॥ 11

టీ. ఉదార మాననమ్-ఉదార=గంభీరములును, మృదుల=కోమలములును అగు, స్మిత=చిఱునగవుయొక్క, వ్యతికర=సంకరముచేత-మిశ్రణముచేత, అభిరామ=మనోహరమైన, ఆననం=ముఖము కలవాఁడును, చిఱునగవు కూడుటచే మఱింత గొనబుచూపు మొగము గలవాఁడనుట, ముహుః=మాటికిని, ఉదీర్ణయా=ఉరవడించిన, పయింబయినతిశయించుచున్న, ముదా=సంతోషముచేత, ముని . మ్రేడితమ్-ముని=మునులయొక్క-హృదయమునందు మననము సేయువారియొక్క, మనోమ్బుజ=హృదయకమలములందు, ఆమ్రేడితమ్-ద్విగుణీకృతము - ఇనుమడి - యైనవాఁడును-మునులు హృదయమునందు 'మృదులస్మితాభిరామానన' మును ధ్యానింపఁగా మాటికి సంతోషము హెచ్చుటచే అందు శ్రీకృష్ణస్వరూపభోగ్యతావిభవమును ఇనుమడిగా అతిశయించుచుండుననుట, మదా స్వాదితం-మద=యౌవనమదముచేత, అలస=మందములైన, విలోచన=కన్నులుగల, వ్రజవధూ=గోపస్త్రీలయొక్క, ముఖ=ముఖములచేత, ఆస్వాదితం=అనుభవింపఁబడుచున్నవాఁడును-గోపస్త్రీలు యౌవనమదముచే మందటిల్లిన మోహంపుఁజూడ్కులు నిగిడ్చియు చుంబనాదులిడియు, శ్రీకృష్ణమూర్తియొక్క భోగ్యతారసమును అనుభవింతురనుట, కమల+ఈక్షణం=తామరరేకులవంటికన్నులు గలవాఁడును. కమపి=ఇట్టిట్టని చెప్పరానివాఁడును, అగు, బాలం=బాలుని-చిన్నికృష్ణుని, కదాను=ఎప్పుడు, ఆలోకయే=చూతునో.

ఉ. కన్నులకొద్దిఁ జూచి వ్రజకాంతలు వేడుక ముద్దు లాడఁగా
సన్నపునవ్వువెన్నెలలు సల్లఁగఁ జల్లఁగ నెల్లమానులున్
సన్నుతమానసాబ్జముల సారెకు సారె వహింప మించున
క్కన్నులపండువైనముఖకంజము రంజిలుబాలుఁ గాంచెదన్. 11

తా. ఉదారమును సుకుమారమునైన మొలకనవ్వు దొరయుటచే మఱింత ముద్దుగులుకు నెమ్మొగము గలిగి, అట్టిముద్దుమొగముతోడిరూపును మునులు హృదయంబున మననము సేయుటచే మాటికి చెలరేఁగుచున్న సంతోషమువలన వారలహృదయకమలమునందు రెండింతలుగా నతిశయించుచును, యౌవనంపుమత్తుచే మందటిలిన

—డుక్కాలు నిగిడ్చియు చుంబించియు తనభోగ్యతావిభవమును గొల్లచెలువలు అను
భింపఁగా, తామరరేకులవంటికన్నులు గలిగి, ఇట్టిట్టని వర్ణింపరాక వెలుంగుచున్న
ీలకృష్ణుని ఎప్పుడు చూతునోకదా.

శ్లో॥ వ్రజజనమదయోషిల్లోచనోచ్ఛిష్టశేషీ
కృత మతిచపలాభ్యాం లోచనాభ్యా ముభాభ్యామ్।
సకృదపి పరిపాతుం తే వయం పారయామః
కువలయదళనీలం కాంతిపూరం కదాను॥ 12

టీ. వ్రజ . కృతమ్-వ్రజజన=వ్రేపల్లెలోనిజనులయొక్క, మద=యౌవనమద
ు గలిగిన, యోషిత్=స్త్రీలయొక్క, లోచన=నేత్రములచేత, ఉచ్ఛిష్ట=ఉచ్ఛిష్ట
మాత్రము, శేషీకృతం=మిగిలినదిగాఁ జేయఁబడినదియు, కువలయ నీలం-కువ
యు=నల్లగలువలయొక్క, దళ=రేకులవలె, నీలం=నల్లనైనదియు, అగు, కాంతి
—రమ్=(శ్రీకృష్ణుని మేని) కాంతిప్రవాహమును-ఇచట 'మదయోషిత్' అని స్త్రీ
ను యౌవనమదము గలవారినిగాఁ జెప్పుటచే యౌవనమదప్రయుక్తమైనమోహాతి
కముచే ఆకాంతిపూరమును కన్నులచే మిక్కిలి డిగ్గఁద్రాగి రనియు కావున నే
ందు ఉచ్ఛిష్టమాత్రము మిగిలినదనియు భావము, తే=అ-దౌర్భాగ్యమునందు ప్ర
ద్ధులమైనయనుట, లేక, తే=నీయొక్క-ఇది కృష్ణునిసంబోధించి చెప్పుమాట, దీనికి
ాంతిపూరముతో అన్వయము, వయం=మేము, అతిచపలాభ్యామ్=మిక్కిలి చపల
ు లైన, లోచనాభ్యాం=కన్నులు, ఉభాభ్యామ్=రెంటిచేత, సకృత్ అపి=ఒక
సారైనను, పరిపాతుం=పానముసేయుటకు, కదాను=ఎపుడు, పారయామః=శక్త
మగుదుమో-గోపస్త్రీలు యౌవనంపుమదములు పెల్లున డిగఁద్రాని యుచ్ఛిష్టమాత్రమే
మిగిల్చియున్న యానల్లనికాంతిపూరమును మాకోర్కిదీర రెండుకన్నులార ఒక్క
సారైనను ఎప్పుడు ద్రావఁ గలుగునో యని యర్థము.

క. కౌమరుంబ్రాయపుమబ్బు గుబ్బతిలఁ గోర్కుల్ బొబ్బిలన్ వల్లవ
ప్రమదల్ గన్నుల నాని యాని దిగుపార్ణన్ శేషమై పొల్చునా
రమణీయోత్పలకాంతిపూర మెదురై రానొక్కసారైనఁ బాం
కముగా నీకనుదోయి నానఁ గలభాగ్యం బెన్నఁడో కల్గెడున్. 12

తా యౌవనపుమదంబు నివ్వటిలు గొల్లచెలువలు మోహాతిరేకమున డిగఁ
ద్రావఁగా ఉచ్ఛిష్టమాత్రమే మిగిలిన ట్లున్నదై, నల్లకలువరేకులంబోనిచాయ గల
దై, యొప్పునీకాంతిప్రవాహమును కృష్ణా! మారెండుకన్నులార ఒకపరియైనను
ద్రావఁగలుగుట యెన్నఁడోకదా.

శ్లో॥ ఘోషయోషిదనుగీతయౌవనం, కోమలస్తనితవేణునిస్వనమ్।
సారభూతమభిరామసమ్పదాం, ధామ తామరసలోచనం భజే॥13

టీ. ఘోష .యౌవనమ్-ఘోష=వ్రేపల్లెయందున్న, యోషిత్=స్త్రీలచేత -గోపికలచేత ననుట, అనుగీత=అనుసరించి గానము సేయఁబడుచున్న, యౌవనమ్=ఎలప్రాయము గలదియు గోపికలు కృష్ణుని యౌవనవిభవమునకుఁ జొక్కి దానిని గూర్చి వర్ణించి పాటలు పాడుదు రనుట, కోమల...స్వనమ్-కోమల-మృదువైన, స్తనిత=ఉఱుమువంటి, వేణు=పిల్లఁగ్రోవియొక్క, నిస్వనం=నాదము గలదియు-ఉఱుమనుటచే గంభీరముగాను, లేఁతయుఱు మనుటచే ఉఱుమువలె భయంకరము గాక సుఖావహముగాను, ఉండున దనుట-గంభీర మగుగొప్పధ్వని గలిగియు కర్ణ సుఖావహమైయుండున దని యర్థము. ఇట్టివేణునాదము గలిగియు, అభిరామ సంపదామ్-అభిరామ = మనోజ్ఞములైన, సంపదాం=సిరులయొక్క-మనోజ్ఞము లైన సౌందర్యసౌకుమార్యాదులగు సొంపుసెంపులయొక్క, సారభూతం=సారాంశ మైనదియు-సౌందర్యాదులసార మనుట-ఒప్పిదములలోనెల్ల ఒప్పిదమైనది అనుట, తామరసలోచనం = తామరలవంటికన్నులు గలదియు, అగు, ధామ=తేజమును, భజే=సేవించుచున్నాను.

ఉ. వ్రేజవరాండ్రు జవ్వనపుఁగ్రొవిన్ననువుం గొనియాడఁగా ముఖాం
భోజమునందు లేయుఱుముఁబోనిరవంబున వేణు వొప్ప రా
రాజితకాంతిసంపదలఁ రాశి యనన్ వెలుఁగొందు శారదాం
భోజదళాక్షు దైవతవిభుం ద్రిజగత్పతి నాశ్రయించెదన్. 13

తా. వ్రేపల్లెయందలిగోపికలు తనయౌవనమునుగూర్చి వర్ణించుచు పాటలు పాడఁగా, పిల్లఁగ్రోవి లేఁతయుఱుమువలె గంభీరముగాను కర్ణసుఖముగాను మ్రోయఁగా, చక్కనివానిలోనెల్లఁ జక్కనిదై తామరరేకులవంటికన్నులు గలిగి వెలుఁగుచుండు శ్రీకృష్ణాఖ్యతేజమును భజించుచున్నాను.

శ్లో॥ లీలయాలలితయావలమ్బితం, మూలగేహమివమూర్తిసమ్పదామ్।
నీలనీరదవికాసవిభ్రమం, బాలమేవ వయ మాద్రియామహే॥ 14

టీ. లలితయా=సుందరమైన, లీలయా=విలాసముచేత, అవలమ్బితం=ఆశ్రయింపఁబడినవాఁడును-మనోజ్ఞములైన లీలలకు పట్టయినవాఁ డనుట, మూర్తిసమ్పదామ్=ఆకారముయొక్క సంపదలకు- శరీరముయొక్క చక్కఁదనంపు సెంపులకు, మూలగేహమివ=మొదలి టెంకివలె-మొట్టమొదట పుట్టినచోటువలె-నున్నవాఁడును-ఆకార సౌందర్యవిశేషములు మొదట ఇక్కడనుండియె పుట్టినవి గాని మఱెచ్చటను గాదనుట, నీల ..విభ్రమం-నీల=నల్లని, నీరద=మబ్బుయొక్క, వికాస=ప్రకాశముయొక్క, విభ్రమమ్=విలాసము గలవాఁడును-నల్లనిమేఘముయొక్క కాంతివిలాసము గలవాఁడను-నల్లనై విలాసము నొలఁకుచున్నకాంతి గలవాఁడనుట, అగు, బాలమేవ=బాలుఁ డగుకృష్ణునే, వయం=మేము, ఆద్రియామహే=ఆదరించుచు

న్నాము-అత్యంతప్రేమభక్తిపూర్వకముగా కయికొనుచున్నార మనుట. 'ఆశ్రయామహే' అనుపాఠమున ఆశ్రయించుచున్నా మని యర్థము. లలితములైనలీలలును సౌందర్యాతిశయమును విలాసము గులుకు నల్లనికాంతియుఁ గల కృష్ణునిబాల్యవేషమునందే కవికి వ్యామోహ మని తెలియునది.

శా. బాలుర్ మోహనవేషలీలు మురళీఽపాండిత్యశీలుర్ దయా
లోలుర్ సాంద్రఘనాఘనావళివిసీఽలుర్ గోపకన్యానుత
శ్రీలావణ్యవయోవిశాలు నవనీఽరేఖాయుతాత్మప్రభా
జాలుర్ సర్వకళాలవాలు సతివాంఽఛం గొల్తు నానెమ్మదిన్. 14

తా. చెలువంపులీలలకు పట్టయి, ఆకారముయొక్క చక్కఁదనంపుసొంపుల కెల్ల మొదలిటెంకి యై, నల్లనిమబ్బువంటి కాంతివిలాసము గులుకుచు నున్నచిన్ని బాలకుఁ డగుకృష్ణునియందే మాకు ఆదరాతిశయము.

శ్లో॥ వన్దే మురారేశ్చరణారవిన్ద ద్వన్ద్వం దయా దర్శితశైశవస్య।
వన్దారుబృన్దారకబృన్దమౌళి, మన్దారమాలావినిమర్దభీరు॥ 15

టీ. దయా ..శైశవస్య-దయా=కారుణ్యముచేత, దర్శిత=చూపంబడిన, శైశవస్య=బాల్యముగలవాఁడైన-కారుణ్యముచేత బాలుఁడై యవతరించి బాల్యలీలలు నెఱపినవాఁడైన యనుట, మురారేః=శ్రీకృష్ణమూర్తియొక్క, వన్దారు భీరు-వన్దారు=మ్రొక్కుచున్న, బృన్దారక=దేవతలయొక్క, బృన్ద=సమూహముయొక్క, మౌళి=శిరములయందున్న, మన్దారమాలా= కల్పవృక్షపుపుష్పమాలికలయొక్క, వినిమర్ద=సమ్మర్దమునకు-రాపిడికి, భీరు=భయపడుచున్నదైన-కల్పవృక్షపుపూదండలు శిరములందు ముడుచుకొన్న దేవతలు లెక్కింపరానట్లు వచ్చి మ్రొక్కఁగా వారు అపారసంఖ్య గలవా రగుటచే వారిశిరములనుండియు అపారముగాఁ దొరఁగుచున్నయా పూదండలరాపిడికి జంకుచున్నది యనుట, ఇట్టి, చరణారవిన్దద్వన్ద్వమ్-చరణ+అరవిన్ద=పాదపద్మములయొక్క, ద్వన్ద్వమ్ = దోయినిగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను. పూదండలరాపిడిని చెప్పుటచే అవి అపరిమితములుగా నుండవలయుననియు, అవి అట్లగుటకు వానినిదాల్చి మ్రొక్కునట్టిదేవతలును అపరిమితసంఖ్యలుగా నుండవలయు ననియు, అపరిమితదేవతలచే మ్రొక్కఁగొనుటకు వాఁడు దేవదేవుఁడుగా నుండవలయు ననియు, భావములు ధ్వనించుచున్నవి. పూదండలరాపిడికి భయపడునట్లు చెప్పుటచే ఆపాదపద్మములు అతిసుకుమారము లగుటయు సూచితము.

మ. దితిజానీకముఁ ద్రుంప మానితతి వఽర్తింపన్ యశోదాదయా
దితకైశోరకళావిలాసుఁ డగునాఽదేవాదిదేవోత్తముర్

నతబృందారకబృందమౌళివిలసత్సన్మందారమాలాంతరం
గితధారాళమరందబిందుమృదులాంఘ్రిద్వంద్వు సేవించెదన్.

తా. కారణముచె బాలుఁడై యవతరించి బాల్యలీలలు నెఱపుశ్రీకృష్ణమూర్తి కి య్యొక్క అపరిమితదేవతాసమూహములశిరంబులందుండి అవ్వారిగా కల్పవృక్షపుష్ప మాలికలు దొరఁగఁగా, ఆమాలికలమిక్కుటపురాపిడికిఁ దాళలేక గొంతుచున్న యతనిపాదారవిందయుగళమునకు నమస్కరించుచున్నాను.

శ్లో॥ యస్మి న్నృత్యతి యస్య శేఖరభరైః క్రౌఞ్చద్విష శ్చన్ద్రికీ
యస్మి న్దృప్యతి యస్య ఘోషసురభిం జిఘ్రన్ వృషో ధూర్జటేః।
యస్మి న్సజ్జతి యస్య విభ్రమగతిం వాఞ్ఛ న్హరే స్సిన్ధుర
స్తద్బృన్దావనకల్పకద్రుమవనం తం వా కిశోరం భజే॥ 16

టీ. క్రౌఞ్చద్విషః=(క్రౌంచపర్వతమునకు విరోధియైన) కుమారస్వామియొక్క, చన్ద్రికీ=నెమిలి, యస్య=ఏకృష్ణునియొక్క, శేఖర=సిగయందలినెమిలిపురిదండలయొక్క, భరైః=సమృద్ధులచేత-సిగయందు మిక్కిలి చెరువుకొని యున్న నెమిలి పురులచేత నసుట, యస్మిన్=ఎందు - ఏవనమునందు, నృత్యతి=నర్తించుచున్నదో-కృష్ణునిసిగయందలినెమిలిపురులను జూచి నెమిలి యని తలఁచి కుమారునినెమిలి యాడుచున్నదనుట-అవి ఒకటిరెండుపురులు కాక 'భరైః' అని సమృద్ధులను జెప్పుటచే నెమిలిపురులబాహుళ్యమును, తన్మూలమున నెమిలి యనుభ్రాంతియు, సిద్ధించినదని తెలియునది, ధూర్జటేః=శివునియొక్క, వృషః=వృషభము, యస్య=ఏకృష్ణునియొక్క, ఘోష=వ్రేపల్లెయందలి, సురభిం=ధేనువును, జిఘ్రన్=(యోనిదేశమును) ఆఘ్రాణించుచున్నదై, యస్మిన్ = ఏవనమందు, దృప్యతి=గర్వించుచున్నదో, 'హృష్యతి' అనుపాఠమున 'హర్షించుచున్నదియో' యని యర్థము, హరేః=ఇంద్రునియొక్క, సిన్ధురః=గజమైన ఐరావతము, యస్య=ఏకృష్ణునియొక్క, విభ్రమగతిం=విలాసముతోఁ గూడినడను, వాఞ్ఛన్=కోరుచున్నదగుచు, యస్మిన్=ఏవనమందు, సజ్జతి=ఆసక్తిగలది యగుచున్నదో, తత్=ఆ, బృన్దా...వనమ్-బృన్దావన=బృందావనమందున్న, కల్పకద్రుమ=కల్పవృక్షములయొక్క, వనం=వనమునైనను, తం=ఆ, కిశోరంవా=బాలకుఁడైన కృష్ణునైనను, భజే=సేవించుచున్నాను. ఇచట కుమారుని నెమిలి, శివునియెద్దు, ఇంద్రునియేనుఁగును కృష్ణుఁ డున్నబృందావనమునకు వచ్చెననుటచె అవాహనముల నెక్కి కుమారుఁడును, శివుఁడును, ఇంద్రుఁడును అచటికి కృష్ణుని సేవింపవచ్చిరనియు, కాఁబట్టి కృష్ణుఁడు దేవదేవుఁడనియు తెలియునది. అట్టికుమారాదిదేవతలును దేవదేవుఁ డగు కృష్ణుఁడును చరించిన యాబృందావనకల్పకద్రుమవనము అత్యంతపావన మగుటచే దానిని భజించుటయు, శివాదులకును వందనీయుఁ డగుదేవదేవుఁ డగుటచే శ్రీకృష్ణుని భజించుటయుఁ, గవి చెప్పినాఁ డని తెలియునది.

శా॥ ఎందే నెవ్వనిమౌళిఁ గాంచి గుహవాజివ్రజంబు సత్రించుఁ దా
నెందే నెవ్వనియానరీతి హరిమత్తేభంబుఁ గాంక్షించుఁ దా
నెందే నెవ్వనిమంద మూర్కొనుచు భూతేశాశ్వముం బొంగు నా
బృందారణ్యసురద్రుసాంద్రవని నాకృష్ణున్ మదిం గొల్చెదన్. 16

తా॥ ఏవనమందు ఎవ్వనిసిగయందలి నెమిలిపురులజొంపమును జూచి కేవాక్కును వచ్చినకుమారస్వామియొక్క నెమిలి అది యొకనెమిలి యని తలఁచి యాడునో, ఏవనమందు ఎవ్వని వ్రేపల్లెగోవుయొక్క యోనిదేశము నాఘ్రాణించుచు శివునివృషభము విఱ్ఱవీఁగునో, ఏవనమందు ఎవ్వనివిలాసంపునడకను జూచి ఇంద్రునియేనుఁగయిన ఐరావతము ఆప్రదేశమునం దాసక్తిగలది యగునో, అట్టిపరమపవిత్రమైన బృందావనమందలి ఆకల్పవృక్షములతోఁటను దేవదేవుఁడైన ఆగోపాలకృష్ణుని భజించుచున్నాను.

శ్లో॥ అరుణాధరామృతవిశేషితస్మితం, వరుణాలయానుగతవర్ణవైభవమ్।
తరుణారవిన్దదళదీర్ఘలోచనం, కరుణామయం కమపి బాలమాశ్రయే॥

టీ॥ అరుణా. . స్మితం-అరుణ=ఎఱ్ఱనైన, అధర + అమృత=అమృతమువలె అత్యంతభోగ్యమగుఅధరముచేత, విశేషిత=అతిశయించినదిగా చేయఁబడిన, స్మితం=చిఱునవ్వుగలవాఁడును-చిఱునవ్వే మిక్కిలిసొగసైనది మఱి యది యమృతప్రాయమై యెఱ్ఱనై యుండు పెదవియందు నెలకొనుటచే దానిమనోజ్ఞత మిక్కిలి యతిశయించినదనుట, వరుణ . . వైభవం-వరుణాలయ=సముద్రముచేత, అనుగత=అనుకరింపఁబడిన, వర్ణ=దేహచ్ఛాయయొక్క, వైభవమ్=విభవము గలవాఁడును-సముద్రమువలె నల్లనైనదేహకాంత్యతిశయముగలవాఁడనుట, తరుణ . . లోచనమ్-తరుణ=లేఁతవైన, అరవిందదళ=తామరరేకులవంటి, లోచనమ్=కన్నులుగలవాఁడును, కరుణామయం=కరుణాస్వరూపుఁడును, 'కరుణాలయమ్' అనుపాఠమున కరుణకు స్థానమైనవాఁడని యర్థము, కమపి=వాచామగోచరుఁడును, అగు, బాలం=బాలకృష్ణుని, ఆశ్రయే=ఆశ్రయించుచున్నాను.

ఉ. చల్లనివాని నవ్వు వెదఁజల్లెడువాని దయారసంబు జొ
బ్బిల్లెడువానిఁ గెంపుజిగిఁ బెంపు నెలంగెడుమోవివాని సం
ఫుల్లసరోజనేత్రములఁ బొల్చినవానిఁ బయోధివీచికా
వేల్లితనీలనీరదనవీనతనుద్యుతివానిఁ గాంచెదన్. 17

తా. ఎఱ్ఱనై యమృతమువలె అతిభోగ్యమైయుండు అధరమునందు నెలకొనుటచే మఱింతసొగసు గలుగుచున్న చిఱునవ్వు గలవాఁడును, సముద్రము ననుకరించు నల్లనికాంతిపెంపుగలవాఁడును, లేఁదామరరేకులవంటికన్నులు గలవాఁడును, కరుణాస్వరూపుఁడును, వాచామగోచరుఁడును అగుబాలుని శ్రీకృష్ణుని ఆశ్రయించుచున్నాను.

శ్లో॥ లావణ్యవీచీరచితాఙ్గభూషాం, భూషాపదారోపితపుణ్యబర్హామ్।
కారుణ్యధారాళకటాక్షమాలాం, బాలాం భజే వల్లవవంశలక్ష్మీమ్॥

టీ లావణ్య భూషామ్-లావణ్య=ముత్తెపుతేటవంటికాంతివిశేషముయొక్క, వీచీ=అలలచేత-అలలవలె పయిపయి నిగుడుచున్న యాకాంతిప్రసారముచేత ననుట, రచిత- రచింపఁబడిన, అంగ=అవయవములయొక్క, భూషాం=భూషణము గలది యు, లావణ్యమే అవయవముల కొకభూషణముగా నున్నది యనుట, భూషా .బర్హామ్-భూషా=భూషణముయొక్క, పద=స్థానమును, ఆరోపిత=ఎక్కింపఁబడిన-భూషణస్థానీయమైన-భూషణముగాఁ జేయఁబడిన యనుట, పుణ్య=పవిత్రమయిన, బర్హామ్-=నెమిలిపురిగలదియు-నెమిలిపురిని భూషణముగా సిగయందు చెరువుకొన్నది యనుట, కారుణ్య ..మాలామ్-కారుణ్య=కరుణారసముచేత, ధారాళ=ఎడతెగక నిగుడుచున్న, కటాక్ష=కడగంటిచూపులయొక్క, మాలాం=సమూహముగలదియు-కరుణచే కడగంటిచూడ్కులను మిక్కిలి నిగుడ్చుచున్నదియనుట, 'కారుణ్యధారాచ్ఛకటాక్ష' అనుపాఠమున, కారుణ్యా=కరుణయొక్క-ధారా=ఎడతెగకనిగుడుటచేత, అచ్ఛ=నిర్మలమైన-సుప్రసన్నమైన, కటాక్షమాలగలది-లేక, కారుణ్యధారారూపమైనకటాక్షమాలగలదిఅనియర్థము బాలాం=లేఁతప్రాయముగలదియు, అగు, వల్లవ లక్ష్మీమ్-వల్లవ=గొల్లవారలయొక్క, వంశ=కులముయొక్క, లక్ష్మీం=లక్ష్మిని-సకలసంపత్కారణమైన దానిని-చిన్నికృష్ణుని అనుట, భజే=భజించుచున్నాను

చ. మెఱుఁగుల కేమి చక్కఁదనకే మే పదిలక్షలు సేయు మాయురే
సురుచిరపింఛదామకమె సొమ్ములలో వెల లేనిసొమ్ముగుం
బరమకృపాకటాక్షసుమమాలిక బాపురె నందమందిరేం
దిరమురిపెంపుశైశవము నీటులు మీఱె నయారె కంటిరే. 18

తా ముత్తెపుతేటవలె తలతలలాడుచు నిగుడుచున్న కాంతియే అవయవముల కెల్ల అలంకారమయి వెలుంగఁగా, పవిత్రమయిన నెమిలిపురిని సొమ్ముగా సిగయందు చెరువుకొని, కరుణచే మిక్కిలి కడగంటిచూడ్కులు పయిపయి నివ్వటిలఁగా, గోపకులమునకు సకలసౌభాగ్యసంపదలుఁ గూర్చులక్ష్మివలె వెలుఁగుచున్న బాలుండగుశ్రీకృష్ణుని భజించుచున్నాను

శ్లో॥ మధురైకరసం వపు ర్విభో, ర్మధురావీథిచరం భజామహే।
నగరీమృగశాబలోచనా, నయనేన్దీవరవర్ష వర్షితమ్॥ 19

టీ. మథురా చరం-మథురా=మథురాపట్టణముయొక్క, వీథి=వీథులందు, చరం=సంచరించుచున్నదియు, మధుర...రసం-మధుర=సౌందర్యముయొక్క, లేక

సుందరమైన, ఏక=ముఖ్యమైన, రసం=రసమైనదియు-సౌందర్యైకసారమైనదియనుట, నగరీ వర్షితమ్-నగరీ=మధురయందలి, మృగశాబ=లేడిపిల్లయొక్క, లోచనా=కన్నులవంటి కన్నులు గల స్త్రీలయొక్క, నయన=నేత్రము లనెడి, ఇన్దీవర=నల్లగలువలయొక్క, వర్ష=వర్షముచేత, వర్షితం=మిక్కిలి తడుపఁబడుచున్నదియు, నల్లగ్రుడ్డుకాంతితోఁ గూడిన చూడ్కులు అవ్వారిగా నిగుడ్పఁగా అవి నల్లగలువల చాలు కృష్ణుని మేనిపయిఁ గురిసినట్లు ఉండిన దనుట, ఇట్టిదైన, విభోః=శ్రీకృష్ణుని యొక్క, వపుః=శరీరమును, భజామహే=సేవించుచున్నాము-ఇట వపువు 'మధురైకరస' మైనదిగావున స్త్రీలచూడ్కులను ఆకర్షించునది, మధురావీథిచరమైనది గావున మధురానగరిమృగశాబవిలోచన లందఱియొక్క చూడ్కులనును ఆకర్షించునది. కనుక నగరిలో నున్న పెక్కుస్త్రీలు అతికామవశమున అవ్వారిగా చూడ్కులు నిగుడ్చుటచేత ఆచూడ్కులప్రసారబాహుళ్యమును వర్షముగా రూపించినాఁడు. మఱియు నామచూడ్కులు నల్లగలువలుగా రూపెంచుటచే యౌవనవతులకే యట్టినల్లనిచూడ్కులు గలవు గాన ఆ స్త్రీలయౌవనము, వారి మోహాతిశయము నకును తన్మూలమైనదృష్టివర్షమునకు నుపయుక్తమగుచున్నది. మఱియు విలోచనములు 'మృగశాబ'ములవిలోచనములవంటి వనుటచే వానివలె చూడ్కులకు బెదురులును గలిగియుండు ననియు తెలియునది.

మ. అమరన్ సాహిణు లెల్ల నుల్లసిలఁగా నారట్టకంఠాణముం
దుమికించం దిశలందుఁ గ్రేళ్లుఱుకుమాధుర్యైకకాంతుల్ ఘన
భ్రమ సేయన్ మధురావధూచపలనేత్రవ్రాతనీలాబ్జవ -
ర్షము పైఁ గ్రమ్మఁగఁ జిత్రమై చెలఁగుకృష్ణస్వామి నీక్షించెదన్.

తా. నిలు వెల్లను ఒకచక్కఁదనంపుసారమే యగుచు, మధురాపట్టణపువీథులను దిరుగుచుండునాకృష్ణుని మెమ్మేనుఁ జూచి యాపురములోని స్త్రీలందఱును మరులుగొని నల్లగలువలచాలువలె నునుఁజూడ్కులు దానిపయి అవ్వారిగా వాన గురిసినట్లు నిగుడ్తురు. అట్టికృష్ణుని మేనును భజించుచున్నాము

శ్లో॥ పర్యాకులేన నయనాన్తవిజృమ్భితేన
వక్త్రేణ కోమలదరస్మితవిభ్రమేణ।
మన్త్రేణ మఞ్జులతరేణ చ జల్పితేన
నన్దస్య హన్త తనయో హృదయం ధునోతి॥ 20

టీ. పర్యాకులేణ=చంచలమయిన, నయ .. తేన-నయన + అంత=కడగన్నుఁ యొక్క, విజృమ్భితేన=నిక్కుచేతను-అతిశయముచేతను-చలించుచున్న కడగన్నుల

పెంపుసొంపున ననుట, కోమల .విభ్రమేణ-కోమల=సుకుమారమైన, దరస్మిత=చిఱునగవుయొక్క, విభ్రమేణ=విలాసము గలిగిన, వక్త్రేణ=మొగముచేతను, మన్ద్రేణ=గంభీరమును. మంజులతరేణ=మిక్కిలిమనోజ్ఞమును, అగు, జల్పితేనచ=మాటచేతను, నన్దస్య=నందునియొక్క, తనయే=కుమారుఁడైనకృష్ణునియందు, హృదయం=హృదయము, ధునోతి=ఉద్యుక్తమగుచున్నది, 'దినోతి' అనుపాఠమున, ప్రేమముగలది అగుచున్నది హన్త=సంతోషము-లేక సంతాపార్థకము. కడగన్నుల బెళుకు, మొగమందలిచిఱునవ్వుకులుకు, గంభీరమయినతియ్యనిపలుకును జూపి కృష్ణుఁడు హృదయమును గలఁచుచున్నాఁడ. అయ్యో! వాని నెప్పుడు చూడఁగలుగునో అని హంతశబ్దమునకు సంతాపముచు అర్థము.

మ. బెళుకుంగన్నులు మోముచుట్టుఁ దిరుగన్ బింబాధరోష్ఠంబుపైఁ
దళుకున్నవ్వెన్నెల లీనులేనగవు వింతల్ మాధురిం జెందఁగం
జళితాలాపసుధారుచుల్ చెవికి నానందంబు గా నందుమం
దల నానందముఁ జిందుబాలుని యశోదానందనుం గాంచెదన్.

తా. చంచలము లయినకడగంటిచూపులును, లేఁత-చిఱునగవు కులుకు నెమ్మొగమును, వీనులవిందై గంభీరమై వినఁబడుమాటయుఁ, జూపి నందకుమారుఁడగుకృష్ణుఁడు నాహృదయమునకు వ్యామోహముపెట్టి కలఁచుచున్నాఁడు.

శ్లో॥ కన్దర్పకణ్డూలకటాక్షబన్దీ, రిన్దీవరాక్షీ రభిలాషమాణాన్।
మన్దస్మితాధారముఖారవిన్దా, న్వన్దామహే వల్లవధూర్తపాదాన్॥

టీ. కన్దర్ప ..బన్దీః-కన్దర్ప=మన్మథునిచేత, కణ్డూల=తీఁటగలవియైన-ఇట తీఁటయనుటచే దుస్సహమైనయుద్రేకము గ్రాహ్యముగాన, దుస్సహమైన మన్మథవికారముయొక్క ఉద్రేకము గల, కటాక్ష=కడగంటిచూపులకు, బన్దీః=బందాలు అయిన, కృష్ణుఁడు కామాతిరేకముచే నిగుడ్చుచూడ్కులకు మిక్కిలి వశమై ప్రవర్తించువారైన యనుట, ఇన్దీవరా+అక్షీః=(నల్లగలువలవంటికన్నులు గల) స్త్రీలను, అభిలాషమాణాన్=అభిలషించుచున్నవారును-కామప్రయుక్తము లైన చూడ్కులు నిగిడ్చి వారిమనస్సులను మిక్కిలి వశముచేసికొని వారితో రమింపఁగోరువారును-ఇట బహువచనము పూజ్యవాచకము, మన్ద . విన్దాన్ - మన్దస్మిత=చిఱునవ్వునకు, ఆధార=పట్టుఅయిన, ముఖ+అరవిన్దాన్=మోముఁదామరగలవారును, అగు, వల్లవధూర్తపాదాన్ = గొల్లవిటకాఁడుగారిని-ఇట పాదశబ్దము పూజ్యవాచకము గనుక-గొల్లవిటకాండ్రమేటి యగు కృష్ణుని, పూజ్యవాచకమైన పాదశబ్దము బహువచనము గావున తక్కినవిశేషణములును బహువచనము లైనవని తెలియునది. వన్దామహే=నమస్కరించుచున్నాము. గొల్లజాతియందుఁ బుట్టిన విటకాఁడు గావున నే ఇందీవరాక్షులను మరులుకొన్న చూడ్కులచేతను చిఱునవ్వు గలుగు మొగముచేతను వశపఱుచుకొని పొందఁగోరుచున్నాఁ డని యర్థము.

మ. సరసాపాంగతరంగరంగితవిలాసప్రౌఢిచే నగ్గమై
మరుబారిఁ బలిగుబ్బ లుబ్బి పులకింపం గ్రొమ్ముడుల్ వీడఁ ద
త్తఱపున్మేల్ సివ మెత్తి మత్తిలినకాంతాపాళి లాలించుబి
త్తర పున్నవ్వు మొగంబునుం గలుగుధూర్తస్వామిఁ గీర్తించెదన్.

తా. మరువికారము మించుకొన్నతనసొగసుంజూడ్కులకు మిక్కిలియు లో
నైన సకలువకంటులను కామించుచును, చిఱునవ్వు దొలఁకుమోముఁదామరతోడ బెడఁగు నూపు గొల్లవిటకాఁడగుకృష్ణునికి నమస్కరించుచున్నాము.

శ్లో॥ లీలాటోపకటాక్షనిర్భరపరిష్వఙ్గప్రసఙ్గాధిక
ప్రీతే గీతివిభఙ్గసఙ్గరలసద్వేణుప్రణాదామృతే।
రాధాలోచనలాలితస్య లలితస్మేరే మురారేర్ముదా
మాధుర్యైకరసే ముఖేన్దుకమలే మగ్నం మదీయం మనః॥ 23

టీ. రాధా .లాలితస్య-రాధా=రాధయొక్క, లోచన=కన్నులచేత, లాలితస్య=బుజ్జగింపఁబడినవాఁడైన-రాధ బుజ్జగింపుచూడ్కులతో చూచుచున్న, మురారేః=కృష్ణునియొక్క, లీలా ..ప్రీతే-లీలా=విలాసముయొక్క, ఆటోప=విజృంభణముగల, కటాక్ష=కడగంటిచూపులయొక్కయు, నిర్భర=నిబ్బరమైన, పరిష్వఙ్గ=కౌఁగిలియొక్కయు, ప్రసఙ్గ=ప్రసక్తిచేత-పొసఁగుపాటుచేతననుట, అధిక=మిక్కిలియు, ప్రీతే=సంతోషించినదియు-'రాధాలోచనలాలితస్య' అని మీఁద చెప్పుటనుబట్టి యిట కటాక్షములును పరిష్వంగమును రాధవిగా గ్రహించునది. కాన రాధ మిక్కిలి తలుకు దొలుకునట్లు నిగిడ్చిన కడగంటిచూడ్కులకును, మిక్కిలి గట్టిగా చేసినకౌఁగిలింతకును మఱిమఱి యుబ్బునొందిన దనుట; గీతి దామృతే-గీతి=గాన విశేషములయొక్క, విభఙ్గ=విఱుపులయొక్క-లేక విభాగములయొక్క, సఙ్గర=జగడము చేత-ఒకస్వరమును ఊఁదుచు దానిని విఱుపునొందించి మఱియొకస్వరమునుఊఁదఁగా నిట్లు విఱుపులఁబొంది పరస్పరభిన్నములైన పెక్కుస్వరములు ఒండొంటితో తాఁకుట చేత, లసత్=ప్రకాశించుచున్న, వేణు=పిల్లంగ్రోవియొక్క, ప్రణాద=ధ్వనిరూపమైన, అమృతే=అమృతము గలదియు వివిధములైనస్వరములు ఒండొంటితో కలయుటచే అత్యంతమనోజ్ఞమై కావుననే అమృతమువలె అతిభోగ్యమై యొప్పుచున్న వేణుధ్వని గలదియనుట; లలితస్మేరే-లలిత=సొగసైన, స్మేరే=చిఱునవ్వుగలదియు -రాధను జూచి చిఱునవ్వు నవ్వునదియనుట; మాధు రసే-మాధుర్య=సౌందర్యము కొఱకు, ఏక=ముఖ్యమైన, రస=రసముగలదియు- కేవలసౌందర్యమయమైనది యనుట; ముఖేన్దుకమలే=చంద్రునివలెను తామరవలెను ఉన్నముఖమునందు, మదీయం=నాది

యగు, మనః=మనస్సు, ముదా=సంతోషముతో, మగ్నం=మునింగెను. ఇట్టి అత్యంతమనోహరమైన కృష్ణముఖారవిందమునుగూర్చిన చింతనమందు నామనస్సు మిక్కిలి లీనమై పారవశ్యము నొందిన దనుట. రాధకుచకుంకుమాంకములవలనను బిగికౌంగిలివలనను గలిగిన మిక్కిలి యొబ్బును, వివిధస్వరవిశేషముల సంఘర్షముచే మతింత మనోజ్ఞమైన పిల్లంగ్రోవిరవళియును, చిఱునవ్వును, నిరతిశయసౌందర్యమును, చేరి ముఖముయొక్క మనోహరత్వమును మిక్కిలి అతిశయింపఁజేయుటచే అందు మనస్సు మగ్నమైన దన్నాఁడు.

మ. లలితాలోకతరంగసంగతము లీలామందహాసప్రభా
పులినంబుల్ మురళీరవామృతరసంబుల్ రాధికాలోచనో
త్పలసంభావితమాధురీగుణము నై భాసిల్లుశ్రీకృష్ణుని
ర్మలవక్త్రాంబురుహాకరంబున రమింపం గోరెదన్ నామదిన్. 23

తా. రాధ మిక్కిలియొయ్యారపుఁజూపులకును బిగికౌఁగిలికిని మిక్కిలి యొబ్బు చెందినదై, వివిధగానవిశేషములమేళనమువలన మఱింత అమృతమువలె అతిభోగ్యమైనవేణుధ్వని గలిగి, సొగసైనచిఱునవ్వుతోఁగూడి, సౌందర్యమయమై, కమలమును చంద్రుని బోలి, రాధ చూచునపుడు కనుపట్టుకృష్ణునిముఖమునందు నామనస్సు మగ్నమైనది.

శ్లో॥ శరణాగతవజ్రపఞ్జరే, శరణే శార్ఙ్గధరస్య వైభవే।
కృపయా ధృతగోపవిగ్రహే, కిమదన్యన్మృగయామహే వయమ్॥

టీ శరణాగతవజ్రపఞ్జరే-శరణ+ఆగత=శరణుసొచ్చినవారికి, వజ్ర=(అభేద్యశిలావిశేషమైన) వజ్రముతో చేయఁబడిన, పఞ్జరే=గూఁడు అయినదియు-పంజరము చిలుకలు మొదలగువానిని పిల్లులు మున్నగువానినుండి రక్షించురక్షకమైనది; వజ్రముతో నైనపంజరమో మిక్కిలి యభేద్య మగుటచే విశేషించి రక్షకమైనది; కనుక ఇట వజ్రపంజరమనఁగా అత్యంతరక్షకమనియర్థము, ఇట్టిదియు, కృపయా=దయచేత-పరస్వరూపము యోగులకు తప్ప తక్కినవారికి సులభముకానందున అందఱికి సులభముగా గోచరించి యుజ్జీవింపఁజేయవలయునను కారుణ్యముచేత ననుట, ధృత...విగ్రహే-ధృత=ధరింపఁబడిన, గోప = గొల్లవానియొక్క, విగ్రహే=దేహము గలదియును-గొల్లపిల్లవాఁడై అవతరించినదియనుట, అగు, శార్ఙ్గధరస్య=విష్ణువుయొక్క, వైభవే=వైభవము-కృష్ణావతారరూపమైన పెంపుసొంపు, శరణేసతి=రక్షక మగుచుండఁగా-విష్ణుదేవుని యవతారవిభవ మయినకృష్ణుఁడు రక్షకుఁ డగుచుండఁగా ననుట, అన్యత్=ఇతరమయిన, కిమత్=దేనిని, వయం=మేము, మృగయామహే=వెదకుదుము-దేనిని వెదక మనుట. ఇట శార్ఙ్గధరుని చెప్పక శార్ఙ్గధరునివైభవము నే

రణాగతవజ్రపంజర మని చెప్పినాఁడు. కనుక కేవలశార్ఙ్గధరునికంటె గోపవిగ్ర హముదాల్చిన అతనివైభవమే-అనఁగా కృష్ణావతారరూప మైన యతనివిభవమే, మిక్కిలి రక్షక మైనదని యర్థము. మఱియు నిట ప్రకరణము కృష్ణపరము గనుక కృష్ణుని 'కృష్ణుఁ' డని చెప్పక 'శార్ఙ్గధరుని గోపవిగ్రహము దాల్చిన వైభవ' మని చెప్పుటచే శార్ఙ్గధరుని యవతారములలోను మూర్తివిశేషములలోను గోపవిగ్రహము గల కృష్ణా వతారమే ఆదేవునివైభవమును మిక్కిలి ప్రకాశింపఁజేయునదనియు, కావుననే ఆ యవతారమును తనీయవైభవమనియే చెప్పినాఁడనియు తెలియునది. కావున విష్ణు నవతారములలో నెల్ల కృష్ణావతారమే అత్యంతవైభవప్రకాశకమనియు అత్యంత కరుణాత్మకమనియును అత్యంతరక్షక మనియును అతిశయము తెలియునది.

సీ. ఇవ్వాల నవ్వాలఁ వెదకక నేటికి నన్యుల మాటిమాటికి
నవ్వాల నుండి యైనఁ గరుణావరుణాలయగోపమూర్తి యై
నవ్వుచు డాయ వచ్చి యుదకనఁ శరణాగతవజ్రపంజరుం
డవ్వనజాతనేత్రుఁ డనయంబు నయంబు సెలంగఁ బ్రోవఁగన్. 24

తా. శరణుఁ జొచ్చినవారికి వజ్రపంజరమువలె అత్యంతరక్షకుఁ డై, కృపచే గొల్లవాఁడై పుట్టి, విష్ణుదేవునివైభవమే యిట్టిరూపము నొందిన దని చెప్పనొప్పు శ్రీ కృష్ణుఁడు రక్షకుఁ డై యుండఁగా మఱియితరులను రక్షకులనుగా మాకు వెదక నక్కఱలేదు.

శ్లో॥ జగత్త్రయైకాన్తమనోజ్ఞభూమి
చేత స్యజస్రం మమ సన్నిధత్తామ్।
రమాసమాస్వాదితసౌకుమార్యం
రాధాస్తనాభోగరసజ్ఞ మోజః ॥ 25

టీ. జగత్ భూమి-జగత్త్రయ=ముల్లోకములకును, ఏకాంత=మిక్కిలిగా-లేక ఒక్కరూపుగానే, మనోజ్ఞ = రమణీయమైన, భూమి=స్థాన మైనదియు-ముల్లోకములును ఒక్కతీరున నెలకొనియుండుచో టైనది యనుట-ముల్లోకములకు ఆ ధార మైనదనుట, లేక, మనోజ్ఞ =సౌందర్యమునకు, భూమి=స్థానమైనది, ముల్లోకము లందును గలచక్కఁదనముల కెల్ల ఉనికిపట్టయినది-నిరతిశయసుందర మైన దనుట, ఇట్టిదియు, రమా . మార్యం-రమా=లక్ష్మీదేవిచేత, సమాస్వాదిత=మిక్కిలి యను భవింపఁబడిన, సౌకుమార్యమ్=సుకుమారత్వము గలదియు- తనమేని సుకుమారత్వ మును రుక్మిణి మిక్కిలి యనుభవించిన దనుట, రాధా . రసజ్ఞమ్-రాధా=రాధ యొక్క, స్తన=కుచములయొక్క, ఆభోగ=పరిపూర్తియొక్క, రసజ్ఞమ్=రసము నెఱిఁగినదియు - రాధగబ్బిగుబ్బలయుబ్బుపెంపును చక్కఁగా అనుభవించినదియును

టు, అగు, ఓజః=తేజము-కృష్ణాఖ్యతేజస్సు, మమ=నాయొక్క, చేతసి=చిత్తమందు, అజస్రం=ఎల్లప్పుడును, సన్నిధత్తాం=సన్నిధానము సేయుఁగాత.

ఉ. నామది నామతింతు భువనత్రయమోహనరూపధేయు రా
ధామదిరేక్షణాపరిణతస్తనభారవిధేయు భోజక
న్యామహనీయవిభ్రమరసాస్పదవిగ్రహసౌకుమార్యలీ
లామధురాధరస్మితకలాపుఁ గళాగురువర్యు నెప్పుడున్. 25

తా. ముల్లోకములకును ముల్లోకములందలి సౌందర్యములకును ఉనికిపట్టయి, రుక్మిణీదేవి చక్కఁగా ననుభవించినసౌకుమార్యము గలిగి, రాధాదేవియుబ్బుచన్నుల పసయంతయు నెఱిఁగినశ్రీకృష్ణాఖ్యతేజము నాహృదయమందు ఎల్లప్పుడును సన్నిహితమై యుండుఁగాక.

శ్లో॥ వయ మేతే విశ్వసిమః, కరుణాకరమూర్తికింవదన్త్యఙ్గే
అపిచ విభో తవ లలితే, చపలతరా మతి రియం బాల్యే॥ 26

టీ. హేవిభో=వ్యాపకుఁడవైన ఓకృష్ణా, కరుణాం.. త్యఙ్గే,-కరుణా+ఆకర=కరుణకు గనియైన, మూర్తి=ఆకారముగలవాఁడు, అనెడి, కింవదన్తి=లోకప్రవాదరూపమైన, అఙ్గే=శరీరమునందు-కరుణాకరమూర్తి అని జను లాడికొను కీర్తిరూపమైన నీశరీరమునందు, ఏతే=ఈ, వయం=మేము, విశ్వసిమః=నమ్ముచున్నారము-కరుణాకరుఁ డనునీకీర్తికాయమునందు మాకు నమ్మికగలదు అనుట. అపిచ=మఱియును, తవ=నీయొక్క, లలితే=సొగసైన, బాల్యే-బాల్యమందు, ఇయం=ఈ, మతిః=బుద్ధి, చపలతరా=మఱింత చపలముగా నున్నది కరుణాకరమూర్తి అనెడినీ కీర్తిశరీరమునందు మాకు నమ్మిక యుండుటచే దానియందు మాబుద్ధికూడ చపలముగా నే యున్నదిగాని, లలితమైన నీబాల్యశరీరమునందు మఱింత చపలముగా నున్నది యని యర్థము. నీవు పెద్దగా పెరిఁగి అద్భుతకృత్యములు చేసి ఆశ్రితులను ఎందఱినో రక్షించి కరుణాకరమూర్తి అని కీర్తి నొందినను నొందుము. నాకుఁ బనిలేదు. నీ బాల్యశరీరమునందే నాకు మక్కువ యని యాశయము.

చ. అనిశము లోక మెల్లఁ గరుణాకరమూర్తి వటంచుఁ దెల్పఁగా
జననపరంపరల్ గడచి సౌఖ్యము నొందుదు నంచుఁ గృష్ణ నా
మనమున నమ్మినాఁడ ననుమాత్రము కాదు భవత్కిశోరతా
జనితకథాసుధారసము సారెకుఁ గ్రోలఁగఁ దత్తఱించెదన్. 26

తా. కృష్ణా! కరుణాకరమూర్తివనెడి నీకీర్తిశరీరమునందు మాకు నమ్మికగలదు గాన దానియందును మాబుద్ధి! చపలముగానున్నది. అయినను మిక్కిలి చెలువైన నీ బాల్యశరీరమునందే మాబుద్ధి మఱింత చపలముగా నున్నది.

శ్లో॥ వత్సపాలచరః కోఽపి వత్స శ్శ్రీవత్సలాఞ్ఛనః।
ఉత్సవాయ కదా భావీ త్యుత్సుకే మమలోచనే॥ 27

టీ. వత్స...చరః—వత్స=దూడలను, పాల=కాచునట్టి గొల్లపిల్లవాండ్రలో పల,చరః=తిరుగుచున్నవాఁడును,-తాను పసివాఁడుగనుక దూడలను గాచుపసిగొల్ల పిల్లవాండ్రతోఁగూడి తిరుగుచున్నాఁడనుట,'వత్సవాటచరః' అను పాఠమున, వత్స వాట=దూడలను కట్టియున్నప్రదేశమునందు, చరః=తిరుగుచున్నవాఁ డనుట - పసి వాఁడుగనుక ఆవులనడుమ తిరుగక దూడనలనడుమ తిరుగుచున్నవాఁడనుట,శ్రీవత్స లాఞ్ఛనః-శ్రీవత్స=శ్రీవత్సమనెడి,లాఞ్ఛనః=గుఱుతు-అనఁగా పుట్టుమచ్చ గలవాఁ డును, కోఽపి=ఇట్టిట్టివాఁడని చెప్పరానివాఁడును, అగు, వత్సః=బాలుఁడు-చిన్నికృ ష్ణుఁడు, ఉత్సవాయ=వేడుకకొఱకు, వేడ్క యగునట్లుగా ననుట, కదా=ఎప్పుడు, భావి=అగునో, ఇతి=అని, మమ=నాయొక్క, లోచనే=నేత్రములురెండును, ఉత్సు కే=తమకపడుచున్నవి. శ్రీకృష్ణునిబాల్యమందే నాకు ప్రీత్యతిశయము గనుక దానిని చూచుటకు నాకన్నులు ఉవ్విళ్లూరుచున్న వని భావము.

శా. శ్రీవత్సాంకితవక్షుఁ డుల్లసితనీరేజాక్షుఁ డంభోధిక
న్యావక్షోరుహకుంభికుంభయుగళాకర్ధ్యక్షుండు బ్రహ్మాదిసా
ఖ్యావిర్భావవిధానదక్షుఁ డగువాఁ డానందపుత్రీకృతిన్
గోవత్సంబుల మేఁపఁ గన్గొనుచుఁ జక్షుఃప్రీతి పాటించెదన్. 27

తా. గొల్లపిల్లవాండ్రతోఁ గూడి దూడలను మేపుచు, శ్రీవత్సమను పుట్టుమ చ్చ యొప్ప, మెప్పుగులుకుబాలకృష్ణుని ఎప్పుడు గాంతుమో యని నారెండుకన్నులు తహతహపడుచున్నవి.

శ్లో॥ మధురిమభరితే మనోభిరామే, మృదులతరస్మితముద్రితాననేన్దౌ।
త్రిభువననయనైకలోభనీయే, మహసివయం వ్రజభాజిలాలసాఃస్మః॥

టీ. మధురిమభరితే-మధురిమ=సౌందర్యముచేత, భరితే=నిండినది-పరిపూర్ణ సౌందర్యముగలదియనుట,మనః+అభిరామే=మనుష్యునకు ఇంపయినదియు, మృదుల నేన్దౌ-మృదులతర=మిక్కిలిమెత్తనైన,స్మిత=చిఱునగవుచేత, ముద్రిత=గుఱుతిడఁ బడిన-'ముద్రిత'అనుటచే ముద్రవలె వీడనిఅడియాలమై ఎన్నఁడును చిఱునగవు నెలకొని యున్న అనుట,ఆనన+ఇన్దౌ-ముఖచంద్రుఁడుగలదియు-చంద్రునివంటిముఖముగలదియ నుట,త్రిభువ. నీయే-త్రిభువన=ముల్లోకములవారియొక్క, నయన=కన్నులకు, ఏక= ముఖ్యముగా-అద్వితీయమైన, లోభనీయే=పేరాసపడఁదగినదియు- ముల్లోకములందు ఒక్కొక్కరికిని మిక్కిలిపేరాసతో చూడఁదగినది అదితప్ప మఱిరెండవదిలేదనుట,

ఇట్టిదియు, వ్రజభాజి-వ్రజ=వ్రేపల్లెను, భాజి=పొందినదియు, అసు, మహసి=శ్రీకృష్ణాఖ్యతేజమునందు, వయం=మేము, లాలసాః=ఆసక్తులము, స్మః=అగుచున్నారము.

మ. రమణీయస్మితమాధురీకలితముద్రాముద్రితం బై సుధా
సమసల్లాపకలాప మై త్రిజగతీసమ్మోహనాకార మై
కమలానేత్రమనోభిరామరుచి యై కన్పట్టువక్త్రేందుబిం
బమునన్ మీఱి వెలుంగుగొప్పగృహసౌభాగ్యంబు నేఁగోరెదన్.

తా. మిక్కిలియు సౌందర్యముగలిగి, మనస్సునకింపై, లేఁతనవ్వు మొలకలు గుదురుకొన్న మోముచందురునితో నొప్పి, ముల్లోకములవారికిని మిక్కిలియాసతో చూడందగినంత మోహనమై, సౌలభ్యవశమున గొల్లపల్లెయందు నెలకొనియున్న తేజస్స్వరూపుఁ డగు శ్రీకృష్ణునియందు మాకు మిక్కిలి యాసక్తి గలిగినది.

శ్లో॥ ముఖారవిన్దే మకరన్దబిన్దు, నిష్యన్దలీలామురళీనినాదే।
వ్రజాఙ్గనాపాఙ్గతరఙ్గభృఙ్గ, సఙ్గ్రామభూమౌ తవ లాలసాః స్మః॥

టీ. మకరన్ద...నినాదే-మకరన్ద=పూఁదేనెయొక్క, బిన్దు=బొట్లయొక్క, నిష్యన్ద=స్రవించుటగల పూఁదేనెబొట్లు కాఱునట్లు తీపారుచున్నయనుట, లీలా=విలాసార్థమైన, మురళీ=పిల్లఁగ్రోవియొక్క, నినాదే=ధ్వనిగలదియు-విలాసార్థము గాధరించిన పిల్లఁగ్రోవినుండి పూఁదేనెబొట్లు దొరఁగినట్లు నిగుడుచున్నధ్వనిగలదియనుట, ఇట్టిదియు, వ్రజా...భూమౌ-వ్రజ=వ్రేపల్లెయందలి, అఙ్గనా=స్త్రీలయొక్క - గోపికల యొక్క, అపాఙ్గ=కడగన్నులయొక్క-కడగంటిచూడ్కులయొక్క అనుట, తరఙ్గ=అలలు అనెడు-అలలవలె పైపయి నిగుడుచున్న కడగంటిచూడ్కులు అనెడి, భృఙ్గ=తుమ్మెదలయొక్క, సఙ్గ్రామ=యుద్ధపు, భూమౌ=భూమియైనదియు-గొల్లచెలువలు ఒకరినొకరు మించి చూడ్కులు కృష్ణుని మొగమునందు దొందడిగా నిగుడ్పఁగా ఆ చూడ్కులు ఒండొంటితో బెరసి జగడమాడునట్లుండెననుట-గోపికలచూడ్కులచే క్రిక్కిఱిసియున్నదనుట-దీనిచే గోపికల కామాతిశయమును, తన్మూలమున కృష్ణముఖము యొక్క సౌందర్యాతిరేకమును వ్యంజితములు; ఇట్టిదైన, తవ=నీయొక్క, ముఖారవిన్దే=మోముఁదామరయందు, లాలసాః=ఆసక్తులము, స్మః=అగుచున్నాము

మ. మురళీగానమరందబిందుకృతసమ్మోదభ్రమద్వల్లవీ
సరసాపాంగతరంగభృంగపటలీసంగ్రామరంగస్థలీ
సరణిం జెల్వగునీముఖాంబుజమునం దంచన్మనఃపంకజా
కరమధ్యంబునఁ బాదుకొల్పుటకు నాకాంక్షింతు నెల్లప్పుడున్. 29

తా. పూఁదేనెబొట్లు కాఱునట్లు తీపార నిగుడుచున్న పిల్లనగ్రోవిరవళి గలిగి, గోపస్త్రీలు ప్రేమాతిశయమున అవ్వారిగా నిగుడ్చుచున్న తుమ్మెదలవంటి నల్లని చూడ్కులు గ్రిక్కిఱిసి ప్రాలఁగా, పెంపారుచున్న నీమోముఁదామరయందు మేము ఆసక్తుల మగుచున్నాము.

అవ:— గోపికలతోడి నృత్యమును చెప్పుచున్నాఁడు.

శ్లో॥ *ఆతామ్రాయతలోచనాంశులహరీలీలాసుధాప్యాయితైః
గీతామ్రేడితదివ్యకేళిభరితైః స్ఫీతం వ్రజస్త్రీజనైః।
స్వేదామ్భఃకణభూషితేన కిమపి స్మేరేణ వక్త్రేన్దునా
పాదామ్భోజమృదుప్రచారసుభగం పశ్యామి దృశ్యం మహః॥ 30

టీ. ఆతామ్ర .యితైః-ఆతామ్ర=కొంచెము ఎఱ్ఱనివియు, ఆయత=నిడుదలైనవియు, అగు, లోచన=నేత్రములయొక్క, అంశు=కిరణములయొక్క, లహరీ=ప్రవాహముయొక్క, లీలా=విలాసమనెడి, సుధా=అమృతముచేత, ఆప్యాయితైః=క్రొవ్వినవియు- అమృతము మిక్కుటముగాఁ గలవియనుట-లోచనకాంతులవిలాసప్రసారములు సుధవలె అత్యంతభోగ్యములును అతిబహుళములును గానుండునని భావము, గీతా ..భరితైః-గీత=గానముచేత, ఆమ్రేడిత=రెండింతలుగాఁ జేయఁబడినవియు, దివ్య=రమణీయములైనవియు, అగు, కేళి=క్రీడలచేత-నర్తనవిశేషములచేత, భరితైః= నిండినవియును-గానవశమున నర్తనాదిక్రీడావిశేషములు మఱియు నధికమయ్యెననుట, ఇట్టివి అగు, వ్రజస్త్రీజనైః=గోపికాజనములచేత, స్ఫీతం=అతిశయించినదియు, పాదా సుభగమ్-పాదాంభోజ-అడుగుఁదమ్ములయొక్క, మృదు=మెత్తని, ప్రచార=నడకచేత, సుభగం=మనోజ్ఞమైనదియు, స్వేదా షితేన-స్వేద+అమ్భః=చెమటనీటియొక్క, కణ=బొట్లచేత, భూషితేన=అలంకరింపఁబడినదియు, స్మేరేణ = చిఱునవ్వు గలదియు, అగు, వక్త్ర+ఇన్దునా=ముఖచంద్రునితోడఁగూడినదియు, దృశ్యం=సౌలభ్యవశమునకనఁదగినదియు, కిమపి=ఇట్టిదట్టిదనరానిదియు, అగు, మహః=కృష్ణాఖ్యతేజమును, పశ్యామి=చూచుచున్నాను.

మ. మురిపెంపుంజిఱునవ్వుఁ గ్రొంజెమటసొంపుల్ నింపు నెమ్మోముపై సరసాలోకసుధాతరంగములు మింపుల్ వేణుగానధ్వనుల్ దొరయం జైరంజిలఁ జొక్కి గోపికలు గొంపుల్ నృత్యలీలాయత స్ఫురణల్ మెల్లన సంచరించుమారి నంభోజాక్షు నీక్షించెదన్. 30

---

* ఈశ్లోకమునర్థము "గోపీనాం పాణిపద్మాని గృహీత్వా సహనృత్యతః। ధ్యాయేల్లక్షం జపం చైవ కన్యకామద్వహేచ్ఛుభామ్" అని శ్రీగోపాలకృష్ణమంత్రరాజ ధ్యానముగా గోపాలకల్పకమున నున్నది.

తా. ఎఱ్ఱనైన విఱవికన్నుల మెఱుఁగులు అమృతమువలె అత్యంతభోగ్యముగా విలాసముతో వెల్లిగొలుపుచు, గీతవశమున రమణీయములైన నర్తనాదిక్రీడలు ఇనుడింపఁగా నొప్పుచున్న గోపికాసమూహములతోడ మెల్లగా నడుగుఁదమ్ములు హొయలుగులుక నిడుచు, నృత్యవశమున చెమటబొట్లు నీటుసూప చిఱునవ్వులోలఁ గాడుచందురునివంటి నెమ్మొగముతో, కన్నులఁ జూడ నశక్యమై, యిట్టిదట్టిదని చెప్పనలవికానిదై యొప్పుకృష్ణాఖ్యతేజమును చూచుచున్నాను.

శ్లో॥ *పాణౌ వేణుః ప్రకృతిసుకుమారాకృతౌ బాల్యలక్ష్మీః
పార్శ్వే బాలాః ప్రణయసరసాలోకితాపాఙ్గలీలాః ।
మౌళౌ బర్హం మధురవదనామ్భోరుహే మౌగ్ధ్యముద్రే
త్యార్ద్రాకారం కిమపి కితవం జ్యోతి రన్వేషయామః॥ 31

టీ. పాణౌ=హస్తమునందు, వేణుః=పిల్లఁగ్రోవియు, ప్రకృ...కృతౌ-ప్రకృతి=స్వభావముచేత, సుకుమార=కోమలమైన, ఆకృతౌ=ఆకారమునందు, బాల్యలక్ష్మీః=బాల్యముయొక్క-సంపదయు-పసితనపుపెంపుసొంపనుట-మిక్కిలి పెంపుసొంపారుచున్న పసితనమని భావము, పార్శ్వే=ప్రక్కను, ప్రణయ లీలాః-ప్రణయ=ప్రేమచేత, సరస=రసయుక్తములైన, ఆలోకిత=చూపులుగల, అపాఙ్గ=కడగన్నులయొక్క, లీలాః=విలాసములు గలవారగు-ప్రేమచేత మనోహరములైన చూడ్కులు నిగుడ్చుటవలన కడగన్నులవిలాసములు ప్రకటించుచున్నవారనుట-కడగన్నులు కులుకుదొలఁక ప్రేమరసమొలుకు సొగసుంజూడ్కులు నిగుడ్చుచున్నవారని యర్థము, ఇట్టివారైన, బాలాః=బాలురును, మౌళౌ=సిగయందు, బర్హమ్=నెమిలిపురియు, మధుర...మ్భోరుహే-మధుర=మనోజ్ఞమైన, వదన+అమ్భోరుహే = మోముఁదామరయందు, మౌగ్ధ్యముద్రా-మౌగ్ధ్య=సౌందర్యముయొక్క - లేక - బేలతనముయొక్క, ముద్రా=అచ్చును, అచ్చుపడినట్లున్నసౌందర్యమనుట, ఇతి==ఇట్లు, ఆర్ద్రాకారం-ఆర్ద్ర=మనోజ్ఞమైన, ఆకారం=ఆకారముగలదియు, కితవం=ధూర్తమైనదియు, లేక కృత్రిమమైనదియు-కృత్రిమమైనబాల్యాదులు గలదియనుట, కిమపి=అనిర్వాచ్యమైనదియు, అగు, జ్యోతిః=శ్రీకృష్ణాఖ్యతేజమును, అన్వేషయామః=వెదకుచున్నాము. చేత పిల్లఁగ్రోవి, దేహమున బాల్యంపుసొంపు, చుట్టునుబాలురు, తలను నెమిలిపురి, మొగమున చక్కఁదనపుటచ్చు అనునివి గలిగియుండుటచే ఆకారము ఆర్ద్రమైన దన్నాఁడు.

---

*ఈశ్లోకమునర్థము 'హర్తనం నవనీతాదిచౌర్యేణ వ్రజయోషితామ్। గోపబాలై ర్వృతం కృష్ణం ధ్యాయే న్మన్త్రి మిమం జపేత్' అని శ్రీగోపాలకృష్ణైకాదశాక్షరీమంత్రధ్యానముగా సనత్కుమారసంహితయందు చెప్పంబడియున్నది.

తా. ఓవనదేవతలారా! మీ రేవ్యర్థకార్యము నేలచేయుచున్నారు? నేనొక్క మంచి ప్రయోజనమును జెప్పెద బాల్యప్రాయము గలిగి, అధరమున వేణువుమోపి, పెదవులు విలాసముగా త్రిప్పుచు, దానిచే మతింతయొప్పులఁ గులుకుచున్న తామర వంటిమొగము గలిగి, యప్పటివలె ఘనముగా నిగిడియున్న యొక కాంతిపుంజమును -కృష్ణుని-మీకు వెదకఁదగును. ఇదియే ప్రయోజనకరము.

శ్లో॥ అనన్యసాధారణకాన్తికాన్త
మాక్రాన్తగోపీనయనారవిన్దమ్ ।
పుంసః పురాణస్య నవం విలాసం
పుణ్యేన పూర్ణేన విలోకయిష్యే ॥ 33

టీ. అనన్య కాన్తమ్- అనన్యసాధారణ=ఇతరులకు సాధారణముకాని-ఇతరులకులేనట్టియనుట, కాన్తి=కాంతిచేత, కాన్తం=మనోజ్ఞమైనదియు, ఆక్రాన్త విన్దమ్-ఆక్రాన్త=ఆక్రమింపఁబడిన, గోపీ=గోపికలయొక్క, నయన+అరవిన్దమ్= కన్నుఁదామరలుగలదియు-గోపస్త్రీలకన్నులను నిజమనోజ్ఞత్వముచే ఆకర్షించుకొన్నదియనుట, పురాణస్య=పురాతనుఁడైన, పుంసః-పురుషునియొక్క -పురాణపురుషుఁడైన నారాయణునియొక్క, నవం=నూతనమైనదియు, అగు, విలాసం=విలాసము-నారాయణునియొక్క శ్రీకృష్ణరూపమైన నూతనవిలాసముననుట, పూర్ణేన=నిండినట్టి, పుణ్యేన=పుణ్యముచేత, విలోకయిష్యే=చూడఁగలను. 'పురాణపురుషుఁడైన నారాయణుఁడు, క్రొత్తగా నొక విలాసమును పచరించినాఁడు ఆవిలాసము గోపికల కన్నులను ఆకర్షించినది' అని గోపికానయనాకర్షణమును చెప్పుటచే అది కృష్ణరూపమైన విలాసమని ఊహ్యము కృష్ణుఁడనక నారాయణుని 'నవవిలాస' మనుటచే, నారాయణుని అపూర్వవిలాసమంతయు, కృష్ణరూపముగా పరిణమించెననియు కనుక తక్కిన యవతారములకంటె కృష్ణావతారమే నారాయణుని అపూర్వవిలాసముల ను మిక్కిలి పచరించునట్టిదనియు నర్థము గ్రాహ్యము. అట్టి పురాణపురుషుండును సౌలభ్యప్రకర్షమున గోపికలకును గోచరమగునట్టి రూపమును, గోచరమగుటయే కాక వారిని ఆకర్షింపఁజాలినట్టిరూపవిలాసమును, గలిగి కృష్ణుఁడై అవతరించినాఁడనుట. 'అనన్యసాధారణకాన్తికాన్త' మగుటచేతనే యది గోపీనయనారవిందములను ఆక్రమించిన దని భావము

చ. ఇతరుల కంద గానిజగదేకమనోహరకాంతియుక్ సమా
గతనవయౌవనాకరవికాసము లన్నియు గోపబాలికా
యతనయనారవిందముల కర్గము సేయుపురాణపూరుషుక్
మతిఁ దలపోసి చూచెద నకమగ్రినసాతనపుణ్యసంగతిన్. 33

తా. ఇతరుల కందరాని కాంతిచే మనోహరమై, కావుననే గోపికలకన్నుఁ దామరలను ఆకర్షించునదై, యొప్పు పురాణపురుషుని కృష్ణరూపమైన క్రొత్తవిలాసమును మిక్కిలి పుణ్యముచేసి చూతును.

శ్లో॥ సాష్టాఙ్గపాత మభివన్ద్య సమస్తభావైః
సర్వాన్ సురేన్ద్రనికరా నిద మేవ యాచే ।
మన్దస్మితార్ద్రమధురాననచన్ద్రబిమ్బం
నన్దస్య పుణ్యనిచయం మమ భక్తి రస్తు॥ 34

టీ. సాష్టాఙ్గపాతమ్-సాష్టాఙ్గ=అష్టావయవములతోఁ గూడిన, పాతమ్=పాతము-క్రిందఁబడుట-గలుగునట్లుగా-సాష్టాంగముగా క్రిందఁబడి యనుట, సర్వాన్=సమస్తమైన, సురేన్ద్రనికరాన్-సురేన్ద్ర=దేవతాశ్రేష్ఠులయొక్క, నికరాన్=సమూహములను, అభివన్ద్య=నమస్కరించి, సమస్తభావైః=సమస్త ప్రకారములచేత, ఇదమేవ-ఇదమ్-ఏవ-ఈ చెప్పఁబోవునదియే, యాచే=యాచించుచున్నాను. యాచించుచున్నదానిని చెప్పుచున్నాఁడు, మన్ద బిమ్బం-మన్దస్మిత=చిఱునవ్వుచేత, ఆర్ద్ర=తడిసినదియు, మధుర=సుందరమైనదియు, అగు, ఆననచన్ద్రబిమ్బం=చంద్రబింబమువంటి ముఖము గలిగిన, నన్దస్య నందునియొక్క, పుణ్యనిచయమ్=పుణ్యసమూహం అయినట్టి ... శ్రీకృష్ణునియం దనుట, మమ=నాకు, భక్తిః=భక్తి, ... సేవ యాచించెద ననుట-నందునిపుణ్యసమూహమే కృష్ణుఁడై ... నందునిపుణ్యచయముగానే చెప్పినాఁడు ... మందస్మితముచే ఆర్ద్రమై, కావుననే మధురమై, చంద్రబింబమువలెనుండు ... గలది గావుననే దానియందు భక్తి గలుగవలయు నని ... కోరుచున్నాఁడు.

మ. అమరుల సర్వసుపర్వముఖ్యులఁ దిరిగి సాష్టాంగదండప్రణామము ... సర్వభావముల నాకిత్తుర్ వేఁడెదన్ మందహాసముఖ ... భవనివాసం బై నవనందార్జిత
శ్యామపుణ్యనిచయంబుగ భక్తి ... వంకరన్ మాకు నెల్లప్పుడున్.

తా. ... నేల ... పడి నమస్కరించి సమస్తదేవతాశ్రేష్ఠుల ... నొక సేవను ... యాచించుచున్నాను. అది యేదనఁగా ... నవ్వుచే ... సుందరమై, చంద్రబింబమువలె వెలుంగుచున్న మొగము గలిగి, నందుని పుణ్యసమూహముగా నిట్లు రూపొందినదా యనఁదగి, యున్న శ్రీకృష్ణునియందు నాకు భక్తి కలుగుఁగాక.

శ్లో॥ ఏషు ప్రవాహేషు స ఏవ మన్యే, క్షణోఽపి గణ్యః పురుషాయుషేషు।
ఆస్వాద్యతే యత్ర కయాపి భక్త్యా, నీలస్య బాలస్య నిజం చరిత్రమ్॥

టీ. ఏషు=ఈ-అనుభవింపఁబడుచున్న, ప్రవాహేషు=ప్రవాహరూపముగా ఎడతెగక సాఁగుచున్న, పురుషాయుషేషు=మనుష్యజీవితకాలములయందు, యత్ర= ఎప్పుడు-ఏక్షణమందనుట, కయాపి=ఇంతింతనరాని, భక్త్యా=భక్తిచేత, నీలస్య=నీల వర్ణుఁడయిన, బాలస్య=బాలకృష్ణునియొక్క, నిజ=స్వకీయమైన, చరిత్రం=చరిత్రము- పూతనాసంహారాదివృత్తాంతము, ఆస్వాద్యతే=అనుభవింపఁబడుచున్నదో-సుఖముగా చింతనము చేయఁబడుచున్నదోయనుట, స ఏవ క్షణః=ఆక్షణమే, గణ్యః=లెక్కింపఁ దగినది యని-ఆక్షణమే సార్థకమైనదని, మన్యే=తలంచుచున్నాను. కృష్ణునిచరిత్ర మును చింతించి ఆనందించుక్షణముతప్ప మనుష్యజీవితకాలమందలి తక్కిన క్షణము లన్నియు నిరర్థకములే యగు నని భావము.

ఉ. ఏమిటి కంబుజాక్షు మదికెంచనియాయువు లెక్కపెట్టఁగాఁ
బామరవృత్తినైన మఱి భక్తివిధంబుననైన బాలలీ
లామహనీయుఁ డౌహరిఁదలంచునిమేషములుక్షముహూర్తముల్
జాములు లెక్క కెక్కునటు సల్పనికాలము లెల్ల వ్యర్థముల్.౩౫

తా. ప్రవాహములవలె ఎడతెగక సాఁగుచున్న యీమనుష్యజీవితకాలము లందు నీలవర్ణుఁడైన బాలకృష్ణునిచరిత్రము మిక్కిలిభక్తితో చింతించి యానందించు క్షణ మొకటియే సార్థకము గాని తక్కినకాలమంతయు వ్యర్థమే యగును.

శ్లో॥ నిసర్గసరసాధరం నిజదయార్ద్రదివ్యేక్షణం
మనోజ్ఞముఖపఙ్కజం మధురసార్ద్రమన్దస్మితమ్।
రసజ్ఞహృదయాస్పదం రమితవల్లవీలోచనం
పునఃపున రుపాస్మహే భువనలోభనీయం మహః॥ 36

టీ. నిసర్గ . ధరమ్-నిసర్గ=స్వభావముచేత, సరస=రసవంతమైన, అధరమ్= పెదవిగలదియు, నిజ . క్షణమ్-నిజ=తనదైన, దయ=దయచేత, ఆర్ద్ర=తడిసినవియు- కూడినవియు, కావుననే, దివ్య=మహనీయములైనవియు, అగు, ఈక్షణమ్= నేత్ర ములుగలదియు, మనోజ్ఞముఖపఙ్కజమ్-మనోజ్ఞ=సొగసైన, ముఖపఙ్కజమ్=తా మరవంటిమొగము గలిగినదియు, మధు స్మితమ్-మధురస= తేనియచేత, ఆర్ద్ర= తడిసిన-తేనియవలెభోగ్యమైన యనుట, మన్దస్మితమ్=చిఱునగవు గలదియు, 'మధు రసార్ద్ర మన్దస్మితమ్' అనుపాఠమున, మధుర = తీయనై, లేక తీయఁదనముచేత,

సాన్ద్ర=దట్టమయిన-మిక్కిలి తీయఁదనము గల యనుట, మన్దస్మితమ్= చిఱునగవు గలది యనుట, రసజ్ఞ స్పదమ్-రసజ్ఞ=రసికులయొక్క, హృదయ=హృదయములే -ఆస్పదమ్=స్థానముగాఁ గలదియు-బ్రహ్మరసానుభవము గలవారిహృదయములందు ప్రకాశించునది యనుట, లేక శృంగారాదిరసజ్ఞులైనవారి హృదయములందు వసించునది యనుట, తనపరత్వసౌలభ్యముల ప్రభావములు యోగులును రసికులునే హృదయముల చింతించి యనుసంధింపఁగలరుగావున వారిహృదయములందుఁ బ్రకాశించుచున్నది యని భావము, రమిత . లోచనమ్-రమిత = రమించునట్లు చేయఁబడిన-రంజింపఁబడిన, వల్లవీ=గోపికలయొక్క, లోచనమ్=నేత్రములు గలదియు-గోపికల నేత్రములను రంజించునట్టి సౌందర్యవిలాసములు గలది యనుట, భువనలోభనీయమ్-భువన=లోకములచేత, లోభనీయమ్=ఆసింపఁ దగినదియు, అగు, మహః=శ్రీకృష్ణాఖ్యతేజమును, పునః పునః=సారెసారెకును, ఉపాస్మహే=ఉపాసించుచున్నాము. నిసర్గసరసాధరత్వాదులు గలిగియుండుటచేతనే రసజ్ఞహృదయములకు విషయముగాను వల్లవీలోచనములకు రంజకముగాను భువనములకు లోభనీయముగాను ఉన్నదని యాశయము.

ఉ. కమ్మని తేనెవానజడి గ్రమ్మెడుమోవి సుధారసంబులం
జిమ్మెడుతేటనవ్వు దయ చిప్పిలుచూపులు మోముఁదమ్మిచె
ల్వమ్మును గోపికల్ గని హుళాహుళిఁ జెంద రసజ్ఞు లెల్లలో
కమ్ములుఁ గాంచి సొక్క నవకంబగు తేజము గొల్చెదన్ మదిన్. 36

తా. స్వభావముచే సొగసైనయధరమును, దయారసముచే చిప్పిలుచు మహానియములైన నేత్రములును, తామరవలె మనోహరమైనముఖమును, తేనియవలె భోగ్యమైన చిఱునవ్వును గలదై రసజ్ఞ జనులు మనస్సునఁ జింతించి యానందింపఁగా, గోపికలకు కనుఁబండువుగా, జగములోనివారికెల్ల మిక్కిలి ఆసింపఁదగినదై, యొప్పుచున్న శ్రీకృష్ణాఖ్యతేజమును మాటికిఁ గొలిచెదము.

శ్లో॥ సకోఽపి బాల స్సరసీరుహాక్షః, సా చ వ్రజస్త్రీజనపాదధూళిః।
ముహు స్తదేతద్యుగళం మదీయే, మోముహ్యమానేఽపిమనస్యుదేతు॥

టీ. సః=ప్రసిద్ధుఁడును, కోఽపి=అనిర్వాచ్యుఁడును, సరసీరుహ + అక్షః=తామరవంటి కన్నులు గలవాఁడును, అగు, బాలః=బాలుఁడును- బాలకృష్ణుఁడును అనుట, సా=ప్రసిద్ధమైన, వ్రజ . ధూళిశ్చ - వ్రజస్త్రీజన= గోపికాసమూహము యొక్క, పాదధూళిశ్చ=అడుగులదుమ్మును, తత్ + ఏతత్ + యుగళమ్- (అనెడి) ఆ యీరెండును, మదీయే=నాదైన, మనసి=మనస్సునందు, మోముహ్యమానేపి=మాటికి మోహము పొందుచున్న దయినప్పటికిని, ముహుః=మాటికి, ఉదేతు=పుట్టునుగాక, మనసున ఉదయించుఁగాక యనఁగా మనస్సునందు చింతింపఁబడుచుండును గాక యని యర్థము. బాలుఁడైన చిన్నికృష్ణుఁడును, వానిని ఎడతెగక కొలు

చుటచే పవిత్రలయిన గొల్లచెలువల పాదధూళియు, అనెడియీరెండును నామనస్సునందే యుండునుగాక యనుట.

చ. అలఘువిమోహభారమున। నల్కుచుఁ గుయ్యిడునన్నుఁ బ్రోవఁగా
లలితవిశాలలోచనము। లం బరికించుచు వాయువేగుఁ డై
దులదుల వచ్చుబాలుఁడును। దోడనె కౌ నసియాడ నాతనిం
గలిసికొనంగ వచ్చువ్రజ। కాంతలపాదరజంబుఁ గాంచెదన్. 37

తా. నామనస్సు మాటిమాటికి తెలివి తప్పుచుండునదైనను, తామరరేకుల వంటి కన్నులు గల యాచిన్నిబాలకృష్ణుఁడును, వానిని గొలిచిన పరమపావన లయిన యాగొల్లస్త్రీలపాదధూళియు అనెడి యీరెండును ఆ మనస్సునందు మాటికి చింతింపఁబడుచుండును గాక.

శ్లో॥ మయిప్రయాణాభిముఖేచ వల్లవీ, స్తనద్వయీదుర్లలిత స్సబాలకః।
శనైశ్శనై శ్శ్రావితవేణునిస్వనో, విలాసవేషేణపురః ప్రతీయతామ్॥

టీ. మయి=నేను, ప్రయాణాభిముఖే-ప్రయాణ= (లోకాంతర) ప్రయాణమునకు, అభిముఖేచ = ఎదురుకొన్నవాఁడ నగుచుండఁగా, వల్లవీ ..లలితః-వల్లవీ= గోపస్త్రీలయొక్క, స్తనద్వయీ = చన్నుదోయిచేత, దుర్లలితః = అతిమాత్రము లాలింపఁబడినవాఁ డైన, సః=ఆ-ప్రసిద్ధుఁడైన, బాలకః=చిన్నికృష్ణుఁడు, శనైః శనైః=మెల్లమెల్లగా, శ్రావిత .స్వనః - శ్రావిత=వినిపింపఁబడిన, వేణు=పిల్లఁగ్రోవియొక్క, నిస్వనస్సః=ధ్వని గలవాఁడగుచు, విలాసవేషేణ=విలాసార్థమైన వేషముతోడ, పురః=ఎదుట, మమ=నాకు, ప్రతీయతామ్=తోఁచుఁగావుత-కృష్ణుఁడు వల్లవీస్తవద్వయీదుర్లలితుఁడు - అనఁగా వారికుచయుగములచే మీఁదుమిక్కిలి లాలింపఁబడి అందు మరగినవాఁడు-అనఁగా గోపస్త్రీలకుచములతోడిబిగికౌఁగిలింతలరాయిడిని మరగి నలఁగినవాఁ డనుట. అట్లు గొల్లపడఁతులతోఁగూడి క్రీడించుచు వారికంటి కింపైన విలాసవేషమును గయిసేసి వెలయుచుండు బాలకృష్ణునందే నాకు ప్రీతిగనుక వాఁడట్టిబాల్యములోను అట్టిగోపస్త్రీకుచములరాయిడిని నలఁగినమేనితోను మరణసమయమున నాకుఁ గనుపట్టుఁగాక అని కవిహృదయము.

ఉ. గొల్లమిటారిపూపచను। గుత్తులు హత్తినవింతలాగుతోఁ
జల్లనిచూపుతో వదలి। సారెకు జాఱెడుపీలిదండతో
నల్లపరాకు దెల్పుటకు। నై విలసిల్లినపిల్లఁగ్రోవితో
నల్లనిబాలుఁ డొక్కరుఁడు। నాపయనంబున నిల్చు ముంగలన్.

తా. నేను లోకాంతరమునకుఁబోవ సమకట్టినపుడు గోపస్త్రీలచన్నులరా యిడిని మరగి విలాసంబగు వేషంబు పూనినయాబాలకృష్ణుఁడు,తనరాక తెలిపి నాకు తెంపు గలిగించుటకై ముందు మెల్ల మెల్లగా తనపిల్లఁగ్రోవిరవళి నాకు వినిపించు ను న్నాముందట పొడసూపుఁగాత.

శ్లో॥ అతిభూమి మభూమి మేవ వా, వచసాం వాసితవల్లవీస్తనమ్।
మనసా మపరం రసాయనం, మధురాద్వైత ముపాస్మహే మహః॥

టీ. వచసాం=వాక్కులకు, అతిభూమిం=మిక్కిలియు విషయమైనదియు, వా=లేక, అభూమిమ్=విషయము కానిదియు. పరస్వరూపమున విషయము కాని దియు, సౌలభ్యప్రయుక్తమైన అవతారరూపమున విషయమైనదియు ననుట, లేక నిర్గుణస్వరూపమున అవిషయమును సగుణస్వరూపమున విషయమును అయినదనుట, వాసిత . స్తనం-వాసిత=వసింపబడిన-వాసస్థానముగా చేసికొనఁబడిన,వల్లవీ=గొల్ల చెలువలయొక్క, స్తనం=చన్నులుగలదియు - గోపికలకుచాలింగనములందే యెప్పు డును ఆసక్తమైనదియనుట, మనసాం=మనస్సునకు, అపరం=రెండవది లేని-అద్వి తీయమైన,రసాయనమ్=రసాయనమైనదియు-మనస్సునకు మిక్కిలియు రసాయనము వలె అతిభోగ్యమైనది యనుట, మధుర+అద్వైతమ్-మధుర=మధురమైన, అద్వై తమ్=రెండవది లేనిదియు-ఒక్కటియే యైనదియనుట-లేక,మధుర=మాధుర్యముచేత, అద్వైతమ్=ఏకరూపమైనదియు-మఱి రెండవదాని మిశ్రణములేక నిలువెల్ల శుద్ధమా ధుర్యమయమైనది యనుట-లేక,మధుర=మాధుర్యముయొక్క, అద్వైతమ్=ఏకత్వ మైనదియు-కేవల మాధుర్యమైనది యనుట-ఇది 'మధురైకరసమ్' 'మాధుర్యైక రసే' ఇత్యాదులకు పర్యాయములు, ఇట్టిదైన, మహః=తేజమును, ఉపాస్మహే= సేవించుచున్నాము.

చ. పలుకఁ గొలంది గానియనుభావముఁ గాంచియు నద్వితీయమై
పొలుపు వహించి నెమ్మది కపూర్వరసాయనమై మహోన్నతి
న్దొలఁకెడు దివ్యతేజము మనోహరవల్లవపల్లవాధరీ
లలితపయోధరాంతరవిలాసనివాసము గాంచెఁ గంటిరే. 39

తా. వాక్కులచే మిక్కిలి పొగడందగినదియు, లేక, వాక్కులచే పొగడుట కు అలవియే కానిదియు, గోపికలకుచాలింగనములందే యెప్పుడును ఆసక్తమైయుం డునదియు, మనస్సునకు ఎనలేని రసాయనమువలె మిక్కిలి యింపైనదియు, కేవల మాధుర్యమయమైనదియు, అగు, కృష్ణాఖ్యతేజమును ఉపాసించుచున్నాము.

శ్లో॥జననాన్తరేఽపి జగదేకమణ్డనే,కమనీయధామ్ని కమలాయతేక్షణే।
వ్రజసున్దరీజనవిలోచనామృతే, చపలాని సన్తు సకలేన్ద్రియాణి మే॥

టీ. జగత్ ... మణ్డనే-జగత్=లోకములకు, ఏక=ముఖ్యమైన- లేక అద్వితీయమైన, మణ్డనే=అలంకారమైనదియు, కమల ... ఈక్షణే-కమల = తామరరేకులవలె, ఆయత=విశాలమైన, ఈక్షణే=కన్నులు గలదియు, వ్రజ ... నామృతే- వ్రజసున్దరీ=గొల్ల చెలువలయొక్క, జన=సమూహముయొక్క, విలోచన=కన్నులకు, అమృతే=అమృతమైనదియు-అమృతమువలె అతిభోగ్యమైనదియనుట, అగు, కమనీయధామ్ని-కమనీయ=మనోజ్ఞమైన, ధామ్ని=తేజమునందు-కృష్ణాఖ్యతేజస్సునందు, జనన + అన్తరేపి=జన్మాంతరమందైనను, మే=నాయొక్క, సకల + ఇన్ద్రియాణి = అన్నియింద్రియములును, చపలాని=మిక్కిలి ఆసక్తి గలవి, సన్తు=అగుగాక. కృష్ణాఖ్యతేజము సర్వేంద్రియములచేతను అనుభవింపఁదగినది. అది యీ జన్మమున ననుభోఁటికి లభింపకున్నను జన్మాంతరమందైనను కన్నారఁజూచి చెవులారవిని చేతులార కాఁగిలించి యిట్లు సకలేంద్రియములచేతను అనుభవించుట కలుగునుగాక యని యర్థము.

మ. శతపత్రోజ్జ్వలపత్రనేత్రు వ్రజకంజాతాననాలోకనా
మృతధారాధరచారుగాత్రు భువనోత్కృష్టైకభూషాసము
న్నతచారిత్రుఁ బవిత్రుఁ గొల్చి యనుజన్మంబుల్ విలోలేంద్రియ
ప్రతతుల్ సౌఖ్యము నొందుఁగాత నిజచాపల్యంబు లీడేరఁగన్.

తా. జగములకెల్ల నలంకారభూతుఁడై, తామర రేకులవంటి విశాలములయిన కన్నులు గలిగి, గోపికాజనములకన్నులకు అమృతమువలె అతిభోగ్యమై రమణీయ తేజస్స్వరూపమై యొప్పు శ్రీకృష్ణునియందు నాపంచేంద్రియములును జన్మాంతరమందేని ఆసక్తము లగుఁగాక.

శ్లో॥ మునిశ్రేణీవన్ద్యం మదభరలసద్వల్లవవధూ
స్తనశ్రోణీబిమ్బస్తిమితనయనామ్భోజసుభగమ్ ।
పునశ్శ్లాఘాభూమిఁ పులకితగిరాం నైగమగిరాం
ఘనశ్యామం వన్దే కిమపి కమనీయాకృతి మహః॥ 41

టీ. ముని.. వన్ద్యమ్-మునిశ్రేణీ=మునులసమూహములకు, వన్ద్యమ్=నమస్కరింపఁదగినదియు, మద ... సుభగమ్-మదభర=మిక్కుటమైన మదముచేత-మిక్కుటమైన యౌవనంపుమత్తుచేత-లేక మిక్కిలి మన్మథవికారముచేత, లసత్=ప్రకాశించుచున్న, వల్లవవధూ=గోపస్త్రీలయొక్క, స్తన=చన్నులందును, శ్రోణీబిమ్బ=పిఱుఁదులమండలమందును- పిఱుఁదులవట్టువప్రదేశమందును అనుట, స్తిమిత=నిశ్చలముగానిలుపఁబడిన, నయన + అమ్భోజ=తామరవంటి కన్నులచేత, సుభగం=సుందరమైనదియు-మదభరముచేత చన్నులు ఉబ్బులై పిఱుఁగులు బలితములై మఱింత

మోహజనకములుగా నుండునుగావున అంను చూడ్కులను మోహాతిశయమున స్థిరముగా నిలిపినాఁడనియు, తామరరేకులవంటి కన్నులను అట్లు నిలుపుటయు మిక్కిలి సొగసుగానుండెననియు భావము. పునః=అయితే, పులకితగిరాం - పులకిత=గగ్గురు వొడిచిన, గిరామ్=వాక్యములుగల, నైగమగిరామ్=వేదవాక్యములకు - వేదములును కృష్ణుని మహిమాతిశయమునకు మిక్కిలి యానందముచే గగుర్పాటును అతని ప్రతిపాదించు ననియు నట్లు ప్రతిపాదించు దానివాక్యములయొక్క, శ్లాఘాభూమిమ్-శ్లాఘా=పొగడ్తకు, భూమిమ్=విషయమైనదియు-వేదాంతములు హర్షముచే పులకితములై కొనియాడందగినది యనుట, ఘనశ్యామమ్-ఘన=మేఘమువలె, శ్యామమ్=నల్లనైనదియు, కమనీయ + ఆకృతి-కమనీయ=మనోజ్ఞమైన, ఆకృతి=ఆకారము గలదియు, కిమపి=అనిర్వాచ్యమైనదియు, అగు, మహః=శ్రీకృష్ణాఖ్యతేజస్సును గూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను. మునిశ్రేణీవంద్యుఁడును వేదాంతవాక్యములకు శ్లాఘాభూమియు నైనమహస్సు, వల్లవవధూస్తనశ్రోణీబింబములందు మరులుకొన్నది కావుననే, 'కిమపి' అనిర్వాచ్యమైనది యని భావము.

చ. పులకలు గ్రమ్మ మౌనిజనకములు శ్రుతివాక్యములకా నుతింపఁగా
జలదమనోహరాకృతి యొకసంగ మదాలసవల్లవాంగనా
లలితపయోధరాంతరవిశాలసకటీతటలోలలోచనం
బులఁ దనరారునందకృతకపుణ్యనిధానము నన్నుఁ బ్రోచుతన్. 41

తా. మునిసమూహములకు నమస్కరింపఁదగినమహనీయుఁడై, వేదాంతములు మిక్కిలి హర్షముతోఁ గొనియాడుటకు పాత్రమై యుండుపరాత్పరుఁడయ్యును గోపికలచన్నులను పట్టువపిఱుఁదులందును మోహావేశముతో దృష్టులు నిలిపి సొగసుగాఁ జూచుచు కేవలునివలె పొడసూపువాఁడును, కావుననే యిట్టిట్టని నిర్వచింపరానివాఁడును, సుందరాకారుఁడును, తేజస్స్వరూపుఁడు నైనశ్రీకృష్ణునికి నమస్కరించుచున్నాను.

శ్లో॥ అనుచుమ్బతా మవిచలేన చేతసా
మనుజాకృతే ర్మధురిమశ్రియం విభోః।
అయి దేవ కృష్ణ దయితేతి జల్పతా
మపి నో భవేయు రపి నామ తాదృశాః॥ 42

టీ అవిచలేన=మిక్కిలి చలింపని-ఒకింతస్థిరమైన, చేతసా=మనస్సుచేత, విభోః=ప్రభుండైన శ్రీకృష్ణునియొక్క, మనుజ + ఆకృతేః=మనుష్యాకారముయొక్క, మధురిమ శ్రియమ్-మధురిమ=సౌందర్యముయొక్క, శ్రియం=సంపదను, అనుచుమ్బతామ్=ఆస్వాదించుచున్నవారును, అయి=ఓయీ, దేవ=దేవా, కృష్ణ=కృష్ణా, దయిత=ప్రియుఁడా, ఇతి=అని, జల్పతామ్=చెప్పుచున్నవారును, అగు,

నః అపి=మాకుఁగూడ-మముబోఁటులకుఁగూడ, తాదృశాః-అట్టివి- మేము మనస్సునందు చింతించి అనుభవించుచున్నట్టి సుందరమనుష్యాకారము గలిగి మేము చెప్పుచున్నట్టి, దేవుఁడును దయితుఁడును కృష్ణుఁడును అయినవాఁడుగా, మహాత్ములకగపడు భాగ్యములు, అపి నామ భవేయుః=అగునా-అగునో కదా.

ఉ. మానుషవేషధారి యగుమాధవుమోహనకాంతి చంచలం
బై నటియించుచిత్తమున నానుచుఁ గృష్ణ ముకుంద యంచు స
న్మానము మీఱఁగాఁ బలుక మా కౌనగూడెడుఁ గాత నీదృశ
ధ్యానవిధేయులైన సనకాదిమహామునిభాగ్యసంపదల్. 42

తా. చలింపనిచిత్తముచే ప్రభుండయిన శ్రీకృష్ణుని మనుష్యాకారముయొక్క సౌందర్యవిభవమును ఆస్వాదించి అనుభవించుచు ఓదేవా! కృష్ణా! దయితా! అని పేర్కొనుచునున్న మముబోఁటులకుఁగూడ మహాత్ములభాగ్యములు గలుగునోకదా.

శ్లో॥ కిశోరవేషేణ కృశోదరీదృశాం, విశేషదృశ్యేన విశాలలోచనమ్।
యశోదయాలబ్ధయశోనవామ్బుధే, ర్నిశామయేనీలనిశాకరంకదా॥

టీ. కృశోదరీ దృశామ్-కృశోదరీః=(సన్నని నడుములు గల) స్త్రీలకు-గోపస్త్రీలకనుట, దృశాం=కన్నులకు, విశేషదృశ్యేన-విశేష=మిక్కిలియు, దృశ్యేన=చూడఁదగిన, కిశోరవేషేణ = బాల్యవేషముతోడ, (ఉపలక్షితం=కూడుకొన్నవాఁడును), విశాల లోచనం=వెడలుపైనకన్నులు గలవాఁడును, యశోదయా=యశోదచేత, లబ్ధ .వామ్బుధేః-లబ్ధ-పొందఁబడిన, యశో=కీర్తియను, నవ=నూతనమైన, అమ్బుధేః=సముద్రమునకు, నీల నిశాకరం-నీల=నల్లనైన, నిశాకరం=చంద్రుఁడైనవానిని-చంద్రుఁడు సముద్రమును చెలరేఁగఁ జేయునట్లు, తాను యశోదాదేవికీర్తిని మిక్కిలి వర్ధిల్లఁ జేయువాఁడనుట. యశోదకీర్తి కృష్ణుని గాంచుటచే మిక్కిలియు నతిశయించినదని భావము ఇట్టివాఁడైనకృష్ణుని, కదా=ఎప్పుడు, నిశామయే=చూతునో ఇచట 'కృశోదరీ' అనుటచే అవయవవిభక్తి గలిగి నడుము సన్నగిలుట తెలియుచున్నదిగావున యౌవనవతులని తెలియునది కిశోరుఁడయ్యును అట్టియువతులకును ఆసింపఁదగినవేషము గలవాఁడని బాల్యమునందే అత్యంతజగన్మోహనత్వము వ్యంజితమగుచున్నది.

శా. లీలాలోలవిశాలలోచనునిఁ గేళీశైశవాలంకృతు
న్బాలుం బాలితలోకపాలు వ్రజకాంతల్ సొక్కుచుం బెక్కుచం
దాలం గన్నులకొద్దిఁ గన్గొనుయశోదాకీర్తిరత్నాకర
ప్రాలేయాంశుని నీలనీరదతను భావింతు నెల్లప్పుడున్. 43

తా. స్త్రీలకును మిక్కిలియు చూడందగిన బాల్యవేషముతోఁ గూడి, విశాలము లయినకన్నులు గలిగి, యశోద గాంచినకీర్తిని మిక్కిలి యతిశయింపఁజేయుచు నల్లనిచంద్రునివలె విలసిల్లుకృష్ణుని ఎప్పుడు చూతును?

శ్లో॥ప్రకృతి రవతు నో విలాసలక్ష్మ్యాః, ప్రకృతిజడం ప్రణతాపరాధ
[వీధ్యామ్।
సుకృతికృతపదం కిశోరభావే, సుకృతిమనఃప్రణిధానపాత్ర మోజః॥

టీ. కిశోరభావే=బాలభావమందు-బాల్యమందనుట, విలాసలక్ష్మ్యాః-విలాస=కులుకు బెళుకులయొక్క, లక్ష్మ్యాః=సంపదకు-పెంపుసొంపునకు, ప్రకృతిః=మూలకారణ మైనదియు-సమస్తములైన విలాసవిభవములకు జన్మస్థాన మైనదనుట, ప్రణత ..వీధ్యామ్-ప్రణత=నమస్కరించినవారియొక్క-భక్తులయొక్క, అపరాధ=అపరాధములయొక్క, వీధ్యామ్=పరంపరావిషయ మై, ప్రకృతిజడమ్-ప్రకృతి=స్వభావముచేత, జడమ్=మందమైనదియు - ఆశ్రితులయపరాధములను పాటింపనిదియనుట, సుకృతి పాత్రమ్-సుకృతి = పుణ్యపురుషులయొక్క, మనః=మనస్సులయొక్క, ప్రణిధాన=ఏకాగ్రతకు, పాత్రమ్=అర్హ మైనదియు-పుణ్యాత్ములు ఏకాగ్రముగా ధ్యానించువిషయ మైనది యనుట, సుకృతి...పదమ్ - సుకృతి=పుణ్యపురుషులయందు, కృత=చేయఁబడిన, పదం=స్థానముగలదియు - పుణ్యాత్ములయందు నెలకొని యుండునది యనుట లేక, సుకృతి=ధన్యమైనదియు, కిశోరభావే=బాలభావమునందు-బాలుఁడై అవతరించుటయందు, కృతపదం=చేయఁబడినస్థానము గలదియు-బాలత్వమును గైకొన్నదనుట, అగు, ఓజః=తేజస్సు, నః=మమ్ము, అవతు=రక్షించుఁగాక.

చ. హితజనతాపరాధముల కెన్నఁడుపట్ల జడస్వభావ మై
కృతమతు లాత్మలోనఁ బరికింపఁగఁ బాత్రము నై కిశోరతా
శ్రితపద మై విలాసమృదుకరీతికి హేతువు నై మనోహరా
కృతిఁ గనిపించునాసుకృతికేవలతేజము మమ్ముఁ బ్రోచుతన్.

తా. విలాసంపు సొంపులకు పుట్టుచోటై, ఆశ్రితులయపరాధములను పాటించుటయందు మందమై, బాలభావమును దాల్చినదై, పుణ్యాత్ములు ఏకాగ్రముగా హృదయములందు ధ్యానించువిషయమై, యొప్పుశ్రీకృష్ణాఖ్యతేజము మమ్ము రక్షించుఁగాక.

శ్లో॥అపహసితసుధామదావలేపైః, రతిసుమనోహర మార్ద్రిమన్దహాసైః।
వ్రజయువతివిలోచనావలేహ్యం,రమయతు ధామరమావరోధనం నః॥

టీ. అప లేపైః-అపహసిత=ఎగతాళి సేయఁబడిన, సుధా = అమృతముయొక్క, మద=మదముచేఁ గలిగిన,అవలేపైః=గర్వముగలదియు-అమృతముయొక్క భోగ్యతాతిశయరూపమైన గర్వమును తిరస్కరించిన వనుట - అమృతముకంటె అత్యంతభోగ్యములై నవని భావము,ఇట్టివగు, ఆర్ద్రిమన్దహాసైః-ఆర్ద్రి=సరసములయిన, మన్దహాసైః=చిఱునవ్వులచేత,అతిసుమనోహరమ్=మిగులమిక్కిలిమనోజ్ఞ మైనదియు -ఇచట 'అతి' 'సు' అనురెండును సమానార్థకములే యైనను అతిశయద్యోతక

ముగా నుంపఁబడిన దని తెలియునది, 'అధికమనోహరమ్' అనుపాఠమున మిక్కిలి మనోహర మైనదని యర్థము, వ్రజ... లేహ్యం-వ్రజయువతి = యౌవనవతులైన గోపస్త్రీలయొక్క, విలోచన=కన్నులచేత, అవలేహ్యమ్ = నాకందగినది-రసమును బీల్చుకొనఁదగినది-అనఁగా మిక్కిలి ఆస్వాదింపఁదగినదియనుట, రమా + అవరోధనమ్-రమా=లక్ష్మీదేవికి, అవరోధనమ్-అంతఃపుర మైనదియు, -లక్ష్మికి ప్రాణనాథుఁడై నది యనుట, అగు, ధామ=కాంతి-తేజస్సు-శ్రీకృష్ణుఁడనుట, నః=మమ్ము, రమయతు=రంజింపఁజేయునుగాత, మందహాసములచే అతిసుమనోహర మగుటచేతనే వ్రజయువతివిలోచనములకు అవలేహ్య మైనది. కనుక మమ్ము రంజిల్లఁజేయవలయునని భావము

చ. నవసుధఁగ్రోవ్వునవ్వు చిఱునవ్వులు మోమున గోము నూపవ
ల్లవలలనావిలోచనవిలాసవిలేహ్యము నై రమామణీ
భవనభుజాంతరస్థలిని భాసిలునందతపఃప్రభావసం
భవఫల మైనధామము శుభంబు లభంగురభంగి నిచ్చుతన్. 45

తా. అమృతముయొక్క భోగ్యతాతిశయమును నిరసించునంతయుం పైనచిఱునవ్వులచే మిక్కిలియు మనోజ్ఞ మైనదియు, కావుననే జవ్వనులకన్నులవిం దైనదియు, లక్ష్మీదేవికి పతియైనదియు, నగు శ్రీకృష్ణాఖ్యతేజము మమ్ము రంజిల్లం జేయునుగాక.

శ్లో॥ అఙ్కూరితస్మేరదశావిశేషై, రశ్రాన్తహర్షామృతవర్ష మక్ష్ణామ్।
సంక్రీడతాంచేతసి గోపకన్యా, ఘనస్తనస్వస్త్యయనంమహోనః॥

టీ. అఙ్కూ . విశేషైః—అఙ్కూరిత=అంకురించిన, స్మేర=చిఱునవ్వుతోఁగూడిన, దశావిశేషైః=అవస్థాభేదములచేత-చిఱునవ్వు చిగురొత్తుచుండు పలువిధములైన దశలచేత ననుట—అప్పుడప్పుడు వింతలు గులుకుచుండు పలువగల చిఱునవ్వుమొలకలచేత నని భావము, అక్ష్ణామ్=కన్నులకు—చూచువారికన్నులను అనుట, అశ్రాన్త .వర్షమ్-అశ్రాన్త=ఎడతెగని, హర్ష=ఆనందమనెడి, అమృతవర్షమ్=అమృతవర్ష మైనదియు - ఎడతెగక కురియు అమృతపుసోనవలె ఎడతెగనియానందమును గూర్చుచున్నది యనుట-చిఱునవ్వుమొలకలు అమృతప్రాయములనియు వానిని నెఱపుటచే అమృతవర్షము కురిసినట్లుండు ననియు భావము. ఇట్టిదియు, గోపస్వస్త్యయనమ్-గోపకన్యా=గోపస్త్రీలయొక్క, ఘన=గొప్పలైన 'ధన్య' అనుపాఠమున, కృతార్థములైన-శ్రీకృష్ణకరగ్రహణముచే చరితార్థములైన యనుట, స్తన=చన్నులయొక్క, స్వస్త్యయనమ్=మంగళాయతన మైనదియు-చన్నులకు ఆలింగనగ్రహణాదులచే మిక్కిలిసుఖము అనెడిమేలును గూర్చునదియనుట, అగు, మహః=కాంతి-తేజస్సు, నః=మాయొక్క, చేతసి = మనస్సునందు, సంక్రీడతామ్=లెస్సగా క్రీడించునుగాక.

చ. అతులితమందహాసరుచిరాననముల్ విలసిల్ల దర్శనో
త్సృతజనితావలోకఘనహర్ష సుధామయవర్షరూప మై
సతతము గోపికాఘనకుచస్థలనిస్తులదివ్యమంగళా
యతనము నైనధామము నిరంతరముం జరియించు నామదిన్.

తా. అప్పుడప్పుడు వింతవింతలుగ మొలకొత్తుచిఱునవ్వులచే కన్నులకు ఎడ తెగనియమృతపుసోనలు గురియుచుండునదియు, గొల్లపడుచులచన్నుఁగవలకు నిబ్బరమైన యానందము గూర్చునదియు నగుకృష్ణాఖ్యతేజము మాహృదయమందు క్రీడించునుగాక.

శ్లో॥ మృగమదపఙ్కసఙ్కరవిశేషితవన్యమహా
గిరితటగణ్డగైరికఘనద్రవవిద్రుమితమ్।
అజితభుజాన్తరం భజత హే బత గోపవధూ
స్తనకలశస్థలీఘుసృణమర్దనకర్దమితమ్॥ 47

టీ. మృగ . విద్రుమితం-మృగమద=కస్తురియొక్క, పఙ్క=బురదయొక్క, సఙ్కర=కూడికచేత, విశేషిత=అతిశయించినదిగా చేయఁబడిన, వన్య=అడవియందలిదయిన, మహాగిరి=గొప్పపర్వతముయొక్క, తట=చఱియందలి, గండ=పెనుబండలయొక్క, గైరిక-గైరికధాతువిశేషములయొక్క, ఘన=దట్టమయిన, ద్రవ=ద్రవముచేత, విద్రుమితమ్=పగడముగా చేయఁబడినదియు-ఎఱ్ఱగా చేయఁబడినది యనుట, కస్తూరికూడికచే మఱింత అతిశయించిన ఎఱ్ఱని గైరికధాతుద్రవమును పూసికొని ఎఱ్ఱగాఅగపడునది యనుట, ఇట 'గిరి'ని వన్యమనుటచేత వనమందలికస్తూరిమృగములు సంచరించుటకు యోగ్యమైన దనియు, 'మహా' అనుటచే లెక్కలేనియామృగములు సంచరించుటకుఁ దగినదనియు కావుననే వానివలనిమృగమదము, 'పఙ్క' బురద గొన్నదనియు, 'తటగండ'ము లనుటచే దానిచఱులయందలి పెనుబండలయందు ఆమృగములు పరుండుటచె వానికస్తురి యంటుకొన్నదనియు, ఆకస్తురితోఁగలని గుబాళించుటచే గైరికధాతుద్రవమును బూసికొన్నాఁడనియు 'పఙ్కసఙ్కర'అని ఆకస్తూరి మిక్కిలియై బురదగొన్నదిగావున అట్టిదానితోఁ గలిసియే గైరికధాతుద్రవము, 'ఘన' మైనదనియు, 'ఘనద్రవ' అని చిక్కనిద్రవమును బూసికొనుటవలన నల్లని యొమ్ము 'విద్రుమితమ్' పవడమువలె అయిన దనియు, భావములు సూచితములు, గోపవధూ. కర్దమితమ్-గోపవధూ = గోపస్త్రీలయొక్క, స్తనకలశ=కలశముల వంటి స్తనములయొక్క, స్థలీ=ప్రదేశమందలి, ఘుసృణ=కుంకుముయొక్క, మర్దన=ఒరపిడిచేత, కర్దమితమ్=బురద గలిగినదిగా చేయఁబడినదియు-గోపస్త్రీలయాలింగనములచేత వారిచన్నులఁబూసిన కుంకుముపూఁతలు మిక్కిలియంటుకొని రొంపిగొన్నది

యనుట, ఇట 'కర్దమితమ్' అని రొంపిగొనుటను చెప్పుటచేత అంటుకొన్నకుంకుమ మిక్కిలి యనియు అది మిక్కిలియైనందులకు హేతువు అనేకగోపస్త్రీలయాలింగన మనియు సూచితము. ఇట్టిదైన, అజితభుజాన్తరమ్-అజిత=జయింపరానివాఁడైన కృష్ణునియొక్క, భుజాన్తరమ్=ఱొమ్మును, బత హే=ఓజనులార, భజత=సేవింపుఁడు, గైరికధాతుద్రవముచే మిక్కిలి సుందరమై గోపీకుచకుంకుమసంగతిచే శృంగార రసము చిప్పిలఁజేయువక్షము న గొలువుఁడని భావము. ఆవక్షము యొక్క విశాలత్వము ను ఉన్నతత్వము ను స్ఫురించుటచే అది గలకృష్ణుఁడు 'అజితుఁ'డని స్ఫురించె నని కవిభావము.

చ. మృగమదపంకసంకరగిరిస్థితగైరికధాతురక్తిమం
దొగరు వహించి వల్లవవధూపృథులస్తనకుంకుమంబునన్
ద్విగుణితకాంతివక్షుఁ డగుకేసరరుహాక్షుఁ గృపాకటాక్షునిం
దగిలి భజింప నిల్పుఁడు ముదంబున నుత్తములార చిత్తముల్.

తా. అడవియందలి పెద్దపర్వతముయొక్క చఱులయందలిబండలయందు కస్తూరిపిల్లులు లెక్కలకొలఁదిని బరుండఁగా వానిపొక్కిటికస్తూరి మిక్కిలి యయి అందు అంటుకొని రొంపిగొనియుండును. ఆబండలందలి యెఱ్ఱనిధాతుద్రవము ఆకస్తూరిపంకముతోఁ గూడకొని అనుక్తి గుబాళించుచుండును. అట్టిచిక్కనైన యెఱ్ఱని గైరికరసముపూఁత గలిగి పగడమువలె కనఁబడునదియు గొల్లయిల్లాండ్రగుబ్బగుబ్బలకుంకుమపూఁత దట్టముగానంటుకొన్నదియునగు శ్రీకృష్ణునివక్షమును జనులారా! భజింపుఁడు.

శ్లో॥ ఆమూలపల్లవితలీల మపాఙ్గజాలై
రాసిఞ్చతీ భువన మాదృతగోపవేషా।
బాలాకృతి ర్మృదులముగ్ధముఖేన్దుబిమ్బా
మాధుర్యసిద్ధి రవతా న్మధువిద్విషో నః॥ 48

టీ. ఆమూల. లీలం యథాతథా-ఆమూల=మూలపర్యంతము- మొదలంట, పల్లవిత=చిగిర్చిన-చిగురొత్తిన, లీలమ్ యథాతథా=లీలలుగలుగునట్లుగా, నిలువెల్ల విలాసములుగా ననుట, అపాఙ్గజాలైః— అపాఙ్గ = కడగంటిచూపులయొక్క, జాలైః=సమూహములచేత, భువనం=ప్రపంచమును, ఆసిఞ్చతీ=అంతటను తడుపుచున్నదియు-నిలువెల్ల కులుకు దొలఁకునట్లుగా కడగంటిచూడ్కులు జగములకెల్ల చల్లగా నిచ్చుచున్నదియనుట, ఆదృత. వేషా—ఆదృత=ఆదరింపఁబడిన - కయికొనఁబడిన, గోపవేషా=గొల్లవేషము గలదియు, బాల+ఆకృతిః-బాల=బాల్యసంబంధియైన, ఆకృతిః=ఆకారముగలదియు-బాలునియాకారముగలదియు, మృదుల... బిమ్బా-మృదుల=కోమలమును, ముగ్ధ=సుందరమును, అగు, ముఖ+ఇన్దుబిమ్బా=చంద్రబింబముతో సమానమైన మొగము గలదియు, అగు, మధువిద్విషః=శ్రీవిష్ణుదేవుని

యొక్క, మాధుర్యసిద్ధిః—మాధుర్య = సౌందర్యముయొక్క-లేక అతిశోభాయత్వము యొక్క, సిద్ధిః=ఫలపరిపాకము-నిరతిశయమాధుర్యసర్వస్వ మనుట, నః=మమ్ము, అవతు=రక్షించుఁగాక-శ్రీవిష్ణుదేవుని మాధుర్యమంతయు పరిణమించి గోపవేషము గలబాలకృష్ణుఁడుగా పొడసూపినదనుట. శ్రీవిష్ణునియవతారములలో నెల్ల శ్రీకృష్ణావతారమే నిరతిశయమాధుర్యము గలది ఎట్లన, అది 'ఆమూలపల్లవితలీల' ముగా అపాంగజాలమును నిగుడ్చుచున్నది 'మృదులముగ్ధ' మై 'ఇన్దుబిమ్బ' మువంటి మొగము గలిగియున్నది. అంతటికిని అదరణీయ మైన 'బాలాకృతి'యు, ఆశ్రయణీయమైన 'గోపవేష' మును దాల్చి సుఖము గూర్చునది. ఇట్లు అన్నిట అత్యంతమధురమైనది గావున విష్ణుదేవుని మాధుర్యముయొక్క సిద్ధియే యిది యనవచ్చు నని భావము. 'బాల్యాకృతిః' అనుపాఠమున 'ఆకృతి'ని కర్తగాఁ గొని 'మాధుర్యసిద్ధి'ని దానికి విశేషణముగాఁ గొందఱు అర్థముసేయుచున్నారు కాని అది సరసము కాదు. అపాఙ్గజాలములు భువనమును 'ఆసిఞ్చతీ' తడుపుచున్నదనుటచే కరుణాతిశయప్రేరితము లైనవనియు, 'ఆమూలపల్లవితలీల' మనుటచే అత్యంతాకర్షకము లైనవనియు, మాధుర్యసిద్ధికి పోషకములుగా కవి గూర్చుట తెలియునది

చ. కరుణను బాదుకొల్పినజగంబుఁ గటాక్షసుధారసాప్తిచేఁ
బరిణతపల్లవప్రసవపక్వఫలంబును గా నొనర్చుచుం
జిఱుతమిటారిప్రాయమునఁ జెల్వగుచక్కఁదనాలపంట న
మ్మురహరుఁ బూర్ణచంద్రముఖుఁ డేమోహనవల్లవవేషుఁ గొల్చెదన్.

తా. నిలువెల్ల విలాసములు దొలఁకుచును, కడగంటిచూపుల జగమునంతయు చల్లఁగా తడుపుచున్నవాఁడును, గోపవేషము దాల్చినవాఁడును, సుకుమారమై సుందరమై చందురునిం బోలు మొగము గలవాఁడును, బాలుఁడును, శ్రీవిష్ణుదేవుని నిరవధికమాధుర్యస్వరూప మనఁదగినవాఁడును అగు చిన్నికృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ విరణన్మణినూపురం వ్రజే, చరణామ్భోజ ముపాస్వ శార్ఙ్గిణః।
సరసే సరసి శ్రియాశ్రితం, కమలం వా కలహంసనాదితమ్॥ 49

టీ. వ్రజే=వ్రేపల్లెయందు, విరణ నూపురమ్-విరణత్=మిక్కిలి మ్రోఁగుచున్న, మణి=మణిమయమైన, నూపురం=అందెలు కలదియగు, శార్ఙ్గిణః=కృష్ణుని యొక్క, చరణ+అమ్భోజమ్=అడుగుఁదామరను, ఉపాస్వ=సేవింపుము. 'వ్రజచ్చరణామ్భోజమ్'అనుపాఠమున-వ్రజత్=నడచుచున్న, చరణాంభోజమని యర్థము. కావుననే అది విరణన్మణినూపురమని భావము, వా=లేక, సరసే=రసయుక్తమైన-మనోజ్ఞమైన యనుట, సరసి=సరస్సునందు, శ్రియా=కాంతిచేత, ఆశ్రితమ్=ఆశ్రయింపఁబడినదియు, కల..నాదితమ్-కలహంస=రాయంచచేత, నాదితమ్=ధ్వని గలదిగా చేయఁబడినదియు, అగు, కమలం=కమలమును, ఉపాస్వ=సేవింపుము.

మణులకాంతులు తళుకొత్తుచు గలగల మొరయుచున్న అందెలు గల కృష్ణునిపాద కమలమును, కాంతి వళుకొత్తుచు కలహంసచే శబ్దించుచున్న సరస్సునందలికమల మును సమానములు గావున దాని నైనను వీని నైనను సేవింపుమని యర్థము. పాద కమలమునకు కిరణచ్ఛాపుర మనుటకు సరిగా సరఃకమలమునకు కలహంసనాదిత మనియు, దానికి మణినూపుర మనుటకు సరిగా గినికి శ్రియాశ్రిత మనియు విశే షణవ్యవస్థ తెలియునది

ఉ. సారసరోమరాళవర ౯ సారససన్నిభనూత్నరత్నమం
జీరవిలాసపాదముల ౯ చేఁ జరియించుచు వీథి లేఁగలం
బాఱఁగఁ దోలి వెంబడిన ౯ పన్వాలువాఱుచుఁ జేరి పట్టుచుం
గేరి నటించుచిన్నియమ ౯ కేసరి నామది నాశ్రయించెదన్. 49

తా. శ్రేష్ఠమైన మణికాంతులు మెఱయు గలగల మొరయునందియలతోఁ గూడినశ్రీకృష్ణునిపాదకమలము, సరస్సున కాంతి తళుకొత్తఁగా కలహంస యొక్క శబ్దించుచున్న తామరవలె చూపట్టుచున్నది. అట్టిశ్రీకృష్ణచరణమును సేవింపుము.

శ్లో॥ శరణ మశరణానాం శారదాంభోజనేత్రం
నిరవధిమధురిమ్నా నీలవేషేణ రమ్యమ్।
స్మరశరపరతన్త్రైస్స్మేరనేత్రామ్బుజాభి
ర్వ్రజయువతిభి రవ్యా ద్బ్రహ్మసంవేష్టితం నః॥ 50

టీ. అశరణానాం=దిక్కులేనివారలకు, శరణమ్=దిక్కు -రక్షకము, అయిన దియు, శారద నేత్రమ్-శారద=శరత్కాలమందలి, అమ్భోజ=తామరలవంటి, నేత్రమ్=కన్నులుగలదియు,నిరవధిమధురిమ్నా-నిరవధి=మేరలేని, మధురిమ్నా=చక్కఁ దనముగల, నీలవేషేణ=నల్లవేషముచేత, రమ్యమ్=మనోహరమైనదియు, స్మర . జాభిః—స్మర=మన్మథునియొక్క, శర=బాణములకు, పరతన్త్రై = అధీనములైన- మన్మథవికారము గలవియైన, స్మేర =వికసించిన, నేత్ర + అమ్బుజాభిః= తామరల వంటికన్నులు గలవారైన, వ్రజయువతిభిః=గోపికలచేత, సంవేష్టితం=చక్కఁగా చుట్టుకొనఁబడినదియు, గోపస్త్రీలు మన్మథవికారము తెలుపుచూడ్కులఁ జూచు చు చుట్టును మిక్కిలి బలిసియున్నారనుట, ఇట్టిదైన, బ్రహ్మ = శ్రీకృష్ణాఖ్య బ్రహ్మము, నః=మమ్ము, అవ్యాత్ =కాపాడుఁగాక.

మ. శరదంభోరుహనేత్రు నిస్తులకళా ౯ సౌందర్యపాత్రు ౯ మనో
హరపౌరందరనీలగాత్రుఁ గుసుమా ౯ స్త్రావేశజాతస్మితాం
కురనందవ్రజసుందరీపరివృతుం ౯ గోపాంగనాలింగితు ౯
శరణత్రాణసమున్నతు ౯ వరదయా ౯ సారోన్నతుం గొల్చెదన్.

తా. దిక్కులేనివారికి దిక్కై, శరత్కాలమున విరిసినతామరరేకులఁ బోలిన కన్నులు గలిగి, మిక్కిలిచక్కనైననల్లనిమేను దాల్చి, గోపస్త్రీలు మన్మథపరవశలై మోహంపుఁజూడ్కులు నిగుడ్చుచు చుట్టును మిక్కిలి బలసి కొలువఁగా, వెలుఁగుచున్న శ్రీకృష్ణాఖ్యబ్రహ్మము మమ్ము రక్షించుఁగాత.

శ్లో॥ సువ్యక్తకాన్తిభరసౌరభదివ్యగాత్ర
మవ్యక్తయౌవనపరీతకిశోరభావమ్।
గవ్యానుపాలనవిధా వనుశిష్ట మవ్యా
దవ్యాజరమ్య మఖిలేశ్వరవైభవం నః॥ 51

టీ. సువ్యక్త ..గాత్రమ్-సువ్యక్త=మిక్కిలి స్ఫుటమైన-ప్రకాశించుచున్న, కాంతి=కాంతులయొక్క, భర=అతిశయముచేతను, సువ్యక్త=మిక్కిలిస్ఫుటమైన, సౌరభ=వాసనచేతను, దివ్య=సుందరమైన-అప్రాకృతమైన, గాత్రం=దేహము గలదియును, అవ్యక్త .భావమ్ - అవ్యక్త=స్ఫుటముకాని - చక్కఁగా తలసూపని, యౌవన=యౌవనముచేత, పరీత = ఆవరింపఁబడిన, కిశోరభావమ్ = బాలభావము-బాల్యముగలదియు-యౌవనము కొంత తలసూపుచున్న బాల్యము గలదియు,గవ్యా... విధౌ-గవ్య=గోసమూహముయొక్క, అనుపాలన=కాచుటయొక్క, విధౌ=విధానమందు, అనుశిష్టం=శిక్షితమైనదియు - మిక్కిలి నేర్పుకలదియు, అవ్యాజరమ్యమ్-అవ్యాజ=నిరుపాధికమైన-ఒక నెపముచేతఁగాని, రమ్యమ్=రమణీయమైనదియు, ఒక నిమిత్తముచేతఁగాక తనంతట నే సుందరమైనది యనుట, అఖిల .వైభవమ్-అఖిల+ఈశ్వర=సమస్తమునకును ఈశ్వరుఁడైన శ్రీవిష్ణుదేవునియొక్క, వైభవమ్=విభవము, శ్రీకృష్ణాఖ్యవైభవమనుట, నః=మమ్ము,అవ్యాత్ =రక్షించుఁగాక-శ్రీ విష్ణువైభవమే యిట్లు కృష్ణరూపముగాఁ బొడకట్టినదనుట. అవతారములలో నెల్ల 'గవ్యానుపాలనవిధావనుశిష్టమ్' అనుటచే సూచితమైన కృష్ణావతారమే మిక్కిలి విభవవిశిష్టమైనదని భావము.

చ. ప్రకటితకాంతిసౌరభకరంభితగాత్రము యౌవనార్భటీ
చకితకిశోరభావము నిసర్గమనోహరరూపధేయమై
సకలజగన్నియంత యగుశౌరిమహత్త్వము గొల్లపల్లెఁ బా
యక యొకయింట నాపసుల నారసి మేపెనిదేమిచిత్రమో.

తా. మిక్కిలి ప్రకాశించుచున్ననిరతిశయకాంతియు పరిమళమును గలిగి వెలయుచున్నశరీరము గలదియు, ఒకింతయౌవనముతోఁ గూడినబాల్యము గలదియు, గోవులను మేపుటయందు నిపుణమైనదియు, స్వభావముచేత నే సుందరమైనదియు శ్రీవిష్ణుదేవుని విభవసర్వస్వమైనదియు నగుశ్రీకృష్ణమూర్తి మమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ అనుగత మమరీణా మమ్బరాలమ్బినీనాం

నయనమధురిమశ్రీనర్మనిర్మాణసీమ్నామ్।
వ్రజయువతివిలాసవ్యాపృతాపాఙ్గ మవ్యా
త్త్రిభువనసుకుమారం దేవకైశోరకం నః॥ 52

టీ. అమ్బర+ఆలమ్బినీనామ్—అమ్బర=ఆకాశమును, ఆలమ్బినీనాం=ఆశ్రయించినవారును, నయన...సీమ్నామ్—నయన=కన్నులయొక్క, మధురిమశ్రీ=సౌందర్యసంపదయొక్క, నర్మ=విలాసముయొక్క, నిర్మాణ=సృష్టికి, సీమ్నామ్=పొలిమేరయైనవారును - నేత్రసౌందర్యసంపద్విలాసమును ఇంతకంటె ఎక్కువసొగసుగా బ్రహ్మ మఱియొచ్చటను సృజింపలేదు గాన ఆవిలాసమును సృష్టిసేయునై పుణ్యమంతయు ఇందే చూపినాఁడనియు కనుక అట్టిసృష్టికౌశలమునకు ఇదియే పొలిమేరయనియు భావము-ఇచట నయనములయొక్క కేవల 'మధురిమ' ముతోడ 'శ్రీ' శబ్దము గూర్చుటచే, మాధుర్యముయొక్క అతిశయమును 'నర్మ' శబ్దముచే దానిని అతిమోహనముగా పచరించెడివిలాసమును, 'నిర్మాణసీమ్నామ్' అనుటచే అది నిరతిశయమైన దగుటయు తెలియునది-కన్నులసౌందర్యాతిశయముయొక్క విలాసమంతయు నిరతిశయముగా నెఱపుచున్నవారనుట-మిక్కిలిసొగసైనకన్నులతో ఎనలేనివిలాసంపుఁజూడ్కులను నిగుడ్చుచున్నవారని భావము - మిక్కిలి సొగసైనకులుకుఁజూపులఁజూచుచున్నవారనుట, ఇట్టివారగు, అమరీణామ్=దేవతాస్త్రీలకు-దేవతాస్త్రీలచేత, అనుగతమ్=వెంటనంటఁబడినదియు— దేవతాస్త్రీలు కృష్ణుని బాల్యంపుసొంపును జూచుటకై ఆకాశమునందు వచ్చి నిలిచి అతనికైశోరముపై సొగసుంజూడ్కుల మిక్కిలియొయ్యారముగా నిగుడ్చుచు దానిచెలువునకు అకృష్టులై ఆకృష్ణుఁడు తిరుగుచోట్లకెల్లను వెంటఁబడి తిరుగుచున్నారని భావము. ఇట్టిదియు, వ్రజ . పాఙ్గమ్-వ్రజయువతి=గోపస్త్రీలయొక్క, విలాస = ఒయ్యారములందు, వ్యాపృత=నిగుడ్పఁబడిన, అపాఙ్గమ్=కడకన్నులుగలదియు-గోపికలకులుకుబెళుకులను కడగంట చూచునది యనుట, త్రిభువ కుమారమ్-త్రిభువన=ముల్లోకములందును, సుకుమారమ్=కోమలమైనదియు అగు, దేవకైశోరకమ్-దేవ=శ్రీకృష్ణునియొక్క, కైశోరకమ్=బాల్యము, నః=మమ్ము, అవ్యాత్=కాపాడుఁగాక, 'త్రిభువనసుకుమార' మైనదిగావున నే దేవతాస్త్రీలును వచ్చిచూచి వెంటఁదగులునట్టి దయ్యెననుట, 'దేవకైశోరకమ్' అనుచో 'దేవ'శబ్దమునకు 'వ్రజ పాఙ్గ'మనుటచే కృష్ణుఁడనియర్థము ఉత్థాపితమైనది. సర్వోత్కృష్టసౌందర్యాతిశయము గలదేవతాస్త్రీలు తన్నుచూడఁగా తాను కేవలగోపికాజనులవిలాసమును చూచువాఁడయ్యెనని సౌలభ్యచమత్కారము స్ఫురితము.

శా. లోలాలోకనహావభావముల నాలోకించుచున్ దేవతా
నాళీకాస్యలు మింట నంటి తిరుగన్ నందవ్రజాంభోరుహా
క్షీలీలార్ద్రకటాక్షవీక్షలనురక్తిం బర్వఁ ద్రైలోక్యర
మ్యాలంకారము నై చెలంగుహరిబాల్యప్రౌఢి నన్ బ్రోచుతన్.

తా. దేవతాస్త్రీలు ఆకాశంబున నిలిచి మితిలేని విలాసము గలుగు సొగసుం జూపులఁ దనబాల్యంపుసొంపును జూచి సొక్కి తాను బోవుచోటికెల్ల పయిని వెంట నంటి రాఁగా, గొల్లచెలువలయొయ్యారములందు కడగంటిచూడ్కులు నిగుడ్చుచు, ముల్లోకములందును మిక్కిలి సుందరంబైన బాల్యవేషములో నొప్పు శ్రీకృష్ణుఁడు మమ్ముఁ గాపాడుఁగాత.

శ్లో॥ ఆపాదమాచూడ మతిప్రసక్తైరాపీయమానా యమినాంమనోభిః।
గోపీజనజ్ఞాతరసావతాన్నో, గోపాలభూపాలకుమారమూర్తిః॥ 53

టీ. ఆపాదమ్=పాదము మొదలుకొని, ఆచూడమ్=శిరస్సువఱకును, నిలువు నందంతయు, అతిప్రసక్తైః=మిక్కిలియాసక్తి గలిగిన, యమినాం=మునులయొక్క, మనోభిః=మనస్సులచేత, ఆపీయమానా=మిక్కిలి పానము సేయఁబడుచున్నదియు, మునులు శ్రీకృష్ణదివ్యమంగళవిగ్రహమును నిలువెల్ల మనస్సులచే ఆస్వాదించుచున్నారనుట-మనస్సున చింతించి యనుభవించుటకు అతిభోగ్యమైన సౌందర్యసౌకుమార్యాదులు గలది యనుట, 'అతిప్రసక్తైః' అనుటచే మునుల ఆతురత్వమును 'ఆపీయమానామ్' అనుటచే ఆస్వాదనమందలి భోగ్యతాప్రయుక్తమైనత్వరయు తెలియుచున్నది, దప్పిగొన్నవాఁడు మిక్కిలి రుచ్యమైన పానీయమును మీఁదుమిక్కిలి త్రాగునట్లు మునులమనస్సులును మిక్కిలి యాతురములై యావిగ్రహసౌందర్యామృతమును మిక్కిలి పానముసేయుచున్న దనుట-మునులు ఆవిగ్రహమును అత్యాసక్తితో మనసుల నిలిపి అతిభోగ్యమైన దానిసౌందర్యమును చింతించి యానందముతో మీఁదుమిక్కిలి యనుభవించుచున్నారని భావము, గోపీ రసా-గోపీజన=గోపికల సమూహముచే, జ్ఞాత=ఎఱుఁగఁబడిన, రసా=రసము గలదియు-గోపికలు ప్రత్యక్షముగా ఆమూర్తిని అనుభవించి దానిసౌందర్యాదిసారస్యమును ఎఱుఁగుదురనుట, ఇట్టిదైన,గోపాల మూర్తిః-గోపాలభూపాల=గోపకులరాజైననందునియొక్క, కుమార=కొడుకైన కృష్ణునియొక్క, మూర్తిః=విగ్రహము, నః=మమ్ము, అవతాత్=రక్షించుఁగాక.

మ. విమలాపాంగవిలాసగోపమహిళాశ్రీవిజ్ఞాతసారస్యముం
దమితో నువ్విళు లూరుడెందములచేశ్రీతగా మౌనులాపాదమ
స్తము నాపోవఁగ నానునట్టిసుమమాశ్రీసౌభాగ్యధారామనో
జ్ఞము గోపాలకబాలరూపము మహాశ్రీనందంబు మీకిచ్చుతన్ .53

తా. మునులు దేనిని మిక్కిలియాసక్తితో అడుగు మొదలుకొని శిరస్సువఱకును తమ మనస్సులందు చింతించి దానిసౌందర్యమును ఆనందముతో అనుభవించుచుందురో, దేనియొక్క సౌందర్యాదిరూపమైనసారస్యము గోపస్త్రీలు ప్రత్యక్షముగా అనుభవించియెఱుంగుదురో యట్టినందకుమారునిసుందరవిగ్రహము మమ్ము రక్షించుఁగాత.

శ్లో॥ దిష్ట్యా బృన్దావనమృగదృశాం విప్రయోగాకులానాం

ప్రత్యాసన్నం ప్రణయచపలాపాఙ్గవీచీతరఙ్గైః।
లక్ష్మీలీలాకువలయదళశ్యామలం ధామ కామాన్
పుష్ణీయాన్నః పులకముకుళాభోగభూషావిశేషమ్॥ 54

టీ. విప్రయోగ + ఆకులానామ్— విప్రయోగ=ఎడఁబాటుచేత - కృష్ణుఁడు తమ్ము కొంతసేపు ఏమఱించియుండుటచే నెడఁబాయుటచేత ననుట, ఆకులానాం=కలఁగినవారైన, బృన్దావనమృగదృశామ్=బృందావనమందలి స్త్రీలకు-గోపికలకు అనుట, ప్రణయ తరఙ్గైః-ప్రణయ=ప్రేమచేత, చపల=చంచలములైన, అపాఙ్గ=కడగన్నులయొక్క- కడగంటిచూపులయొక్క, వీచీతరంగైః=వీచీతరంగములచేత - వీచీతరంగరూపమైన వ్యాపారములచేత ననుట, సముద్రమందు అలలు వరుసగా ఒకటి నొకటి ఎడతెగక పోఁనుటచే అన్నియు జరిగి గట్టు చేరుచున్నది. ఇట్లు విడువక పైపయి ఒకటివెనుక నొకటిగా నెడతెగక వరుసగ చేయువ్యాపారమునకు వీచీతరంగన్యాయమని పేరు. ఇచట అపాంగముల వీచీతరంగములనఁగా-అపాంగముల యెడతెగక పయిపయి నిగుడుచుండు వరుస లనుట-గోపికలనెడఁబాసి అలంచినవాఁడుగా వున వారివిరహాగ్ని యుపశమించునట్లు ప్రేమతోడిచల్లని బెళుకుఁజూపులను పయిపయి నెడతెగక విగిడ్చినదనుట, ఇట్టిచూపులు గలదై, పులక ... విశేషమ్-పులకముకుళ-మొగ్గలవంటిగగ్గురులయొక్క, ఆభోగ=పరిపూర్ణత యనెడి, భూషావిశేషమ్ యథా తథా=అలంకరణవిశేషము గలుగునట్లుగా-ఆగోపికలమేనులు గగ్గురులచేత నలంకృతమగునట్లుగా, దిష్ట్యా=అదృష్టవశమున-భాగ్యవశమున, ప్రత్యాసన్నం=మిక్కిలి సమీపించివచ్చినదియు, లక్ష్మీ . శ్యామలమ్—లక్ష్మీ=లక్ష్మీదేవియొక్క, లీలా=విలాసార్థమైన, కువలయదళ=కలువపూరేకులవలె, శ్యామలం=నల్లనైనదియు, కేవలము 'కువలయదళ' మని చెప్పక 'లక్ష్మీలీలాకువలయదళ' మనుటవలన లక్ష్మీదేవి తాల్చుటచే అతిభోగ్యమైనకువలయదళ మని యర్థము-అనఁగా నల్లనికాంతిచేత మనోజ్ఞమై లక్ష్మీదేవి తాల్చుటచే భోగ్యము నైనకువలయదళ మని యర్థము. అట్టిదాని వలె నల్లనై భోగ్యమైన కాంతి గలది యనుట. ఇట్టిదైన, ధామ=శ్రీకృష్ణాఖ్య తేజము, నః=మాయొక్క, కామాన్=కోర్కులను, పుష్ణీయాత్=పోషించుఁగాక-సఫలము సేయుఁగాక యనుట. పులకములను ముకుళము లనుటచే మొగ్గలవలె మిక్కిలి గగ్గురుపొడిచె ననియు దీనికి మూలమైన యానందాతిశయమును దెలియుఁ జను, అట్టిపులకలను 'భూషావిశేషమ్'అనుటచే సొమ్ములు దాల్చినట్లు మేనికి చెలువుగాను సుఖముగాను నుండెనని గ్రాహ్యము.

మ. విరహోష్మన్ వ్రజభామినుల్ గరఁగి యుత్కవ్విల్లూర భాగ్యంబునం
బరళాపాంగతరంగసంతతుల సేఁదల్ దీర్పుచున్ వచ్చి ని
ర్భరరోమాంచవిశేషభూషుఁ డగుగోపాలుండు పద్మాలయా
కరనీలోత్పలనీలవర్ణుఁ డొసఁగుం గళ్యాణపారంపరిన్. 54

తా. బృందావనమందు గోపికలను లీలార్థము ఎడఁబాసిపోవఁగా ఆవియోగ
చే వారు కలంగి నలంగుటఁ జూచి ప్రేమ దొలఁకు బెళుకుఁగడగంటిచూపులను
శతేగక పైపయి వారిమీఁద చల్లగా నిగుడ్చుచు విరహాగ్నిని పోఁగొట్టుచు,
రలభాగ్యవశమున వారలమేనులు మిక్కిలిగ గ్గురుపొడుచునట్లు సమీపమునఁ బొడ
ట్టినవాఁడును, లక్ష్మీదేవి విలాసముగా ధరించినవల్లకలువపూరేకువలె నింపైన
్లనికాంతి గలవాఁడును, తేజస్స్వరూపుఁడును నైనశ్రీకృష్ణుఁడు ఆగోపికల
రహాగ్ని దీర్చినట్లు మాయభీష్టములను ఒడఁగూర్చుఁగాత.

॥ జయతి గుహాశిఖన్ద్రిపిఞ్ఛమౌళి, స్సురగిరిగైరికకల్పితాఙ్గరాగః।
సురయువతీవికీర్ణసూనవర్ష, స్నపితవిభూషితకున్తలః కుమారః॥ ౬౫

టీ. గుహ మౌళిః-గుహా=కుమారస్వామియొక్క, శిఖి + ఇన్ద్రిః=నెమిలిమి
యొక్క, పిఞ్ఛ=పురి గల, మౌళిః=సిగగలవాఁడును-తన్ను సేవించుటకై వచ్చిన
మారస్వామివాహన మైన నెమిలియొక్కపురిని సిగయందు చెరువుకొన్నవాఁ డ
ట, సుర ..రాగః-సురగిరి=మేరుపర్వతముయొక్క, గైరిక=గైరికధాతువులచేత,
ల్పిత=కల్పింపఁబడిన, అఙ్గరాగః=మైపూఁత గలవాఁడును, ఇట మేరుపర్వతమును
ప్పటచే అచ్చట వసించుదేవతలును, సేవింపవచ్చి రనియు వా రాగైరికచందనము
పంగిరనియు తెలియుచున్నది, సుర .కున్తలః-సురయువతి=దేవతాస్త్రీలచేత,వికీర్ణ=
ల్లఁబడిన, సూనవర్ష=పుష్పవర్షముచేత, స్నపిత=తడుపఁబడినదై, విభూషిత=
లంకృతమైనట్టి-ఆపుష్పములచే అలంకృతమై యున్నట్టి, లేక, విభూషిత=తారా
లు మొదలైనవానిచే అలంకృతమైనట్టి, కుంతలః=కురులు గలవాఁడును, అగు,
మారః=బాలుఁడైన శ్రీకృష్ణుఁడు, జయతి=సర్వోత్కృష్టుఁడయి వర్తించుచున్నాఁ
. 'పిఞ్ఛమౌళి' యనుటచే ఇతరమూర్తివ్యావృత్తియు తెలియుచున్నది. కుమారాదిదేవ
కు ఉపాస్యుఁ డగుటచే కృష్ణుఁడు దేవదేవుఁ డనుట వ్యంజితము.

. సురకన్యాకరముక్తకల్పకుసుమస్తోమంబు లొయ్యారపుం
దఱుచుంబెన్నెఱిగుంపుపై నిలిపి చెంగేతం దామెతుల్ సుట్టిని
ర్జరధాత్రీధరధాతుధారఁ జెలువారం బూని సేనానివా
పురపుంబింఛపుఁదావళం బమరు దేవుం డొప్పు బాల్యోన్నతిన్.

తా. తన్ను సేవింపవచ్చినకుమారస్వామివాహనమైన నెమిలియొక్క పురిని
గయందు చెరివి, మేరుపర్వతమందలి గైరికధాతువుపంకమును మేనఁ బూసికొని,
సింగారపుఁజెలువునకు మెచ్చి దేవతాస్త్రీలు పువ్వులసోనల తనతలపైఁగురియఁగా
రువుసూపుచున్న బాలకృష్ణుఁడు సర్వోత్కృష్టుఁడై వర్తించుఁగాక.

॥ మధురమన్దశుచిస్మితమఞ్జులం, వదనపఙ్కజ మఙ్గజవేల్లితమ్।

విజయతాం వ్రజబాలవధూజన, స్తనతటీవిలురన్నయనం విభోః॥56

టీ. మధుర మఙ్గలమ్-మధుర = మనోజ్ఞమైనదియు, మన్ద=కొంచెమైన దియు. అఙ్గజవేల్లితమ్-అఙ్గజ=మన్మథునిచేత, వేల్లితమ్=చలితమైనదియు-మన్మథవి కారప్రయుక్తమైనవ్యాపారములు గలదియనుట, వ్రజ...న్నయనమ్-వ్రజ=వ్రేపల్లె యందలి, బాలవధూ=బాలలైన స్త్రీలయొక్క-గోపబాలికలయొక్క, జన=సమూ హముయొక్క, స్తనతటీ=కుచప్రదేశములందు, విలురత్=మిక్కిలి పొరలుచున్న- మిక్కిలి తిరుగుచున్న, నయనం=కన్నులుగలదియు, అగు, విభోః=శ్రీకృష్ణునియొక్క, వదనపఙ్కజమ్=మోముఁదామర, విజయతాం=సర్వోత్కృష్టమై వర్తించుఁగాక. 'అంగజవెల్లిత' మనుటచేతనే, 'వ్రజ విలురన్నయన' మయ్యెనని తెలియునది.

మ. మురిపెంపుంజిఱునవ్వు నివ్వటిలుకెమ్మోవిన్ సుధాబిందువుల్
గురియం జొక్కపుమోముఁ జిత్తజుని-చొక్కుల్ సక్కగాఁ దీర్పన
బ్బురపుంబ్రాయపుగొల్లపల్లెకులుకుం గొబ్బూఁబోండ్ల పాలిండ్లబి
త్తరపుంజన్నులఁ జూచుచూపు గలధూర్త స్వామి సెల్వొందెడిన్.

తా. ఇంపై, తెల్లనై యొప్పుచిఱునవ్వుచే నివ్వటిలునదియు, మన్మథవికార ముచె చలించునదియు, గోపబాలికలగుబ్బచన్నులందుఁ జూడ్కులు నెఱపుచుండునది యునగు ప్రభుండగుకృష్ణునితామరవంటి మొగము సర్వోత్కృష్టమై విలసిల్లుఁగాక.

శ్లో॥ అలసవిలసన్ముగ్ధస్నిగ్ధస్మితం వ్రజసున్దరీ
మదనకదనస్విన్నం ధన్యం మహద్వదనామ్బుజమ్।
తరుణమరుణజ్యోత్స్నాకార్త్స్న్యస్మితస్నపితాధరమ్
జయతి విజయశ్రేణీ మేణీదృశాం మదయన్మహః॥ 57

టీ. అలస. స్మితం-అలస=మందమైనదియు, విలసత్ = ప్రకాశించుచున్న దియు, ముగ్ధ=సుందరమైనదియు, స్నిగ్ధ=స్నేహముతోఁగూడినదియు-లేక నిద్దపుమె ఱుఁగులుగలదియు, అగు, స్మితం=చిఱునవ్వుగలదియు, వ్రజ స్విన్నమ్-వ్రజసున్దరీ =గొల్ల చెలువలతోడి, మదనకదన=మన్మథయుద్ధముచేత-రతిక్రీడచేత, స్విన్నం= చెమర్చినదియు, ధన్యం=కృతార్థమైనది-నిరుపాధికసుందరమైనదియు, తరుణ=లేఁత యైనదియు-ఎలపరువముతోఁ గూడినదియు, అరుణ...ధరం-అరుణ=ఎఱ్ఱని, జ్యో త్స్నా=వెన్నెలయొక్క, కార్త్స్న్య = అంతయునైన-ఎఱ్ఱనివెన్నెలపెంపుసొంపా రుచున్న. స్మిత=చిఱునగవుచేత, స్నపిత=తడుపఁబడిన, అధరం=మోవిగలదియు- వ్రజసుందరీమదనకదనమునందుఁ గలిగినపలుగంట్లచే మోవి యెఱ్ఱనికాంతులు మఱి యు నినుమడింపఁగా దానిపైఁబొలసినచిఱునవ్వు, తెలుపు మాని యెఱ్ఱనై యెఱ్ఱని వెన్నెలవలెఁ బ్రకాశించినదనుట-తెల్లనిచిఱునవ్వును ఎఱ్ఱగా మార్చునంతటియెఱ్ఱని కాంతి పెదవికిఁ గలిగించుటకై యందు దంతక్షతములు మిక్కిలిగా నుండు

ననియు దానిచే గోపికలతోడి మదనకదనము మిక్కిలి గాఢమైనదనియు, కావుననే యట్టిరతిశ్రమముచే నలఁగిచెమర్చిన ముఖమును 'ధన్యం' అన్నాఁడనియు తెలియునది. ఇట్టిదియు, మహః=తేజోరూపమైనదియు - తేజోమయమైనదిగావున కేవలతేజమని చెప్పినాఁడు, ఇట్టిదగు, మహ . మ్బుజమ్-మహత్=గొప్పదైన, వదన+జమ్=మోముఁదామర-కృష్ణుని తామరవంటిమొగ మనుట-ఇట, 'వ్రజసున్దరీ' అను వ్యావర్తకముచే కృష్ణుని గ్రహించునది. ఏణీదృశాం=(లేడివంటి కన్నులు గల) స్త్రీలయొక్క, విజయ శ్రేణీం=గెలుపులవరుసను-ఇచట, 'విజయ' మనఁ గార్యసిద్ధిగావున-కోర్కులయొడఁగూడుట యగును. కనుక వరుసఁగా వారి కోర్కులెల్ల నొడఁగూడుటను, మదయన్=మదింపఁజేయుచు-అతిశయింపఁజేయుచు-వారికోర్కులను మీఁదుమిక్కిలి యొడఁగూర్చుచుననుట, లేక 'విజయి శ్రేణీమేణీదృశామ్' అని పాఠము గ్రహించినచో, విజయి=జయశీలమైనదియు - సర్వాతిశాయియైనదియు, ఏణీదృశామ్=స్త్రీలయొక్క, శ్రేణీం=సమూహమును, మదయత్=మదింపఁజేయుచున్నదియు - మరులుగొనఁజేయునది యని యర్థము. ఇట్టిదగుచు, జయతి=సర్వోత్కర్షముతో వర్తించుచున్నది.

మ. పొగరుంగెంపులసొంపు నింపులలితంపుం దేటకెమ్మోవిపై
 సొగసున్నిద్దపుఁదళ్కు లేనగవుమోసుల్ మీఱ బృందావనీ
 మృగనేత్రాసురతశ్రమాంబుకణికాకమ్రద్వానాబ్జంబుతోఁ
 జిగురుంబోండ్ల విరాళిఁ గొల్పురసికుం డే సేవించి భావించెదన్. 57

తా. సొగసై ప్రకాశించుచున్న చిఱునగవుతోఁ గూడి, గొల్లచెలువలతోడి రతిక్రీడలచే చెమర్చి, యింతింతనరానిసొంపు పెంపు గులుకుచు, ఎలపరువంపుమురువు మీఱ, చిఱునవ్వు పొలసి యెఱ్ఱనివెన్నెలవలెఁ జెన్నారుచున్నకెమ్మోవి గలిగి, చూచుస్త్రీలకుఁ గోరినకోర్కులు అవ్వారిగాఁ దీర్చు నట్టికృష్ణముఖారవిందము సర్వోత్కర్షముతో వర్తించుఁగాక.

శ్లో॥ రాధాకేళికటాక్షవీక్షితమహావక్షఃస్థలీమణ్డనా
 జీయాసుః పులకాఙ్కురా స్త్రిభువనస్వాదీయస స్తేజసః।
 క్రీడాన్తప్రతిసుప్తదుగ్ధతనయాముగ్ధావబోధక్షణ
 త్రాసారూఢదృఢోపగూహనమహాసామ్రాజ్యసాన్ద్రశ్రియః॥ 58

టీ. త్రిభువనస్వాదీయసః-త్రిభువన=ముల్లోకములకును, స్వాదీయసః=మిక్కిలి యాస్వాదింపఁదగినదై-మిక్కిలి యానందముతో అనుభవింపఁదగినట్టి, తేజసః=శ్రీకృష్ణాఖ్యతేజస్సుయొక్క, రాధా మణ్డనాః-రాధా=రాధాదేవియొక్క, కేళి=విలాసప్రయుక్తమైన, కటాక్ష=కడగంటిచూపులచేత, వీక్షిత=చూడఁబడిన, మహావక్షఃస్థలే=గొప్పదైనఱొమ్ముప్రదేశమునకు, మణ్డనాః = అలంకారములైన వియు-రాధ, కృష్ణుఁడు మఱియొక స్త్రీని గూడెనో లేదో తెలియుటకై అతనిఱొ

మ్మున మకరికాపత్త్రాదులు అంటియున్నవా యని కడగంటి చూడని వానివలె విలాసముగా చూచినదనియు, ఆకడగంటిచూడ్కులచే కృష్ణునికి మరులు గలిగి గగ్గురుపాటు వగా అది యాతని విశాలవక్షమునకు ఒక యలంకారముగా నుండెననియు భావము, ఇట్టివియు, క్రీడాన్త శ్రియః-క్రీడా + అన్త=రతికేళికడపట-రతిక్రీడ సలిపి యాలసి కడపట, ప్రతిసుప్త=నిద్రించిన, దుగ్ధతనయా=(పాలసముద్రుని కూఁతురైన) లక్ష్మీదేవియొక్క-లక్ష్మీరూపయైన రుక్మిణీదేవియొక్క, ముగ్ధ=మనోహరమైన, అవబోధ-మేలుకనుటయొక్క, క్షణ=క్షణమందలి, త్రాస=బెదరుచేత, ఆరూఢ=కలిగిన, దృఢ=గాఢమైన, ఉపగూహన=ఆలింగనము నెడి, మహాసామ్రాజ్య=సమ్రాట్టునకుఁ గల నిరతిశయమైన భోగవైభవముచేత నని యర్థము, సాన్ద్ర=మఱియు దట్టమైన, శ్రియః=సమృద్ధిగలవియును,-రుక్మిణీదేవి రతిక్రీడ సేసి యాలసి నిద్రించి తిరిగి మేలుకొనునప్పుడు గయ్యాళిరాధను జూచి బెదరి కృష్ణుని బిగ్గఁ గౌఁగిలించుకొన్న దనియు ఆబిగికౌఁగిలి మహాసామ్రాజ్యమువలె నిరతిశయసుఖావహమైనదనియు, అట్టి సుఖపారవశ్యముచేత మున్నుగలిగిన గగ్గురు మీఁదుమిక్కిలి దట్టముగా అలముకొన్నదనియు భావము. ఇచట ‘దృఢోపగూఢగహనాః సామ్రాజ్య’ అనియు ‘దృఢోపగూహనఘనాః సామ్రాజ్య’ అనియు పాఠాంతరములు తఱుచుగా చూపట్టుచున్నవి. అప్పుడు దృఢ + ఉపగూఢ = బిగికౌఁగిలిచేత, ఘనాః=మిక్కిలియైనవియు అని యర్థము. ‘సామ్రాజ్య.. శ్రియః’ అనుటకు-సామ్రాజ్య=సామ్రాజ్యముయొక్క, సాన్ద్ర=దట్టమైన, శ్రియః=సంపదగలవియు-అనఁగా రాధకటాక్షములచే మొలకొత్తి రుక్మిణి బిగికౌఁగిలిచేత మిక్కుటమైన పులకలు కృష్ణునికి సామ్రాజ్యముసొంపు పెంపువలె నుండెనని యర్థము. అయినను ఈపాఠము లంతగా కవిహృదయములుగావనితోఁచెడి. ‘దృఢోపగూహన ఘనస్వారాజ్య’ అనిగాని ‘దృఢోపగూఢగహనస్వారాజ్య’ అనిగాని యుండునని తోఁచెడిని. ఇట్టివైన, పులక + అఙ్కురాః = గగ్గురుమొలకలు, జీయాసుః=సర్వోత్కృష్టములై వర్తించుఁగాక

మ. రతికేళిం దమి దీఱఁగా నలసి నిద్రం జెంది స్వప్నంబుచే
నతిభీతిన్ రమ కౌఁగిలింప నిబిడంబై రాధికాపాంగవీ
క్షితవక్షఃస్థలనిస్తులాభరణమై చెన్నొందు రోమాంచసం
తతి సామ్రాజ్యరమానుభూతిపరమానందాకృతిన్ శౌరికిన్. 58

తా. రాధ కులుకుఁగడకంటిచూడ్కులతోఁ జూచుచున్న వెసందమ్మునకు అలంకారమువలె పొలుపుగూర్చునవియు, క్రీడించి యలసి నిద్రించినరుక్మిణీదేవి మేలుకాంచి రాధను చూచి వెఱచి బిగ్గఁ గౌఁగిలించుకొనఁగా దానిచే మిక్కిలి దట్టములైనవియు, కావుననే మహాసామ్రాజ్యసంపద యిచ్చినట్లు మితిమీఱినసుఖము గూర్చునవియు నై, ముల్లోకములకును ఇంపుగూర్చుచున్న తేజస్స్వరూపమైనశ్రీకృష్ణునికిఁ గలిగిన పులకాంకురములు సర్వోత్కృష్టములై వర్తించుఁగాక.

శ్లో॥ స్మితస్నుతసుధాధరా మదశిఖణ్డిబర్హాఙ్కితా
విశాలనయనామ్బుజా వ్రజవిలాసినీవాసితాః।
మనోజ్ఞముఖపఙ్కజా మధురవేణునాదద్రవా
జయన్తి మమచేతస శ్చిర ముపాసితా వాసనాః॥ 59

టీ. స్మిత...ధరాః—స్మిత=చిఱునవ్వు అనెడి, స్నుత=కాఱిన, సుధా=అమృతముగల, అధరాః=మోవికలవియు - అమృతమువలె అతిభోగ్యమై తొలఁకుచున్న చిఱునవ్వు పెదవియందుఁగలవియనుట, మద..కితా - మద=మదముగల, శిఖణ్డి=నెమిలియొక్క, బర్హా=పురిచేత, అఙ్కితాః=గుఱుతిడఁబడినవియు - చెరువుకొన్న నెమిలిపురి గుఱుతుగాఁ గలవియనుట, విశాల .మ్బుజా-విశాల=వెడలుపైన, నయన+అమ్బుజాః=కన్నుఁదామరలుగలవియు, వ్రజ ..వాసితాః-వ్రజ=వ్రేపల్లెయందలి, విలాసినీ=కులుకులాండ్రయందు - గొల్లచెలువలందు, వాసితాః = వసింపఁజేయఁబడినవియు-గొల్లచెలువలయందే మరగి యెప్పుడు మెలఁగుచుండునవియనుట, మనో...కజాః-మనోజ్ఞ=మనోహరమైన, ముఖపఙ్కజాః=మోముఁదామరగలవియు, మధుర ..ద్రవాః-మధుర=తీయనైన, వేణునాద=పిల్లఁగ్రోవిరవళియనెడి, ద్రవాః=ఒలుఁకుచున్నరసము గలవియు-వేణుధ్వనియనెడి తేనియద్రవ మొలుకుచున్నవియనుట, చిరం=బహుకాలము, ఉపాసితాః=కొలువఁబడినవియు, ఇట్టివగు, మమ=నాయొక్క, చేతసః=మనస్సుయొక్క, వాసనాః=సంస్కారములు - పూర్వ మనుభవించినవానిని ఇప్పుడు స్మరించుట వాసనయనబడును, అట్టివాసనలు, జయన్తి=సర్వోత్కృష్టములై వర్తించుచున్నవి. ఆవాసనలు, 'చిరముపాసితాః' బహుకాలము ఉపాసింపఁబడినవి-బహుజన్మములనుండి ఉపాసింపఁబడుచున్నవి. ఇట్లు పూర్వజన్మములు పెక్కిట నుపాసింపఁబడినవి-అనఁగా అనుభవింపఁబడినవిగాన, ఆయనుభవముచే ఇప్పుడు తమంతట నామనస్సుయొక్క స్మరణమునకు వచ్చుచున్నవి. చిఱునవ్వుదొలఁకుమోవి, చెరివిన నెమిలిపురి, వెడఁదకన్నులు, గొల్లచెలువలతోడి యెడతెగనిగోష్ఠి, సొగసైనమోముఁదామర, తీయఁగా నొలుకుచున్నపిల్లఁగ్రోవిరవళి, అను నివియె పూర్వము చిరకాలమనుభవింపఁబడినవి. కావున నవి యిప్పుడు వాసనలై నాస్మరణమునకు వచ్చుచున్నవి యని యర్థము. పూర్వజన్మములందు శ్రీకృష్ణునివిగ్రహసౌందర్యాదులను ధ్యానము సేయుటచే నవి యిప్పుడు ఆవాసనాబలమున నామనస్సున గోచరించుచున్నవి ఇట్లు గోచరించుభాగ్యము చిరకాల ముపాసించుటచేఁ గలుగునదే కాని సులభముగాఁ గలుగునది కాదనుట.

చ. చెలు వగుమోముతోఁ దళుకుఁజెక్కులతో మధురాధరంబుతో
సులువగునవ్వుతో సొలపుఁజూపులతో వ్రజబాలికాళితో

లలితకలాపభూషణవిలాసముతోఁ మురళీరవంబుతోఁ
బలుమఱు మీఱుఁ గాక మధుభంజనవాసన లెల్లదిక్కులన్. 59

తా. అమృతమువలె చిఱునవ్వు దొలఁకుచున్న మోవియు, మత్తిల్లిన నెమిలిపురి సుఱుతుగా చెరువుకొనుటయు, విశాలములైన కన్నులును, గొల్ల చెలువలతోడి రొండ తెగనికూడికయు, సొగసైనమోముఁదామరయు, తీయనిద్రవమువలె నొలుకుచున్న వేణునాదమును పూర్వము బహుకాలము మనస్సున ధ్యానించి యనుభవించినబలమున నిప్పుడు నాస్మరణమునకు వచ్చుచున్నవి.

శ్లో॥ జీయా దసౌ శిఖిశిఖణ్డకృతావతంసా
సాంసిద్ధికీ సరసకాన్తిసుధాసమృద్ధిః ।
యద్బిన్దులేశకణికాపరిమాణభాగ్యః
సౌభాగ్యసీమపద మశ్నుతి పఞ్చబాణః ॥ 60

టీ. ఇచట 'సరసకాన్తిసుధాసమృద్ధిః' అనునది కర్త, పఞ్చబాణః = మన్మథుఁడు, యత్ ..భాగ్యః- యత్=దేనియొక్క - ఏసరసకాంతిసుధాసమృద్ధియొక్క యనుట, బిన్దు=బిందువుయొక్క, లేశ=కణముయొక్క, కణికా = సూక్ష్మావయవముయొక్క, పరిమాణ=కొలఁదిగల, భాగ్యఃసః = భాగ్యముగలవాఁడగుచు- సౌభాగ్య .. పదమ్- సౌభాగ్య=సౌందర్యముయొక్క, సీమ=పొలిమేర యైన, పదం=స్థానమును, అశ్నుతి=పొందుచున్నాఁడో- ఏసరసకాంతిసుధాసమృద్ధియందలి యొక చిన్న బిందువులోని కణికయంతమాత్రము లభించినభాగ్యముచేత మన్మథుఁడు సౌందర్యముయొక్క పొలిమేరను అందినాఁడో - అనఁగా ఎనలేనిసౌందర్యమును జెందినాఁడో, శిఖి . తంసా- శిఖి=నెమిలియొక్క, శిఖణ్డ=పురిచేత, కృత=చేయఁబడిన, అవతంసా=శిరోభూషణము గలదియు, సాంసిద్ధికీ = స్వభావసిద్ధమయినదియు - స్వాభావికముగా తోఁచుచున్నదియు అగు, అసౌ=ఈ, సరస ..సమృద్ధిః-సరస = రసయుక్తమైన, కాంతి=కాంతియనెడు, సుధా=అమృతముయొక్క, సమృద్ధిః = పెంపు-అమృతమువలె అతిభోగ్యమై సరసమై యొప్పుకాంత్యతిశయ మనుట-ఇట్టి కాంత్యతిశయరూపమైన శ్రీకృష్ణుఁడని భావము, జీయాత్=సర్వోత్కృష్టమై వర్తించుఁగాక. శ్రీకృష్ణుఁడు అతిభోగ్యమైన కాంత్యతిశయమే స్వరూపముగాఁ గలవాఁడు గాన అట్టికాంత్యతిశయముగానే చెప్పఁబడినాఁడు. అతనికాంతిసమృద్ధియందలి ఒక్క 'బిన్దులేశ' చిన్నబొట్టులోని 'కణికా' సూక్ష్మాంశమంత పొందునట్టి భాగ్యమును మన్మథుఁడు పడసినవాఁడై ముల్లోకములందును ఎనలేని సౌందర్యమునకు ఉపమాభూతుఁడైనాఁడు. ఇంక అట్టి 'కణిక' లెన్నియో చేరి యొకబిందువు కాఁగా అట్టిబిందువులెన్నియో చేరఁ గలిగిన యా 'సరసకాంతిసమృద్ధి'యొక్క సౌందర్యవిభవమును ఇంతంతని కొలఁది పెట్ట నశక్య మని భావము.

మ. అవతంసం బగుపింఛదామకము సెక్కల్వాంగం బ్రభాసంపదు
వ్వవలీలామృతధార లెల్ల దెసలన్ భాసిల్లఁ ద్రైలోక్యమో
హావిహారాస్పదరూపధేయసుకుమారాంశప్రభావంబులో
లవమాత్రం బొదవన్ మరుండు జగమెక్కల్లం గెల్చు లీలాగతిన్. 60

తా. నెమిలిపురి శిరోభూషణముగాఁ గలిగి, స్వభావసిద్ధమై యమృతమువలె నతిభోగ్యమై తోఁచుచున్న కృష్ణరూపమైన కాంత్యతిశయము సర్వోత్కృష్టమై వర్తించుఁగాక. ఆకాంత్యతిశయమందలి యొక్క చిన్నబిందువులోని యతిసూక్ష్మాంశమును బొందునట్టి భాగ్యమును లభించినవాఁడై మన్మథుఁడు ముల్లోకములందు సాటిలేని సౌందర్యము గలిగినవాఁడయ్యె నిఁక నాకాంత్యతిశయరూపమైనశ్రీకృష్ణ సౌందర్యాతిశయము నెంతని చెప్పవచ్చు!

శ్లో॥ ఆయామేన దృశో ర్విశాలతరయో రక్షయ్య మార్ద్రస్మిత
చ్ఛాయాధర్షితశారదేన్దులలితం చాపల్యమాత్రం శిశోః।
ఆయాసా నపరాన్విధూయ రసికై రాస్వాద్యమానం ముహు
ర్జీయా దున్మదవల్లవీకుచభరాధారం కిశోరం మహః॥ 61

టీ. విశాలతరయోః=మిక్కిలి వెడల్పులైన, దృశోః=కన్నులయొక్క, ఆయామేన=పొడవుచేత, అక్షయ్యమ్=క్షయరహితమేనదియు, ఎన్నఁడు తఱుఁగక పయింబయి వెడఁదలై కన్నుపట్టుచున్నవాలుఁగన్నులు గలది యనుట, ఆర్ద్ర. లలితం- ఆర్ద్ర=సరసమైన, స్మిత=చిఱునగవుయొక్క, ఛాయా=కాంతిచేత, ధర్షిత=తిరస్కరింపఁబడిన, శారద=శరత్కాలసంబంధియైన, ఇన్దు=చంద్రునియొక్క, లలితమ్=ఒప్పిదము గలదియు - శరత్కాలమునందలి చందురుఁడు మిక్కిలి తెల్లనై ప్రకాశించుచు గాన 'శారదేన్దు' అనంబడియె. అట్టిచంద్రునిఁ గూడ తిరస్కరించునంత తెల్లనై యాహ్లాదకరమైన చిఱునవ్వు గలది యనుట, శిశోః=బాలునియొక్క, చాపల్యమాత్రం=చపలత్వమాత్రమేయైనదియు-పైకి బాలునివలె కనఁబడుచున్నదైనను బాలునికిఁ గల లక్షణములు లేవు; కాని, బాలునిచపలత్వ మొకటి మాత్రమే పరిపూర్ణముగాఁ గలిగి యున్న దనుట. రసికైః=రసజ్ఞులచేత - సహృదయులైన విద్వాంసులచేత ననుట, అపరాన్=ఇతరములైన, ఆయాసాన్=ప్రయాసములను, విధూయ=ఎగఁజిమ్మి, ముహుః=మాటిమాటికిని, ఆస్వాద్యమానం=ఆస్వాదింపఁబడుచున్నదియు-దీనిభోగ్యతను దెలిసిన రసికులు దీనిని ఆస్వాదించుచు దానిచే నితరములైన సకలకష్టములను మాలి సుఖముగా నుందు రనుట-సమస్తకష్టములను దూలించునంతభోగ్యమై యాస్వాదింపఁబడుచున్న దని యర్థము, ఇట్టిదియు, ఉన్మద
..భారం-ఉన్మద = మత్తిల్లిన-యౌవనముచే మదించిన, వల్లవీ=గోపికలయొక్క,

కుచభర=గుబ్బల పెంపే-ఉబ్బుగుబ్బలే, ఆధారం=ఆశ్రయముగాఁ గలదియు-యౌవన
వతులైన గోపికల కుచాభోగము నెప్పుడు ననుభవించుచు వర్ధిలుచుండునది యనుట,
గోపికల కుచభరమే దీనికి 'ఆధార' ఆధార మనుటచే తదనుభవమే దీనికి బ్రతుకుఁ
దెరువువలె నున్నదనియు నందే యిది మగ్నమై యుండుననియు తెలియునది, ఇట్టి
దియు, కిశోరం=బాల్యమైనదియు, అగు, మహః=శ్రీకృష్ణాఖ్యతేజము, జీయాత్ =
సర్వోత్కృష్టమై వర్తించుఁగాక.

ఉ. క్రొన్ననఁబోండ్లు గబ్బివలిగుబ్బల నానుచు గారవింపఁగా
వెన్నెల నవ్వునవ్వు లరవిందముచందముఁ గ్రించుసేయువా
ల్గన్నులు బాల్యచాపలవిలాసము మీఱ రసజ్ఞలోక మీ
యన్నియు బుజ్జగింపహృదయంగమమైన వెలుంగుఁ గాంచెదన్.61

తా. వాలుఁగన్నులు నిడివియై మిక్కిలియు బెడఁగు నూప, శరత్కాలపుఁ
జంద్రునికన్న మిక్కిలివన్నె గులుకుచిఱునవ్వు మీఱ, శిశువయ్యు తదీయచాపల్య
మొకటి మాత్రమే నెఱుకఁ గలిగి నిజమునకు తక్కిన శైశవలక్షణము లేవియు లేక
ప్రౌఢునివలె వర్తించుచు, రసజ్ఞులకు మిక్కిలి యాస్వాద్యమై సకలకష్టములను బరి
హరింపఁజేయుచు, యౌవనంపుమత్తు గలగొల్లగుబ్బెతలయుబ్బుగుబ్బలయందే యెప్పుడు
మరగియుండు కృష్ణాఖ్యమైన చిన్నితేజము సర్వోత్కృష్టమై వర్తించుఁగాక.

శ్లో॥ స్కన్ధావారసదో వ్రజః కతిపయే గోపా స్సహాయాదయః
స్కన్ధాలమ్బిని వత్సదామ్ని ధనదా గోపాఙ్గనాః స్వాఙ్గనాః
శృఙ్గారా గిరిగైరికం శివ శివ శ్రీమన్తి బర్హాణిచ
శృఙ్గగ్రాహికయా తథాపి తదిదం ప్రాహు స్త్రిలోకేశ్వరమ్.62

టీ. వ్రజః=గొల్లపల్లె, స్కన్ధావారసదః-స్కన్ధావార = పాళెముయొక్క,
సదః=ఆస్థానమండపము-మంచివాసస్థల మయినను లేదనుట, గోపాః=గొల్లవాండ్రు,
సహాయ+ఆదయః=సహాయులు మొదలయిన వారు-చతురంగబలములును గొల్లవాం
డ్రె యనుట - పరివారసంపత్తియు గొప్పది లేదనుట, వత్సదామ్ని=దూడపలుపు,
స్కన్ధా+ఆలమ్బిని=మూఁపును ఆశ్రయించి యుండఁగా, ధనదాః=పన్నిచ్చువారు
-మూఁపున వ్రేలుచున్న దూడపలుపే రాజదండము. దానిని జూచియె గొల్లలు
పన్నిచ్చుచున్నారనుట. దీనిచే పరికరసంపత్తియు లేదనుట, గోప+అఙ్గనాః=
గొల్లచెలువలు, స్వ+అఙ్గనాః=తనస్త్రీలు - మంచియిల్లాండ్రును లేరనుట, శృఙ్గా
రాః=అలంకారములు, గిరిగైరికం=కొండయందలి గైరికధాతువులు, శ్రీమన్తి=
కాంతిగలిగిన, బర్హాణిచ=నెమిలిపురులును, మంచిసొమ్ములును లేవనుట, శివశివ=
శివశివా-ఇది సంతాపార్థకము. మంచివసతియు సహాయాదిసంపత్తియు సొమ్ములును

ఏమియును లేవేయని సంతాపము, తథాపి=అట్లయినను, శృంగగ్రాహికయా=స్వల్ప గ్రహణముచేత, తత్=ఆ-ప్రసిద్ధమైన, ఇదం=దీనిని-ఈకృష్ణుని అనుట, త్రిలోక + ఈశ్వరమ్=ముల్లోకములకు నియామకునిగా, ప్రాహుః=పెద్దలు చెప్పెదరు. వసిం చుట మంచిస్థలము మొదలయినవి లేనిదరిద్రుని త్రిలోకాధిపతిగాఁ జెప్పెద రనుట.

ఉ. బాలిశు లైనగోపకులు ♣ బంధులు పాళెము గొల్లపల్లె ము
త్యాలసరాలు దామెనలు ♣ దారలు గోపిక లంగరాగముల్
శైలవిటంకధాతువులు ♣ చారువిభూషలు పింఛదామముల్
పోలిన నైన విష్ణుఁ డని ♣ బుద్ధి నెఱుంగుదు రెల్లపెద్దలున్. 62

తా. గొల్లపల్లె పాళెపట్టు. దూడపలుపులు దాల్చియున్నకొందఱు గొల్లవాండ్రే సహాయులు మొదలైనవారును పన్నిచ్చువారును. గొల్లచెలువలు స్వభార్యలు. కొండయందలిధాతువులును నెమిలిపురులును అలంకారములు. శివశివా! ఇట్లు అన్నిట మిక్కిలికొఱంత గలిగి యుండినను కృష్ణుని ముల్లోకములకును అధిపతి యని పెద్దలు చెప్పెదరు. ఇ దేమి ఆశ్చర్యము!

శ్లో॥ శ్రీమద్బర్హిశిఖణ్డమణ్డనజుషే శ్యామాభిరామత్విషే
లావణ్యైకరసావసిక్తవపుషే లక్ష్మీసరఃప్రావృషే।
లీలాకృష్టరసజ్ఞధర్మమనసే లీలామృతస్రోతసే
కేవా నస్పృహయన్తి హన్త మహసే గోపీజనప్రేయసే. 63

టీ. శ్రీ...జుషే-శ్రీమత్=కాంతి గల, బర్హిశిఖణ్డ = నెమిలిపురి యనెడి, మణ్డన=సొమ్మును, జుషే=పొందినదియు, శ్యామ .త్విషే-శ్యామ-నల్లనైన, అభిరామ=మనోహరమైన, త్విషే=కాంతి గలదియు, లావణ్య .. వపుషే-లావణ్య=ముత్తెపుతేటవంటి నిగనిగనికాంతి యనెడి, ఏక=ముఖ్యమైన-కేవలమైన, రస=రసముచేత, అవసిక్త=తడుపఁబడిన, వపుషే=శరీరముగలదియు-శుద్ధలావణ్యమయమైన శరీరముగలదియనుట, లక్ష్మీ ..ప్రావృషే-లక్ష్మీ=లక్ష్మియనెడు, సరః=సరస్సునకు, ప్రావృషే=వర్షర్తువైనదియు-వర్షర్తువుచేత సరస్సు ఎట్లు రసపూరితమై అతిశయిల్లునో యట్లే దీనిచేత లక్ష్మీదేవియు శోభాపూరితయై యతిశయించు ననుట, లీలా ...మనసే-లీలా = విలాసముచేత, ఆకృష్ట=ఆకర్షింపఁబడిన, రసజ్ఞ=రసికులైన విద్వాంసులయొక్క, ధర్మ=ధర్మప్రధానములైన, మనసే=మనస్సులు గలదియు-రసికు లగు ధార్మికులమనస్సులను లీలచేతనే హరించునది యనుట, లీలా ..స్రోతసే-లీలా=విలాసమనెడి, అమృతస్రోతసే=అమృతప్రవాహమైనదియు - అమృతమువలె అత్యంతభోగ్యమై ప్రవాహమువలె అవిచ్ఛిన్నమై యొప్పులీలలు గలది యనుట, గోపీ ..ప్రేయసే-గోపీజన = గోపస్త్రీసమూహమునకు, ప్రేయసే=ప్రియతరమైనదియు,

అగు, మహసే=శ్రీకృష్ణాఖ్యతేజముకొఱకు, కేవా=ఎవ్వరు, నస్పృహయన్తి=ఆస గొనరు-అందఱును ఆశింతురే యనుట, హన్త=ఆశ్చర్యము.

శా. లావణ్యామృతసీముఁ గన్దళితలీలారాము లక్ష్మీసరః
పారిప్లవ్యర్ధాము నితాంతసంయమితబర్హశ్రీసముద్దాము రా
గావిర్భూతవయోభిరాము విలసద్ధారాధరశ్యామునిన్
సేవింపన్ మదిఁ గోరరే రసికు లాకసీమాఖిలప్రేమునిన్. 63

తా. నిగనిగలాడు నెమిలిపురిని సొమ్ముగాఁ జెరువుకొని, నల్లనై సొగసుగలు కుమేనికాంతి మీఱ, లావణ్యరసమునఁ దోఁగినమేనితో, వర్షాకాలము కొలఁకును అతిశయింపఁజేయునట్లు లక్ష్మీదేవికి శోభావిషయముగూర్చునదై, లీలచేత రసజ్ఞులైన ధార్మికులహృదయముల నాకర్షించుచు, అత్యంతభోగ్యములై యెడతెగనిలీలలు గలిగి, గోపస్త్రీలకు మిక్కిలి ప్రియమై యొప్పుశ్రీకృష్ణాఖ్యతేజమును ఔరా! ఎవ్వరు గోరరు?

అవ. ఆనందపారవశ్యమునందుఁ జూపట్టుకృష్ణుని నెమ్మొగమును వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ ఆపాటలాధర మధీరవిలోలనేత్ర
మామోదనిర్భరిత మద్భుతకాన్తిపూరమ్।
ఆవిఃస్మితామృత మనుస్మృతిలోభనీయం
మాముద్రితానన మహో మధురం మురారేః॥ 64

టీ. ఆపాటల + అధరమ్-ఆపాటల=అంతట నెఱ్ఱనైన, అధరమ్=మోవి గల దియు-గోపికలదంతక్షతములచే మీఁదు మిక్కిలి యెఱ్ఱనైనపెదవి గలది యనుట. అధీర . నేత్రమ్ - అధీర=బెదరుగల, విలోల=చంచలమైన, నేత్రమ్=కన్నులు గల దియు-బెళుకుఁగన్నులు గలదియు—కన్నుల మఱింత బెళుకు మీఱ గోపికలను గాంచుచున్నది యనుట-'విలోల' శబ్దమే చాలియుండఁగా 'అధీర' యనియు చంచలత్వమునకై కూర్చుట, బెళుకులు మీఁదుమిక్కిలి యయ్యె నని తెలుపుటకుఁగా తెలియు నది, ఆమోదనిర్భరితమ్-ఆమోద=ఆనందముచే, నిర్భరితమ్=నిబ్బరము గావింపఁబడి నదియు-నిర్భరమైనయానందము గలదియు, అద్భుత ..పూరమ్—అద్భుత=ఆశ్చర్య కరమైన, కాంతిపూరమ్=కాంతివెల్లువ గలదియు - ఆశ్చర్యమగుకాంతి వెల్లిగొను చున్నది యనుట, ఆవిః ..మృతమ్ - ఆవిః=ఆవిర్భవించుచున్న, స్మిత + అమృతమ్=అమృతమువంటి చిఱునగవు గలదియు, చిఱునవ్వు అమృతమువలె తోఁచు చున్నదియనుట, మధురం = సుందరమైనదియు అగు, మురారేః=కృష్ణునియొక్క,

ఆముద్రిత + ఆననమ్-ఆముద్రిత=కొంచెము మోడ్పఁబడిన-కొంచెము అరమోడ్పుఁగ
న్న గల, ఆననమ్=మొగము, అనుస్మృతిలోభనీయమ్-అనుస్మృతి=ఎడతెగనిస్మరణ
మునకు, లోభనీయమ్=మిక్కిలి యాసింపఁదగినది-నాస్మరణము ఎడతెగక మిక్కిలి
కోరుచున్నది యనుట-ఎడతెగక మిక్కిలి స్మరించు చుండునట్లు నాకు ఆసగొలుపు
చున్నది యని భావము, అహో=ఆశ్చర్యము. ఇందు 'ఆపాటలాధర' మనుటచే
గోపికలతోడి గాఢరతిక్రీడ సూచితము కావుననే, 'ఆమోదనిర్భరిత' మై 'అవిఃస్మి
తామృత' మై మొగము, 'ఆముద్రిత' మైనది అని యానందపారవశ్యపు అరచొ
క్కు మొగమునకుఁ జెప్పినాఁడు. 'ఆముద్రిత' అని నిద్రాపరముగా గ్రహించినయె
డల 'అధీరవిలోలనేత్ర' మనుటయు 'అవిఃస్మితామృత' మనుటయుఁ జెల్లదు.
కనుక 'ఆమోదనిర్భరిత' మనుచో 'ఆమోద' శబ్దమునకు పరిమళపరముగా గ్రహిం
చుటకన్నను ఆనందపరముగా గ్రహించుటయే సరస మని తెలియునది.

మ. అతులానందరసామృతార్ణవ మపాంగాభంగరంగత్తరం
గతతిం బొంగుచుఁ గెంపుమోవి నరిదాఁకం దత్సుధాబిందువుల్
స్మితలీలన్ విలసిల్లె నంచు జనముల్ చిత్తంబులన్ మెచ్చున
ద్భుతశృంగారరసైకముద్రితముఖాంభోజున్ హరిం గొల్చెదన్.

తా. గోపికారతిక్రీడ సలిపి వారలపలునొక్కులచే మఱింతయెఱుపెక్కిన
కెమ్మోవి గలిగి మిక్కిలి బెళుకులగు కన్నులతో వారలయొఱపులం జూచుచు,
మిక్కిలికాంతి వెల్లిగొలుపుచు, అమృతమువలె చిఱునవ్వు దొలఁకుచుండఁగా,
నిబ్బరమైనయానందమున అరచొక్కు గలిగియున్నకృష్ణునిముద్దుసెమ్మొగమును మా
టికి స్మరించుచుండునట్లు నామనస్సు మిక్కిలి గోరుచున్నది.

శ్లో॥ జాగృహి జాగృహి చేత శ్చిరాయ చరితార్థతా భవతః।
అనుభూయతా మిద మిదం పురఃస్థితం పూర్ణనిర్వాణమ్॥ 65

టీ. హేచేతః=ఓమనసా, భవతః=నీకు, చిరాయ=చిరకాలమునకు, చరి
తార్థతా=కృతార్థత్వము, కలిగినదని శేషము. జాగృహి=మేలుకనుము, జాగృహి
=మేలుకనుము-చిరకాలముగా నున్న నీమోహమును విడువుమనుట-చరితార్థత్వ మె
ట్లనఁగా చెప్పుచున్నాఁడు, పురఃస్థితం=ముందున్న, ఇదం ఇదం=ఈయీ, పూర్ణని
ర్వాణమ్-పరిపూర్ణమైన మోక్షానందమును-కృష్ణరూపమైన పరిపూర్ణానందాతిశయ
మును అనుట, అనుభూయతామ్=అనుభవింపఁబడుఁగాక-అనుభవింపుమా యనుట,
పరిపూర్ణమోక్షసామ్రాజ్యమువలె నిరతిశయసుఖప్రదుఁ డగుటచే కృష్ణుఁడు పూర్ణని
ర్వాణ మని చెప్పఁబడినాఁడు. మనస్సు చిరకాలము కృష్ణుని ననుభవింపఁగోరి దుః
ఖమున మోహితమై యుండెనట. చిరకాలమునకు కృష్ణసాక్షాత్కారము దానికిఁ గలుగు
టచే అనుభవింపు మని కవి చెప్పినాఁ డని తెలియునది.

చ. వెనుకటి వేళలం దను భజించినజన్మశతంబులట్లు నేఁ
డును భ్రమ మానఁబోవక గడుం దెలివొందుము డెందమా చిరం
తనతపముల్ ఫలించి పురతఃస్థితి నున్నది కృష్ణరూప మై
యనవరతానుచింతనసుధారసవీచుల నోలలాడుమీ. 65

తా. ఓమనసా! నీవు చిరకాలమునకు కృతార్థమ వైతివి. ఇఁక మోహమును విడువుము. నిరతిశయమోక్షానందము కృష్ణరూపముగా నిదిగో ముందటఁ బొడసూపుచున్నది. దాని ననుభవింపుము.

శ్లో॥ చరణయో రరుణం కరుణార్ద్రయోః
కచభరే బహుళం విపులం దృశోః।
వపుషి మఞ్జుల మఞ్జనమేచకే
వయసి బాల మహో మధురం మహః॥ 66

టీ. చరణయోః=పాదములందు, అరుణం=ఎఱ్ఱనైనదియు - ఎఱ్ఱనియడుగులు గలదియు, కచభరే=సిగయందు, బహుళం=విస్తారమైనదియు-విస్తారములైనకురులు గలది యనుట, కరుణా + ఆర్ద్రయోః-కరుణా=దయచేత, ఆర్ద్రయోః=తడిసినవైన, నయనయోః=కన్నులయందు, విపులమ్=విశాలమైనదియు విశాలములై కరుణ దొలఁకుకన్నులు గలగియనుట, అఞ్జనమేచకే-అఞ్జన=కాటుకవలె, మేచకే=నల్లనైన, వపుషి=శరీరమునందు, మఞ్జులమ్=సొగసైనదియు - సొగసైననల్లనిమేను గలది యనుట, వయసి=వయస్సునందు-బాలం=పసిదైనదియు, అగు,మహః=కృష్ణాఖ్యతేజము, మధురం=మనోజ్ఞము, అహో=ఔరా-ఔరా యెంతమనోజ్ఞ మనుట.

ఉ. మేను ఘనాఘనప్రతిభ మించెను బాదపయోరుహంబు గెం
పూనె విలోల మయ్యెను దయోజ్జిత మయ్యెను గన్నుదోయి తే
జోనిధి యయ్యె హృత్సరసిశోభితుఁ డయ్యెఁ బురాణుఁ డయ్యె నో
రా! నెఱులందు నల్పు నెలప్రాయము గాంచుట వింత యెంతయున్.

తా. ఎఱ్ఱనియడుగులును, మిక్కిలియైన నెఱికురులును, విశాలములైన కరుణారస మొలుకుకన్నులును, కాటుకవలె నల్లనయిన మేనును, పసివయస్సును, సొగసైనదియు నై శ్రీకృష్ణాఖ్యతేజము ఔరా! వర్తించుచున్నది.

శ్లో॥ మాలాబర్హమనోజ్ఞకున్తలభరాం వన్యప్రసూనోక్షితాం
శైలేయద్రవక్లృప్తచిత్రతిలకాం శశ్వన్మనోహారిణీమ్।
లీలావేణురవామృతైకరసికాం లావణ్యలక్ష్మీమయీం
బాలాం బాలతమాలనీలవపుషం వన్దే పరాం దేవతామ్॥ 67

టీ. మాలా..భరాం-మాలా=దండగా నున్న, బర్హ= నెమలిపురులచేత-నెమలిపురులదండచేత ననుట-ఇదియె 'కబరకలితచఞ్చత్పిఞ్ఛదామాభిరామమ్' అని చెప్పఁబడినది కనుక, 'మాలాబర్హ' అనుటకు పూదండలచేతను నెమలిపురిచేతను, అనునర్థము సరసము కాదు, మనోజ్ఞ=సొగసైన, కున్తలభరామ్=కురుల అతిశయముగలదియు-మిక్కిలికురులు గలదనుట, వన్య...క్షితాం-వన్య=అడవియందుఁబుట్టిన, ప్రసూన=పువ్వులచేత,ఉక్షితాం=తడుపఁబడినదియు, శైలేయ...తిలకాం-శైలేయ=కొండధాతువిశేషములయొక్క, ద్రవ=ద్రవముచేత, క్లృప్త=కల్పింపఁబడిన, చిత్ర=విచిత్రమైన, తిలకాం=తిలకముగలదియు, శశ్వత్ హారిణీం-శశ్వత్=ఎప్పుడును, మనోహారిణీం=మనస్సును హరించుచుండునదియును, లీలా . రసికామ్-లీలా=విలాసార్థమైన, వేణురవ=వేణుధ్వని యనెడి, అమృత=అమృతమువిషయమై,ఏక=ముఖ్యముగా, రసికామ్=రసజ్ఞమైనదియు-అమృతమువలె అతిభోగ్యమైన వేణుధ్వని చవిచక్కఁగాఁ దెలిసినది యనుట, లావణ్య..మయీం-లావణ్య=ముత్తెపుకాంతివంటి కాంతివిశేషముయొక్క, లక్ష్మీ=సంపదచేత, మయీం=ప్రచురమైనదియు-కేవలము ఆకాంత్యతిశయముచేతనే రచింపఁబడినదానివలె నుండునది యనిభావము, బాలాం=బాల్యముగలదియు, బాల...వపుషం=బాల-లేఁతదైన,తమాల=కానుగుపువ్వులవలె, నీల=నల్లనైన, వపుషమ్=శరీరముగలదియు, అగు, పరాం దేవతామ్=ఉత్కృష్టమైన దేవతనుగూర్చి - సర్వోత్కృష్టదైవమగు శ్రీకృష్ణునిగూర్చి, వన్దే = నమస్కరించుచున్నాను. తలయందు నెమిలిపురిదండ, ఒడలెల్ల నడవిపువ్వులు,నుదుటియందు గైరికధాతుతిలకము, ఇవియె సొమ్ములు. నిలువెల్ల లావణ్యము. మఱి యమృతమువంటి వేణురవము. ఇవన్నిటికిని మఱింత ముద్దుగూర్చుటకు బాల్యప్రాయము. కావుననే అది 'శశ్వన్మనోహారిణి'గా నున్న దని భావము.

ఉ. వింతలుగాఁ గలాపములు వేనలిఁ జుట్టియు వన్యమాలికా
సంతతిఁ జుట్టి జేగురురసంబున దొంతరబొట్టు పెట్టి చె
ల్వంతయు రాశి చేసినక్రియన్ మురళీతరళీకృతామృతా
భ్యంతరసారమై పరఁగు నావిభు మేచకధాముఁ గొల్చెదన్. 67

తా. నెమిలిదండ చెరువుటచే మురువు గులుకుచున్న నెఱికురులగుంపును, అడవిపువ్వులు నెఱసి బెరసియున్న యొడలును, గైరికధాతురసముచే కల్పింపఁబడిన వింతతిలకమును గలిగి, యమృతమువలె నొప్పు వేణునాదము చవిగొనుటయందు మిక్కిలిరసికత్వముగలిగి, నిలువెల్ల లావణ్యమై, బాల్యప్రాయముతోఁగూడి, లేఁతకానుగుఁబువ్వువలె నల్లనిదేహముతో సర్వోత్కృష్టదైవమై వెలుఁగు శ్రీకృష్ణునికి నమస్కరించుచున్నాను.

శ్లో॥ గురు మృదుపదే గూఢం గుల్ఫే ఘనం జఘనస్థలే
నళిన ముకరే దీర్ఘం బాహ్వో ర్విశాల మురఃస్థలే।

మధుర మధరే ముగ్ధం వక్త్రే విలాసి విలోచనే
బహుల కచభరే వన్యం వేషే మనోజ్ఞ మహో మహః॥ 68

టీ. మృదుపదే-మృదు=మెత్తనైన, పదే=పాదమునందు, గురు=గొప్పదియు-మిక్కిలి మృదువులైన పాదములు గలదియనుట, గుల్ఫే=గుల్ఫమందు, గూఢం=మఱుఁగైనదియు-వెలికి తెలియక మఱుఁగైయుండు-చీలమండలు గలది యనుట, జఘనస్థలే=కటిప్రదేశమునందు, ఘనం=గొప్పదియు-విఱివియైనపిఱుఁదులు గలదియనుట, ఉదరే=బొజ్జయందు, నళినం=తామరయైనదియు-బొడ్డునందు తామరగలదియనుట, బాహ్వోః=బాహువులయందు, దీర్ఘం=పొడవైనదియు-పొడవులైనబాహువులు గలది యనుట, ఉరఃస్థలే=వక్షఃప్రదేశమందు, విశాలమ్=వెడల్పైనదియు-విఱివియైనఱొమ్ము గలది యనుట, అధరే=పెదవియందు, మధురమ్=సుందరమైనదియు-లేక తీయనైనదియు-తీయనై సొగసైనమోవి గలదియనుట, వక్త్రే=మొగమునందు, ముగ్ధం=సుందరమైనదియు-చెలువైన మొగము గలదియనుట, విలోచనే=కన్నులయందు, విలాసి=ప్రకాశించుచున్నదియు- ప్రకాశించుచున్న కన్నులు గలదియనుట, కచభరే=సిగయందు, బహుల=మిక్కిలియైనదియు-మిక్కిలి దట్టమైనసిగ గలదియనుట, వేషే=వేషమునందు, వన్యం=అడవిలోఁ బుట్టినదియు-అడవిలోఁ బుట్టి మెలఁగువారు వేసికొనువేషము గలది యనుట-'వన్యప్రసూనోక్షితామ్' అన్నట్లు అడవిపువ్వులు దుఱిమి నెమిలిపురి చెరవుకొని, శైలేయద్రవచిత్రతిలకము పెట్టుకొనియుండుటచేత వేషము వన్యముగా నున్నదనుట, ఇట్టిదై, మనోజ్ఞం=మనోహరమగు, మహః = తేజము - శ్రీకృష్ణాఖ్య తేజము, అహో=ఆశ్చర్యము-అనిర్వాచ్యముగా నున్న దని యాశ్చర్యము.

చ. గురుపదయుగ్మముల్ నిగూఢతరగుల్ఫములుం బలు పొఱిఁదుండు వి
స్ఫురదురునాభి దీర్ఘకరయుగ్మముల్ పృథువక్షముఁ దావిమోవి సుం
దరవదనంబుఁ బద్మనయనంబులు నీలశిరోజముల్ మనో
హరసుకుమారవేష మొఱయఁ బైఁ దగుతేజము నాత్మ నెంచెదన్.

తా. మిక్కిలిమృదువులయినపదములును, మఱుఁగై తెలియకయుండు చీలమండయు, విఱివియైన కటియు, బొడ్డున తామరయు, నిడుదలైన చేతులును, వెడలుపైన ఱొమ్మును, సొగసైనమోవియు, చెలువైన మొగమును, తులకించుచున్న కన్నులును, దట్టమైన సిగయు, అడవిలోనివారివేషమును, గలిగి శ్రీకృష్ణాఖ్య తేజము ఔరా! ఎంతమనోజ్ఞముగా నున్నది.

శ్లో॥ జిహానం జిహానం సుజానేన మార్గ్యం
దుహానం దుహానం సుధాం వేణునాదైః।

ం లిహానం సుదీర్ఘైరపాఙ్గై
నన్దసర్వస్వ మేత న్నమే తమ్॥ 69

జా-సేన=పుట్టుకచేతనే, మాధుర్యం=సౌందర్యమును, జిహానం జిహానం=
పొందుచున్నవాఁడును-లేక, జాసేన=యౌవనముచేత నని కొందఱియ
యౌవనము మఱిమఱి పొందుచున్నవాఁడు నని యర్థము-యౌవనము రాను
రాను అతి యందము మీఱుచున్నవాఁ డనుట, వేణునాదైః=వేణుధ్వనులచేత,
అమృతమును, దుహానం దుహానం=మిక్కిలిపిదుకుచున్నవాఁడును-అమృతము
వంటి ధ్వనులను మిక్కిలి నిగుడ్చుచున్నవాఁ డనుట, సుదీర్ఘైః=మిక్కిలినిడుద
లైన, అపాఙ్గైః=కడగన్నులచేత-కడగంటిచూడ్కులచేత ననుట, లిహానం లిహానం=
ఆస్వాదించుచున్నవాఁడును- నాకి లోఁగొనునట్లు చూడ్కులచేత గొల్లలచెలు
వను ఆస్వాదించుచున్నవాఁడనుట, మహానన్దసర్వస్వమ్-మహానన్ద=గొప్పవాఁడైన నం
దుని, సర్వస్వమ్=సారభూత మైనవాఁడును-ఇచట 'మహానన్ద' శబ్దము కృష్ణావ
తారమునకు ముందున్న నందుని వ్యావర్తకముగాన గొప్పవాఁడగునందుఁ డనియే యర్థము గ్రా
హ్యము. మిక్కిలియానంద మని యర్థము సరసము గాదు, ఇట్టివాఁడైన, తమ్=
ఆ, ఏతమ్=వీనిని-ఈకృష్ణుని, నమే=నమస్కరించుచున్నాను.

ఉం॥ గోరఁగాఁ దగినక్రియౌవనకాంతినిరూఢి నందముం
దనరారెడు వీక్షణముక్రచే వలపించుచుఁ బిల్లఁగ్రోవిచే
నమృతము నల్లగా సుధఁ గ్రడిందిజడిన్ నిగిడించుచున్ మహా
నంద ధనాన మై చెలఁగునందకుమారకుఁ గాంచి మ్రొక్కెదన్. 69

యౌవనము మించుకొలఁదిని మఱిమఱియందము నొందుచున్నవాఁడును,
అమృతమువంటి వేణుధ్వనులు నిగుడ్చుచున్నవాఁడును, నిడుదలయిన కడగన్నులచేత
గొల్లల చెలువమును ఆస్వాదించుచున్నవాఁడును నందునియొక్క సర్వస్వమైన
వాఁడును నగు శ్రీకృష్ణునికి మ్రొక్కుచున్నాను.

లసద్బర్హాపీడం లలితలలితస్మేరవదనం
భ్రమత్క్రీడాపాఙ్గం ప్రణతజనతానిర్వృతిపదమ్।
నవామ్భోదశ్యామం నిజమధురిమామోదభరితం
పరం దైవం వన్దే పరిమిళితకైశోరకరసమ్ ॥ 70

లసత్...పీడం-లసత్=ప్రకాశించుచున్న, బర్హ=నెమిలిపురి, ఆపీడం=
శిరోభూషణము గాఁ గలవాఁడును,లలిత...వదనమ్-లలితలలిత=మిక్కిలి సుందరమైన
వయస్సున కనుసారమున శృంగారచేష్టాసదృశ మైన, స్మేర=చిఱునవ్వుతోఁ

గూడిన, వదనమ్=మొగముగలవాఁడును, నవ్వు మొగము విలాసప్రయుక్తమైన శృంగారచేష్టావిశేషమువలె రమణీయమైనదని పాఠాంతరమున తాత్పర్యము. భ్రమత్...పాఙ్గమ్-భ్రమత్=చలించుచున్న, క్రీడా=విలాసయుక్తమైన, అపాఙ్గమ్=కడగన్నులు గలవాఁడును-విలాసముగా చలించుచున్నకడగన్నులు గలవాఁడనుట, ప్రణత పదమ్-ప్రణత=నమ్రులైన, జనతా=జనులయొక్క, నిర్వృతి=చిత్తశాంతికి-చిత్తశాంతిరూపమైన సుఖాతిశయమునకు, పదమ్ = స్థానమైనవాఁడును-ఆశ్రితసమూహమునకు అత్యంత-చిత్తానందము గూర్చువాఁడనుట, నవా .శ్యామమ్-నవ=నూతనమైన-జలము వర్షింపకున్నయనుట, అమ్భోద=మేఘమువలె, శ్యామమ్=నల్లనైన వాఁడును, నిజ ..భరితం-నిజ=స్వకీయమైన, మధురిమ=సౌందర్యముయొక్క, ఆమోద=పరిమళముచేత-వ్యాప్తిచేతననుట, 'ఆభోగ' అనుపాఠమున పరిపూర్తిచేత-పూర్ణమాధుర్యముచేతననుట-భరితమ్=నిండినవాఁడును, పరి ..రసమ్-పరిమిళిత==కూడుకొన్న, కైశోరక=శిశుసంబంధియైన, రసమ్=సారస్యముగలవాఁడును-శిశుత్వపుచెలువుతోఁ గూడిన యౌవనప్రాదుర్భావము గలవాఁడనుట, 'పరిమళితకైశోరకరసమ్' అను పాఠమున, పరిమళిత=పరిమళించునట్లు చేయఁబడిన-వ్యాప్తమైన యనుట, కైశోరక=శిశుత్వసంబంధియగు, రసమ్=రసముగలవాఁడనుట-శిశుత్వమువలని సౌందర్యాదిరసముచే మిక్కిలి ప్రసిద్ధమైనవాఁడనుట-మిక్కిలి సుందరుఁడైన శిశువు అని పొగడ్తగన్నవాఁడని భావము, ఇట్టివాఁడగు, పరం=ఉత్కృష్టుఁడయిన, దేవమ్=దేవుని-శ్రీకృష్ణుని, వన్దే=నమస్కరించుచున్నాను.

మ. పటుధారాధరశోభితాంగు విలసద్బర్హోత్తమాంగుఁ సము
త్కటమందస్మితసుందరుఁ జలదపాంగ శ్రేణికాడంబరుఁ
స్ఫుటకైశోరకలాపు మోహనకళాభోగస్వరూపుఁ విశం
కటసంసేవకనిర్వృతిప్రదు శుభాకారాస్పదుం గొల్చెదన్. 70

తా. ప్రకాశించుచున్న నెమిలిపురి తలసొమ్ముగాఁ దాల్చి, మిక్కిలి చెలువైన నగుమొగము గలిగి, విలాసముగా కడగన్నులు చలింప, నమస్కరించువారికి మిక్కిలినెమ్మదిని గలిగించువాఁడై, క్రొత్తమబ్బువలె నల్లనై, నిజసౌందర్యము నలుగడల పొగడ్తకెక్క, చెలువైనబాల్యపుసొంపు వీడనియెలప్రాయము గలిగి సర్వోత్కృష్టదైవమై యొప్పు శ్రీకృష్ణునిగూర్చి నమస్కరించుచున్నాను.

శ్లో॥ సారస్యసామగ్ర్య మివాననేన, మాధుర్యచాతుర్య మివస్మితేన।
కారుణ్యతారుణ్యమి వేక్షితేన, చాపల్యసాఫల్య మిదం దృశోర్మే॥71

టీ. ఆననేన=ముఖముచేత, సారస్యసామగ్ర్య మివ-సారస్య=సరసత్వముయొక్క-శృంగారరసస్ఫూర్తియొక్కయనుట, సామగ్ర్యమివ=పరిపూర్తివలెను-పరిపూర్ణశృంగారరసముగల మొగముగలదియనుట, స్మితేన=చిఱునవ్వుచేత, మాధుర్యచాతుర్యమి

వ-మాధుర్య=మనోజ్ఞత్వముయొక్క, చాతుర్యమివ=నేర్పువలెను-మాధుర్యముయొక్క
నీటులన్నియు ప్రచరించుచున్న-చిఱునవ్వు గలది యనుట-చిఱునవ్వు చెలువంపునీటు
మిటారించుచున్న దనుట, ఈక్షితేన=చూపుచేత, కారుణ్య తారుణ్యమివ-కారుణ్య=
దయయొక్క, తారుణ్యమివ=యౌవనమువలెను-ఇట తారుణ్య మనుటచే తారుణ్యమం
దలి మంచిపుష్టి సౌష్ఠవము సూచితముగావున-కారుణ్యముయొక్క తారుణ్య మనఁగా
కారుణ్యముయొక్క పుష్కలత్వము తెలియును, పరిపూర్ణకారుణ్యాతిశయము
దొలఁకుచూపులు గలదియనుట, ఇట్టిదగు, ఇదం=ఈకానఁబడుచున్న కృష్ణాఖ్యవస్తు
వు, మే=నాయొక్క, దృశోః=కన్నుఁగవయొక్క, చాపల్యసాఫల్యం-చాపల్య=
పేరాసయొక్క, సాఫల్యమ్=సఫలత్వము, అగు నని శేషము. నాకన్నులు కృష్ణ
మూర్తిని జూడవలయు నని చిరకాలముగా చపలములై యున్నవి. ఆకృష్ణుఁడును,
మిక్కిలి శృంగారరసము దొలఁకుమొగముతోడను, మాధుర్యంపునెఱనీటు మిటా
రించుచిఱునవ్వుతోను కారుణ్యము పరిపూర్ణమై తొరఁగుచున్న మాడ్కులతోను
కనఁబడి నాచాపల్యమును సాఫల్యముచేసినాఁడని యర్థము కేవలసారస్యమును
మాధుర్యమును కారుణ్యమును గలిగి పొడసూపునేని నాచాపల్యము సాఫల్యము నొం
దదు. సారస్యముయొక్క సామగ్ర్యమును, మాధుర్యముయొక్క చాతుర్యమును,
కారుణ్యముయొక్క తారుణ్యమును గలిగి పొడసూపుటచేతనే చాపల్యము సాఫల్య
మొందినదని హృదయము. కనుక సామగ్ర్యాదులు మూఁడును చాపల్యసిద్ధికి ప్రయో
జకములు. మిక్కిలి సొగసైన మొగమును, మిక్కిలి తీయనైన చిఱునవ్వును, మిక్కిలి
కరుణ దొలఁకు చూపును గలిగి పొడసూపినందున నాకన్నులకఱవెల్లఁ దీఱిన దని
యాశయము.

చ. మురిపెపునవ్వు గాదిది విమోహరసాస్పదరాశి గాని బి
త్తర మగుచూపు గాదిది నితాంతదయానిధి గాని మోముఁదా
మర యిది గాదఖండరసమాధురి గాని వ్రజాలయాంగణాం
తర మిది గాదు నాదునయనంబులభాగ్యము గాని చూడఁగన్. 71

తా. [illegible] సుగమము.

శ్లో॥ యత్రవాతత్రవా దేవ, యది విశ్వసిమస్త్వయి।
నిర్వాణ మపి దుర్వార, మర్వాచీనాని కిం పునః॥ 72

టీ. హేదేవ-ఓదేవా, యత్రవాతత్రవా=ఎందే నొకదానియందు-ఏజన్మమం
దుఁగాని యేదేశమందుఁగాని యేకాలమందుఁగాని అని సామాన్యముగా నిర్దేశించి
నాఁడని తెలియునది, త్వయి=నీయందు, యది విశ్వసిమః=నమ్మితిమేని-నీయెడల భక్తి
చేసితిమేని, నిర్వాణమపి=అలభ్యమగు కడపటిపురుషార్థమైన మోక్షముగూడ, దుర్వా
రం=అడ్డగింపరానిది-అడ్డులేక ప్రాప్తించునదియనుట, అగునని శేషము, అర్వాచీనా

ని=దాని కీవలినైన తక్కిన పురుషార్థములు-ధర్మార్థకామము లనుట, కింపునః=ఏమిచెప్పను-మోక్షమే ప్రతిబంధకములేక సిద్ధించుచుండఁగా తక్కినపురుషార్థములు సిద్ధించు నని చెప్పనేల యని యర్థము.-సమస్తపురుషార్థములును సిద్ధించు నని భావము.

మ. క్రతుహవ్యాదివిశిష్టభావనల ధాత్రావాక్యసుజ్ఞానసం
తతి నెట్లైనను విశ్వసించి నిను నాత్మం గొల్వ మోక్షం బనా
వృత మై వర్తిలు నీకృపారసలసత్సద్వృత్తి చే నట్టిను
వ్రతముం గాంచుమహాత్మకోటి కిల నర్థాదీనముల్ ప్రాఁతియే.

తా. ఏజన్మమునఁగాని యేదేశమునఁగాని యేకాలమునఁగాని నీయందు నమ్మికతో భక్తిచేసినయెడల మోక్షమే సులభమై యుండఁగా, తక్కిన ధర్మార్థకామములు సిద్ధించుట చెప్ప నక్కఱలేదు.

శ్లో॥ రాగాన్ధగోపీజనవన్దితాభ్యాం
యోగీన్ద్రభృఙ్గేన్ద్రనిషేవితాభ్యామ్।
ఆతామ్రపఙ్కేరుహవిభ్రమాభ్యాం
స్వామి న్పదాభ్యా మయ మఞ్జలి స్తే॥ 73

టీ. హేస్వామిన్=ఓస్వామీ, రాగా .తాభ్యామ్-రాగ=అనురాగముచేత, అన్ధ=గ్రుడ్డివారయిన-మిక్కుటమైన యనురక్తిచే కన్నుఁగానని, గోపీజన=గోపికాసమూహముచేత, వన్దితాభ్యామ్=నమస్కరింపఁబడుచున్నవియు, యోగీ .నిషేవితాభ్యామ్=యోగీన్ద్ర=యోగీశ్వరులనెడి, భృఙ్గ+ఇన్ద్ర=శ్రేష్ఠము లైనతుమ్మెదలచేత, నిషేవితాభ్యామ్=మిక్కిలిసేవింపఁబడుచున్నవియు,ఆతామ్ర .మాభ్యామ్-ఆతామ్ర=అంతటనెఱ్ఱనయిన, పంకేరుహ=కమలముయొక్క,విభ్రమాభ్యామ్=విలాసములుగలవియు, అగు, తే=నీయొక్క, పదాభ్యామ్=పాదములకొఱకు, అయం=ఈ, అంజలిః=చేమోడ్పు, చేయఁబడెనని శేషము. శ్రీకృష్ణుపాదములకు రాగాంధలగుటచే గోపికలు మ్రొక్కిరనియు, భృంగేంద్రములవలె ఆపాదపద్మములరసము నెఱిఁగినవా రగుటచే యోగీంద్రులు గొల్చినారనియు, ఉభయులకును భోగ్యముగా నవి 'ఆతామ్రపంకేరుహవిభ్రమము' గలవిగా నున్న వనియు భావము. కేవలగోపస్త్రీలెక్కడ! సర్వోత్కృష్టులగు యోగీంద్రులెక్కడ! ఉభయులకును సేవ్యమగుటచే పరత్వసౌలభ్యములసమ్మేళనముచే నైనవైలక్షణ్యము అద్భుతముగా నున్నదని హృదయము. యోగీంద్రులను భృంగేంద్రము లనురూపణముచే కృష్ణపాదములు పద్మములను అను రూపణము గమ్యము. ఆపాదపద్మములరసమును చక్కఁగా నెఱిఁగినవారగుటచే యోగులు భృంగేంద్రము లని కవి చెప్పినాఁడు.

మ. అరుణాంభోజవిలాస మై ప్రబలమోహావేశగోపీమన

స్సరసీశోభిత మై మునీంద్రజనచంచచ్చంచరీకవ్రజా
కర మై హంసకనాదమేదురము నై కస్పట్టుపాదాబ్జముం
గరయుగ్మంబున నంటియంటి తుద స్వీకర్త వీక నోలార్చెదన్ .73

తా. ఓస్వామీ! శ్రీకృష్ణా! గోపస్త్రీలచేత రాగాతిశయమున మ్రొక్కంబడు చున్నవియు, తామరలను గొలుచుగండుతుమ్మెదలవలె యోగీశ్వరులు గొలుచు చుండునవియు, అంతట నెట్టినై తామరలవంటిచెలువు గలుగునవియు, నైన నీపద ములకు నిదె యంజలిసేయుచున్నాను.

శ్లో॥ అర్థానులాపా న్వ్రజసున్దరీణా, మకృత్రిమాణాంచ సరస్వతీనాం।
ఆర్ద్రాశయే న శ్రవణాఞ్చలేన,సంభావయన్తం తరుణం గృణీమః॥74

టీ. వ్రజసున్దరీణాం=గొల్ల చెలఁవలయొక్క, అకృత్రిమాణాం=నిష్కపటము లైన, సరస్వతీనాం=వాక్యములయొక్క, అర్థా+అనులాపాన్ - అర్థ=అర్థముల యొక్క, అనులాపాన్=పలుకులను, శ్రవణ+అఞ్చలేన = చెవిప్రాంతములచేతను, ఆర్ద్ర+ఆశయేన-ఆర్ద్ర=సరసమైన, ఆశయేన=హృదయముచేతను, సంభావయన్తం =బహూకరించుచున్నవాఁడును, తరుణం=ఎలప్రాయము గలవాఁడునగు, కృష్ణమూ ర్తిని, గృణీమః=నుతించుచున్నాము.

చ. చుళకిత మైనచూపు లొకకచోట నెఱుంగనిపూవుఁబోండ్ల మేల్
సొలపుమిటారిచూపులును సొక్కు సెలంగెడి తేటమాటలున్
వలపులు రేపఁగా విని మనంబున నువ్విళులూరుచెల్వునన్
లలితవయోవిలాసుని నరనారతమున్ నుతియింపఁ జెల్లదే. 74

తా. గోపస్త్రీలనిష్కపటంబు లగు వాక్యంబులయర్థంబులను చెవుల కింపు గను మనస్సునకు సొంపుగను వినుచు బహూకరించుచున్నవయసుకాఁడగుకృష్ణుని నుతించుచున్నాము.

శ్లో॥ మనసి మమ సన్నిధత్తాం, మధురముఖా మన్థరాపాఙ్గా।
కరకలితలలితవంశా, కాపి కిశోరా కృపాలహరీ॥ 75

టీ. మధురముఖా-మధుర=సుందరమైన, ముఖా=ముఖముగలదియు, మన్థ ర+అపాఙ్గా-మన్థర=అలసమైన-లేక సుందరమైన, అపాఙ్గా=కడగన్నులు గలది యును, కర వంశా-కర=చేతియందు, కలిత=తాల్పఁబడిన, లలిత=సుందరమైన, వంశా=పిల్లఁగ్రోవి గలదియు, కిశోరా=బాల్యము గలదియు, కాపి=అనిర్వాచ్యమై నదియు, అగు, కృపాలహరీ=కృపాప్రవాహము-దయాతిశయస్వరూపుఁడై నకృష్ణుఁ డనుట, మమ=నాయొక్క, మనసి = మనస్సునందు, సన్నిధత్తామ్=సన్నిధి సేయుఁ గాక-కృపాలహరిస్వరూపుని కేవలము కృపాలహరిగానే యిట నిరూపించినాఁడని తెలియునది.

ఉ. అందము నొందు నెమ్మొగము, నందఁ గృపామృతవృష్టి పైపయిం
గ్రందుకొనంగ నొప్పుకడకన్నులు సెన్నలరంగ వేణువం
దంద కరంబులం జెలఁగ నంగజమోహనమూర్తియై కరం
బుం దనరారుబాలకుఁడు పొల్చు మదీయహృదంతరంబునన్. 75

తా. సొగసైన మొగమును, సోలపుకడగంటిచూపులును, చేత మురిపెంపు పిల్లఁగ్రోవియుఁ గలిగి బాల్యప్రాయముచే నొప్పుచు కృపాప్రవాహస్వరూపుఁ డయిన శ్రీకృష్ణుఁడు నామనస్సునందు సన్నిధానము సేయుఁగాక.

శ్లో॥ రక్షన్తు న శ్శిక్షితపాశుపాల్యా । బాల్యావృతా బర్హిశిఖావతంసాః
ప్రాణప్రియాః ప్రస్తుత వేణుగీతాః । శీతా దృశో శీతలగోపకన్యాః॥

టీ శిక్షితపాశుపాల్యాః-శిక్షిత=అలవఱుపఁబడిన, పాశుపాల్యాః=గోరక్షణము గలవియు-గోరక్షణము నభ్యసించినవియు, బాల్య+ఆవృతాః - బాల్య= పసితనముచేత, ఆవృతాః=ఆవరింపఁబడినవియు, ప్రాణప్రియాః = ప్రాణములకంటె అత్యంతప్రియములైనవియు, ప్రస్తు. గీతాః—ప్రస్తుత=మిక్కిలి కొనియాడఁబడిన వేణుగీతాః=పిల్లఁగ్రోవిగానముగలవియు, దృశోః=కన్నుఁగవకు, శీతాః=చల్లనైనవియు-లేక 'స్ఫీతాదృశోః' అను పాఠమున, దృశోః=కన్నులయందు, స్ఫీతాః=అధికములైనవియు-విశాలమైనకన్నులు గలవియనుట, శీతల కన్యాః-శీతల=చల్లనైన-మన్మథాగ్ని చల్లారిన, గోపకన్యాః=గొల్లకన్నెలుగలవియు, అగు, బర్హి. వతంసాః-బర్హిశిఖా=నెమిలిపురి, అవతంసాః= తలసొమ్ములుగాఁ గలవి-తలసొమ్ముగాఁ గలశ్రీకృష్ణమూర్తులు అనుట ఇచట బహువచనము పూజ్యవాచకము, నః=మమ్ము, రక్షన్తు=కాపాడుఁగాక, ఇట 'బాల్యావృతాః' అనుటకు 'బాలావృతాః' అను పాఠమున, బాల+ఆవృతాః=బాలురచే ఆవరింపఁబడినవి యని యర్థాంతరము ఇందు కేవలగోపవేషమునకు వలయువిన్నాణము లన్నియు లక్షణము లన్నియును ప్రతిపాదింపఁబడినవి.

మ. పొలుపొందన్ వ్రజబాలకుల్ గొలువ రేపుల్ గ్రేపులన్ మేపి మా
పులు గుంజామణిపుంజరంజితకరాంభోజంబుతోఁ బింఛభూ
షలతోఁ జల్లనిచూపుతో మధురవంశప్రౌఢితో వచ్చి కాం
తలలాలించుచుఁ గాకదీర్చు హరి నిత్యంబున్ మముం బ్రోచుతన్.

తా. గోవులను మేపుట గఱచి, బాల్యము గలిగి నెమిలిపురిని జెరివి, ప్రాణములకంటె ప్రియమై, కొనియాడఁబడు వేణుగానముతోఁగూడి, విశాలమైనకన్నులతో, గోపకన్యలమన్మథాగ్నిని చల్లార్చుచుండు కృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ స్మిత స్తబకితాధరం శిశిరవేణునాదామృతం
ముహు స్తరళలోచనం మదకటాక్షమాలాకులమ్।
ఉరఃస్థలవిలీనయా కమలయా సమాలిఙ్గితం
భువ స్తలముపాగతం భువనదైవతం పాతు నః॥ 77

టీ. స్మిత ..ధరం-స్మిత=నవ్వుచేత, స్తబకిత=గుత్తులుగట్టిన-జొంపముగొన్న యనుట, అధరం=మోవిగలదియు-మోవియందు చిఱునవ్వు మొలకలు గుత్తులవలె గుబురుగొన్నది యనుట, శిశిర· మృతం-శిశిర=చల్లనైన, వేణునాద=పిల్లఁగ్రోవి ధ్వనియనెడి, అమృతమ్=అమృతము గలదియు - అమృతమువలె భోగ్యమై చల్లనై యొప్పు వేణుధ్వనిగలదియనుట, ముహుః=మాటికిని, తరళలోచనమ్-తరళ=చంచలములైన, లోచనమ్=కన్నులు గలదియును-మిక్కిలి బెళుకులుగలకన్నులు గలదియనుట, మద ..కులం-మద-మదించిన, కటాక్ష=కడగంటిచూపులయొక్క, మాలా=వరుసచేత, ఆకులమ్=నెఱసినదియు-మిక్కిలియు నిక్కిమిగిలి నెఱసి వ్యసుచున్న కడగంటి చూపులు గలది యనుట, ఉరః...లీనయా-ఉరఃస్థల=వక్షఃప్రదేశమందు, విలీనయా=మిక్కిలి హత్తియున్న, కమలయా=లక్ష్మీదేవిచేత, సమాలిఙ్గితమ్=మిక్కిలి కౌఁగిలించుకొనఁబడినదియు-లక్ష్మీదేవితొమ్మున వ్రాలి యాలమి బిగియఁ గౌఁగిలించుకొని యున్నదనుట, భువః = భూమియొక్క, తలం=ప్రదేశమును, ఉపాగతమ్=పొందినదియు, అగు, భువనదైవతమ్=లోకమునకెల్ల దైవమగునది - శ్రీకృష్ణపరబ్రహ్మమనుట, నః=మమ్ము, పాతు=రక్షించుఁగాక. ఈశ్లోకమున పరత్వమునకు పూర్తికలిగించు లక్ష్మీపతిత్వమును జెప్పినాఁడు.

చ. ఉరమున సింధురాజసుత కొనుంచియుఁ గౌఁగిట గారవించియుఁ
ధరణికి డిగ్గి యీభువనదైవత మెవ్వత వేఁడి కాంచెనో
తరళమదాలసేక్షణసుధారసముఁ మధురాధరోష్ఠము
న్మురళిరవామృతంబు సుమనోజ్ఞదరస్మితబిందుబృందమున్. 77

తా. అధరమునందు, చిఱునవ్వుమొలకలు దట్టముగా నిగిడి గుబురుగొన, అమృతమువలె భోగ్యమై చల్లనై వేణుధ్వని నిగుడ, మాటిమాటికి కన్నుఁగవ బెళుకు లీన, నిక్కుకొఁగూడినకడగంటిచూడ్కులు నెఱసి మెఱయ, వక్షఃస్థలమునందు అత్తమిల్లియుండు లక్ష్మీదేవి బిగియఁ గౌఁగిలింప, భూలోకమునకు వచ్చియున్న సర్వలోకదైవమగు శ్రీకృష్ణుఁడు, మమ్ము రక్షించుఁగాత.

శ్లో॥ నయనామ్బుజే భజత కామదుఘం
హృదయామ్బుజే కిమపి కారుణికమ్।
చరణామ్బుజే మునికులైకధనం
వదనామ్బుజే వ్రజవధూవిభవమ్॥ 78

టీ. నయన+అమ్బుజే=కమలమువంటి నేత్రమునందు, కామదుఘమ్=కోరికలను పిదుకునదియు-చూడ్కుల నిగిడ్చినంతనే కోరినకోరికల నొడఁగూర్చునది యనుట, హృదయ+అమ్బుజే=హృదయకమలమందు, కిమపి=ఇంతంతని చెప్ప నలవికాని, కారుణికమ్=దయావంతమైనదియు, చరణ+అమ్బుజే=అడుగుఁదమ్ములందు, ముని..ధనమ్-మునికుల=మునిసమూహమునకు, ఏక=ముఖ్యమైన, ధనమ్=ధనమైనదియు, మునులు కృష్ణునిపాదపద్మములను పెన్నిధివలెఁ దలఁచి తమహృదయములందే పదిలముగా నుంచుకొని ధ్యానించుచుందు రనుట-అట్లు ధ్యానించుటచే వారికి నవి మూలధనమువలె కామితార్థములన్నియు నొడఁగూర్చుచున్నవిగావున ధన మనఁబడియె వదన+అమ్బుజే=మోముఁదామరయందు, వ్రజ విభవమ్-వ్రజవధూ=గోపస్త్రీలయొక్క, విభవమ్=ఐశ్వర్యమైనదియు-గోపికలకు మిక్కిలి పెంపు సొంపు గూర్చునంత ముద్దులుమూటగట్టు మోముఁదామర గలది యనుట. కావుననే దానిని గోపికలకు-ఐశ్వర్యముగాఁ జెప్పినాఁడు. ఇట్టిశ్రీకృష్ణుని, భజత=సేవింపుఁడు.

ఉ. కన్నులెచాలుఁ గోర్కులొసఁగన్ హృదయాబ్జము చాలుఁ జెల్మికిన్
సన్నుతపాదపంకజము చాలు మునీంద్రజనానురూపసం
పన్నధనాప్తికిన్ వదనపద్మము చాలు వ్రజాంగనావిలా
సోన్నతి కట్టిదివ్యవిభవోజ్జ్వలు నామది నాశ్రయించెదన్. 78

తా. కనుఁదామరలచూడ్కులు నిగుడ్చుటచేతనే సమస్తమైనకోరికలను గూర్చువాఁడును, హృదయమందు ఇంతింతనరానికరుణ గలవాఁడును, మునిసమూహములు తమకు ముఖ్యధనమువలెఁ గొని హృదయములందు మననముచేయుచుండు పాదారవిందములు గలవాఁడును, గొల్లచెలువలకు ఐశ్వర్యమువలె మిక్కిలిపెంపుసొంపు గూర్చునంత సుందరమైన ముఖారవిందము గలవాఁడు నగుశ్రీకృష్ణుని భజింపుఁడు.

శ్లో॥ నిర్వాసనం హన్త రసాన్తరాణాం
నిర్వాణసామ్రాజ్య మివావతీర్ణమ్।
అవ్యాజమాధుర్యమహానిధాన
మవ్యాద్వ్రజానా మధిదైవతం నః॥ 79

టీ. రసాంతరాణామ్=ఇతరరసములకు-ఆయారసములు గూర్చు నితరపదార్థములకు, నిర్వాసనం=వెడలఁగొట్టుట యైనదియును-తనయొక్క భోగ్యతారసమును ఆస్వాదించినవారికి తక్కిన సకలపదార్థములందును గల ఆయారసముల నన్నిటిని తలుమఁగొట్టినది యనుట. నిరతిశయమైన నిజభోగ్యతాసారస్యముచే ఇతరవస్తువుల నెల్ల విరసములుగా చేయునది యనట, అవతీర్ణం=భూమికి నవతరించిన, నిర్వాణసామ్రాజ్యమివ-నిర్వాణ=మోక్షముయొక్క, సామ్రాజ్యమివ=సర్వాధిపత్యమువలె నున్నదియు-ఇట సామ్రాజ్యశబ్దముచే సర్వాతిశయమైన పెంపుసొంపు ఊహ్యముగావున మోక్షముయొక్క నిరతిశయమైన పెంపుసొంపే కృష్ణరూపమున భూమికి నవత

రించెనో యన్నట్లు నిరతిశయసుఖాబ్ధి నోలలార్చునది యనుట, అవ్యాజ విధానమ్-అవ్యాజ=నిరుపాధికమైన-ఆభరణములు మొదలైన నెపములచేఁ గలుగక తనంతటఁ స్వాభావికముగా సిద్ధించినదైన, మాధుర్య=సౌందర్యమునకు, మహానిదానమ్=గొప్పనిక్షేపమైనదియును-సౌందర్యసర్వస్వము ఇందే యున్నది గావున ఇది దానికి నిక్షేపమువలెనున్నదని చెప్పినాఁడు, వ్రజానాం=గోపకులకు-'ప్రజానామ్' అనుపాఠమున ప్రజలకు అని యర్థము-అయినను వ్రజానాం అనుటయే శ్రీకృష్ణావతారమునకు అనువర్తకము గావున సరసమైనది. అధిదైవతమ్=అభిమానదైవతమైనదియు, 'ప్రజానాం' అనుపాఠమున ప్రజలకు దైవమైనదియు, నని యర్థము. ఇట్టిదగు శ్రీకృష్ణబ్రహ్మము, నః=మమ్ము, అవ్యాత్=రక్షించుఁ గాక.

చ. ఇతరరసంబు లేమిటికి కీనవమోహనమాధురీనిధిక
నతతముఁ గాంచినం దనివి కీచాలునె ముక్తిసుఖానుభూతి యా
కృతి యలరారఁగాఁ దను వరించె ననం దగుగోపరూపనం
గత మగుదైవతం బఖిలకీకాంక్షితముల్ జతగూర్చుఁగావుతన్. 79

తా. ఇతరపదార్థములనెల్ల విరసములు గావించునట్టిభోగ్యతారసవిశేషమై, మోక్షంపు పెంపుసొంపే యిట్లు భూమికి దిగినదో యన నిరతిశయసుఖప్రదమై, నిరుపాధికమైనసౌందర్యమునకు పెన్నిధియై, గోపకులకు నభిమానదైవతమై యొప్పు శ్రీకృష్ణబ్రహ్మము మమ్ము రక్షించుఁ గాక.

శ్లో॥ గోపీనా మభిమతగీతవేషహర్షా
దాపీనస్తనభరనిర్భరోపగూఢమ్।
కేళీనా మవతు రసై రుపాస్యమానం
కాళిన్దీపులినచరం పరం మహో నః॥ 80

టీ. అభిమత .. హర్షాత్-అభిమత=గొల్లచెలువలకు సమ్మతములైన-వారల మదికి సొంపుగూర్చునట్టి యనుట, గీత=వేణుగానముచేతను, వేష=అలంకారముచేతను, కలిగిన, హర్షాత్=సంతోషమువలన, గోపీనాం=గోపికలయొక్క, ఆపీన .. గూఢమ్-ఆపీన=అంతట బలుపునొందిన, స్తనభర=గుబ్బలపెంపుచేత, నిర్భర=గాఢముగా, ఉపగూఢం=కౌఁగిలింపఁబడినదియు - గోపికలు తమకు మరులు సొంపుగూర్చునట్టికృష్ణుని వేణునాదమును వేషమును జూచి యుబ్బి బలుపైనచన్నుఁగవ లుబ్బ బిగ్గఁ గౌఁగిలించుకొందురనుట, కేళీనాం=క్రీడలయొక్క, రసైః=సారస్యములచేత-సరసములైన క్రీడలయందలి ప్రతివిశేషములచేత ననుట, ఉపాస్యమానం=సేవింపఁబడుచున్నదియు-మిక్కిలి క్రీడలాడవలయునని వింతవింతకోర్కులఁ గలిగియుండునది యనుట, కావున నే, కాళిన్దీ .. చరం-కాళిన్దీ=యమునానదియొక్క, పులిన=ఇసుక

దిబ్బలయందు, చరం=తిరుగుచున్నదియు, పరం = ఉత్కృష్టమైనదియు, అగు, మహః=తేజస్సు, నః=మమ్ము, అవతు=రక్షించుఁగాక.

మ. నవలావణ్యవయోవిలాసమురళీనాదంబులం జొక్కి వ
ల్లవకాంతల్ యమునాధునీపులినలీలావేదికిం దార్చి గా
రవ మొప్పం గుచకుంభసంభృతపరీరంభంబులన్ సంధిబం
ధవిశేషంబులఁ దెల్ప మెచ్చుభువనాధారుండు నన్ బ్రోచుతన్.

తా. గోపికలమనంబులకు ప్రియంబుగా వేణువు నూఁదుచు వారికి మరులు చెలంగునట్టివేషమునఁ బొడసూపుచు మిక్కిలియుబ్బు కలిగింపఁగా వారలచే ఆయుబ్బున గబ్బిగుబ్బలు మీఁదుమిక్కిలి యుబ్బ నబ్బురముగా కౌఁగిలించుకొనఁబడినదియు, నానావిధములైనక్రీడలయందు కోర్కులు మీఱ కాళిందియిసుకదిబ్బలయందు నాడుచు తిరుగుచుండునదియు, సర్వోత్కృష్ట మైనదియు నగుశ్రీకృష్ణాఖ్యతేజము మమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ ఖేలతాం మనసి ఖేచరాఙ్గనా, మాననీయమృదువేణునిస్వనైః।
కాననే కిమపి నః కృతాస్పదం, కాలమేఘకలహోద్వహం మహః॥

టీ. ఖేచ. నిస్వనైః-ఖేచర + అఙ్గనా=దేవతాస్త్రీలకు, మాననీయ=కొనియాడఁదగిన, మృదు=మృదువులైన, వేణునిస్వనైః=వేణుధ్వనులతో, ఉపలక్షితం సత్=కూడినదియు, కాననే=బృందారణ్యమందు, కృత + ఆస్పదం=చేయఁబడిన యునికి గలదియు-బృందావనమందు వర్తించునదియు, కాల ద్వహం-కాలమేఘ=నల్లని మేఘముతోడ, కలహ=జగడమును, ఉద్వహం=వహించినదియు-తననల్లని కాంతివలన నీలమేఘముతో జగడమాడునది యనుట-నల్లనిమబ్బును మించినకాంతి గలది యని భావము, కిమపి=ఇట్టిదట్టిదని చెప్పరానిదియు, అగు, మహః=కృష్ణాఖ్య తేజము, నః=మాయొక్క, మనసి=మనస్సునందు, ఖేలతాం=విహరించుఁగాక.

మ. అమరీమానితవేణుగానమున బృందారణ్యమందారబృం
దముక్రిందన్ యమునాతరంగకణికాంతర్వేదికామధ్యదే
శమునన్ సాంద్రఘనాఘనప్రతిభటశ్యామద్యుతిం బొల్పుధా
మము నామానసపీఠికం గరుణ గ్రక్కన్ నిల్చుఁగా కెప్పుడున్. 81

తా. దేవతాస్త్రీలును మిక్కిలి కొనియాడునట్లు మృదువుగా వేణునాదములు నిగుడ్చుచు, నల్లనిమబ్బుతో జగడమాడునును మేనికాంతి వెలుఁగ, ఇట్టిదట్టిదని చెప్పరానిదై బృందారణ్యమందు వర్తించుశ్రీకృష్ణాఖ్యతేజము మామనంబులందు విహరించుఁగాక.

శ్లో॥ ఏణీశాబవిలోచనాభి రలసశ్రోణీభరప్రౌఢిభి
ర్వేణీభూతరసక్రమాభి రభితశ్శ్రేణీకృతాభి ర్వ్రతః।

పాణీద్వ్యాచ వినోదయన్ రతిపతే స్తూణీశయై స్సాయకై
ర్వాణీనా మపదం పరం వ్రజజనక్షోణీపతిః పాతు నః॥ 82

టీ. అలస ప్రౌఢిభిః-అలస=మందములైన-బటువులగుటచే మందసంచారముగలయనుట, శ్రోణీభర=పిఱుఁదులయతిశయముచే - నిబ్బరములైనపిఱుఁదులచేత ననుట, ప్రౌఢిభిః=సామర్థ్యములు గలవారును, నిబ్బరపు పిఱుఁదులచె మందముగా వచ్చువిలాసమున సమర్థలైనవారనుట, వేణీ క్రమాభిః-వేణీభూత=ప్రవాహముగా చేయఁబడిన-వెల్లి గొలుపఁబడిన యనుట, రస=శృంగారరసముయొక్క, ఆక్రమాభిః=ఆక్రమించుట గలవారును-శృంగారరసము వెల్లిగొని పయికొన్నట్టివారనుట, కావుననే, అభితః=చుట్టును, శ్రేణీకృతాభిః=బంతిగాఁ జేయఁబడినవారును-బాహులుగా చుట్టుకొనియున్నవారనుట చుట్టును బంతులు గొనియున్నవారనుట, ఇట్టివారగు, ఏణీశాబవిలోచనాభిః-ఏణీశాబ= లేడిపిల్లవంటి, విలోచనాభిః=కన్నులు గల స్త్రీలచేత-లేడిపిల్ల కన్నులవలె మిక్కిలి బెళుకులైన కన్నులు గలగోపికలచేత ననుట, వృతః=చుట్టఁబడినవాఁడును-మిక్కిలిబెళుకుఁగన్నులు గలగోపయువతులు బలితంపుఁబిఱుఁదులబరువుచేనైన మెల్లనినడకలవిలాసముతో వచ్చి కృష్ణుం జూచి శృంగార రసము వెల్లిగొని తమ్ము ముంచుకొనఁగా వానిచుట్టును బంతులుగొని, బెళుకుఁజూడ్కులు నిగుడ్చుచు బలసియుండిరని యర్థము. ఇట్టివాఁడును, రతిపతేః=మన్మథుని యొక్క, పాణీద్వ్య=రెండుచేతులను, తూణీశయైః=వానిపొదులయందలి, సాయకైః =బాణములచేత, వినోదయన్=క్రీడించునట్లుగా చేయుచున్నవాఁడు-మన్మథుని రెండు చేతులతోను పొదులందలిబాణము లెత్తి ప్రయోగించునట్లు చేయుచున్నవాఁ డనుట -ఇచట 'పాణీ' అని రెండుచేతులతోను బాణము లెత్తునట్లు చేసినాఁడని చెప్పుటచే బాణము లవ్యారిగా లెక్కలేనట్లు వేవేగ దొడిగించినాఁడని యర్థము-మీఁదమిక్కిలి మన్మథవికారము గలిగించినాఁ డని భావము, వాణీనాం=వాక్కులకు, పరం= మిక్కిలియు, అపదమ్=విషయముకానివాఁడును-వాచామగోచరుండనుట, వ్రజ .. పతి -వ్రజజన=గోపసమూహమునకు, క్షోణీపతిః=రాజైనవాఁడును, చూచుటకు కేవలముగొల్లలకు రాజు;మహిమయో వాచామగోచరము అనుట, గోపకులరాజైనశ్రీకృష్ణుఁడు, నః =మమ్ము, పాతు=రక్షించుఁగాక.

మ. సొలపుంజూపులు గబ్బిగుబ్బలు ఘనశ్రోణీభరప్రౌఢి ని
స్తులశృంగారరసోర్మికల్ గలుగునింతుల్ బారులై క్రొవ్వగ
స్థలతూణీశయబాణ మంగజుఁడు పాణిం బూనఁగాఁ జేయున
చ్చలువున్ వ జ్మనసాతిలంఘితుఁ బరున్ సేవింతు నందాత్మజున్.

తా. గొల్లజవరాండ్రు బలితంపుఁబిఱుఁదుల వ్రేఁగున అల్లనినడలతో వచ్చి, శృంగారరసము వెల్లిగొని తమ్ము పైకొనఁగా, లేడిపిల్లవంటి బెళుకుఁగనుదామ్కులు

నిగుడ్చుచు చుట్టును బంతులుగొని బలసియుండఁగా, మన్మథుని నవ్వారిగా తూపు లేయునట్లు చేసి వారిని మరులుకొలుపుచు, కామాయగోచరుఁడై, గొల్లజనులకు రాజై యొప్పు కృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ కాళిన్దీపులినే తమాలనిబిడచ్ఛాయే పురస్సంచర
 త్తోయే తోయజపత్రపాత్రనిహితం దధ్యన్న మశ్నాతి యః।
 వామే పాణితలే నిధాయ మధురం వేణుం విషాణం కటి
 ప్రాన్తే గాశ్చ విలోకయన్ ప్రతికలం తం బాల మాలోకయే॥83

టీ. యః=ఎవఁడు-ఏచిన్నికృష్ణుఁడనుట, వామే=డాపలిదియైన, పాణితలే=అఱచేతియందు, మధురం=చెలువైన, వేణుం=పిల్లఁగ్రోవిని, కటిప్రాన్తే=మొల ప్రక్కను, విషాణం=కొమ్మువాద్యమును, నిధాయ=ఉంచి, ప్రతికలం=ప్రతిక్షణమును, గాశ్చ=గోవులను, విలోకయన్ = చూచుచున్నవాఁడగుచు, తమాల... ఛాయే-తమాల=చీఁకటిమ్రాఁకులయొక్క, నిబిడ=దట్టమైన, ఛాయే=నీడ గలదియు, పురః తోయే-పురః=ముందట, సంచరత్=ప్రవహించుచున్న, తోయే=జలము గలదియు, అగు, కాళిన్దీపులినే=యమునయొక్కయిసుకతిన్నెయందు, తోయజ నిహితం-తోయజపత్ర=తామరాకనెడి, పాత్ర=పాత్రమందు, నిహితం=ఉంపఁబడినదైన, దధి + అన్నం=పెరుఁగన్నమును-లేక చలిదిని, అశ్నాతి=భుజించుచున్నాఁడో, తం=ఆ- ప్రసిద్ధుఁడైన, బాలం = బాలకృష్ణమూర్తిని, ఆలోకయే=చూచుచున్నాను.

ఉ. చీఁకటిమ్రానిజొంపమునఁ జెన్నగుసైకతవేది నీలపు
 న్వాఁకజలంబులో మురళి వామకరంబునఁ బట్టి దట్టిపైఁ
 దాకొనగొమ్ముఁ జెక్కుకొని తామరపాకునఁ జల్ది మెక్కుచున్
 గోకులముం బ్రతిక్షణముఁ గూరిమిఁ గన్గొను బాలుఁ గాంచెదన్.83

తా. ఎడమచేత సొగసైనపిల్లంగ్రోవిని బట్టి, మొలప్రక్కను బూరగొమ్ము చెక్కుకొని, ప్రతిక్షణమును ఆవులను జూచుచు యమునానదియందు చీఁకటిమ్రాని నీడగల యిసుకదిన్నెపైఁ గూర్చుండి, ముందు యమునాజలము లుండఁగా, తామరపాకును పాత్రగాఁజేసికొని, యందు పెరుఁగుకూటిని పెట్టుకొని భుజించుచున్నబాల కృష్ణుని నేను జూచుచున్నాను.

శ్లో॥ య ద్గోపీవదనేన్దుమణ్డన మభూ త్కస్తూరికాపత్రికం
 య ల్లక్ష్మీకుచశాతకుమ్భకలశే వ్యాకోశ మిన్దీవరమ్।
 య న్నిర్వాణవిధానసాధనవిధౌ సిద్ధాఞ్జనం యోగినాం
 త న్నశ్శ్యామల మావిరస్తు హృదయే కృష్ణాభిధానం మహః॥ 84

టీ. యత్=ఏది, గోపీ...మణ్డలమ్-గోపీ=గోపస్త్రీలయొక్క, వదన+ఇన్దు=చంద్రునివంటి మొగమునకు, మండనం=భూషణమైన, కస్తూరికాపత్రకమ్=కస్తూరి తిలకము, అభూత్=అయ్యెనో, యత్=ఏది, లక్ష్మ్యా=లక్ష్మీదేవియొక్క, కుచ=స్తనములనెడి, శాతకుమ్భకలశ=బంగారుకుండలయందు, వ్యాకోశం=వికసించినట్టి, ఇన్దీవరమ్=నల్లగలువ, (అభూత్=అయ్యెనో), యత్=ఏది, యోగినాం=యోగులకు, నిర్వాణ...విధౌ-నిర్వాణ=ముక్తియనెడి, నిధాన=నిక్షేపముయొక్క, సాధన=సాధించుటయొక్క, విధౌ=విధానమందు, సిద్ధాఞ్జనం=సిద్ధులకాటుక-పాఁతఱ తెలుపునట్టి కాటుక, అభూత్=అయ్యెనో-కాటుకచేత పాఁతఱను దెలిసికొని పొందినట్లు దీనిచే యోగులు ముక్తిని తెలిసి పడయుదురనుట, శ్యామలం=నల్లనిదైన, తత్=ఆ-ప్రసిద్ధమైన, కృష్ణ+అభిధానం=కృష్ణుఁడనుపేరుగల, మహః=తేజము, నః=మాయొక్క, హృదయే=హృదయమందు, ఆవిరస్తు=ప్రకాశించుఁగాక. 'శ్యామలం' అని నల్లనితేజస్సు గాన కస్తూరికాపత్రకముగాను, వికసించినయిందీవరముగాను, సిద్ధాంజనముగాను, రూపించినాఁడని తెలియునది. గోపీవదనములయందు కస్తురిబొట్టు అనుటచే కస్తూరిబొట్టువలె వన్నెగలిగించువాఁడనుట-గోపీవదనములయెడ చుంబనాదిపరాయణుఁడని భావము. లక్ష్మీకుచకుంభములందు వికసించిన నల్లగలువ యనుటచే నట్టి నల్లగలువవలె చెలువు గులుకువాఁడనుట-లక్ష్మీకుచకుంభములయెడ నిరంతరాలింగనలోలుఁడనుట. యోగులకు సిద్ధాంజనమనుటచే ముక్తికి నొకఁడే ప్రాపకమైనవాఁడని భావము. 'కస్తూరికా'పత్రక మనుటచే సౌరభ్యమును 'వ్యాకోశ' మిందీవర మనుటచే శోభాతిశయమును 'సిద్ధ' అంజన మనుటచె అతివతానుపమమహత్త్వమును ధ్వనితములు.

ఉ. ఏహరి వల్లవీజనముఖేందులకుఁ మృగనాభిచిత్రకం
బేహరి కల్కిగొమ్మకుచహేమఘటంబుల నొప్పునుత్పలం
బేహరి ముక్తిసేవధి మునీంద్రులకుం గనఁ జేయునంజనం
బాహరినీలమూర్తి హృదయంబున సన్నిధిఁ జేయుఁగావుతన్. 84

తా. ఏది గోపస్త్రీలచంద్రబింబములవంటి ముఖములకు కస్తురిబొట్టువలె నీటు చూపునో, ఏది లక్ష్మీదేవిబంగరుకుండలవంటికుచములందు వికసించిన నల్లగలువవలె చెలువు గులుకునో, ఏది యోగులముక్తి యనెడిపాఁతఱను దెలిసికొనుటకు సిద్ధాంజనమువలె నుండునో, కృష్ణుఁ డనెడియానల్లనితేజము, మాహృదయములందుఁ బ్రకాశించుఁగాక.

శ్లో॥ ఫుల్లేన్దీవరకాన్తి మిన్దువదనం బర్హావతంసప్రియం
శ్రీవత్సాఙ్క ముదారకౌస్తుభధరం పీతామ్బరం సున్దరమ్।
గోపీనాంనయనోత్పలార్చితతనుం గోగోపసఙ్ఘావృతం
గోవిన్దం కలవేణునాదనిరతం దివ్యాఙ్గభూషం భజే॥ 85

టీ. ఫుల్ల...కాన్తిమ్-ఫుల్ల=వికసించిన, ఇన్దీవర=నల్లగలువలవంటి, కాన్తి=కాంతి గలవాఁడును, ఇన్దువదనమ్=చంద్రునివంటి మొగము గలవాఁడును, బర్హా..ప్రియమ్-బర్హా=నెమిలిపురి యనెడి, అవతంస=శిరోభూషణమే, ప్రియమ్=ఇష్టమైనది గాఁ గలవాఁడు-నెమిలిపురిని తలయందు సొమ్ముగా చెరువుకొనుటయే వానికి మిక్కిలియిష్టమనుట, శ్రీవత్స+అఙ్కమ్-శ్రీవత్స=శ్రీవత్సమను పుట్టుమచ్చ, అఙ్కమ్=గుఱుతుగాఁగలవాఁడును, ఉదార కౌస్తుభధరమ్-ఉదార=గొప్పదియైన, కౌస్తుభ=కౌస్తుభమనెడి కెంపును, ధరం=తాల్చువాఁడును, పీత+అమ్బరం=పచ్చనివస్త్రము గలవాఁడును, సున్దరం=చెలువైనవాఁడును, గోపీనాం=గోపస్త్రీలయొక్క, నయనతనుమ్ - నయన=కన్నులనెడి - చూపులనెడి యనుట, ఉత్పల=నల్లకలువలచేత, అర్చిత=పూజింపఁబడిన, తనుం=దేహము గలవాఁడును -గొల్లచెలువలెల్ల కృష్ణుని శరీరము సారెకు చూచుచుందురని భావము, గో. వృతమ్-గో=గోవులయొక్కయు, గోప=గొల్లలయొక్కయు, సంఘ=సమూహముచేత, ఆవృతమ్=ఆవరింపఁబడినవాఁడును, కల. నిరతం-కల=అవ్యక్తమధురమైన, వేణునాద=పిల్లఁగ్రోవిరవళియందు, నిరతమ్=ఆసక్తుఁడైనవాఁడును,-మిక్కిలి పిల్లఁగ్రోవిని మధురముగా నూఁదుచుండువాఁడనుట, దివ్య..భూషం-దివ్య=శ్రేష్ఠములైన, అఙ్గభూషం = దేహాలంకారభూషణములు గలవాఁడును, అగు, గోవిన్దమ్=కృష్ణుని, భజే=కొలుచుచున్నాను.

శా. శ్రీవత్సాంకితు గోపికానయనరాజీవార్చితుం గోపగో
సేవాభావితుఁ గౌస్తుభోల్లసితు వంశీనాదమోదాన్వితున్
గోవిందున్ నవపింఛయుక్తు శశివక్త్రున్ ఫుల్లనీలోత్పలున్
శ్రీవిభ్రాజితు హాటకాంబరయుతున్ సేవింతు భూషాంచితున్. 85

తా వికసించిన కలువలవంటి నల్లనికాంతి గలవాఁడును, చంద్రునివంటి ముఖము గలవాఁడును, నెమిలిపురి తలయందు చెరువుకొనుట కిష్టపడువాఁడును, శ్రీవత్సమను పుట్టుమచ్చగలవాఁడును, గొప్పకౌస్తుభమను కెంపు దాల్చువాఁడును, పచ్చనివలువ గట్టువాఁడును, సుందరమైనవాఁడును, గోపస్త్రీలచూపు లనెడికలువలచే నిలువెల్లఁ బూజింపఁబడినవాఁడును, గోవులును గోపకులును చుట్టు బలసియుండువాఁడును, అవ్యక్తమధురమగు వేణుధ్వని గలవాఁడును, దివ్యములైన భూషణములు మేనం దాల్చినవాఁడును, అగుశ్రీకృష్ణుని భజించుచున్నాను.

శ్లో॥ యన్నాభీసరసీరుహాన్తరపుటే భృఙ్గాయమాణో విధిః
యద్వక్షః కమలావిలాసనదనం యచ్చక్షుషీ చేన్దినా।
యత్పాదాబ్జవినిస్సృతా సురనదీ శమ్భోశ్శిరోభూషణం
యన్నామస్మరణం ధునోతి దురితం పాయాత్స నః కేశవః॥ 86

టీ. యన్నాభే పుటే-యత్=ఎవ్వనియొక్క, నాభీ= బొడ్డునందలి, సరసీరుహ=తామరయొక్క. అంత=లోపలయందు, పుటే=దొన్నెయందు-దొన్నెవలెనున్నయాతామరలోపలిభాగమున, విధిః= బ్రహ్మదేవుఁడు, భృఙ్గాయమానః= తుమ్మెదవలె నాచరించుచున్నవాఁడో, యత్ + వక్షః=ఎవనిఱొమ్ము, కమలా...సదనమ్-కమలా=లక్ష్మీదేవికి, విలాస=లీలార్థమైన, సదనమ్=గృహమో, యత్ + చక్షుషీచ=ఎవ్వనికండ్లుకన్నులును, ఇన్దు + ఇనౌ = చంద్రసూర్యులో, యత్ . సృతా-యత్పాదాబ్జ= ఎవ్వనిచరణారవిందములనుండి, వినిస్సృతా=వెలువడినదైన సురనదీ=గంగానది, శమ్భోః = శివునియొక్క, శిరోభూషణమ్ = తలసొమ్మో, యత్ నామస్మరణం=ఎవ్వనిపేరు స్మరించుట, దురితం=పాపమును, ధునోతి=చెదరఁగొట్టునో, 'ధునోతి' అను పాఠమున దహించునో, సః= ఆ-ప్రసిద్ధుఁడైన, కేశవః= శ్రీకృష్ణుఁడు, నః=మమ్ము, పాయాత్=రక్షించుఁగాక. బొడ్డుఁదమ్మి బ్రహ్మకు పుట్టినిల్లు కన్నులు రెండును సూర్యచంద్రులు. పాదతీర్థము శివుఁడు శిరసా వహించెను. నామస్మరణము సర్వపాపనిర్మూలము. అట్టిమహాత్మ్యము గలవాఁడే రక్షింప నర్హుఁడుగాన మమ్ము రక్షించుఁగాత మని భావము.

ఉ. ఎవ్వనినాభికంజమున కై భృంగముభంగిఁ జెలంగుఁ బద్మజుం
డెవ్వనికన్ను లిందురవు లెవ్వనివక్షము లచ్చి కాటప
ట్టెవ్వనిపాదపద్మజల మీశుజటాటవిఁ బొల్చుభూషణం
బెవ్వనిఁ బేర్కనం గలుష మీఁగునొ యాహరి నన్నుఁ బ్రోచుతన్.

తా. ఎవ్వనిబొడ్డుఁదామరలోపల బ్రహ్మ తుమ్మెదవలెఁ జూపట్టునో, ఎవ్వని వక్షము లక్ష్మికి విలాసమందిరమో, ఎవ్వనికన్నులు రెండును సూర్యచంద్రులో, ఎవ్వని పాదారవిందములనుండి బయలుదేఱినగంగ శివునికి తలసొమ్ము అయ్యెనో, ఎవ్వని నామము స్మరింపఁగా పాపములు పటాపంచలగునో, యాశ్రీకృష్ణుఁడు మమ్ము రక్షించుఁగాక.

అవ. గోపికటాక్షములు కృష్ణునియవ్యయావయవములపైఁ బొలయునప్పుడు చూపట్టుభంగులను వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ రక్షన్తు త్వా మసితజలజై రఞ్జలిః పాదమూలే
మీనా నాభీసరసి హృదయే మారబాణా మురారేః।
హారాః కణ్ఠే హరిమణిమయా వక్త్రపద్మే ద్విరేఫాః
పిఞ్ఛాపీడా శ్చికురనిచయే ఘోషయోషిత్కటాక్షాః॥ 87

టీ. మురారేః=శ్రీకృష్ణునియొక్క, పాదమూలే= అడుగులమొదట, అసితజలజైః=నల్లగలువలచేనయిన, అఞ్జలిః=దోయిలియును, నాభీసరసి=బొడ్డు అనెడి కొలఁకునందును, మీనాః=చేఁపలును, హృదయే=ఱొమ్మునందు-మనస్సునందని భావ

ము, మారబాణాః=మన్మథునిబాణములును-ఇచట హృదయశబ్దమునకు బాణము లను
టంబట్టి యొప్పునిదియు మన్మథబాణప్రయుక్తమైన భావవికారమునుబట్టి మన స్సని
యు నర్థములు గ్రాహ్యములు, కణ్ఠే=కంఠమునందు, హరిమణిమయాః=ఇంద్రనీలమణి
వికారములైన,హారాః=హారములును, వక్త్రపద్మే=మోముఁదామరయందు,ద్విరేఫాః=
తుమ్మెదలును, చికురనిచయే=కురులసమూహమునందు, పిఞ్ఛ+ఆపీడాః=నెమిలి
పురి యానెడి శిరోభూషణములును, అగు, ఘోష...కటాక్షాః-ఘోషయోషిత్=
గొల్లచెలువలయొక్క, కటాక్షాః= కడగంటిచూపులు, త్వాం=నిన్ను, రక్షన్తు=
రక్షించుఁగాక-గోపికలకటాక్షములు నల్లనివి గావున కృష్ణుపాదము మొదలుకొని
శిరస్సువఱకును నల్లగలువలు మొదలైనవిగా రూపింపఁబడియె నని తెలియునది.

చ. కమలదళాక్షునంఘ్రులకుఁ గల్వలదోయిలి నిమ్ననాభికూ
పమునకు మీలు పేరెదకు భావజువాలు శిరోధి కింద్రర
త్నములసరాలు మోమువిరిదమ్మికిఁ దుమ్మెదచాలు మౌళికిన్
విమలపుఁబీలిడాలు దగుక్రేతలచూపులు నిన్నుఁ బ్రోచుతన్. 87

తా. గోపికలనల్లనికడగంటిచూడ్కులు కృష్ణునిపాదమూలమునం బొలసినప్పు
డు నల్లకలువలదోయిలివలెను, కొలఁకువలె నుండుబొడ్డునందు చేపలవలెను, హృద
యమునందు మన్మథునితూపులవలెను, కంఠమునందు ఇంద్రనీలమణిహారములవలెను,
ముఖకమలమునందు తుమ్మెదలవలెను, కురులయందు నెమిలిపురిదండలవలెను, ప్రకా
శించుచుండెను. అట్టి కటాక్షములు నిన్ను రక్షించుఁగాక.

అవ. వేకువ నిదుర లేచునప్పటికృష్ణునిచిన్నెలను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ దధిమథననినాదై స్త్యక్తనిద్రః ప్రభాతే
నిభృతపద మగారం వల్లవీనాం ప్రవిష్టః ।
ముఖకమలసమీరై రాశు నిర్వాప్య దీపాన్
కబళితనవనీతః పాతు గోపాలబాలః ॥ 88

టీ. ప్రభాతే=కొంత తెల్లవాఱునపుడు,దధి . నాదైః-దధి= పెరుఁగుయొక్క,
మథన=చిలుకుటవలనఁ బుట్టిన, నినాదైః= ధ్వనులచేత, త్యక్తనిద్రః సన్_త్యక్త=
విడువఁబడిన, నిద్రః సన్=నిదురగలవాఁడగుచు, నిభృతపదం యథాతథా-నిభృత=
రహస్యమైన, పదం యథాతథా=అడుగులు గలుగునట్లుగా-రహస్యముగ నెవ్వరికిని
తెలియనట్లు అడుగులిడుచు ననుట, వల్లవీనాం=గోపికలయొక్క, అగారం=గృహ
మును-గృహములను అనుట,ప్రవిష్టః సన్=ప్రవేశించినవాఁడగుచు, ముఖ . సమీరైః
-ముఖకమల=మోముఁదామరయొక్క, తామరవంటి మొగముయొక్క, సమీరైః=
వాయువులచేత-నోటితో ఊఁదుటచేఁ బుట్టినవాయువులచేత ననుట, దీపాన్=దీప

ములను, ఆశు=శీఘ్రముగా, నిర్వాప్య=ఆర్పి, కవళితనవనీతః-కబళిత = మ్రింగఁబడిన, నవనీతః=వెన్నగలవాఁడగు-వెన్నను మ్రింగినవాఁడగు, గోపాలబాలః=గొల్లపిల్లవాఁడగు కృష్ణుఁడు, నః = మమ్ము, పాతు=రక్షించుఁగాక.

ఉ. ప్రొద్దునఁ జల్లఁ జిల్కు రవకములఁ జెవి సోఁకినయంతలోపలన్
నిద్దుర లేచి గోపరమణీసదనంబులఁ జొచ్చి యొయ్యన
న్నద్దు మణంచి యాస్యపవనంబున నాళముఁ బూని దీపము
ల్పెద్ద యొనర్చి వెన్నఁ గబళించినగోపకుమారుఁ గాంచెదన్. 88

తా. తెల్లవాఱునపుడు పెరుఁగు చిలుకుధ్వనులు విని నిదురలేచి యెవ్వరికిని తెలియకుండునట్లు మెల్లగా నడుగు లిడుచు గొల్లచెలువలయిండ్లు చొచ్చి వెలుఁగుచున్నదీపముల నోటితో నూఁది వెన్నలను మ్రింగినచిన్నిబాలకృష్ణుఁడు మమ్ముఁగాచుఁగాత.

శ్లో॥ ప్రాతః స్మరామి దధిఘోషవినీతనిద్రం
నిద్రావసానరమణీయముఖారవిన్దమ్ ।
హృద్యానవద్యవపుషం నయనాభిరామ
మున్నిద్రపద్మనయనం నవనీతచోరమ్॥ 89

టీ. దధి ... నిద్రం-దధిఘోష=పెరుఁగు చిలుకుటవలని చప్పుడుచేత, వినీత=అడఁప బడిన-పోఁగొట్టఁబడిన, నిద్రం=నిద్ర గలవాఁడును, నిద్రా ... విన్దమ్-నిద్రా=నిద్రయొక్క, అవసాన = కడపట, రమణీయ=సుందరమైన, ముఖ + అరవిన్దమ్=ముఖకమలము గలవాఁడును - నిదుర లేవఁగానే యానిదురమబ్బుచే సొగసై తామరవలె తులకించుమొగము గలవాఁడనుట, హృద్య ... వపుషం-హృద్య=మనోజ్ఞమై, అనవద్య=దోషరహితమైన, వపుషం=దేహముగలవాఁడును, నయన + అభిరామం=కన్నులకు మనోహరమైనవాఁడును-లేక కన్నులచేత మనోజ్ఞుఁడైనవాఁడును, ఉన్నిద్ర ... నయనం-ఉన్నిద్ర=వికసించిన, పద్మ = తామరరేకులవంటి, నయనమ్ = కన్నులు గలవాఁడును, అగు, నవనీతచోరం = వెన్నదొంగ యైన చిన్నికృష్ణుని, ప్రాతః = రేపకడ, స్మరామి=స్మరించుచున్నాను నిదురమబ్బుతోఁ గూడినమొగముతో 'నవనీతచోరమ్' వెన్న దొంగిలించుటకై తమకపడుచున్న చిన్నికృష్ణుని స్మరణము అతిభోగ్యమని యిట హృదయము.

చ. పెరుఁగు మథించువేళఁ గనికపెట్టుక లేచిననిద్రమబ్బుతో
నరుణిమఁ జెందుకన్నుఁగవకయుందముఁ జారుముఖారవిందముల్
సరసతనూవిలాసములకచందముఁ జూడ్కికి వేడ్క సేయఁగాఁ
బరఁగెడువెన్నదొంగను బ్రభాతమునన్ నుతియింతు నామదిన్.

తా. పెరుఁగుఁ జిలుకుచప్పుడు విని నిదురలేచి యావులింపుచున్న మొగము కొంచెముతెరచినదై తామరవలె తులకింపఁగా, అందమై యేకరూపముగల మేను గలిగి, కన్నులపండువై, విరిసినతమ్మివలె నున్నకన్నులు గల చిన్నారివెన్నదొంగను చిన్ని కృష్ణుని రేపకడ స్మరించుచున్నాను.

శ్లో. ఫుల్లహల్లకవతంసకోల్లస, ద్గల్ల మాగమగవీగవేషితమ్।
వల్లవీచికురవాసితాఙ్గులీ, పల్లవం కమపి వల్లవం భజే॥ 90

టీ. ఫుల్ల...గల్లమ్-ఫుల్ల = వికసించిన, హల్లక = ఎఱ్ఱదామర యనెడి, వతంసక = కర్ణావతంసముచేత-చెవిని ధరింపఁబడెడిభూషణముచేత, ఉల్లసత్ = ప్రకాశించుచున్న, గల్లమ్ = చెక్కిళ్లు గలవాఁడును, ఆగమ గవేషితమ్-ఆగమగవీ = వేదాంతవాక్యములచేత, గవేషితమ్ = వెదకఁబడుచున్నవాఁడును - వేదాంత వాక్యములకును ప్రతిపాదింప నలవి కానివాఁ డనుట, వల్లవీ... పల్లవమ్-వల్లవీ = గోపికలయొక్క, చికుర = కుంతలములచేత, వాసిత = పరిమళించునట్లు సేయఁబడిన, అంగుళీపల్లవం = చిగుళ్లవంటి వ్రేళ్లు గలవాఁడును-గోపికలకురులు దువ్వి పువ్వులిడి కొప్పు జడ మొదలగునవిగాఁ బన్నుచుండువాఁడుగావున ఆకుంతలములచే వాసించు చున్న వ్రేళ్లు గలవాఁడనుట, కమపి = ఇట్టిట్టని చెప్పరానివాఁడును, అగు, వల్లవం = గొల్లవానిని-గోపాలకృష్ణునిని, భజే = సేవించుచున్నాను. నిజమునకు 'ఆగమగవీ గవేషి'తుఁడు. మాపునకు 'వల్లవీచికురవాసితాంగుళీపల్లవుఁ' డగు 'వల్లవుఁ' డు కనుక 'కమపి' అనిర్వాచ్యుఁ డని భావము.

ఉ. హల్లకతల్లజశ్రుతిపుటాభరణోజ్జ్వలగల్లభాగునిన్
వల్లవకామినీచికురబంధసుమోత్కరవాసితాంగుళీ
పల్లవు మానిమానసవిభాసితు వేదగవీగవేషితున్
సల్లలితారుణాంబుజవిశాలవిలోచనుఁ గొల్చెదన్ మదిన్. 90

తా. చెవిసందుల విలాసముకొఱకుఁ జొనిపినయెఱ్ఱదామరలచేఁ గొమరు సూపుచున్న చెక్కిళ్లు గలవాఁడును, వేదాంతవాక్యములకును గోచరింపనివాఁడును, గోపికలకుంతలములను దువ్వి పువ్వులు సుతిమితైై సేయుటచే వాసించుచున్న చిగుళ్ల వంటి వ్రేళ్లు గలవాఁడును, అనిర్వాచ్యుఁడును, అగుగోపాలకృష్ణుని సేవించుచున్నాను.

శ్లో॥ స్తేయం హరే ర్హరతి యన్నవనీతచౌర్యం
జారత్వ మస్య గురుతల్పకృతాపరాధమ్।
హత్యాం దశాననహతి ర్మధుపానదోషం
యత్పూతనా స్తనపయ స్స పునాతు కృష్ణః॥ 91

టీ. యత్ = ఎందుచేత, హరేః = శ్రీకృష్ణునియొక్క, నవనీతచౌర్యం = వెన్న దొంగతనము, స్తేయం = దొంగతనమును, హరతి = హరించుచున్నదో, అస్య = ఈ

కృష్ణునియొక్క, జారత్వం = విటభావము, గురు .. రాధం-గురుతల్ప = గురుభార్య యందు, కృత=చేయఁబడిన, అపరాధమ్ = అపరాధమును, హరతి = హరించు చున్నదో, యత్=ఎందువలన, దశాననహతిః-దశానన=రావణునియొక్క,హతిః= చంపుట, హత్యాం=బ్రహ్మహత్యాదికమును, హరతి= హరించుచున్నదో, పూతనా . పయః-పూతనా=పూతనయొక్క, స్తన=చన్నులయొక్క, పయః=పాలు-పూతన చన్నుఁబాలు గుడుచుట, మధుపానదోషం=మద్యము త్రాగినదోషమును, హరతి= హరించుచున్నదో, తతః=అందువలన-నవనీతచౌర్యాకులను అనుసంధించినమాత్రము ననే చౌర్యాదిదోషము లన్నియు హతములగునట్టిమహత్త్వము గలవాఁడగుటచేత, సః=ప్రసిద్ధుఁడైన,కృష్ణః=కృష్ణుఁడు, పునాతు=పవిత్రులను జేయుఁగాక.

చ. గురుసతిఁ గూడినట్టియఘకోటి చనుం బ్రవదజారతారతిం
బొరయవు మద్యదోషములు పూతనచన్నులు చేఁపు తెంచినం
దెరలును హత్య రావణహృతిం విన జౌర్యము వాయు వెన్నదొం
గటికము లెన్న నట్టికథ గల్గినశౌరి పవిత్రుఁ జేయుతన్. 91

తా. శ్రీకృష్ణుని వెన్నదొంగతికము స్మరింపఁగా చోరత్వము చేసినపాపమును, జారత్వమును దలంపఁగా గురుభార్యాసంగమదోషమును,రావణునిఁ జంపుట ననుసంధింపఁగా బ్రహ్మహత్యయు, పూతనచన్నుఁబాలు ద్రావుట నెన్నఁగా మద్యపానము చేసినదోషమును,బరిహృతము లగును గాన నిట్టిపవిత్రచరిత్రుఁ డగుకృష్ణుఁడు మమ్ముఁ బవిత్రులను జేయుఁగాక.

అవ. శ్రీకృష్ణవిరహముచే మదనాతుర యగునొకగోపిక మన్మథు నుపాలంభించురీతిని జెప్పుచున్నాఁడు.

శ్లో॥ మార మావస మదీయమానసే, మాధవైకనిలయే యదృచ్ఛయా।
శ్రీరమాపతి రిహాగమే దసౌ, కస్సహేత నిజవేశ్మలఙ్ఘనమ్॥ 92

టీ. హేమార=ఓమన్మథా, మాధ ..లయే-మాధవ=శ్రీకృష్ణునకు, ఏక= ముఖ్యమైన, నిలయే=వాసస్థానమైన, ఇహ=ఈ, మదీయమానసే=నామనస్సునందు, యదృచ్ఛయా=ఇచ్ఛలవిడిగా, మావస=వసించియుండకుమా, అసౌ=ఈ, శ్రీరమా పతిః=లక్ష్మీనాథుఁడగు శ్రీకృష్ణుఁడు, ఇహ=ఇచ్చటికి, ఆగమేత్=వచ్చెను, 'హే రమారమణ వార్యతా మసౌ' అను పాఠమున, హేరమారమణ=ఓలక్ష్మీపతీ, అసౌ= వీఁడు- ఈమన్మథుఁడు, వార్యతాం=వారింపఁబడుఁగాక, వీనిని వారింపుమా యనుట- నీవు వచ్చి నాకోర్కి దీర్చి యీమన్మథబాధను తీర్పుమాయని భావము. నిజ ..లఙ్ఘ నమ్-నిజ=స్వకీయమైన, వేశ్మ=గృహమును, లంఘనమ్=అతిక్రమించుట-ఆక్రమించు కొనుట యనుట,కః=ఎవఁడు, సహేత=ఓర్చును-ఎవఁడును ఓర్వఁ డనుట. శ్రీకృష్ణుని

కామించి మన్మథపీడిత నై ఈయుక్తిచే శ్రీకృష్ణునిరాక ప్రార్థించి మన్మథాగ్నిని దూలింపఁజూచిన దని భావము

చ. అనుపమదివ్యధామము ముకుందునకి నామన మట్లు గావునన్
మనసిజ నిల్వ వద్దు చనుమా వినుమా యనుమాన మేటికిన్
వనరుహలోచనుం డిటకు వచ్చిన నేరము వచ్చు నెమ్మెయిం
గనఁగృహసీమనొండొకఁడుకుందారొకని నెవ్వఁడు పైఁచుఁ జెప్పుమా.

తా. ఓమన్మథా! నామనస్సు కృష్ణునికే వాసస్థాన మైనది. కనుక నిచట విచ్చలవిడిగా వసింపకుమా. శ్రీకృష్ణుఁడును ఇదె వచ్చెను. తనయింటిని ఆక్రమించు కొనుట నెవఁ డోర్చును?

శ్లో॥ ఆకుఞ్చితం జాను కరంచ వామం, న్యస్య క్షితౌ దక్షిణహస్తపద్మే।
ఆలోకయన్తం నవనీతఖణ్డం, బాలం భజే కృష్ణ ముపానతాఙ్గమ్॥

టి. ఆకుఞ్చితం=ముడువఁబడినట్టి, వామం=డాపలి, జాను=మోఁకాలిని, కరంచ=చేతిని, క్షితౌ=భూమియందు, న్యస్య=ఉంచి-ఎడమమోఁకాలిని ఎడమచేతిని ముడిఁచి భూమిపైనిడి యనుట, దక్షిణ పద్మే-దక్షిణ=కుడిదియైన, హస్తపద్మే=తామరవంటిచేతియందు, నవనీతఖణ్డం-నవనీత=వెన్నయొక్క, ఖణ్డం=ముద్దను, ఉపానత+అంగం సంతం-ఉపానత=వ్రాల్పఁబడిన, అఙ్గం సన్తం=అవయవములు గల వాఁడగుచు-దేహమును వంచి యనుట, ఆలోకయన్తం=చూచుచున్నవాఁడును, బాలం=బాలుఁడును, అగు, కృష్ణం=కృష్ణుని, భజే=భజించుచున్నాను. 'బాలం ముకున్దం మనసా స్మరామి' అనుపాఠమున, బాలం=బాలుఁడు నగు, ముకున్దం=కృష్ణుని, మనసా=మనస్సుచేత-మనస్సునందనుట, స్మరామి=స్మరించుచున్నాను అనియర్థము. ఎడమచేయియు ఎడమమోఁకాలును మడఁచి భూమిమీఁదనానించిద నిచే దేహమును వంచి కుడిచేతివెన్నముద్దను చూచుచున్నకృష్ణునిపోలుఁపును కవి యనుసంధించినాఁడని తెలియునది.

ఉ. డాపలికేలు జానువు ముకుందారగతిన్ ధరణీతలంబున
న్నోపి యుపానతాంగమున నూల్కొని దక్షిణహస్తపంకజ
స్థాపిత మైన వెన్నఁ బ్రిముదంబునఁ జూచి చెలంగుచెల్వుని
న్గోపకుమారు దంతిగమనుకున్ సతతంబు మదిం దలంచెదన్. 93

తా. ఎడమమోఁకాలును చేయియు ముడిఁచి భూమిపై మోపి శరీరము బోరగిలవంచి కుడిచేత నుండువెన్నముద్దను జూచుచుండుబాలకృష్ణుని భజించుచున్నాను.

శ్లో॥ జానుభ్యా మభిధావన్తం, పాణిభ్యా మతిసున్దరమ్
సుకుణ్డలాలకం బాలం, గోపాలం చిన్తయే దుషః॥ 94

టీ. జానుభ్యామ్=మోఁకాళ్లచేతను, పాణిభ్యామపి=చేతులచేతను, అభిధావన్తం=పరువులిడుచున్నవాఁడును, సున్దరమ్=చెలువైనవాఁడును. 'బాహుభ్యామతిసున్దరమ్' అనుపాఠమున జానువులచేతఁ బరుగిడువాఁడును, భుజములచేత మిక్కిలి సొగసైనవాఁడును అని యర్థము,-మిక్కిలి సొగసైనబుజములు గలవాఁడనుట, సు లకమ్-సు=శ్రేష్ఠములైన, కుణ్డల=కుండలములను, అలకం=ముంగురులను గలవాఁడును, బాలం=బాలుఁడును- అగు, గోపాలం=గొల్లవానిని-గోపాలకృష్ణునిని, ఉషః=ప్రాతఃకాలమున, చిన్తయే=చింతించుచున్నాను,సుకుణ్డలాలకం కృష్ణం ధ్యాయామ్యుషసి బాలకమ్' అను పాఠమున, బాలకమ్=బాలుఁడగు, కృష్ణం=కృష్ణుని, ఉషసి=ప్రాతఃకాలమున, ధ్యాయామి=ధ్యానించుచున్నాను అని యర్థము.

ఉ. నిద్దపుమద్దికాయ లరశనిక్కఁ బసంబున జానుయానముల్
ముద్దుమొగంబునం జెలఁగుకమ్ముంగురు లందపురావిరేకయుల్
గద్దరిబెళ్కుఁజూపులుఁ జొకాటపునవ్వులుఁ గల్గుబాలకుం
బ్రొద్దున మేలుకాంచి దినకమ్ముల్ మది నెంచెద నందనందనున్. 94

తా. మోఁకాళ్లతోను చేతులతోను వోఁగాడి పరుగిడుచు, మిక్కిలి సుందరుఁడై, కుండలములు చెవుల వెలుఁగ, వెలయుబాలుని గోపాలకృష్ణుని ప్రాతఃకాలమున ధ్యానింపవలయును.

అవ. శ్రీవిష్ణుండు కవికి అవతారాంతరమునం గల భక్తిని బరిశోధింపఁదలఁచి తాను కోదండరాముఁడై యావిర్భవించి దర్శన మియ్యఁగా కవి చెప్పుచున్నాఁడు.

శ్లో॥ విహాయ కోదణ్డశరౌ ముహూర్తం
గృహాణ పాణౌ మణిచారువేణుమ్।
మాయూరబర్హంచ నిజోత్తమాఙ్గే
సీతాపతే త్వాం ప్రణమామి పశ్చాత్॥ 95

టీ. హేసీతాపతే=ఓరామా, కోదణ్డశరౌ=విల్లును బాణమును, విహాయ=విడిచి, పాణౌ=హస్తమునందు, ముహూర్తం=గడియసేపు, మణి . వేణుమ్-మణి=మణివికారమై- కావునసే, చారు-సుందరమైన, వేణుమ్=పిల్లఁగ్రోవిని, నిజ+ఉత్తమాఙ్గే=సొంతశిరమునందు, మాయూరబర్హంచ=నెమిలిపురిని, గృహాణ=గ్రహింపుము, పశ్చాత్=అనంతరము, అహం=నేను, త్వాం=నిన్నుఁగూర్చి, ప్రణమామి=నమస్కరించుచున్నాను.

మ. శరచాపంబులు మాని మానికపువంకశంబున్నతిం గేలుఁదా
మరలం బూని కిరీట మంద మగునీకమాళిం గలాపంబు దా
ల్చి రవాణంబుగ నిల్చినన్ మఱి తగన్ కసేవించి సీతామనో
హర నామెచ్చుట దీసనప్పుడుగదా కయాత్మం బ్రశంసించెదన్ 95

తా. ఓరామా! నీవిల్లును బాణములును విడిచి ముహూర్తకాలము కరమున మణిమయం బైన చెలువంపుఁబిల్లఁగ్రోవిని దాల్చి శిరంబున గిరీటంబు విడిచి నెమిలి పురిని ఔరవుకొనుము. పిదప నేను నీకు నమస్కరించుచున్నాను

అవ. ఒకగొల్లపిల్లవాఁడు కృష్ణుం జూచి చెప్పువాక్యము నిట యనుసంధించుచున్నాఁడు.

శ్లో॥ అయం క్షీరాంభోధేః పతి రితి గవాం పాలక ఇతి
శ్రితోఽస్మాభిః క్షీరోపనయనధియా గోపతనయః।
అనేన ప్రత్యూహో వ్యరచి సతతం యేన జననీ
స్తనాద ప్యస్మాకం సకృదపి పయో దుర్లభ మభూత్॥ 96

టీ. అయం=ఈ, గోపతనయః=గొల్లపిల్లవాఁడు-కృష్ణుఁ డనుట, క్షీర+అంభోధేః=పాలసముద్రమునకు, పతిరితి=దొరయనియు, గవాం=గోవులకు, పాలక ఇతి=కాపరి యనియు, క్షీర, ఉపనయన, ధియా-క్షీర=పాలయొక్క, ఉపనయన=సంపాదించుకొనెడి, ధియా=బుద్ధిచేత, అస్మాభిః=మాచేత, శ్రితః=ఆశ్రయింపఁబడెను-పాలసముద్రమునకు దొరయనియు గోవులకు పాలకుఁడనియు మేము యథేచ్ఛముగా పాలుదొరకునుతలంపుతో ఆశ్రయించితి మనుట, యేన=ఏహేతువుచేత, సతతం=ఎల్లప్పుడును, అస్మాకం=మాకు, జననీస్తనాదపి=తల్లిచన్నునుండియు, సకృదపి=ఒకానొకప్పుడైనను, పయః=పాలు, దుర్లభం=పొందనలవికానిది, అభూత్=అయ్యెనో-మాకొకప్పుడైనను తల్లిపాలు సైతము త్రాగుటకు లేకపోవుకారణమున, అనేన=వీనిచేత-ఈకృష్ణునిచేత, ప్రత్యూహః=విఘ్నము, వ్యరచి=చేయంబడెను. తల్లిపాలే లేకుండఁ జేసినప్పుడు మతి మేము కోరినట్లు గోవులపా లెక్కడిది? కాఁబట్టి మేము పాలు త్రాగుటకు విఘ్నము గావించినాఁడని యర్థము.

చ. చెలువుఁడు గోగణాధిపతి క్షీరపయోధివిహారి యీతనిం
గొలిచినఁ బాలు గల్గు ననుకోరికతోఁ గడుభక్తి సేయఁగా
బళిబళి మాదుతల్లిచనుఁబాలకు సైతము విఘ్నకర్త యై
యలవడె నెట్టుగొల్తు మిఁక నక్కట యేఁడని నమ్మి గోపకున్.96

తా. ఈగోపాలకృష్ణుఁడు పాలసముద్రమునకు దొర యనియు ఆవులను గాచువాఁడనియు కావున నే మాకు పాలు వలయునంత దొరకునని తలంచి యాశ్రయించితిమి. తుదకు తల్లిచనుఁబాలుకూడ ఒకప్పుడైనను మాకు లభించుట యరుగు గావించినాఁడు. కనుక మాకు పాలుదొరకుటకె విఘ్నముచేసినాఁడనుట చెప్ప నేల?

అవ. ఒకగోపిక చతురముగాఁ జెప్పినమాటను అనుసంధించుచున్నాఁడు.

శ్లో॥ హస్త మాక్షిప్య యాతోఽసి బలాత్కృష్ణ కి మద్భుతమ్।
హృదయా ద్యది నిర్యాసి పౌరుషం గణయామి తే॥ 97

టీ. హేకృష్ణ=ఓకృష్ణా! బలాత్=బలవంతముగా, హస్తం=చేతిని,ఆక్షిప్య=విదిల్చి, యాతః=పోయినవాఁడవు, అసి = అగుచున్నావు, కిం=ఏమి, అద్భుతమ్=ఆశ్చర్యము - నాచేయి విదుల్చుకొనిపోవుట ఒకయాశ్చర్యము కానేరదనుట, హృదయాత్=నా హృదయమునుండి, నిర్యాసియది = బయలువెడలిపోతివేని, తే=నీకు, పౌరుషం=పౌరుషమును-మగతనమును, గణయామి=లెక్కింతును-నాచేయి విదుల్చుకొనిపోవుట వింత కాదు; నామనస్సునుండి వెలికి పోయితివేని యప్పుడే నీకు పౌరుషముకలదని యెన్నుచున్నాననుట- నీవు నామనస్సును విడిచిపోనేరవని యర్థము. నిన్ను నేను సదా మనస్సుననే మఱవక స్మరించుచుందును; నీవు మఱపించినను నిన్ను నేను మఱవను అని భావము.

చ. వలచితిరా యటంచుఁ జెయిఁబట్టినఁ గౌఁగిట గారవించి చె
క్కిలిఁ గొనగోట నొక్కి కరఁబగింపక చిమ్ముక పోయె దీక్రియం
గలఁపున నిల్పఁ జక్కఁగ కబడా చనఁ గల్గినఁ బౌరుషంబు నీ
కలవడె నంచుఁ బల్కుచెలి బ నక్కునఁ జేర్చినశౌరిఁ గాంచెదన్.

తా. కృష్ణా! నీవు నాచేయి విదుల్చుకొని పోవుట యొకయాశ్చర్యము కాదు; నామనస్సునుండి వెలికి పోఁజాలితివేని యప్పుడే నీకు మగతనమున్నదని నేను దలంతును. అంతవఱకు నీకు పౌరుష మున్నదని తలంపను.

శ్లో॥ తమసి రవిరి వోద్య న్మజ్జతా మమ్బురాశౌ
ప్లవ ఇవ తృషితానాం స్వాదువర్షీవ మేఘః।
నిధిరివ విధనానాం దీర్ఘతీవ్రామయాణాం
భిషగివ కుశలం నో దాతు మాయాతు శౌరిః॥ 98

టీ. తమసి సతి=చీఁకటియందు - చీఁకటియుండఁగా, ఉద్యన్=ఉదయించుచున్న, రవిరివ=సూర్యునివలెను, అమ్బురాశౌ=సముద్రమునందు, మజ్జతాం=మునుఁగుచున్నవారికి, ప్లవఇవ=తెప్పవలెను, తృషితానాం=దప్పిగొన్నవారికి, స్వాదువర్షీ - స్వాదు=భోగ్యముగా, వర్షీ =వర్షించుచున్న, మేఘఇవ=మేఘమువలెను, విధనానాం = ధనములేనివారలకు, నిధిరివ=నిక్షేపమువలెను, దీర్ఘ ..యాణాం - దీర్ఘ=ఎడతెగక సాఁగుచున్న, తీవ్ర=వేండ్రములైన, ఆమయాణాం=రోగములుగలవారికి, భిషగివ=వైద్యునివలెను, శౌరిః=శ్రీకృష్ణుఁడు, నః=మాకు, కుశలం=కుశలమును, దాతుం=ఇచ్చుటకు, ఆయాతు=వచ్చుఁగాక.

మ. అడవిం జీఁకటిఁ బోవువాని కుదయం బైనట్టిసూర్యాకృతిన్
జడధిం గ్రుంగఁగ నావ దగ్గఱినయోజం బేదకున్ లిబ్బి చౌ

ప్పడురీతిం దృష దీర్ఘ౯గా జడిమొగుల్ క్రిపైకొన్నచందాన నో
వ్వాడర౯ మా న్వదువై ద్యనట్లు హరి డాకయర౯ వచ్చి నన్ బ్రోచుతన్.

తా. చీఁకటి గలిగినప్పుడు సూర్యుఁడుదయించినట్లును, సముద్రమునం బడి మునుంగువానికి నావ చేకూటినట్లును, దప్పిగొన్నవానికి నింపైనవర్షము మబ్బు గురిసినట్లును, పేదకు పెన్నిధి దొరకినట్లును, దీర్ఘరోగమున బాధపడువారికి వైద్యుఁడు లభించునట్లును, సంసారబద్ధుల మైనమమ్ము కృష్ణుఁడు వచ్చి రక్షించుఁగాక.

అవ. ఇందు మదనగోపాలమంత్రమూర్తిని కవి వర్ణించుచున్నాఁడు.

శ్లో॥ కోదణ్డం మసృణం సుగన్ధి విశిఖం చక్రాబ్జపాశాఙ్కుశం
హైమీం వేణులతాం కరైశ్చ దధతం సిన్దూరపుఞ్జారుణమ్।
కన్దర్పాధికసున్దరం స్మితముఖం గోపాఙ్గనావేష్టితమ్
గోపాలం మదనాధిపం త మభజం త్రైలోక్యరక్షామణిమ్॥ 99

టీ. మసృణం = మృదువైన-చెఱకుమయమైన-ఇచట 'మదనాధిపమ్' అని కృష్ణుని మన్మథాభిమానిదైవతముగా వర్ణించుటచే నిట మన్మథసాధర్మ్యమును జెప్పుచున్నాఁడు. మఱియు మీఁద 'కోదణ్డ మైక్షవమ్' అని చెప్పుచున్నాఁడుగనుక 'మన్మ్రణమ్' అనఁగా చెఱకుమయమగుటచే మనోజ్ఞ మైన యనియర్థము, కోదణ్డమ్= విల్లును, సుగన్ధి=పరిమళించుచున్న-పుష్పమయ మైన, విశిఖం=బాణమును, చక్రాకుశమ్-చక్ర=చక్రము, అబ్జ=శంఖము, పాశ=పాశమును, అంకుశం-అంకుసమును హైమీం=బంగారుమయమైన, వేణులతాం=పిల్లఁగ్రోవియు, కరైః=హస్తముల చేత, దధతం=ధరించుచున్నవాఁడును, సిన్దూ...రుణమ్- సిందూరపుంజ=చెందిరపు రాశివలె, అరుణం=ఎఱ్ఱనయినవాఁడును-ఇచ్చట మన్మథాభిమాని యగుమూర్తివిశేషమును జెప్పటచే నలుపును జెప్పక యెఱుపును జెప్పినాఁడని తెలియునది,కన్ద...దరమ్-కన్దర్ప = మన్మథునికంటె, అధిక=ఎక్కుడుగా, సున్దరమ్=చక్కనైనవాఁడును, స్మితముఖం-స్మిత=చిఱునవ్వుగల, ముఖం=మొగము గలవాఁడును, గోపా . ష్టితమ్-గోప + అఙ్గనా=గోపస్త్రీలచేత, వేష్టితమ్=చుట్టఁబడినవాఁడును, త్రైలోక్య . మణిమ్-త్రైలోక్య=ముల్లోకములకును, రక్షామణిమ్=చింతామణియైనవాఁడును-చింతామణివలె ముల్లోకములవారికిని కోరినకోర్కు లొసఁగువాఁ డనుట, మదన + అధిపం=మన్మథునికి అధిపతియైనవాఁడును - మన్మథాభిమానిదైవతి మైనవాఁడును, అగు, తం=ఆ - ప్రసిద్ధుఁడైన, గోపాలమ్=గోపాలకృష్ణుని, అభజమ్=భజించితిని. ఇచ్చట 'కరైః' అనుటచే మీఁద 'బిభ్రాణ మష్టవిధబాహుభిః' అన్నట్లు అష్టకరములని తెలియునది. 'గోపాలం సతతం భజామి వరదం త్రైలోక్యరక్షామణిమ్' అను పాఠాంతరమున, వరదం=వరప్రదుఁడగు, గోపాలం=గోపాలకృష్ణుని, సతతం=ఎప్పు

డును, భజామి=భజించుచున్నాను, అని యర్థము. ఈశ్లోకమునర్థమే మీఁదరాఁగల 'గోదగ్ధ మైత్రవమ్' అనుశ్లోకమున మఱియు స్పష్టము.

చ. అలరులకోరి యించువిలుశరాంకుశపాశరథాంగశంఖవం
శలతలు బాహులన్ వెలయఁ జక్కనిగోపకుమారమన్మథున్
లలితదరస్మితాననుఁ ద్రిలోకజనావనుఁ గుంకుమారుణో
జ్జ్వలతరగాత్రు గోపజలజాతముఖీసుఖపాత్రుఁ గొల్చెదన్. 99

తా. చెఱకుమయమై చెలువు నూపువిల్లును, పుష్పమయమై పరిమళము గల బాణములును, చక్రమును, శంఖమును, పాశమును, అంకుశమును, బంగారుపిల్లం గ్రోవియు ఎనిమిదిచేతులం దాల్చి, చెందిరపుఁబోడివలె నెఱ్ఱనై, మన్మథునికంటె సుందరుఁడై, చిఱునవ్వు తొలఁకుమొగముతో గోపస్త్రీలు బలసియుండఁగా నొప్పుచు, ముల్లోకములకును జింతామణివలెఁ గోరినకోర్కు లిచ్చుచు, మన్మథాభిమానిదైవమై వెలుఁగుగోపాలకృష్ణుని భజించితిని.

శ్లో॥ సాయఙ్కాలే వనాన్తే కుసుమితసమయే సైకతే చన్ద్రికాయాం
త్రైలోక్యాకర్షణాఙ్గం సురనరగణికామోహనాపాఙ్గమూర్తిమ్।
సేవ్యం శృఙ్గారభావై ర్నవరసభరితై ర్గోపకన్యాసహస్రై
ర్వన్దేఽహం రాసకేళీరత మతిసుభగం వశ్యగోపాలకృష్ణమ్॥ 100

టీ. కుసుమితసమయే=ననకారునందు - వసంతకాలమున, వనాంతే=రమణీయమైన వనమందు-బృందావనమందనుట, చంద్రికాయాం=వెన్నెలయందు, సైకతే=ఇసుకతిన్నెయందు, త్రైలో ణాఙ్గమ్-త్రైలోక్య=ముల్లోకములను, ఆకర్షణ=వశపఱుచుకొనెడి, అఙ్గం=అవయవములు గలవాఁడును- అవయవసౌందర్యాతిశయముచే ముల్లోకములను వశముచేసికొన్నవాఁడనుట, సుర . మూర్తిం-సుర=దేవతలయొక్కయు, నర=మనుష్యులయొక్కయు, గణికా=వేశ్యలకు-దేవవేశ్యలకును మనుష్యవేశ్యలకును ననుట, మోహన=మోహమును బుట్టించునట్టి, అపాంగ=కడగన్నులుగల, మూర్తిం=ఆకృతిగలవాఁడును-కడగంటిచూపులచేతనే దేవమనుష్యవేశ్యలను వశముచేసికొనువాఁడనుట. నవరసభరితైః-నవరస-తొమ్మిదిరసములచేతను, భరితైః=నిండినవాగగు, గోపకన్యాసహస్రైః=వేలకొలఁదిగోపస్త్రీలచేత, శృఙ్గారభావైః=శృంగారప్రయుక్తములైనభావములతోడ, సేవ్యం=సేవింపఁదగువాఁడును - ఇచట 'నవరస' అని తొమ్మిదిరసములు సామాన్యముగా చెప్పఁబడినను శృంగారరసమె యుచట ప్రధానమనియు తక్కినవి అంగములై దానికిఁ బోషకములగుననియు తెలియునగి. రాస . రతమ్-రాసకేళి=రాసక్రీడయందు, రతమ్=ఆసక్తుఁడైనవాఁడును, అతిసుభగం=మిక్కిలిసుందరుఁడైనవాఁడును, అగు, వశ్యగోపాలకృష్ణం=సర్వజను

లకు వశ్యుఁడైన గోపాలకృష్ణుని, అహం=నేను, సాయంకాలే=సాయంకాలము నందు, వందే=నమస్కరించుచున్నాను. ఇట రాసక్రీడ గావున గోపస్త్రీలు వేల కొలఁదిని బరివేష్టించియున్నారనియు, ఆరాసక్రీడయందు ప్రయుక్తములైన భ్రూవిక్షేపములును అపాంగవిభ్రమములును, వానియందు నిపుణులైన దేవమనుష్యగణికలకును మోహకరముగా నుండెననియును దెలియునది. వేశ్యలకే నాట్యప్రయుక్తములైన యపాంగవిభ్రమాదులందు కౌశల మధికము గావున, దేవమనుష్య స్త్రీలను జెప్పక దేవమనుష్యవేశ్యలను జెప్పినాఁడు. అపాంగవిభ్రమములందు నిపుణులైన వేశ్యలకుఁగూడ మోహము గొలుపునంతటి యపాంగవిభ్రమములు రాసక్రీడయందు నెఱపినాఁడని మోహకత్వాతిశయము తెలియునది.

మ. పటుశృంగారతరంగితాంగు లగుగోపాలాంగనల్ గొల్వ ను
త్కటబృందావనసైకతంబుల వసంతజ్యోత్స్నలన్ రోదసీ
తటవేశ్యాతతి దృగ్విలాసములచేతం జొక్క రాసక్రియా
నటనాటోపవశీకృతత్రిభువను న్నంజన్ మదిం గొల్చెదన్. 100

తా. బృందావనములో వసంతకాలమున రాత్రియందు వెన్నెల గాయుచుండఁగా నిసుకదిన్నియలందు చేరి, ముల్లోకంబులను వలపించునట్లు చెలువు గులుక, కడగంటివిభ్రమములు దేవమనుష్యవేశ్యలకుఁగూడ మరులు గొలుప, వేలకొలఁదిని గోపికలు శృంగారరసప్రధానము లగురసములు చిప్పిల తమ్ము శృంగారచేష్టలు పచరించుచుఁగొలుచుచుండఁగా, రాసక్రీడ సలుపుచు, భక్తజనులకు వశుండై విలసిల్లు గోపాలకృష్ణునికి నమస్కరించెద.

శ్లో॥ కదమ్బ మూలే క్రీడన్తం బృన్దావననివేశితమ్।
పద్మాసనస్థితం వన్దే వేణుం గాయన్త మచ్యుతమ్॥ 101

టీ. కదమ్బమూలే=కడిమిచెట్టుక్రింద, క్రీడన్తం = క్రీడించుచున్నవాఁడును, బృన్దా. వేశితమ్-బృన్దావన=బృందావనమందు, నివేశితమ్=ప్రవేశించినవాఁడును, 'నిషేవితమ్' అనుపాఠమున, సేవించినవాఁడును- లేక, బృందావనమందలి గో గోప గోపీజనులచేత సేవింపఁబడినవాఁడును, పద్మాసనస్థితం=పద్మాసనమందుఁ గూర్చున్నవాఁడును, 'పద్మోపరిస్థితం' అనుపాఠమున, పద్మ=తామరయొక్క, ఉపరి=మీఁద, స్థితం=ఉన్నవాఁడును అని యర్థము, వేణుం=పిల్లఁగ్రోవిని, గాయన్తం=గానముసేయుచున్నవాఁడును, అగు, అచ్యుతం=(వికారరహితుఁడైన) కృష్ణునింగూర్చి, వన్దే=నమస్కరించుచున్నాను.

ఉ. పావనయామునాంబుకణసంభావితశీతలవాతధూతబృం
దావనపాళిఁ బుష్పితకదంబకవృక్షమూలకేళి రా

జీవనవీనవీరిక వక్షసించుచు వేణువినోదనాది యా
నావనజాయతేక్షణు నకహార్నిశ మొన్నెద నిష్టసిద్ధికిన్. 101

తా. బృందావనమును జొచ్చి యందలిగోగోపికాదులెల్లఁ గొలువఁగా కడిమి చెట్టుక్రింద క్రీడించుచు తామరపైఁ గూర్చుండి పిల్లంగ్రోవి యూఁదుచునుండు శ్రీకృష్ణునికి నమస్కరించెదను.

శ్లో॥ బాలం నీలామ్బుదాభం నవమణివిలసత్కిఙ్కిణీజాలబద్ధ
శ్రోణీజఙ్ఘాన్తయుగ్మం విపులరురునఖప్రోల్లసత్కణ్ఠభూషమ్ ।
ఫుల్లామ్భోజాభవక్త్రం హతశకటమరుత్పూతనాద్యం ప్రసన్నం
గోవిన్దం వన్దితేన్ద్రాద్యమరవర మజం పూజయే ద్వాసరాదౌ॥102

టీ. నీల + అమ్బుద + ఆభం=నల్లనిమబ్బువంటికాంతి గలవాఁడును, నవ . యుగ్మమ్-నవ=తొమ్మిదివిధములైన, మణి = వజ్రము మొదలైన మణులచేత, విలసత్ =ప్రకాశించుచున్న, కిఙ్కిణీ=చిఱుగంటలయొక్క, జాల=దారముచేత, బద్ధ= కట్టఁబడిన, శ్రోణీ=పిఱుఁదులయొక్కయు, జఙ్ఘాన్త= పిక్కలచివరలయొక్కయు, ద్వంద్వమ్=జంటగలవాఁడును - పిఱుఁదులయందు మొలనూలిగజ్జెలును కాళ్లయందు మువ్వగజ్జెలును గలవాఁడనుట, విపుల . భూషమ్-విపుల=పెద్దదియైన, రురు=నల్ల గాఱలగుఱ్ఱయొక్క, నఖ=గోటిచేత, ప్రోల్లసత్=మిక్కిలిప్రకాశించుచున్న, కణ్ఠభూషమ్= కణ్ఠభూషణము గలవాఁడు దృష్టిదోషపరిహారముకొఱకు మెడయందలి భూషణముతో పెద్దగుప్పిగోరు గూర్చుట నిట తెలియునది, ఫుల్లా . వక్త్రం-ఫుల్ల= వికసించిన, అమ్భోజ=తామరపూవుతో, ఆభ=సమానమైన, వక్త్రం=మొగముగల వాఁడును, హత .. నాద్యం-హత-చంపఁబడిన, శకట=శకటాసురుఁడు, మరుత్= తృణావర్తుఁడును, పూతనా=పూతనయు, ఆద్యం=మొదలుగాఁగలవాఁడును, శకటాసురతృణావర్తపూతనాదులను జంపినవాఁడనుట, ప్రసన్నం=నిర్మలుఁడైనవాఁడును, [illegible]గ్రహము గలవాఁడును, వన్ది .. వరమ్-వన్దిత=వందనము సేయఁబడువారైన, [illegible]-[illegible], ఆది= మొదలుగాఁగల, అమర=దేవతలకు, వరమ్=శ్రేష్ఠుఁడైన వాఁడును, వందితులలెల్ల వందితుఁడైనవాఁడనుట, అజం = పుట్టుకలేనివాఁడును, బాలం-బాలుఁడును, అగు, గోవిన్దం=కృష్ణుని, వాసర + ఆదౌ = ప్రాతఃకాలమున, పూజయే=పూజింపవలయును.

ఉ. బాలుఁ బయోదనీలు సురరక్షపాలకవర్ణితశీలు ఘంటికా
జాలకటీతటీపగతశీలుఁ హతచక్రసమీరశాంబరీ
జాలుఁ బ్రఫుల్లపద్మవిలసన్ముఖు వ్యాఘ్రనఖాభిరాము గో
పాలుఁ బ్రసన్ను నచ్యుతుఁ బ్రభాతసమర్చితుఁ జేయఁగాఁ దగున్.

తా. నల్లనిమబ్బువంటి మేనిచాయ గలిగి, పిఱుఁదులయందును పాదములందును వజ్రములు మొదలైన రత్నములు దాఁపినచిఱుగజ్జెలదారములు విలసిల్లఁగా, పెద్ద దుప్పిగోరు కంఠభూషణమునఁ బ్రకాశింపఁగా, వికసించిన తామరవంటి నెమ్మొగము గలిగి, శకటాసురునిని తృణావర్తుఁడు పూతన మొదలగువారిని జంపి,యింద్రాదులకెల్లఁ దలమిన్నయై పుట్టువులేనివాఁడయ్యు లీలార్థము బాలుఁడై యవతరించిన కృష్ణుని వేకువను బూజింపవలయును.

శ్లో॥ వన్ద్యం దేవై ర్ముకున్దం వికసితకురువిన్దాభ మిన్దీవరాక్షం
గోగోపీబృన్దవీతం జితరిపునివహం కున్దమన్దారహాసమ్ ।
నీలగ్రీవాగ్ర్యపిఞ్ఛగ్రథనసువిలసత్కున్తలం భానుమన్తం
దేవం పీతామ్బరాఢ్యం యజయజ దినశో మధ్యమాహ్నే రమాయై॥

తా. దేవైః=దేవతలచేత, వన్ద్యం=కొనియాడఁదగినవాఁడును, విక..దాభమ్— వికసిత=ప్రకాశించుచున్న, కురువిన్ద=కెంపులయొక్క, ఆభం=కాంతిగలవాఁడును, ఇందీవర + అక్షం=నల్లకలువరేకులవంటికన్నులు గలవాఁడును, గో...వీతం-గో=గోవులయొక్కయు, గోపి=గోపికలయొక్కయు, బృన్ద=సమూహముచేత, వీతం=చుట్టఁబడినవాఁడును, జిత..వహమ్-జిత=గెలువఁబడిన, రిపు=శత్రువులయొక్క, నివహమ్=సమూహముగలవాఁడును, కున్ద...హాసం-కున్ద=మల్లెలవంటియు, మన్దార=కల్పవృక్షములవంటియు, హాసం= చిఱునవ్వు గలవాఁడును, నీల...కున్తలం—నీలగ్రీవ=నెమిలియొక్క, అగ్ర్య=శ్రేష్ఠమైన, పిఞ్ఛ=పురియొక్క, గ్రథన=కూర్పుటచేతను + విలసత్=మిక్కిలి ప్రకాశించుచున్న, కున్తలం=కురులుగలవాఁడును 'పిఞ్ఛాకలనసువిలసత్' అనుపాఠమున, పిఞ్ఛ=నెమిలిపురియొక్క, ఆకలన=కట్టుటచేత, మిక్కిలి ప్రకాశించుచున్నకురులు గలవాఁడని యర్థము. భానుమన్తం=కాంతులతోఁ గూడినవాఁడును, పీతామ్బర + ఆఢ్యం=పీతాంబరముచే పూర్ణుఁడైనవాఁడును-పచ్చని వలువను గట్టినవాఁడనుట, దేవం=దేవుండగు, ముకున్దం = శ్రీకృష్ణుని, దినశః=ప్రతిదినమును, మధ్యమాహ్నే-మధ్యాహ్నకాలమందు, రమాయై=సంపదకొఱకు, యజయజ=పూజింపుము పూజింపుము.

మ. కురువిందప్రతిమానమోహనతనున్ గోగోపికాసంవృతు
న్సురసందోహ మునీంద్రవందితు ముకున్దుం గుందమందారసుం
దరమందస్మితుఁ బింఛభూషణు రిపుధ్వంసిన్ సువర్ణాంబరున్
సరసీజాక్షుని మధ్యమాహ్నమునఁ బూజల్ సేసి శ్రీ లొందెదన్.

తా. దేవతలకు వందనీయుఁడై, వికసిల్లిన కెంపులజిగి గల మేనిచాయతో,

నల్లగలువరేకులవంటికన్నులు గలిగి, గోవులు గోపికలును గుంపులు గట్టి చుట్టును బలిసియుండఁగా, శత్రుసమూహముల జయించి, మొల్లలను గల్పవృక్షములను బోలు తెలినవ్వులు నివ్వటిల, మేలైన నెమలిపురిని జెరువుటచేకురులు ప్రకాశించుచుండఁగా, కాంతులు దొంతరలుగొనుచు, పచ్చవలువఁ గట్టి వెలయుచుండుదేవుని శ్రీకృష్ణుని మధ్యాహ్నమునందు సంపద గలుగుకొఱకు యాజింపుము.

శ్లో॥ చక్రాస్తధ్వస్తవైరివ్రజ మజిత మపాస్తావనీభార మాద్యై
రావీతం నారదాద్యై ర్మునిభి రభినుతం తత్త్వనిర్ణీతిహేతోః
సాయాహ్నే నిర్మలాఙ్గం నిరుపమరుచిరం చిన్తయే న్నీలభాసం
మన్త్రీ విశ్వోదయస్థిత్యపహరణపదం ముక్తిదం వాసుదేవమ్॥ 104

టీ. మన్త్రీ = గోపాలమంత్రము జపించువాఁడు, చక్రా స్త్రవజం-చక్ర + అస్త్ర=సుదర్శనచక్రముకొనచే, ధ్వస్త=పటాపంచలు సేయఁబడిన, వైరి=శత్రువుల యొక్క, వ్రజం=సమూహముగలవాఁడును, కావుననే, అజితం=శత్రువులచే జయింపఁబడనివాఁడును, అపా భారం-అపాస్త=పోఁగొట్టఁబడిన,అవని=భూమియొక్క, భారం=బరువు గలవాఁడును - భూభారమును తొలఁగించినవాఁ డనుట, ఆద్యైః= అగ్ర్యులగు బ్రహ్మాదులచేత, ఆవీతమ్=పరివేష్టింపఁబడినవాఁడును నారద + ఆద్యైః= నారదుఁడు మొదలైన, మునిభిః=మునులచేత, తత్త్వ . హేతోః - తత్త్వము యొక్క, నిర్ణీతి=నిశ్చయించుట అనెడు, హేతోః=కారణమువలన-తత్త్వము నిర్ణయించుకొఱకు ననుట, అభినుతం-స్తోత్రము చేయఁబడినవాఁడు-నారదాదులు శ్రీకృష్ణునితత్త్వమును నిర్ణయించువాక్యములచే స్తోత్రము చేయుచుండుదురనుట, నిరుపమరుచిరం- నిరుపమ=సాటిలేని, రుచిరం=మనోజ్ఞుఁడైనవాఁడును, 'నిరుపమ మచిరం' అను పాఠమున, నిరుపమం=సాటిలేనివాఁడును, 'అచిరం' అనునది 'చింతయేత్' అను క్రియతో నన్వయించుచున్నది. నిర్మల + అఙ్గం - నిర్మల=నిర్మలములైన-సత్త్వనిర్మితములైన ననుట, అఙ్గం=అవయవములు గలవాఁడును, నీలభాసం= నల్లనికాంతి గలవాఁడును, విశ్వ... పదం-విశ్వ=జగత్తుయొక్క, స్థితి=ఉనికికిని, అపహరణ= లయమునకును పదం=స్థానమైనవాఁడును-వానియందే జగము పుట్టి లయించుననుట, ముక్తిదం=మోక్షమును నొసఁగువాఁడును, అగు, వాసుదేవం=వాసుదేవునికుమారుఁడైన కృష్ణుని, సాయాహ్నే=సాయంకాలమందు, చిన్తయేత్=చింతింపవలయును.

మ. క్షితిభారాపహు నారదాదిమునిరాడ్జీసేవ్యు విశ్వోదయ
స్థితిసంహారవిశారదుఁ నిరుపమశ్రీనిర్మలాంగుఁ సము
జ్జ్వలితచక్రాయుధఖండితారి నజితు న్నాయంబునం గొల్వ నం
తరవిజ్ఞానము భుక్తిముక్తులమరుం దన్మంత్రసంసిద్ధికిన్.

తా. చక్రము మొనచే శత్రుసమూహములం బటాపంచలు సేయువాఁడు గావున

శత్రువులకు జయింపఁబడనివాఁడును, భూభారమును దొలఁగించినవాఁడును, ఆద్యులగు బ్రహ్మాదులచే పరివేష్టింపఁబడినవాఁడును, నారదుఁడు మొదలైన మునులచే తత్త్వము నిర్ణయించుకొనుటకు స్తోత్రముచేయబడినవాఁడును, శుద్ధసత్త్వమయవిగ్రహుఁడును, సాటి లేని కాంతి దళుకొత్తువాఁడును, నల్లనిమేనిచాయ గలవాఁడును, జగమునకు జననమును లయమును గలుగుస్థానమైనవాఁడును, మోక్షదాయకుఁడును అగు వసుదేవునికుమారుని కృష్ణుని గోపాలమంత్రజపపరుఁడు సాయంకాలమున ధ్యానింపవలయును.

శ్లో॥ కోదణ్డ మైన్దవ మఖణ్డ మిషుంచ పౌష్పం
చక్రాబ్జపాశసృణికాఞ్చనవంశనాళమ్।
బిభ్రాణ మష్టవిధబాహుభి రర్కవర్ణం
ధ్యాయే ద్ధరిం మదనగోపవిలాసవేషమ్॥ 105

టీ. అఖణ్డం=సంపూర్ణమైనదియు, ఐక్షవం = చెఱకువికారమైనదియు, అగు, కోదణ్డం=విల్లును, పౌష్పం=పుష్పమయమైన, ఇషుంచ=బాణమును, చక్రానాళమ్-చక్ర=చక్రమును, అబ్జ=శంఖమును, పాశ=పాశమును, సృణి=అంకుశమును, కాఞ్చన=బంగారుమయమైన, నాళమ్=పిల్లఁగ్రోవిని, అష్టవిధబాహుభిః=ఎనిమిది విధములైనచేతులతో, బిభ్రాణం=ధరించుచున్నవాఁడును, అర్కవర్ణం=సూర్యునివంటివర్ణముగలవాఁడును, మదన వేషమ్-మదనగోప=మదనగోపాలరూపమైన, విలాస=విలాసముతోఁగూడిన, వేషమ్=వేషముగలవాఁడును - విలాసయుక్తమైన మదనగోపాలమూర్తి గలవాఁడనుట, అగు, హరిం=విష్ణువును, ధ్యాయేత్=ధ్యానింపవలయును-ఇచట మదనగోపాలరూపమైన మూర్తివిశేషమును జెప్పుటచే అష్టవిధ బాహువులును, అర్కవర్ణమును జెప్పినాఁడని తెలియునది. మదనగోపాలుఁడు గావుననే మదనత్వసూచకముగా చెఱకువిల్లును పూబాణమును, గోపాలత్వసూచకముగా పిల్లఁగ్రోవియుఁ దాల్చినాఁడని తెలియునది.

చ. విరులలకోరియుం జెఱకుఁవిల్లు గుణాంకుశశంఖచక్రముల్
కరముల నాఱిటం జెలఁగఁ గాంచనవేణువు రెండుచేతులన్
మెఱయఁగఁ బట్టి సూర్యరుచిఁ మీఱినగోపకుమారమన్మథు
న్హరి నవమోహనాంగుని మనంబున నిల్పెద నిష్టసిద్ధికిన్. 105

తా. రెండుచేతుల శంఖచక్రములను, రెండుచేతుల చెఱకువిల్లును పుష్పబాణమును, రెండుచేతుల పాశాంకుశములను తక్కిన రెండుచేతులతో బంగారువేణువును బట్టి వాయించుటయు, నిట్లెనిమిదివిధములైనహస్తములందును ఆయావానిని దాల్చి సూర్యునివలె నెఱ్ఱనికాంతిం దేజరిల్లుచు, విలాసప్రయుక్తమైనమదనగోపాలమూర్తిని దాల్చినశ్రీవిష్ణుని ధ్యానింపవలయును.

వ.–ఒక గోపికకును కృష్ణునికిఁ గలిగినయుక్తిప్రత్యుక్తిక
ప్పుచున్నాఁడు.

కః కవాటం ప్రహరతి? కుటిలే' మాధవః, కిం వసన్తో?
కిం కులాలో?, నహి ధరణిధరః, కిం ద్విజిహ్వః ఫణీన్ద్రః?
ఘోరాహిమర్ది, కి మసి ఖగపతి? నో హరిః, కిం కపీన్ద్రః?
గోపకన్యాప్రతివచనజితః పాతు వ శ్చక్రపాణిః॥ 106

=ఎవఁడు, అఙ్గుళ్యా=వ్రేలిచేత, కవాటం=తలుపును, ప్రహరతి=కొట్టు
ని గోపికవాక్యము. కుటిలే = కుటిలురాలా–కొట్టువాఁడు వీఁడని తెలి
ట్లు నటించుకపటాత్మురాలా యనుట, మాధవః=కృష్ణుఁడు– ఇది
కము - ఇట్లే మీఁదనెల్ల నూహించునది, వసన్తః కిం=వసంతుఁడా
వశబ్దమునకు విష్ణుఁడనియు వసంతుఁడనియు నర్థములు గనుక కృష్ణుఁ
గావలయునని వదలి వసంతుఁడని యర్థముగొన్నట్లు వసంతుఁడా యని
లియునది. నో = కాదు, చక్రీ=చక్రధారియగు కృష్ణుఁడను, (గోపిక)
పమ్మరవాఁడా.-చక్రి యనుటకు కృష్ణుఁడును కుమ్మరవాఁడును అర్థము
రవాఁడా యని యడిగినది. (కృష్ణ) నహి=కాదు కాదు, ధరణిధరః=
చు) విష్ణుఁడను. (గోపి) ద్విజిహ్వః=సర్పమగు, ఫణీన్ద్రః కిం=శేషుఁ
ధరణిధరశబ్దమునకు విష్ణుదేవుఁడును భూమిని దాల్చుశేషుఁడును అర్థ
శేషుఁడా యేమి యని యడిగినది. (కృష్ణ) న=కాదు, అహం=నేను,
-ఘోర=భయంకరమైన, అహి=సర్పమును - కాళియసర్పము ననుట,
నవాఁడను - నలఁగఁద్రొక్కినవాఁడను-కృష్ణుఁడ ననుట- నేను సర్పము
ను గలిచినవాఁడ నని స్వాతిశయప్రకాశనము తెలియునది. (గోపి)
డుఁడు, అసి కిం=అగుదువాయేమి? సర్పమునుగొట్టువాఁడు గరుడుఁడును
రుడుఁడా యని యడిగినది. (కృష్ణ) నః=కాదు, హరిః=కృష్ణుఁడను.
ః కిం = కోఁతులరాజారోమి - మేటికోఁతివా యేమి? యనుట, హరి
ష్ణుఁడును కోఁతియు నర్థముగును గావున కోఁతివాయని యడిగినది. ఇతి=
ప్రకారమున, గోప...జితః–గోపకన్యా=గొల్లకన్నియయొక్క, ప్రతి
మాటచేత, జితః=గెలువఁబడినవాఁడగు, చక్రపాణిః=కృష్ణుఁడు, వః=
=రక్షించుఁగాక.

శ్రీకృష్ణుఁ డొకగోపికయింటికిఁ బోయి తలుపు తట్టఁగా నదికృష్ణుఁ డని
పటముగా 'ఎవరు వ్రేలితోఁ దలుపు తట్టుచున్నారు?' అని యడిగెను.

---

శ్లోకములు రెండును పెక్కుప్రతులం గనుపట్టవు. కావుననే తెనుఁగు
వీనికి లేవని తెలియునది.

కృష్ణుఁడు 'కుటిలాత్మురాలా! మాధవుఁడు' అనెను. అంగుల కది-'వసంతుఁడా' యని యడుగఁగా కృష్ణుఁడు 'కాదు చక్రి' యనెను. దాని కది 'కుమ్మరివా' యనఁగా కృష్ణుఁడు 'కాదు ధరణీధరుఁ' డనెను. అది 'సర్పమగు ఆదిశేషుఁడా' యనఁగా కృష్ణుఁడు 'కాదు నేను భయంకరమగు సర్పమును మర్దించినవాఁడను' అనెను. అంగుల కది 'గరుడుఁడా' యనఁగా, కృష్ణుఁడు' 'కాదు నేను హరిని అనెను. దాని కది 'కోఁతియా' యని యడిగెను. ఇట్లా గొల్లకన్నియ ప్రతివచనములచే గెలువంబడినకృష్ణుఁడు మిమ్ము రక్షించుఁగాక.

అవ. రాధగృహమునుండి చంద్రావళియింటికిఁ బోయి తలుపు దట్టఁగా, చంద్రావళికిని కృష్ణునికిని గలిగినయుక్తిప్రత్యుక్తికలను జెప్పుచున్నాఁడు.

శ్లో॥ రాధామోహనమన్దిరా దుపగత శ్చన్ద్రావళీ మూచివాన్
రాధే క్షేమ మయేఽస్తి తస్యవచనం శ్రుత్వాఽహ చన్ద్రావళీ
కంస క్షేమ మయే విముగ్ధహృదయే కంసః క్వ దృష్ట స్త్వయా
రాధా క్వేతి విలజ్జితో నతముఖః స్మేరో హరిః పాతు వః. 107

టీ. రాధామోహనమన్దిరాత్-రాధయొక్క మనోజ్ఞమైన గృహమునుండి, ఉపగతః సన్ = వచ్చినవాఁడై, చన్ద్రావళీం=చంద్రావళి యనుమతియొకగోపికను గూర్చి, ఊచివాన్=ఇట్లు చెప్పినవాఁడయ్యె, అయేరాధే=ఓరాధా, క్షేమం=కుశలము, అస్తి=కలదా-నీవు కుశలమా యనుట, ఇట చంద్రావళిని రాధ యని తలఁచి 'రాధా! క్షేమమా' యని యడిగినాఁడని తెలియునది, తస్య=ఆకృష్ణునియొక్క, వచనం=మాటను, శ్రుత్వా=విని, చన్ద్రావళీ=చంద్రావళి, కంస=ఓ కంసా, క్షేమం=క్షేమమే, అని, ఆహ=చెప్పెను. చంద్రావళి తనకు రాధ మిక్కిలిపగతురాలు గనుక అట్టిరాధగాఁ దలఁచి తన్ను కృష్ణుఁ డడుగఁగా కోపించి తాను కృష్ణునికి మిక్కిలి పగవాఁ డగుకంసునిగా కృష్ణుని గొని 'కంసా! క్షేమము' అనెనని మర్మోక్తిఘటనను తెలియునది. ఇందులకు కృష్ణుఁడు, 'అయే=ఓసీ, విముగ్ధహృదయే - విముగ్ధ=మిక్కిలి బేల యైన, హృదయే=హృదయము గలదానా, కంసః = కంసుఁడు, క్వ=ఎక్కడ, త్వయా=నీచేత, దృష్టః=చూడఁబడినాఁడు-కృష్ణుఁడ నగు నేను వచ్చియుండఁగా కంసుఁడంటివే! ఇక్కడ కంసుఁడు నీ కగపడినాఁడా?' యని కృష్ణుఁ డడుగుట తెలియునది. అందులకు చంద్రావళి, రాధా=రాధ, క్వ=ఎక్కడ (త్వయా=నీచేత, దృష్టః-చూడఁబడినది) ఇతి=అని, (ఆహ=చెప్పెను) అని అధ్యాహార్యము. కంసుఁ డెక్కడఁ గనఁబడినాఁడని నన్నడిగితివే నీకు రాధ యెక్కడఁ గనఁబడినది చెప్పుమన్న దని తెలియునది. 'నీకు కంసుఁడెట్లో నాకు రాధ యట్లు' అని దీనిచే తెలిపినదని యూ

హించునది. ఇట్లడిగినంగులకు, విలజ్జితః=మిక్కిలిలజ్జనుబొందినవాఁడై, నతముఖః=వంగినముఖము గలవాఁడును-మొగము వాంచినవాఁడును, స్మేరః=నవ్వుగలవాఁడును అగు, హరి =కృష్ణుఁడు- వః=మిమ్ము, పాతు=రక్షించుఁగాక.

తా. రాధయొక్క రమణీయగృహమునుండి, కృష్ణుఁడు చంద్రావళిని జూచి రాధగా భ్రమించి 'రాధా! క్షేమమా' యని యడుగఁగా, చంద్రావళి కోపించి 'కంసా! క్షేమమా' యనుటయు, కృష్ణుఁ డాకిటుకు తెలియక 'ఓసీ! నీకు కంసుఁ డెక్కడఁ గనఁబడినాఁ' డనఁగా చంద్రావళి 'నీకు రాధ యెక్కడఁ గనబడినది' అని యడుగఁగా, కృష్ణుఁ డది చంద్రావళి యని తెలిసికొని సిగ్గున తలవాంచి నవ్వుకొనెను. అట్టికృష్ణుఁడు మిమ్ము రక్షించుఁగాక.

శ్లో॥ యా ప్రీతి ర్విదురార్పితే మురరిపో కున్త్యర్పితే యాదృశీ
యా గోవర్ధన మూర్ధ్ని యా చ పృథుకే స్తన్యే యశోదార్పితే।
భారద్వాజసమర్పితే శబరికాదత్తేఽధరే యోషితాం
యా ప్రీతి ర్మునిపత్నిభక్తిరచితేఽప్యత్రాపి తాం తాం కురు॥ 108

టీ. హే మురరిపో=ఓవిష్ణూ, విదుర + అర్పితే=విదురునిచే సమర్పింపఁబడిన యన్నమునందు, యా=ఏ, ప్రీతిః=ప్రియముగలిగెనో, కున్తి + అర్పితే=కుంతిచే అర్పింపఁబడినదానియందు, (యా ప్రీతిః-ఏప్రీతి కలిగెనో)-ఇట్లే మీఁద నెల్ల తెలియునది. గోవర్ధన మూర్ధ్ని=గోవర్ధనపర్వతశిఖరమున, ఏప్రీతి కలిగెనో, పృథుకే=(కుచేలుని) అటుకులయందును, యశోదా + అర్పితే=యశోదచేత నీయఁబడిన, స్తన్యే=చన్నుఁబాలయందును, భారద్వాజసమర్పితే=భరద్వాజుఁ డొసఁగినట్టివిందునందు, శబరికాదత్తే-శబరి యిచ్చినఫలాదులయందును, యోషితాం = గోపస్త్రీలయొక్క, అధరే = మోవియందును, మునిపత్నీ-మునిపత్ని-మునులభార్యలచేత, భక్తి=భక్తితోడ, రచితే=కల్పింపఁబడిన యన్నమునందు, (యా ప్రీతిః= ఏప్రీతి కలిగెనో) అత్రాపి=ఇందును-ఈకృత్యమునందును, తాంతాం=ఆయాప్రీతిని, కురు=చేయుము.

మ. శ్రమణావస్యము రాధకాధరము భారద్వాజువిందుల్ మునిప్రమదాభక్తము మాతృదత్తకుచధారల్ విప్రుముంగొంగుభక్ష్యము గోవర్ధనపూజయుక్ విదురుమ్రుక్కష్టాన్నంబుఁ గుంతీసపర్యమునం గైకొనునట్లు నాకవితఁ గృష్ణా ప్రీతిఁ జేకోఁగదే. 108

తా. ఓకృష్ణా! విదురునియన్నమందును, కుంతి పెట్టినభోజనమందును, గోవర్ధనపూజయందున్నయన్నమునందును, కుచేలునియటుకులందును, యశోదచన్నుఁబాలయందును, భారద్వాజుఁడు చేసినవిందునందును, శబరి యిచ్చినఫలంబులందును,

ముని భార్యలు పెట్టిన యన్నమందును, ఏ ప్రీతి నీ కుండెనో యట్టిప్రీతి యీకర్ణామృత మందును నెఱపుము.

శ్లో॥ *కృష్ణానుస్మరణా దేవ పాపసఙ్ఘాతపఞ్జరః।
శతధా భేద మాయాతి గిరి ర్వజ్రహతో యథా॥ 109

టీ. పాప..పఞ్జరః-పాప=పాపములయొక్క, సఙ్ఘాత=సమూహ మనెడి, పఞ్జరం=గూఁడు-గూఁటివలె బంధకమైయున్న పాపసమూహ మనుట, కృష్ణ+అనుస్మరణాత్ ఏవ=కృష్ణు నెడతెగక స్మరించుటచేతనే, వజ్రహతః=వజ్రాయుధముచేఁ గొట్టఁబడిన, గిరిః యథా=కొండవలె, శతధా=నూఱుపలియలుగా, భేదం=బ్రద్దలుపాఱుటను, ఆయాతి=పొందుచున్నది.

తా. వజ్రాయుధముచేత కొండ నూఱుబ్రద్ద లగునట్లు, బంధకమైనపాపసమూహము కృష్ణు నెడతెగక స్మరించుటచేతనే పటాపంచ లగును.

ఇతి శ్రీలీలాశుకవిరచితే శ్రీకృష్ణకర్ణామృతే తృతీయశతకం
సమాప్తమ్.

క. వనజాక్షుఁడు కర్ణామృత
మును జదివిన వ్రాయ వినినఁ బురుషులకును గో
ధనకనకవస్తువాహన
తనయాదిసమృద్ధి శాశ్వతంబుగ నొసఁగున్.

మాలినీవృత్తము. జలరుహదళనేత్రా సర్వరాడ్వైరిపత్త్రా
ఖలజనఘనవాతా కంజసంజాతతాతా
సలలితగుణభూషా సత్యనిత్యైకభాషా
విలసితసితహాసా వేంకటాహార్యవాసా.

మ. ఇది కృష్ణాశ్రయయోగిపుంగవకృపాపీయూషసారస్వతా
భ్యుదయశ్రీవిభవప్రసిద్ధ చిదచిద్బోధక్షమాశాంతిస
త్యదయాభూషణ వెల్లపూడిమణి పెద్దామాత్య వెంగాగ్రణీ
గదితాఖ్యానము వొల్చుఁ బ్రాథమికమై కర్ణామృతశ్రీకృతిన్.

---

* ఈశ్లోక మొకానొకప్రతియందే కనఁబడుచున్నది. కనుక దీనికి తెనుఁగు పద్యము లేదు.